Dr K Dayanandaswamy eBooks

# బృహద్వాశిష్ఠము

అను

# శ్రీ శివరామదీక్షితీయము

## పరిపూర్ణ అసలు గ్రంథము

1988

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీ సద్గురుభ్యోన్నమః

శ్రీమద్బృహద్వాశిష్ఠ సిద్ధాంత నిర్ధారణులును
శ్రీమదచల బోధ ప్రతిష్ఠాపనా చార్యులును
శ్రీమద్రామడుగు శ్రీశివరామ దీక్షితుల వారిచే రచింపబడిన

# బృహద్వాశిష్ఠము

అను

# శ్రీ శివరామ దీక్షితీయము పరిపూర్ణ అచల గ్రంథము

ఇది

ఏతత్ పీఠ సాంప్రదాయకులగు భక్తమండలి వారి ప్రేరేపణచే
శ్రీ భూమానంద మందిప్పల హనుమంత రాజయోగీంద్రులవారి
ప్రియశిష్యులు
శ్రీ పూర్ణానంద అరిగె రామస్వామి మహారాజుగారి ప్రియశిష్యురాలైన
శ్రీమతి దాసానంద ఈపూరు రత్నమ్మగారి
ద్రవ్యసహాయమువలన ముద్రింపబడినది

ప్ర కా శ కు లు :
శ్రీశివరామదీక్షితాచలగురు పీఠము
శ్రీభూమానంద నిజపూర్ణబోధనిలయము
శ్రీ పూర్ణానంద రాజయోగాశ్రమము
కర్నూలు. (ఆం. ప్ర.)

మొదటి ముద్రణ : 2000 ప్రతులు

1988

వెల. రూ. 40-00

రిజిష్టర్డు కాపీ రైట్

Dr K Dayanandaswamy eBooks



# గ్రంధపోషకులు

| | |
|---|---|
| శ్రీ సచ్చిదానంద పగడాల వేంకటేశ్వర అవధూత స్వామివారు | |
| శ్రీ భూమానంద మందిప్పల హనుమంత రాజయోగిగారు | సికింద్రాబాదు |
| శ్రీ విదేహానంద గుండా భూమయ్యగారు | ,, |
| శ్రీ నిశ్చలానంద అబ్బుగారి వీరయ్యగారు | ,, |
| శ్రీ పూర్ణానంద అరిగె రామస్వామిగారు | ,, |
| శ్రీ మిరపకాయల యెల్లయ్యగారు | హైద్రాబాదు |
| శ్రీ నిర్మలానంద కేసనవీరయ్యగారు | బెజవాడ |
| శ్రీ బ్రహ్మానంద బండిరామస్వామిగారు | తాడేపల్లిగూడెం |
| శ్రీ సదానంద శివపురపు విశ్వనాధయ్యగారు | కొరుట్ల |
| శ్రీ నిమిషకవి బోధానందతోట వెంకటస్వామి గారు | సికింద్రాబాదు |
| శ్రీ గురుకరుణానంద గుండా ఈశ్వరయ్యగారు | ,, |

కీర్తన హిందుస్తాని

భక్తి విషయం

పల్లవి

ప్రభుజీ । తుజపాయధరోమమమాథా ।

అనుపల్లవి.

హరకతుకెం । కరతా హైదాతా ॥ప్రభుజీ॥

చరణము

తన, మన, ధన, జోతీ నచీజుహై । చరణకమల బలహారికియ్యామై॥ ॥ప్రభుజీ॥ జననమరణమే । కఠనహెజాతా । హోగయామై । ఖుదు తేరా జూతా ॥ప్రభుజీ॥ అబతుమునే అవతార్ లియ్యేహో । సబ్ జెగ్ భర్ కరు । సద్గురుమ్హాణిక ॥ప్రభుజీ॥ సబ్ సంతనకే చరణఖాక్ హైదాసశంకర్ కహేనేవాలా ॥ప్రభుజీతుజ ॥

Dr K Dayanandaswamy eBooks

శ్రీ

శ్రీ గురుభ్యోనమః

# గ్రంథ సమాలోచనము

శ్రీ మద్వేదాంతసారుండును, సచ్చిదానందా తీతుండును, అచలపరి పూర్ణుండును, మహాద్వైత సిద్ధాంత ప్రతిష్ఠాపనాచార్యులును శ్రీ పండరిపుర క్షేత్రనివాసుండును, నిజగురువులగు శ్రీసాక్షాత్ శ్రీధరస్వాములవారు అచలబోధయగు బృహద్వాశిష్ఠ మను అఖండ పరిపూర్ణ భావసిద్ధాంతమును, సంస్కృత శ్లోకములలో, మహారాష్ట్ర భాషలో, శ్రీ మద్రామడుగు శ్రీ శివరామదీక్షితుల వారికి ప్రబోధించి పరిపూర్ణులై యుండిరి.

శ్రీ మద్వేదవేదాంతవేత్తలును, ఆత్మైక్య శరీర రహితులును, శ్రీ శివరామ దీక్షితులవారు ఆంధ్రప్రదేశ్‌లోని నాటి తెలంగాణాప్రాంత నల్లగొండ జిల్లారాజాపేట సమీపమునగల సమస్థాన్ నారాయణ పురంబున, శ్రీ అచల గురుపీఠమును స్థాపించి, తమగురువరులానతిచ్చిన అఖండపరిపూర్ణభావము సంస్కృతమందుండుటచే, సకల భక్తశ్రేణులకు బహుదూరార్థమును, హస్తామలకమగునట్టుల, శ్రీ సాందీప వాక్యములును, శ్రీ సాక్షాత్ శ్రీధర స్వామి బోధిత అఖండజ్ఞాన పరిపూర్ణ భావమును, పండిత పామరజనులకు తేటతెల్లముగ బోధపడుటకు, వేదాంతమునందు యోగమార్గమునకు మహత్త్వము లేదని గ్రహించినవారలగుటవలన, యోగ సంబంధములగు పటాటోపములను, వర్ణింపక, యోగశిక్ష సామాన్య జనులకసాధ్యమని తలచి బేర్కొనక, యోగమునకు సర్వోత్తము, శాంతమునగు ప్రదేశము, మితము సాత్త్వికమునగు బోజనము, మౌనము శాంతవృత్తి యుండవలెను, ఇట్టి వెయింకగొన్నియున్నగాని యోగము కుదురదు, ఈ విషయముల యోచించి గృహస్థులగు సంసారులకు యోగమార్గమసాధ్యమని గ్రహించిన వారలగుటచే, కర్మమార్గ, భక్తిమార్గ, జ్ఞానమార్గోపదేశములు అత్యంత సులభములు, అమూల్యములుగాన, "శ్రీమద్బృహద్వాశిష్ఠమను శ్రీ శివరామ దీక్షితీయమను, అచల బోధ సిద్ధాంత" గ్రంథమును నాటి తెలుగు భాషలో అనేక ప్రకరణములుగా వ్రాసిపెట్టిరి. అట్టి గ్రంథమును ఏతత్ పీఠసాంప్ర

Dr K Dayanandaswamy eBooks



దాయకులు, శ్రీమద్భాగవత కృష్ణదేశికేంద్రులవారి ప్రియశిష్యులైన, శ్రీమత్ పీలుఖాన లక్ష్మణదేశికేంద్రులవారి ప్రియశిష్యులు శ్రీ సచ్చిదానందపగడాల వేంకటేశ్వర అవధూతస్వామివారిచే బహుప్రయాసముగా సంపాదింపబడి గ్రంధముహస్తాక్షరిలో యున్నందున, ముముక్షువులకు సులభోపాయముగా బోధపడుటకై ముద్రించతలపెట్టిరి.

ఈ పురాతన గ్రంధమును గురువాజ్ఞప్రకారము ఉన్నది ఉన్నట్లుగా సవరించి, విభజింపబడి శ్రీమత్పీల్ఖాన లక్ష్మణ దేశిక ప్రభుమండలి వారి ప్రేరేపణచే దివి : 12-9-1915 వ సంవత్సరములో కొంత భాగమును, "శ్రీ శివరామదీక్షితీయ మను బృహద్వాశిష్ఠము - అచలబోధ సిద్ధాంతము" అనుగ్రంధరాజముగా ప్రప్రధమమున, శ్రీ మిరపకాయల యల్లయ్యగారు ముద్రింపించిరి.

తదుపరి శ్రీసచ్చిదానంద పగడాల వెంకటేశ్వరఅవధూతస్వామివారి ప్రియశిష్యులునగు శ్రీ భూమానందమందిప్పల హనుమంతరాజయోగిగారిచే, దివి 17-12-1927న "బృహద్వాశిష్ఠ మను శ్రీశివరామదీక్షితీయము ప్రధమ భాగము ఆరు (6) ప్రకరణములతో" ముద్రింపించబడియెను. తదుపరి 1928వసం॥లో "బృహద్వాశిష్ఠమను శ్రీ శివరామ దీక్షితీయము అచలబోధ సిద్ధాంతము రెండవ భాగము చలాచల వాక్యములు - సదృష్ఠాంతములు" అనుగ్రంధముగాను, అదే 1928వ సం॥లోనే "బృహద్వాశిష్ఠము అను శ్రీశివ రామ దీక్షితీయము-అచలబోధ సిద్ధాంతము తృతీయ భాగము శరీరరహిత ప్రకరణము" అను గ్రంధముగాను ముద్రింపించి ప్రకటనమొనరించిరి.

మరియు 1923వ సం॥ నుండి 1927వ సం॥ వరకు శ్రీవిదేహానంద గుండా భూమయ్య కార్యదర్శిగారిచే "శ్రీమద్భాగవత కృష్ణదేశికప్రభువరులచే రచియింపబడిన శక్తిద్వయ నిరాసకంబైన శుద్ధ నిర్గుణ తత్వ కందార్థానేక సదృష్ఠాంత ప్రకాశిక అనుగ్రంధము సంచికలు రూపముగా అచ్చువేయించ బడిన పుస్తకములలో గల శ్రీశివరామ దీక్షితీయములోని ప్రకరణములు, మరియు రాజమండ్రి శ్రీ వెంకట్రామాచల ఆశ్రమము శ్రీవారి ప్రియ

Dr K Dayanandaswamy eBooks



శిష్యులు శ్రీ వెంపటి లక్ష్మీనర్సింహాచల స్వాముల వారి ధర్మపత్ని శ్రీమతి వెంపటి మహాలక్ష్మమ్మగారి వద్దగల బృహద్వాశిష్ఠ మను శ్రీశివరామ దీక్షితీయము వ్రాతప్రతి గ్రంథము నుండి సేకరించిన ప్రకరణములను, ఇదివరలో సాంప్రదాయక పెద్దలగు శ్రీసచ్చిదానంద వెంకటేశ్వర అవధూత స్వామి మరియు శ్రీ భూమానంద మందిప్పలహనుమంత రాజయోగి గారిచే ముద్రితముగా వింపబడిన గ్రంథములను పరిశోధించి, ఏకత్రితముగా వింపబడి, సంపూర్ణగ్రంథరాజముగారూపు దిద్దడమైనది." ఇంతవరకు శ్రీశివరామ దీక్షితీయము సంపూర్ణ గ్రంథముగా అచ్చు వేయించబడనందున, ఏతత్ పీఠసాంప్రదాయక భక్తమండలి వారి ప్రేరేపణచే, సకలముముక్షువులకు సులభోపాయముగా అందుబాటులో వుండిబోధపడుటకై, వున్నది వున్నట్లుగా సరిచూడబడి, యెట్టి క్రొత్త మార్పులు చేర్పులుగాని లేకుండా, యిదియే పరిపూర్ణాచల పరబ్రహ్మ సద్గురుమూర్తి సేవగాభావించి ముద్రింపించనైనది.

ఈ గ్రంథ ముద్రణకు శ్రీశివరామ దీక్షిత అచలగురు సాంప్రదాయకులైన శ్రీ సచ్చిదానంద పగడాల వెంకటేశ్వర అవధూతస్వాముల వారి, ప్రియశిష్యులు శ్రీ భూమానందమందిప్పల హనుమంత రాజయోగీశ్వరుల వారి, ప్రియశిష్యులు శ్రీ పూర్ణానంద అరిగె రామస్వామి రాజయోగీశ్వరుల వారి, ప్రియశిష్యులు శ్రీదాసానంద ఈపూరు శేషపాణి రాజయోగి గారి ధర్మపత్ని శ్రీమతి ఈపూరు రత్నమ్మగారు, సకలముముక్షువులు కూడా కృతార్థులగుదురను తలంపుతో సంపూర్ణ గ్రంథమును ముద్రింపద్రవ్య సహాయము చేసిప్రచురింపజేసిరి.

నోటు:- ఈ పుస్తకమును రిజిష్టరు చేయబడినది. ఇతరులెవ్వరును దీనినిమాఅనుమతి లేకుండా అచ్చువేయుటగాని, మాహక్కులకు భంగము కలిగించినచో మాచే జరుపబడు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

ప్రచురణ కర్తలు

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీ గురుభ్యోనమః

# విన్నపము

ఇది వరకు "బృహద్వాశిష్ఠము అను శ్రీ శివరామదీక్షితీయ మను అచల గ్రంధరాజమును" తమ తమ స్వార్థభావములచే దాచబడి మరుగు పరచినారు. ఇది అచల సాంప్రదాయకమునకు చాలా ముఖ్యప్రామాణిక గ్రంథమై వొప్పారుచున్నది. ఈ గ్రంధరాజమును సర్వమానవ శ్రేయోభిలాషులకు, సాంప్రదాయకులకు అందకుండా వుంచబడినది, కావున సకల జనముముముక్షువులకు, మోక్షార్థులైన వారలకు, జననమరణ భ్రాంతి రహితము యదార్థముగా వున్నది వున్నట్లుగా బోధపడుటకై దాచబడిన గ్రంధములను వెలకి తీసి, సంపాదించి సంపూర్ణ గ్రంధముగా అచ్చువేయించనైనది.

శు॥ ని॥ త॥ కం॥ జనులార జననమరణములన్ * దొలగన్ * ద్రోయజాలు * లక్షణయుతమై ॥

అనుభావముచే, సాంప్రదాయక పెద్దల ప్రేరేపణచే ముద్రించనైనది. పరిపూర్ణాచలభావసిద్ధాంతమును, ముముక్షువులు గ్రహించగలరని ప్రార్థించుచున్నాను.

ఈ గ్రంధరాజమును శ్రీ పరిపూర్ణాచల పరబ్రహ్మ స్వరూపులైన సద్గురు మూర్తులును, ధర్మసంస్థాపకులును, అవతారపురుషులును, లోకోద్ధారకులగు, శ్రీ శ్రీ శ్రీ సాక్షాత్ శ్రీధర, శ్రీ శివరామదీక్షితాచల గురుసార్వభౌములవారి, దివ్య చరణకమలముల యందీగ్రంథమును ప్రథమ పుష్పముగా సమర్పించి, కృతార్థుడనగుచున్నాడను.

భక్త జనవిధేయుడు,

ముద్రణ కర్త :- దాసానంద ఈపూరు శేషఫణిరాజయోగి.

Dr K Dayanandaswamy eBooks



# ఓం

# శ్రీ సద్గురు పరబ్రహ్మణే నమః

## • ప్ర కా శ కు ల స ం దే శ ం •

### శ్రీ శ్రీ శ్రీ సాక్షాత్ పండరీపుర నివాసులైన

శ్రీధరేంద్ర స్వాములవారి ప్రియశిష్యులగు, శ్రీమద్రామడుగు శ్రీశివ రామదేశికులవారు, ఆంధ్రులు[redacted] తెలుగు వారు[redacted] వారు సంస్కృతము నందు మహాపండితులు, మహారాష్ట్ర ప్రాంతమువారు, శ్రీచత్రపతి శివాజీ మహారాజుగారి ఆస్థానం వారు, శ్రీ సమర్ధరామదాసులవారి అనుయాయులు శ్రీ సాక్షాత్ శ్రీధరస్వాముల వారి శిష్యులైనవారు, ఆకాల సమయములో, ఈ ఆంధ్ర ప్రాంతములో అధర్మము పెరుగుట వలన, ఇచ్చట మహమ్మదీయ రాజ్యముపాలనలో వున్నందున, ఇచ్చట ధర్మ సంస్థాపనార్ధముకై, శ్రీశివరామదేశికుల వారిని వారిగురుభక్తినిష్ఠ, కార్యము సాధించునందు వారి అకళంకమైన దీక్షనుగమనించి నందునను, శ్రీశివరామదేశికులు సామాన్యులుకారు, జ్ఞాన, యోగ, నిష్ఠాగరిష్ఠాత్మ స్వరూపులు, వీరశూరులు, గురుకులాశ్రయ పరిపాలకులు, ధర్మసంస్థాపనమునకు, శ్రీకృష్ణ పరమాత్మలాంటివారు, శ్రీ శ్రీధరస్వాములవారు, వీరుఆస్థానమువారు, శ్రీవారిశక్తి సామర్థ్యములను గమనించి. ఆలోచించి, ఆగురుభక్తుల సభలో తీర్మానించుకొని, శ్రీ శివరామదేశికులవారికి, దేశ, కాల, పరిస్థితులకనుకూలమైన నారాయణపుర సంస్థాన మందున పీఠమును స్థాపింపజేసి, శ్రీవారికి: శ్రీశివరామదీక్షితులను బిరుదమునొసంగి, ఆంధ్రప్రాంతమునకు వీరలను పట్టాభిషిక్తులను చేశినారు. అప్పటి నుండి శ్రీదీక్షిత మహాప్రభులవారు, సంస్కృతము నందు దాగియుండిన అతిరహస్యమైన అచల పరిపూర్ణ భావసిద్ధాంతమును తెనుంగుభాషలో, అప్పటి దేశకాల పరిస్థితులకనుకూలముగా, గ్రామ్యతెలుగు భాషలో "శ్రీబృహద్వాశిష్టమను శ్రీశివరామదీక్షితీయమను అచలగ్రంధము రచించి, వేదముల ఉపనిషత్తుల, శృతి, స్మృతులర్థహస్యములను, వున్న

Dr K Dayanandaswamy eBooks



దున్నట్లుగా, వేదాంతములో, తర్క-శాస్త్రరహస్యయుక్తులను, తెలిసినవారై యున్నందున, అట్టితర్క-శాస్త్రసమ్మతముగాను, ధర్మయుక్తముగాను, లోక కళ్యాణార్థమై ఈ సద్ గ్రంధరాజమును, స్వార్థఅహంకార రహితమైన, వర్ణా శ్రమ, కులగోత్రవంశధర్మభాషాప్రాంత, యుక్తి ప్రయుక్తులకు కూడాబోధ పడునటుల ఈఅచలపరిపూర్ణబోధ ధర్మమును సర్వమానవుల కళ్యాణార్థము, సుఖదుఃఖ్క, క్షుత్పిపాస, జననమరణరహితమైన గూఢార్థమును, పండితు లకును, పామరులకును, సుబోధమగునటుల అందించినారు, ఈసద్ గ్రంధ ములోని రహస్యములను శ్రీ శివరామదీక్షితాచల గురుపీఠసాంప్రదాయకులు మరియు భక్తశిఖామణులైన చదువరులు, వున్నదున్నట్లుగా గురు ధర్మ సత్యమును గ్రహించి, తరింతురుయని, మాసద్గురు మూర్తులుగా ప్రార్థింతుము.

ఈ ధర్మ రహస్యములు మాపరిశోధనలో వెలువడినవి ముముక్షువు లైన మీముందర వుంచుచున్నాము, ఇందులోనిసత్యార్థములను గ్రహించి ఈ గ్రంధములోని సిద్ధాంతముల కనుకూలముగా నా చరణ మొనరించినచో మనరాష్ట్రము అభ్యుదయమునకు రాగలదు. భుక్తిముక్తులను సాధించుచూ రాజయోగ మార్గమవలంభించి తరింతురని ప్రార్థన.

ప్రకాశకులు :

శ్రీ శివరామ దీక్షితాచల గురుపీఠము

కర్నూలు. ఆం. ప్ర. శ్రీ భూమానంద నిజపూర్ణబోధ నిలయం

శ్రీ పూర్ణానంద రాజయోగాశ్రమము

* నీతివాక్యాలు *

"ధర్మోరక్షిత, రక్షితః

1. భిక్ష పెడుతుంది.
2. పోషింపబడుతుంది.
3. కాపాడబడుతుంది.
4. చెయ్యిపైన పెట్టుతుంది.

1. భిక్షమెత్తదు
2. అడుక్కొతినదు
3. అమ్ముడుపోదు
4. చెయ్యిక్రింద పెట్టదు

మనాపుండరీకవరద హరివిఠేల్.

Dr.K.Dayanandaswamy eBooks

## ప ద్య ము లు

మానస దుర్వికారములు మానక డంబక వేషధారులై । జ్ఞానుల మంచు శిష్యజన సంఘములఁ గడుసంతరింపుచుఁ । పూనిసమస్తరీతులను బుద్ధులు జెప్పెడి వారనేకతఁ । హీనపు జన్మముఁ బొందవి యెన్నటికిఁ దరిజేర రెంతయుఁ ॥

అంబరయాన సిద్ధులకు నాసలు జేయుచు మంత్ర తంత్రమా । డంబర వృత్తి కొందరు విడంబము నొందుటగాక ముక్తిచే । తం బసలేదు వారలకు భ్రామిక సంస్కృతి వెంటనంటిలో । కంబుల ద్రిప్పుచుండు కడగా నగనియ్యరు రాజశేఖరా ॥

మనాపుండరీకవరద - హరివిఠేల్
శ్రీ కృష్ణదేశిక ప్రభుమహారాజ్కిజై ॥
రాజారామచంద్ర మహారాజ్కిజై ॥



Dr K Dayanandaswamy eBooks



# విషయ సూచిక

| వ.స సంఖ్య | విషయము | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | పరిపూర్ణ బోధస్తోత్రం | 1 |
| 2. | శ్రీ శివరామదీక్షిత చూర్ణిక | 2 |
| 3. | గురుపరం పరధ్యానం । లగుపూజ । పరిపూర్ణాచలధ్యానం । పరాపూజ । ద్వాదశాక్షరి । షోడశాక్షరి । కరన్యాస । హృదయాదిన్యాస ధ్యానములు | 4 |
| 4. | శ్రీ శ్రీధరస్వామికృతనిర్వాణ ద్వాదశ శ్లోకములు | 10 |
| 5. | శ్రీ శివరామ దీక్షితీయము, ప్రథమ భాగము, ఆరు ప్రకరణములు | 12 |
| 6. | గురుశిష్య ప్రభావ ప్రకరణము | 1 |
| 7 | వర్ణ నిరసన ప్రకరణము | 5 |
| 8. | అహంకారకుల నిరసన ప్రకరణము | 10 |
| 9. | స్వప్నదృష్టాంత ప్రకరణము | 24 |
| 10. | అద్వైత శంకా నిరసన ప్రకరణము | 57 |
| 11. | సమాధి నిరసన ప్రకరణము | 60 |
| 12. | కలయెరుకల కళ్యాణము | 99 |
| 13. | శ్రీశివరామదీక్షితీయము ద్వితీయభాగము, చలాచలవాక్యములు, కేవలాత్మ-అచలనామములు | 102 |

Dr K Dayanandaswamy eBooks



14. మాయ-చలనామములు 104

15. అచలవాక్యములు (పరిపూర్ణ లక్షణం) 106

16. చలవాక్యములు (ఎరుక లక్షణం) 111

17. శంకరా చార్యులవారి వాక్యములు 119

18. సాందీప వాక్యములు 120

19. అఖండానుభవరహిత ప్రకరణము 129

20. సదృష్టాంతములు (ప్రమాణములు) 133

21. అచలవాక్యములు 194

22. శ్రీ శివరావారి దీక్షితీయము. శరీర శహిత ప్రకరణము 207

23. అహంకార నిరసన ప్రకరణము (1) 220

24. చైతన్య నిరసన ప్రకరణము (1) 228

25. నిజగురు లక్షణ ప్రకరణము 241

26. ద్వా లక్షణము 246

37. సకలమత నిరసన ప్రకరణము 259

28. యోగ నిరసన ప్రకరణము 276

29. పరిపూర్ణ ప్రకరణము 277

30. తృతీయ భాగము, ఉత్తరభాగము,
అచల ప్రకరణము శ్రీ శివరామదీక్షితీయము 278

31. శరీర రహిత ప్రకరణము, పంచమ, అష్టమ స్వప్నములు 281

22. అహంకార నిరసన ప్రకరణము (2) ద్వితీయోధ్యాయం 257

Dr K Dayanandaswamy eBooks




33. షష్ఠమ స్వప్నము తృతీయోధ్యాయం 288

34. నవమ స్వప్నము, చతుర్థోధ్యాయం 290

35. చైతన్య నిరసన ప్రకరణము (౭) ప్రథమ స్వప్నం 292

36, మతాల లక్షణం, ద్వితీయోధ్యాయం 297

37. ద్వితీయ స్వప్నము, తృతీయోధ్యాయం 302

38. తృతీయ స్వప్నం, చతుర్థోధ్యాయం 304

39. అధ వుపదేశ ప్రకరణము 306

40. చతుర్థ స్వప్నం, ద్వితీయోధ్యాయం 309

41. చతుర్థోధ్యాయము 312

42. అధమహావాక్య స్వప్రకాశ ప్రకరణము (ప్రదమోధ్యాయం) 316

43. చతుర్దశ స్వప్నం, ద్వితీయోధ్యాయం 323

44 తృతీయోధ్యాయం 325

55. చతుర్థోధ్యాయం 328

46. అధ అమల ప్రకాశ ప్రకరణము, ప్రధమం 330

47. ద్వితీయోధ్యాయం 333

48. ఏకాదశ స్వప్నము, తృతీయోధ్యాయం 335

49. చతుర్థోధ్యాయం, ద్వాదశ స్వప్నం 339

50. "అధ" ఉత్తర భాగ ప్రారంభం, అమృతసార ప్రకరణము 344

51. ద్వితీయోధ్యాయం 347

Dr K Dayanandaswamy eBooks




| | | |
|---|---|---|
| 52. | దశమ స్వప్నము, తృతీయోధ్యాయం | 348 |
| 53. | త్రయోదశ స్వప్నము, చతుర్థోధ్యాయం | 351 |
| 54. | ధర్మా ధర్మ నిరసన ప్రకరణ ప్రారంభం | 355 |
| 55. | ద్వితీయోధ్యాయం | 358 |
| 56. | సప్తమ స్వప్నము, తృతీయోధ్యాయం | 360 |
| 57. | సప్తమ స్వప్న అంతర్భాగము, చతుర్థోధ్యాయం | 363 |
| 58. | అధ భావా భావరహిత ప్రకరణము, ప్రారంభం | 366 |
| 59. | ద్వితీయోధ్యాయం | 368 |
| 60. | అచల బోధ సిద్ధాంతం భ్రాంతిరహిత ప్రకరణం, తృతీయోధ్యాయం | 370 |
| 61. | చతుర్థోధ్యాయం | 372 |
| 62. | అధ చతుర్థోధ్యాయం (అచలబోధ సిద్ధాంతం) | 374 |
| 63. | వుత్తరాల ప్రకరణము, ప్రారంభం | 377 |
| 64. | ద్వితీయము, కారణతను నిరసన ప్రకరణం, సచ్చిదానంద లక్షణము | 379 |
| 65 | తృతీయోధ్యాయం | 384 |
| 66. | అచలబోధ సిద్ధాంతం, పంచదశ స్వప్నం, చతుర్థోధ్యాం | 385 |
| 67. | సంకల్ప నివృత్తి ప్రకరణం, ప్రారంభం | 393 |
| 68. | ద్వితీయో ధ్యాయం | 397 |

Dr K Dayanandaswamy eBooks




69. తృతీయో ధ్యాయం 399

70. చతుర్థోధ్యాయం 403

71. * భ్రాంతి రహిత ప్రకరణం, ప్రారంభం *
పవహారవ స్వప్నం 408

72. ద్వితీయో ధ్యాయం, అదపదహారవస్వప్నం 416

73. తృతీయో ధ్యాయం, అదషోడశి స్వప్నం 420

74. చతుర్థోధ్యాయం, అథషోడశ స్వప్నం 427

75. పంచమో ధ్యాయం, అద షోడశ స్వప్నం 435

76. * విక్షేపావరణ ద్వయదోషరహిత ప్రకరణం * 442

77. అథవిక్షేపావరణద్వయదోషరహిత ప్రకరణం,
అధ షోడశ స్వప్నం 451

78. * క్షేత్ర క్షేత్రజ్ఞ ద్వయదోషరహిత ప్రకరణం * 460

79. * ఆత్మానాత్మద్వయ దోష రహిత ప్రకరణం * 469

80. దశమోధ్యాయ ప్రారంభం
* జీవేశ్వరద్వయదోష రహిత ప్రకరణం * 479

81. యేకాదశోధ్యాయ ప్రారంభం 489

82. ద్వాదశోధ్యాయం ప్రారభం
* పరా ప్రకృతి ద్వయ దోషరహిత ప్రకరణం * 495

83. అధ సంశయ నివృత్తి
భావార్థ దీపిక మరియు అనుభవామృతము 513

84. శ్రీ శివరామ దీక్షితాచల పరిపూర్ణ స్వాములవారి
శ్రీ మత్కుంబాలారి అప్పారావు మంత్రి స్వామివారి,
శ్రీమద్భాగవత శ్రీ కృష్ణదేశిక ప్రభువరుల "తత్వాలు" 517

85. శ్రీ సద్గురు మహా మంగళ హారతి 522

Dr K Dayanandaswamy eBooks



## శ్రేయాంసి బహు విఘ్నాని

కII గొప్పప్రతిష్ఠకుమిక్కిలి * తిప్పలబడు నృతతి కెపుడు తీరదు వినసీ
యొప్పులకుప్పగు బోధను * తప్పక నామాటనమ్మ దగుతప్పనకన్॥

సీII అర్థంబుభూములు నార్జింపగాదీరు* ఘనమందిరంబులుగట్టదీరు *సతుల
తో భోగింపసౌఖ్యమొందగదీరు * సుతులవేడుకలెల్ల జూడదీరు *
బుట్టుముచ్చటలను ప్రొద్దుబుచ్చగదీరు * దిరముగాపౌరుగిండ్లదిరుగ
దీరు * గార్యంబుబెంచుచు గలహమాడగదీరు * జెలువుగావరుల
దూషింపదీరు*గీ*కోరిసీచాత్ములనునెల్లగొల్వదీరు * మందమతులగుసీ
దుష్ట మానవులకు * బవలురాత్రియుదీరదు పరమగురుని * చెంతజే
రంగ బరమార్థచింతజేయ॥

కII మేలైనబోధవినుటకు * చాలావిఘ్నములువచ్చి * సమకూడినయే *
లీలన్విడుసచ్ఛిష్యుడు * వాలాయముబోధయందె వర్తించుజుమీ॥

## దుర్గ్రంత లక్షణాలు

కII అనుభవవేదాంతులమని * తినరానిపదార్థమెల్ల తినుదుర్జనులన్ *
కనబోకుముతద్బోధను * వినబోకుముయెన్నటికి * వివేకవిచారా॥

కII జిహ్వోపస్థలవిషయము * లెవ్విగలవొవాటి * విడువలేనిగురువులన్*
యెవ్వరుజేరికొలుతురో * యివ్వసుధనువారుజెడుదు * రిదినిజము
సుమీ॥

కII కుమతులుకొందరుగురువులు * సమభావమటంచుశిష్య * సంపన్ను
లకున్ * తమనోటియెంగిలన్నము * మమతతొదినుడంచుపెట్టు *
మాయాన్వదులై॥

Dr K Dayanandaswamy eBooks



క॥ మరియుఁ గొందరుగురువులు * నరిసర్వమటంచుపుష్ప * సారంబు
లలో * నిరతముశిష్యులముంచుచు * వరకులసంకరులజేయు * వసు
ధనుగంటే॥

సీ॥ అవనిలో పలకొంద రతిరహస్యముగాను * చేరిదృష్టులుజేయుచేష్టలిట్లు *
పంచమకారముల్ పరమధర్మంబని * గురువుశిష్యులుజేరి గుప్తము
గను * మధుమాంసమైధున మలమూత్రములతోడ * తీర్ధప్రసాద
ముల్ దీసుకొనుచు * తనుమనధనములు తగగురుడొప్పించు * కొని
తానుకోరినకోర్కె దీర్చు * మనుచు యిదెమోక్షమందురుమందమతులు *
అకటవినరాదుకనరాదు ఆచలులెపుడు * శ్రీశికింద్రాపురనివాస చిద్వి
లాస । ధీరగుణసాంద్ర శ్రీలక్ష్మణా దేశికేంద్రా॥

## ప్రస్తావన

ఈ సాంప్రదాయములో అసాంప్రదాయకులనేకులు ప్రవేశించి తమ తమ స్వార్థచింతనలచే, కుచ్ఛిత కుతంత్ర కుబుద్ధులచే, ఈ సాంప్రదాయకులమని చెప్పుకొంటూ, తమ అనుకూలముగా పరిపూర్ణబోధ సిద్ధాంతములను పెడార్ధపరచి, ఈ బోధను కళంక పరచుచునార్నుకనుక ఈ. సాంప్రదాయ భక్తకోటి వారలు, ఇకముందు అటువంటి వారలకు తావు ఇవ్వకుండడమే శ్రీ సద్గురుమూర్తి, సిద్ధాంతమునకు, కీర్తివన్నెతెచ్చిన వారమగుదుము.

## విన్నపము

ఆ. వె. అచ్చు తప్పులున్న । అచలులలుగక ।
తప్పులుండెనేని । వొప్పుగాను ।
దిద్దుబాటుజేసి । దీనిమహాత్మ్యంబు ।
ప్రచురపరచ వలయు । సుచరితులకు॥

ఇట్లు
శ్రీ సద్గురు చరణ దాసుడు
దాసానంద

Dr K Dayanandaswamy eBooks




ఓమ్

ఇదివేదాంత విచారణ కథకాదు, జనన మరణ వ్యధమానుటకై
ఆగమనిగమోపనిషత్సాగరమథితార్థము.
పాండిత్య తర్క వితర్క అభిమానరహితులకు
రత్నములు ఇతరులకు రాళ్ళు. అందముగ ఘనులు మెచ్చెదరు.
చందురుడుదయంబందిన సింధువు చెలరేగునుగాని
చెరువులు బావులు కుంటలు నదులు చెలరేగవు.

గ్రంథకర్త.

Dr K Dayanandaswamy eBooks

ఓం

# "అహంకారమునకు నాశము కలదు"

"అహంకారమునకు గురూపదేశము వలన గలిగిన దృఢమనే అహంకారమునే ఒకగొడ్డలిగా నేర్పరచి దేహ మూలమైనట్టి అహంకారమును మొదటికిబాగాతెగవేయు వలెను. లేకపోతే అహంకారము కొంచము న్నను గొప్పదై దేశమంతానిండి అహంకా రము కనుల గప్పి యెదురు తన్నెరుగ నియ్యదు గనుక అహంకారునకు నాశము గలదు."

ఇవి శ్రీ శివరామదీక్షితులవారి వాక్యములు

Dr K Dayanandaswamy eBooks

## శ్రీ శివరామ దీక్షిత అచల గురుపీఠం స్థాపించినవారు



శ్రీ సాక్షాత్ శ్రీధరస్వాముల వారి ప్రియశిష్యులు

శ్రీ మద్బృహద్వాశిష్ఠ సిద్ధాంతనిర్ధారణులు

“బృహద్వాశిష్ఠము అను

శ్రీ శివరామ దీక్షితీయము పరిపూర్ణ

అచల గ్రంథము” రచించిన

శ్రీ మద్రామడుగు శ్రీ శివరామ దీక్షితుల వారు

శ్లో॥ వందారు జనమందారం। వందేహంతన్నిరంతరం।

రామడుగు వంశజంశుద్ధం। శివరామాఖ్య దీక్షితం॥

Dr K Dayanandaswamy eBooks



శ్రీమత్పరశురామ సీతారామస్వామి ప్రభువులవారి ప్రియశిష్యులు
శ్రీ శ్రీ శ్రీ మద్రాజాధిరాజమహారాజయోగీంద్ర చంద్రులైన
శ్రీ మద్భాగవత కృష్ణదేశిక ప్రభువులవారు

కందా॥ వినుము నేననుచు యెరిగే * తనువందునలేకబయ
లు తానిండినదౌ * కనుగొనుమదికనుగొని * యీ * త
నువుసు విడనాడుమింతె * తడువేలనోయీ * యీపని
కింక * గడువేలనోయీ * అనుమానముంటె నీపరయా
ము శివరాము * లను దీక్షతులు జేసె * సచలాగ్రంధమునం
త * తడువేలనోయీ * యీ పనికింక గడువేలనోయీ॥

Dr K Dayanandaswamy eBooks



శ్రీ మద్భాగవత కృష్ణదేశిక ప్రభు ప్రియశిష్యులు
శ్రీమత్పిల్లాన లక్ష్మణదేశిక ప్రభువులు



శ్రీ సచ్చిదానంద పగడాల వేంకటేశ్వర అవధూత స్వాములు



శ్రీభూమానంద మందిప్పలహనుమంత మహారాజ్ రాజయోగిగారు



శ్రీ పూర్ణానంద అరిగెరామస్వామి మహారాజ్ గారు

కం॥ శ్రీ కృష్ణు, వేమన్న, శివరామదీక్షితుల్।భాగవతకృష్ణుండు
భానుడనగా, జనక, శుక, సాందీప, జగదీశుబోధిదీ ॥పరమ॥

Dr K Dayanandaswamy eBooks

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీ గురవేనమః

శ్రీ పూర్ణానంద అరిగె రామస్వామి మహారాజుగారి

ప్రియ శిష్యురాలు



శ్రీ మహానంద ఈపూరు శేషసాయి రాజయోగి వారి

ధర్మపత్ని

శ్రీమతి ఈపూరు రత్నమ్మగారు, త్యాగమూర్తి

తమద్రవ్య సహాయము వలన "శ్రీశివరామ దీక్షిత

అచల గురుపీఠ సిద్ధాంత" గ్రంధములను

ధర్మోద్ధరణ చింతనతో ముద్రింపించు చున్నారు.

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురువేనమః

# పరిపూర్ణ బోధస్తోత్రం

శ్లో॥ యస్యాంతర్నాదిమధ్యం। నహికరచరణం। నామగోత్రం। నసూత్రం
నోజాతి ర్నైవవర్ణో నభవతి పురుషో। నానపుంసో నచస్త్రీ।
నాకారంనైవకారం నహిజననమరణం। నాస్తిపుణ్యం నపాపం
నోతత్వం తత్వమేకం సహజసమరస । సద్గురుం తన్నమామి॥ ౧

శ్లో॥ ఆత్మానాత్మవినాశహేతు మనిశం। సర్వాతిరిక్తం శుభం
పూర్ణాత్పూర్ణమనామయంసుఖతరం। సర్వాపవర్గ్యంపరం
సర్వజ్ఞానవినాశకం గురుపదం సర్వాత్మకం నిర్మలం
సర్వభ్రాంతివివర్జితం గుణహరం సంపూర్ణబోధంనమః॥ ౨

శ్లో॥ నజ్ఞాతం పరవస్తునిత్య మచలం। సత్యంస్థితం శాశ్వతం।
నిత్యానిత్యవివేక భేదరహితం। నిర్నామనిర్లేపకం।
సర్వప్రత్యయహీనకంచ సతతం। సర్వత్రసంస్థంపరం
వందేహం పరిపూర్ణబోధమనిశం। సందేహనాశం ప్రభుం॥ ౩

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీశివరామదీక్షిత ప్రభుమహారాజకీజై

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురు వేనమః

# శ్రీ శివరామదీక్షిత చూర్ణిక

శ్రీమద్గురు కరుణాకటాక్ష వీక్షణ। విచక్షణ సంపూర్ణ ఋగ్యజు
స్సామాధర్వణ। తర్క వ్యాకరణ। మీ మాంస భాట్టప్రభాకర। వేద వేదాంత
శాస్త్రాగమ అష్టాదశపురాణేతిహాస పరిశీలనం। శిష్యజన పరిపాలనం॥ ౧

నిత్యానిత్యవస్తువివేక। ఇహాముత్రార్థ ఫలభోగవిరాగ। శమదమ
శాంతితితీక్షా శ్రద్ధోపరతి। ముముక్షత్వ। స్వస్తిరారోహణస్పర్శ త్రివిధ దీక్షా
పరం భక్తజనవశీకరం ॥ ౨

యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమా
ధ్యష్టాంగయోగ మంత్రలయ హఠరాజయోగ। నిష్ఠాగరిష్ఠాత్మ ధ్యాన రాధా
యంత్ర షణ్ముఖీ శాంభవి ఖేచరి ముద్రాభ్యాస। ఆధార స్వాధిష్ఠాన మణిపూర
కానాహత విశుద్ధాజ్ఞేయ సహస్రార చక్రపరిశోధకం ఆత్మబోధకం ౩

ఆకాశవాయు రగ్నిజలపృధ్వీ శబ్దస్పర్శరూపరసగంధ శ్రోత్ర
త్వక్చక్షు జిహ్వాఘ్రాణ। వాక్పాణిపాదపాయూపస్థ। వచన దానగమన విసర్జ
నానంద మనోబుద్ధి చిత్తాహంకార। ప్రాణాపాన వ్యానోదాన సమానాన్నమయ
ప్రాణామయ మనోమయ విజ్ఞానమయానందమయ పంచకోశ విశేష విమర్శ
సచ్చిదానందం। వందితమునిబృందం॥ ౪

స్థూలసూక్ష్మ కారణ మహాకారణ విశ్వతైజసప్రాజ్ఞ ప్రత్యగాత్మ
సత్వరజస్తమ శుద్ధసాత్వీక। జాగ్రత్స్వప్నసుషుప్తి తూర్యావస్థఉకారోకార
మకార ఓంకారమాతృకాచతుష్టయవిచారణీయం। తను చతుష్ట యాతిశయం॥

ఈశ్వరతనుచతుష్టయ। విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృత ఈశ్వర।
సద్యోజాత వామదేవ అఘోర తత్పురుష ఈశాన పంచబ్రహ్మ। శరీర
నివృత్తి ప్రతిష్ఠావిద్యాశాంతి శాంత్యాతీత పంచవిషయ। క్రియాశక్తి జ్ఞానశక్తి

Dr K Dayanandaswamy eBooks



ఇచ్ఛాశక్తి ఆదిశక్తి పరాశక్తి పంచకళా। బ్రహ్మవిష్ణురుద్ర ఈశ్వరసదాశివ పంచకతోత్పత్తి। స్థితిప్రళయ సర్వసాక్షి। సూర్యచంద్రాగ్ని బ్రహ్మానందాతిశయస్థాన। సర్వకర్తృత్వ సర్వపాలకత్వ సర్వసంహారకత్వ సర్వనియంతృత్వ సర్వభోక్తృత్వ సర్వేశ్వరత్వాది షడ్గుణైశ్వర్య భోగానుభవం మహానుభావం.॥ ౬

ఇడాపింగళ సుషుమ్నాంతర్గత బంధత్రయం। రేచకపూరకకుంభక। మూలాంధర జాలాంధర వొడ్యాణబంధవిమోచన। శ్రవణమనననిధి ధ్యాస పణాశ్రమకులగోత్ర నామరూప షట్ప్రము। క్షుత్పిపాస జరా మరణ సుఖదుఃఖషడూర్మిరహితం। ముక్తికాంతసహితం॥ ౭

తత్వమస్యాది మహావాక్యార్థ లక్ష్యార్థ బ్రహ్మ జ్ఞానుసంధాన నాదుబిందుకాళాతీత అద్వయఅవాచ్య అచింత్య అవ్యయ నిత్యశుద్ధబుద్ధ ప్రజ్ఞానఘననిర్వికల్ప నిర్వచన నిర్వికార నిరాకార నిశ్శబ్ద నిరతిశయ నిరుపమాన నిర్మల నిర్గుణ నిరవయవ నిరంద్ర నిర్విశేష నిరుపద్రవ నిషిద్ధనిష్కర్మ నిష్కళంక నిష్ప్రపంచ నిరంజన నిరాభాస సర్వవికారశూన్య సహజామనస్క రాజయోగ సమాధ్యాధ్యక్షం। శ్రీ శివరామదీక్షం॥ ౮

తచ్చరణ సరసీరుహ యుగళసంజనిత మకరంద బిందుసందోహాస్వాద మత్తభృంగాయమాన శ్రీమత్కంబాలూరి అప్పబ్రహ్మ ప్రియ శిష్యరత్న పరశురామాన్వయాంబోధి శరదాత్రికాపూర్ణ సుధాకర శ్రీముద్గౌండిన్య మౌనిగోత్రోద్భవ కోటీశ్వరనామధేయ తత్పత్ని సుబ్బమాంబాగర్భ సంజాత వెంకటనారసింహ దాసోహం సతతం భజామి. ౯

ఇతి శ్రీమత్పరశురామ నరసింహదాసకృత

శ్రీ శివరామదీక్షిత చూర్ణిక

సంపూర్ణం

శ్రీ శివరామదీక్షిత ప్రభుమహారాజకీజై

శ్రీ పరశురామ నారసింహ్వా సద్గురుమహారాజకీజై

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురవేనమః

—: గురుపరం పరధ్యానం :—

# శ్రీ శివరామదీక్షిత గురుపీఠము

ఓంనమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సాంప్రదాయకర్తృభ్యో వంశ ఋషిభ్యో మహద్భ్యో నమోగురుభ్యః॥ సర్వోపప్లవరహిత ప్రజ్ఞానఘనప్రత్య గర్థో బ్రహ్మైవాహమస్మి అహంపదార్థరహితః॥

:— శ్రీ మహావిష్ణు సాంప్రదాయం :—

శ్లో॥ శ్రీబ్రహ్మవిద్యా గురువిష్ణుసూర్యం
శ్రీయాజ్ఞవల్క్యం జనకం శుకంచ
సాందీపమీశం కృష్ణంచ అర్జునం
వందేగురున్మే గురుపాదుకాంతం॥ ౧

—: శ్రీ శివరామదీక్షిత సాంప్రదాయం :—

శ్లో॥ శ్రీధరస్వామినం నిత్యం బోధకారణమవ్యయం
భావాతీతమహం వందే సుఖజ్ఞానైకనిర్మలం ॥ ౨

శ్లో॥ వందారు జనమందారం వందేహం తన్నిరంతరం
రామదుగువంశజంశుద్ధం శివరామాఖ్యదీక్షితం ॥ ౩

శ్లో॥ యస్యబోధోదయాత్సర్వం బ్రహ్మైవేత్యవగమ్యతే
శివరామే విధిఖ్యాతం తద్దైవతముపాస్మహే ॥ ౪

శ్లో॥ కామాదిరిపుహంతారం కారుణ్యామృతసాగరం
కంబాలూర్యప్పరాజాభిధానం వందేద్యమద్గురుం ॥ ౫

శ్లో॥ శ్రీమత్పరశురామాన్వయాబ్ధిచంద్రమనోరమం
నిత్యానందమహం వందే సీతారామగురుంపరం ॥ ౬

శ్లో॥ నిత్యంసాంద్రకృపారసంవిదిత భావాభావ శుత్యున్నతం
ద్వంద్వాతీతమత్పరం పరమకల్యాణాత్మతత్వంవిదుం

Dr K Dayanandaswamy eBooks



బ్రహ్మానందమయం సుబోధనిలయం స్వానందభావంసదా
శ్రీమద్భాగవతాన్వయాబ్ధి విలసత్ శ్రీకృష్ణచంద్రంభజే ॥ ౭

శ్లో॥ శ్రీవత్సగోత్రకలశాంబుధి పూర్ణచంద్రం
శ్రీకృష్ణపాదకమలామృత పానభృంగం
శ్రీఫీలుకానవంశాంబుధి రేవజాతం
శ్రీలక్ష్మణార్య మనసా స్వగురుంభజామి । ౮

శ్లో॥ అచలపరిపూర్ణ కేవలాత్మస్వస్వరూపకం
ఫీలుఖానలక్ష్మణప్రభు దేశికేంద్రకారణం
బృహద్వసిష్ఠసద్విచార సాధుమార్గవర్తనం
సచ్చిదానంద వెంకటేశ్వర సద్గురుం భజామ్యహం ౯

శ్లో॥ వెంకటేశ్వర పాదా రవిందామృత రసాయనం
పిబన్మత్త మనోభృంగం హనుమంతం గురుం భజే ॥

శ్లో అస్మద్గురుసమారంభాం కృష్ణసాందీపమధ్యమాం
శ్రీ మహావిష్ణుపర్యంతాం వందేగురుపరంపరాం ॥ ౧౦

శ్రీ శ్రీ శ్రీ

—: లఘుపూజ :—

శ్లో॥ బ్రహ్మానందంపరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం
ఏకంనిత్యంవిమలమచలం సర్వధీసాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తన్నమామి ॥ ౧౧

శ్లో॥ ధ్యానమావాహనం సింహాసనం పాద్యంత దైవచ
అర్ఘ్యమాచమనియ్యంచ స్నానంపంచామృతైస్సహ ॥ ౧౨

శ్లో॥ శుద్ధోదకంవస్త్రయుగ్మం యజ్ఞసూత్రం విభూషణం
విలేపనంచాక్షతాంచ పుష్పం స్వర్ణవినిర్మితం ॥ ౧౩

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ ధూపందీపంచ నైవేద్యం పానియ్యం ఫలమేవచ
తాంబూలం దక్షిణా ర్తిక్యం మంత్రపుష్పం ప్రదక్షణం ॥ ౧౪

శ్లో॥ నమస్కారం దేశికేంద్ర మయా తుభ్యం నివేదయేత్
కృపయా గృహ్యతాం స్వామిన్ న్యూనాధిక్యంనచింతయా ॥ ౧౫

శ్లో॥ లఘుపూజావిధిం భాగవతకృష్ణద్విజన్మనా
రచితంశ్రోతృవక్తృణా మిదం మోక్షకరంపదం ॥ ౧౬

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ భాగవతకృష్ణ ప్రభుమహారాజకీ జై
శ్రీ పీలుకానలక్ష్మణ ప్రభుమహారాజకీ జై

## పరిపూర్ణ ఆచలధ్యానం

శ్లో॥ పూర్ణమేవనిరాలంబం । అగ్నేయేనిర్గుణంతదా
దక్షిణేనిత్యశుద్ధంచ । నైఋత్యేనిరుపద్రవం ॥

శ్లో॥ పశ్చిమేనిష్కళంచైవ । వాయువ్యేచనిరంజనం
ఉత్తరేచ నిరాకాశం । యీశాన్యేనిర్మలోభవేత్ ॥

శ్లో॥ ఊర్ధ్వమేవనిరాకారం । అధశ్చనిర్వికారకః
అంతర్బహిశ్చపర్వత్ర । అచలోయంసనాతనః ॥

## పరాపూజా

శ్లో॥ పూర్ణస్యావాహనంకుత్ర । సర్వాధారస్యచాసనం
స్వచ్ఛస్యపాద్యమర్ఘ్యంచ । శుద్ధస్యాచమనం కుతః ॥

శ్లో॥ నిర్మలస్యకుతస్స్నానం । వస్త్రం విశ్వోదరస్యచ
నిరాలంబ స్యోపవీతం । రమస్యాభరణం కుతః ॥

శ్లో॥ నిర్లేపస్య కుతోగంధః । పుష్పం నిర్వాసనస్యచ
నిర్గంధస్య కుతోధూప । స్వప్రకాశస్య దీపకం ॥

శ్లో॥ నిత్యతృప్తస్య నైవేద్యం । నిష్కామస్య ఫలంకుతః
తాంబూలంచ విభోకుత్ర । నిత్యానందస్య దక్షిణా ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ స్వయం ప్రకాశమానస్య । కుతో నీరాజనాదికం
ప్రదక్షిణ మనంతస్య । అద్వితీయస్యకా స్తుతిః ॥

శ్లో॥ అంతర్బహిశ్చ పూర్ణస్య । కథముద్వాసనం భవేత్
ఇయమేవ పరాపూజా । సర్వావస్థాసు సర్వదా ॥

శ్లో॥ ప్రేమబుధ్యాసు సర్వేశో । మనోదేవో నివేశయేత్
ఏషా మజ్ఞానజీవానాం సమస్తారిష్టశాంతయే ।
యద్యబోధవ్య మఖిలం । తత్తద్బ్రక్తాబ్రవీమ్యహం ॥

ద్వాదశాక్షరి.

అస్యశ్రీ ద్వాదశాక్షరి మహామంత్రస్య । అచలఋషిః । అవినాశ ఛందః । అభవో దేవతా । అమృతం బీజం । అప్రమేయ శక్తిః । అయమాత్మ తత్వమస్యాది జ్ఞానరహితంకీలకం । అఖిల కాలేషు పరిపూర్ణ మస్తి మాయానహిత మేతత్ప్రపంచం నాస్తీతి నిశ్చయ సిద్ధ్యర్థం ద్వాదశాక్షరీ మహామంత్రజపం కరిష్యే ॥

అథకరన్యాసః

ఏతన్మిథ్యా-అంగుష్ఠాభ్యాంనమః । శుద్ధవియత్ = తర్జనీభ్యోన్నమ కించిన్నాస్తి= మధ్యమాభ్యాన్నమః । ఏతన్మిథ్యా = అనామికాభ్యాంనమ శుద్ధవియత్ = కనిష్టికాభ్యాన్నమః । కించిన్నాస్తి= కరతలకరపృష్టాభ్యాం నమః ॥

అథహృదయాదిన్యాసః

ఏతన్మిథ్యా= హృదయాయనమః । శుద్ధవియత్=శిరసేస్వాహా । కించిన్నాస్తి=శిఖాయైవషట్ । ఏతన్మిథ్యా=కవచాయహుం । శుద్ధవియత్ = నేత్రత్రయాయ వౌషట్ । కించిన్నాస్తి= హస్త్రాయఫట్ । దృష్టదర్శన దృశ్యాదిసహితా ॥ అహంపదార్థరహితః భూర్భువస్సువరోమితిదశ దిగ్బంధః ॥

Dr K Dayanandaswamy eBooks



అథధ్యానం.

శ్లో॥ అచలం చాద్యం । సర్వలోకేషు పూర్ణం
సర్వాతీతం । స్వానుభూతావ గమ్యం
సర్వాబాధ్యం । సర్వకర్తృత్వశూన్యం
సర్వావేద్యం । సర్వరహితం నమామి ॥

శ్లో॥ అవాచ్యం హ్యఖండం । హ్యలక్ష్యం హ్యబాధ్యం
హ్యసంగ్యం హ్యవేద్యం । హ్యచింత్యం హ్యరూపం
హ్యసాధ్యం హ్యనాద్యం । హ్యతీతం హ్యనంతం
హ్యశుద్ధంహ్యబుద్ధం । హ్యనామం నమామి ॥

శ్లో॥ మృత్యుజన్మ భయదుఃఖవర్జితం
సర్వదృశ్య దృగ్ద్రష్ట నాశనం
అప్రతర్క్య మమలం నిరామయం
అనుపమాన మచలం నమామ్యహం ॥

శ్లో॥ నిత్య పూర్ణాయ సత్యాయ । నిశ్చలాయ నిరీహ్యతె
నిర్మలాత్మ స్వరూపాయ । నిర్గుణాయ నమోనమః ॥

శ్లో॥ ఏతన్మిధ్యా శుద్ధవియత్ । కించిన్నాస్తీతితేమయా
కృపయా పరమం ప్రోక్తం । భజాగ్రేద్వాదశాక్షరం ॥

అ థ మ నుః,

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఏత | న్మిథ్యా | శుద్ధ | వియత్ | కించి | న్నాస్తి. |
| ఈ | వృత్త | బట్ట | బయలు | ఏమి | లేదు. |

షోడశాక్షరి.

అస్యశ్రీషోడశాక్షరీ మహామంత్రస్య । నిరంజనఋషిః । నిరహంకారఛందః । నిరామయనిరాకాశో దేవతా । నిరావరణబీజం । నిస్త్రైగుణ్యశక్తిః । నిర్గుణప్రజ్ఞానరహితకీలకం । నిఖిలకాలేష్వమాయా సహితభూతపంచకనిర్మిత

Dr K Dayanandaswamy eBooks



దశేంద్రియ, పంచప్రాణ మనోబుద్ధిసహిత, సూక్ష్మశరీరహిత, సిద్ధ్యర్థం, షోడశాక్షరీ మహామంత్రజపం కరిష్యే॥

అథకరన్యాసః

నిర్మూలం-అంగుష్ఠాభ్యాంనమః । ఏతత్-తర్జనీభ్యాం నమః । జ్ఞానాచ్ఛరీరం-మధ్యమాభ్యాంనమః । నాస్తి-అనామికాభ్యాంనమః కేవలం-కనిష్ఠికాభ్యాంనమః ॥ నిర్మూలమేతదాజ్ఞానాచ్ఛరీరం నాస్తి కేవలం-కరతల కర పృష్ఠాభ్యాంనమః ॥

అథహృదయాదిన్యాసః

నిర్మూలం-హృదయాయనమః । ఏతత్-శిరసేస్వాహా । జ్ఞానచ్ఛరీరం-శిఖాయైవషట్ । నాస్తి-కవచాయహుం । కేవలం నేత్రత్రయాయ వౌషట్ ॥ నిర్మూలమేతదాజ్ఞానచ్ఛరీరంనాస్తికేవలం-హస్త్రాయఫట్॥ సమస్త నిర్మోహాయ, త్రైకాలేషు, మద్రహిత, నిశ్చయోభూర్భువస్సువరోమితిదశ దిగ్బంధః॥

అథధ్యానం

శ్లో॥ సర్వనిగమగుహ్యం । శాశ్వతం సార్వకాలం
సకలదివిజవంద్యం । సర్వదిక్పూర్ణమచలం
సకలభయనివారం । సర్వలోకాంతరస్థం
సకలమునిహృత్స్థం । సర్వదేశప్రశస్తం ॥

శ్లో॥ సజ్ఞాతంపరవస్తురూపరహితం । నిస్తేజమమృతంసదా
నిశ్శబ్దం నిరుపాసనం నిరుపమం । నిర్దేశపూర్ణస్థితం
నిత్యాభాసవివర్జితం విహితన । వ్యాపారశూన్యంసదా
నిస్సంగం నిరుపాధికం నిరవయం । నిత్యంహృదింభావయే ॥

శ్లో॥ ఆనందరహితోస్మినిత్యమచలం
నిర్ఘాతనిర్ఘోతనిరింద్రియత్వం
నిర్మోహనిర్ద్వంద్వ నిరూపసత్యం
మహద్గురుం నిత్యమహంనమామి ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ నిరాలంబాయనిత్యాయ । నిర్మలాయనిరంజన
నిత్యశుద్ధాయబుద్ధాయ । వస్తుమంత్రహితం నమః ॥

శ్లో॥ నిర్మూలమేతదాజ్ఞాన । శ్చరీరంనాస్తి కేవలం
షోడశాక్షరితత్ సిద్ధ । మిమవ వ్యనిరంథజే ॥

అథమనుః

నిర్మూల మేతదా, జ్ఞాన, శ్చరీరం నాస్తి, కేవలం.
మూలంలేని యీా, గుర్తెరిగే, శరీరం యేమి, లేదు.

పంచదశి - దృష్టాంద్రాష్టాంతం

శ్లో॥ స్వప్నేప్రతీయమానాని రూపానిచ యథాతథా ॥
కర్పూరదీపసంయోగం జ్యోతిరూపం యథాతథా ॥

దృ॥ కలలోదోచిన శరీరాలేలాగో అలాగే.

ద్రా॥ కర్పూరము కళిక కూడితే యేలాగో అలాగే.

శ్లో॥ ఇతి మంత్రసమా నైవ । సాందీపగుర్వగ్రణి
కృష్ణస్యమస్త కేనస్య । హస్తంతూష్ణీంబభూవహ ॥

శ్రీసద్గురుచరణారవిందార్పణమస్తు.

# శ్రీ శ్రీధరస్వామివారికృతం

## నిర్వాణ ద్వాదశ శ్లోకములు - అచలవిషయం

1\. శ్లో॥ ఆత్మానముఖిలాధారం - త్యక్త్వాహ ననయా సహ - సదా సుషుప్త్యవస్థస్తే - జ్ఞానకర్మ వివర్జితాత్ ॥

2\. శ్లో॥ కర్తృత్వం కారయితృత్వం - సదానాస్తికదాచిత్ - సదా సుషుప్త్యవస్థస్తే - భ్రమమూల వివర్జితాత్ ॥

Dr K Dayanandaswamy eBooks



3. శ్లో॥ సదాశరీర రహితం - జన్మకర్మ నివారణాత్ - సదా సుషుప్త్యవస్థస్తే - జ్ఞానకర్మవివర్జితాత్ ॥

4. శ్లో॥ ఏకస్యమూలం శూన్యంహి - ఏకంనాస్తికదాచన - సదా సుషుప్త్యవస్థస్తే - విశిష్టాద్వైతవర్జితాత్ ॥

5. శ్లో॥ సర్వమస్తీతికో వేద, నాస్తీతికేన నిర్ణయః - సదా సుషుప్త్యవస్థస్తే - అస్తినాస్తీతివర్జితాత్ ॥

6 శ్లో॥ చిత్రావిచిత్ర సామర్థ్యం - జ్ఞానేనసహనశ్యతి - సదా సుషుప్త్యవస్థస్తే - జ్ఞానజ్ఞానవర్జితాత్ ॥

7. శ్లో॥ సదావికారరహితం, భావాభావవివర్జితాత్ - సదా సుషుప్త్యవస్థస్తే - సర్వద్వంద్వనివారణాత్ ॥

8. శ్లో॥ సదాసదస్ద్రహితం, సుఖదుఃఖవివర్జితాత్ - సదా సుషుప్త్యవస్థస్తే, చిజ్జడద్వంద్వవర్జితాత్ ॥

9. శ్లో॥ ఉత్పత్త్యాదిత్రయం శూన్యం, కార్యకారణవర్జితాత్ - సదా సుషుప్త్యవస్థస్తే - విభాగరహితంసదా ॥

10. శ్లో॥ విభాగాస్యం మూలశూన్యం - సర్వద్వైతప్రకారతః సదా సుషుప్త్యవస్థస్తే - నతుజన్మకదాచన ॥

11. శ్లో॥ నామభావోనచంజ్ఞానం, ధ్యానకర్మనచక్వచిత్ - సదా సుషుప్త్యవస్థస్తే - సాధనద్వయవర్జితాత్ ॥

12. శ్లో॥ సదా అద్వంతరహితం, అంతర్బాహ్య వివర్జితాత్ - సదా సుషుప్తవస్థస్తే - శ్శంకానాస్తికదాచనా ॥

ఇతి, శ్రీ శ్రీధరస్వామి విరచిత నిర్వాణ, ద్వాదశ శ్లోకములు సంపూర్ణం.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ మద్బృహద్వాశిష్ఠమను

# శ్రీ శివరామ దీక్షితీయము

ప్రథమ భాగము

(ఆరు ప్రకరణములు)

గ్రంథ ముద్రణకర్త

శ్రీదాసానంద ఈపూరు శేషసాయి

— ఇతి శ్రీ మద్రామడుగు శ్రీ శివరామదీక్షితప్రణీతము —

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీగురుభ్యోనమః

-: బృహద్వాసిష్ఠము :-

అను

# శ్రీ శివరామ దీక్షితీయము

## గురుశిష్య ప్రభాష ప్రకరణము

అందరు 'ప్రబంధ'కల్పనాకథ' యని పలుకుచునే యుందురు. అది అబద్ధమా, నిజమేకదా ! గురువులేనియెడల గురితెలియదు. మేము అనుభవమువల్లనే తెలుసుకున్నాము. అనుభవమనగా తిండిగాదు. ఆలోచనే చక్కగా చేయవలెను. వంకర ఆలోచన గారాదు మొదలువంకర అయితే తుదవెళ్లా వంకరే అగునుగనుక వంకరలేనిమార్గము దెలియవలెను.

గురువు యెటువంటివాడనగా ఓడనడుపుటయందు సారథిగానగుచున్నాడు. గురువునకు పదిరెండు సంవత్సరములు సేవచేయవలెను. దీర్ఘకాలము గురువుసేవచేతగాని భ్రాంతిరహితులుకారు. శిష్యుడు యేమైన తొందరపడనీగాక, గురువునకు సహనముగలుగవలెను, మాటల వల్లననే బోధచేయుచుండవలెను. తొందరపడుటకు అహముచునమ్మిన మార్గమా లేకపోతె కండ్లు ముక్కు చెవులు మూసుకొని చూడమని యనడమా, నాదము వినుమని అనడమా, నడినెత్తిన చెయ్యిపెట్టి నీవే నేను నేనే నీవు అని పలుకడమా, తననీడచూచుకొని మీద ఆకాశమందు చూడమని అనడమా, యిది ఆమార్గముకాదు. యీ మార్గము తెలియడము దుస్తరము. తెలిసినతరువాత సులభము. తెలిసిన తరువాత తాను నిత్యమనే ఆశ

Dr K Dayanandaswamy eBooks



వుండదు అపుడు నరకములేదు. స్వర్గములేదు. అనుభవములేదు, యేదిలేదు, యేలాగున తెలియగలరు.

ఈ ఉపదేశమునకు మంత్రములేదు, తంత్రములేదు. యోగములు గావు, ధారణములుగావు, క్షేత్రములుగావు, వ్రతములుగావు తపములుగావు, యజ్ఞములుగావు, మహాసూక్ష్మసులభము ఈ సులభము పది రెండు సంవత్సరములు శోధించవలెను. ఆచార్యము మరువకయుండవలెను ఆపరణాంతము యుండవలెను.

ఈ ఉపదేశము కోరినవారు గురువుదగ్గరకు వెళ్ళవలెను. ఆ గురువు నడతలు ఆపూరివారిని అడిగి తెలుసుకోవలెను. వారు యుక్తముగాచెప్పి రాయనా, ఆగురువుయొక్క శిష్యులను చేరవలెను. వారిని విహితపరచుకొనవలెను. గురువుదర్శనము చేయించుమని అడుగవలెను. ఆ గురుశిష్యులు యేలాగున వందనాది క్రియలు చేయుదురో, వారివలె తాను జరిగించవలెను. అగురువును తండ్రిగానున్ను, అగురుభార్యను తల్లిగానున్ను భావించవలెను. భక్తిశ్రద్ధలు గలిగియుండవలెను.

అహంకారము వదలవలెను. అభిమానము విడువవలెను. గురునింద వినరాదు, గురుద్రోహము చేయరాదు. కులత్యాగము ఆచార త్యాగము చేయరాదు, కులదూషణ చేయరాదు. కులగురువుల నిందించరాదు. పరస్త్రీలను తల్లిగా భావించవలెను. పరద్రవ్యము మంటి పెళ్ళవలె చూడవలెను. సకల భూతములను తనవలెనే భావించవలెను. దేహార్థప్రాణములు గురువునకు సమర్పించవలెను దేహముతో గూడిన ఆత్మను దెలియరాదు. తాశూన్యము కావలెను. తాననే భావముకూడదు. శంకరులవారికి అహంభావములేదు. శివోహమ్మనుట వాచ్యార్థము. శుకులవారికి అహంభావము లేదు. జనకులవారికి అహంభావము లేదు వాచ్యార్థముగాని లక్ష్యార్థమందున అహంభావము లేదు. లక్ష్యార్థమందు అహంభావము కలిగితే ద్వైతమే సిద్ధించెను. ద్వైతము లేదనే యనిరి.

Dr K Dayanandaswamy eBooks



అద్వైతమందు ఒకటి కలదన్నారు. ఒకటి కలిగితే అద్వైతమేకాని. ఒకటి యెప్పుడుగలదో రెండోది అప్పుడె గలదు. ఒకటి రెండవుచున్నవి. రెండేమూడవుచున్నవి. ప్రపంచమందు చూడలేదా? ఒకరికి యిద్దరై యిద్దరికి ముగ్గురై ముగ్గురికి ముగ్గురైఅరుగురికి అనేకులై యీలాగు అంతటా నిండుదురు. గనక అంతా శూన్యమయ్యేయున్నది. శూన్యము అనగా తానే శూన్యము. తాను యెప్పుడు లేకున్నాడో అన్ని అప్పుడే లేవు. తాను ఉండే వాడు తక్కినవి లేకపొయ్యేవికావు. తాను ఉంటెఅన్ని కలవు లేకుంటేయేది లేదు శూన్యవాదమని అందురు. తాను గలిగినపుడు శూన్యముయేలాగున ఆయెను? తనను ఒకరు కనపడకపోయిరా తాను లేకపోవుట శూన్యము తన్ను నమ్మితే నాశమేగాని నాశము లేనిది తాను గాబోడు.

తనకు తానే కాని తనకు యేమిలేదని కొందరందురు. అది నిజము కాదు. తానేలేదు. తానులేకుంటే ఆగామి సంచిత ప్రారబ్ధకర్మములు యెట్లు గలుగును? ప్రారబ్ధమెక్కడి నుండి వచ్చెను? మోక్షము యేవంక నుండి మొలచివచ్చెను? ఈభ్రమలన్నియు అహంకారధర్మములు, శరీరధర్మములు.

ఈ అహంకారమే నరకము. ఈ అహంకారమును. యెవరూ వదలజాలరు. అహంకారము దేనివలన గలిగెనో దానిని విడువవలెను. అహంకారమునకు మూలము యేమైనది గురువువలన తెలియును. అహంకారముగల గురువును వదలవలెను. తిరిగి చూడరాదు. అహంకారమువలననే అందరు నరకమును పొందుచున్నారు. అహంకారమును వదలకనేకదా రావణాసురుడు నశించిపోయెను. అహంకారమువలననే గదా శత్రుమిత్రులు గలుగుచున్నారు. అహంకారములేనివారికి జనన మరణములు లేవనే సిద్ధాంతము అహంకారము లేనివారిని దెలిసికొనుట దుర్లభము అవుచున్నది గధా! అహంకారమును గురూపదేశము వలనగాని తెలియజాలరు. అహంకారమును వదలినవాడు త్రిమూర్తులకన్నను అతిశయుడు. అహంకారము నరకమును పొందించును గాని సంశయములేదు. అహంకారము జనులకు యమధర్మరాజు, వైతరణీనది గదా. అహంకారముగలవారిని జూచి శరణుపొందియైన

Dr K Dayanandaswamy eBooks



విడువ వలెను. అహంకారముగల వారు పైకొనివత్తురు. వివాదపడుదురు, అహంకారము లేనివారు నశించినవారే, ఉన్నవారుకారు.

గురువునకు అహంకారములేదు. త్రిగుణములులేవు. మనస్సు లేదు. గురువునకు సేవచేయునివానికి సూచనగలుగనేరదు. గురువు చెప్పినయుక్తిని మనస్సున మరువకూడదు. గురువుకన్నను దైవము హెచ్చని పలుకకూడదు. దైవముకైనా అహంకారము కలదు గాని గురువున కెన్నటికి అహంకారము కలుగదు. ఎరుకలేదు; మరుపులేదు. గురువు యొక్క ఋణము యెవరు తీర్చుకోగలరు? దుస్తరము గురువు జన్మమునకు నాశకారుడు. జననమరణములు పోగొట్టును. గురువుఅనుగ్రహము పొందినవాని పాదరేణువు నెవరు బోలరు. గురువు చెప్పినవెనుక గురువు లేడు, శిష్యుడు లేడు, యెవరు లేరు. గురువును నిందించినవానికి నరకమే శాశ్వతము, చాండాలుడు. గురువు అనుగ్రహము పొంది దూషించు వానికంటె గాడిద మేలు. గురువు యేర్పడిన పిమ్మట పందియైనవాడు పందేయవును. గురువు కలిగిన పిమ్మట కుక్కయైనవాడు కుక్కకడుపుననే పుట్టును.

గురువునకు గుణముగలదా, కుక్కకున్న గుణము గురువుకు లేదనే అన్నాడు. గురువు కుక్కని అనరాదు. గురువు కుక్క అయితే కుక్క బ్రతుకే యగును. గురూపదేశము గలవారికే ఈ వాక్యగ్రంథము ఇవ్వవలెను ఇతరుల కివ్వరాదు, ఒకరు వినరాదు. గురుపుత్రులు ప్రార్థించితే తాత్పర్యము దెలియునటుల బోధించవలెను. ఈ గ్రంథవాక్యములు అహంకారము లేనివారలకు మాణిక్యములు, యితరులకు నల్లబొగ్గులు, చిల్లపెంకులు. ఎవరైన గురూపదేశమై యీ వాక్యములు వినుచు మనస్సునకందక చలచిత్తమొందువారిని లెస్సగావినుమని బోధచేయవలెగాని అసూయపడరాదు. అసూయపడువారే అహంకారులు వారికి అహము వదలనే లేదు.

ఇతి

శ్రీ శివరామ దీక్షిత ప్రభావే వేదాంత విచారణే

గురుశిష్యప్రభావప్రకరణే సమాప్తః

ప్రథమోధ్యాయః

Dr K Dayanandaswamy eBooks



శ్రీ సద్గురువరబ్రహ్మణేనమః

# వర్ణనిరసన ప్రకరణము

కలలో తనగర్భమున బ్రాహ్మణుడు, రాజు, కోమటి, తురక, చాండాలుడు కొమాళ్లుగా గల్గినట్టు తోచినది. ఇందులో యేవర్ణము గలవాడు తనకొడుకగును, ఏయేకులమువారు నిషేధింపబడుదురు, తనది యేకులము? తల్లిని అజ్ఞానకాలమందు తెలియకపోయెను. జ్ఞానకాలమందు తెలియబడెను.

కొందరు పెత్తండ్రి పినతండ్రుల కుమార్తెలను వివాహము చేసికొనుచున్నారు. వారికి నరకములేదట. కొందరు భార్యలకు శుశ్రూష కులాచారము ననుసరించిచేయుచున్నారు. వారికి నరకము లేదట. కొందరు స్త్రీలు పెనిమిటి చనిపోయినవెనుక మరియొకరిని అంగీకరించి సుఖమును పొందుచున్నారు. వారికి దోషములేదట. కొందరు స్త్రీలు కడగానున్న రోజుననే స్నానము చేసి యింట్లో కలియుచున్నారు. వారు మహా ఆచారపరులట. కొందరు మూడురోజులకు కలియుచున్నారు. వారికి పాపములేదట. కొందరు నాల్గురోజులకు కలియుచున్నారు. ఈలాగున కడగా ఉండుట సహజమేకదా ! ఏయే వర్ణములకు ఏయేనియతములో ఆయానియతములు తప్పితే ఆయావర్ణములకు దోషములట. అది ఆలాగు ఉండనిమ్ము.

జననమరణములు యెటువంటివి ? జననములుభేదించుట యేలాగు ? సంగమక్రియలు మూలము. ఆమిథునకర్మమువల్ల రేతోజనితమైతేకదా శరీరములు గలుగుచున్నవి.

ఆశరీరములకు అన్నముగదా కారణమగుచున్నది. అన్నము పరిశ ఒకటి ఆయెను. అన్నరసమే యింద్రియమాయెను. ఇంద్రియములే దేహములాయెను. ఇందులో తారతమ్యము యేలాగునగలిగెనో గాని తెలియరాదా ? భక్షణకు కొందరు పశుమృగాదులను అనుభవించుచున్నారు. కొన్ని మృగాదులు మనుష్యుల భక్షింపుచున్నవి. కొందరు 'అహింసః పరమో

Dr K Dayanandaswamy eBooks



ధర్మ' మని స్వల్పజీవుల ననుభవించుచున్నారు ఏలాగనగా ధాన్యములు జీవులే 'జీవోజీవస్యభక్షణ' అని ఉండనేఉన్నది గనుకనే భేదములేదు.

సకలజీవులు కలలోవస్తువులవలెనే పుట్టుచున్నారు. కలలో వాటి వలెనే లేకపోవుచున్నారు. కులములను యెవ్వరుచూచినారు ? గోత్రములను యెవ్వరుచూచినారు? కులగోత్రములను అహంకారమే యేర్పరచినది. అహంకారము ఒకటేగాని అహంకారమునకు యేమికులములు గలవు ? అహంకారము యేకులముకాదుగదా ? యేకులమునకు ఆకులమే. కులములు అనగా గుణములు గాని రూపమునకు యేమిగుణములు ? యెనబదినాల్గులక్షల వన్నెలు. వన్నెలన్నవి కులములే. ఆకులములన్నవి గుణములే రూపములకు కులములులేవు. అహంకారము రూపమై అ రూపమునకు అనేక రూపములాయెను. అట్టి అహంకారమునకు రూపములనుబట్టి కులములని, గోత్రములని అహంకారభేదములేర్పరచి తానేర్పరచిన కట్టుదిట్టములలో అహంకారముగలసి నెత్తికెక్కి మోటుబారి తిరుగుచున్నదిగదా. అహంకారమునకు గురూపదేశమువలన గలిగిన ధృఢమనే అహంకారమునే ఒకగొడ్డలిగా నేర్పరచి దేహమూలమైనట్టి అహంకారమును మొదటికి బాగా తెగవేయవలెను. లేకపోతే అహంకారము కొంచమున్నను గొప్పదై దేశమంతా నిండి అహంకారము కనులగప్పి యెదురు తన్నెరుగనియ్యదు గనుక అహంకారునకు నాశముగలదు.

నాశము గలిగినగాని అహంకారము నాశముగాదని తెలియనేరని మూర్ఖులు అహంకారమును లెస్సగ పాదుచేసి దానిని వదలకుండాజేసి అహంకారము బ్రహ్మమనియు ఆబ్రహ్మమే తానని తానే శాశ్వతమని అహంకారము అనుకొనుచున్నది. గాని తెలియనేర్చుకొన్న వివేకికి అహంకారము లేదు. ప్రపంచములేదు, పరమాత్మలేదు జీవుడులేడు. అహంకారమును యెవరూ గురుతెరుగరు. అహంకారము లేనేలేదు.

బ్రాహ్మణకులము శ్రేష్ఠమనిచెప్పుదురు. "శ్వపచోపిమహాపాల విష్ణుభక్తిర్విహీనతే" అని చెప్పుచున్నది. బ్రాహ్మణుడైనను విష్ణుభక్తిలేనివాడు

Dr K Dayanandaswamy eBooks



కుక్కను వండుకొని తినేశ్వపచుండని చెప్పుచున్నారు. నారదుడు దాసీ పుత్రుండట. అతను భగవద్భక్తివలన బ్రహ్మఋషి అయినాడట. విదురుడు శూద్రుండట. అతనియింట భగవంతుడు భోజనము చేసెనట. వాల్మీకులు బోయవాడట అతను మహాఋషియై రామాయణాది గ్రంథములు జేసెనట. జనకుడు రాజట. అతను కులశ్రేష్ఠుడైన శుకులకు గురువాయెనట వాణిజ్య వృత్తిజేయువాడు తులాధారుడట. అతను వైశ్యకులమట. మహాత్ముడైనాడట. కటికెకాయముచేత జీవనము జేయువాడు ధర్మవ్యాధుడట. అతనుశూద్రుడట మహాఅతిశయుడట. ఈలాగున అనేకహీనకులములు ఘనమైనకులములాయె నట. అనేకఘనకులములు హీనకులములాయెనట. ఈ కులములకు నిరుకు లేదు. కలలో మునిగి తేలువారికి ఒకజన్మమందు బ్రాహ్మణుడైతె మరియొక జన్మమందు మాలవాడగును. ఒక జన్మమందుమాలవాడైతే మరి యొకజన్మ మందు బ్రాహ్మణుడగును. ఒక జన్మమందు కుక్క అయితె మరియొకజన్మ మందు నక్క యగును. ఒకజన్మయందు యేనుగు అయితె మరియొకజన్మ మందు పంది అవును. మేము కులనిరసనను ద్వేషముగలవారలమై చేయలేదు. శాస్త్రములు నిరోధించి వాటిని చదువకను పోలేదు శాస్త్రములు చదువుట వల్లనే మాకు యీతిప్పలు గలిగినవి. చదువని శూద్రాదులకు చలన మొకప్పుడును కలుగదు. అందులో వివేకులు చదివినవారి మాటలు వినిచలనమును పొందుచున్నారు. ఈకులములో మనుష్యులు గాడిదలైనారు. కుక్కలైనారు పందులైనారు, చెట్లైనారు, గుట్టలైనారు. అని చెప్పితే కోప మేమో. అది నే చెప్పితే కోపమే. నేను యెదుటనున్నాను. కనుకనేఅందరితో మాట్లాడుతాను. కనుక కోపము. నేను లేకుంటే యెవరికి కోపములేదు. నేను లేనేలేను. నాకు కోపములేదు.

మీరు గలరు మీకు కోపము గలదు. మీకు అగ్నిగలవు. మీకు దేహము గలదు. అది శాశ్వతమేమో అది వెండికొండేమో. అది బంగారపుకొండేమో, అదిఒకచెట్టేమో, అది యొక బండేమో, అది పురుగుల గుంటేమో, మీ దేహమువంటి దేహముగాదేమొ, యీదేహము మంటిపాలుగాదేమో, యీ దేహము కలవలెగాదేమో, ఆహా మీ మనస్సు కుదిరికకు మీ యేక చింతను,

Dr K Dayanandaswamy eBooks



మీ గట్టిపట్టుకు, మీ దృఢమునకు, మీ నిశ్చలానకు మీ అపేక్షకు మీ ముచ్చటలకు, మీచమత్కృతులకు, వేరుగా ఆలోకము గలుగక యేలాగునపోవును? మాకు ఆలోకము లేదు ఈ లోకములేదు. ఆ ముచ్చటాలేదు. ఈ ముచ్చటాలేదు. చలనములేదు. నిశ్చలము లేదు. మాకుజ్ఞానమైనలేదు. అజ్ఞానమైనలేదు మాకు యేది లేదు.

కష్టేఫలిః అన్నారు. మేము వ్యవసాయము చేయలేదు. దున్నకనే పెట్టినాము. కొయ్యకనే పండెను. మాటల పందిరి పెట్టినాము. అది మాకు చల్లగానేయున్నది. అందులోనే మేముయున్నాము. మాకు యెండ తగులనే లేదు. మాటల పందిరిగనుకనే మాకు ఆపందిరి విచ్ఛిన్నముగాదు. ఎప్పుడు యెండతగులదు. మాటలకు పేదరికము గలదా? మీవలె మాకు కష్టము లేదు, సుఖము లేదు. మేము ఒకనాడు అందల మెక్కనూలేదు. బోర్లపడనూ లేదు, విరుగపడనూలేదు, విసుకుపుట్టనూలేదు, ముసుకుపెట్టనూలేదు, పేర్లు తిప్పనూ లేదు. మేము బ్రాహ్మణులముగా బుట్టి శ్రీమంతులముగావలెనని, యోగులముకావలెనని, సన్యాసులము కావలెనని కలలోనైనా మేముకోరనూ లేదు, కానూలేదు.

కొందరు అలాగున అయినారట. ఎవరుచూచినారు? శాస్త్రము చెప్పినవారు చూచినారట. వారుమాత్రము చూచినారా? చూడకపోతే అబద్ధాలుచెప్పినారా? అబద్ధాలు చెప్పినారని మేము అనము. మేము ఏమీ అనము. ఊరికనే ఉంటాము. కలలో శాస్త్రములనే నిజమని అంటాము. మీకు కలరాదా అంటే దేహమువుంటె కలరాదా? కలగనేటప్పుడు కల గంటాము. ఆవెనుక అబద్ధమని అంటాము. మేము కలలను నిజమని నమ్ముతామా? కలలు మాకు రావని అబద్ధాలు ఆడుతామా? అబద్ధాలు ఆడి పశువులమగుతామా? మాకు అంత బాధలెందుకు? మేము అబద్ధాలాడి జీవించే వారముకాము. జరిగితే జరెగెను, జరగకుంటెమానెను. మామాటలు యెవరు నమ్మరా? నమ్మకుంటె తరుగవునా? నమ్మితే హెచ్చవునా? తరుగువిరుగులులేనిది, తలపకొలపరానిది, కొద్దిగొప్పగానిది, కొంచములేనిది, కొంచెము లోనికిరానిది, కూతలుపెట్టనిది, కోతిగంతులువేయనిది, కోపతాపములేనిది, వేళాకోళముగానిది, యిందుకేమి సందేహములేదు.

Dr K Dayanandaswamy eBooks



అనంతవ్రతకథ వినలేదా ? పూర్వమొక బ్రాహ్మణుడు సకలవిద్యలను నేర్చుకొని గర్వించి యెవరికి విద్య చెప్పకపోవుటచేత నడవిలో నెవరికి నుపయోగముగాని మామిడిచెట్టయి పుట్టినాడనియు, పూర్వమొకడు మహాభాగ్యవంతుడై బ్రాహ్మణులకెన్నడును సత్కారముతో గూడుకొన్నట్టుగా నన్నము పెట్టలేదుగనుక అతడు ఆవుఅయి గడ్డి తిననోరాడక పచ్చిగడ్డిలో తిరుగుచున్నాడనియు పూర్వమొకరాజు గర్వించి బ్రాహ్మణులకు చవిటిభూమిని దానముచేసెను గనుక నతడు వృషభమై అడవిలో తిరుగుచున్నాడనియు ఆవిషయములు రెండున్ను ధర్మమొకటి అధర్మమొకటిగా దెలియవలయును. ఒక పురుషుడు పసులను నిందించుచుండెనుగాన వాడు గాడిదయై పుట్టినాడనియు పూర్వము పెద్దలుచేసిన ధర్మము అమ్ముకొనిన పురుషుడు ఒకడు గలడు. వాడే యేనుగై పుట్టినాడనియు చెప్పుచున్నది గనుక మేము యిలాగున కలలో జన్మములు యెత్తలేము. యెత్తనులేము మరణబాధలను బొందనూలేము. కులానకు కులమే తెగులన్నమాటనిజమే వేమన్నగారన్న మాటనిజమే. ఏమన్నాడనగ,

గీ॥ కులము నీరుజేసి గురువును వధియించి
పొసగయేనుగంచు బొంకుబొంకె
పేరుధర్మరాజు పెనువేపవిత్తయా
విశ్వదాభిరామ వినురవేమ.

అనియన్నాడు గనుక అదినిజమే అన్నాడు. కులము-అకులము గుణమువల్లనే కలిగినది. గుణము దేహమువలన గలిగినది. కులములన్ని ఒకటేనని గ్రంథములలోనేయున్నవి. ఆగ్రంథము లనేకములుగా నున్నవి. ఆగ్రంథములు నమ్మినను కులములే లేవు. ఏలాగననగా

శ్లో॥ 'శునిచైవ శ్వపాకేచ పండితస్సమదర్శనః' యనియు, 'ఆత్మవత్సర్వభూతాని' యనియు కులమును మరచినవాడే గుణములేనివాడు. కులానకు కులమే తెగులు కులములన్నియు కులద్రోహములే,

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే
వర్ణనిరసన ప్రకరణే సమాప్తః
ద్వితీయోధ్యాయః

Dr K Dayanandaswamy eBooks

# అహంకారకులనిరసన ప్రకరణము

అహంకారము దేహమువలననే గలిగినది సందేహములేదు. అహంకారము వలననే ఆశాపాశములు సంభవించినవి. అహంకారము లేకపోతే నరకములేదు. అహంకారము ఆవలయీవల తిరుగదు. తిరుగుచున్నదా దేహము తిరుగవలె. దేహము తిరుగక అహంకారము తిరగుచున్నదా అంటే అహంకారమునకు కాళ్లుగలవా? అహంకారము సూక్ష్మమైయున్నది. అహంకారము అహంకారమును పుట్టించుచున్నది. అహంకారమునకు రూపము లేదు. పేరులేదని గ్రంథములలో వ్రాయుచున్నారు. అహంకారమే శరీరము. అహంకారమునకే అన్ని పేర్లు. అహంకారము లోపల వెలుపలనిండి సంపూర్ణమై ఉన్నదని అన్నారు. శరీరములయందే కనుపడుచున్నదిగాని శరీరములేని ఆకాశమునకు అహంకారము కనుపడలేదు. వాయువునందు కనుపడలేదు. అగ్నియందు కనుపడలేదు. జలమందు కనుపడలేదు భూమియందు కనుపడలేదు. భూతములందు అహంకారములేకుంటే భూతముల వల్ల గలిగిన శరీరమునకు మాత్రము యేలాగున గలుగుననే పక్షమందు కలుగుటకు కారణముకలదు. ఆ కారణమేలాగంటే దేహమునకు బాధ గలిగితే యావద్దేహమునకు గలుగవలెగదా! అలాగున కనుపడలేదు. దేహమునందుగల గోళ్లకున్నూ రోమములకున్నూ యెంతకొట్టినా, గిల్లినా, కరచినా, బాధగలుగనేరదు గదా. ఆలాగుననే దేహములందు అహంకారము కనుపడుచున్నది గాని మహాభూతములందు కనుపడలేదు. అహంకారము లన్నికులములయందు కలదు. అహంకారము లేని కులములేదు. అహంకారములేని కులము మహోత్తమము. అహంకారము లేనివారలకు బాధ లేదు. ఏ బాధలకైనా యీ అహంకారమే మూలము.

ఈ అహంకారము యీ చెట్టునకు విత్తనము. ఈ చెట్టుగాలి వల్లనే కదలుచున్నది. ఈ చెట్టుమీద పంచవన్నెల చిలుకలు రెండు కలవు. రెండు సొరంగములు గలవు. రెండు కోనేర్లుగలవు. ఒక చలువ బండగలదు. ఒక క్రోటి నక్కలు కలవు. ఇటువంటి వృక్షము యెంతవరకోగాని నమ్మకము

Dr K Dayanandaswamy eBooks



లేదు అందుకేగదా 'యేటియొడ్డుమాని యెందాక నిలుచు'నని వేమన్న శతకమునందు చెప్పబడుచున్నది. ఈ దేహము నిత్యమని యెవ్వరును అనుకొనరు. ఇందుకు యెవ్వరు తెలుసుకొనగలరు? ఈ భావమెవ్వరికి లేదు. ఈ అహంకారమును వదలుట దుర్లభము. ఈ అహంకారము వదలినవారే మహాత్ములు. అహంకారము లేకపోవుటకే అనేక సంవత్సరములు ప్రాణాయామము మొదలైన యోగములు చేయబడినవి. అలాగున ప్రాణాయామము మొదలైనవి యెన్ని యోగములు చేసినను అహంకారము వదలినట్టు కనుపడలేదు.

అహంకారము యోగాదులవల్ల వదలనేరదు. అదేమనగా శంకరాచార్యులవారేగదా అద్వైతస్థాపనజేసినది. వారికి అహంకారము వదలనేలేదు అహంకారము అనేకమార్గము లైయున్నది. గానిఒక మార్గముగా నుండలేదు. అహంకారము యెవ్వరికిని వదలనేలేదంటే అందరికి కోపమేమో. అందరు అహంకారమునే నమ్మియున్నారు. వీరు నమ్మినా అది ఉండదు. వీరు నమ్మకున్నను అది ఉండదు. అందుకే గదా అమనస్కమని అందురు.

మనసు లేకపోతే అహంకారము గలదా ? లేదుగదా ? అందుకే గదా అమనస్కముగావలెను. అమనస్కము అందరకు ముఖ్యమే. అందుకు వాయువు నిరోధముచేయవలెనని అందురు. ఆవాయు నిరోధమునకు బలాత్కారముగా ప్రయాసపడవలెనట. అదియేలాగననగా రెండుకన్నులు, రెండు ముక్కులు, రెండుచెవులు, రెండుఅధోరంధ్రములు గట్టిగ బిగించి దొంగ ప్రొద్దువేళలేచి యెవరిని గుర్తెరుంగకుండ యెవరు చూడకుండా యెవరితోను తానుపలుకకుండా తన్ను ఒకరుపలుకరించకుండా యోగాభ్యాసము చేయవలెనని గురూపదేశమును చేయును. ఊపిరి ఆడక చనిపోయెనా గురువుకు వచ్చేతిప్పలుచెప్పశక్యముగాదు. ఇదివెఱ్ఱితనముచేత చెయ్యడమేకానివాయువు లయమైనవారు గలరా ? వాయువు లయమైతే తరువాత లేచి తిరుగగలరా? ప్రేతశరీరముతిరిగితేనే యీశరీరము తిరుగునుగాని లేకపోతేయెట్లుతిరుగును కనుక వాయువు నిరోధముకానేకాదు. కాదంటె కొట్టవత్తురు. లేకపోతే తిట్టవత్తురు. గాని నిజము విచారించరు.

Dr K Dayanandaswamy eBooks


విచారించితే మనసులేనివారుగలరా ? మనసులేనివారు యెవరూలేరు. మనసులేనివారు గలరని లెస్సగా వాదించెదరు. గురువుకైనమనసుగలదు గాని లేకపోలేదు గురువునకు మనసులేకపోతే శిష్యునకేలాగున ఉపదేశము చేయును. మనసులేనివాడు చచ్చినవానితో సమానము. ఇంతమాత్రమునకే గదా, లేనిది లేదనియనక, ఉన్నదని భ్రమగలుగజేయుట మరియాదగాదు. కనుక యీ అమనస్కమునకు దృష్టము లేదు, వాడుకమాత్రము కలదు. అమనస్కము ఉపకృతిగాదు. అమనస్కము గలదని అంగీకరించినయెడల అందుకు యేమిదృష్టాంతములేదు. దృష్టాంతము లేకపోతే, అనుభవమున్నూ లేదు. అనుభవమన్నను ఆకలి తీరదు. ఆకలితీరుటకు పండుగాదు, పిండి గాదు, తిండిగాదు, నీళ్ళుగావు, పాలుగావు. నీకు అనుభవముకాదు అనుభవ మన్నను యేమిలేదు. అనుభవము గలవారికి ఆకలిగలదా లేదా ? అనుభవజ్ఞు డని చెప్పుటకు అమనుష్యునికి అందరివలెనే ఆకలి ఉన్నదిగదా ? దప్పిక ఉన్నదిగదా ? ఆకలిదప్పికలు లేకపోతే అనుభవజ్ఞుడని అనుకోవచ్చునుగాని అందరివలెనే వున్నాడు. అనుభవమనినను యేమిలేదు. అనుభవమే అనుభవము.

అందరు అనుభవజ్ఞులే. అందరికి భూమి అన్నిరూపులై అనుభవ పత్నియగుచున్నది. అనుభవముగలదని చెప్పినా, ఆశపడరాదు. అనుభవము లేదు. అహంకారము గలవారికి అనుభవముగాని అహంకారరహితులకు, అనుభవములేదు. అనుభవము లేకపోవడములేదు. అలాగు అనుభవము అన్నమాట అతివిచిత్రముగానున్నది. అదియేలాగో తెలియదు. అనుభవమని చెప్పేవారలు, వర్ణసంకరులు, అహంకారము లేనివారలు కారు.

అహంకారము అందరికికలదు, అహంకారము అతివిచిత్రరూపము లుగానున్నది. అహంకారము మాలవానికిగలదు. మాదిగవానికిగలదు. తురకవానికిగలదు. దూదేకులవానికిగలదు బ్రాహ్మణునికిగలదు. బట్టుకు గలదు రాజుకుగలదు. రంగప్పకుగలదు. యెల్లికిగలదు. మల్లికిగలదు. మాచికిగలదు ఈ అహంకారము నరకము. ఈఅహంకారమునకు నియమ ములేదు. గురిలేదు. కులములేదు. గోత్రములేదు. ఈఅహంకారము శరీరము

Dr K Dayanandaswamy eBooks



వలన గలిగినది. శరీరములేకపోతే అహంకారములేదు. శరీరమునకు మూలము అహంకారము. శరీరమును విడచి అహంకారము ఉండునా? అహంకారమునువిడచి శరీరము ఉండునా? అహంకారమునకు శరీరమునకు భేదములేదు. అహంకారమే జీవుడు.

జీవునికి అహంకారము ఆధారము. అహమునకు జీవుడు ఆధారము. అహమేదేహము దేహమేఅహము. అహమునకే కాళ్ళుచేతులు, ముక్కులు చెవులు అహమునకు కాళ్ళు, చేతులు, ముక్కు, చెవులు, లేవని అందరుప్రతి పాదిస్తునే ఉందురు. లేదనే అంటూనే ఉందురు. ఈ తిరుగుడు యేలాగున తెలియును? ఒక కార్యము కొరకు యొకరియందున దృష్టిగలిగివెళ్లి ఆమనిషినే ఫలానివారుయెక్కడనున్నాడని అడిగితే నేనేనన్నట్టుగా ఉన్నది. నాముక్కు, నాకాళ్ళు, నాచేతులు, నానోరు, అనిచెప్పుచూ నాకు లేదనడము యెటువంటిది. ఒకరు చెప్పితే తెలిసేదే కష్టము. తానే ఆలోచించవలెను. తనకు తోచకుంటే యితరుల నడుగవలెను. అది యోగ్యుల నడుగవలెను. లేకుంటే అది చెడిపోవును.

గురువు అయోగ్యుడాయెనా, అజ్ఞానకార్యములలోనే ప్రవేశించును ఆయజ్ఞాన కార్యములు, అనేకజన్మములకు ఆధారమైయుండును. ఆయజ్ఞానములను కార్యములయందు శ్రేష్ఠమని బోధించును. ఏ తీరుగానైనా, అనుభవమునకు కారణమగును. అజ్ఞానమే కారణశరీరము. అదిరహితము కాకనే అనేకనరకములలో ప్రవేశించుట కగును.

శిష్యుడు॥ శరీరముపోగానేపంచభూతములలోగలసి జన్మలేకపోవునని చెప్పుచున్నారుగదా! తిరిగిజన్మకలదనడము యెటువంటిది? దేహము పోయినపిమ్మట అహము యెక్కడనుండును, యెక్కడకు పోవును, యెక్కడకలియును, యెవరికి తెలుసును, యీదేహమునకు మూలముయేమి, దైవమెటువంటివాడు, యెక్కడనున్నాడు, యే రూపువాడు, యే చందమువాడు, యే లాగున పొందగలుగును? ఈసంశయములు దెలుపుటకు మీరే శక్తిగలవారలు గానిమఱియొకరివలన కాదు, అని గురువును ప్రార్థించగా,

Dr K Dayanandaswamy eBooks


గురువు :— ఓయీ ! అపరిమితగుణవంతుడవగు శిష్యుడా ! యీలాగున యెవ రడుగగలరు ? నీకు యెవరు చెప్పగలరు ? అనగా

శిష్యుడు :— స్వామీ ! మీరేచెప్పవలెనుగాని మరియొకరుగలరా ? యెవరు చెప్పలేరు. మిమ్ములనే ప్రార్థించుచున్నాను

గురువు :— ఓయీ ! గురువును విచారించవలెను. గురువు అహంకార రహితుడు కావలెను. అహంకారము లేనిగురువు అందరివలెనే యుండును. ఆయన సన్యాసిగా యుండడు. గృహము గలిగే యుండును. దారాపుత్రాదులున్నూ గలరు. ఆయనకు అహంకారంలేదు. అహంకారము కలదో-లేదో యేలాగున తెలియు ననగా ఆయనకు కోపములేదు. కొట్టినను పలుకడు, తిట్టితే మరల తిట్టడు, ఆక్షేపించితే ఆక్షేపించడు. అయితే యింకొక మార్గముగలదు. ఒకటి కొట్టితే తిరిగి పదికొట్టును. ఒకటి తిట్టితె పదితిట్టును. అందరికన్న యెక్కువగా తిరుగును. అందరికన్న యెక్కువగా ఆశపడును. ఈలాగున కొందరు పెద్దలుగలరు. వారికిన్నీ అహములేదు. వీరి గుణములు గనుట కష్టము. కొట్టితె కొట్టక, తిట్టితె తిట్టక ఒకరిని అడుగక యుండునట్టి పెద్దలుయుక్తిలేనివారు. దుర్మార్గులవలనసతిబాధలు పొందుదురు. ఒకటి కొట్టితెపదికొట్టేవారు, ఒకటి తిట్టితేపదితిట్టే వారు ఒకరిని పదిసార్లుయడిగి యాచించేవారు, ఒకరు అడుగ వస్తేపెట్టనివారు యుక్తిగలవారు, దుర్మార్గులచేతబాధపడనివారు ఏలాగననగా దున్న, శునకము, సర్పము, గాడిద, తేలు యివి మొదలైనవి పరులకు అపకారము చేయును. అపుడు సన్మార్గులైనవారు ఊరికె యుందరుగదా. ఊరుకున్నయెడల బాధ కరములు, తనకు బాధాకరమే కాకుంత యితరు కున్నూ బాధ కరమే కలుగుచున్నది. కనుకసన్మార్గులైనను దుర్మార్గుల బాధ కోర్వజాలరు. కావున జ్ఞానులున్నూ అజ్ఞానులకు అజ్ఞానుల వలెనే కనుపడుచున్నారు. గాని మరియొకవిధముగాదు, ఇందు

Dr K Dayanandaswamy eBooks



కేమి సందేహము లేదు. కనుక "యద్భావం తద్భవతి" యని ప్రమాణవచనము గలదు. సన్మార్గులకు సన్మార్గులవలెనే యుండవలెను. దుర్మార్గులకు దుర్మార్గులవలెనే యుండవలెను. కాని కేవల సన్మార్గముగా ప్రవర్తించుటకు అనుకూలముగా యుండదు. దుర్మార్గులైనను సన్మార్గులైనను గురువును జేరిన వారికే జన్మసాఫల్యముగాని వేరు మార్గములేదు.

గురువుకన్నను వేరే దైవములేదు. ప్రపంచమందు గురువు ఏ వృత్తి గలవానిగా నగుపడినప్పటికిని ఆయన విచారణ అపరిమితమైయుండును. ఆవిచారణను దెలియవలెను. ఆవిచారణ ముముక్షువులు తెలుసుకొందురు. ఆముముక్షువులకు యెప్పుడు అదే ఆలోచనయే. అదే దృష్టి గనుక వారికి తెలియును. దొంగలజాడ దొంగలకు తెలిసినట్టుగా పాములజాడ పాములకు తెలిసినట్టుగా యెవరిజాడ వారలకే తెలియును. ఇందుకు సందేహములేదు.

గురువుదగ్గరకు, శిష్యుడువెళ్ళి, పదిరెండు సంవత్సరములు వారికి శుశ్రూషచేయవలెను. గురువునకు ప్రతిదినము, ప్రదక్షిణముచేసి, దీర్ఘ నమస్కారము పదిరెండుసార్లు, చేయవలెను. గురువుభార్యకున్ను, ఆదే విధముగా నమస్కారము చేయవలెను. గురువుయెంగిలి తినవలెను. గురువును దైవముగా నెంచవలెను. గురువాజ్ఞకు బద్ధుడై యుండవలెను. ఆలాగున గురువాజ్ఞకు బద్ధుడై నడచినయెడల వానికి పాపములేదు. అందు వల్లనేగదా, 'శిష్యపాపం, గురూరపి' యని చెప్పబడుచున్నది. అందుకు శిష్యుడు యోగ్యుడైతే గాని, జన్మసాఫల్యముగాదు. గురూపదేశము త్వరగా కాకపోయెనని తామసపడరాదు. అందువలన సార్థకములేదు గురువునకు యెప్పుడు అనుగ్రహము గలుగునో అప్పటికే ఉపదేశము చేయునిమ్మ! ఏమితొందర? అర్థము ప్రాణము ఆచార్యునికి సమర్పించి; వారికిబద్ధులై యుండుటే మంచిది. వారికి నరకములేదు. ఆలాగున బద్ధుడైయున్న శిష్యుని కొరతతీర్చక గురువుచనిపోయెనా ఆగురువుకు జన్మముగలదు. శిష్యునికి జన్మములేదు.

Dr K Dayanandaswamy eBooks



శిష్యునికి యేలాగున జన్మలేకపోవునని అడిగినట్టయిన చెప్పెదము. సావధానుడవై యేకచిత్తము గలవాడవై వినుము. శిష్యునికి పరితాపము విశేషము, తెలియకపోవుటచేత వచ్చుచుండే యెల్లప్పటికి చింతగాని అన్యచింత గలుగదు. అట్టిచింతగల శిష్యునికి ఆధారభూతుడైన గురువు చనిపోయెనేని మరిమరి విశేషముగా చింత గలుగుచున్నది. ఆ చింతకు మితములేదు. ఆచింత యేచింతయనగా అది ఆత్మచింత. ఆచింత అధికమైన పరమార్థమును పొందించును. లోకమందు యెవరైన అరక్షణము ఆధ్యానచేసినట్టాయెనా అటువంటివానికి జన్మరహితమని శాస్త్రపురాణాది గ్రంథములలో చెప్పచున్నది. అదినిజమేకదా, అదినిజమైతే యెవ్వడు ఆత్మచింతగలవానికి జన్మరహితము కానేరదని, యేలననుకోవలెను? వానికిన్ని జన్మరహితమే గురూపదేశమైతేగాని జననమరణ రహితముగాదని అనుకోవలెనా? అనుకోవలసిన పనిలేదు ఎందుకు యీ సందేహము గలుగును? ఈ సందేహమునకు అవకాశములేదు.

గురుసేవ, దేవతాసేవ యెటువంటిదో అటువంటిదేగాని అన్యముగాదు దేవతాసేవజేసినవారికైనా జన్మరహితమునకు మనసు పరిపక్వముగాకపోతే జన్మగలదందురు. గురువునకు సేవజేసినవారికి యెంత మాత్రము జన్మలేదు ఈ జన్మములయందు యెన్నడు గురువనే దృష్టి గలుగునో, ఆజన్మయందు తాను చండాలుడైనను జన్మరహిత మగును. సందేహములేదు. గురువు దైవముకన్నను మించినవాడు. దైవము, మనతో సంభాషించడు. గురువు మనకు మార్గముదెలుపును. గురువుతెల్పిన మార్గముననే శిష్యుడు నడువవలెను. నడిచినయెడల కడతేరును. నడువకున్న నపాత్రుడగును. నాకు జన్మసాఫల్యము గాలేదని గురువుదగ్గర నుండినవాడనుకోగూడదు. వానికి జన్మరహితమే ఇందుకు ప్రమాణము కలదు.

"నగురోరదికం" అని శాస్త్రములయందు కలదు. శాస్త్రములుసిద్ధాంతములే. శాస్త్రదృష్టము గలుగవలెను. శాస్త్రదృష్టములేని గురూపదేశము యెన్నడు చేయరాదు. ఉన్నయూరిలో గురువును గొలిచేవాడు అందరికన్నను అతిశయుడు. అయితే అతనిని యేలాగున గురువుకొనవలెననగా తల్లిదండ్రు

Dr K Dayanandaswamy eBooks



లకు దారాపుత్రాదులకు, విరోధికాకుండను స్వధర్మమునకు హానిలేకుండను జరుపుకొనవలెను. కర్మవిడువక జరుపుకొనవలెను. ఎప్పుడైతేకర్మవిడుచునో అప్పుడతనికి కులత్యాగమే. ఆకులత్యాగము వలన యేమి చేకూరును? ఏమి మోక్షము గలుగును? కలుగనేరదు. కనుక కర్మను చేసికొని సంసారము దిద్దుకొని, గురువును కనుక్కొని సత్కాలక్షేపములతో ప్రవర్తించవలెను.

ఆగురువు చెప్పిన మాటలు వినవలెను. ఆగురువుకు శక్తికొలది ఉపచరింపుచుండవలెను. ఆగురువుభార్య గయ్యాళిదైనను మాతృభావము గలిగి ప్రవర్తింపవలెను. ఆమెను చక్కగా పూజించవలెను. తమయింట శుభకార్యములు జరుగునెడల ఆగురుప్రార్థనజేసి నూతన వస్త్రములు యిచ్చి వారిని సంతోషపెట్టవలెను. తానేలాగు పూజచేయునో అలాగే తన భార్యయు జరుపవలెను జరుపనియెడల చక్కగా తాను బోధించవలెను. శక్తివంచన లేకుండ చెప్పగా తరువాత దాని కర్మమనుకోవలెను. అది బుద్ధిమంతురాలాయెనా బాగాయుండును. కాకపోయెనా దానికే నరకముగాని యితనికి నరకములేదు. పురుషునికి పరమార్థ చింతలేక స్త్రీలకు పరమార్థచింత చింత గలిగినయెడల అది సానుకూలము గావడము కష్టము. దానికి మహా బాధగలదు. ఏలాగునైన పురుషుని సమాధానపరచుకొనెనా యోగ్యురాలే. దానికి ముక్తికి సందేహములేదు.

జారత్వము చేయకూడదు. పతితో కలహించకూడదు. ఎవరితోను కలహించకూడదు. అతిధికి అభ్యాగతికి కల కొద్దిలో దానము చేయవలెను. దానము జేయుటకు పెనిమిటి యాజ్ఞ కావలెనని నిలుపరాదు. పెనిమిటి ఊరిలోలేనపుడు అభ్యాగతివస్తే లేదనిన భాగ్యశాలికి కీర్తిప్రతిష్ఠలు రానేరవు పెనిమిటి ఊరిలోలేకున్నను దానధర్మములు చక్కగాచేయవలెను. బంధువులను సన్మానించవలెను. మరియాదగా నుండవలెను పుణ్యకథలను వినవలెను. పుణ్యపుమాట లొకరికి చెప్పవలెను ధర్మముల పాలించవలెను. దయాదాక్షిణ్యములు గలిగియుండవలెను. ఆచారముగలిగి యుండవలెను. ఎన్నియాచారములైనను గురుభక్తివంటిదికాదు. గురునిందవినరాదు.

Dr K Dayanandaswamy eBooks



గురుసేవ మానరాదు. గురువును మామవలెను, గురువుభార్యను అత్తవలెను భావించవలెను. తన పెనిమిటికి యెవ్వరు గురువో ఆ గురువేతన గురువని యెంచవలెను. గురువుకన్నను దైవము వేరె లేడనుకోవలెను గురువునకు వందనాది క్రియలు జరుపవలెను. పతివ్రత లక్షణము యింతే. పతివ్రతలు కాని వారికి మరియాదలేదు, కీర్తిలేదు, చెప్పిన తెలిసికొనజాలరు.

గురువును ఏర్పరచుకొనుట, గురువునకు నమస్కారము చేయుట. గురువాజ్ఞ ప్రకారము నడుచుకొనుట లోకమందున అమర్యాదకార్యముగాదు ఇది దేవతలకుకూడా గలదు. అవతారమూర్తులకు గూడా గురువుగలడు. శ్రీరాములవారికి విశ్వామిత్ర మహాఋషి సకల విద్యల నుపదేశముచేసెనని చెప్పగా గ్రంధములయందు చూచియుండలేదా ! వసిష్ఠమహాముని ముఖ్యుడు గాడా ! శ్రీకృష్ణస్వామికి సాందీపులవారు గురువుకాలేదా ! శుకులవారికి జనకులు, పరీక్షిత్తుమహారాజునకు శుకులవారు, దేవతలకు బృహస్పతి, ధర్మరాజునకు వ్యాసులు, అర్జునునికి శ్రీకృష్ణస్వామి, నారదులవారికిబ్రహ్మ, యీలాగున అందరి కందరు, గురువులై పరమార్థమును దెలిపియున్నారు. కనుక లోకమందు గురువు కలగడము విపరీతముగాదు. విధాయకమే, లోకసహజమే. కనుకనే, ఒకరితోపనియేమి ?

దరిద్రులైనవారు, కులాభిమానము వదలుకొని, సేవకావృత్తికి ఒప్పుకొని యేలాగున జీవింపబడుచున్నారో, ఆలాగుననే మోక్షాపేక్షగల వారలు, తమకుపయోగములయ్యే పరమార్థము లెక్కడెక్కడగలవో, అక్కడక్కడకుపోయి, యెక్కడ మనసు కుదురుచున్నదో అక్కడ వారి ననుసరించి, అది సంగ్రహించే పర్యంతము, వారికి బద్ధులై వారి అనుగ్రహమునకు పాత్రులై, వారికిదాసులై, వందనములు చేయుచు, భక్తివిశ్వాసములు గలిగియుండి కృతార్థులుగావలెగాని, అభిమానము కలుగజేసికొని, మనసు కుదురక చెడిపొయ్యే సాధనలను విచారించగూడదు.

గురువు, అప్పుడప్పుడు అభిరుచిని శిష్యునికి గలుగజేయు సాధనల దెలుపుచు అప్రస్తావములే చేయుచు, యింటికార్యములు చేయించక అతనిధనము గోరక శీఘ్రకాలమందుననే ఫలితమయ్యేలాగున సాధనలలోనికి

Dr K Dayanandaswamy eBooks



దేబడుచు యెప్పుడున్నూ, ఆశిష్యుని క్షేమవర్తమానములే విచారించుచు మన్ననజేసి, అతనిని రొష్టుపెట్టక, పరమార్థము నుపదేశించి శీఘ్రముగా యింటికనిపి అప్పుడప్పుడు, ఆశిష్యునియింటికి పోయి, జిహ్వాచాపల్యము గోరక పరమార్థవిషయమై ప్రస్తావముల జేసి అతని సందేహములకు, తగినట్టుగా సమాధానములనుజెప్పి మనస్స్వస్థము చేయుచు రావలెను. ఆసమయములో అతనిని ధనమడుగకూడదు, పశువస్త్రాదుల నడుగకూడదు. అడుగకపోయినప్పటికైనా యేమైన యివ్వకపోయెననే కించ నుంచుకోగూడదు. అతనిశక్తికొలది యేమైన నుపచరించినయెడల అదితెచ్చుకోవలయును. వద్దనకూడదు. వద్దనినయెడల ఆశిష్యునికి యేలాగున దోచుననగా, చాలక వద్దనెనేమోయని తోచును. ఆసందేహముచేత తిరిగి యెప్పుడైనవచ్చెనేని వచ్చెనని సంతోషము గలుగునేగాని యిచ్చుటయందు వెనుకటివలెనే తృప్తి పొందడనే సందేహము గలుగును గాని నిస్సందేహపరుడై యుండడు. నిర్మలుడు గానేరడు. గనుకనే గురుసాంప్రదాయకుడు గావలెనని తలచవలెను. నిందకూడదు.

గురువునకు శిష్యుడు శక్త్యానుసారము పూజచేయవలెను. లోకానుసరిణిగానే జరుపుకోవలెను. అయితే తెగించినవానికి యేమియులేదు.

నామతము రూఢిగానమ్మవలె. అందుకు ఒకటిగలదు. నేను సన్యసించితిని. ఏలాగనగా నామనసు నేవిడిచితిని, నన్ను నేను నమ్మను, నేను ఒకరిని నమ్మను. అనేకులు నన్ను నమ్ముమందురు. నన్నుఅనగా, యెటువంటిదనగా నీవేనందురు. నీకు శరీరము లేదందురు. నాశరీరము నేను ఒకటిగాని రెండుగా నాకు తెలియదు. నాముచ్చట నాకు తెలియదు. నా పుట్టుక నాకు తెలియదు నాసంగతి నాకు తెలియదు. నేను శరీరమేగాని శరీరముకన్నను. వేరేలేదు. అందరు యిలాగుననే అందురు అందరి మాటలు నమ్మినాను; ఎవరిమాటలు విన్నను నేను శరీరమును గాదందురు నాశరీరమును విడచి నన్ను నేననేక కాలములు వెదకినాను, నాకేమియు దెలియలేదు.

Dr K Dayanandaswamy eBooks



ఒకమహాత్ముని కలుసుకొన్నాను. ఆయనకు పదిరెండు సంవత్సరములు శుశ్రూషచేసినాను, ఆయన అనుగ్రహమును సంపాదించినాను. ఆయన ఉన్నది దెలిపినాడు. ఆయనచెప్పినదే సూటియైనది. ఆ సూటినే దప్పినా, అది దప్పకయున్నది. అది మార్గముగానే యున్నది. అదిబౌద్ధము గాదు, జీవాకారమైయుండె తానులేకపోవుట. తాను శరీరము ఒకటేనని చెప్పినాడు అందుకు కొన్నిమాటలు అడిగినాను. ఆమాటలు గురిగానే యున్నవి. అసరిగానున్న మాటలు, అనుభవముగానే యున్నవి. అయితే బౌద్ధమతముగాదు, పాషాండమతముగాదు, అదిమంచిమతమే. ఆ మతము అందరికసమ్మతమే. ఆసమ్మతము, పెద్దలు హర్షించేయున్నారు. అందుకేమి కొదవలేదు.

ఈ దేహమునకు, యెరుకకు భేదములేదు. ఎరుక యెన్నడులేదో నాడే దేహములేదు. దేహములేనినాడే యెరుకలేదు. ఎరుకలేక శరీరము మాత్రము యేలాగున గలదు? ఎరుకలేక శరీరము గలవారు యెవ్వరులేరు.

నేను అనేకమందిని చూచినాను. యోగులకు యెరుకగలదు, శరీరము గలదు, ఋషులకు యెరుకగలదు, శరీరముకలదు. అవతారములకు యెరుక గలదు, శరీరముగలదు. ఎరుకలేకపోతే శరీరములేదు. ఎరుకనువిడచి శరీరము ఉంటే, అది వట్టిశరీరము. మాట్లాడునా? అన్నిశరీరములు మాట్లాడు చున్నవిగదా? అందరికి అన్నిరూపములుగా, అహంకారమే యెరుకై యెరుకే శరీరమై శరీరమే మరణదేహమై మరణదేహమేమన్నై మన్నేనీరై, నీరే అగ్నియై, అగ్నియేవాయువై, వాయువే ఆకాశమై, ఆకాశమే అహంకారాత్మకమై, అహంకారతత్వమే మహదహంకారమై, మహదహంకారమే ప్రకృతియై, ప్రకృతియే అచలమై, అచలమే శూన్యమై, శూన్యమే మహాశూన్యమై, మహాశూన్యమే అగోచరమై, నశించుచున్నది. అయితే మరణమయ్యేవారందరు, యీలాగుననే జన్మరహితులగుచున్నారా? యని శంక రాగా; అందరికాలాగున జన్మరహితముకాదు. అట్లైన, అందరు ముక్తులగుచున్నారని శంకరాగలదు. ఆలాగున ఒప్పుకొనిన, గురుశిష్య న్యాయము

Dr K Dayanandaswamy eBooks



లేకపోవుచున్నది పాపపుణ్యములు లేకపోవుచున్నవి. ఈ విపరీతార్థములు అన్నియు కలుగుచున్నవి. ఇది ముక్తులైనవారు ఒప్పుకొందురు.

ఏలాగుననగా రజ్జుభ్రాంతిగలిగినంతసేపు, సర్పభ్రాంతి తోచదు. సర్పభ్రాంతిగలిగినంతసేపు రజ్జుభ్రాంతి దోచదుగదా; అలాగుననే ముక్తులకు అముక్తులు, అముక్తులకు ముక్తులు, గనపడరు. కనుక ముక్తులకందరు ముక్తులే. అముక్తులకందరముక్తులేగావున యిదేసిద్ధాంతముగాను, సాధారణముగా, నిరాక్షేపణముగా నందరికిదోచదు.

అందులో నామాట యెంతమాత్రము నమ్మరాదు. నాజోలిపట్టదు నాముచ్చటగారాదు. నన్ను నమ్మరాదు. నన్ను నమ్మరు. నా పలుకులు నమ్మరు నాచదువు వినరు. నా వృత్తాంతముగారాదు. నాగుణమెన్నరాదు నాసలహాకూడదు. నాసంజ్ఞనాకేదెలుసును. నాకు నామాటలే విచిత్రములు నాకు నాకథలే విచిత్రములు. నాకు నేనుగాను. నేను ఒకరికిగాను. నాయందు కనికరముంచుమందురు. నేనందునుగదా నాయందు మీ అనుగ్రహముంచుమందును. ఆ నానాలు నానాలుగానే పోవును. నానాలు నానాలు. ఆనానాలు అనేక నానాలు. ఆ అనేక నానాలు అనేకనానాలే ఆ నానాలకు నానాలే అనర్థకములు. ఇది నిజము.

మొదటి నా ఒకటిగలిగెను. నాకు నాఒకటి గలిగెను. ఆ రెండు నానాలకు మూడు నానాలు గలిగెను· మూడు నానాలకు మూడు అయిదులు పదిహేను నానాలు కలిగెను. ఇదిగాక యీపదిహేను నానాలకు యిరువైఅయిదు నానాలు కలిగెను. కొన్నిటికి పదిహేడు నానాలు, కొన్నిటికి ఒక నా ఒకటి గలిగి, యనేకమై యీలాటి నానాలను పెండ్లిచేసికొని అన్నిటికి అన్ని నానాలై, ఆనానా లనేక ప్రపంచములై, ఆనానాలకు నానాకులములై, నానాకులములన్నియు నానాలనే వరిమళ్ళల్లో, నానాలనే దున్నలచేత, నానాప్రయాసగాదున్నిన, నానామళ్ళల్లో, నానానాపు, నానాల చేత పాతినట్లుగ, పెడక, నానాకారులై నానా గింజలై, నానాజనులై నానా అన్నములై నానాలుగా నున్నవి.

Dr K Dayanandaswamy eBooks



నా ప్రకృతికి నా అహంకారము గలిగి, నా మహత్తు రూపంబాయెను. నా అహంబునకు, నా త్రిగుణంబులు గలిగెను. నా సత్వంబున నింద్రియాధి పతులు గలిగిరి. నా రాజసంబున సూక్ష్మదేహంబాయెను. నా తామస గుణమున పంచభూతంబులై నాదేహంబాయెను. నాకులమే వ్యాకులము, వ్యాకులమే నాకులము. నాకులము పడువవలెను. నాకులము మాదిగకులము, మాలకులము, తురకకులము ఈ లోకమునందు నాల్గు కులములు యేలాగున యేర్పడెనో నాలాగుననే యీ పరమార్థమందు నాల్గుకులములు గలవు. అవి వివరించుచున్నారము. విశదముగా వినవలెను.

అచలకులము బ్రాహ్మణకులము, ముఖ్యమైన కులము. చలకులము శూద్రకులము. శూద్రకులముకన్న, శ్రేష్ఠకులముకన్న శ్రేష్ఠమైన క్షత్రియ కులము. భూతకులము అనగా వైశ్యకులము. నాకులము శూద్రకులము చండాలపు కులము. అచలకులస్తులు నాకులస్తులను దాకితే స్నానము చేయవలెను. నాకులస్తులు అచలకులస్తు లగుదురు. గాని అచలకులస్తులు నాకులస్తులు యెంతమాత్రము కరాదు.

ఈ ఉత్తబట్టయలందు యేమియు పుట్టలేదు. పుట్టిదనుటకు యేలాగున నోరాడును. బట్టబయలు అంతటాయున్నది ఆ బట్టబయలులో మనుష్యులు పందులు. కుక్కలు, నక్కలు, యేమిన్ని పుట్టలేదు. ఇందుకు దృష్టము లేదు. యెందుకనగా యీభూమికంటె ముందు పరిపూర్ణముతప్ప యేమి లేదు. పరిపూర్ణము బయలుగాదని యెవ్వరనగూడదు. ఈపరము సృష్టికి పూర్వమున్ను కలదు. ఇందుకు యేమి సందేహము లేదు. ఈపరమునకు నామరూపములు లేవు, యెరుకలేదు, మరుపులేదు. ఈ యెరుకమరుపులులేని దానిని అందరుయెరిగియున్నను నమ్మరు. ఇంతకంటె యెక్కువలేదు. ఈ బయిలే దేవుడని నమ్మవలెను. గ్రంథములలోనున్న దేవతవంటిదిగాదు. ఈ దేవతకు నోరు, చెవులు, ముక్కు, కన్నులు లేవు. ఈ పరిపూర్ణమునకు ప్రకృతిలేదు, మహత్తులేదు, అహంకారములేదు, ఆకాశములేదు, వాయువు లేదు, అగ్నిలేదు, జలములేదు, భూమిలేదు, శబ్దములేదు, స్పర్శలేదు,

Dr K Dayanandaswamy eBooks



రూపములేదు, రసములేదు, గంధములేదు, జ్ఞాతలేదు, మనస్సులేదు, బుద్ధి లేదు, చిత్తములేదు, అహంకారములేదు, ప్రాణములేదు, అపానములేదు, వ్యానమ్ములేదు, ఉదానములేదు, సమానములేదు, శ్రోత్రములేదు, త్వక్కు లేదు, చక్షువులేదు, జిహ్వలేదు, ఘ్రాణములేదు, వాక్కులేదు, పాణిలేదు, పాదములేదు, గుదములేదు, గుహ్యములేదు, యీబయలుపుట్టదు, పుట్టించదు, రక్షించదు, చంపదు. దీనిని యెవ్వరు యెరుగరు. అందరు యెరుగుదురు. ఎఱిగిన యెరుగరు. ఎరుగకున్నను యెరుగరు. చెప్పిన యెరుగరు. చెప్ప కున్నను యెరుగరు. ఎవ్వరికి యీజోలిపట్టదు. ఇది యెవ్వరు విన్నను యేమోనందురు గాని నిజమని అనరు.

ఏమి ఉన్నది? 'అతిరహస్యము బట్టబయలు' అందురు గాని అబట్ట బయలెటువంటిదో యెరుగరు. ఆ పరమునకు నామరూపక్రియలులేవు ఇది సకల లోకములయందు ఉన్నది. యెన్నటికిని ఉన్నది. అందరిలోను ఉన్నది. కొండలలోను యున్నది. గుహలలోను యున్నది. గుట్టలలోను యున్నది. చెట్లలోను యున్నది. ఎవరులేదన్నను ఉన్నది. యెవరుకల దనన్నను ఉన్నది. ఇదితప్ప యేదిలేదు. ఎందరు యెన్నివిధముల విచారించిన యేమిలేదు. ఎవరివిషయములలో యేమిలేదు. యోగ్యులైనా యింతకన్నను యేమి సాధించలేరు. ఎంతటివారికైనా యిదే కాని యింత కన్నను యేది సాధనలోకి రాదు. ఇదినిజము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే వేదాంతవిచారణే

అహంకార కులనిరసన ప్రకరణే

తృతీయోధ్యాయః సమాప్తః

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురు పరబ్రహ్మణేనమః

# స్వప్న దృష్టాంత ప్రకరణము

కలదోచిన శరీరముయేలాగో అలాగే మూలములేని యీగురు తెరిగే శరీరము యేమిలేదు. ఇది సర్వాబద్ధము. గురువాక్యముచేత మేలుకొనని వారికి నిజముగాని గురుసూచన గలిగినవారికి యేమిలేదు. ఎంతచేసినా యేమిలేదు. కలలో నరకులాడితే గాయములు మరునాటికి గనుపడవలెను గదా. ఆలాగున నేమి కనుపడలేదు. అయితే కలలో నరుకులాడినపుడు బాహ్యమందు వాస్తవముగా నరుకులాడు సమయమందు యెంతబాధ యెంత దిగులుకలదో కలలో అంతబాధను అంత దిగులు అంతవ్యవహారముగలదు గాని తక్కువలేదు. ఆకలలో ఆలోచనచేయుటకు అవకాశములేదు. అనుభవించవలెను. సందేహములేదు ఆకల తనకు తాను తీర్చుకొనలేదు. అతడు అనుభవించేకల యెవరికి తెలియదు. ఆకలకు యేలాగున నివారణ కనుపడును ? ఆ కలకుమూలములేదు. ఆకల దీరిన పిమ్మట యేచింతలేదు. ఆ కల దారిన ఆ కలయే పోవును. తన దారిన తానే పోవును. భయము గలుగదు. భక్తిలేదు.

బిడ్డలులేక పరితపించుచుండే దంపతులకు కలలో కుమారుడు కలిగినట్టు; ఆ కుమారునికి వివాహము చేసినట్టు, అద్దుముద్దు చూచుకున్నట్టు, కుమారుడు చనిపోయినట్టు, కోడలుమాత్రం విధవయైయున్నట్టు కలగని అందులోనే శుభాశుభములు అనుభవించి మేలుకొనిన పిమ్మట అవి అబద్ధమైనగాని యీలాగున కలదోచెనే యేమోననుకొని ఆకలను దలచుకొని అశుభమును గురించి చింతచేలాగున కొంచెము కొంచెము దోచుచుండునో ఆలాగుననే గురువాక్యముచేత మేలుకొనినప్పటికిని ప్రపంచ సుఖదుఃఖములు మనస్సునకు దోచుచుండును. ఇదిగాక.

దేశాంతరము వెళ్ళిన కుమారుడు రావడమునకు ఆలస్యమై అతడు చనిపోయినట్టుగా తలిదండ్రులకు కలదోచిన యెడల వ్యసనగ్రస్తులై మనసు

Dr K Dayanandaswamy eBooks



నిలుపలేక అతనిని చూచుటకు వెళ్లుచు సకలశ్రమలు బడుచు అతనినిజేరి చూచి సంతోషించినప్పటికిని ఆ కలను దలచి అప్పటప్పటికి వ్యాకులము పొందినట్టుగా, వివేకులకు ప్రపంచమే లేనప్పటికిని, అజ్ఞానకాలమునందను భవమైయున్న వాసనల దలచుకొని కొంచెము సుఖదుఃఖములజెంది నట్లుండును. ఇదిగాక.

కలలో పదిరోజులు విడువక చనిపోయిన భార్యను గలసి సుఖించి నట్టు దోచుచుండి అనంతరము దేహమునకు రుగ్మత కనుపించిన యెడల ఆభార్య దయ్యమై తన వెంబడించినట్టుగా తాను ఆలోచించి అందుకు భూతవైద్యునిచే శరీరమునకు భయములేకుండా సంరక్షణ చేసికొన్నట్టుగా ప్రపంచవాసనచేత తనకు లేని దుఃఖములు గలిగినట్టుగా తోచడమేగాని విచారిస్తే యేమిలేదు. ఇందుకు కలగనేటప్పుడు యథార్థముగానే యుండును. కలతీరగానే యేమిలేదు.

✓కలలో యేనుగులు, గుర్రములు, ఒంటెలు, అనేకములుకనుపడును. అవియన్నియు యేలాగున నిజముకాదో అలాగుననే యేది నిజముకాదు ఇందుకు దృష్టాంతము యేమైనకలదా అంటే కలదు. కలకు మూలములేదు. కలలో దోచినవస్తువులు యెంత నిజమో యీ దేహము అంతే నిజము గాని వేరుగాదు. ఈ తీరున యెవరు తెలుసుకొందురో వారికి అనుమానము లేదు. కలలో తాను యేనుగునెక్కినట్టుగాను, పట్టాభిషేకమైనట్టుగాను దోచును. ఆకలలో తనకు యెంత సంతోషమైనను యేమైనను అనుభవముగలదా ? లేదుగదా ? అందుకే యీ భ్రమపడకూడదు. ఈ భ్రమకు యెవరు కర్తలో వారికి యేమైన ఆశగలదా అంటే యేమిలేదు. కలకు దేహమే మూలముగాని మరియొకటిగాదు. అంతా కలేగాని కలకు అన్యము గాదు.

✓ఈ దేహము శాశ్వతముగాదు. ఈ దేహమునకు ఆధారము లేదు. దేహమునకు జీవుడు అన్యము గాదు. జీవునికి నామరూపములు లేవు. జీవుడు జీవుడనే పేరేగాని వెదకితే వేరేలేదు. జీవుడనగా వాయువగునా అంటే కానేరదు. ఆ వాయువునకు ఆధారము దేహమే. దేహములోవాయువు గలదు. వాయువు స్థిరముగా నుండునా అంటే ఉండదు. వాయువు మాట్లా

Dr K Dayanandaswamy eBooks



దునా అంటే మాట్లాడదు. దేహముతో వాయువు లేకపోతే మాట్లాడదు. దేహమునకు నాశముగలదు. దేహములు రెండులేవు. మూడులేవు. ఈ దేహము పోతె సూక్ష్మదేహము లేదు. ఈ సూక్ష్మదేహము, యీ దేహము యెంత మాత్రము నిజము కాదు. ఈ దేహములకు నిలుకడలేదు. ఈ దేహము నీరు బుగ్గవంటిది, వడిగళ్లవంటిది, మెరుగుడుపువ్వువంటిది. ఈ దేహమునకు మూలము లేదు. ఈ దేహము మధ్యనేపోయేది, మధ్యనే వచ్చేదిగాని దీనికి ప్రమాణములేదు. ఇప్పుడు దేహమున్నదని యెంచరాదు. లేదనే యెంచవలెను. ఇది ఉన్నను లేదు. లేకున్నను లేదు. ఇదియేమి ఉన్నదో యేమి లేదో దీనిజోలి యెవ్వరికి పట్టదు దీనిని దలచేవారు యెవరు ? ఇది యీవేళ ఉన్నది. ఇదే లేకపోవుచున్నది. పోవడము నిజమే కదా ! ఇది లేనేలేదనుకోవలెను. ఈ దేహము పోయినపిమ్మట యేమైన యున్నదా ? లేదు. తెలియకుంటే చావుపుట్టుకలు కలవు.

అనేక యోనులు గలవు. ఆయోనులలో తాను తిరుగవలెనట. ఆ యోనులలో తాను తిరగకపోతేనేమి ? చావుపుట్టుకలు తాను పొందకుంటేనేమి ? సద్గురూపదేశమువలన జననమరణరహితులు గారాదా ? దేహముల నమ్మి అనేక విధములైన భ్రమలు పడుచు ధనముకై గురువులైన జంప గోరుచు భ్రమలచేత దిరుగుచుందురు. గాని భ్రమను విడువనేరరు. ఈ భ్రమలచేత తాను యెన్నాళ్ళు ఉండును ? ఈ భ్రమ అనాదియని పలుకుచుందురు. అనాదిభ్రమగా విచారించితే నిత్యాఽ నిత్యత్వమగుచున్నది. కనుక ఈ భ్రమ అనాది అని యెంచకూడదు ఈ భ్రమ దుర్భ్రమ. ఈ భ్రమలను నమ్మియుండేవాడు వెర్రివాడు.

ఎవరునూ నూరు సంవత్సరములకన్నను యెక్కువ బ్రతుకలేదు. అది దుర్లభము. ఆ బ్రతుకులోను యీడు మిగిలిన బ్రతుకులు వ్యర్థము. అది యెందుచేతననగా కొందరికి కన్నులు, ముక్కు, కాళ్ళు, చేతులు మొదలైనవి లేక బ్రతికియుండగానే యేమైనసార్థకము కలదా. కన్నులు, కాళ్లు మొదలైనవి యెందుచేతలేకపోవుననగా దేహస్వభావమే కాదు, కర్మవలననందురు. ఆకర్మ యెవరుచేయగలరు ? అందరు సుకర్మనే చేయరాదా ! అనేపక్షమందు కర్మ అనాధియని అందురు.

Dr K Dayanandaswamy eBooks



అందుకే అంతా కర్మమే. కర్మమే దేహము. దేహమువలననే కర్మ అయినదనే పక్షమందు కర్మమువలననే దేహము గలుగును. దేహము వల్లనే కర్మ కలుగును. కర్మకు దేహమునకు భేదము లేదు. కర్మనే కర్మ చేయుచున్నది. కర్మనే కర్మ అనుభవించుచున్నది. కర్మకు ముందు యీ దేహములకు కర్మనే రాజు, కర్మనే దేవుడు, కర్మనే మూలము. "గీ । కర్మమున బుట్టుజంతువు కర్మంబున వృద్ధిబొందు కర్మమునజెడుఁ । కర్మము జనులచు దైవము కర్మము సుఖదుఃఖములకు కారణమధిపా" యని భాగవత భారతాది పురాణములయందు చెప్పబడియున్నది ఆకర్మకు మేను న్నా సంతోషించితిమి. కర్మకు దేహమునకు భేదములేదు గదా ! కర్మమేదేహాము' దేహామే కర్మమని తెలిసే యున్నది. తల్లిదండ్రులే కర్మస్వరూపము. ఆ తల్లిదండ్రులనే గర్మమువల్లనే జన్మగలిగినది. ఆ తల్లిదండ్రులబద్ధమే. ఆ కర్మ అబద్ధమే. ఇదికర్మ అనియు యీకర్మ అనాదియనియు యీకర్మవల్లనే సుఖదుఃఖములు అనుభవములగుచున్నవనియు, బంధకమున బడకపోతే యీ భ్రాంతిని అనాయాసముగా తీసివేసుకోరాదా ! లేకుండ చేసికొనరాదా, దీనికిలు తెలియరాదా ? వృథాయాసమును వదలరాదా ? యెందుకులేనిపోని భ్రమలజెందవలె. ఎందుకు బద్ధులుగావలె ! వెనుకముందు గురుతెరుగక యెందుకు వెర్రియెత్తి తిరుగవలె ? యేది తనతోకూడ వచ్చును ? యేది నిత్యము ? పెండ్లాము బిడ్డలు కూడ వత్తురా ? లేకపోతే దనధాన్యములు కూడ యేమైన వచ్చునా ! లేకపోతే తనతో కూడా కుక్కలు, నక్కలు, పందులు, యేనుగులు, గుఱ్ఱములు వచ్చునేమో ?

నాకు ఒకటి తెలియదు. నన్ను యెవరు అడుగరు. నాతో యెవరు వలుకరు. నన్ను చూచేవారు యెవరు లేరు. నామాట వినేవారులేరు. నాకేమి తెలియదు. నేనడిగిన యెవరు చెప్పరు. నేననగ యేమొ నీవనగయేమొ ? జాగ్రతకలవాడు నా అను మాట విచారించవలెను. నాకు నీవు గావలె, నీకు నేను గావలె, నీవు నేను అనుట నేనే సుమీ దైవమే నేనని కొందరందురు. నీవేలాగున దైవమని కొందరంమదు. నిజమును చెప్పతాను వినుము.

Dr K Dayanandaswamy eBooks



నామాట నేను చెప్పుతాను. అందరు నామాటే చెప్పెదరు. నాతో నావారే పలుకుదురు. నేను నాదారిలోనే ఉందును. అందరు నాచుట్టాలే. అందరికిగల ధనము నాధనమే. అన్ని నాయిండ్లే అన్ని నావాకిండ్లే. అన్నిటికి నేనైయున్నాను. అన్నిటిని నేనెగురుతెరుగుచున్నాను. నాకులమే పాపిష్టి కులము. నాకులమునేనమ్మరాదు. నాకులమనగా నేనుగాను. యెవరోదెలుసు కొనుము. "యెవరికివారే యమునాతీరె" అందురుగదా ! దీనిలో సంగతియైనా దెలియరాదా. "జాతస్యమరణంధ్రువం" అందురు గదా ! దీనిభావము దెలుసుకొనరాదా ! ఎందుకింత దురహంకారము? దురహంకారము వదలక పోతే యేలాగున ముక్తిని బొందుదురు. ఎవరికైనా దురహంకారము వదల వలెననే తాత్పర్యము దెలియదా ? ఈ దురహంకారమును యెవరువిడుతురో వారే దేవతలు. దురహంకారమనగా నేనే యనుటే. దురహంకారము అంద రికి నేననే ఉన్నది గదా ! అదే దురహంకారము. అదే మొదలు చెడకుంటే వృద్ధియగు చుండదా ! కొద్ది గొప్పగుచున్నది. కొద్దిగొప్పలు దెలియవలెను.

✓వేసవికాలమందు అంతట పచ్చిగడ్డిలేక నిర్మలముగానుండి ఆ గడ్డి అంకురములు చెడక వానాకాలములో మొలలోతు గడ్డి పెరిగి పాములు, తేళ్ళు, కుక్కలు, నక్కలు, పందులు, గొర్రెలు పొర్లాడుచు తిరుగుచుండ లేదా ? అలాగుననే అహంకారము కొద్దిది గొప్పది, గొప్పది కొద్దిది యగు చుండునుగాని కొద్ది అహంకారము అయితే ఒకటి, గొప్ప అహంకారమైతే ఒకటి యగునా ? వ్రణమే తీటకురుపు, తీటకురుపును గీరుచుంటే గొప్ప వ్రణమగుచున్నది. మొదలు మాటలు గానుండి తరువాత తిట్లుగా మారి ఆ పైవి కొట్టుకొనుటయై రణము గలిగి కోలుపోయి యిండ్లు మొదలైనవి అమ్ముకొని కలతపడుచున్నారు. అదిఅహంకారమువల్లనేగదా. అహంకారము యెంత మాత్రమున్నను నరకప్రాప్తమగును. అహంకారము లేనివారికిగాని జన్మరాహిత్యము గలుగదు.

అహంకారము దేహమువల్ల గలిగినది. అహంకారమువల్లనే జగత్తు గలిగినది. అహంకారమే దేవుడు. అహంకారమే మనుష్యులు ? అహంకారమే పందులు, అహంకారమే కుక్కలు, అహంకారమే నక్కలు,

Dr K Dayanandaswamy eBooks



అహంకారమే గాడిదలు. అహంకారము లేనివారికి అనుభవములేదు, ఆయాసములేదు. అహంకారము నానావిధములు నానాకులములు. అహంకారమునకు అనేక నామములు. అహంకారములేనిదే పరమార్థము అహంకారములేనిది అహంకారము లేనివారలకే దెలియవలెను. అహంకారము విష్ణువుకుగలదు. బ్రహ్మకు అంతకన్న గలదు, శివునికి చెప్పశక్యముగాదు. ముప్పైమూడుకోట్ల దేవతలకున్నూగలదు. గురువుకు మాత్రములేదు.

'తత్వమసి' మహావాక్యము క్రియాకారిగాదు. తత్పదమందు అహంకారము గలదు. త్వంపదము కేవల అహంకారమే. అసిపదము త్వంపదానకు తత్పదానకు ఐక్యమవునట. ఈయైక్యముగాకుంటేనేమి? అహంకారము అహంకారములో గలియకుంటేనేమి? అహంకారము అహంకారములో గలియవలెనా? అహంకారమును నమ్మదగదు. అహంకారమనగా యెరుక. ఆ యెరుక లేనియెరుక. ఆలేని యెరుకను విడువవలెను. ఆ యెరుకకు మరుపుగలదు. యెరుక మరుపులులేక యుండేది యేదికలదో దానిని యెరుగుచున్నవాడు యోగి. యోగియైనవాడు యెరుకను వదలవలయును. యెరుకఉంటే యేదరితోచదు. యెరుకకు మరుపు సహజము.

ఎరుక మరుపులుగానిది, సదసత్తులుగానిది, రూపారూపములుగానిది, జ్ఞానాజ్ఞానములు గానిది, గుణాగుణములు లేనిది; కోరికలు లేనిది, చలాచలములు గానిది. సంకల్ప వికల్పములు లేనిది, సాక్షిగానిది, బ్రహ్మ గానిది, విష్ణువు గానిది, శివుడుగానిది, ప్రకృతిగానిది, ఆకాశము గానిది, వాయువుగానిది, అగ్నిగానిది, జలముగానిది, భూమిగానిది, శబ్దముగానిది, స్పర్శగానిది, రూపముగానిది. రసముగానిది, గంధముగానిది, యీలాగున యేదీ గానిది.

శ్లో॥ అబీజం వృక్షసంపూర్ణం శాఖాపల్లవవర్జితం।
పుష్పంనాస్తి ఫలంనాస్తి సంపూర్ణం వృక్షవర్జితం ॥

మొదలులేదు, తుదలేదు, నడుమలేదు కొద్దిగాదు, గొప్పదిగాదు, చేతికిచిక్కదు, కట్టుపడదు, కొట్టుపడదు,తిట్టుపడదు, ఒకరినిమాట్లాడించదు,

Dr K Dayanandaswamy eBooks


ఒకరితో మాట్లాడదు, మన్ను మాడలైనా మాడలు మన్ను అయినా అది కదలదు. అది మెదలదు. అతుకదు, గతుకదు. కొత్తదికాదు పాతదిగాదు కోపములేదు, తాపములేదు, చావులేదు, పుట్టుకలేదు, అటువంటిది అచలం సంపూర్ణమైయున్నది. దానికి కొమ్మలులేవు, ఆకులులేవు, చిగుళ్ళులేవు, సంపూర్ణమైయున్నది, అట్టి సంపూర్ణమును, యెవడెరుగునో వాడు ధన్యుడు గాని, స్వాధీనుడుగాడు, సంశయములేదు.

శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం భ్రమేణోపాసకోజనః ।
భ్రమేణీ శ్వరభావత్వం భ్రమమూల మిదంజగత్ ॥

భ్రమ అనగా నే ననేదే భ్రమ.నేననే భ్రమనుయెవడు వదలునో వాడు కేవలవిరక్తిపరుడు వానిని చెప్పినచోట మరియొకరిని చెప్పనేరాదు వానితోసమానమైన వారలు యెవ్వరునులేరు నేననేది చెడుది. ఆ నేనునేననేదే విషము. ఆ నేనును వదలడము దుర్లభము. ఆ నేను ప్రపంచముపుట్టినప్పుడు పుట్టినదికాని, ఈ మధ్య పుట్టినదిగాదు. ఈ నేనును యేయుపాయముచేత నైనా తెరిపి చేసికోవలెను. ఈ తెరిపి తనచేతగాదు. గురువు చేయవలెను.

గురువును భక్తిచేత గొలువవలెను. గురువులేని విద్య పనికిరాదు. గురుతీర్థప్రసాదము, నీవునీవనుట మరియాదకాదు. నీవనగా యెవరు? నేననగా యెవరు? నీవు నేను అహంకారమేగదా ! అహంకారమే నీవాయెను, నీవే నేనాయెను. నేనే నీవాయెను. నేను నీవనే భేదములేదు. నీవని ప్రస్తాపించినపుడు భేదబుద్ధి దోచుచుండును. ఒక అహంకారమే అన్నిదేహముల లోను యున్నది. దానిని నీవు నేనని యనిన దోషమే నీవులేదు నేనులేదు, నీవు నేను లేకపోతె రూపములు భేదమైయుండవలదా యని అందురేమో. అందుకుగాను, నీవు నేననే జ్ఞానము భ్రాంతిజ్ఞానము ఆభ్రాంతి ఒక్కటే యైనను తన్నేబేవములని తోపించుచున్నది. తనభ్రాంతే తాను సంపాదించిన ధనమును తన శరీర పోషణకు ఉపయోగముకాకుండ జేయబడుచున్నది. తన్నుతానే నిందించు కొనుచున్నది. తన్నుతానే భూషించుకొనుచున్నది. తన్ను తానే తెలుసుకొనలేదు. తనకుతానే శత్రుత్వము. తనకుతానే మిత్ర

Dr K Dayanandaswamy eBooks



త్వము ఒక కుక్క గాజులయిండ్లలోనుండి యేమల్లారములో యే గాజులలో చూచినను తాను ప్రతిఫలించి మొరుగుచుండును. అలాగే తాను అన్ని శరీరములలోనుండి తనకుతానే అన్యముగా దోచుకొని భ్రాంతిచేత తిరుగుచే గాని తెలుసుకుంటే తనకు అన్యమైనవస్తువు ఒకటిలేదు. తాను నిలువబోడు తానే లేకపోయిన పిమ్మట నెవ్వరు కానము.కనుక నేనీ వనుట భ్రమయని రూఢిగా నమ్మి యుండవలెను.

ఉపాసనలు చేయుట భ్రమ. ఆ ఉపాసనలు యెవరినిగూర్చి చేయు చున్నారు. ఆ ఉపాసనక్రమము యేలాగున నున్నదనగా, యాచకులనేకులు రాగల గ్రామములోగలవారు, ఆయాచకులకు యేమైన ఉపకారము చేయుట యందు భ్రాంతి చేత నిష్టము లేక ఒక మొండికట్టెను పెత్తనదారునిగా నేర్పరచి నీవు యాచకులకు సమాధానము చెప్పివంపుచుండవలెను. ఆలాగు నజేసితివేని నీకున్ను వచ్చిపోయ్యే యాచకులకై యింతయివ్వుమని నీవు చెప్పితివేని, అదేవిధముగా మేము జరుపగలము, అని నీకుగాని యాచకుల కుగాని, సంవత్సరము 1 కి, నూరువరహాలు ఈ విధముగా యివ్వగలము. అందులో నీ వనుభవించినసరే ; మరియొకరికి యిచ్చినాసరే, యని ఈ ననిచేనులో బెదురుబొమ్మను కట్టినట్టుగ గ్రామములోను నొకబెదరు బొమ్మను కట్టుదురు. చేనులో బెదరు బొమ్మకు గొప్పకర్ర నొకటి దాని చేతిలో నుంచి, సున్నముపూసి బొగ్గుతో మీసములు, కండ్లు, మొదలైనవి యేర్పరచియుంచితే, దూరమునుంచి ఆబొమ్మనుచూచి, బెదరుకొనియేలాగున మృగములు వెళ్ళునో, ఆలాగుననే రెండుచేవులకు తేళ్లవలె రెండుపోగులు పెట్టుకొని, కొన్నిగుడ్డలుమీదను, తలను చుట్టుకొని, మొలత్రాడుపెట్టుకొని, రెండుచెప్పలుగాని, ముచ్చలుగాని యెదుటనుంచుకొని, మేకపోతు గంభీర ముగా నడిబజారులో దేవతవలె కూర్చున్న మనిషిని, యాచకుడు వచ్చి గ్రామములో ప్రవేశించి, ఎవరిదగ్గరకు వెళ్లితే మాకింత ఉపయోగమని యడుగగా, అతనికి ఆగ్రామదేవతను చూపింతురు. అతనిదగ్గరకు రాగానే, పలుకడు, కనులచూడడు, విని వినని వానివలె, కనికనని వానివలెనుండును. అయినా ఆయాచకుని ఆదుర్ద వలన, మరియొకసారి పలుకరించెనా, కన్నున

Dr K Dayanandaswamy eBooks



యెగురును. వానికి తగినవాడైతే, యెదురువాదంవేసికొని కూర్చుండును. వాడు ఒకమాట అంటే నాల్గుమాటలు అనుచు, వాని బవిసిని జెరచును. ఈ లాగున వానితో గూడ తంటాలుబడును. ఎన్ని తంటాలుబడిన యేమిలేదు. అందుకే వేమన చెప్పినాడు. దాతగానివానిని తరుచుగావేడగానే, కనికరము గలుగదు. అవురుగడ్డితెచ్చి సముద్రములో ముంచగానే దర్భకానేరదని చెప్పినాడు. అలాగుననే, ఈ యాచకుల విషయమై, ఈ లాగున గ్రామమున కొకరిని, పెద్ద బెదరుబొమ్మవలె యేర్పరచిరో, అలాగుననే గ్రామములో, నొకదేవతనుగాని, రెండుమూడు దేవతలనుగాని, మతస్థులు యేర్పరచుకొందురు. అట్టిదేవతల ఉపాసనచేయగానే, యేమిగలదు ? ఆదేవతకు మనము చేసిన సహాయము, యేమిన్ని దానికితెలియదు. దాని విషయమై యేమి జేసినను మనకోరకేగదా ? యేలాగననగా.

కాలస్వభావమువలన వ్యాధులవలన పుట్టబడే, మహాలక్ష్మమ్మ ధూమములు, స్ఫోటకములు, దగ్గులు, తీటలు, మొదలైన, ఉపద్రవములు, అనగా మందులకలవిగాని రోగములు, వాంతిభేదులనే రోగములు గలిగినయెడల, ప్రజలకు భయంకరముదోచి, నిర్విణ్ణులై యుండు సమయములో ధైర్యము గలుగుటకొరకై పది మందిజేరి, ఒక వేప చెట్టుకు పసుపుపూసి, బొట్లుపెట్టి అందరు పానకము, వడపప్పు మొదలైనవిజేయుచు, అందులోనే ఒక పైత్య వికారము గలదానికి ఆవేశము గలిగి, ఒళ్ళు దెలియక గంతులు వేయుచుండగా తాము పూజ చేయుచున్న వేపచెట్టులోగల మహాలక్ష్మమ్మకు, మాట్లాడుటకు నోరులేక నతిభక్తిగలిగి, శివాలు చిందులుద్రొక్కుచుండె. మనుష్య శరీరములో ప్రవేశించినదని, ఆ చెట్టును వదలి ఈ చిందులు ద్రొక్కుచున్న చెట్టును దగులుకొని అందరు మాయమ్మ, మాతల్లి, మమ్ము రక్షించు, మాయింట్లో మాపిల్లవాడు బ్రతికితే నాల్గుయేటలను, పదికోళ్లను, ఒకదున్నపోతును యిచ్చెదము. మాతల్లీ, మాయమ్మ, యని ప్రార్థించుదురు. ఆరోగికి ఆయుర్దాయము వుండి బ్రతికితే పది పదకొండు జీవములను, బలి యిత్తురు. ఆ బలి యిచ్చిన హేతువువలన నారోగి బ్రతికినాడనుటగాదు. అదేనిజమైతే, రాజాధిరాజులుకూడా ఈ రోగమువలన చనిపోవుచున్నారు

Dr K Dayanandaswamy eBooks



గదా. వారు తమనిమిత్తమై యెన్ని జీవములనైనా, బలియివ్వగలరుగదా ; అందుకు వారుబ్రతికిరా ? గావున ఇది అబద్ధము. ఈ ఉపాసనలు యేమి క్రియాకారిగాదు.

ఆ ఉపాసనవరులకు ఆదైవము కనుపడదు. కోరినకోరికలు యిత్తురని చెప్పుచున్నారు. మనము చూడలేదు. ఎవరైనా అనామికులు, దరిద్రులు తమకన్న యెవరుకొంచెము వృత్తిలో భాగ్యవంతులై యుందురో వారినిజేరి, సేవకావృత్తివలనగాని, అనుసరణ వలనగాని, అధికులమనిగాని, పాతకులమనిగాని, శాస్త్రజ్ఞుల మనిగాని, ఒకఉపాయముచేత ఇతరుల ధనము ఆర్జించి, జీవింపుచుందురు. జీవులకు జీవులే దేవతలై యున్నారు. జీవులకు జీవులే దూతలై యున్నారు. జీవులకుజీవులే శత్రువులై యున్నారు. మిత్రులై యున్నారు జీవులు జీవులనే అనుభవించుచున్నారు. ఏలాగననగా తాగేనీరు, జీవులు, యెట్లనగా, నీరేపురుగులగుచున్నవి. ఆ పురుగులు నీరగుచున్నది. గింజలన్ని పురుగులగుచున్నవి. జీవులకు జీవులే భక్షణగాని, ఇందుకేమి సందేహములేదు. ఈ జీవులు నరకమనుభవించుచున్నారు. ఒకరిని ఒకరు అనుభవించుచున్నారు.

యెరుకకు దేహమునకు భేదమని కొందరందురు. యెరుకకు దేహమునకు భేదమైతే సుఖదుఃఖములు యెరుకకేగాని, శరీరమునకు లేకపోవలె. అందుకు శరీరమునే సుఖదుఃఖము లనుసరించియున్నవి. యెరుకకు దేహమునకు భేదమైతే, సుఖదుఃఖములు శరీరమునకు లేకుండా, యేలాగు నన్నుండవలెననగా పుట్టవంటిది దేహము పుట్టలోని పామువంటిది యెరుక. ఇల్లువంటిది దేహము. ఇంటిలోని మనిషివంటిది యెరుక. రాయివంటిది దేహము, రాతిలోని కప్పవంటిది యెరుక. కట్టెవంటిదిదేహము, కట్టెలోని పురుగువంటిది యెరుక గావలెగదా ? ఈలాగున యెరుకకు, దేహమునకు భేదమైతే, దేహమునకు బాధలేక పోవును. ఎరుకకు, బాధలేకపోవలెను. ఏలాగననగా పుట్టమీద కొట్టితే, పుట్ట తనకు సుఖమని, దుఃఖమని, చెప్పకొనజాలదుగదా ? పుట్టలోగలపాము, యెక్కడనుండునో దెలియదుగదా: అలాగే యెరుకకు సుఖదుఃఖములు లేకపోవును. దేహమునకు లేకపోవును

Dr K Dayanandaswamy eBooks



ఇండ్లతలుపులు వేసికొని పండుకుంటే, వానకు యిండ్లు తడిసినాగాని, మనుష్యులకు ఏబాధలేనట్టుగా దేహమునకు యెరుకకు వేరైతె ఆలాగున బాధలేకపోవును. రాతికి దెబ్బతగిలినాగాని రాతిలోనికప్పకు యేలాగున బాధలేదో, ఆలాగే శరీరమునకు బాధలేకపోవును. గనుక యెరుకకు దేహమునకు అభేదముగా కనుపడుచున్నది.

ఆభేదలక్షణము యేలాగననగా పాము, పాముకూసము ఒకటైనట్టుగా, నీళ్ళు పాలుఒకటైనట్టుగా, కాయ విత్తు ఒకటైనట్లుగా, పుష్పము పరిమళము ఒకటైనట్టుగా, నూనె నువ్వులు ఒకటైనట్లుగా అగ్నికాష్ఠము ఒకటైనట్లుగా, యెరుక దేహము ఒకటైయున్నది. అందువల్లనే సుఖదుఃఖములు శరీరమునకు యెరుకకుకూడ గలుగుచున్నవి. శరీరమును విడచి యెరుకయుండదు. యెరుకనువిడచి శరీరముండదు. ఏలాగుననగా పాముకున్ను పాముకుబుసమునకున్ను కూడ బాధగలుగునుగాని ఒక దానిని విడచి ఒకదానికి సుఖదుఃఖములు గలుగవుగదా! ఆలాగుననే ఎరుకకున్ను దేహమునకు అభేదము. ఎరుకనువిడచి దేహముండదు; దేహమునువిడచి ఎరుకయుండదు. ఫలమువిడచి రసము, రసమును విడచి ఫలము, నీరును విడచి పాలు, పాలనువిడచి నీరు, కాష్టమును విడచి అగ్ని, అగ్నిని విడచి కాష్టము ఉండనట్లుగా దేహమును విడిచి యెరుక, యెరుకను విడచి దేహము ఉండదు ఆలాగుననే జననమును విడచి మరణము, మరణమును విడచి జననముయుండదు. ఈ సందేహముగురూపదేశము వలనగాని వదలదు. సందేహములు మానకుంటె జ్ఞానములేదు జ్ఞానములేకుంటె నిశ్చయములేదు. నిశ్చయము లేకుంటె అహంకారముపోదు. అహంకారము పోదనగా అహంకారము వదలదు.

అహంకారము వదలెనేని అధికుడగును. అన్నిటికి అహంకారమే బలము. అహంకారము సామర్థ్యముగలది. ఆ యహంకారము అనేక దినములనుండి అనేక త్రాళ్ళవలె కట్టబడియున్నది ఆ యహంకారము యెప్పుడు వదలునో అప్పుడే బంధముక్తుడగును. అహంకారమువంటి పాపిష్ఠిది అహంకారమేగాని మరియేదిగాదు.

Dr K Dayanandaswamy eBooks



ఈఉత్త బట్టబయలును యెవరును గురుతెరుగరు. ఈ పరిపూర్ణము యెన్నడును సాకారముగాదు ఈ సంపూర్ణము యెన్నడును మనుష్యాకారము గాదు. ఈపరము యెన్నడును అవతారములుగాదు. ఈ పరబయలుకు యెన్నటికి యెరుకలేదు. ఈ అచలమునకు యెన్నటికి మలినములేదు. ఈ పరిపూర్ణము మనలనుక ప్పుకొనియున్నది. ఈ పరమనే ముసుకులో మనము ఉన్నాము. ఈ బట్టబయలు అనేది యెన్నటికి పోనేరదు. ఈ పరిపూర్ణమునకు కోపములు తాపములులేవు. ఈ భూమకు యేమీలేదని చెప్పుచునే యున్నారు. ఈ అచలము యెన్నడు నశించదు. నిత్యము. ఈ పరాపరము మహాగూఢమైనది. సత్యము. ఈ పరిపూర్ణము మహానిర్మలము, నిలుకడ గలది.

దేహమునకు మూలము విచారించితే లేనేలేదు. గట్టిగాలేదు. దేహమునకు ఆధారముకలదా యనిన లేదు. దేహమునకు నిత్యత్వము యెన్నటికిన్ని కలుగనే కలుగదు. దేహమునకు నిలుకడలేదు. నిలుకడ గలిగితే దేహము నిత్యమే. దేహమునకు నాశనముగలిగిన పిమ్మట, తిరిగి కలుగదు. దేహమునకు నాశము కనుపడుచునేయున్నది. కాని దేహమునకు నిత్యత్వము చెప్పవలెనంటే నమ్మకముచాలదు. దేహమునకు నియమము లేదు. నిలుపులేదు. అండలేదు. దేహమునకు జీవుడులేడు. పరమాత్మలేడు. బ్రహ్మలేడు దేహమునకు తల్రవాతలేదు. తలతిక్కలేదు. దేహమునకుతలతోక రెండును లేవు. దీనిని యెరుగలేరు. దేహమునకు జడత్వమేగాని నిర్మలత్వము దొరకదు. దేహమునకు ప్రాణాయామువలన ఆయుష్యములేదు. దేహమునకు వికారములే కలుగుచున్నవి గాని మరేమిలేదు. దేహమునకు యింద్రియములకు భేదము లేదు. కలందోచిన శరీరమేలాగో అలాగే మూలములేని యీ గుర్తెరిగే శరీరము యేమిలేదు. ఈ ఉత్త బట్ట బయలు యేమిలేదు, ఒకటిలేదు. ఈ వుత్తబట్టబయలు కేమిలేదందురుకదా ఈ ఉత్తబట్టబయలనగా యేమంటే చెప్పెదము.

ఈ పరిపూర్ణము అనగా పుట్టనిది చావనిది. సర్వదేశముయందు సర్వకాలములయందు మొదలుచివర లేక చలించకయుండునది.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ అతిరహస్యము బట్టబయలనగ వినియు
దెలియజాలరదేమొకొ తేటపడగ
మాయబలమైనవారెట్లు మరుగుదోయ
నవ్యతరభోగి శ్రీసదానందయోగి ॥

అతిరహస్యము బట్టబయలని గలిగేయున్నది. ఆ వాడుకయెన్నటికిని అనుభవమువల్ల దెలియజాలరు. ఈ మనుష్యులకుగల వెఱ్ఱి దెలుపుటకు యెవరివశము? వెఱ్ఱివానిమాటలే వినసొంపుగానున్నవి. మంచివానికి ఆవెఱ్ఱి మాటలు వచ్చునా?

గనుక గురువులవలన సంప్రదాయము అందుకేగదా?

శ్లో॥ ఆత్మబుద్ధిసుఖంచైవ గురుబుద్ధిర్విశేషతః
పరబుద్ధి వినాశాయ స్త్రీబుద్ధిః ప్రళయాంతకః

అని కలదు. ఆత్మబుద్ధి సుఖంచైవ, అనగా తనబుద్ధియందు ఆత్మానాత్మ వివేకముచేసి, నిశ్చయము యిది, అనిశ్చయముయిది యని స్థిరపరచుకొనుటే ఆత్మసుఖముగాని మరియొకటి ఆత్మసుఖముగాదు. అందుకే తాను. తనకేకాక యున్న తనకు అదియేల యని రామస్తవమునందు చెప్పబడుచున్నది. తన బుద్ధి తనకు స్వాధీనము కావలెను. బుద్ధి స్వాధీనము కాకపోతే పాము నివాసముగానున్న యింట్లో కాపురము చేసినట్టుగా యుండును. ఆ కాపురము అతిభయకంరముగా నుండును. కనుక స్థిరబుద్ధి గలిగితే వానిదే సుఖము. గురుబుద్ధి విశేషమనిరిగదా! అదియేలాగనగా అందుకు సద్గురువు దొరికిన యెడల దుర్భ్రమలను విడిపించి జనన మరణ ప్రవాహరూపమైన సంసార సాగరమును దాటించును. అనగా సంసారము నుండి విముక్తుడగును సంసారమునుండి విముక్తుడనగా ఈ సంసారమును విడవడముకాదు· జనన మరణ ప్రవాహమైన సంసారము విడచుట.

ఈ సంసారము వదలినవాడే నిజమైనసన్యాసి. ఈ సన్యాసము వలన పరమార్థచింత స్థిరమౌను. ఇదియే అంతస్సన్యాసము. ఈ సన్యాసిని పూజించువారు ఉత్తములు. ఆత్మసన్యాసికి యెవరులేరు. జగత్తులేదు.

Dr K Dayanandaswamy eBooks



ఆకలిలేదు, దప్పికలేదు. అతను భోజనముచేయుట, దాహమడిగి పుచ్చుకొనుట, పరుండుట, స్నానముచేయుట, వస్త్రములు ధరించుట చూచువారలకు వారివారి నైజమునకు తగినట్లుగా దోచుచుండును గాని అతనికి దోచదు తోచకుంటే యేలననుభవించవలెననగా కలలో దోచినట్లుగా వాటికవే వచ్చుచున్నవి వాటికవే పోవుచున్నవి. కలవలెనే ఆయోగికి సంప్రాప్తమగునుగాని మరియొకటిగాదు. ఇది లక్షణము. ఇక బాహ్య సన్యాసము ముఖ్యముగాదు. ఆ బాహ్యసన్యాసమును అంగీకరించుట ప్రయాసముకాదు. నిముషమాత్రములో సంభవించుచున్నది. ఆ బాహ్య సన్యాసములో రెండు విధములు. ఆ రెండు విధము లెట్లనగా.

శాస్త్రములు చదువుకొని పెద్దలతో సహవాసముచేసికొన్నాళ్ళు సంసారస్థితిలోనుండి పుత్రులు గలిగిన పిమ్మట వారలకు ఉపనయన వివాహాది కర్మములు జరిగినవెనుక తనవలన సంరక్షించబడే వారలు శక్తివంతులైన పిమ్మట, నేను వృద్ధునైతి నిక నెక్కడనైన కూర్చుండి తపస్సు జేసికొని యెదసని, వారితో జెప్పి సహజసన్యాసము పుచ్చుకొని సంచరించువారలదే సహజసన్యాసము. అటువంటి వారలవృత్తియేవిధముగా నుండుననగా వినుము. వారు ఒకచోట నొకఘడియయైన నిలుచుండరు. ఒకరితో ప్రసంగము చేయరు. ఒకరిని చూచి కోపగించు కొనరు. ఒకరిని జూచి సంతోషించరు. అనగావారికి దూషణభూషణ తిరస్కారములు ఉండవు. వారినొకరు దూషించినాసరే భూషించినాసరే తిరస్కారము చేసినాసరే తామసపడరు. భూషించిరని సంతోషపడరు. తిరస్కారము చేసిరని విచారపడరు. వారికి సుఖములు గలిగిన యెడల సంతోషమును పొందరు దుఃఖములు గలిగిన యెడల వ్యసనమును పొందరు ఇందుకు ఒక కథ గలదు, వినుము.

ఆనందస్వాములనువారు వెళ్ళుచుండగా మార్గమధ్యంబుననొక రైనను అన్నము పెట్టుటకు మరియాద చేయకపోయిరి. ఆ స్తమానసమయమందు నొకయూరిలో, నొకదేవాలయముయొక్క ద్వారమందున నివసించి, ఓ యుదరమా! నీకు ఆకలి అయినయెడల చెప్పితే యిప్పుడే యెవరినైనా నడిగెదను. అపరాత్రివేళ యెవరున్నూ పలుకరని చెప్పుచూ సుషుప్తినొందెను.

Dr K Dayanandaswamy eBooks



ఆయోగికి అపరాత్రికి జాగ్రతగలిగెను. ఆ సమయములో ఆకలి పట్టజాలక పోయెను. అప్పుడు లేచి అంధకారములో యిల్లిల్లు తిరుగగా తలుపులు వేసి కొని అందరు నిద్రబోవుచుండిరి. ఆ సమయమున ఒక యింటికిమాత్రము తడికెవేసి యుండెను. ఆతడికను మెల్లగా దీసికొని లోపలికివెళ్ళెను. ఆ లోపలకు వెళ్ళి దొంగవానివలె అంతటవెదకెను. అప్పుడు ఒక ఉట్టిమీద చట్టిలో కొంచెము మజ్జిగ అన్నము దొరికెను. ఆ యన్నము తీసికొని మజ్జిగ కలుపుకొని కడుపునిండునట్లు త్రాగుచుండగా ఆ యింటివారు మేలుకొని, చప్పుడు ఆలకించి, దొంగ జొరబడినాడని అరవగా ఆయింటి ప్రక్కనున్నవారందరు పరుగెత్తివచ్చిరి. అంతలో ఆయింటివారే అతనిని పట్టుకొని రెండు దెబ్బలు కొట్టగానే ఇంకా బాగా కొట్టుమనెను. ఆ మాటకు ఆయింటివారికి ఆశ్చర్యముగాదోచి దీపము ముట్టించి చూచే వరకు యోగి ఆహా ! యతినింద కులక్షయమని ఉన్నది. గనుక అప్పుడు అందరున్నూ ఆయనకు నమస్కరించి నొక విశాలమైన గృహమునందు నివసింపజేసిరి, బుద్ధిమంతులైనవారు గనుక ధ్యాన భజన వందనాది క్రియల నెరవేర్చుచు అతిభక్తి గలవారలై మరుదినమున సమారాధన జేసి ఆయోగినితృప్తిపరచిరి, అయితే ఆయోగి అపరాత్రిదుర్దశనొంది దెబ్బలుపడు సమయములో విచార పడలేదు. దేవునివలె పూజించునప్పుడు సంతోషపడలేదు. కనుక క్రమమైన సన్యాసికి యిదేవిధముగా సహనము, ఓర్పు, శత్రుమిత్రసమత్వము, యిష్టా యిష్ఠములు, శుభా శుభములు, సుఖదుఃఖములు, ప్రియాప్రియములులేకపోవ డము సంభవించుచున్నది. ఆతను నిర్మలుడు, నిత్యుడు, నిర్వికారుడు, అసంగుడు, అక్రోధుడు, అనహంకారుండు, ఆనందపరుడు, అగుణుడు, అజన్ముడు, అతిశాంతుడు, అధికయోగ్యుడు, అచలుడు, అనభ్యాసుడు, అనాయాసపరుడు, అమాయకుడు, అపరోక్షముగలవాడు, అందుకే సన్యాసి అనగా అందరు సన్యాసులుగారు. ఇటువంటివారే నిజమైన సన్యాసాశ్రమ యోగి. ఇంకొకవిధము యేలాగనగా వినుము.

భార్యతో కలహించుకొనిగాని, గ్రామములో అప్పులకుగాని, సంసార సంరక్షణ జేయలేకగాని, యింటిలో భోజనసదుపాయము లేకగానిసన్యసించు

Dr K Dayanandaswamy eBooks



వారు కపటసన్యాసులు. వీరిని సన్యాసులే అందురుగాని, సన్యాసులుగారు మాచకమ్మలే. మాచకమ్మలేగాదు, ఎందుకు నన్ను అరిపించెదరు వీరల ముఖమే చూడరాదు. వీరలకు జారత్వమందే యెక్కువ భ్రాంతి. చివరకు నరకమే సంప్రాప్తమగును. జిహ్వా చాపల్యములను గోరెదరు. అందుకే గదా.

శ్లో॥ జిహ్వోపస్థ పరిత్యాగి
పృథివ్యాం కిం ప్రయోజనం॥

అని ఉన్నది గదా! జిహ్వోపస్థ భ్రాంతులు వదలని యోగులు యోగులా? జోగులె. ఆజోగులకు యీయోగులకు సమానమా? పేడ బెల్లము సమానమా? శంకరాచార్యులవారికి పీర్లసరిగస్తుకు సంబంధమా? ఎద్దుకు గాడిదెకు సమానమా? తెల్లగా నుండగానే కొంగను హంసను సమానమా! అయితే పంది బురదమెచ్చునుగాని పన్నీరు మెచ్చదు. అటు వలెనే బూటకులుగాని మెచ్చరు. వాతికి బూటకములతో యేమిపని? మాటలతో యేమిపని? ఈ బూటకసన్యాసమువలన నేమిఫలమనిన వీరికి తగనికోపము. తిండి సౌఖ్యము, స్త్రీలపరిచర్యలు స్త్రీలతో అవలంబనముగా మాటలాడుట పరమార్థవిమర్శ చక్కగా దెలియకపోవుటయు రుచిపక్వములు బాగుండకపోయెనా, తగవులాడి లేచిపోవుట. తపస్సు లేకపోవుట, యెల్లప్పుడు ఒకరితో వ్యవహారము లాడుచుండుట సత్కాలక్షేపము చేయకపోవుట శత్రుమిత్ర సమత్వము లేకపోవుట. తననే పొగడ గోరుట. తన ప్రతాపమే చెప్పుకొనుచుండుట తానందరిని భయపెట్టుచుండుననుట, తనకందరు బద్ధులై నుండవలెననుట, సుఖముల గోరుట, యీ విధమైన వేషములతో ప్రవర్తించు సన్యాసులను జేర్చరాదు. ఇందుకు ఒక కథ అరుదైనదిగలదు.

నేను కొంతచూచినదే, నేను విన్నదే, నాకు తెలిసినదే. ఈ రెండుకు పేరెందుకు? నడతవింటే చాలదా? ఆనడతవింటే అటువంటివారలైతే అగ్ని హోత్రముతో గలసిన ఆజ్యమువలె మండుదురు మండితేనేమి? ఆనడతగలవారలను పొందరక్షప్రయోగమే. నీకేముంటే నీకేమనేనే, ముక్తి

Dr K Dayanandaswamy eBooks



కొమ్మంటే బ్రరెకొమ్మనేదే, చూడిగొడ్డంటే పాడిగొడ్డనేదే, నా పద్ధతియింతే, వింటేవిను, వినకుంటెమాను.

ఒక వూరిలో నొక బ్రాహ్మణుడుగలడు. అయితె చదువుకున్నవాడే. చదువుకుంటేనేమి, చదువుకున్నందుకే వచ్చిన తిప్పలు. చదువుకొనకుంటే యేమిలేదు. ఆతను సన్యసించెను. సన్యసించి దేశములమీదపోయెను. దేశ గీడని, అయవిద్య ఆతనిని వదలకనేపోయెను. అమాయామోహితుడై తిరిగి కొన్నినాళ్ళకు, తనగ్రామమునకువచ్చి ప్రవేశించెను. ప్రవేశించినపిమ్మట, ఆ గ్రామస్థులు దేవాలయముతోగల మండపములో నుంచిరి. ప్రతిదినము ఒకరు భిక్షావందనములు జేయుచుండిరి. ఈలాగున జరుగుచుండగా, ఈ సన్యాసి భార్య ప్రతిదినము చెరువునకు నీటికి పోవుచూ ఒకనాడు పూర్వసంబంధ మోహమువదలక తనపెనిమిటిని దర్శనముచేయగా, భార్యసౌందర్యమునకు మూర్ఛాక్రాంతుడై, తెలివిదెచ్చుకొని కలిసికొనిరి. ఈ యోగి కోడలుకు ఆవర్తమానము దెలిశి అల్లరిజేసెను. ఆ సంగతి అత్తకుదెలిసి, తన పెనిమిటితోచెప్పెను. ఆ మాట మనస్సుననుంచుకొని, ఆస్థలమును విడిచి గోలకొండలో తన కుమారుడు సంపాదనపరుడవుచుండగా, అక్కడకువెళ్ళి కొమారునిజూచి, అతనిచే భిక్షావందనమువడసి భోజనకాలమందు కుమారా నేజెప్పినపని తప్పకజరిగించునటుల ప్రమాణము చేసితివేని భోజనము జేయుదును. లేనియెడల లేచిపోవుదునసెను ఆ సమయమున పంక్తిలో కూర్చున్నవారుయేమనిరనగా నీకు పూర్వాశ్రమమందు కేవలము తండ్రి, ఈ ఆశ్రమమందు జగత్పూజ్యుడైన యోగిగావున యేలాగునజెప్పునో ఆలాగున జరిగించక నీకుతప్పదని అందరు పలికిరి. అప్పుడు తండ్రితో మీరుచెప్పినపని జరిగింతునని ప్రమాణముచేసెను. ప్రమాణము చేయించుకొని భోజనముచేసెను. కావున అతడు దుర్మార్గుడు. ఆవలనేమాయెననగా భోజనమైనపిమ్మట చదువుకొన్నయోగి తెలిసిన వాడుగనుక కుమారునిచే చేయించుకొన్న ప్రమాణమునకు యేవిధమైన కార్యమునుజెప్పి ఘనతను పొందునో తెలియవలెనని అందరు ఆయననుచుట్టుకొని యుండిరి. అప్పుడు ఓయికుమారుడా ! రావోయీ అనిపిలచి, కూర్చుండుమని చెప్పినదేమనగా

Dr K Dayanandaswamy eBooks



నేను పూర్వాశ్రమమగు మనగ్రామమునకుపోతిని. పదిరోజులుఉంటిని ఎవరి. నోటవినినగాని నీభార్యవ్యభిచారియై తిరుగుచున్నదని నా యెదుటనే వాడు కానిరి. నేనామాటలు వినలేక అందరితోను అత్తనుతీసికొని నీ వద్దకు వెళ్లమని చెప్పితిని ఆమాట అత్తచెప్పినదని పైబడికొట్టి లేచియొక్కడికో వెళ్లెను కావున నీవుదానిని విడిచిపెట్టుమని చెప్పగా, లేచి ఆతడు ఆలాగు చేసెను. ఆ యోగి తనకు యిష్టమైనవాడని యమధర్మరాజు నవ్వుచుండెను. అక్కడి జనులచేత ఆయోగి దూషింపబడెను. కావున కపట సన్యాసులకు మోక్షము లేదు. నరకమే సిద్ధము. అయితే అందరు నన్ను దూషింతురేమో, నా గ్రంధము వినండి.

నేను చిన్నతనములోనే వేదములను చదివినాను, శాస్త్రములను చదివినాను, ముద్రలనుచూచినాను, యోగములను, సాధించినాను, మంత్రములను దెలుసుకొన్నాను, యెన్ని దెలుసుకున్ననేమి ? అన్ని అడవిమార్గములుగానే యున్నవి. అప్పుడు నాకు, దిగులుగలిగినది. నాకు యెవ్వరు చెప్పకపోయిరి. కాశికివెళ్ళినాను. అందరిని చూచినాను, కొన్నిటికి సమాధానముల నడిగినాను వారుచెప్పినమాటలు పూర్వపక్షము జేసినాను. అందులో కొందరు నాసిద్ధాంతమును నమ్మినారు. ఎరుకను తీసివేసినాను. గోలకొండపట్టణమునకు జేరినాను. తురకలతో వాదించినాను, అందరిది ఒకకులమేనని అన్నాను, వారు అందరు నాతో జ్ఞానులవలె సంభాషించినారు. విందుకు రావలసినదని అన్నారు. రానియెడల సమాధానము చెప్పుమని అన్నారు. మంచిది అని నేను పోయినాను. అందరము కూర్చున్నాము. సకలపదార్థములు వడ్డించినారు. ఆరగించుమని అన్నారు. 'నేను ఒకటి అడిగినాను. ఛీ ఛీ లేచిపొమ్మని అన్నారు. అందుకు మీకు అభిమానము ఉన్నదిగనుక నేను మిమ్ములను చేరరాదని అన్నాను. అక్కడినుండి లేచి నా ఊరువచ్చినాను. నేను యెవరితోను చేరలేదు. నాకు యెవరూలేరు. నేను తురకలకు ఉపదేశము చేసినాను. వారి గ్రంధములే వారికి సమాధానము అయినవి. వారి భాషతో వారి గ్రంధముల సంగతులు వారికి చెప్పినాను. ఎరుకను పందియని వారికిచెప్పినాను గట్టిగా చెప్పినాను. వారికి నాటినది. సమాధాన పడినారు. వారుపందిని

Dr K Dayanandaswamy eBooks



దలచరు. వారికి ఆవాసనగిట్టదు. వారితో ఆ మాటలాడే వారినిజూచిదూరము తొలగుదురు. బ్రాహ్మణులకు ఉపదేశము చేసినాను. లెస్సగా ఆచారము జరుపు కోవలెనని చెప్పినాను బాగా జరుపుకోవలెనని అన్నాను. కులములు వేరని అన్నాను. ఒకకులమును ఒక కులము ముట్టరాదనిఅన్నాను. లెస్సగా ఆచార ములు చెప్పినాను. అందులో చండాలకులమునకు నూరుబారల దూరము తొలగుమన్నాను వాండ్లను చూడవద్దనే అన్నాను. వాండ్లతో మాట్లాడవద్దనే అన్నాను. అంటెవారు నమ్మినారు. చండాలకులము అంటే పడిచస్తామని అన్నారు. వారికి ఆకర్మకాండనే చెప్పినాను. చెప్పితే నమ్మినారు. అప్పుడు వారికి యెరుక చండాలకులమని చెప్పినాను అప్పుడు గిజగిజలాడినారు. ఆకులమునుజూచి దూరముగా వెళ్ళుచున్నారు. దగ్గరకురానివ్వరు. ఆకుల మును విడిచినారు ఏకులమును పొందియున్నారో తెలియదు. బ్రాహ్మణులలో కర్మకులకు యెరుక చండాలకులమనిచెప్పినాను. రాజులకు, యెరుక మాదిగ కులమనిచెప్పినాను. కోమట్లకు యెరుక గోసంగికులమని చెప్పినాను. శూద్రు లకుయెరుక మున్నూటికులమని చెప్పినాను. తురకలకు యెరుక పందికుల మనిచెప్పినాను. పతివ్రతలకు యెరుక పరపురుషుడని చెప్పినాను. విధవలకు యెరుక ముండగర్భమని చెప్పినాను. ఇతరస్త్రీలకు యెరుక దేశాంతరము వెళ్ళినపెనిమిటిగర్భమని చెప్పినాను. ఉన్నదున్నట్టుగా చెప్పినాను. మరి యీ దోషములను విడచి నిర్మలులయ్యేయున్నారో లేక యీదోషముల నాపాదించి చెప్పశక్యముగాని నిందలకు లోనయ్యేయున్నారో తెలియదు. తెలియకుంటే నాకేమి, తెలిసితే నాకేమి. తెలిసినవారికే తేట, తెలియనివారికి తెలియనే తెలియదు. ఇది శాస్త్రమే అశాస్త్రముగాదు. ఎవరైతే అహంకారులో వారికి నరకమనే యున్నది. బ్రహ్మము ఈ బయలనేయున్నది. యేలాగుననగా.

బ్రహ్మకు సత్వగుణములేదు. రాజసగుణములేదు. తామసగుణము లేదు. శబ్దములేదు. స్పర్శలేదు. రూపములేదు. రసములేదు. గంధములేదు. జ్ఞానములేదు. మనస్సులేదు. బుద్ధిలేదు. చిత్తములేదు. అహంకారము లేదు. ప్రాణములేదు అపానము లేదు. వ్యానములేదు. ఉదానములేదు. సమానము లేదు. కనులులేవు. ముక్కులేదు. చెవులు లేవు. చర్మము లేదు. నోరు లేదు.

Dr K Dayanandaswamy eBooks



నాలుకలేదు. కాళ్ళులేవు. చేతులులేవు. గుదగుహ్యములులేవు. ఆకాశముగాదు, వాయువుగాదు, అగ్నిగాదు, జలముగాదు, పృధివిగాదు, పంచకోశములుగావు పంచదేహములుగావు, పంచబ్రహ్మలుగావు, పంచముఖములుగావు, పంచాక్షరములుగావు, పంచావస్థలుగావు, పంచేంద్రియములుగావు, పంచధారణలుగావు. పంచఆత్మలుగావు, పంచలింగములుగావు, పంచాయుధములుగావు పంచపాతకములుగావు, పంచస్థానములుగావు. పంచదేహములుగావు, అవస్థాత్రయములుగావు, గుణత్రయములుగావు, జీవత్రయములుగావు, దేహత్రయములుగావు, ఏదీ బ్రహ్మముగాదు, బ్రహ్మమున కొకటియులేదు ఆదిలేదు, అంత్యములేదు, మధ్యములేదు, కొద్దిదిగాదు, గొప్పదిగాదు, అంటుకోరాదు, ముట్టుకోరాదు, పట్టుకోరాదు, తీసికోరాదు. మూసుకోరాదు, మోసుకోరాదు, కోసుకోరాదు, కనులకు గానరాదు, నోటచెప్పరాదు, మనస్సునకు గోచరముగాదు. యిటువంటిదట బ్రహ్మము. ఈ బ్రహ్మము, బయలౌనో కానేరదో ? బయలంటే వింతగానుండును. విమర్శలేదు, ఊరికనే, యీ ఉత్తబట్టబయలు యేమీలేదు. ఈ పరమునకు ఆబ్రహ్మమునకు, యేమైన భేదముకలదో, లేనే లేదో చూడరాదా ! రెండు వరహాలు చేతబట్టుకొని ఒకటి బంగారుమది ఒకటి యిత్తడిది అనేవారికి యెవరు చెప్పగలరు ?

అయితే బ్రహ్మమని అనవద్దని అంటారోయేమో? ఈ పరము అని అనక ఊరుకొనరాదా ? బ్రహ్మమని అంటేనేమి, పరమని అంటేనేమి ? బ్రహ్మములేదు, బయలులేదు. బ్రహ్మమని అనవద్దని అంటే ఊరికేనే ఉండగలదు శాస్త్రము అనవద్దనేఉన్నది. నామరూప వివర్జితమనేయున్నది.

అలాగుననే అయితే బ్రహ్మమని అనము. అనకపోతే బ్రహ్మవిచారమే లేదు. లేకపోతెపోని యనిన లేకపోవును. బయలనియనడము యెందుకు ? ఓబయలో బయలోయని పిలిచితే యెవరైనా పలుకుదురా ? యెవరుపలుకరు గదా ! బయలని యెందుకనవలె ? యేమిఉన్నదని పరమని పేరుపెట్టినారు? ఆపరము తనకుపేరులేకపోయెనని ఒకపేరు పెట్టుమని తగవులాడెనా ! పేరుపెట్టకపోతే పలుకదనియేమైన భయముచేత పేరుపెట్టినారా! ఎందుకని

Dr K Dayanandaswamy eBooks



పేరుపెట్టినారు ? యెందుకు చెప్పుమా ! యెవరు ఆపేరుపెట్టినది ? ఆపేరు పెట్టినవారు పరమునకు తల్లియగునా ! తండ్రియగునా ! తల్లిగాకపోతె తండ్రి గాకపోతెయెవరికిఇంతశ్రద్ధ ! ఆపేరు పెట్టినదిఈపరమునకు యేమికావలెను ? ఈ పరమునకు కొడుకు కావలెనా ! కూతురు కావలెనా ! ఈ బయలుకు పెనిమిటిగలడా ! పెనిమిటిలేకున్న బిడ్డలుకనెనా ! బిడ్డలులేని గొడ్రాలని యనవలయునా ! పరమనిపేరు పెట్టినది ఎవరు ? దీనిపూర్వోత్తరమేమి ? ఇది యెక్కడ ఉండేది ! దీనికి ఇల్లు ఎక్కడ ? దీనికి తల్లిఎవరు, తండ్రిఎవరు ? దీనికి పెండ్లాము బిడ్డలుగలరా ! ఇది పుట్టి యెన్నాళ్లాయెను ?

పుట్టినటువంటియెరుక గిట్టునాగిట్టదా ! ఎరుకనగానేమి ? ఎరుకను విమర్శించవలెను. అలాగే విమర్శించుమా.

ప్ర॥ ఓ యెరుకా ! నీకు నివాసమెక్కడ ?

ఉ॥ బయలు.

ప్ర॥ నీకు తల్లి ఎవరు ?

ఉ॥ నా తల్లి దేహ మనుకున్నాను.

ప్ర॥ నీకు తండ్రి ఎవరు ?

ఉ॥ తండ్రికూడ దేహమేననుకున్నాను.

ప్ర॥ అనుకోవడమేకాని, నీకు బాగా తెలియదా ?

ఉ॥ తెలియదు.

ప్ర॥ నీకు చుట్టాలు ఎవరు ?

ఉ॥ కలలో పుట్టినవారు చుట్టాలు.

ప్ర॥ నీకు భార్యఎవరు ?

ఉ॥ కలలోశరీరము భార్యకావలెను.

ప్ర॥ నీకు సంతాన మెంతమందిగలరు ?

ఉ॥ కలలో అనేకులు పుట్టినవారు.

ప్ర॥ అందరు బాగా ఉన్నారా ?

ఉ॥ అందరు అప్పుడే నశించినారు.

ప్ర॥ ఒకరైనా లేరా ?

Dr K Dayanandaswamy eBooks



ఉ॥ ఒక్కరైనా నిలచినవారు కారు.

ప్ర॥ నీకు యింటి మొదలు యేమిలేదా ?

ఉ॥ ఏమిలేదు.

ప్ర॥ ఎవరినైన పెంచుకున్నావా ?

ఉ॥ నే నెవరిని పెంచుకొనలేదు.

ప్ర॥ నీకు ఎన్ని సంవత్సరములు ?

ఉ॥ ఎన్ని సంవత్సరములు అయినది ఎరుగను. నా మూలము నాకు దెలియదు.

ప్ర॥ నీ వియ్యాలవారు ఎవరు ?

ఉ॥ స్వప్నదేశస్థులు.

ప్ర॥ స్వప్నదేశస్థులనగా ! ఆస్వప్నదేశము ఎక్కడనున్నది ?

ఉ॥ నాలోనే యున్నది.

ప్ర॥ నీవు ఎక్కడ నున్నావు ?

ఉ॥ నే నంతట నిండి యున్నాను.

ప్ర॥ నీకు రూపము కలదా ?

ఉ॥ నాకు రూపముగలదు.

ప్ర॥ నీ కులమేమి ?

ఉ॥ నా కులము ఎరుకలకులము.

ప్ర॥ నీవు ఎరుక చెప్పెదవా ?

ఉ॥ నేను ఎరుక చెప్పుచునేయున్నాను.

ప్ర॥ నీవు చెప్పిన ఎరుకనిజమేనా ?

ఉ॥ నిజము చెప్పితే నిజమే.

ప్ర॥ అయితే అబద్ధముకూడ చెప్పెదవా ?

ఉ॥ ఏమి ? చెప్పుచునేయున్నాను.

ప్ర॥ అబద్ధము యెందుకు చెప్పవలెను ?

Dr K Dayanandaswamy eBooks



ఉ॥ నేను మంచిదాననని అనిపించుకొనుటకు అబద్ధము చెప్పు చున్నాను సుమా.

ప్ర॥ అయితే నిజమునేచెప్పి మంచిదానవని అనిపించుకొనరాదా ?

ఉ॥ నేను నిజము జెప్పితే యెవ్వరికిన్ని తెలియనే తెలియదు.

ప్ర॥ ఎందుచేత దెలియదు.

ఉ॥ మమత వదలనందుచేత.

ప్ర॥ మమత వదలక తెలియకపోవడమేగాని, ఆమమతను వదలితే తెలుసునా ?

ఉ॥ తెలుసును. సందేహములేదు.

ప్ర॥ నీకు మమత వదలినదా ?

ఉ॥ నాకు మమతయే దేహమాయెను. దేహమున్నంతమట్టుకు మమతగలదు, దేహము లేకపోతేగాని మమతలేకపోదు. మమత నాకు స్వభావమైయున్నది.

ప్ర॥ ఈ మమత యేలాగున లేకపోవును ?

ఉ॥ సద్గురూపదేశమువలన మమతలేకపోవును. మమత యీలాగున గూఢముగానున్నది.

గురూపదేశమువలన జన్మరహితము కానేరదని కొందరు ప్రతిపాదించుచున్నారు. అనగా సద్గురూక్తమువలన మమత వదలదని అభిప్రాయము. ఏలాగుననగా మమతే దేహమైయుండెనుగదా ! దేహమున్నంత మట్టుకు మమత ఉండునని ఉన్నదికదా ! గురూపదేశమైనప్పుడు మమత దేహముతో వదలవలసినదేకదా ! అట్లయిన మమత యేలాగున వదలును? అయితే గురువునకున్ను మమతవదలకయేపోయెనా ? ఇక జన్మరహితము మమతవదలుట యెవరికి ? అనగా,

గురువు—గురువునకు మమతలేదు. దేహమున్నంత పర్యంతము మమతగలదని చెప్పినందుకేగదా కాలిన పిడక వెలిబూడిదయైన చందముగా

Dr K Dayanandaswamy eBooks



నున్నది. ఇదిగాక యేనుగ[్రమింగిన వెలగపండువలెనున్నది. గురువుల వారికి దేహముకనుపడుచున్నను, ఆ వెలగపండువలె పైకిమా[్రతము నగుపడునేగాని లోపలనేమియులేదు. అలాగుననున్నది గనుక గురువుల వారికి దేహము గనుపడగానే ఆయనకు మమత కలదని యెంచరాదు, ఆమమతలు ఆయనకులేవు. ఆయన మమతగలవాడుగాడు. ఆయనను ఒకరు అనేవారు లేరు ఆయనతో సమానులు ఎవరుగారు ఆయన ఒకరిమమత పోగొట్టేవాడు. సత్యము. సందేహములేదు.

ఇం[్రదజాలకుడు చేసిన విద్యనుజూచితే ఇతరులకు నిజమని తోచునే గాని ఆయిం[్రదజాలకునికి [్రభమదోచునా ? ఆయిం[్రదజాలకునకు ఎంత మా[్రతము నిజమనితోచదు. ఆయిం[్రదజాలకునికి తానుజేయు జాలము లన్నియు సర్వాబద్ధములని తోచుచుండును. ఆయిం[్రదజాలమెటువంటిదో యీ జగత్తు అటువంటిది. యిం[్రదజాలమున కొకడు కారణుడున్నాడు గాని ఈ జగత్తునకు నొకరైన కారణుడులేడు. కారణములేని కార్యముగలదా యనగా లేదనిచెప్పుదురు. అందుకు ఇంకా శంకజేసికొని అడుగవలసిన వన్నియు ఒకసారే అడుగుము. అడిగితే అన్నిటికి ఒకసారిగానే సమాధానములను జెప్పెదము గాని పదేపదే మేము జెప్పజాలము అనగానే.

శిష్యుడు :— అయ్యా ! కారణముగల కార్యముగలదుగాని కారణము లేని కార్యము యేలాగున గలదోయని మనస్సునకు బాగాశంకదోచుచున్నది. ఆ తోచినదానినే శంకజేయుచున్నాను. ఈ సందేహము నివారించవలెను. మీరు సద్గురువులు. మీకు సందేహములు లేవు. సంశయములన్నియు మాకే గలుగుచున్నవి. మీ యెదుట మాట్లాడలేక నూరకున్నాము. సంశయము దీరదు. మాట్లాడగలిగియు వాదించగూడదని యూరకున్నను సంశయము దీరదు ఈసంశయమును దీర్చుకోలేక మీ యెదుట మీరు చెప్పినట్లుగా విని ఊరకుండి మరి యొకరిని అడుగుట వె[్రరితనము. ఆ వె[్రరితనమువలన పరమార్థమేమి లేదుగదా ! పరమార్థరహితముగా విచారించుటవలన మాకు సార్థకమేమియు లేదు. మీకు మా శిష్యులు బుద్ధిమంతులని మీరు సంతోషించుటకు కారణము గలదా లేదా ? ఇంతకు మీరు సహసవంతులు గనుక మీ

Dr K Dayanandaswamy eBooks



యెదుట మేము అడుగగలిగితిమి. గురువులు మిరపకాయల వంటివారైతే మేము అడుగలేము. రాతితో వేసినవారిని వెన్నతో వేసేవారుగనుక మిమ్ము అడుగుచున్నాము అదిగాక అడిగితే చెప్పె శక్తిగలవారుగనుకనే కోపము లేదు. కోపగించుకొనువారిని సమాధానము అడుగపనిలేదు. వారుచెప్పేసమాధానము కోపమే. వ్యవహారమునకైన యిదే యుక్తి అధికారి యని పేరు మాత్రమేగాని అందరికి సమాధానము చెప్పలేరు. అతని మనస్సుకు యేమి దోచునో అదే వింటేనే సమాధానము. సూటిదప్పి వినకపోతే సమాధానము వేరే చెప్పరు. ఆపైన తామసమే సమాధానము. ఆ తామసమునకు హాని గలదు.

గురువు :— ఓయి శిష్యుడా ! యీలాగున నీవు పలికితివిగదా, గురువునకు యుక్తియుక్తము దోచకపోతే యేమి చేయవలయును ?

శిష్యుడు :— ఓ గురుమూర్తీ ! సద్గురురాయా ! మహానుభావా ! యెవరిచేతగల పుల్ల అనగా వారిచేతి పుల్లతో వారి కన్ను పొడుచుకున్న చందముగా మీరు అసాధ్యమైన యుక్తి నడుగగా సమాధానము చెప్పుటకు అలవిగానిది యడిగితిరిగదాయని గురువునకు యుక్తియుక్తము దోచదంటినా, నాగురుభక్తికి లోపమువచ్చేను. గురువునకు మించిన శిష్యుడనగుదును, వేరే పనిలేదు. లేనినరకమైనా నాకొరకు నేడు గలుగును. ఇందుకేమాత్రము సందేహము లేదు. ఇది నిశ్చయము. గురువైయుండగా యుక్తియుక్తములు తోచకపోవునా ? తోచినట్టయితే యెందుకు చెప్పకపోయెనని అంటినా, యుక్తి యుక్తములు దోచియుండియు అడిగితే చెప్పడు. కపటము గలవాడంటినా ? ఆలాగున గురువు కపటము గలవాడు, మర్మము గలవాడని నేను దూషించి యేమి లాభము జెందుదును ? ఓ గురుస్వామీ ! నేను మిమ్ములనుయెందుకు ప్రశ్న చేసితిని. బాణాసురునివరము వలె నున్నది, భస్మాసురుని వరమువలె నున్నది, నేనుయేలాగున నిరూపణజేయుదును ? గురువుకు యుక్తియుక్తము దోచదని నిరూపణ జేయుదునా ? బాగానే యున్నది.

శ్లో॥ గురుర్బ్రహ్మ గురుర్విష్ణుగురుర్దేవో మహేశ్వరః ।
గురుసాక్షాత్పరం బ్రహ్మ తస్మై శ్రీగురువేనమః ॥

Dr K Dayanandaswamy eBooks



యని యెటువంటి పామరు లైనా యనుకొందురు గదా ? అంతమాత్రమైన నేననుకోకపోతినే ! నేనెంత గురు భక్తిలేనివాడ నైతిని, గురువునకు యుక్తి యుక్తముతోచునుగాని, చెప్పే వాడు గాడని అందునా ? అట్లు చెప్పేవాడు కాడని తోచిన పక్షమందు మనస్సులోనైన నుంచుకోక యేల బయలుపడ వలెను ? అనగా,

గురు—ఓయీ తరువాత ఆ మాటలకు, సమాధానము చెప్పగల వాడవే చెప్పెదవుగాని యిప్పుడన్న మాట బహుబాగుగా నున్నది. ఏమనగా యెపుడైనా బయలుపడవలెను. లోలోపల యెన్నాళ్ళు ఉండిన తుదకైనా బయలుపడక సార్ధకములేదు. కనుక బయలుదేరవలెను. బయలుపడ వలెను. బయలునే యుండవలెను. బయలునేకనవలెను. బయలులో దీర వలెను. బయలువంటిది బయలేకాని మరియొకటికాదు? అయినను గురువునకు యుక్తియుక్తము దోచకుంటే యేలాగునయని అడిగితినిగదా ! అందుకేమి సమాధానము చెప్పితివి ?

శిష్యు—ఓసద్గురుమూర్తీ : ఈ శంక నన్నడుగవలదు, నేను చెప్ప జాలను. నన్ను మన్నించవలె నని ప్రార్థించగా, ఆయనకు అనుగ్రహము గలిగి.

గురువు—ఓయిశిష్యుడా ! సరే నేనైన చెప్పెదను ఆ సమాధానము వినుము. గురువునకు యుక్తియుక్తము దోచక దురహంకారుడైనయెడల ఓయిశిష్యుడా! ఈలాగున కుయుక్తులను చేయిరాదు. 'సంశయాత్మవినశ్యతి,' యను ప్రమాణముగలదని చెప్పను. గురువు అహంకారములేక నిర్మలుడైన యెడల, ఓయిశిష్యుడా ! ఈ సంశయము నాకున్న సందేహముగానే యున్నది. ఇది ఫలానివారి వలన రహితముకాగలదు. వారిని విచారించవలె నని చెప్పను. ఆలాగున చెప్పగా శిష్యుడు సమ్మతించి, ఆ యాలోచనను వదలి మఱియొక యాలోచనను విచారించువాడై నయెడల సరే. లేనియెడల అతనిని విడువవలెను.

గురువు—ఎరుకను నీకులమేమని అడుగగా దెలియదనెనుగదా ? అందుకు ఈ బయలు తనకేమి గావలయునో అడిగినావా ?

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు—అయ్యా ! అడుగలేదు. ఇదివరలో నన్ను ఒకప్రశ్న చేయుమనిచెప్పినారు. ఆ ప్రశ్ననేను అడుగుచుండగా ఈ మధ్య గురువునకు యుక్తాయుక్తము దెలియకపోతే యేలాగునని అడిగితిరి. దానివిమర్శనే యిదివరదాకాయెను. ఇపుడు నేను అడుగుచున్నది సంపూర్ణము కాగానే యెరుకకు బయలేమికావలెనో యడిగెదను.

గురువు—ఓయిశిష్యుడా ! ఏప్రశ్న యడుగుచున్నావు ? నేను యేది యడుగమంటిని? అది నేను మరచిపోతిని. దానినే అడుగవలెను.

శిష్యుడు—అయ్యా, నన్ను చిక్కులు పెట్టుటకు మీరనుచున్నారు గాని మీకు మరుపుగలదా ? మాకు అన్ని మరపులు గలవు గాని మీకు యేలాగున గలుగును ?

గురువు—ఓయీ విన్నావా మరపు దేనివలన పుట్టినది చెప్పుమా ?

శిష్యుడు—అయ్యా ! ఎరుకవలన మరుపు పుట్టినది.

గురువు—ఎరుకకు మరుపు ఉన్నది గదా !

శిష్యుడు—ఉన్నదిగానినియతములేదు.

గురువు—నియతము లేదనగా అర్థమేమి ?

శిష్యుడు—ఎరుకకు మరువు పదేపదే గలుగుచుండును గాని ఎరుక స్థిరముగా నిలువదు. మరుపును స్థిరముగా నిలువదు.

గురువు—ఎరుకమరుపులు రెండును దేనివలన గలిగెనోయి ?

శిష్యుడు—దేహమువలన గలిగెను.

గురువు—దేహము దేనివలన గలిగెను ?

శిష్యుడు—పంచభూతముల వలన గలిగెను.

గురువు—పంచభూతములు దేనివలన గలిగెను ?

శిష్యుడు—బయలు వలన గలిగెను.

గురువు—బయలు దేనివలన గలిగెను ?

శిష్యుడు—ఆ బయలు దేనివలన గలిగినది కాదు.

Dr K Dayanandaswamy eBooks



గురువు—ఆ బయలు ఎక్కడనున్నది ?

శిష్యుడు—అంతటా యున్నది.

గురువు—దానికి చావులేదా ?

శిష్యుడు—దానికి ఎన్నటికి చావులేదు. ఏది చచ్చినా అది చావదు.

గురువు—దానివలననే అన్నియు గలుగుచున్నవా ?

శిష్యుడు—అన్నియు దానివలననే గలుగుచున్నవి.

గురువు—దానివలన గలిగినవాటికి నాశముగలదా లేదా ?

శిష్యుడు—నాశముగలదు.

గురువు—అది స్థిరమా అస్థిరమా ?

శిష్యుడు—అది స్థిరమె.

గురువు—స్థిరమైనదానికి అస్థిరవస్తువులు గలుగునా ?

శిష్యుడు—కలుగనేరవుగాని నాకుచూడగా బయలు స్థిరమనియు అందువలన అన్నియు గలుగుచున్నవనియు, కలిగినవి నాశనమగుచున్నవనియు దోచబడుచున్నదిగాని, యేదిలేదో యేదికలదో నాకేమియు దెలియదు. మీరు అడిగినారు గనుక నాకాలాగునదోచినది గనుకనే నేను చెప్పినాను, కాని నాకేమితెలియదు. అయ్యా నేను తెలిసితెలియని మాటలు చెప్పినానని మీమనసున యెంచకూడదు. మన్నించగలరని ప్రార్థించెదను. ఏవిధముగానైన భ్రమలేకుండ జనన మరణములు లేకుండ నిర్మలము గావలెననేగాని వేరే ఆలోచనలేదు. తెలిసితెలియని మాటలాడి ఇంకొకటి ఆర్జించవలెననే అభిప్రాయముగలవాడనుగాను. అయినను నేను ఎటువంటి స్వభావముగలవాడనైనది మీతోమనవి చేసుకోవలెనా ? మీరు సర్వజ్ఞులు. మీకు దెలియనిదేమున్నది ? అన్నియు మీకు తెలిసేయున్నవి. ఇదిగాక పుత్రులస్వభావము దెలియని తండ్రులుగలరా ?

గురువు—ఓయి ! అన్నిసరేగాని మీరు సర్వజ్ఞులు. మీకు దెలియనిదేమున్నదని మొదటనంటివిగదా ? అది నిజముగా నీకు దోచినవాడవై అరమరలేనివాడవైతే సర్వజ్ఞత్వము గలుగగానే పుత్రులేమి, మిత్రులేమి, శత్రులేమి అందరి భావములు దెలిసేయుండును. పుత్రుల స్వభావము

Dr K Dayanandaswamy eBooks



మీకు దెలియదాయనియంటివే. ఎందుకు తిరిగి ఆ భిన్న భావముగా మాట్లాడినావు ఓయీ ! నేను ఈ తీరున ప్రతిమాటకు శంకజేసి అడుగు చున్నానని నీవు అనుమానించవలదు. ఏశంకలో యేస్వారస్యము గలదో ఏ శంకలో యేఅస్వారస్యముగలదో తెలియుటకై అడుగుచున్నాను. ఈ విధముగా అడుగుటవలన, నీకుక్షేమమేగాని, సామాన్యముగాదు. ఇదిగాక, మనకు వేరేవ్యవహారమేమిలేదు. ఒకమాటతోనే ముగించుకొని, వృధా కూర్చుండిన యెడల ఆవల కాలక్షేపముయేమిగలదు ?

శిష్యుడు—స్వామీ ! కాలక్షేపము లేకపోతే నేమి, నిర్మలముగా నుండరాదా !

గురువు—ఓయీ ! నీవేముందుగానే జెప్పియుంటివిగదా ? అది నీవు మరచిపోయినావా ? యేమనగా, ఎరుకకు మరుపుగలదనియంటివి. ఆ యెరుకకు మరుపుస్వభావమని యంటివి. ఆ యెరుక మరుపులు రెండును దేహమేగాని, దానికన్యములేదని యంటివి. దానిని ఎందుకుమరచిపోయినా వని యడుగగా.

శిష్యుడు—ఓస్వామీ ! నాకేమిదెలియదు. ఈ యెరుక మరుపులు యేలాగున లేకపోవునో నాకు వివరముగా దెలుపుమని యడిగెను.

గురువు—ఓయీ ! ఆలాగె, నీకు చెప్పుటకుగదా యింతశ్రమ నొందుచున్నది. అయితే యింకొకమాట నడిగెదను. దానికి సమాధానము చెప్పుము. తరువాత నీమనోభీష్టము యేలాగో ఆలాగే జరుగును.

శిష్యుడు—అయ్యా ! యేమడుగుదురో అడగండీ, నేను చెప్పుకొని యెదను.

గురువు—ఓయీ ! నిన్ను ఈలాగున విరోధము లేనిమాటల వలన, పారమార్థమునకు సార్థకములైన ప్రశ్నలనుజేసి, పరిపక్వచిత్తమైన వెనుక, నుపదేశము జేయుమనియెదవా ? లేక నాకు శంకలతో యేమిపని, నేనే దృఢపరచుకొనియెదను. ఉపదేశము చేయుమనియెదవా ? చెప్పుమనిన.

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు—అయ్యా! ఉపదేశము చేయగానే, తరువాత దృఢమగునా? కానేరదా? చెప్పుమని యనగా.

గురువు—కొందరికి దృఢమవును కొందరికి కానేరదు.

శిష్యుడు—అయ్యా! కొందరికి దృఢమవును, కొందరికి కానేరదని యంటిరిగదా? గురువులకు అందరియందు సమభావము గలిగియుండునా? సమభావములేక యుండునా? గురూపదేశము పొందిన పిమ్మట, దృఢము కాకపోవడము శిష్యునికిగల నైజమువల్లనా? గురువునకుగల నైజము వల్లనా?

గురువు—ఓయీ! శిష్యునిమనసు పరిపక్వముగాక యుండిన నైజము వల్లనేగాని, గురువునకు నైజముగలదని చెప్పగూడదు, వినగూడదు.

శిష్యుడు—స్వామీ! శిష్యునికి నైజముగలిగి, మనసు పరిపక్వము గానిదే గురుస్వామి యేలతొందరపడి ఉపదేశము చేయవలెను?

గురువు—ఓయీ! శిష్యునికి గలిగియున్న పరితాపమునుజూచి, గురువులు పశ్చాత్తాపముగలవారుగనుక, ఉపదేశము చేయుచున్నారు.

శిష్యుడు—అయ్యా! ప్రేమాస్పదుడైన కుమారునికి రుగ్మత గలిగినపుడు, వైద్యుడు పదిలంకణాలతోగాని ఈరుగ్మత నివారించదని చెప్పినపుడు, తల్లిదండ్రులు, ఎంతపశ్చాత్తాపము గలవారైనను, అన్నము పెట్టుదురా?

గురువు—ఓయీ! అన్నమును పెట్టరుగాని, యెవ్వరులేని సమయమందు విలపించుచున్న కొమారునిజూచి తల్లియెంగిలిపరచినట్టు.

శిష్యుడు — స్వామీ, పది లంకణములు చేయవలసిన రోగికి ఆపేక్షచేత తల్లి యెంగిలిపరచినను రోగము బలమై అవస్థలు జెందునుగదా. అలాగుననే యీ గురువులు చేసిన ఉపదేశము వలన మనస్సు కుదరక దరిదెలియక తిరిగి గురుశిశ్రూషఉపదేశములకు పునఃబిగిరదీప్రయత్నము

Dr K Dayanandaswamy eBooks



సేయగలిగిన కారణములుండీ ఆయాసమును బొందుచుండును. శిష్యునికి కారణము దెలియకపోవడము సహజమైయున్నను కారణము గురుతెరిగిన గురువులు సహనవంతులుగావలెగాని తొందరపడుటవలన యేమిఆదాయము గలుగును శిష్యునికి ఆనందమేలాగున గలుగును ? గురువులు దెలిసియుండియు కపటోపదేశముచేసి కాలము వెళ్లబుచ్చుకొని పోయినయెడల తిరిగి ఆ శిష్యునికి సద్గురూక్తిగాగల యుపదేశము లేకపోతే యిన్ని సంవత్సరములనుంచి సేవకావృత్తిచేత లభించనటువంటిది యికనుమాత్రము లభించునాయను విరక్తిచే పామరుడుగాగలడు. అటువంటి ఉపదేశము యెందుకు జేయవలెను ?

గురువు — ఓయి శిష్యుడా! ఇది బలవత్తరమైన శంక. నీవీశంకకు యిన్నివిధముల నడుగుదువని నాకు దెలియలేదు. అయితే ఆ వెనుక నే జెప్పినది. సమాధానము కాదా !

శిష్యుడు — స్వామీ ! మీరేమి చెప్పితిరి ?

గురువు — ఓయీ! యిటువంటి గురూపదేశము గురువుల నైజము గాదని చెప్పితినిగదా. అయినను యిది గురువుల నైజమే. ఆ గురువులకు గల నైజ మేమనియనగా యీ గురువులలో రెండువిధములు గలరు. ఎట్లనగా శిష్యులధనము అపహరించవలెననే అభిప్రాయము గలవారలుకొందరు. వారి ధనమున కాశపడక ముక్తులం జేయవలె ననేవారు కొందరు.

శ్లో ॥ గురవో బహవస్సంతి శిష్యవిత్తాపహారకః ।
త్వమేకం దుర్లభం మన్యే శిష్యహృత్తాపహారకః ॥

అనే ప్రమాణమువలన గురువులు బహుమంది గలరు. అందులో శిష్యులకుగల వృత్తాంతములను నివారణచేయగల గురువులు దుర్లభము. శిష్యులకు మనసు కుదిరితేనేమి కుదరకపోతె మనకేమి ? ఉపదేశమైన తరువాత యేమైన యిత్తురో యివ్వరో యను సందేహము చేత తొందరపడి ఉపదేశము జేయుచుందురు. అటువంటి వారలవలన ఉపదేశము పొందిన వారికి యేమీ తెలియదు. ఇది దీనికిగల మర్యాద అని తెలియుము.

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు — అయ్యా, అర్థము ప్రాణము ఆచార్యుని స్వాధీనమని చెప్పుచున్నదిగదా, శిష్యుల ధనము గురువులు అంగీకరించుటకు విధాయక మైయుండగా శిష్యవిత్తాపహారులని ఎందుకు దూషించవలెను ? ఇదిగాక లోకమునందు దానధర్మములు ముఖ్యములేగదా, ఇదియునుగాక, పూర్వోక్త గ్రంధములయందుగూడ కరులనేమి, హరులనేమి, సుందరులనేమి విడచిన మోక్షాసక్తిగలవారలయ్యెదరని చెప్పుచుండగా ఏల శిష్యార్థహారులనే పేరు ప్రసిద్ధమైయున్నది.

గురువు :— ఓయీ, శిష్యునికి మనసు పరిపక్వమై బోధ సాంగో పాంగమును బొందినపిమ్మట గురుసంరక్షణ తనకున్నంతలో ఎందుకు చేయకమానును ? గాని అతనిమనస్సునలేనిదే గురువు బలాత్కారముగా అర్జనజేయవలసిన అవసరములేదు. కావున గురువు అడుగవలసిన పనియేమి లేదు. ఆగురువులకు శిష్యులకున్న యెడల యివ్వకమానరు. వారు ఎంత యిస్తే అంతేచాలును. వారిని కొసరకూడదు, కసరకూడదు. బయటికి కొసరక పోయినను ఇంకా యివ్వకపోయెననే సందేహమువలదు. అనగా సం ్హ ముంచుకొనగూడదు. శిష్యులు తమకున్నంతలో గురువునకు అన్నపానాదులు తరుగులేకుండ జరుపవలెను. అలాగున జరుపుతూ ఇంతఖర్చులు ఆయెగ దాయని తలచగూడదు. మనస్సులోనైన యెంచగూడదు. గురువు గుడిలో దేవునివలె నుండవలెను. అనగా ఆదేవునికి అల్పకానుకలు కొందరు, అధిక కానుకలు కొందరు సమర్పించినను అందుకాదేవునికి ప్రియాప్రియములు లేనట్టుగానే శిష్యులు పూజలవిషయమై ఎవరికి ఏలాగున శక్తిగలదో వారా లాగున చేయగా ప్రియా ప్రియములు లేక స్వల్పమునకుగాని అధికమునకు గానిఊరకుండవలెను. ఇది సద్గురువుల విషయము.

శిష్యుడు — అయ్యా, గుడిలోదేవునివలె పోలికచెప్పితిరిగదా, ఆ గుడిలో దేవునికి ఆకలిలేదు, దప్పికలేదు, కోపములేదు, తాపములేదు, జన నములేదు, మరణములేదు గనుక ఆయనకు అల్పమైనాసరే లేకపోయినా సరే గాని ఈ దేహధారియైన గురువునకు ఇది ఏలాగున సరిపోలును ? పధ

Dr K Dayanandaswamy eBooks



మందిశిష్యులుగలిగితే అందులోనొకనిని మహాబుద్ధిమంతుడని అనుచుందురు గదా, అలాగుననిన ఆ గురువునకు ఏమైనాదోషమువచ్చునా ? చెప్పండి.

గురువు — ఓయీ, గుడిలో దేవుని కైనను అలంకారములవలన రూపములు, గుణములు ఉన్నట్టుగా దోచబడునుగాని ఈ గురువు కేవల అచలస్వరూపుడు మధిరాపానధురంధరునివలె ఏమియు దోచక నిర్వికారుడై యుండును.

శిష్యుడు — అయ్యా, గురువులవారు మధిరాపాన ధురంధరునివలె ఏమియు దోచక కేవల అచలస్వరూపులై యుందురని చెప్పితిరిగదా, ఈ అచలస్వరూపునికి శిష్యుడు తన్ను ప్రార్థించినది ఏలాగున దెలుసును. ఆ శిష్యునికి చలనస్వరూపుడై ఏలాగున బోధించును ? ఇది అన్నిటిలోను నా మనస్సునకు గొప్ప సందేహముగానున్నది.

గురువు—ఓయీ ! కలలోదోచిన గురుశిష్యులవలెనని తెలియవలెను.

శిష్యుడు — అయ్యా ! కలలోదోచిన గురుశిష్యులవలెనని చెప్పితిరి గదా ? గురువునకు అవస్థాత్రయ భంగమాయెనా ? కాలేదా ?

గురువు — ఓయీ ! అవస్థాత్రయ భంగమయ్యే అచలమును పొందెను. ఆగురుదర్శన మాత్రము చేతనే సింహమునుగనిన, యేనుగు తనంతటతాను నశించినచందముగా, అహంకారవృత్తి తనకుతానే నశింపుచున్నది.

గద్య.

ఇతి శ్రీ శివరామదీక్షితప్రభావే వేదాంతవిచారణే
స్వప్నదృష్టాంత శంకానివృత్తి ప్రకరణే
చతుర్థోధ్యాయ సమాప్తః

శ్లో॥ త్యజ ధర్మ మధర్మంచ ఉభే సత్యానృతే త్యజా ।
ఉభేసత్యానృతేత్యక్త్వా యేన త్యజసి తత్యజః ॥

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురు పరబ్రహ్మణేనమః

# అద్వైత శంకా నిరసన ప్రకరణము

అనాద్యవిద్యా నిమగ్నంబై జననమరణ క్లేశబహుళంబై యుండు నీ లోకం బెండమావులయందు జలభ్రాంతివలెను, రజ్జువునందు సర్పభ్రాంతి వలెను, శుక్తియందు రజితభ్రాంతిని, మిథ్యాభూతమై పరిణమించుచున్న యది. ఇట్టి యవిద్య నిష్కళంకమై, నిరంజనమై, సచ్చిదానంద రూపమైన ఈశుద్ధబ్రహ్మమును దెలియక నివర్తింపనేరదు. ఆ బ్రహ్మ స్వరూపమును దెలియుటకు, ముఖ్యసాధనములైన, వేదశాస్త్రపురాణాదులు, బహుకష్ట సాధ్యములును, చిరకాలాపేక్షములునుగా నున్నవి. కాబట్టి ప్రాచీనులు, సూత్రభాష్యము, అద్వైతసిద్ధిచంద్రికా, వైజయంతీ, మొదలుగాగల యనేక గ్రంధములు చేసియున్నారు గాని, యవియు, శాస్త్రజ్ఞానములేని వారలకు, దుస్సాధ్యములుగా నున్నవి. కనుక వానియందలి విషయ సంగ్రహములు సంగ్రహించి, పామరులకు సహితముపయోగించునట్లు, అద్వైతానుభూతి గలవారిచే, అద్వైతముక్తాకలాపమను, నీ గ్రంధముజేయబడెను. సకల జనులును తుచ్ఛసుఖార్థమై, సమస్తప్రయోజనముల యందు ప్రవర్తించు చున్నారు. కాని, నిత్యసుఖప్రాప్తి సాధనగలిగి ప్రవర్తించుచున్నారని యేమి చెప్పవలెను ? అధికారులైనవారికి ననాయాసముగా, నిత్యనిరుపద్రవబ్రహ్మా నంద సుఖప్రాప్తికి సాధనమైన, వివేకచంద్రిక యనుగ్రంధము జేయబడు చున్నది.

అదియెట్లనగా, సాధనసంపన్నుడైన విమలచిత్తుడను శిష్యుడు ప్రబోధచంద్రుడను గురువునకు రహస్యమందు భక్తియుక్తుండై, నమస్క రించి, అతిభక్తితో స్వామీ ! సంసారసముద్రమును యేవిధముగా దాట వచ్చునని. యడుగగా ?

గురువు—ఓయీ ! నీవు పుణ్యాత్ముడవు ? అనేక జన్మములయందు ఫలాసక్తిలేక నిమిత్తకర్మములు పరబ్రహ్మార్పణముగా, బుద్ధ్యాచేసిన వారికి

Dr K Dayanandaswamy eBooks



గాని, ఈ బ్రహ్మానుభవాసక్తిగలుగదు. గాన నీకుదోచిన సంశయముల నడుగు, మనగా.

శిష్యుడు—అయ్యా, బ్రహ్మమనగా యెటువంటిది ?

గురువు—ఓయీ! వాక్కుచేత చెప్ప శక్యముగాక మనసుచే దెలియబడక ఉత్పత్తి స్థితిలయములులేక యఖండమై లోపట బయట యనునది లేక, యేదిక్కులేక, విషయానుభవములేని సుఖస్వరూపమైన తెలివిమాత్రమేయై దేశకాలములచేత కొంచెముగా జేయబడక, సదాస్వయం ప్రకాశమానమై, జాగ్రత స్వప్నసుషుప్తులకు సాక్షియై యబాధ్యమై, సమస్త ప్రపంచ నివృత్తిదశకు సాక్షియై, చరాచర ప్రపంచమందు సద్రూపమై నిండియున్న వస్తువు బ్రహ్మము.

శిష్యుడు - అయ్యా, సంసారమనగా నెటువంటిది ?

గురువు—ఓయీ! అఖండ నిజానందస్వరూపము నెరుగక మాయా సంబంధమైన దేహేంద్రియాది ప్రపంచమే తానని కామక్రోధాది గుణములు గలవాడై యస్థిరమైన దేహమునకు స్థిరత్వము గోరుచు వాయువుచేత చలించెడి తరంగములతో గూడికొనిన సముద్రమువలె సంక్షోభించుచున్నది. అశాశ్వితమైన దారాపుత్రధనపశ్వాదులయందు అభిమానముచేత బద్ధుడై సదసద్వివేకము లేకయుండు పురుషునియందున్న యహంకారావస్థయే సంసారము.

శిష్యుడు—అయ్యా, యీ సంసారము ఆత్మయందు యెందువలన పుట్టుచున్నది ?

గురువు—ఓయీ, అవివేకమువలన పుట్టుచున్నది. అవివేకమనగా వివేకముచేత పోగోట్టబడునది.

శిష్యుడు—అయ్యా వివేకమనగా నెటువంటిది ?

గురువు—ఓ, వివేకమనగా అంతఃకరణాదియీ ప్రపంచమునకు సాక్షియై వేరుగా నాత్మానుభవము గలుగుట. ఈ వివేకమునేమంద బుద్ధు

Dr K Dayanandaswamy eBooks



లైనవారికి అనుగ్రహముచేత దృగ్దృశ్య వివేకమనియు, పంచకోశ వివేకమనియు, పంచభూత వివేకమనియు నామరూప వివేకమనియు, తత్వ వివేకమనియు నైదు ప్రకారములుగా బ్రహ్మవేత్తలైన మహాత్ములు పురాణములయందు గురుశిష్య సంవాదముచేత కట్టుబాటుచేసి బోధకొరకు నిరూపించియున్నారు. ఆమహాత్ములు ఉపదేశించిన ప్రకారముగా నీకుపదేశించుచున్నాము. అత్యాశక్తిచేత వినుము.

ఓయీ! దృగ్దృశ్య వివేకమనగా, దృక్కు అనగా చూచు నేత్రము, చెవుల వినబడు శబ్దము. దృశ్యమనగా కన్నులచేత చూడబడు రూపమున్ను నీలాగుననే గంధము, రసము, మొదలైన ద్రవ్యాదులను స్పర్శగుండా దృశ్యమని తెలియవలయును. ఈదృక్కు రెండువిధములు. ఎట్లనగా నశించు దృక్కనియు, నిత్యమై నాశములేక యనిత్యమైన అంతఃకరణము మొదలుకొని యుత్పత్తి స్థితిలయములను జూచుచు, తన కన్యమై యసత్యమై యుండు బుద్ధ్యాదులచేత ప్రకాశింపబడక తానే వెలుగుచుండెడు తెలివి మాత్రమనియు, అట్టి తెలివిరూపమైన దృక్కే కూటస్థమనియు, ప్రత్యక్చైతన్యమనియు, నుపాదితో గూడుకొనిన బ్రహ్మస్వరూపమనియు, నాత్మయనియు, సాక్షియనియు, నీ శాస్త్రమందు చెప్పబడుచున్నది. కనుక దేహములో బుద్ధ్యాదులకు, సాక్షియైన దృక్స్వరూపము విచారించుటకు సాధనమైన యంతఃకరణ స్వరూపమును విచారింపబడుచున్నది.

ఓయీ! అంతఃకరణమనగా నెటువంటిదనగా సత్యమనియు, నసత్యమనియు, సత్యాసత్యస్వరూపమనియు, జెప్పగూడనిది. అది ఎట్టులనగా సత్యమని చెప్పగూడదు. అంతలోనే లేదని చెప్పబడుచున్నది. కనుక నసత్యమని చెప్పగూడదు. సాక్షియైన యాత్మస్వరూపము దెలియబడుచున్నది. కనుక లేదని చెప్పగూడదు. సాక్షియైన యాత్మరూపముచేత కామక్రోధాది వృత్తిరూపమై కనబడుచున్నది. కనుక ఈ శంకల కధిష్ఠానరూపమైనజీవుడు నిత్యుండని ప్రతిపాదించుట సర్వాబద్ధము.

గద్య

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే అద్వైత శంకానిరసన ప్రకరణే
పంచమోధ్యాయసమాప్తః

Dr K Dayanandaswamy eBooks

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః

# సమాధినిరసన ప్రకరణము

రాజయోగసమాధిలేక హఠయోగము సిద్ధించదు, హఠయోగములేక రాజయోగము సిద్ధించదు. అని వేదాంతవార్తికము మొదలైన, గ్రంధముల యందు జెప్పంబడుచున్నది. రాజయోగమనగా, సంసారముననుండి, దారా పుత్రాదుల సంరక్షణచేయుచు, ఎరుకనుమరువక ఎరుకేనిత్యమనితలంచుచు దేహాసక్తివదలి మనోలయము జేయుచుండుట రాజయోగమని చెప్పుచుందురు అందుకు మనోలయమైతే, ఎరుకఎక్కడఉన్నదో ఎరుకయే తానైయుండిన దేహాసక్తి యేలాగున వదలునో, ఎరుకకు దేహమునకు భేదమని చెప్పుచు న్నారుగదా. ఎరుకకు దేహమునకు భేదమైతే సుఖదుఃఖములు ఎరుకకుయేల దోచవలెనో, ఇందుకేమి సమాధానమో, ఇదిఎవ్వరికిన్ని దెలియదు అందరు ఎరుక, ఎరుక, ఎరుక, యని, ఎల్లప్పుడు కలవరింపుచుందురు. ఆ ఎరుకయే లాగున గలిగెనో ఏలాగునలేకపోయెనో, ఏలాగునప్రవర్తింపుచుండునో ఈ కారణములు చక్కగా విచారించనేరరు. అందరికి జ్ఞానం జ్ఞానంయని ఒకటే కలువరింత అజ్ఞానం త్వరగావచ్చి వడిలోబడునని తాత్పర్యమో, ఎవరో ఎదుటవచ్చి కనబడుదురనె తాత్పర్యమో, జ్ఞానమనగాపప్పుబువ్వయై యుండును, అనుభవించవలె నను తాత్పర్యమో గలదు.

మే మనుభవజ్ఞులమని యందురు. ఆ యనుభవమెటువంటిదో, ఇత రులకు దెలియదు. ఈయనుభవములు ఆయాసకరము, అసహ్యకరములై నవి ఆనందమనియందురు. ఆనందము ఎపుడుగలదో అపుడే ఆయాసము గలదు. ఆయాసములేని ఆనందములేదు. ఆనందములేని ఆయాసములేదు. దొంతరులుగా నున్నవిగాని, సాధారణముగాదు. ఒకటి ఉన్నదనిన రెండవది అపుదేగలదు. "ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ"యని చెప్పుదురుగాని ఒకటి యేమార్గము ఎటువంటిది ? ఒకటి గలిగితే రెండవది వెంబడేగలదు. ఈ మార్గము వివాదములకు విశదముగానున్నది. ఈ వివాదములమీద విశేష

Dr K Dayanandaswamy eBooks



ఆదాయమును పొందవలెననేగదా? ఆయాదాయభ్రాంతి సంసారసంరక్షణకే గదా! సంసారసంరక్షణము తన సుఖమునకేగదా! తనసుఖమైనను, ఎంత కాలము స్థిరముగా నిలుచును? శరీరముఉన్న పర్యంతముగలదు. అయితే జననమున ఏమిసుఖముగలదు. మరణసమయమున ఏమిసుఖముగలదు? జననమరణములకు మధ్య ఆసక్తి సంభవించినపుడు ఏమిసుఖముగలదు? ఈ సుఖము నెరుగక ఎందుకాయాస పడవలెను? అనగా ఈ సుఖదుఃఖములు ఎటులైనను దప్పవుగాని, పైనుండి యోగాభ్యాసముల వలనగలిగే ఆయాసములను ఎందుకు పొందవలెను? యోగాభ్యాసమువలన ఆయాసము గలుగునా యనిన యెడల గలుగును. ఏలాగున అనగా.

ఆహారనియమమువలన క్షుద్బాధ మొదటి ఆయాసము. ఇచ్ఛా విహారముగా దిరుగుచుండేవానికి దేహము నిక్కబెట్టి కదలక కూర్చుండుట వలన దేహాయాసము గలుగును. కనులు, ముక్కు, మొదలైనవి మూసికొనుటవలన కనులకు విరోధము. కనుక యోగాభ్యాసము వలన దుఃఖములు గలుగునుగదా! ఆనందము గలుగుననుటకు, ఆయానందము అతనికేమి దృష్టమోకాని ప్రపంచమునకు ఏమియు కనపడదు. ఆనందపరుండని యందురు. విషయానందమునే ఆనందమన వలెగాని బ్రహ్మానందము లేనే లేదు. ఎందుచేతననగా బ్రహ్మమునకు రూపమైనాగలదని ప్రతిపాదించితే అరూపమునైనా చూచి, ఆనందపడుచున్నారని అనవచ్చును. అందుకు అదియునులేదుగదా! అవాఙ్మానసగోచరమని చెప్పుచుండిరి. వాక్కుచేత జెప్పనలవిగాక పోయెను. కనులజూడనలవిగాకపోయెను మనసున దలచ నలవిగాక పోయెను, అదియేలాటి ఆనందము?

ప్రజ్ఞానం బ్రహ్మ, అహంబ్రహ్మాస్మి, తత్వమసి బ్రహ్మ, అయమాత్మా బ్రహ్మమని వేదవాక్యములు నాలుగుగలవనియు, అవి గురూపదేశము విచారించవలెనని చెప్పుచున్నారు. అదే ముందుగా విచారించెదము. ఆమహా వాక్యమునకు చిగురుకొమ్మచాయలుగా ఎంత అర్థమున్నను, క్రియాపర్యవసానము బ్రహ్మమేనీవు, నీవేబ్రహ్మమని చెప్పుచున్నది. ఇందుకే తామసము గలుగుచున్నది. ఇది విచారించినచో ఆకాశమును పిడికిటబట్టి, పదేపదే

Dr K Dayanandaswamy eBooks



పొడిచినట్టుగాను, ఆకలిగొని పొట్టుదంచుకున్నట్టుగాను, గొంగడిలో అన్నము
దిని దాహమై ఎండమావులుజూచి, పరుగులెత్తినట్టుగాను నున్నది. గాని
సంతోషమేమియు కనుబడలేదు. అనగానే ఆ సంతోషము కనుబడక
పోవడము చూడబడుటచేతనా ? వినుటచేతనా ? తర్కించుటచేతనా ? ఉప
దేశమగుటచేతనా ? ఒకరికి చెప్పుటచేతనా ? ఎందుచేత కనుపడలేదని
యందురు. చూచుటచేత కనులు లొట్టలుపోయెనుగాని అందువలన నొక
గాడిదగానైనా, నొకకుక్కగానైనా, నొకఎనుబోతుగానైనా, ముసలిబాపని
వలెనైనా, కనుబడలేదు అనగానే అయితే, కుక్కవలె, పందివలె, గాడిదవలె,
ఎనుబోతువలెనైనా, కనుబడలేదని ఇంత అపహాస్యముగాననుట యేలయని
అందురేమొ ? అపహాస్యముగాదు. చెప్పుకొనుచుండు మాటలు వినుచుండ
లేదా ? నాకు అలాగునయేమైన కనుపడతారేమో ననుకొని పూర్వము ఇటు
వంటి రూపములచేతనే యగుపడితే, మనసు పరిపక్వములైనవారు దెలిసికొని
ముక్తులైనారనియు, అపరిపక్వచిత్తులు ఆ దర్శనమైనప్పుడు దెలసుకొనజాలక
తరువాతదెలిసి విచారగ్రస్తులైనారని చెప్పుకొన్నారు. కనుకనే నేను పొర
బాటులేకనే కనిపెట్టుకొని కూర్చున్నాను. ఒకరూపమైనా కనుబడకపోయె
నని యనుకున్నానుగాని ఆక్షేపణగాదు, ఆయాసముగాదు.

అందుకందురుగదా అటువంటి భక్తి నీకు కుదరనందున కనపడలే
దని యందురు. నా భక్తి నాకు తెలిసియేయున్నది. ఇతరులు అనుకోకపోతే
నేమి ? ఏవిధముగానైనా భక్తికి ప్రబలముచేసి స్వామిని చిక్కించుకొని
యందరిలో ఘనముగా దిరుగవలెననే యత్నము చేసితినిగాని ఆయత్నము
సిద్ధించకపోయెను. తన లోపముచేత కనబడక పోయెననుటకు అది ఫలాని
లోపమని తోచితే ఆలోపమువల్లనే కనుబడక పోయెననే సందేహముండును.
ఆసందేహమేమియు లేదు. నాయందు యత్నలోపమున్నది, లేనిది లేనిస్వామి
కెరుకలేదు ఉన్నస్వామికైతే ఎరుకే యుండును. ఉన్నస్వామి ఎవరో, లేని
స్వామి ఏవరో ఎందుకింత నా చేత ననుపించవలెను. చేసినభక్తికి సార్థకము
లేకపోయెను. ఎదిచేసినను ఏమిలేకపోయెను. ఏదివినినను ఏమిలేకపోయెను.
ఇందుకేమి జెప్పుకొందును ? సిగ్గుబాట్లచేటు.

Dr K Dayanandaswamy eBooks



నేను భక్తిచేతనే ప్రవర్తించినానని యంటే నీవు అట్లు చెప్పుకొనుట చేతనే నీకు దెలియకపోయెననియు ఆత్మస్తుతి పరనిందజేయుటవలన నరకమేగాని మోక్షముగలుగునాయనియు నందురు. అయితే ఇక వేదాంతమే మానుకొనవలెను. ఎందుచేతననగా ఆత్మస్తుతి పరనింద కూడదని యందురు గదా. అందుకు మొదలెత్తుకోవడము లోనే వేదాంతమునందు ఆత్మస్తుతి ముఖ్యమయ్యే యుండెను. పరనిందగూడ గలిగియేయుండెను పరనింద విడచుట ఎట్లు, ఆత్మస్తుతి లేకపోవుట ఎట్లు ?

శిష్యుడు—ఓ గురుమూర్తీ! వేదాంతమునందు ఆత్మస్తుతి పరనింద లేనేలేదు. ఒకరిని దూషించినవాడు చండాలుడని చెప్పబడుచున్నది. కర్తవ్యములేనివాడే ఆత్మవేత్తయనిచెప్పంబడుచున్నది. స్వామీ! వేదాంతము మహామార్గములుగా నున్నదని యనగానే

గురువు—ఓయి శిష్యుడా, నీవు గురువునకు పంగనామాలు పెట్టే వాడవుగా కనుపడుచున్నావుగాని గురువుచెప్పిన యుక్తిని దెలిసికొని మనసు స్వస్థపరచుకొనే వాడవుగావు. నీకు ఇంకా ఏలాగున ఎవరు చెప్ప గలరు ? బెల్లము ఏలాగుననుండునని యడిగితే తియ్యగానుండునని చెప్ప వచ్చును. తీపి ఏలాగునుండునని అడిగితే ఎట్లు చెప్పుదురు ?

శిష్యుడు—హే గురుస్వామి ; ఎందుకయ్యా మీకు ఇంతకోపము రావడమునకు కారణమేమి ?

గురువు—ఓయి శిష్యుడా, కోపమురావడమునకు కారణముఏమనగా, నీవల్లనే పుట్టెను నీవులేకపోతే నేనులేను, నేనులేకపోతే కోపమెందుకుండును నీ వల్లనే కోపముగలిగెను ?

శిష్యుడు—అయ్యా, ఇందుకు మీరుచెప్పిన సమాధానము సరిగానే యున్నదిగాని, వేదాంతమందు ఆత్మస్తుతి పరనింద గలదంటిరిగదా. దానిని దెలుపగలరు, కరుణాకటాక్షముంచగలరు

గురువు—ఓయి శిష్యుడా! నేనె బ్రహ్మను, నేనె శివుడను, నేనె విష్ణువును, నేనె జగత్తును, నేనె గురువును, నేనె శిష్యుడను, అన్నియు

Dr K Dayanandaswamy eBooks



నేనె అనియనుట ఎటువంటిది ? కనుకనే ఆత్మస్తుతి యనుపించుకొనెను. ఆత్మస్తుతియనగా ఇంతకన్నను వేరుగలదా ! నేను శివుడను, నేను దేవుడను, నేను బ్రహ్మను అని యనుట యాత్మస్తుతిగాదా ! అది అహంవృత్తి గాదా ! తానే బ్రహ్మదేవుడా ! సకల జగత్తును తానే కల్పనజేయుచున్నాడా ! తానే విష్ణువా ! అందరిని తానే పోషించుచున్నాడా ! తానే శివుడా ! అందరిని తానే లయముచేయుచున్నాడా ! అందరిని తానే లయముచేయువాడైతే తన మనోలయమునకు ఇన్ని అగచాట్లు ఎందుకు ? తానే బ్రహ్మమని అంటుయున్నాడుగదా, బ్రహ్మము నిర్వికారుడుగదా, నిర్వికారమునకు నేనను వృత్తిలేదుగదా, అయితే నేననే వృత్తి బ్రహ్మమైన తనకు ఏలాగున గలిగెను ? ఈ మొదలగు సందేహములచేతనే వేదాంతము ఆత్మస్తుతి యని చెప్పుచున్నాను. ఇందుకేగదా నీకు సంతోషముగానున్నది.

శిష్యుడు — హే గురుస్వామి ! గురువునకు పంగనామాలు పెట్టేవాడవని యంటిరి, అందుకు నాకు విచారముగానున్నది.

గురువు — అదేమోయి ? అయ్యో !

శిష్యుడు — అదేమనియనుచున్నారు. గురువును మహమ్మేరువుగా నమ్మి ఆయనవలన ముక్తినిబొందవలెనని యనుకొనుచుండగా అటువంటి నన్ను నరకహేతుపాత్రునిగా నెంచితిరి. మీ అనుగ్రహము ఏలాగున గలుగునో ఆలాగున జరుగునుగాని అన్యములేదు. ఇందుకుగాను నేనువిచారపడియెదనుగాని మీరుచెప్పిన యుక్తులన్నియు యుక్తముగానే యున్నవి.

గురువు — ఓయి శిష్యా ! వేదాంతమందు గురువునకు పంగనామములు పెట్టడమనగా అందుకు విచారపడవలసిన పనిలేదు. అందుఒప్పుదలయయ్యేయున్నది. ఏలాగనగా గురువు శిష్యుడాయె శిష్యుడు గురువాయెననుట వినుచుండలేదా ? ఇదిగాక మహావాక్యార్థమే ఆలాగున బోధించుచున్నది ? ఎట్లనగా నీవే నేను, నేనే నీవని బోధించుచుండలేదా ? వేదాంతమందుఇది హెచ్చిదమేయైనది. ఇది యెగ్గుగాదు. ఈవేదాంతమును నీవుచాలా శ్లాఘించుచుంటివి గనుక అందులోని అర్థము త్వరగా నీ మనస్సునకు తోచగలందులకై యంటినిగాని నీమీద పగగల్గిగాదు. తెలిసికొనుమా,

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు — ఓ గురుస్వామీ ! మీరు యీ అర్థమును సూచన చేయగానే తెలిసినది. ఎందుచేత మీతో నేను దానిని శ్లాఘించినదనగా నాకు ముగ్గురు విహితులుగలరు. వారు నాతో నొకానొకప్పుడు యీ వేదాంతపు మాటలు కొన్నికొన్ని యాడుచుందురు అందువల్ల నేననుటకు కారణమైనది. ఆ ముగ్గురైనను యేకవాక్యముగా మాట్లాడరు. ఆ ముగ్గురిలో నొకరిమాట యొకరికి గిట్టదు కనుక నాకందులో నొకరిమాట నామనస్సునకు కొంచము నాటినది. దానిని బట్టి నేను వేదాంతమని యన్నాను. ఆ ముగ్గురెవరనగా "నొకనిపేరు ద్వైతవాది, ఒకనిపేరు అద్వైతవాది, ఒకనిపేరు విసిష్టాద్వైతవాది" కనుక నాకు యేది దెలిసినదిగాదు. వారుముగ్గురు యెప్పుడును యెడతెగని వాదము జేయుచుందురు. నన్నుతెలయనివాడవని వారందురు. ఇంతేగాని నాకేమి తెలియును ? ఆ మాటలువిని నేను మీతో నన్నానుగాని మరి యొకటిగాదు. నిశ్చయమేదో అది నాకు దెలియజేయుము. ఏ విచారము నా మనస్సునకు దోచదు. ఎల్లప్పుడు యిదే విచారము. ఎవరైనాగాని యీ మాటలాడుకొనుచుండగా నేను అక్కడకు వెళ్ళి తెలిసి తెలియని మాటలాడుదును. వారంమకు బాగా శంకజేతురు. వారు శంక జేయగానే నాకు యెటుదోచక యూరకుందును యింతే నా వృత్తాంతము.

గురువు — ఓయీ, యీ ముచ్చట నిజమే. వారి సాంగత్యము నీకు యేలాగున తటస్థపడెను ? వారితో నీవు యేమి మాట్లాడగలవు ? ఇకను వారికి నీకు సహవాసము గలుగదా ?

శిష్యుడు — అయ్యా, మేమందరము నొకచోటనే యుండువారము. ఎందుకు సహవాసము లేకపోవును. స్వామీ, యింకొకటి చేయండి. వారు మిమ్ములను యెరుగరు. మీ సన్నిధికి వారిని తీసికొని వచ్చెదను. వారందరిని పరిశోధనచేసి అందరికి ఒకే మార్గము గలుగజేయుమని ప్రార్థించి యింటికిపోయెను.

హితులు—(ఆ ముగ్గురు స్నేహితునిదగ్గరకు వచ్చి,) ఓయి స్నేహితుడా యిన్ని దినములు యెక్కడెక్కడికి వెళ్ళినావు ? ఎక్కడనైనా

Dr K Dayanandaswamy eBooks



మహాత్ములుగలరా, వారికి నీకు యేమైన సంభాషణ జరిగెనా ? యని యడిగిరి.

స్నేహితుడు — ఓ స్నేహితులారా ! నేననేక దేశములు తిరిగితిని. ఒక మహాత్ముడు కనబడెను. కొన్నిదినములు వారి సాంగత్యము జేసితిని. వారడిగిన ప్రశ్నలకు నొకదానికైనా సమాధానము చెప్పలేకపోతిని. కనుక మిమ్ములను వారిదగ్గరకు తీసికొని వెళ్ళుదామని వచ్చినాను.

హితులు — ఓయీ, ఆలాగే వెళ్ళుదాముగాని ఆయన నీకు చెప్పిన ముచ్చటలు యేమి, నీవు ఆయన నడిగిన ముచ్చటలేమి, నీవు ఒకటికాక పోయినా నొకటియైనా అడుగలేదా ? ఆయన యొకటైన సమాధానముచెప్ప లేదా ? ఆ సంగతులు చెప్పుమని యడిగిరి.

స్నేహితుడు — నేను అడగకపోవడమేమి ? చెప్పుతాను వినండి.

ప్ర॥ మీరు సదానందపరులని నే నంటిని.

ఉ॥ ఆనంద మెప్పుడుగలదో దుఃఖ మప్పుడే కలదని ఆయనవలన నే వింటిని.

ప్ర॥ మీకు దైవము ప్రత్యక్షముగదా యని నేనంటిని.

ఉ॥ అనేక విధముల భక్తిశ్రద్ధలతో ప్రవర్తించినను నొకనాడైనను నొక గాడిదగానైనను నొక కుక్కగానైనను నొక యెనుబోతుగానైనను నొక ముసలివానిగా నైన నాకు కనబడలేదనగా నేవింటిని.

ప్ర॥ వేదాంతవిచారము నిర్మలమైన మార్గమని నేనంటిని.

ఉ॥ గురువునకు పంగనామము పెట్టెవాడవని నన్ననగ నేవింటిని.

ప్ర॥ ఆత్మస్తుతి పరనింద కూడదని నే నంటిని.

ఉ॥ నేనే బ్రహ్మను, నేనే విష్ణువును, నేనే శివుడను యనుట యాత్మ స్తుతి గాదా యన నే వింటిని.

Dr K Dayanandaswamy eBooks



ప్ర॥ గురువునకు పంగనామములు పెట్టేవాడవని యనుటకు మహా విచారపడుచున్నానని నే నంటిని.

ఉ॥ గురుశిష్యులు నీవే నేను నేనే నీవనుట వేదాంతమందు గలదన నే వింటిని.

హితులు — ఓ స్నేహితుడా, యిక నీ వడుగనిది ఒకటేగదా ఏది యనగా దైవము ప్రత్యక్షముగదా యని నీ వనగా కుక్కగానైన కానరాలేదు, గాడిదగానైన కానరాలేదు, యెనుబోతుగానైన కానరాలేదు, ముసలి వానిగానైన కానరాలేదు, యని యీ ఒకేదానికేగదా నీవు ఆయనను అడుగకపోయినది, నీకు చెప్పకపోయినది. అందుకు ఆయన చెప్పబొయ్యే సమాధానము నాకు దెలిసేయున్నది. ఏమనగా, కబీరుదాసునకు భగవంతుడు కుక్కవలెను, రామదాసునకు యెనుబోతు రూపముగాను, కౌండిన్యునకు అనంతపద్మనాభస్వామిముసలివానివలెను కనబడినాడని గ్రంథములయందు ఈలాగున చెప్పబడుచుండెనుగదా, ఆలాగుననే నాకున్ను ఒక గాడిదెరూపముగానైన కనబడరాదాయను నభిప్రాయము. అనగా యీలాగున భగవంతుడు వారివారికి ప్రత్యక్షముగా కనబడుటకు అవాఙ్మానసగోచరుడు నామ రూపరహితుడు యేలాగున ప్రత్యక్షమని వారి తాత్పర్యము.

అవునురా, ఆయన నడిగితే చెప్పబోవు సమాధానమునకును నీవు చెప్పిన సమాధానమునకును సరిగానే ఉన్నట్టుయున్నది. అయినను దెలియ గలదు. మనము నలుగురము ఆయనదగ్గరకు వెళ్ళి ఈ శంకనే యడుగుదము. అందుకాయన చెప్పబోవు సమాధానము యేది గలదో దెలియు నని నలుగురు అదేప్రకారము ఆలోచనచేసికొని ఆ గురుసాన్నిధ్యమునకు జేరి యిట్లని స్తుతియుంచిరి.

సచ్చిదానందరహిత నపశ్యతి, నశృణోతి, నకరోతి, నవిజానాతి, నస్తితి, నజననమరణాది శూన్య లయా భేదావరణస్త్యాగరహితాత్మ సుఖ దుఃఖ, పుణ్యపాప, క్షరాక్షర, జ్ఞానాజ్ఞాన, జీవాజీవ, భేదాభేద, భావభావ, ధర్మాధర్మ, సత్యాసత్య శాంతాశాంత, మిత్రామిత్ర, యిష్టానిష్ట, శుభాశుభ,

Dr K Dayanandaswamy eBooks



కార్యకారణ, క్షయాక్షయ విరహితానేకవందనా నమస్తే నమస్తే నమః యని వినుతించి, స్వామీ ! మా స్నేహితుడు మిమ్ము నడిగిన సంశయములను, మీరు జెప్పిన సమాధానములను విని అత్యానందపరులమైనారము.

శిష్యులు — హే గురుస్వామీ ! యింకొక శంకమాత్రము నిలచి యున్నది. అది యేదియనిన మా స్నేహితుడు మిమ్ములను దైవము ప్రత్యక్షముగదా యని యడుగగా నాకు కుక్కవలెగాని, గాడిదవలెగాని, యెనుబోతువలెగాని, ముసలివానివలెగాని, కనుబడలేదని మీరనిన యొక శంకకు మాత్రము సమాధాన మడుగవలసివచ్చెను, ఇందుకు సమాధానము చెప్పిన తరువాత మాయందనుగ్రహము గలిగి యడుగుమనినయెడల శంకజేసికొని యడిగి సంశయనివర్తులమయ్యెదమని ప్రార్థించగా

గురువు—వినరోయీ, మీరొకరికన్నను నొకరు బుద్ధిమంతులు. యుక్తియుక్తము గలవారలు, యోగ్యులు, సహవాసయోగ్యులు, సచ్చిదానంద అతీతులగువారలు, యని మెచ్చుకొని, చెప్పెద వినరోయీ, గ్రంథములయందు భగవంతుడు రామదాసునకు యెనుబోతురూపముగాను, కబీరుదాసునకు కుక్కరూపముగాను, కౌండిన్యునకు ముసలి బ్రాహ్మణ రూపముగాను కనుబడెనని చెప్పిరిగదా. నాకు ఒక గాడిదె రూపముగానైన కనుబడదారా యని అభిప్రాయము గలవాడనై యంటినిగాని మరియొకటిగాదు. అనగా వేదాంతనిష్ఠమగువారలు గూడా నామరూపరహితుడు అవాఙ్మానసగోచరుడని చెప్పబడుచున్న వారికొరకు నామరూపము లెక్కడినుండి యుత్పత్తియాయెనో యని శంకజేసికొని యివి కల్పితములుగానెంచి వచించిన అర్థముసుమా, యని యనగానే

వీరిలో నొకరొకరు తలయెత్తి చూచి ఆశ్చర్యపడి తమకు తగిన గురువని తలచుకొని వారివారి మతానుసారములలో తమకుగల శంకల నన్నియు శంకించుకొని ద్వైతాద్వైత విశిష్టాద్వైతవాదులు ఒక ప్రతికవాదంబుగా సమాధానంబుల నడుగుకొనిరి. అదెట్లనగా,

సచ్చిదానంద అతీత సగుణనిర్గుణ క్షరాక్షరద్వయ దోషరహిత ఆవరణత్యాగ పరమాత్మాతీతులైన సద్గురు పాదపద్మముల సన్నిధికి.

Dr K Dayanandaswamy eBooks



ద్వైతాద్వైత విశిష్టాద్వైత ప్రతిపాదకులైన శిష్యులు సకలకాలములయందు ధ్యానభజనవందనాదులు జేయుచు మనవిజేసికొన్న విన్నపము.

శిష్యుడు....ఈ దేహమునందుండి మాటలాడుట యెవరో, ప్రేతశరీర సమయమునందు మాటలాడకపోవడ మెటువంటిదో, జగత్కర్త యెవరో, ముముక్షువు లందరికి యేమి దృష్టమో, దేహానంతరము యేది లేచిపోయి సుఖదుఃఖముల ననుభవించునో, యీ మొదలైన సందేహముల కన్నిటికి సమాధానము నానతిమ్మని యడుగగా.

గురువు....వినరోయి. యెరుకకు దేహమునకు అభేదముగాని భేదము లేదని మా తాత్పర్యము. మీరడగవలసిన దేమైనను నుండిన యెడల సంశయములేక విచారించండి, సంశయము గూడదు. సంశయాత్మా వినశ్యతి యని చెప్పుచున్నది గనుక యడుగు, మనిన

శిష్యుడు....ఓ గురుస్వామీ, మీరు అక్కడక్కడ వేదశాస్త్రపురాణములే ప్రమాణములుగా జెప్పుచున్నారు. ఆ వేదశాస్త్ర పురాణముల ననుసరించిన విషయము లడుగుట హర్షమా లేక అశాస్త్రీయముగా దోచి నట్లడుగుట హర్షమా ? శాస్త్రంబులు నిజమా, అబద్ధమా ? యని యడుగగా,

గురువు....వినరోయి, శాస్త్రములు అబద్ధములుగావు నిజమే. శాస్త్రముల ననుసరించే యడుగవలయు ననగా,

శిష్యుడు....హే గురో, ప్రబంధః కల్పనాకథ యని చెప్పుట యెటు వంటిది ? శాస్త్రము లెవరి కబద్ధములు ? అనగా,

గురువు ఎవరికి అగత్యములేదో వారికే అబద్ధము.

శిష్యులు....ఎవరికి అగత్యములేదు, యెవరికి అగత్యముగలదు ? అనగా,

గురువు....ఎవరైతే ఆరురుక్షువులో వారికి అగత్యము. ఎవరైతే ఆరూఢభావము గలవారలో వారికి అగత్యములేదు.

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు—ఆరూఢభావజ్ఞు లెటువంటివారలు, ఆరురుక్షువులు యెటు వంటివారలు ? అనగా,

గురువు—గురువులవలన, శాస్త్రములవలన, తమ మనస్సువలన విచారించుచు స్థిరపరచుకొనువారలు ఆరురుక్షువులు. శాస్త్రమువలన, ఆచార్యోప దేశమువలన, ఆత్మానుభవమువలన లెస్సగా విచారించి స్థిర పడినవారలు ఆరూఢభావము గలవారలు.

శిష్యులు – వారి కెందువలన గురూపదేశము, శాస్త్రములతో పని లేదు ? అనగా,

గురువు — నది దాట నిశ్చయించువాడు ఓడను ఓడ నడిపేవానిని ప్రార్థించుచు వాని సాహాయ్యమువలన ఆనది దాటిన తరువాత ఆ యోడ తోను ఆ యోడ నడిపేవానితోను పనిలేనట్టుగా.

శిష్యులు — మనసు స్థిరపరచిన పిమ్మట గురువుయింటికి తటస్థ ముగా వచ్చినయెడల ధ్యానభజనవందనాది క్రియలందు నతి భక్తిగలుగ వలెనా ?

గురువు — యదోచితముగానే నుండవలెను. ఇదిగాక ధ్యాన భజన వందనాది క్రియలందు నతిభక్తి ఆరురుక్షువులకేగాని ఆరూఢులకు తోచనే తోచదు.

శిష్యులు — ఎందువలన తోచకపోవును ?

గురువు — సుషుప్తినొందినవారికి ఎటువలె ఏమియుదోచదో అటు వలెనేసుమా !

శిష్యులు — గుర్వూపదేశమైనపిమ్మట ఎరుకగలదా లేదా ?

గురువు — సుషుప్తివలెనే.

శిష్యులు — సుషుప్తియందున ఎరుక లయమాయెనా, కలదా ?

గురువు — సుషుప్తియందు యెరుక లయమైతే పిలిచితే పలుకుచు న్నాడు. కనుక ఎరుక కలదనే తెలియవలయును.

Dr K Dayanandaswamy eBooks



శిష్యులు — ఇక గురూపదేశమైనవారికి ఎరుకలేకపోవడ మెటువంటిది ?

గురువు—పిలిచితే పలుకడ మెటువంటిదో కలలోగలదు.

శిష్యులు—కలలోగలదనగా మాకు తెలియలేదే ?

గురువు—గురూపదేశమైనపిమ్మట ఎరుకలేదు. కలలో గురువునకు యెరుకగలదని తోచినట్టుగానె ;

శిష్యులు—గురువునకు ఎరుకలేకపోతే శిష్యులతో పలుకడమెటువంటిది ?

గురువు—తెగిన మేకతల వానగురిసి చీడలుబాసి ప్రజలు సురక్షితముగనుందురని చెప్పినట్టుగా ;

శిష్యుడు—తెగిన మేకతల ఈలాగున పలుకుటగలదా ?

గురువు—జారతసమయములో ప్రజలడిగినంతనిల్లుచుండ లేదా ?

శిష్యులు—ప్రజలడుగుమాట నిజమేగాని దానికి స్పృహ గలిగి చెప్పుచున్నదా ?

గురువు—దాని స్వభావమేగాని, భ్రమతోగూడినవారలు అదే నిజమనుకొని సంతసించినట్లు.

శిష్యులు—అది చేకూరునా ?

గురువు—అది ఎందుకు చేకూరును ?

శిష్యులు—దేవతలకు సత్యముగలదా లేదా ?

గురువు—ఏలాగున ననుకుంటే యాలాగుననే ;

శిష్యులు—అటులైన అదివరకుగల బాధలాజాతరతోనివర్తించుట ఎటువంటిది ?

గురువు — బాధ నివృత్తి అయినపిమ్మటనే ఆయాజాతరలు మొదలైనవి జేతురు.

Dr K Dayanandaswamy eBooks



శిష్యులు—అయితే జాతరకు గురువునకు సమానమా, నిషేధము గలదా ?

గురువు—ప్రపంచములో విధి నిషేధములే ముఖ్యముగానెంచి నిషేధమును నిషేధింపుచుందురే !

శిష్యులు—నిషేధించుట నలవియగునా ?

గురువు—ఎందుకునలవిగాదు. మాలమాదిగలజూచి బ్రాహ్మణులు దూరముగాదొలగుచున్నారు మాంసము మొదలైనవి వర్జింపుచున్నారు.

శిష్యులు—మాలమాదిగలనుజూచి బ్రాహ్మణులు దొలగుచున్నారంటిరిగదా ! కలలో మాలవాండ్లు అన్నము పెట్టితే తాననుభవించినట్లు స్వప్నమైతే ఏలాగున నిషేధింపుచున్నారు ?

గురువు—మాంసవర్జితము జీవోజీవస్యభక్షణమని శాస్త్రమేయున్నది.

శిష్యులు—మేమడుగుచున్నవన్నియు శాస్త్రసంబంధములుగావేమో?

గురువు—మీరడుగుచున్నవన్నియు శాస్త్రసంబంధములే. కావని ఎవరన్నారు ?

శిష్యులు—ఆ శాస్త్రములు విమర్శలు పూర్వపక్షమవుచుండలేదా ?

గురువు—అయ్యే వగుచునేయున్నవి. కాకపోవడముయేమి !

శిష్యులు—జీవోజీవస్య భక్షణమని యంటిరిగదా ! జీవహింస మనము చేయడము ఎటువంటిది ?

గురువు—ఇందుకే ఇంత గావలెనా ! నీళ్ళు మురిగి జీవములుగా లేదా ! గింజలు పుచ్చి పురుగులుగాలేదా ! ఫలములు కుళ్లి లుకలుక పురుగులు పారాడలేదా ! ఇందులో జీవములుగానివేవి ! అనుభవించనిది యేది ? తక్కిన శూద్రాదులు పెద్దజీవములను ఛేదించి యనుభవించుట వలన అల్లరి రద్దిగానున్నది. బ్రాహ్మణాదులు అంకురము లేర్పడగానే కాజేయుటవలన అహింసగానున్నది. పెద్దవాట్లను చంపుటకు కత్తులు కటార్లు గావలెను. చిన్నవాట్లను గొంతులుపిసికితే చాలును. వినరోయీ, విమర్శించి

Dr K Dayanandaswamy eBooks



చూడగా సమస్తము జీవులే. ఇందుకు ఎంతమాత్రము సందేహములేదు. సత్యము. కాని,

పెద్ద జీవులు చరించుజంతువులు. హింసించునపుడు వాటి యొక్క కష్టస్థితులగుపడుచున్నవి గాన వాటిని విసర్జించడమే మంచిది శాఖా ఫలాదులు చరించనటువంటివి. వాటియందు కష్టస్థితు గుపడవు. కనుక శాఖాఫలాదుల నంగీకరించుటయే ఉత్తమపక్షము.

అని చెప్పిన ఈ దృష్టాంతములవలన ఆ శిష్యులు అనుభవింపబడు వస్తువులన్నియు శిశుహత్యలు జేయుటలుగా మనస్సునకు పొడగట్టి ఈ పాప ములను పోగొట్టుకొనుటకు సాధ్యముగాదని తలచి జన్మము గలిగిన ఎటు వంటి వారలకును ఇవి దప్పవని భావించి తక్షణమే జన్మరహితమగుట ఉత్తమంబని తమ శరీరములను అపుడు చేతితోతీసి పారవేయునటువలె పరితపించుచు గురు పాదపద్మములకొరగి తాపత్రయపడుచున్న శిష్యులకు

గురువు—జన్మరహితమార్గ ముపదేశించెదము లెమ్మని, ఉపశాంతిని బొందించి సంశయరహితములగుటకొరకును స్థిరపడుటకొరకును ఆధార భూతములైన శంకలనడుగు, మనగా వారడుగుచున్నారు.

శిష్యులు—గురూపదేశానంతరము యెరుకలేదుగదా, శిష్యులకు ముక్తి ఏలాగున గలుగుచున్నది ?

గురువు—సింహమునుగన్న ఏనుగుచందముగా గురువును సేవించ గానే శిష్యుని అహంవృత్తి నశించి ముక్తులగుచున్నారు.

శిష్యులు—శిష్యుడు గురువుదగ్గరనుండి తనివిదీర శుశ్రూషలజేయుచు శ్రవణమనన నిధిధ్యాసలచేత తృప్తినొందవలెగాని నిమిత్తమాత్రముచేతనే ముక్తులయ్యేయెడల చాతుర్విధ శుశ్రూషసిద్ధి యేలాగునగలుగును ? ముక్తులు యేలాగుననగుదురు ? అలాగున ముక్తులయ్యేయెడల అందరుముక్తులుగా వచ్చును. అదియేలాగుననో, ఈ సంశయము మాకు నిండుగా గలుగు చున్నది, అనగా.

Dr K Dayanandaswamy eBooks



గురువు—శిష్యులారా ! మీరు మహాబుద్ధిమంతులుగాని సామాన్యులు గారు. నాకుదెలియును. మిమ్ముకొనియాడుటగాదు. మీ ధనధాన్యములు మాకగత్యములేదు. మీరు కృతకృత్యులగుదురు. సందేహములేదు. గురు దర్శనము మాత్రముచేతనే ముక్తులగుదురాయను సదేంహమేగదా! "శ్రీశైలే శిఖరందృష్ట్వా పునర్జన్మ వినశ్యతి" యని చెప్పబడుచున్నదిగదా ! అది నిజమా, అబద్ధమా ? నిజమే, అబద్ధ మనవచ్చునా ! అబద్ధమనరాదుగదా ! అనేకలక్షల ప్రజలు ప్రతిసంవత్సరము శ్రీశైలమునకు వెళ్లుచున్నారుగదా ! అందరికి శిఖరదర్శనమవునుగదా ! వారందరు ముక్తులగుదురుగదా.

శిష్యుడు—అందరు యేలాగున ముక్తులగుదురు ? మనసుకుదిరిన వారే ముక్తులగుదురు.

గురువు—మనసుకుదరకయే వెళ్ళుచున్నారా ?

శిష్యుడు—మనసుకుదిరే వెళ్ళుచున్నారనుటకు సందేహముగా నున్నది. ఎట్లనగా, కొందరు దేవతాభక్తిచేతను, తిండికొరకు కొందరు, అర్జనకొరకు కొందరు. విచిత్రములుచూచు కొందరు వెళ్ళుచున్నారు. అందులో దేవతాభక్తిగలవారలు కొందరుగలరంటిమిగదా ! వారు ముక్తిని పొందుదురు. ఇతరులకు ముక్తిగలదా !

గురువు—క్రమక్రమముగా ముక్తినిబొందుదురుగాని, భక్తిగల వారలతో సమానులుగారు కావున అందరు ముక్తులుగారని, తాత్పర్యము. అయితే గురుదర్శనమైన మాత్రముననే ముక్తిగలుగు నాయను సందేహము మాత్రమే మీకు దోచుచున్నదేమొ. ఆసందేహవిరహితమునకే "శ్రీశైలేశిఖరం దృష్ట్వా, పునర్జన్మ వినశ్యతి"యను ప్రమాణమునకు మిమ్మునడుగుటయు. అందుకు మేము యుక్తిచెప్పుటయు గలిగినది.

శిష్యుడు—ఆవిషయమైన సందేహము లేదుగాని, శిష్యులు భక్తి చేత శ్రుశూషచేయవలెనో, యదోచితముగ నుండవచ్చునో ? యను శంక తోచుచున్నది.

గురువు—తోచితె నేమాయెను ! మంచిశంకలే తోచుచున్నవి.

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు—అయ్యా ! మీ అనుగ్రహమువల్లనే మాకుదోచుచున్నవి గాని మాసమర్థతవల్లగాదు.

గురువు—మీ సమర్థతగాదనుటకు మీరు మాయనుగ్రహమునకు పాత్రులగుట మీసమర్థతగాని, మరియొకటిగాదు. అయినను గురుశుశ్రూష చేయవలెనో, చేయరాదో, యనుటకుగదా ? గురుశుశ్రూషచే యవలెను. చేయ నిదే మనసు పరిపక్వముగాదు. పరిపక్వముగానిదే పథ్యముజేయుటవలన నధికగుణమే గలుగుచున్నదిగాని, రోగము, నివారణ కానేరదుగదా ? ఆలాగుననే శుశ్రూషచేయనియెడల సిద్ధించదు.

శిష్యుడు—అయ్యా ! శుశ్రూషజేయుటవలన గురువునకు తృప్తియు జేయకపోవుటవలన తృప్తియు గలదా ?

గురువు—లేదు.

శిష్యుడు—లేకపోతె నేను శుశ్రూషచేయకపోయినాను కదా. అను గ్రహము చేయరాదా ?

గురువు—చేయరాదు.

శిష్యుడు—ఎందుకుచేయరాదు ?

గురువు—మనసుకుదురదు.

శిష్యుడు—ఎందుకు కుదురదు ?

గురువు—అజ్ఞానమువలన.

శిష్యుడు—జ్ఞానులకు కుదురునా ?

గురువు—కుదురును.

శిష్యుడు—వారు శుశ్రూషచేయవలెనా ?

గురువు—శుశ్రూషచేయకయే జ్ఞానులు అయినారా ?

శిష్యుడు—కాలేదు. శుశ్రూషచేయకపోయిన యేలాగున కారు ?

గురువు—ఏలాగునకారనగా, ఉపనయనము అయితే బ్రాహ్మణుడాయెనుగాని లేకపోతే అయ్యెనా ?

Dr K Dayanandaswamy eBooks

శిష్యుడు—ఉపనయనము కానివారలను బ్రాహ్మణుడుగాదని పంక్తిభోజనములు మొదలైనవిమానుకొని వారలను నిషేధించినామా? వివాహమైతేగదా గృహస్థులమని అన్నాము? కాకపోతే నసగలిగితిమా? దంపతిచీరె లిచ్చుచోట నిలుచుండలేదా?

గురువు—వారికి తత్కాలచోరత్వఆశ ఉపయోగమేగాని, సంతతి వడసి సౌఖ్యపడియెదరా?

శిష్యుడు—వడరు.

గురువు—కావున నాలాగే గురుశ్రశూషచేయనివారు పాత్రులుగారు

శిష్యుడు—గురుశ్రశూషచేయనివారు ఆగురువు అనుగ్రహమునకు పాత్రులుగారుగదా? శిశ్రూషచేసిన శిష్యునియందు గురువునకు ప్రియము, అప్రియమువలన తృప్తిగలదా?

గురువు—అయినను నీవడగబోవు సమాధానము చూతాము. తృప్తి గలదుగాని లేకపోలేదు. ప్రియమున్ను గలదు.

శిష్యుడు—అయితే గురువునకు తృప్తియు, ప్రియమును గలదంటిరి గదా? గురూపదేశమైన పిమ్మట ఎరుకగలదో లేదోనని మేము శంకజేసినందుకు లేదనియు, గురుదర్శనమైన మాత్రముచేతనే ముక్తి గలదనియుచెప్పుచుంటిరి. అది విమర్శించుచున్నాము అయినా చూతాము. గురువునకు తృప్తియు, ప్రియాప్రియములు గలవని చెప్పితే మేము యేలాగున నమ్ముదుము? మనసునకు యేలాగునబోధబడును?

గురువు—అవునోయీ! మీ కుశాగ్రబుద్ధిని గనవలెనని మేము అన్నామేగాని, గురువులకు ప్రియాప్రియములు, ఎరుకమరుపులులేవుగాని, గురువునకు శిష్యుడుపచారము జేయుట శిష్యుని ధర్మము. ఏలాగుననగా ఉద్యోగముకొరకు, ప్రభువుదగ్గరకు జేరినవారు ప్రభువుతో సమానముగా నుండి, వేళాకోళము లాడుచుందురా! భృత్యులై యుందురా?

శిష్యుడు—అయ్యా, యెరుకకు దేహమునకు, అభేదమని చెప్పితిరి గదా? అభేదమైతె దేహముతోగూడ, యెరుక నశించవలెనుగదా? ప్రేత

Dr K Dayanandaswamy eBooks



శరీరమునందు, యెరుక కనబడదు. అప్పుడు యెరుక యేమాయెను? యెక్కడికిలేచిపోయెను?

గురువు—మృత్యుకాలమందు యెరుక యెక్కడికి లేచిపోయినదని చెప్పను? యెరుక లేవనులేదు, మరియొకచోటికిపోనూలేదు. దేహములోనే లయమగుచున్నది. ఆ దేహము మృతదేహమునకు తగినట్టుగానెయున్నది.

శిష్యుడు—మృతదేహములో యెరుకగలదనిపైన చెప్పితిరిగదా! అప్పుడేల పిలిచితె పలుకడు?

గురువు—సుషుప్తి నొందినవానిని పిలిచితే, యేలాగున పలుకడో, ఆలాగున పలుకడు.

శిష్యుడు—నిదుర బోయినవానిని, నొకసారి పిలిచితే పలుకకున్నను, మరియొకసారి పిలిచితే పలుకుచుండలేదా?

గురువు—చెవిటివానిని పిలిచితె పలుకనట్టుగా.

శిష్యుడు—చెవులకు చెవుడైతే కనులను చూచుచుండలేదా?

గురువు—కనులు గలవుగనుక చూచుచున్నాడు.

శిష్యుడు—కనులులేక చూడనప్పటికిని చెవులేక వినబడనప్పటికిని క్షుత్పిపాసాది బాధలకు పరితపించుచుండవలెనుగదా?

గురువు—తనలోతాను పరితపించుచునేయుండును, గాని మానుకొనడు, నిర్మలుడు గానేరడు.

శిష్యుడు—ప్రేతశరీరమున కేమయిన బాధగలదా?

గురువు—ఏమిగలుగునోయీ? యిదియేమిశంక?

శిష్యుడు—పునర్జన్మమునకు, యేదిలేచిపోవునో, అదియేమిటిదో?

గురువు—లేచిపొయ్యే దొకటిగలదా?

శిష్యుడు—ఆలాగయితే పునర్జన్మదేనికి?

గురువు—శరీరమునకు.

శిష్యుడు—శరీరము మృతమాయెగదా?

Dr K Dayanandaswamy eBooks



గురువు—కాలేదు.

శిష్యుడు—దహనాద్క్రియలు దేనిని గూర్చిచేయుచున్నారు ?

గురువు—శరీరమునకు.

శిష్యుడు—శరీరము మృతినొందలేదంటిరిగదా ?

గురువు—సూక్ష్మశరీరమునకు.

శిష్యుడు—రెండుశరీరములు గలవా ?

గురువు—కలవు.

శిష్యుడు—అదియేలాగున ?

గురువు—పామున్ను పాముకుబుసము వలెను.

గీ॥ ఎరుకలేనివాడు యేమియెరుంగును.
యెరుకగలుగువాడు యెరుగుగాని,
యెరుకవలన జగము యేర్పాటుగాదయా
మరుగులన్ని దెల్పు గురువరేణ్య.

అనగా, యెరుకనగా తెలివి. తెలివిగలవాడు పరమార్థమును దెలుసుకొనునుగాని తెలివితక్కువవాడు తెలియలేదనియు, తెలివే దైవస్వరూపము, ఆ దైవమువల్లనే సమస్తము గలిగినదనియు ప్రథమార్థము.

ఎరుకనగా మనస్సు, ఆ మనస్సును యోగాదులవలన లయమును పొందించి అమనస్కుండైనవాడు ఏమిగనును ? యని అడుగుట శంక. ఆ శంకజేసినపుడు అతడు పరబ్రహ్మమును గనెనని చెప్పవలెనుగదా ! అవాఙ్మానస గోచరుండని చెప్పుచుండగా యోగాదులచేతలేని మనస్సు గలవాడై అనగా మనసులేనివాడు పరబ్రహ్మమును ఏలాగున గనెనని శంకగలుగును. అందుకు "తన్మనోవిలయంయాంతి తద్విష్ణో పరమంపదం" యని ప్రమాణముగలదు. జీవోపాధియైన లింగశరీరము భంగమై పరబ్రహ్మమును బొందెనని తాత్పర్యము జేయుదురు. పరబ్రహ్మమునకు జీవునికి అభేదమైయుండగా అనగా ఏకస్వరూపమయ్యే యుండగా, లింగశరీరము

Dr K Dayanandaswamy eBooks



భంగముపొందెననుట ఎటువంటిది ? ఆదివరకు పొందియుండలేదా ? యను శంక రాగలదు గదా ! అందుకు బింబ ప్రతిబింబ దృష్టాంతముజెప్పుదురు. అనగా జలఘటమందు ప్రతిఫలించిన సూర్యునికెటువలె బింబ ప్రతిబింబము లను రెండునామములు గలిగెనో ఆదేవిధముగానే లింగశరీరమునందు ప్రతి ఫలించుటవలన ప్రతిబింబ జీవుడనియు, పరబ్రహ్మమనియు రెండు నామములు గలిగి ఏకస్వరూపమైనయున్న పరబ్రహ్మమునకు జలఘట భిన్నత్వము వలన జీవుడను ప్రతిబింబములేక ఏకస్వరూపుడై పరబ్రహ్మ మైనట్టుగా ఐక్యముజెప్పుట గలదు. ఇందుకు నొక శంక రాగలదు. ఏలాగు ననగా, ఖండము ప్రతిఫలించునుగాని అఖండము ప్రతిఫలించనేరదుగదా ? అది ఎట్లనగా జలములోగల ఘటములో సూర్యునియొక్క బింబ ప్రతి బింబములు నేలాగున ప్రతిఫలించును ? ఘటజలమునందు చంద్రుడు ప్రతి ఫలించును. నక్షత్రములు ప్రతిఫలించును ఈలాగుననే ఖండములన్నియు ప్రతిఫలించునుగాని పరిపూర్ణమునకు ప్రతిబింబమేది ? ఇది సిద్ధాంతమగుట యందు ఐక్యమెక్కడిదని శంక తప్పక రాకలదు. అందుకు అంతా పరి పూర్ణమను భావము దోచుటయే ఐక్యమని చెప్పవలసినది. వేదాంతమందు పరబ్రహ్మమును అప్రత్యక్షముగనెంచి ఈలాగున నైక్యమునకుజేర్చి ఎరుక లేనివాడు ఏమియెరుంగును యను శంకకు అర్థము సమర్థించితిరిగదా ? అయితే దైవమప్రత్యక్షముమా ? గజేంద్ర, ప్రహ్లాదాది భక్తావరులకు ప్రత్య క్షముగాలేదా ? అందుకు ఎరుకలేనివాడు ఏమియెరుంగును. యను శంక కర్థమేలాగున సమర్థించెదరో ! ఎరుకగాన విషయాదులతోగూడిన మనసు గదా ! భక్తిరసామృతపానముచేత నిర్విషయాదులతో గూడిన మనస్సేను గదా ! అనగా విషయరాహిత్యమే మనసు లేకపోవుట. అటువంటి భక్తిగల పురుషుడుసర్వవ్యాపకత్వ సర్వకర్తృత్వ సర్వనియంతృత్వ సర్వభోక్తృత్వ, సర్వసంహారకత్వ, నిఖిలకల్యాణగుణపరిపూర్ణుడైసత్తామాత్రముగాప్రకాశింపు చుండెనుగదా. అతడుభగవత్పాదారవిందములనెరుంగనని చెప్పవలయును. ఈలాగునఅయితే ఎరుకలేనివాడు ఏమియెరుంగునుయనుశంక ముఖ్యమైనది, అందుకు ఇదే సమాధానము. ఏమనగా ఎరుక గలుగువాడు యెరుగునుగాని

Dr K Dayanandaswamy eBooks



అనగా విషయాదులతో గూడుకొనియున్న ఎరుకయెవరికిగలదో వారీప్రపంచమును ఎరుగుదురు. అనగా భక్తిగల పురుషులీ ప్రపంచమెరుగరనుట. భక్తిలేనివాడు ఈ ప్రపంచ మెరుగుదురుగాని భగవంతుని గుర్తెరుగరనుట సహజమే. భగవద్ధ్యానాసక్తి గలిగినవారికీ ప్రపంచములేక ఏమియుగుర్తెరుగకయుందురా ? కనుబడినగాని కనులు మూసుకొని చూడకయుందురా ? కనులుమూసికొని చూడకున్నను నడుచుట, శయనించుట, ఆహారము నిద్ర మొదలైనవి భూమిమీదనుండి జరుపుకుందురా లేనేలేవా? యనినప్రహ్లాదాదులు మొదలైనవారు రాజ్యభారములు చేయలేదా ! ఆజగరమహాముని మొదలైన వారిస్థానములకు నడువలేదా ? దీనికేమి సమాధానమురాగలదు ?

ప్రపంచము, రజ్జు సర్పభ్రాంతి గనుక, రజ్జువు సర్పముగా దోచినప్పుడు రజ్జువనే జ్ఞానములేదుగదా ? అలాగుననే పామరులకు ప్రపంచమే తోచునుగాని పరమార్థజ్ఞానము రానేరదు. రజ్జువని తోచినప్పుడు సర్పభ్రాంతితోచనేరదుగదా ? అలాగుననే పరమార్థ జ్ఞానము గలిగినపుడు ప్రపంచము దోచనేరదు. అయితే ఇందుకొక శంకరాగలదు. ఏదనగా, రజ్జువు ఒకటిగలిగినపుడు రెండవది లేదుగదా ! రజ్జువునకు తనయందే తనకు సర్పభ్రాంతి ఏలాగునదోచును ? అలాగుననే తనకుతానే దోచుననే పక్షమందు నిర్గుణత్వమునకు, నిర్వికారత్వమునకు హానిరాగలదు. అందుకొరకై మరియొకటిగలదని యంటే అద్వితీయత్వమునకు హానిరాగలదు. అందుకు మొదలేలేదనినయెడల అనగా కానబడుచున్న ప్రపంచము లేదనుటవలన ఇది మిథ్యావాదమని అద్వైతులను ద్వైతులాక్షేపించుచున్నారు. కావున తాను ముక్తుడౌటవలన తనకు లేదనుట. తనకైనా ప్రపంచవాసన జెందకయున్నదా యనునెడల తాను అనిత్యమని తలచుటయే తన కేది లేకపోవుట. ఇందు కొకశంక రాగలదు అద్వైతమునందు జీవుడు బ్రహ్మత్వముచేతను ద్వైతమునందు జీవత్వముచేతను నిత్యత్వము సిద్ధింపుచుండగా తాను అనిత్యమని తలచుట నసర్థ్వమను శంక రాగలదు. ఇందుకు విషయాసక్తి లేక ముముక్షుత్వమున కపేక్షించుటవలన నహంకార కర్తృత్వము నశించుచున్నదని తాత్పర్యము అనగా యెరుకే దైవస్వరూపము గన్నుక ఆ

Dr K Dayanandaswamy eBooks



యెరుకవలన సమస్త జగదుత్పత్తి స్థితిలయము లగుచున్నవని తాత్పర్యము.
ద్వితీయార్థము.

గురూపదేశమువలన నశించెడు దేహము ఒకప్పుడు ఉండినను లేదని తెలిసికొనుటయే యెరుకలేకపోవడము. అటువంటి మహాత్ములీ ప్రపంచభ్రాంతులుపడలుటవలననే యేమియెరుగరనియు, దేహమేనిత్యముగాదలచువారలకీ ప్రపంచభ్రాంతియేకాని పరమార్థచింత లేదనియు, అన్నిటి కాధారభూతమైనది యెరుకయనియు తృతీ యార్థము.

గీ॥ ఉన్న దెపుడుగలదు లేని దున్నదియని
లేనివార లెపుడు లెక్కపెట్టుచు
నుందు రదియు దెలియ నందు నేమియుగూడు
మరుగులన్ని దెలుపు గురువరేణ్య.

వినరోయీ యెల్లప్పుడు నిత్యమైయున్నది పరబ్రహ్మము, అపరబ్రహ్మము సత్యము. దానినిఆత్మజ్ఞానము లేనివారలు లేదని పలుకుచుందురు.

కొందరు నామరూపవిరహితమైన ఆత్మ నెరుంగుటవలన స్వర్గమా మోక్షమా అది శూన్యము. ఆ శూన్యమును గురుతెరుగుట వలన యేమియు ఫలములేదని పలుకుచుందురు. ఇది యొక అర్థము.

ఉన్నది పరిపూర్ణము, లేనిది యెరుక. ఆ యెరుక అసత్యమనియను కొనిన అందువలన నేమి చేకూరునని యందురు. ద్వితీయార్థము.

వినరోయీ, భగవంతుడు శాశ్వితుడు ఆభగవంతుని దెలియకయితర మెరుంగుటవలన నేమి ప్రయోజనము లేదు.

గీ॥ మురికితనువు కేమి మూలము జెప్పుమా
మురికి జన్మమునకు మురికియేది
తనువు కేమి దొరికినను ముదమొందును
మరుగులన్ని దెల్పు గురువరేణ్య!

మురికితనువు అనగా శుక్ల శోణితములు, ఎముకలు, నరములు, ప్రేవులు మొదలైనవాటితో గూడుకొని యుండుటవలన మురికితనువని చెప్ప

Dr K Dayanandaswamy eBooks


బడును. ఈ మురికిశరీరమునకు మూలమేమనియడుగగా సూక్ష్మశరీరము. ఆ సూక్ష్మశరీరము కానరాదేమియని యడిగితిరిగదా ? వటవృక్షమునకు మూలమైనబీజము కనబడకవృక్షము ప్రభవించినటువలెనే సూక్ష్మశరీరముకానరాక బీజమైయుండి స్థూలశరీరము గలుగుచున్నది. కనుక కానరాని సూక్ష్మదేహమునులేనేలేదని చెప్పుటకు మూలములేకపోతేగలుగునా? మూలము లేకనేగలుగునని చెప్పరాదా యనిన యెడల విత్తనములేకనే వృక్షములు గలుగరాదా యను శంకగలుగును. అనగా తల్లిదండ్రులు లేకనే పుట్టుచుండవలెను. అటులైన యెడల తల్లిదండ్రులే మూలమనరాదా యను పక్షమందున అన వచ్చునుగాని అందుకు ఒకసందేహముగలదు ఏదనగా కొందరికి సంతానము లేకనే యున్నది.

"సూక్ష్మశరీరము యేలాగున స్థూలశరీరములోనికి వచ్చునంటి వేని వానచినుకులలో గలసి ఓషధులలో ప్రవేశించి పురుషుని గర్భములోజొచ్చి స్త్రీ గర్భముతో ప్రవేశించి జననమై మరణమగుచుండును. కావున శరీరమునకు మూలము సూక్షశరీరము, జన్మకు మూలము సూక్ష్మశరీరము." ఈ శరీరమునకు గురుబోధ గలిగినయెడల జన్మరహితమగును. ఈ జన్మకు కారణము సూక్ష్మశరీరము. ఈ తనువునకు సూక్ష్మశరీరమె మూలము. ఈ సూక్ష్మశరీరము అనాద్యంతమైనది. రెండవ అర్థము.

ఏమనగా తనవుకు మూలము గలదా, జన్మకు మూలముగలదా ? దీనికి మూలమేలేదు. మధ్య వచ్చినది మధ్యపోయినది యని తాత్పర్యము. అయితే యిందు కనేక శంకలుగలవు. అవియన్నియు యెన్ని సంవత్సరములు విచారించినగాని సిద్ధాంతముగాదు. అయినను దేహమునకు మూలము లేదనియు, జన్మకు మూలములేదనియు చెప్పబడుచున్నదిగదా దీనిని విమర్శించితే చాలును.

శరీరమునకు మూలము లేకపోతే యీ దేహము యేలాగున గలిగెనో యనగా కలదోచిన శరీరముయేలాగో అలాగే. అనగా కలలోదోచిన శరీరమునకు యేమి మూలమో అదే మూలమని చెప్పబడినది. అందుకు

Dr K Dayanandaswamy eBooks



సిద్ధాంతవాక్యమున్నది. అది యేదియనగా కలదోచిన శరీరము యేలాగో అలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరము యేమీలేదు.

శిష్యులు—అయితే కలలో దోచిన శరీరమునకు మూలములేదా.

గురువు—కలదు. ఏలాగుననగా స్థూలశరీరమే కలకు మూలము. ఈ శరీరము లేకపోతే కల రానేరదు. ఈ సిద్ధాంతము యేలాగున తోచుచున్నది ?

శిష్యుడు—అవునయ్యా ! ఇదిమాకున్న సందేహముగానే యున్నది. అయితే ఇదే అనేకులునమ్మి ముక్తులగుచున్నారు. మీ తాత్పర్యము ఇదేయై యుండునని తోచుచున్నది. మీకే సందేహమైతే, మేమేలాగున కడతేర గలము ? కనుక మాకు సందేహములు గలుగజేయుచున్నారు.

గురువు—ఓయీ ! మేము సందేహములు గలుగజేయుచున్న వార మైతిమి. ఇక మీ సందేహములు బాపుటకు స్వభావముగలవారలమగుదుమా? యని అందురేమొ.

శిష్యుడు—మాకు సందేహము గలుగజేయడమునకు మేము అడుగుటకు అవకాశముంచడమేగాని మాయందనుగ్రహము లేక యుండడము గాదు. కావున మమ్మురక్షించుమాయని అడుగుచున్నారముగాని మరియొకటి గాదు.

గురువు—కలలోదోచిన శరీరము ఎటువలెనో, అటువలెనే. మూలం లేని ఈ గురుతెరిగే శరీరముయేమీలేదు. ఇదేసిద్ధాంతము. ఇందుకేమి సందేహములేదు. అన్ని గ్రంథముల సారాంశము నిదియేను

ఎటువలెననగా బీజనాశనమైతేగదా, వృక్షనాశనమగుచున్నది. అందు కీశరీర వృక్షమునకు సూక్ష్మశరీరమే బీజము. ఆబీజమును నశింపజేయ వలెను. ఆబీజనాశనమునకు యత్నమును చేయవలెనుగదా ? ఆయత్న మునకు యోగసాధనములు ముఖ్యములుగావు. యోగసాధనములు రోగా స్పదములు. ఇక యెటువలె నాశనమవుననగా దృఢమే ముఖ్యకారణము. ఆ దృఢమునకు గురువాక్యమే ముఖ్యము. అదియేలాగుననగా కలదోచిన

శరీరము యేలాగుననో, ఆలాగుననే ఈ శరీరమునకు మూలములేదనియు, ఈ ఉత్తబట్టబయలు ఏమిలేదు. ఈ ఉత్తబట్టబయలు వృత్తాంతము తరువాత చెప్పుచున్నాము. కలదోచిన శరీరము ఏలాగో ఆలాగే మూలములేని ఈ గుత్తెరిగే శరీరము ఏమిలేదని బాగానమ్మవలెను.

గీ॥ ఉత్తబట్టబయలు ఉత్తముదెరుగుచు
ఉత్తబట్టబయలు ఉత్తదేను
ఉత్తబట్టబయలు ఉత్తములకెసుమా
మరుగులన్నిదెల్పు గురువరేణ్య.

ఈ ఉత్తబట్టబయలన అర్థమేమనగా పుట్టనిది, చావనిది, సకల దేశములయందు సర్వకాలములయందు సమస్తవస్తువులయందు మొదలు కొనలేక చలించక యుండునదేదో, అది పరాపరము.

శిష్యుడు—అది బట్టబయలైతే ఉత్తబట్టబయలని ఎందుకనవలె? బయలు అనరాదా?

గురువు—ఆత్మయంటే చాలునుగదా! కేవలాత్మయని ఎందుకన వలెను? కేవలాత్మఅనగా నిర్మలమైనదని తాత్పర్యము. ఆలాగుననే ఉత్త బట్టబలనినయ అర్థముసుమా! "ఉత్తబట్టబయలనగా కేవలాత్మయని అర్థము."

ఆ కేవలాత్మకు సత్వగుణములేదు, రజోగుణములేదు, తమోగుణము లేదు, శబ్దములేదు, స్పర్శలేదు, రూపములేదు, రసములేదు, గంధములేదు, నామములేదు, జననములేదు, మరణములేదు, ఏమిలేదు. సర్వముశూన్యమైనది. ఆసర్వశూన్యమునందు ఎవ్వరు ఏమి దెలియగలరు, ఏమిచెప్పగలరు, ఏమివినగలరు, ఏమిచేయగలరు, దానికేమిపూజగలదు, ఏమిధ్యానముగలదు, అదియేమి ఇవ్వగలదు? దానియందు అహంకారములేదు ఆయహంకారము ఎటులగలిగినదో గలిగినదిగాని నిలవరమైనదిగాదు. నిలవరముగాని దానిని ఎంతనమ్మినా ఏమిలేదు. నీటిబుగ్గయెందాకనిలుచును. ఏటియొడ్డునగలమ్రాను ఎందాక నిలుచును మునగకొమ్మను బట్టుకొని ఎందాకవ్రేలాడును? కనుక

ఈ అహంకారమును నమ్మరాదు. అహంకారము నిత్యమనగానే నిత్యమగునా, చనిపోవుభార్యను మోహవశమున తల్లి అమ్మా, యనగానేజీవించునా? అటువలెనే ఈఎరుకను దైవమనగానె దైవమగునా ? అదిదైవముగానేరదు. దైవమనగా నిత్యమైనదిఏదో అది నిజమైనదైవముగాని మరియొకటిగాదు. ఆనిజమైనదైవమును గూర్చియత్నము జేయవలెను. ఆయత్నమునకు గురూపదేశమే మూలము.

ఆగురువు అహంకారమును నమ్మినవారలకు ఉపదేశము చేయరాదు అహంకారము దెలిసినయెడల దేనితోనుపనిలేదు. అహంకారము విరళమైన కొలది తాపత్రయములకు, వివాదములకు కారణమగుచున్నది. ఈ యహంకారమే తాననుకొని ఎందరోగతించినారు. అందరు గతించినాగాని తాను నిలచి యేమో ధర్మార్థమును బొందవలెనని యనుకొనుచున్నారుగాని అది కలలో ప్రభుత్వమబ్బినట్లే యుండును.

అనేకులు ధనధాన్యాదులను సంగ్రహించి కూడబెట్టినయెడల తమకు గతులుగలుగునని యనుకొనుచుందురు గాని అదియేలాగున నుండునో విచారించరు. తాను తిన్నను కొంతసార్థకమే యగును ఒకరికి ఉపకారముగా నిచ్చినను కొంతసార్థకమేయగును. లేనియెడల వడగండ్లనేరి దాచుకొన్న చందముగానగును. అనగా నిలువదన్న అర్థమే. నిలిచేటట్టుగా పాతివేయుదుమని అందురేమొ ? తననెక్కడ పాతివేయనగును తాలేని ధనము తనకెందుకు ? తనకేమి ప్రయోజనము ? తానెప్పుడును గలవాడని యందురేము ? తాను మోసికొని వెళ్ళుచున్నాడా ? తనవారలకిచ్చి పోవుదుమని మరియునేమొ లేకపోతే బాగాకాల్చరాయేమి ? ఇవి యన్నియు ఆలాగున నుండనిమ్ము.

ఏది ఏలాగుననున్నను తన శరీరము అనిత్యముగదా ! అది దృఢముగాదెలిసికొని గురూపదేశమువలన నేమిదెలియబడుచున్నదో దానినినమ్మికొని ప్రవర్తించవలెను దానికిగురువులు యోగ్యతగలవారలు గావలెను.

శిష్యులు—అయ్యా, గురువులు యోగ్యులుగావలెనని అనుచున్నారు గదా. ఆగురువు యోగ్యతలు ఏవిధమున దెలియును ?

గురువు—వినరోయి, గురువులనగా శిష్యులయొక్క ధనమునకాశ పడనివారలు. శిష్యులచేత నుపచారములు చేయించుకొననివారలు. శాంత మూర్తులు. ఎల్లప్పుడు ప్రపంచ మనిత్యమని తలచుచుండువారలు గావలెను. వారల జేరినవారికి పరమార్థము కలదు.

శిష్యులు—అయ్యా, గురువులకు అర్థము ప్రాణము లర్పించవలెనని చెప్పుచుందురుగదా : వీరి ధనమునకు ఆశపడకను వీరి ఉపచారములనంగీ కరించక పోయినట్లైతే శుశ్రూషసిద్ధి యేలాగున గలుగును ? కృతార్థులెటు వలె నగుదురు ? యని యడుగగా.

గురు॥ గీ॥ అర్థములను జీవనార్థము కొరకును
గురువుగోరదగదు గుణముగల్లు
శిష్యవరులు భక్తిసలుపగ నిత్తురు
మరుగులన్ని తెలసి మరుగుశిష్య.

శిష్య॥ గీ॥ శిష్యులెటులగురువు శుశ్రూషజేయగ
వలయు మాకు దెలియవలయునయ్య
తెలిసితెలియనట్టి తెలివిని బోగొట్టి
మరుగులన్ని తెల్పు గురువరేణ్య !

గురు॥ గీ॥ గురువువెంట దిరిగి గుణహీనతను బాసి
విమలబోధ నెరిగి విమలు డగుచు
మనసు నిలుపుకొనుటె ఘన మగుశుశ్రూష
మరుగులన్ని తెలసి మరుగు శిష్య.

శిష్య॥ గీ॥ ఎరుకదేనివలన నరుడుగా జనియించె
ఎరుక దేనివలన నరుగునయ్య

Dr K Dayanandaswamy eBooks

ఎరుకవలన భువిని ఏమిజన్మించె
మరుగులన్ని తెల్పు గురువరేణ్య.

గురు॥ గీ॥ ఎరుక తనువువలన నరుదుగా జన్మించె
ఎరుక తనువువలన నరుగుచుండు
నెరుకవలనసుమ్మి యెల్లయు గలిగెను
మరుగులన్ని తెలిసి మరుగుశిష్య.

శిష్య॥ గీ॥ ఎరుక దైవమని ఎరిగించుచుందురు
కొంద రెరుకగాదు మరుపులేక
తెలివిపదలిలెస్స దెలియగవలె నండ్రు
మరుగులన్ని తెల్పు గురువరేణ్య.

గురు॥ గీ॥ ఎరుక దైవమైన మరుపేల కలుగును
యెరుక మరుపులేని యెరుకయేదో
నరుడు దాని దెలియ నగుణమౌ ననియండ్రు
మరుగులన్ని తెలసి మరుగుశిష్య.

శిష్య॥ గీ॥ ఎరుక దేహమునకు వేరగుచుండునా
యెరుక దేహమగునా యెరుగవలయు
యెరుకలేనివార లెవ్వరు గలరయా
మరుగులన్ని తెల్పు గురువరేణ్య.

గురు॥ గీ॥ ఎరుక దేహమునకు వేరైనయెడలను
తనువుకేల దుఃఖతతులు గలుగు
పుట్టమీదబాద భుజగంబు నొచ్చునా
మరుగులన్ని యెరిగి మరుగుశిష్య.

శిష్య॥ గీ॥ ఖండమగునా యెరుక ఖండము గానిదో
ఖండఖండములును గానిదేదో

Dr K Dayanandaswamy eBooks



ఖండరూపమైన అండ మేలాటిదో
మరుగులన్ని తెల్పు గురువరేణ్య.

గురు॥ గీ॥ ఖండమైన దెరుక గాదన నేలాగు
దేహ మెరుకగనుక మోహమేను
మోహమైన యెరుక మోసపుచ్చును సుమా
మరుగులన్ని యెరిగి మరుగుశిష్య.

గురు— ఎరుక అఖండమైన పక్షమందున కాలికి తేలుకుట్టితే కంటికి నీరుగారినట్టుగా నొకరికి తేలుకుట్టితే అందరికి బాధగలుగవలయునుగదా, ఒకరు ముక్తులైతే అందరు ముక్తులు గావలెను. అందరు ముక్తులైతే నరకమునకు యెవ్వరులేరు. అట్లనుటకు చెల్లదు.

ఎరుకలేనివారు యెవరు గలరనగా, ముక్తులైనవారికి యెరుక లేదు. అముక్తులకు యెరుకగలదు. ముక్తులైనవారికి యెరుకలేదు, మరుపులేదు. వారికి జగత్తులేదు, యెవరూ లేరు. అయితే అందరు ముక్తులేనని కొందరు వాదించుచున్నారు. అందరు ముక్తులైతేనేమి, బద్ధులైతేనేమి, తనమాట తాను విచారించుకొనవలెనుగాని ఒకరితో నేమిపని. ఈ శంకలన్నియు తరుచుగా విచారించినను యేమి ఫలములేదు.

గురూపదేశము ముఖ్యము. గురువువలన ముక్తిని బొందవలెను. గురువును నమ్మవలెను గురువు పరమగురువు.

ఎరుకగలది అచలముగాదు. గుణముగలది అచలముగాదు. రూపముగలది అచలముగాదు, కోపముగలది అచలముగాదు. తాపముగలది అచలముగాదు సత్వగుణము గలది అచలముగాదు. స్పర్శగుణము గలది అచలముగాదు ఎరుకమరుపులులేనిది, గుణాగుణములుగానిది, క్షరాక్షరములుగానిది, దేహిదేహముగానిది, త్రిమూర్తులుగానిది, త్రిశక్తులుగానిది, దేహత్రయముగానిది కారణత్రయముగానిది, కరణత్రయముగానిది, కార్యత్రయముగానిది, మలత్రయముగానిది, రూపత్రయముగానిది, పాపత్రయముగానిది,

Dr K Dayanandaswamy eBooks



జగత్త్రయముగానిది, లోకత్రయముగానిది, పరత్రయము గానిది, యీశ్వర త్రయముగానిది, యెరుకత్రయము గానిది, జ్ఞానత్రయము గానిది, ప్రకృతి త్రయముగానిది, జననమరణములు లేనిది, ఆదిఅంత్యములులేనిది, మనసునకు దెలియరానిది, వాక్కుచేత చెప్ప నలవిగానిది, కనులచూడ నలవిగానిది, పరబ్రహ్మము.

నాకు అనేక మూలములు గలవు. నానా జాతులు యెరుకే యెరుక కులాలు లేవు, జాతిసీతులు లేవు, జననమరణములు లేవు అహంకారము యేలాగున కలిగెనో గాని, యీపెవు అహంకారము కలుగ కున్నను బాగుగానుండెను. ఈ అహంకారమువలన యేమిసుఖము గలదు ? ఈ అహంకారము శరీరమై, యీ శరీరమునకు అనేక బంధకములుగలిగి క్రిందట్లు మీదట్లయి, చచ్చినాగాని నే చావలేదని భ్రమనిలుపుకొని, పరిత పించుచు, రోగములచేత, క్రోధములచేత, తాపములచేత, ఆశలచేత, పాశ ములచేత, నడకలచేత, పౌరుషములచేత కుళ్ళికుళ్ళి నానా తిప్పలుపడుచు నానా నటనల ప్రవర్తించి నొక నాడయినను సుఖము లేకపడి చావడమేగాని మోమనుభవించినారు. అయితే అందు కేమిచేయు మన్నారని అడుగుదు రేమె.

దురహంకారమును మానుమన్నాము ఆ దురహంకారమే నరకము ఆ దురహంకారమును మనము విడువకయున్నను అది పొయ్యేదేగదా. ఎందుచేతననగా, యేనుగలు, గుర్రములు, వొంటెలు కలలో అనేకములు గలిగినవి. అందులో నొకటైన నిలచెనా ? నిలువ కుంటే యేల పుట్టవలెనో? పుట్టినవి. పుట్టినందుకు విచారపడవలెనా, పోగలవని విచారపడవలెనా యెందుకు ? విచారమే అవసరము లేదు. మఖయందు పుట్టినది, పుబ్బయందు పోయినది. పోతే యెక్కడ గలసి నారో, యెవరే మూలము గలసి నారో, యెక్కడికి పోయినారో తాను ఉన్నంతమట్టుకు అన్నియు సహజముగానే యున్నవిగాని, తాను లేకపోతే యేమిలేదు. తాను లేకపోవడ మేమనగా, యెప్పుడో యేమో యింట్లనో మంట్లనో చికిలింత భాగ్యము, కరి మ్రింగిన

యెరుకతోనె జగము యెరుకతో నాశమౌ
మరుగులన్ని యెఱిగి మరుగుశిష్య.

శిష్య॥ గీ॥ ఎరుకసత్యమెట్లు యెరిగినపిమ్మట
యెరుకసత్యమెట్లు యెరుగకున్న
యెరుక కెట్లునరక మరయంగగోరెదా
మరుగు దెలుపుమయ్య గురువరేణ్య.

గురు॥ గీ॥ ఎరుక నీవువిడచి మరగుట నరుగుడీ
యెరుకవిడచెనేని మరుగుదెలియు
యెరుక నీకుగల్లు మరపును వదలదు
గురునిజేరదెలియు పరమపదము॥

శిష్య॥ గీ॥ ఎరుకవిడచి నేను యేమిని యడుగుదు
యెరుకవిడచితేను మరుపులేదు
యెరుకమరుపులన్ని యెరుకతోనాశమౌ
మరుగులన్ని దెల్పుగురువరేణ్య

యెరుకే సత్యము. యెరుకే అసత్యము. యెరుకకు మరుపుగలదు. యెరుక గలిగితేనే జగములుగలవు ఎరుక లేకపోతే జగములులేవు.

గీ॥ జగములన్ని మాయ జన్మంబులును మాయ
మాయతనువులన్ని మాయనుమ్మి
మాయకన్న వేరె మహిమలు లేవయా
గురువరేణ్య వలన నరయ వలయు

ఎరుక అహంకారము దేహముఒక్కటేగాని వేరేలేనేలేదు. ఎరుకను విడచి దేహముండదు. దేహమును విడచి ఎరుకయుండదు ఎరుకను దైవమని తలచరాదు. ఎరుకకుహానిగలదు ఎరుకకు హానిగలిగి లంకణాలు

Dr K Dayanandaswamy eBooks

వెలగపండు వలెనే మాయమైపోవుచున్నది. ఏమి హేతువోగాని యీ రూపములన్నియు బయలులోనే లేకపోవుచున్నవి. తిరిగి బయలులోనేలేక గలుగుచున్నవి. సముద్రములోని తరంగములవలెనే యున్నది. ఆలాగుననుంటే అచల మేలాగున ఆయెననగా చలనముగలిగితేనే అచలము ఉన్నది గాని చలనములేకపోతే అచలము ఏలాగునగలదు? తల్లియని అనగానే పిల్ల యనుమాట తోచునా? తోచదా? ఆలాగుననే పిల్లఅంటే, తల్లిగలదనే యనుకోవలెను. ఒకదానిని విడచి ఒకదానిని యనుకుంటే ఏది లేకపోవును? ఏది లేకపోదు ఏది లేకున్నను, అదిపోయ్యేదిగాదు.

లేకపొయ్యేది ఎరుక ఎరుకనువిడవవలసినది. దానితో ప్రయోజనము లేదు. ఆయెరుక బహుచిత్రవిచిత్రములుగలది, అనేక రూపములు గలది. పామరత్వముగలది. పాపముదోచదు, పుణ్యముదోచదు. దానిమనసేమనసు దానిని నమ్మినవారు, ఎవరున్నూ బాగుపడలేదు. అది స్త్రీరూపమై పురుషులను జెరుపుచున్నది. పురుషరూపమై స్త్రీలను జెరుపుచున్నది. ఆ యెరుకను ఎవరుసన్మానించగూడదు. ఎరుకను విడువనివారిదే పాపము. అది విడిపోవుచునేయున్నది. గాని, దానినే విడువలేరు. దానిని ఎంతో గట్టి చేయుచున్నారు. ఎరుకకులము అరణ్యము. ఈ యరణ్యములో ప్రవేశించువారు ఎన్నటికిన్ని తేలరు. ఈ ఎరుక మన కోసరమైగలిగినది. బ్రతుకని బిడ్డ బారెడనుసామెతగాను ఎరుక అనేక రూపములు అనేకనామములు ఎరుకను వివరముగా దెలిసికొనజాలరు. ఎరుకే నరకము.

శిష్య॥ గీ॥ అయ్య ఎరుకసత్య మయ్యున్నదనుచును
పలుకుచుండగాను పరమువేరె
గలదటంచుమీరు గట్టిగా జెప్పేరు
మరుగుదెలుపవలయు గురువరేణ్య

గురు॥ గీ॥ ఎరుక సత్యమేను యెరిగినపిమ్మట
ఎరుకలేక మొదవు యెరుకగలుగ

Dr K Dayanandaswamy eBooks

గురువు—ఓయీ ! బట్టబయని యనుట ఎందుకనగా, సూచనకు అనుటయేగాని యెరుకపోయినపిమ్మట బయలు యెక్కడ గలదు. బయలని అనుకునేవారు యెవరుగలరు? యెరుకే బట్టబయలనును."ఈ యెరుక ఆబట్ట బయలు రెండు సమానమే. ఎంతమాత్రము బేధములేదు యెరుక వున్నంత వరకే పరమని యనవలసివచ్చెను."గాని యెరుకలేకపోతే పరమని ఎవరందురు? అంతా యెరుకతోనున్నది. యెరుక దేహమైయున్నది, యెరుక దేహమైయుంటె దేహము నశించునుగదా? దేహము నశించినపిమ్మట యెరుకలేదు గదాయని అందురేమొ. ఆమాటనిజమేగాని దేహము నశించలేదు. దేహము నసించకపోతే మరణమేమని యందురేమొ మరణము అనగా పాము కూసము విడిచినట్లుగా అరటిచెట్టు పొరలూడిపోయినట్లుగా వుల్లి పాయ పొట్టువూడినట్టుగాను శరీరము పోనేలేదు. ఈ శరీరము గురువుపదేశమువలనగాని పోనేరదు.

గురూపదేశము ఎటువంటిదనగా సింహము వంటిది. సింహమును ఏనుగ చూడగానే ఎటులనశించునో అటువలెనే ఈ దేహమునకు గురువుపదేశమే సింహము. ఎరుక యనే ఏనుగకు గురువుపదేశమనే సింహము స్వప్నమైతే ఏనుగ నశించును. గురువుపదేశమైనవారికి ఏ చింతలేదు, గురువుపదేశమైనవారికి బాకీదీరినట్టేగాని మరేమియు సందేహములేదు, రుణము దీరినవెనుక పత్రమును తలచించినట్లుగా తలచించిన పత్రము ఎవరిదగ్గర నున్న నేమి ? పత్రమున్నదని వ్రాసియిచ్చినవానికి భయములేదు. పత్రము వ్రాయించుకున్న వారికి ధనము రాగలదని ఆశ. కలలో శరీరమునకు మూలములేదు ఆలాగుననే ఈ శరీరమునకున్నూ మూలములేదు. ఈ శరీరమునకు తలిదండ్రులే మూలము. వారివారికి వారివారి తలిదండ్రులే మూలము. ఇందులో ఆలోచనయేమియు లేదు.

ఈ ఎరుకకన్నను దైవము లేదని యందురుగదా ? అది నిజమని అందురేమో ? అది ఎంత మాత్రము నిజముగాదు. ఎరుకను దైవమని యనకపోతేనేమి. యెరుక యెపుడులేదో ? అవుడె శరీరము లేదు. శరీర మెపుడులేదో యెరుకప్పుడేలేదు. యెరుకను డిచివి శరీరము వుండదు. శరీర

Dr.K.Dayanandaswamy eBooks

జేయునపుడు హీనస్వరముగలుగుచున్నది గదా ? అందువలన ఎరుకకు హానిగలదని దెలియవలయును. మృత్యుకాలమందు హీనస్వర మగుచున్నది జననమందు సంపూర్తిగా ఎరుకయుండదు. అందువలన ఎరుకకు క్షీణగతి గలదు. నిదురలో ఎరుక ప్రకాశించదు. అందువలన ఎరుకకు హానిగలదు. ఏవిధముగాజూచినను ఎరుకకు హానిగానేయున్నది. ఇటువంటియెరుకను నిత్యమనరాదు. ఎరుకను ఎఱ్ఱగుట గురుద్రోహము. ఎరుకపుట్టనేలేదు ఏమి లేని ఈ ఉత్తబట్టబయలందు జగత్తు గలుగనేలేదు.

ఈ పరమందు ఏలాగున ప్రపంచము కనుబడుచున్నదని యడిగిన యెడల కలలో అనేకములు గలుగుచున్నవి. అవియన్నియు కలలోనె నశించుచున్నవి గదా ! కలలోగనిన వస్తువులు ఎంతనిజమో, ఇవి అంతే నిజము. ఈ నిజమునకు ఎవరు మురియగలరు. బాలురు మురుతురు; బాలులకు వృద్ధులకు సంబంధములేదు. బాలురు బహుగావినోదింతురు. క్రమక్రమముగా ఆ బాలత్వము నశించవలెను. అపుడుగాని తెలియదు. పిల్లలు బొమ్మరిండ్లు గట్టుకొని వినోదముగా నాడుకొనుచుందురుగదా . వారికివారివిలాసమే బాగుగా నుండునుగాని మరియొకవిలాసము ఏలాగున దెలియును. అదివినియోగకారిగాదని యెవరైనను విఘాతపరచినయెడల వారలమీద ఎంతనో కోపమువచ్చును గదా ? ఆలాగుననే బాలురకు బాలుర కార్యములు హర్షములు. ఆబాలత్వమువదలగలదు. వదలక యుండుటయు గలదు. అందుకు మనము సంతోషించగూడదు. అదియుక్తముగాదు.

బట్టబయలును నమ్మితే బ్రతుకుగలదు. పరిపూర్ణమనగా ఈ కనుప డునదె పరిపూర్ణము! ఈ కనుపడేది పరముగాదని యందురేమొ. ఇది బట్ట బయలుగాకపోతేదీనిని మాత్రము నిషేధించబడు చున్నదా ? ఇది సృష్టికి పూర్వము ఉండలేదా ?

శిష్యుడు—ఉండును. ఉంటే !

గురువు—అప్పుడుదీని పేరు యేమనవచ్చును.

శిష్యుడు—ఏమనరాదు.

Dr K Dayanandaswamy eBooks

Dr K Dayanandaswamy eBooks



మును విడచి ఎరుకయుండదు. ఎరుకనువిడచి ప్రేతశరీర ముండలేదా ! యనిన ఈ శరీరము ఎంతజాగ్రతగానున్నదో అక్కడ యెరుక అంత లక్షణము గానే వుంటున్నది. గాని ఎరుకకు వేరే జాగ్రతలేదు.

శిష్యు—శరీరము లేక ఎముకలు గనబడుచుండును గదా ! ఎము కలందు ఎరుక గలదా లేదా ?

గురువు—యెరుక గలదు.

శిష్యుడు— ఎరుకగలిగితే ఏలమాట్లాడదు ? సుఖదుఃఖములు దాని కేల దెలియవు ?

గురువు– అయితే ఈలాగున అడిగితిరిగదా ! శరీరమంతట ఎరుక గలదా లేదా ?

శిష్యుడు—గలదు.

గురువు—గలిగితే గోళ్ళకు సుఖదుఃఖము ఎందుకు లేదు ? రోమ ములకు ఎందుకు లేదు ?

శిష్యుడు—ఎందుకులేదో మాకు దెలియదు ఇది ఆశ్చర్యమే, శరీర మందు కొంత ఎరుకగలది, కొంత లేనిది యని ఏలాగున జెప్పను? అంతట యెరుక గలదు. ఆయెరుక అంతటాగలిగితే రోమములకు, నఖములకు, దంతములకు యెరుకగలిగియూసుఖదుఃఖములు దోచవు. ఇందుకేమి సమా ధానమని మమ్మడిగితే మేము ఏలాగున చెప్పగలము. మేము చెప్పజాలము, ఈ ఆశ్చర్య మెటువంటిది. ఎందువలనలేదో ! అది వివరించి తెస్సగా దెలియజెప్పుమని ప్రార్థించెదము. మీరు చెప్పనియెడల ఎవరుజెప్పుదురు. ఎవరున్నూ జెప్పజాలరు, ఇది అంతయూ కాలయాపనమున్ను ఏమియు దెలియకపోవడమేగాని మనస్సు కుదిరేసంగతులుగావు. మనస్సుకుదరక ఎన్నివిధముల విచారించినను సార్థకము ఏమీలేదు.

గురువు—వినరోయీ, నఖారోమదంతములకు ఘాతమువలన సుఖ దుఃఖములు ఎందువల్లన గలుగవని యడిగితిరిగదా ! ఎక్కడెక్కడ రక్త

Dr K Dayanandaswamy eBooks



శుక్లంబులు గలుగునో అక్కడ గలుగునుగాని అవి లేనిచోట గలుగవు. అయితే రక్తశుక్లములే జీవమూయని అందురేమో ; అందున కలిసేయున్నవి. అదిలేక యుత్పత్తి ఎక్కడయున్నది. బిందువందు ఎరుకగలదాలేదా యని యడిగినయెడల బిందువందు ఎరుకలేకపోతే అదిఏలాగున వృద్ధియగును. గనుక బిందువందు యెరుకగలదు బిందు మూలమే జగత్తైయున్నది. ఆ బిందువే ఎరుకమరుపులై యున్నది. ఆబిందువే స్త్రీ పురుషులై యున్నారు.

శిష్యుడు—అయ్యా, ఎరుక బిందువు ఒకటేనా ? ఏమైన భేదము గలదా ?

గురువు—ఎరుకకు బిందువునకు ఎంతమాత్రము భేదములేదు. ఎరుకే గుణమాయెను. బిందువు రసమాయెను, రసమే బిందువాయెను. బిందువే రసమాయెను. గనుక ఈశంక చేయవలసినదిగాదు. ఎరుకను విడువలెను. ఎరుకకు మరుపుగలదు. గనుక ఎరుక నిత్యముగాదనుట.

ఈ ఉత్తబట్టబయలు యేమిలేదు. ఈ ఉత్తపరమునకు ఎరుకలేదు. మరుపులేదు. ఈ ఉత్తపరము మాయగాదు, ప్రకృతిగాదు, గుణములేదు. రూపములేదు, ఈ ఉత్తపరిపూర్ణమునందు పంచభూతములులేవు. బ్రహ్మగాదు శివుడుగాదు, విష్ణువుగాదు, వికారములేదు. ఏవరునమ్మినా ఈ పరమునే నమ్మవలెనుగాని, మరివకటిలేదు. ఈ పరమును నమ్మక ఏదినమ్మిననూ వ్యర్థముగాని జన్మసాఫల్యముగాదు. ఈ ఉత్తబట్టబయలు మహాశ్రేష్ఠమైనది, అతిరహస్యమైనది, జన్మనివారణమైనది. ఇందుకేమి సందేహములేదు, ఇదే నమ్మదగినది. బాగా శోధించదగినది. విచారించదగినది, విమర్శించదగినది, దది శిష్యులకు దెలుపదగినది ఇందు కేమిచింతలేదు.

మూలము లేని ఈ గుత్తెరిగే శరీరం చేసిన కార్యములు ఏదిన్ని నమ్మదగినదిగాదు. మూలము లేని ఈ గుత్తెరిగే శరీరమును నమ్మినవారికి ఉపదేశము చేయరాదు.మూలములేని ఈగుత్తెరిగే శరీరమైయున్న పతితులతో మాట్లాడనేరాదు, మూలము లేని ఈ గుత్తెరిగే శరీరమునకు మూలము మూలములేని ఈ గుత్తెరిగేశరీరమే, మూలములేని ఈ గుత్తెరిగేశరీరము

Dr K Dayanandaswamy eBooks



చేసినశాస్త్రములు దీనికేనిజము. మూలములేని ఈ గుర్రెరిగేశరీరము మునిగిపోవుచున్నది. గాని నీటిలో ఆకువలె తేలేదిగాదు. మూలములేని ఈ గుర్రెరిగేశరీరము భ్రాంతియనే ముసుకువకటి వేసికొనియున్నది. మూలము లేని ఈ గుర్రెరిగేశరీరము కప్పుకున్న ముసుకును తీసివేసినవారు గురువులు గాని ఇతరులుగారు. మూలములేని ఈ గుర్రెరిగేశరీరము భ్రాంతులను చిగురు కొమ్మ చాయలుగలిగి శిఖాతాలవాలాలుగా నుండి. ఈ అంతటితోను ఎపుడో మనుగుచున్నది. మూలములేని ఈ గుర్రెరిగే శరీరము జీవులకు బెల్లము పూసుకున్న వారికి ఈగలు ఏలాగున ముసురుకొనునో ఆలాగున ముసురుకొని యున్నది మూలములేనిఈగుర్రెరిగే శరీరమై యున్న భావజ్ఞులకు కాళ్లకువేసిన సంకిళ్ళవంటిది. మూలములేని ఈ గుర్రెరిగేశరీరము చేసిన శాస్త్రములు బొందలు. వాటిలో దగులుకొని బోర్లపడుదురు. మూల ములేని ఈ గుర్రెరిగేశరీరములకు మూలములేనిఈగుర్రెరిగే శరీరములే బండకొయ్యలు.

ఈఉత్తబట్టబయలును ఎవరెరుగుదురు. కేవలాత్మ ఈ ఉత్తపరము ముంజేతి కంకణమువలె నగుపడును. ఈకేవలాత్మ గజ్జలుకట్టుకొని ఆడేది గాదు ఈ ఉత్తబట్టబయలు ఏమిలేదని ఎరుగవలెను. ఈ ఉత్తబట్టబయలును గుర్రెరిగినయెడల ఈ ఉత్తబట్టబయలువలెనే మనసుకూడా ఉండును. ఈ ఉత్తపరమును దెలసినవారు పరిపూర్ణులే. ఈ పరిపూర్ణమును ఎంతవరకు నెరుగరో అంతవరకు నరకము తప్పదు. ఈ ఉత్తబట్టబయలును ఎరుక యెరుగ నేరదు. ఈ కేవలాత్మను ఎరుగుటయనగా ఎరుక లేక పోవుటయని అర్థము ఇది పరిపూర్ణమని అందరితో చెప్పగూడదు. ఈ రహస్యము అందరికి మనసునకు పట్టదు. మహాగూఢమైనది.

ఎరుకవుంటే ఏమి ఉన్నదో ఎరుకలేకపోతే ఏమియున్నదో ఉత్త బట్టబయలు ఏమిలేననేది ఏమిటిదో దేహమందు ఎరుకమరుపులు ఏలాగున గలిగెనో స్వభావమనగా ఏమియగుచున్నదో ఎరుకదేనివలన సంభవింప బడినదో తనువువలననాశమో నాశముగాదో ఎరుకనే నాశమననియెడల పునర్జన్మ దేనికో ఎరుకకే పునర్జన్మ యనుపక్షమందు ఎరుకవేరగునో ఎరు

Dr K Dayanandaswamy eBooks



కేవేరుగాదనిన యెడల శరీరముతో నాశమౌనా? శరీరము నాశముగా లేద నినయెడల మరణము దేనికో, అవస్థయే మరణమనిన యెడల మరల నీ దేహమేనా! పాము కూసమువిడిచి నట్టుగా ఈ శరీరమునకు మరణమనునది నొకఅవస్థ నిదురవంటిది. మూర్ఛవంటిది. నిదురలోను మూర్ఛలోను దేహ భిన్నము గాలేదుగదా? కాలేదు కాకపోతే మరణము దీనికి సమానమేలాగు? మరణములో మరల దేహమును మనముచూడముగదా? మరణమునకును మూర్ఛకు సమానమని ఏలాగునజెప్పను. అనగా కల, కల యనగా తన మట్టుకే కల, గాని ఇతరులకు కలగాదుగదా? తానేతప్ప ఎవరులేరు. తనకే ఈ జగత్తుదోచుచున్నది. జాగ్రతయంతయు దట్టమైనకల. స్వప్నము సామాన్యమైనకల, రెండే దృష్టాంతరములు ఏదేదియనగా కలవకటి, నిదురవకటి నిదురసత్యము కల అసత్యము. సర్వము కలవంటిదేగాని నిక్కముగాదు. సర్వార్థములు మనస్సంభవములని భాగవతమందును గలదు ఇదినిజము,

కలలక్షణము 'యేలాగనగా, ప్రాతఃకాలము, సాయంకాలము, మధ్యాహ్నములుగాను, ఆహార నిద్ర భయ మైథునములు గలిగినట్లుగాను, ఒక్కొకనాడు, తాను గుర్రమెక్కినట్లుగాను, అందల మెక్కినట్లుగాను, తగవులాడినట్లుగాను, తిట్టినట్లుగాను, కొట్టినట్లుగాను! కోడండ్లు గలిగినట్లు గాను, కొడుకుల గన్నట్లుగాను, కూతుళ్ళను గన్నట్లుగాను, వివాహములు చేసినట్లుగాను, అశుభములు జరిగినట్లుగాను, స్త్రీలు అయినట్లుగాను, పురుషులైనట్లుగాను, మాలలు వున్మట్లుగాను, మాదిగలు వున్నట్లుగాను, తురకలు వున్నట్లుగాను, దూదేకులు వున్నట్లుగాను, నానాజాతులు వున్నట్లుగాను, నానాపక్షులు వున్నట్లుగాను, నానామృగములు వున్నట్లుగాను,నానాపురుగులు వున్నట్లుగాను, నానాబాధలు గలిగినట్లుగాను, చచ్చినట్లుగా, బ్రతికినట్లుగా రుణమిచ్చినట్లుగా రుణమడిగినట్లుగా, దొంగలించినట్లుగా, రంకులు జేసినట్లుగా, రాలగాయతనము చేసినట్లుగా, యెన్నెన్నో విధములుగ దోచు చున్నది గానిమరివకవిధముగా దోచదు. కలలను యెల్లప్పుడు యెడతెగక గనుచున్నాము గాని నొకప్పుడైనా తెరిపి లేదు. యెపుడోనొకఘడియ,

Dr K Dayanandaswamy eBooks



నిదరటోదుమేమోగాని, యెల్లప్పుడు యీకలలే ఇదియేమి ఆశ్చర్యమో, యీకలలు యేలాగు నపోవునో, కన్నులుమూసుకొన్న కలలే, కనులు దెరచినా కలలే, పడుకొన్నను కలలే, నిలచున్నను కలలే, మెలకువ గలిగితేనరి, లేనియెడల అన్నియు కలలే. ఈకలలు యేలాగున పోవును ? ఈకలలు రాకుండ యేలాగునచేయను. ఇటువంటికలలు యేల దోచవలెనని యెవరినైనా అడిగితినా, కలలు అబద్ధము, దానిపేరే కల, కలలన్ని అబద్ధమేపొమ్మని యందురు వారు ఆలాగున యనినను, ఆకలలు పోనేపోవు, ఆకలలను నరుకుదామని చూస్తానుగాని, నా కేమిస్వాధీనము కాదు. నాకలలు యితరులకు గోచరముగావు. ఇదియెందువల్లనో, దీనికేమి యుపాయమో, దీనినేలాగున సాధింతును ? దీనిఫలమేలాగు ? దీనికినాశన మేలాగు చెప్పండి. చూడబడువస్తువులలో కలగానిది యేదిగలదు? కలగానిది వకటివున్నదా! అంతాకలే. వినబడుపలుకులలో కలగాని దేదిగలదు.

చెప్పుచున్న మాటలలో, కలగానిదేదిగలదు. ఈ చెప్పుచున్న మాటలెన్నిగలవో, అన్నియు కలలే, చదువులలో యేమైన కలగాని దొకటిగలదా? మోయజాలని శాస్త్రములన్నియు కలలు. సంగీతసాహిత్యములలో, నేమైన కలగానిదిగలదా ? వ్యవహారముల యందు గూడా కలగానిదొకటి గలదా ? సర్వప్రపంచమంతయు, కలగానిదిలేదుగదా. సర్వము కలలే, అన్నియు అబద్దాలే. అన్నియు అసత్యములే. ఇందుకుసందేహము లేదు. సంశయము లేదు.

Dr K Dayanandaswamy eBooks

# కల యెరుకల కళ్యాణము

కలరాజు, నవద్వారకవచమును, ధరించుకొని, హస్తములను బాణములను తీసుకొని, రెండుకాళ్ళ గుఱ్ఱమునెక్కి, ఆశయనే అరణ్యావాసమునకు వేటాడవెళ్లెను. వేటాడుచుండగా, యెరుకయనే చిన్నది కనుబడగా, మూర్ఛాక్రాంతుడాయెను ఆయెరుకస్త్రీ, నవద్వారకవచముగల కలరాజును జూచి ఆశ్చర్యమును బొంది మూర్ఛాక్రాంతురాలాయెను. కలరాజునకు మూర్ఛదెలిసెను. తరువాత యెరుకస్త్రీకిని మూర్ఛదెలిసెను. వారిద్దరికి సంవాదము జరిగెను ఆసంవాదము బహు ఆనందకరము.ఆయానందకర సంవాదమును వినువారలకును ఆనందమే, అది కనువారలకును ఆనందమే. ఆయానందము సామాన్యమైందిగాదు, ఆయానందమునకు పాత్రులుగావలెను. అపాత్రులకు దెలియదు. ఆయానందము అపారవార్ధిని పొందించును. అందున మునుగుదురు.

రాజు—ఎరుకా, నీయూరుపేరేమి ?

ఎరుక—ఎరుకగు యీకల దేహమే నా ఊరు.

రాజు—నీకు తల్లిదండ్రులు గలరటె ?

ఎరుక—కలరాజా ! లేరోయీ నాతలిదండ్రులు.

రాజు—తలిదండ్రులు లేకనే పుట్టినావా ?

ఎరుక—రాజా ! నీతలిదండ్రు లెవ్వరో చెప్పుమా !

—♦ పాట సంవాదము ♦—

పాట— నాజోలినీకును యెందుకే, ఓసి నాజోలినీకును యెందుకే ?

ఎరుక—ఓరి నాజోలినీకేల, చెప్పుమా, ఓరి నాజోలినీకేల చెప్పుమా,

రాజు—నినుజూచి నేమోహపడితినే, ఓసి నినుజూచి నేమోహపడితినే ?

Dr K Dayanandaswamy eBooks



ఎరుక—నను జూచి మోహించ నాశమే, ఓరి, నను జూచి మోహించ నాశమే

రాజు—ఎందుకే నీకింత కోపమూ, ఓసి, యెందుకే నీకింత తాపము ?

ఎరుక—ఓరి, పరభామ నంటుటా గూడునా, ఓరి, పరభామ నంటుటా గూడునా ?

రాజు—పరభామనే గోరవలయునే, ఓసి, పరభామనే గోరవలయునే.

ఈలాగున ఒకరికొకరు వివాదపడుచు తెలిసికొని కలిసికొనిరి. వారిరువురును వివాహము చేసికొనిరి. తరువాత భార్యనువిడచి భర్తయు, భర్తనుపిడిచి భార్యయు నుండలేదు. ఆలాగున కొంతకాలమునటించి సంతతిని వడసి సౌఖ్యపడుచున్న వారలైయుండి, తదనంతరము నామరూపములులేక నశించిరి. కనుక క్రియాపర్యవసాన మేమనగా అదిబాగా పరిశోధించవలెను. దానిని నమ్మవలయును. కాని యితరము ఏదినమ్మినా ప్రయోజనములేదు. ఫలములేదు. సుఖములేదు. అందుకు మూడే వాక్యములు. ఏమనగా కలదో చినశరీరము ఏలాగో ఆలాగే, మూలములేని ఈ గురుతెరిగే శరీరము ఏమిలేదు, ఈ ఉత్త బట్టబయలు ఏమిలేదు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

గద్య. ఇతి శ్రీ శివరామదీక్షిత
ప్రభావే వేదాంత విచారణే
సమాధినిరసన ప్రకరణ

షష్ఠమోధ్యాయ
స్స మా ప్తః

శ్రీ శివరామదీక్షిత ప్రభుమహారాజకీ జై

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః

శ్రీ మద్బ్రహ్మాద్వాశిష్టమను

# శ్రీ శివరామ దీక్షితీయము

## చలాచల వాక్యములు

ద్వితీయ భాగము

(సప్త ప్రకరణములు)

గ్రంథ ముద్రణకర్త

శ్రీదాసానంద ఈపూరు శేషపాణి

1988

— ఇతి శ్రీమద్రామడుగు శ్రీ శివరామదీక్షితప్రణీతము —

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీసద్గురుభ్యోనమః

# శ్రీశివరామదీక్షితీయ మను బృహద్వాసిష్ఠము

(అచలబోధ సిద్ధాంతము)

# చలాచల వాక్యములు

శ్లో॥ వందే గురుపదద్వంద్వం వాఙ్మనోతీతగోచరం శ్వేతరక్త ప్రభాభిన్నం శివశక్త్యాత్మకంపరం ॥ శ్రీసాందీప కృష్ణపరబ్రహ్మణే నమః ॥ శ్రీవేమనసద్గురవే నమః ॥ శ్రీధరస్వామి, శివరామదీక్షిత, అప్పబ్రహ్మ, పరశురామ, సీతారామ, భాగవతకృష్ణ, ఫీల్ఖానలక్ష్మణ, సచ్చిదానంద వేంకటేశ్వర, స్వగురు, పరమగురు, పరమేష్ఠిగురు, సద్గురు, అతీతగురు, అచలగురు, పరిపూర్ణగురు, పరబ్రహ్మణేనమః ॥

## కేవలాత్మ – అచలనామములు

1 కేవలాత్మ 2 అచలం 3 పరిపూర్ణం 4 పరాపరం 5 ప్రభువు 6 సభూమ 7 కుంఠితముగాని వైకుంఠము 8 అస్తి 9 కల్పనారహితమైన కైలాసము 10 వేదాంతము 11 అతీతం 12 వికారరహితోయీశ్వరః 13 శ్రోత్రరహితం 14 త్రిపుటిరహితం 15 కూటస్థరహితం 16 సచ్చిదానందరహితం 17 వాచాతీతం 18 మనోతీతం 19 భావాతీతం 20 నిజం 21 బట్టబయలు 22 తానుతాను 23 ఉపాధిరహితం 24 ద్వయ

Dr K Dayanandaswamy eBooks



దోషరహితం 25 తానులేని తాను యేలాగో అలాగే పుట్టని చావనిది 26 తడిలేని తీర్థం 27 పొడిలేని ప్రసాదం 28 అరగని ఆధారం 29 యతో వాచో నివర్తంతే అప్రాప్యమనసాసహ 30 అవాఙ్మానసగోచరం 31 యెన్ని చేసినా తాను పుచ్చుకోదు 32 తనకు పుట్టుకలేదు చావులేదు 33 ఊరులేదు 34 పేరులేదు 35 దృక్కుదృశ్యరహితం 36 శిఖికర్పూరవత్ 37 నామరూపరహితం 38 నిర్ణయరహితం 39 ద్వైతాద్వైతరహితం 40 విశిష్టాద్వైతరహితం 41 ద్వంద్వాతీతం 42 ప్రకాశవిమర్శరహితం 43 ఒకటిలేనిది ఒకటినిజం 44 నేను యేమీలేదు 45 నీవు యేమీలేదు 46 యోవై భూమా 47 లేని.అంతా అంతాతానే తానేఅంతా 48 విలక్షణం 49 నిశ్శబ్దం 50 నిరాలంబం;

51 లోకాతీతం 52 శుద్ధం 53 అఖండైశ్వర్యము 54 గురుశిష్య రహితం 55 గురుస్వరూపం 56 బోధాస్ఫురణ భావేయధాస్థితి తదేవహి 57 అనుకోనిది 58 అబేదము 59 వేడ్కలేనిది 60 చదువుకోనిది 61 మరచిపోనిది 62 నిర్మలాత్మ 63 అదియెషువంటిదో అషువంటిదే నిరా మయం 64 నిర్గుణం 65 నిరవధి 66 నిరంధ్రం 67 నిత్యం 68 నిరా కారం 69 నిరంజనం 70 నిర్వికారం 71 నిరాభాసం 72 నిరువద్రవం 73 నిష్కళంకం 74 నిరపేక్షకత్వం 75 నిష్ప్రపంచం 76 నిర్ద్వంద్వం 77 నిరుపమం 78 నిర్హేతుకం 79 నివృత్తిత్వం 80 వృత్తిశూన్యం 81 అవాచ్యం 82 అప్రమేయం 83 ఆదిమధ్యాంతశ్శూన్యం 84 అవికారం 85 విద్యావిద్యరహితం 86 అనంతం 87 అగోచరం 88 అఖండం 89 అప్రతర్క్యం 90 అచేతనం 91 అసామరస్యం 92 సర్వసంపూర్ణత్వం 93 సర్వనియామకత్వం 94 సర్వద్వంద్వరహితం 95 సర్వపరిణామ కత్వం 96 సభూమకత్వం 97 సంపూర్ణత్వం 98 సర్వాతీతం 99 జ్ఞాన కర్మరహితం 100 మాయాతీతం.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే, వేదాంతవిచారణే, కేవలాత్మ, అచ లనామావళి (పేర్లు) ప్రధమ ప్రకరణం సంపూర్ణం.

—o—

Dr K.Dayanandaswamy eBooks


# మాయ - చలనామములు

1 మాయ 2 ఎరుక 3 సచ్చిదానందం 4 ఆత్మ 5 అనాత్మ 6 ఈశ్వరుడు 7 జీవుడు 8 నాదము, బిందువు, కళ 9 అహంకారం 10 తెలివి 11 జ్ఞానం 12 మనస్సు 13 చలనం 14 బుద్ధి 15 చిత్తం 16 ప్రకృతి 17 పురుషుడు 18 చైతన్యం 19 చిత్తు 20 భావము 21 అభావం 22 త్రిపుటి 23 జ్యోతి 24 త్రిగుణం 25 కూటస్థుడు 26 చిదగ్ని 27 సకలచింతలుగలది 28 జ్ఞప్తి 29 క్షరం 30 అక్షరం 31 క్షేత్రం 32 క్షేత్రజ్ఞుడు 33 అవిద్య 34 విద్య 35 బ్రహ్మ 36 విష్ణువు 37 యింద్రజాలం 38 మహేంద్రజాలం 39 కల్పితకల్పవల్లి 40 ఆభాసనత్తు 41 అసత్తు 42 అహం 43 అనుకునేది 44 తెలిసింది 45 ఆశ 46 భ్రమ 47 భ్రాంతి 48 సత్తు 49 మహిమ 50 దృక్కు.

51 దృశ్యం 52 జాగ్రత 53 స్వప్నం 54 సుషుప్తి 55 మహేశ్వరుడు 56 స్వరూపం 57 దాసత్వం 58 బ్రహ్మత్వం 59 ప్రకాశం 60 నేను 61 శరీరం 62 నారాయణుడు 63 జీవం 64 పరబ్రహ్మస్వరూపం 65 పరలింగం 66 అన్నమయకోశం 67 ప్రాణమయకోశం 68 మనోమయకోశం 69 విజ్ఞానమయకోశం 70 ఆనందమయకోశం 71 నీవారశూకం 72 కనుపాప 73 కారణం 74 దృష్టి 75 హంస 76 బ్రహ్మరంధ్రం 77 సూదిరంధ్రం 78 బీజం 79 ఇంద్రియం 80 ఖండం 81 అఖండం 82 చిలుక 83 ముక్తికాంత 84 గారడి 85 మోడి 86 త్రినేత్రం 87 మూడు కన్నులు గలవాడు 88 నిర్ణయం 89 గుర్తెరిగేది 90 కంటిలో నలుసు 91 వ్యాపకముగలది 92 వినేది 93 విననిది 94 అడిగేది 95 అడగనిది 96 చెప్పేది 97 చెప్పనిది 98 కాంతి 99 విగ్రహం 100 బొమ్మ.

101 ప్రతిమ 102 విశ్వం 103 జగత్తు 104 ప్రపంచం 105 సర్వం 106 ద్వయం 107 అద్వయం 108 వికారం 109 ప్రజ్ఞానం

Dr K Dayanandaswamy eBooks



బ్రహ్మ 110 అహంబ్రహ్మాస్మి 111 తత్త్వమసి 112 అయమాత్మా బ్రహ్మ 113 ఓమిత్యేకాక్షరం బ్రహ్మ 114 బ్రహ్మైవాహమస్మి 115 సచ్చిదానంద బ్రహ్మ 116 పంచసంస్కారం 117 దేవతాభ్రాంతి 118 సాక్షి 119 సర్వసాక్షి 120 నివర్తకం 121 వర్తకం 122 భావం 123 అభావం 124 స్వభావం 125 కబిళము 126 ఇరవైఅయిదోది 127 పరమాత్మ 128 అంతరాత్మ 129 మూలమాయ 130 అక్షరబ్రహ్మం 131 అవ్యాకృతం 132 పరాశక్తి 133 ఆదిశక్తి 134 జ్ఞానశక్తి 135 ఇచ్ఛాశక్తి 136 క్రియాశక్తి 137 క్రియ 138 సంకల్పం 139 వికల్పం 140 వాసనాత్రయం 141 ఉపాధి 142 స్వరూపాంతరం 143 మహత్తు 144 అసుకొయ్య 145 తెగిన గాలిపడిగె 146 మొగడులేని ముత్తైదువతనం 147 కాలేబొగ్గు 1 8 తోసేకట్టె వంటిది 149 ఈషణత్రయం 150 బ్రహ్మ రాక్షసి ;

151 రాక్షసి 152 పిశాచము 153 దేవత 154 దేవుడు 155 ద్వైతం 156 అద్వైతం 157 విశిష్టాద్వైతం 158 లింగత్రయం 158 త్రిగుణాత్మకం 160 ఆగంతుకం 161 అవాంతరపిశాచం 162 గుర్తెరిగేసాక్షి 163 లోకం 164 సకలమహిమలుగలది 165 మరిమాయలాడి 166 క్షణేక్షణేలేనిది 167 గాలివంటిది 168 అగ్నిహోత్రంవంటిది 169 తిరుగోలవంటిది 170 పంచవర్ణములుగలది 171 చక్కెరబొమ్మ 172 శిలాప్రతిమ 173 ఇడ 174 పింగళ 175 సుషుమ్న 176 తారకం 177 అణోరణీయ్యం 178 వింతఅనుకునేది 179 భేదము 180 అష్టదళము 181 సహస్రారం 182 కమలములు 183 అకారం 184 ఉకారం 185 మకారం 186 ఓంకారము 187 రాలినఆకువంటిది 188 చంచలం 189 అబద్ధములో నిబద్ధిగా తోచేది ప్రపంచం 190 గాఢనిద్ర 191 దీర్ఘనిద్ర 192 మూలంలేనిది 193 ఉత్తది 194 అదరువు లేనిది 195 అవాంతరం 196 లేనిప్రపంచం యెట్లాతోచును 197 యింద్రజాలమువంటిది 198 స్వప్నవత్ 199 రజ్జుసర్ప భ్రాంతివంటిది 200 మరుమరీచికవతు ;

Dr K Dayanandaswamy eBooks



201 వంధ్యాపుత్రవత్తు 202 ఖపుష్పవత్తు 203 శశవిషాణవత్తు 204 వంధ్యవత్తు 205 శూన్యవత్తు 206 మాయావత్తు 207 ఆకాశమందు గంధర్వనగరమున్నట్టు 208 ఆకాశం నల్లగావున్నట్టు 209 పాషాణాగ్ని వత్తు 210 వారికాష్టవత్తు 211 శిరచ్ఛేదవత్తు 212 నెల్రకిందట చనిపోయిన పురుషుడు తిరిగివచ్చి మాట్లాడినా డన్నమాట సత్యమైతే జగత్తు సత్యమనవచ్చును 213 ఆవుయొక్క చంటివల్లనుండి పితికినపాలు మళ్ళా పోస్తే చంటిలోపలికి పోయినవని అన్నమాట సత్యమైతే జగత్తు సత్యమని అనవచ్చును 214 మంటలుమండుచున్న అగ్నిగుండమందు తామరదుంపపుట్టి అనేక తీగెలుసాగి పత్రములు పుష్పములతోటి వృద్ధిపొందినదన్నమాట సత్యమైతే జగత్తు సత్యమన వచ్చును 215 శరీరంలేనివారియొక్క లేని మనస్సు శుద్ధజ్ఞానులకు తెలుస్తూవున్నదన్న మాట సత్యమైతేజగత్తు సత్యమనవచ్చును" 216 గోపురప్రతిమ ఉన్నట్టు ఉన్నది 217 మేడిపండువత్తు 218 సూక్ష్మవత్తు 219 గోపుర ప్రతిమగోపురాన్ని మోసుకున్నట్టు 220 కుక్కుట క్షీరవత్తు 221 ఔదుంబరపుష్పవత్తు 222 జంతు జలపుష్పవత్తు 223 యజ్ఞాంగ పుష్పవత్తు 224 హేమవత్తు 225 ఏటిఆవల గుమ్మడికాయలంతేసి మిరియాలు పండినవి అన్నట్టు 226 ఉదర రోగవత్తు.

ఇతి శ్రీ శివరామదీక్షితప్రభావే వేదాంతవిచారణేమాయా, చలనామావళి (పేర్లు) ద్వితీయ ప్రకరణం సంపూర్ణము.

శ్రీ సద్గురుభ్యోనమః

పరిపూర్ణలక్షణం శ్రేయాంసి బహువిఘ్నాని

# అచలవాక్యములు

లేదంటే అంతటావున్నది ; ఉన్నదంటె కానరానిది ; ఆకాశంవటింది

1 పుట్టని చావనిది 2 మొదలు కొనలేనిది 3 ఒక్కటైనా మహత్తులేనిది 4 సార్వకాలం ఒక్కతీరుగావున్నది 5 బదులులేనిది 6 స్వజాతీయ్య

Dr K Dayanandaswamy eBooks



విజాతీయస్వగత భేదాలు లేనిది 7 శరీరం లేనిది 8 చలించనిది 9 యే జోలి యెరుగనిది 10 జ్ఞానకర్మాలులేనిది 11 నామరూపాలులేనిది. 12 సకలదేశాలయందు సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందువున్నది 13 ఉత్పత్తిస్థితిలయాలు లేనిది 14 తనకుతానే స్వతఃసిద్ధమైవున్నది. జ్ఞానాజ్ఞానాన్యధాజ్ఞాన విపరీత జ్ఞానములుగానిది. పంచభూతా హంకారమయమైన జడాజడాత్మక ప్రపంచాన్ని యెరుగనిది 15 శరీరాకారం గానిది 16 మూలంలేని యీగు రైరిగే శరీరం రాకమునుపు ఉన్నప్పుడు యేమీలేదు అని అన్నప్పుడు చచ్చినా ఒక్కతీరుగా వున్నది 17 శూన్యంగానిది 18 ఒక్కటైనా క్రియలేనిదీ 19 అసాధ్యమైనది 20 సంశయంలేనిది 21 దృఢంలేనిది 22 క్రియాశూన్యమైనది 23 భోంచెయ్యనిది 24 ఒక్కటైనా భ్రాంతిలేనిది 25 మూలంలేని యీగు రైరిగే శరీరంతోటి యేమాత్రం సంబంధము లేనిది 26 నీళ్ళల్లో పరుపుబండవున్నట్టు వున్నది 27 శరీరం ఉన్నా శరీరాన్ని ముట్టనిది 28 అచలమనే ప్రసిద్ధిచేత ఉన్నది 29 శాశ్వతమయింది 30 లోపట బైట అనేమర్యాదలేక సమస్తమైన వస్తువుల యందు చలించక దేనిని స్పృశించక వున్నది 31 ఒక్కదానిని అయినా ముట్టుకోనిది 32 సంభాషణ చెయ్యనిది 33 ఒక్కటైనా వికారంలేనిది 34 మూలంలేని గు రైరిగే శరీరం తనలో వున్నప్పటికి తాను దానికి అధిష్ఠానంకానిది 35 సూర్యుడుచంద్రుడు అవనివహ్ని శరీరం అద్రి అవనీజము అంగనా పురుషుడు ఉన్నారోలేరోఅని అనుమానం లేనట్టు ఉన్నదో లేదో అనే అనుమానం లేకుండాఉన్నది 36 అవ్వి అన్నీ అనిత్యాలు సవికారాలు యిది నిత్యం అవికారి 37 సర్వగతమైనది 38 స్థాణువైనది 39 అచలమైనది 40 సనాతనమైనది 41 సచ్చిదానందంకానిది 42 దేనిని చూడనిది 43 విననిది 44 అడుగనిది 45 చదువుకోనిది 46 మరిచిపోనిది 47 ఒక్కటైనా వికారం లేనిది 48 వ్యవహారం లేనిది 49 చెప్పనిది 50 వస్తురూపం కానిది ;

51 మూలంలేని యీగు రైరిగే శరీరానకుమూలంగానిది 52 "గురు స్వరూపమైనది" 53 శరీరం ఉన్నప్పుడు శరీరంనవ్వితే నవ్వనిది శరీరం యేడిస్తేయేడ్వనిది శరీరం తింటేతిననిది శరీరంతాగితే తాగనిది శరీరం

Dr K Dayanandaswamy eBooks


నడిస్తేనడవనిది శరీరం మాట్లాడితే మాట్లాడనిది 54 కర్తగానిది 55 కారయితగానిది 56 "అచ్ఛేద్యమైనది 56 అదాహ్యమైనది 58 అక్లేద్యమైనది 59 అశోష్యమైనది" 60 ఎందరు లేదు లేదన్నా ఉన్నది 61 శరీరాలలో చొరనిది వెళ్ళిపోనిది 62 తలకాయ కాళ్ళులేనిది 63 సాధన సాధ్య పరామర్శ రహితమైనది 64 రాకడపోకడ ఉనికి యేమి లేకపోవుట లేనిది 65 జగత్తు ఉన్నది లేదు అనియెరుగనిది 66 సర్వవ్యాపకమైనది 67 కుంఠితంగాని వైకుంఠమనే సౌజ్ఞగలది 68 శరీరానకు గల వికారాలు తనకులేనిది 69 సుఖదుఃఖాలులేనిది 70 స్వతంత్ర పరతంత్రాలు లేనిది 71 దొరగానిది 72 దొంగగానిది 73 భ్రాంతిలేనిది 74 వృద్ధిబొందనిది 75 బక్కపడనిది 76 శరీరాన్నిపట్టనిది విడువనిది 77 ఇచ్ఛలేనిది 78 చలించనిది 79 "యిరవైఅయిదు తత్వాలకుఆవలిది" 80 క్షేత్రజ్ఞాఖ్య జీవోపాధిలేనిది 81 తత్వాతీతమైనది 82 ద్వైతాద్వైతరహిత పరమతత్వమైనది 83 జ్ఞానకర్మాలయందు భ్రాంతిలేనిది 84 యెవ్వరిమీద అపేక్ష లేనిది 85 మహాద్వైతమైనది 86 మూలంలేని యీ గుర్తెరిగేశరీరం రాక మునుపు ఉన్నప్పుడు లేకపోయినప్పుడు అనేటి సార్వకాలంఉండేది 87 చూడబోతే లేదు, యెంతదూరం పోయినా యెడతెగక అంతటదట్టంగా యెక్కువతక్కువలు లేక మనముపోకమునుపే ముందర ముందర స్వతస్సిద్ధమైఉన్నది 88 కదలనిది 89 మెదలనిది 90 యెరుకలేనిది 91 కలలో శరీరాలు, యీ శరీరాలుయెన్ని తిప్పలుబడినా యేమి అననిది 92 గుర్తెరిగే చైతన్యం అనేజ్ఞానమున్ను అనేకచిత్రవిచిత్రములైన కర్మాలున్ను లేనిది 93 ప్రపంచం తనలోఉన్నా ప్రపంచముతో సంబంధములేనిది 94 "తానేతానైయున్నది 95 తాను పుట్టనిది 96 ఒకదాన్ని పుట్టించనిది 97" సార్వకాలం యేకప్రకారంగా నున్నది 98 బంధమోక్షశూన్యమైనది 99 జ్ఞానకర్మ సాధనద్వయముయొక్క అపేక్షలేనిది 100 జ్ఞానకర్మాలచేత సాధ్యముకానిది;

101 భేదాభేద రహితమైనది 102 జ్ఞాన భక్తి వైరాగ్య శూన్యమైనది 103 తన సంబంధంగాని శరీరాలుగానిది 104 ఉదక ప్రానంచెయ్యనిది

Dr K Dayanandaswamy eBooks



105 సుఖ దుఃఖాలయొక్క గంధమాత్రమైనా లేనిది 106 లింగత్రయంగా నిది 107 ఇచ్ఛలేనిది 108 వాదించనిది 109 తత్వంవంటిదికానిది 110 క్షేత్రక్షేత్రజ్ఞరూపమైన లక్ష్యలక్షణరహితమైనది 111 దేహిదేహాలు గానిది 112 విషయీ విషయాలుగానిది 113 దృగ్దృశ్యాలుగానిది 114 జీవేశ్వరులు గానిది 115 ఆత్మబ్రహ్మాలుగానిది 116 ఏమీ అనుకోనిది 117 యెన్నటికీ చలనంలేనిది 118 రతికర్మలేనిది 119 విష్ణు వనే వ్యాపకమైనది 120 గుణాలులేనిది 121 వికారాలు లేనిది 122 క్షరాక్షరవిలక్షణమైన ఉత్తమ పురుషుడైనది 123 స్త్రీపున్నపుంసకాలు గానిది 124 కొట్టనిది 125 కొట్ట బడనిది 126 యేమి అడిగినా చెప్పనిది 127 తానువున్నానని యెరుగనిది 128 శరీరాలు లేవనియెరుగనిది 129 మహా గుహ్యమైనది 130 పరమ గుహ్యమైనది 131 మహా రహస్యమైనది 132 యితరలోకాంతరస్మరణ లేనిది. జీవన్ముక్తి విదేహముక్తి నిత్యముక్తి లేనిది 133 ఇంతా అంతా అని ప్రమాణం లేనిది 134 సమస్తమైన వస్తువులకు స్థానమైనది 135 యితర స్మరణలేనిది 136 భగవానులుగానిది 137 సత్యమని గ్రహించనిది 138 అసత్యమని విడువనిది 139 నిశ్చయ సంశయాలులేనిది 140 ఆత్మానాత్మల వ్యవహారం లేనిది 141 వేదశాస్త్రాలయొక్క నిర్ణయం చెయ్యనిది 142 గురుసూచనలేనివారికి కనుక్కోరానిది 143 గురుసూచన అయినవారికి గురుశిష్య ప్రపంచములులేక తానేవున్నది 144 క్షేత్రక్షేత్రజ్ఞ రహితమైనది 145 క్షరాక్షరోపాధి ద్వయదోషరహితమైనది 146 పరాపరద్వయ దోష రహితమైనది 147 జీవేశ్వర ద్వయ దోషరహితమైనది 148 ఆత్మానాత్మ ద్వయదోష రహితమైనది 149 కదాచిత్ నజాయతే అని వున్నది 150 ఆత్మబ్రహ్మో పాధిద్వయ దోషరహితమైనది;

151 సదసద్రూపద్వయ దోషరహితమైనది 152 జ్ఞానాజ్ఞానద్వయ దోషరహితమైనది 153 విద్యావిద్యద్వయ దోషరహితమైనది 154 దృగ్దృశ్యద్వయ దోషరహితమైనది 155 ప్రకృతిపురుషద్వయ దోషరహితమైనది 156 విషయీవిషయద్వయ దోషరహితమైనది 157 సాక్ష్యసాక్షిద్వయ దోష రహితమైనది158 శివశక్తిద్వయ దోషరహితమైనది 159 దేహిదేహద్వయ

Dr K Dayanandaswamy eBooks



దోషరహితమైనవి 160 క్షేత్ర క్షేత్రజ్ఞో - ర్దిద్వయ దోషరహితమైనది 161 తిననిది 162 లిప్తము గానిది * కారణపంచకము గానిది * మరణ సుషుప్తి మూర్ఛా సమాధి తూష్ణీభూతావస్థల యందు గుర్తెరిగే శరీరము లేకవున్నది 163 ఆత్మ బ్రహ్మ అని గుర్తెరిగే చైతన్యమును యెరుగనిది 164 స్థూల సూక్ష్మ, కారణ, మహాకారణములనే దేహచతుష్టయమున్ను, జాగ్రత్స్వప్న, సుషుప్తి, తురీయములనే,నాలుగవస్థలున్ను విశ్వ, తైజస, ప్రాజ్ఞ ప్రత్యగాత్మ లనే నలుగు రభిమానులున్ను కలసిన యీ పన్నెండు లేనిది 165 పంచ ప్రాణములు, దశేంద్రియములు, అంతఃకరణరూపమైన జ్ఞానమున్ను కలసిన షోడశవికారములు లేనిది 166 నేను రాకమునుపే వున్నదిగాని, నాకు తెలుసుకో రానిది 167 యీశరీరమందే శరీరం లేకవున్నది 168 అత్యంత నిర్మలమైనది 169 అత్యంతస్వచ్ఛమైనది. కృష్ణశంకరులనే హరిహరులకు మెప్పైనది 170 చూడనిది 171 యిదే క్షరాక్షరాభ్యాం విలక్షణః అయినది 172 యస్మాత్క్షరమతీతోహ మక్షరాదపిచోత్తమః అని వున్నది 173 షడ్వింశః పురుషోత్తమః అనివున్నది 174 దీనికిక్షేత్రములేదు గనుక క్షేత్రజ్ఞుడులేడు 175 యిదిచేసేది చేయించేదికాదు 176 నవద్వారపురే దేహేనైవ కుర్వన్నకారయేత్ అనివున్నది177వున్నదనే నిర్ణయంలేదనే నిర్ణయంలేనిది 178 యీనామరూపాలు లేనిదానికి ఆత్మ అని, బ్రహ్మ అని, జ్ఞప్తిఅని పేర్లు కల్లగురువులు పెట్టినారు 179 ఇదిపుట్టదు పుట్టించదు సార్వకాలం ఒక్క తీరుగా వున్నది. ఉండి చెయ్యదు చేయించదు 180 యిది జ్ఞానాతీతం 181 నిర్ణయానికిరానిది 182 నిర్ణయం చెయ్యనిది 183 వత్తిలేని దీపమువంటిది 184 నిరుపాధికము 185 సుషుప్తివంటిది 186 త్రివిధాహంకారరహిత మైనది 187 జ్ఞానాజ్ఞానములు రెండుగానిది 188 నేననే మూలమాయ, నేననే అంతఃకరణ లేనిది 189 మనోబుద్ధి చిత్తాహంకారములు లేనిది 190 అహం స్ఫురణ అనే పరాశక్తి లేనిది 191 సచ్చిదానంద రూపమైన సర్వసాక్షిణి అనేమాయ లేనిది 192 రాకడపోకడ గల అహంస్ఫురణను తగలక, రాకడ పోకడ లేక వున్నది 193 నేనువున్నాను నేనులేను అనేజ్ఞప్తిలేక వున్నది 194 ఉన్నదనబోతేయెరుక యెరుగదు, లేదనబోతే యెరుకలేదు 195ఇదే

Dr K Dayanandaswamy eBooks



వ్యాప్యవ్యాపకాతీతం, జగద్వ్యాపకం జగత్తుతోటేపోవును 196 విద్యావిద్య లకు మూలంకానిది 197 అక్షర పరబ్రహ్మముకంటె వేరైనది 198 అహం బ్రహ్మము అనే అను భవములేనిది 199 యిది అనుభవములేని అనుభవం 200 కార్యము కాదు కారణముకాదు;

201 సర్వాన్ని గుర్తెరుగనిది 202 ప్రకృతి పురుషరహితమైనది 203 సంకోచవికాసములు లేనిది 204 సగుణనిర్గుణములు కానిది 205 బ్రహ్మభ్రాంతి జగద్భ్రాంతి లేనిది 206 యీగుర్తెరిగే చైతన్యము పుస్తకము నుపే, స్వతస్సిద్ధమై చలించక పరిపూర్ణముగా వున్నది 207 యీగుర్తెరిగే మాయోపాధిలేని శుద్ధము 208 ప్రకాశములేనిప్రకాశము 209 ప్రవృత్తి నివృత్తులకు మూలముకానిది 210 ఒక్కటి అనేది రెండు అనేది లేకవున్నది.

ఈ బోధ దక్షిణామూర్తివారి బోధ వంటిది.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రణీతే, వేదాంత విచారణే

అచల వాక్యములు. తృతీయ ప్రకరణం సంపూర్ణం

శ్రీ సద్గురుభ్యోనమః

ఎరుకలక్షణం.

# చలవాక్యములు

వాయువువంటిది.

1 మూలంలేని యీ గుర్తెరిగే శరీరం మనుఠామాత్రప్రమాణము 2 యిదే ప్రకృతి పురుషులు 3 గొప్ప కొంచెము యిదే 4 యిదేమూలమాయ 5 ఉన్నంత సేపు బట్టబయలులోనే విహరిస్తూవున్నది 6 బట్టబయలును విడిచివుండేటందుకు దీనికి వేరే స్థలము లేదు 7 యిది నిరుపాధికముగా వుండదు 8 బట్టబయలువలన పుట్టదు 9 "శరీరము వలన పుట్టినది 10 దీన్ని

Dr K Dayanandaswamy eBooks



వలన శరీరము పుట్టినది" 11 యిది బట్టబయలులో వున్నంతసేపు దీనికి అనేక సామర్థ్యాలు కలిగి ఉండును, నీళ్ళల్లో మొసలివలె 12 యిదే సమస్తమైన త్రిపుటులు 13 ఈ అహంస్ఫురణే నేననే మూలమాయ 14 యిదే సమస్తమైన ద్వంద్వములు 15 యిదే ధ్వనిరూపము 16 యిదే అర్థమాత్ర 17 యిదే కృష్ణపింగళ రూపము 18 యిదే పిండ బ్రహ్మాండ స్వరూపిణి 19 దీని పేరే యెరుక 20 దీనికే యెరుకమరుపులు గలవు 21 దీనిని రమ్మనే వారు లేరు ఉండుమనేవారు లేరు పొమ్మనేవారు లేరు 22 యిది సముద్రములో చేపవున్నట్టు వున్నది 23 తనకు తాను వస్తుంది, తనకు తాను వుంచుంది సకల వ్యవహారములు చేస్తుంది, తనకుతానే యేమీ లేకపోతుంది 24 నిత్యం అనేకమార్లు వస్తుంది, వెంటనే యేమీలేదు 25 తన మూలం తానే యెరుగదు 26 సకల భ్రమలకు మూలం యిదే 27 యిది కలలోవచ్చిన శరీరం వటింది 28 యిదే మహాకారణ శరీర మనదగినది 29 తనతోగూడా సమస్తమునకు నామరూపకుల గోత్రాదులను యేర్పాటు చేసినది యిదే 30 వేదశాస్త్రాది విద్యలను కల్పించినది యిదే 31 దీనిది అవాంతర దొరతనము 32 యిది సమస్త భాషా రూపిణి 33 యిది రాకమునుపు నిశ్శబ్దమే 34 యిదే ప్రత్యక్చైతన్యము 35 యిదే పరమ చైతన్యము 36 యిదే ఉభయ ఐక్యము 37 యిదే తత్వమసి రూపము 38 యిదే బ్రహ్మైహమస్మి 39యిదే ప్రజ్ఞానం బ్రహ్మ 40 యిదే అయమాత్మ బ్రహ్మ 41"యిదే బట్ట బయలును బయట బెట్టినది"42 దీనినుండే ఆకాశాది పంచభూతములు పుట్టినవి * పంచ కారణ స్వరూపము యిదే 43 తాను ఒక్కటే అయివుండి తనలో తానే అనేకముగా భ్రమించుచున్నది 44 తనతోటే జీవేశ్వరులు 45 తాను లేకుంటే జీవేశ్వరులులేరు 46 యిదేస్మరణ 47 దీనికే స్మరణ 48 దీనికే విస్మరణ 49 నిబద్ధిపుస్తకంయిదే చేసినది. 50 అబద్ధాలపుస్తకంయిదేచేసింది

51 గురుశిష్యబోధా స్వరూపము యిదే 52 నిర్ణయాలు చేసేది యిదే 53 నిర్ణయానికి దొరకేది యిదే 54 దీనికి ప్రమాణాప్రమాణములు రెండుకద్దు 55 దీనికి వుంటే వుండేది, లేకుంటే యేమీలేదు, యిటువంటి రెండుతిప్పలుకద్దు 56 ఆసుకొయ్యవలె తిరుగుచున్నది 57 క్షణమైనా

Dr K Dayanandaswamy eBooks



వూరికే వుండదు, యేదైనా వొక వ్యవహారం చేస్తూనే వుంచుంది 58 యేకం యిదే అనేకం యిదే 59 సూక్ష్మమాయ అహంస్ఫురణ 60 స్థూల మాయ మనోబుద్ధ్యహంకార పంచభూతములు 61 స్థూలసూక్ష్మమాయలు రెండూ యిదే 62 విక్షేపశక్తి సూక్ష్మదేహము 63 ఆవరణశక్తి స్థూల దేహము 64 నేను అనే విక్షేపమే ఆవరణానికి మూలము, అనేక ఆవరణ ముల కల్పిస్తుంది 65 యీ విక్షేపావరణశక్తులు రెండూ నేననేయిదే 66 అజడం విక్షేపశక్తి, జడం ఆవరణశక్తి, జడాజడాలు రెండు యివే 67 క్షేత్రం ఆవరణశక్తి క్షేత్రజ్ఞుడు విక్షేపశక్తి 68 విక్షేపముపోతే ఆవరణము పోయె, ఆవరణముతోటి విక్షేపముపోదు 69 క్షేత్రక్షేత్రజ్ఞులు రెండు యిదే 70 జ్ఞానాజ్ఞానాలే క్షేత్రక్షేత్రజ్ఞులు 71 దీనిరాకడే ప్రపంచోత్పత్తి 72 దీనిపోకడే ప్రపంచప్రళయము 73 సుషుప్తిని, మరణాన్ని, యెరుగనిది 74 యిదే నడమంత్రపుది 75 పుట్టని చావని అచలానకు, తనకు సంబంధము లేనిదే సంబంధము ఉన్నదనేది యిదే 76 యిదేసకలఅబద్ధాలు ఆడేది 77 యిదే చలము 78 యీ చంచల స్వభావముగలది యేమిచెప్పినా చెలించి పొయ్యేదే 79 యిది చెప్పిన మాటలు దీనితోటె పోయావి 80 యిది చెప్పేమాటలు దీనివంటివారే నమ్మిఛారు 81 యిదే మధ్యవచ్చి మధ్యపొయ్యేది 82 దేహమును విడిస్తే దేహికి వుండస్థలంలేదు. 83 దేహి లేకుంటే దేహమును యెరిగే వారులేరు 84 వచ్చేటప్పుడు దేహిలేనిదేహము రాలేదు 85 రాగానే దేహిదేహాలు వొక్కటే 86 యీ రెంటికి వేరనగూడదు 87 యిదే సకలవినోదములు చేసి, యేమి లేకపొయ్యేది 88 దీనికి అచలానికి యేమాత్రము సంబంధములేదు 89 తానుమూలము లేనిది 90 అన్నిటికి తానేమూలము అయినది 91 పుట్టిచచ్చేదియిదే 92 రాకడ పోకడలు గలదియిదే 93 దీనికిఅచలమువున్నది యెరుకలేదు 94 అచలము వున్నదని యెప్పుడుతెలిస్తే అప్పుడే తానువుండదు 95 చలమే స్థిరమని నమ్మకునేది యిదే 96 శరీరం అబద్ధం నేనునిబద్ధి అనేదియిదే 97 నేను శరీరంవొక్కటే అనేదియిదే 98 నేనువేరే యీశ్వరుడువేరే అనేదియిదే 99 వివేకావివేకములనునిబంధనచేసేదియిదే 100 యిదినిబద్ధి అది అబద్ధమనేదియిదే;

Dr K Dayanandaswamy eBooks


101 నేను నేనే అనేది యిదే 102 నీవు నేనే అనేది యిదే 103 దేవుడు నేనే అనేదియిదే 104 కన్నులయందువున్న పాపరూపమైన యెరుక యిదే 105 తనకు కారణమువున్నదిఅని భాష్యములు చేసినదియిదే 106 యీ భ్రాంతి సార్వకాలము వుండేదికాదు. అయితే పోకనేపోవు 107 దీని వంటి శిష్టులేదు 108 దీనివంటి భ్రష్టులేదు 109 దీనికియేదైనా వొక రోగము, దరిద్రము, సంపత్తి 110 ఉన్నప్పుడు ఒక్కతీరుగా వుండదు. క్షణేక్షణే యేమీలేదు 111 సకలమాయలు చేసినదియిదే 112 దీనిరాకడ పోకడ యెవ్వరు యెరుగరు 113 తానున్నంతసేపే యెరుక అయినా మరుపుఅయినా 114 తానులేకుంటే యేమీలేదు 115 దీనిరాకడే స్వప్నము 116 గురునిచేత యిది యేమీలేదని, తెలిసి ధృఢమై, ధృఢముతోగూడా యిది లేకపోవటమే మెల్కు, యిది లేనప్పుడు సుషుప్తియనిమందిఅన్నారు, మరణమని మందిఅన్నారు 117 దీనికి తనకుతాను వచ్చేదికద్దు, తల్లి కడుపులోయుండి వెళ్ళివచ్చేదికద్దు 118 యిది యిన్నాళ్లు వుంచుందనే మర్యాదలేనిది 119 సకలక్రియలకు మూలముయిదే 120 అధిష్ఠానము లేనిది యిదే 121 దీనికిమూలము ఉన్నదని చెప్పంగనే వాడు పుట్టనేపుట్టె పుట్టినవాడు చావనేచస్తాడు 122 దీనిబ్రతుకు కేవలభ్రాంతి మాత్రమే 123 యిదిపోయినవెనుక దీనివ్యవహారం వున్నదని లేదని యెవ్వరన యేమిలేదని యెవ్వరన 124 యీ గుర్తెరిగే శరీరమనే చంచలముచేత శరీరం యేమీ లేదని స్మారకము వచ్చెనా సార్వకాలం అచలమె 125 శరీరంవలన పుట్టినవే అన్ని 126 తనమతముతనకే **నమ్మతముగాని,** యేమతము నమ్మనిదియిదే 127 షణ్మతములనుకల్పించినదియిదే 128 భూమండల మందు శరీరము లేనివారు ఉన్నారంటే నమ్మనిదియిదే 129 సకల నిశ్చయములు దీనికే 130 సకలసంశయములు దేనికే 131 తాను వచ్చె టప్పుడు యేనుగులు. గుర్రములు, లొటిపిటలు, కుక్కలు, గాడ్దెలు, పందులు, పిల్లులు, యెల్కలు, పెద్దపులులు, సింహాలు అనేకమంది గుర్రాలు తోమేవాండ్లు, ఆడవాండ్లు, బూడిదెగాండ్లు, నామధార్లు, అర్ధకపు బట్ట వలె నిలువునిండా ముద్రలు పొడుచుకున్నవాండ్లు, బోడివాండ్లు, ఫక్కీర్లు,

Dr K Dayanandaswamy eBooks



గొడ్డలివలె పెట్టుకున్నవాండ్లు, పెద్దపెద్ద పట్టెనామాలవాండ్లు, ఆవులు, బలుగ, గొలుగ, మేకలు, మాలలు, మాదిగెలు మొదలైనవాండ్లు అనేకులు తనవలెనే మూలంలేక యెక్కడనుండియోవచ్చి, సకలమైన వ్యవహారాలు చేస్తూ పెండ్లాము, పిల్లలు, మనుమలు గలవారివలె వున్నట్టు తోచబడేది దీనికే 132 అయోనిసంభవులు, యోనిసంభవులు యిదే 133 తలకాయ అనే మొదలు, కాళ్ళు అనే కొనగలది యిదే 134 శూన్యమైపోయేది యిదే, శూన్యమంటే యేమీలేదు 135 జ్ఞానాజ్ఞానములు యిదే 136 యిదిశరీరము లేనిదానిలోనే వుండేది 137 నిలువనీడలేనిది యిదే 138 సకలప్రయత్న ములు చేసేదియిదే 139 తల్లితండ్రి లేనిదియిదే 140 వుండేది లేకపోయేది యిదే 141 తనకు మొదలులేదని యెరిగేది యిదే 142 కొనకువుండే టందుకు యేమీలేదని యెరిగేదియిదే 143 యీ వచ్చినప్పుడు నీవుయెక్కడి నుంచి వచ్చినావు యెక్కడికి పోతావు అని అడిగేదిక్కులేనిది 144 వచ్చినప్పటినుంచి సుఖమైనా దుఃఖమైనా అనుభవించిపోయేది 145 భ్రాంతి నివర్తికావలెననికోరేది యిదే 146 భ్రాంతి నివర్తికావలసినది దీనికే 147 అధికనీచాలు యిదే 148 యిచ్ఛారూపముయిదే 149 యేనుఁగ అధికం, యెలుక నీచం, సింహం యెక్కువ యేనుగ తక్కువ, పిల్లి యెక్కువ, యెలుక తక్కువ కనుక అన్ని మూలంలేని యీగుర్తెరిగే శరీరాలే 150 అందులో కుక్కకు బ్రహ్మజ్ఞాని అనేవాడుక, కోడికి కాలజ్ఞాని అనేవాడుక, చీమకు దివ్యజ్ఞాని అనేవాడుక, యిట్లా గుర్తెరిగినది వొక్కటీ నిలువదు.

151 మెరుపువలె వున్నాననిపించి వెంటనే యేమీ లేకపొయ్యేదియిదే; దురహంకార, నిరహంకార, శుద్ధాహంకారములు యిదే 152 యిది బదులు లేనిది 153 దీనివల్లనే సచ్చిదానందమే పుట్టినది 154 యిది సచ్చిదానంద మువల్లనే పుట్టినది 155 సచ్చిదానందమే అనాత్మ, సచ్చిదానందమే ఆత్మ సచ్చిదానందమే పరబ్రహ్మ ; పుట్టిన శరీరములెల్లా సచ్చిదానందమే 156 గురుసూచన గానివారికి, గురుసూచనగానివారేమూలం 157 గురుమూల ముగా విచారించినవారికి సార్వకాలంఅచలమే 158 కండ్లుమూసినా యెరుకే కండ్లు తెరిచినా యెరుకే యీ యెరుక లేకుంటే యేమీలేదు 159 యెరుక

Dr K Dayanandaswamy eBooks



వున్నచోటనే కర్మములు 160 ఇద్ది వున్నదన్నా పాపమే లేదన్నా పాపమే; నిర్ణయమనే పాపం లేకుండా మెదలవలె ; నిర్ణయమే పాపము 161 పరిపూర్ణమనే అదిన్ని యిదిన్ని అనే రెండు లేక వున్నది వొక్క పరిపూర్ణమే, యీ గుర్తెరిగే శరీరము యేమీ లేదని నిర్ణయముకాక తన్నుకుంఛారు 162 యిది యేమీ లేదని రెప్పపాటంత సేపైనా మరువక వుండవలె ; వుండక పోతే యిదియెంత దొడ్డ ప్రజ్ఞావంతునినైనా మోసపెడుతుంది 163 ఉన్న పరిపూర్ణానికి యిది విరోధి గనుక దీని కూకుడు వేళ్ళతో తీసివెయ్యవలె 164 యిది యేమీ లేదని సకలక్రియలు చేసినా అది క్రియాశూన్యము కాదు 165 యిదిలేకపోవటం గురుమూలముగా తెలిస్తే ప్రసంగములునిలిచె 166 "ఇది యిరువై అయిదోతత్వం" 167 తక్కిన యిరువైనాలుగు తత్వాలుయిదే 168 జ్ఞానరూపముయిదే 169 కర్మరూపము యిదే 170 జ్ఞానకర్మరూపమైన శరీరము యిదే 171 ఆవగింజకు పర్వతానికి యెంత యెచ్చుతగో దీనికి అచలానికి అంత యెచ్చుతగ్గు 172 యిది అనిర్వచనీయ మయింది; అనిర్వచనీయమంటె యేమీ లేనిది 173 దీనికి వున్న సామర్థ్యము దానికి లేదు 174 యిదియేమీ లేదని దీనికే తెలిస్తేవాదశూన్యం అవుతుంది 175 యిదే సమస్తమైన వస్తుమయం 176 వస్తువులయందు వుండేది యిది వస్తువులతోటి పోతుంది 177 యిది పరిపూర్ణానికి అన్యంకాదు. పరిపూర్ణం కాదు యేమీలేదు 178 యిది దప్పవిడిచి అంతాపరిపూర్ణమే 179 యిదేచిదగ్నిగనుక యెన్నటికి నమ్మరాదు మహానమ్మించి చూస్తూవుండంగా యేమీ లేకపోయ్యేది 180 యిది కలవంటిది 181 పరిపూర్ణము నిమిత్తం యత్నం చేసేది యిదే 182 యిది జేసే యత్నమే దానికి విఘ్నము 183 యీ ప్రయత్నము చేసేదాన్ని తీసివేయటమే ప్రయత్నము 184 యీప్రయత్నము చేసినవారికి యిచ్చవుండదు 185 దీన్ని నిల్పేవారికంటే, నిలుపుకునేవారికంటే వేరేభ్రాంతికులు లేరు 186 యిదే అనేకకోటి బ్రహ్మాండములు వున్నవని భ్రాంతి పెడుతుంది 187 తనకు మూలము లేదని యెవ్వరితో చెప్పదు 188 అందరు తానే అయివున్నది 189 దీనికంటె కౌతుకము లేదు 190 దీనివల్లనే కర్మాలు పుడుఛావి 191 యిది సుషుప్తి మరణాల యెరుగనిది 192 శరీరమే యెరుక 193 యెరుకే శరీరము 194 యీ రెంటిని వేరనేదే

Dr K Dayanandaswamy eBooks



వె౹ర్రి 195 దీనిచేత పుట్టని చావని దాన్ని వుండచూచి దీన్నియేమీ లేదని నిశ్చయం వుంటే చాలు. యేసాధన వద్దు 196 యేసాధన చేసినా యిది విడువదు 197 యెరుక అనే నిప్పు కాలుస్తూవుంచుంది 198 యెరుకకంటె వేరే నిప్పులేదు 199 చిదగ్ని దేహాలసర్వకాలం చింతనిప్పువలె కాలుస్తుంది 200 సకల శరీరాలు యెరుకతో కూడనే వచ్చినవి. యెరుకతోకూడా యేమీ లేదు.

201 శరీరంలో కొంత నిబద్ధి కొంత అబద్ధం అనేది అన్యాయము 202 యీ శరీరము వొక్కటేకాని దీనిలోపల వున్న పేర్లు అనేకాలు. జ్ఞానమని, అజ్ఞానమని యింద్రియాలని, విషయాలని, గుణాలని, అంతఃకరణ అని. మనస్సని, బుద్ధి అని, చిత్తమని అహంకారమని, వేదాలని, శాస్త్రాలని యెన్ని అని వ్రాయుదును దీనియందు (స్వగత) భేదాలు అనంతాలుతీసివేసిన కొద్ది మొలుస్తావి 203 యిదే వికార స్వరూపం, చెవులు వొకతీరుగానున్నవి నోటినిండాబొక్కలు, చుట్టు వెంద్రుకలు, లోపటనాలుక నోరు మాట్లాడు చున్నది. కడుపులోవికారాలకు లెక్కలేదు. తలలో వికారాలు అనేకము, వికారం లేనిది వొకటైనా లేదు. కాళ్ళల్లోవున్న తిప్పలు చెప్ప శక్యముకాదు 204 యిది లేకుంటే యేదివుంచుందో అదే అచలం. కావలెననియిచ్ఛవద్దు కాకపోతినని దుఃఖంవద్దు. అయితినని అబద్ధాలు ఆడవద్దు 205 సర్వకాలం గురువాక్యం మరవకవుంటే చాలు206యీ గుర్తెరిగే చైతన్యముకు జగత్తుకు వేరులేదు. 207 శరీరంవలన గుర్తెరిగే చైతన్యంపుట్టింది,గుర్తెరిగే చైతన్యము వలన శరీరం పుట్టింది 208 యీ శరీరాలు యేలాగు పుట్టినవంటె స్త్రీపురుష సంబంధంవల్ల అన్ని పుడుచావి 209 దేహం లేదనేది దేహమె. యేమీ లేద నేది దేహమె. ఉన్నది అనేది దేహమె. యీ దేహము లేకుంటె వ్యవహారానకు మూలం యేమని నిర్ణయముచేయ 210 ఈ శరీరం యెవరివలన పుట్టినదో అనినిర్ణయము మొదలు కల్గలేకుండా విచారించవలె 211 ఈ శరీరం లేకుంటే యేమి తోచదు 212 త్రివిధాహంకారము యిదె 213"చతుర్వింశతి తత్వాలు దేహం, యిరువై అయిదో తత్వమే దేహి, యీదేహి దేహాలే ఈశ్వర జగత్తులు"214 లేని క్షేత్రజ్ఞస్వరూపమే వున్నది వుంచుంది,

Dr K Dayanandaswamy eBooks



లేనిది లేదు అంచుంది 215 ఈ శరీరము లేదుగనుక ఉన్నదానికి వ్యవహారమే లేదు 216 అయంజీవాఖ్యోపాధి విలయేనతి కేవలో భవతి 217 ఈ క్షేత్రము లేకుంటే క్షేత్రజ్ఞుడు లేనేలేడు 218 పుట్టుకా, భ్రాంతి సమానమే 219 గుర్రెరిగేది శరీరముతోటే పోచుంది 220 గుర్రెరుగుటం వొక్కటేకాని రెండు గుర్రెరుగుటాలులేవు 221 యీ గుర్రెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమనే ఆత్మే బ్రహ్మమని వేదం పలికినది 222 యెక్కడ సర్వంతో చిందో అక్కడనే సర్వం లేకపోవలెను. 223 యీ గుర్రెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే పరాప్రకృతే అధిష్ఠానము 224 యీ గుర్రెరిగే చిత్ప్రకృతి సాక్షిణి 225 యీ సాక్షిణి యిన్ని చిత్ర విచిత్రాలు కల్పిస్తుంది 226 యీ గుర్రెరిగే సాక్షిణికి మూలం యేమీలేదు 227 ఇది మగడువిడిచిన ఆడదిగాదు, మొగుణ్ని విడిచిన ఆడది గాదు 228 దేహము వున్నంతసేపేజ్ఞానము వుంచుంది. దేహం లేకుంటే జ్ఞానం లేనేలేదు 229 రోగవికారాలు పోతే రోగముపోయినట్లే. యెరుక వికారాలుపోతే యెరుకపోవును 230 కలలో శరీరాలవంటివే యీ శరీరాలు, యేశరీరానికి మూలం యేమీలేదు, అన్నీ వొక్కయేడుపే 231 సమష్టి దేహత్రయావస్థాత్రయాభిమానత్రయము యీశ్వరుడు-అజ్ఞానము 232 మహాకారణ శరీరతుర్యావస్థలకు అభిమాని పరమచైతన్యము. యిదేజ్ఞానము 233 యిదే కారణం 234 యిది అంతామాయ 235 అహంస్ఫురణే మాయ 236యిదే పీతకర్బురశ్యామతటిల్లతలు 237 వ్యష్టి దేహత్రయావస్థాత్రయాభిమానత్రయము జీవుడు అజ్ఞానము 238 మహాకారణ శరీరతుర్యావస్థలకు అభిమాని ప్రత్యక్చైతన్యం యిదిఅంతా కార్యం అవిద్య అహంస్ఫురణే అవిద్యయివియే రక్తశ్వేత కృష్ణనీలాలు 239 పూర్ణచైతన్యం స్ఫటికవర్ణం. ఉత్తమపురుషుడు శబ్దాతీతం ఆకాశాతీతం 240"జీవుడే క్షరుడు, ఈశ్వరుడే అక్షరుడు యీ యిద్దరులేనిదే ఉత్తమపురుషుడు" 241 యిది అంతా గూడి మూలములేని యీ గుర్రెరిగే శరీరము 242 దీనికి సకల వేతృత్వాలుకద్దు బ్రహ్మవేతృత్వము దీనిదే. యీవేతృత్వమనే శబ్దతెలివికి పని యేమి అంటే బ్రహ్మనువుండ జూచి తాను లేకపోవుటయే పని, దీనికిమూలములేదు యిది వచ్చినప్పటినుంచియే, సకల ప్రసంగాలు, యిది సమస్తభాషా రూపిణి 243 బ్రహ్మవేత్త బ్రహ్మకాదు. బ్రహ్మకు బ్రహ్మవేతృత్వములేదు. యీ వేతృత్వ

Dr K Dayanandaswamy eBooks



మునే బ్రహ్మమని వాదించే వారి వాదమును తీసివేసేది శివరామదీక్షితుల వారిబోధ 244 బ్రహ్మవేత్తృత్వమే బ్రహ్మజ్ఞానము 245 దీనికి బ్రహ్మవేత్తృత్వం ప్రపంచవేత్తృత్వం కూడా కద్దు 246 యిదే మూలమాయ, యిదే ప్రథమస్ఫురణ 247 ఆకాశమందు వాయువుబుట్టినట్లు సుషుప్తికిమెల్క వచ్చినట్టు నేను మేనుల నెరుగని బ్రహ్మయందులేని నేను మేనులు బుట్టి బ్రహ్మను గని నేను మేనులులేచిపోవటమే యీబోధవిన్నందుకు ఫలం 248 ఎట్లావున్న ప్రపంచం అట్లావుండంగా వెతికినా క్షేత్ర క్షేత్రజ్ఞులు లేకపోవటమే యీవిచారణకు ఫలం 249 ఈక్షేత్ర క్షేత్రజ్ఞులలో యేమాత్రము ఆశపడ్డా అదేవిషము 250 క్షేత్రక్షేత్రజ్ఞులులేనిదేవృత్తబట్టబయలనదగినది 251 మూలంలేని యీగురైరిగే శరీరానకి ఊర్ణనాభికి ఉపమానం చెప్పివున్నది

ఇతి శ్రీశివరామదీక్షిత ప్రభావే, వేదాంత విచారణే,

చలవాక్యములు, చతుర్ధ ప్రకరణము సంపూర్ణం.

## శంకరాచార్యులవారి వాక్యములు

1 యేమిలేని జీవుడువున్నాడు 2అవిద్యవున్నది 3 ప్రకృతివున్నది 4 ఆత్మవున్నది 5 కారణంవున్నది 6 గుర్తెరిగే జ్ఞానంవున్నది 7 అజ్ఞానంలేదు 8 సచ్చిదానందం వున్నది 9 అసంజ్ఞతమః ఖాత్మకంజగత్ 10 వొక్కటే కాని రెండోది యేమీలేదు. రెండోది శరీరం 11 శరీరమును గుర్తెరిగేది వున్నది 12ఈశ్వరుడువున్నాడు 13 ప్రకృతులు రెండు 14 ప్రకృతి యేమీ లేదు 15 పురుషుడు యేమీలేదు 16 పురుషుడే నేను ప్రకృతి యేమీలేదు 17 దేహం అబద్ధం 18 దేహి సబద్ధి 19 జ్ఞానం యేమి చెయ్యదు. అజడం 20 శరీరం యేమి యెరుగదు, జడం 21 జ్ఞాన సాన్నిధ్యం చేత శరీరం చేస్తుంది 22 గుర్తెరిగే జ్ఞానానికి వికారంలేదు 23 శరీరానికి అన్ని వికారాలువున్నవి 24 జగత్తుకు గుర్తెరిగే బ్రహ్మము కారణం 25 శరీరము కార్యము 26

Dr K Dayanandaswamy eBooks



కార్యకారణాలకు భేదంలేదు 27 సువర్ణం అలంకారం యాలాగో ఆలాగే 28 ఆడదానివల్ల జగత్తు పుట్టింది 29 పురుషునికి స్త్రీ అనే ప్రకృతికి సంబంధం లేదు 30 బ్రహ్మమును నేను 31 వారివారి కర్మాల చేతపుడుచారు 32 కర్మాలకు కర్తలేదు, భోక్తలేదు 33 అనేవాడు తానే 34 కర్మాలకు కర్త తానే, భోక్తతానే 35 అనేమాటలు యాలాగు 36 సర్వం ఆత్మే 37 సర్వం బ్రహ్మస్వరూపమే 38 జగత్తులేదు 39 సార్వకాలం వొక్కతీరే 40 సర్వం అహంకారమే చేస్తుంది 41 వేదాలు తమకు తామేస్వతః సిద్ధాలు 42 నేనే నేను 43 యీసంసారం కలవంటిది 44 జాగ్రతకద్దు 45 స్వప్నంకద్దు 46 సుషుప్తికద్దు 47 తుర్యంకద్దు (తుర్యాతీతం) 48 ఈశరీరములో నేకనుక్కోవలెను 49 శరీరములోపటలేదు బైటలేదు 50 చిదాకాశం;

51 జడాకాశం 52 గుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే ఆత్మవలననే ఆకాశంపుట్టింది 53 ఆత్మనః ఆకాశః సంభూతః 54 ఆకాశస్యగుణతః శబ్దో నిశ్శబ్దో బ్రహ్మఉచ్యతే 55 మాట్లాడేదిసగుణముననా నిర్గుణమనగా 56 గుర్తెరిగే చైతన్యం బ్రహ్మగనుక గుర్తెరిగే చైతన్యం మాట్లాడదు 57 యేనవా వాచమవ్యాకరోతి అనిశ్రుతివున్నది 58 గుర్తెరిగే చైతన్యం చేతనే మాట్లాడుఛాడు 59 గుర్తెరిగే నేను నిర్గుణం 60 గుర్తెరుగబడే శరీరాలు సగుణం 61 నిర్గుణం సగుణానికి కారణం 62 బ్రహ్మ జగత్కారణం అయితే కార్యాలు సగుణం, ఏలాగు అంటే అంతా నిర్గుణమే. సగుణం లేనేలేదు అని అన్నాడు. యివ్వి అన్నీ కలతవాక్యాలే.

శ్రీ సద్గురుభ్యోనమః

## సాందీపవాక్యములు

ఈ భోధ గలవారు కాలిన నులుకవంటివారు, చూచేటందుకు ఉన్నట్టు ఉన్నదిగాని, యేపనికి అక్కరకురాదు.

Dr K Dayanandaswamy eBooks



1 ఆత్మైక్య శరీరరహితః । యస్త్వాత్మా శరీర మితిశ్రుతేః ॥ 2 గురువాక్యము చేతనే వినేది, అడిగేది, చెప్పేది, పోయెను యీ శరీర మందు లేనిది అడుగదు వినదు చెప్పదు 3 వంచన రహితమైన శిష్యుడు వచ్చి అడిగితే చూతాము 4 మంచివారు యీ శరీరమందు లేక అంతటా చలించకవుందురు 5 ఈ శరీరమందు, లేని స్వరూపాంబరనిర్గుణం వుండును 6 జీవేశ్వరులకు మూలంలేకపోయెను అదే అంటే మూలమాయ తోటి పోయినది 7 సార్వకాలం వొక్కతీరే ఆయెను 8 శూన్యమనే వ్యాపకము లేకపోయెను 9 స్వతస్సిద్ధమై అచలమే నిలిచెను 10 తానే తాను అనే అనుభవము లేకపోయెను 11 ఈ శరీరమందు వున్నది లేక పోవటమే పరమశాంతి 12 గురువాక్యముచేత బ్రహ్మభ్రాంతి లేకపోయెను. త్రిపుటికి మూలము లేకపోయెను కనుక అదే భ్రాంతిలేని పరిపూర్ణము 13 యీ శరీరమందు వున్నదనే భ్రాంతిపోయెను 14 తనకు తానే అంతటా వుండెను. ఆదిమధ్యాంత రహితమాయెను 15 ప్రయత్నముచేసేది పోయెను. 16 "గురుస్వామి మహత్తు యేమనిచెప్పవలెను, శిష్యుముగాదు దీనికి బదులు లేదు" 17 అక్కడ జ్ఞప్తి అంటివా యెరుకలేదు 18 ఆ జ్ఞానమునకు మూలమే లేకపోయెను 19 అందుకే యెరుకమరుపులు లేనిది యీ శరీర మందు లేకనే వుండెను 20 ఈలాగు చెప్పినవారికంటె అధికులులేరు, యీ శరీరమందు లేక వున్నవారికంటె అధికులులేరు, యిదే పరమరహస్యం 21 వున్నది అనేది లేదనేది లేకపోయెను అప్పుడు వున్నదే వుండె సార్వ కాలం వొక్కతీరె 22 దేవతా భ్రాంతితోటే దయ్యం విడిచిపోయెను, గురు వాక్యం యిషువంటిది 23 వున్నది అంటివా యెరుక యెరుగదు, లేదంటివా యెరుకలేదు 24 ఈ శరీరమందు లేకవున్నది మాటేఆడదు. చూచుట యేలాగువుండీని పినకరి యెవ్వరికి ?

25 గురువాక్యంచేత యీ శరీరమందు వున్నదిపోయెను. లేనిది లేక పోయెను. 26 వున్నది యెన్నటికి చలించదు, రాదుపోదు. యిషువంటిది శరీరమందు వున్నవారికంటె వేరె 27 అదే అది, అందుకే క్రియా శూన్యుడు, కర్మానకు మూలంలేదుగనుక సార్వకాలం క్రియాశూన్యమే.

Dr K Dayanandaswamy eBooks



28 అవస్థలకు మూలంలేదు గనుక సార్వకాలం వాక్కుతీరే 29 జగద్వ్యాపకము జగత్తుతోటేపోయెను 30 వ్యాప్యవ్యాపకానకు వేరేవున్నాడు. 31 "యీ శరీరమందు లేక అంతటావుండును, అదేప్రకాశ రహితము" 32 బ్రహ్మ విష్ణు మహేశ్వర్లకు మూలము పోలేకపోయెను. 33 అత్యంత విలక్షణమే వున్నది విలక్షణం సూర్యునియందు చీకటిలేనట్లే. శరీరమందులేని నిజమందు సార్వకాలం లేకపోయె 34 విద్యావిద్యలకు వున్నది మూలము గాక వున్నదానియందు నిప్పునకు చదలు తగిలినట్లు విమర్శరూపిణి అయిన విద్య తగిలివున్నది 35 అది స్వతఃసిద్ధమై తనకు తానే వున్నది 36 "అక్షరపరబ్రహ్మముకంటె వేరే నిజస్వరూపం. అందుకే యీ శరీరమందు లేకవున్నది 37 అహంబ్రహ్మము అనే అనుభవములేనిదే నిజస్వరూపము 38 యీ శరీరమందు వున్నదిలేక వున్నది గనుక గురువాక్యంచేత కల్పనా రహితం ఆయెను" 39 అనుభవము లేనిదే అనుభవము. సార్వకాలం వాక్కుతీరే కనుక అహం బ్రహ్మాస్మి అనే అనుభవము లేకుంటే యీ శరీరమందు లేకున్నట్లే వుండును.

40 వున్నది, కార్యముగాదు కారణము గాదు. యీ శరీరమందులేక వున్నది గనుక యీ శరీరమందు వున్న సాక్షిణి మాయారహితము అయినది అచలమనె పరిపూర్ణము 41 యీ శరీరమందు లేనిదాని జాడాధ్యానం యెన్నటికీ లేదు, సకలచింతలు గలది పోయె, పరబ్రహ్మ లేకనే కావలెను 42 "యీ శరీరమందు వున్నది లేకనే వున్నదిగనుక అహంబ్రహ్మ అని అనుభవమే మూలమాయ అనే చైతన్యం అని యెరిగేది" 43 సర్వాన్ని గుర్తెరుగనిది గనుక అదే పరిపూర్ణము 44 చైతన్యము దానికంటే మాయ వేరేలేదు గనుక అదే సర్వానకు అధిష్టానం సర్వానకు అదే కారణకార్యమున్ను 45 ఈ శరీరమందు వున్నది లేకవున్నది, ప్రకృతి పురుషరహితము అయినది గనుక అంతటావున్నది యీ శరీరమందు యెన్నడు లేదు 46 "పరిపూర్ణచైతన్యమే మూలమాయ అని గుర్తెరిగేది" 47 చైతన్యం వున్నది భ్రాంతి వివర్తనము, వున్నదానికంటె వేరుగా వున్నట్లేతోస్తుంది గనుక పరబ్రహ్మమే వివర్తనము. 48 ఈ శరీరమందు వికారాలు లేవుగనుక మూలమాయ వున్నట్లు తోచితే

Dr K Dayanandaswamy eBooks



వున్నదానియందు దానికే తోచును 49 "మూలమాయాతీతం శూన్యంచేసిన వారు సాందీపులను కోవలెను, లేకపోయెనా వారి శిష్యుడు కృష్ణుడనే భగవానులేమో అనుకోవలెను. వారే గురువులు వారే శిష్యులు" 50 రాముడు శిష్యుడు కాడు, వశిష్ఠుడు గురువుకాడు, కోటివిధాలు విచారించినా వారితోను సమముకారు బ్రహ్మైవవివర్తనము :

51 యీ శరీరమందు లేకవున్న దానికి సంకోచములేదు, వికాసము లేదు 52 బ్రహ్మమనే తమస్సు తోచెను. ఉన్న దానికి తోచేదే లేదు 53 ఉన్నదానికి సమానమైనది లేదు, యీ శరీరమందు లేకవున్నది గనుక బ్రహ్మము అన్న, మాయ అన్న, ప్రకృతిఅన్న, అవిద్యఅన్న, అజ్ఞానమన్న ఒక్కటే 54 మూడు గుణములకు మూలం యెన్నటికిలేదు 55 ఈ శరీరమందు లేకవున్నది సగుణముకాదు, నిర్గుణము కాదు అదే అది "56 ప్రకృతి పురుషునికి వేరు, యెన్నటికికాదు. సగుణమే, నిర్గుణము, నిర్గుణమే సగుణము 57 గుర్తెరిగేది మహామాయ." అదే అజ్ఞాన త్రయమని గుర్తెరుగుమా అదే స్వరూపసంధానము 58 "అహంబ్రహ్మాస్మి అనేపరబ్రహ్మానుభవము అదే మహామాయ" 59 నిజమందు లేకనే తోచేది వివర్తనం అది యేలాగు వున్నదంటేను సూర్యునియందు చీకటి వున్నట్లు ఉక్కుస్థంభాన్ని పురుగు తొలిచినట్లు తొలుస్తుంది. నిప్పునకు చదలు తగిలినట్లు తగిలింది 60 ఇంతేకాని యీశరీరమందులేకవున్న దానికి ఒక్కటైనా వికారం లేదు జన్మకర్మాలు లేవుగనుక అది సాందీపునికే యెరుక. తరువాత కృష్ణస్వామికే కాని మరివొకరు ఉన్నారని తోచదు 61 అదే అంటె జ్ఞానవైరాగ్యాలు భ్రాంతితోనే వున్నట్టు తోస్తుంది అహం బ్రహ్మాస్మియనే అనుభవము నిశ్చయమాయెను 62 బుద్ధిమంతులైన వారు అదేమూలమాయ అని యెరుగవలెను 63 బ్రహ్మభ్రాంతి యెంత పర్యంతము వుండునో అంత్యపర్యంతము మాయ రహితముకాదు 64 దీని మహిమ చెప్పశక్యముకాదు." లేనిది వొక్కటి వున్నది సంఖ్యకురాదుగనక అపరబ్రహ్మ వున్నట్టు తోచదు. గురువాక్యముచేత తొలుగును 65 ఉన్న దానియందు యీ గుర్తెరిగే చైతన్యము లేక వున్నట్టే వుండి బ్రహ్మాదిదేవతలు వున్నారని తనవంటివారితో చెప్పుకుంచూ వుండును 66 గురువుగలి

Dr.K Dayanandaswamy eBooks

గితే సూర్యునియందు చీకటి లేనట్టే యెన్నటికి లేకపోవును. లేకనే వున్నట్టు వుండును 67 ఉన్నది పుట్టని చావనిదిగనుక ఉత్పత్తికి మూలం యెన్నడు లేదు, గురుకృప కలిగినవాక సృష్టిభ్రాంతి తప్పదు 68 అటుతర్వాత నిర్ణయమేలేదు, రెండోది లేదు, గనుక 'బోధోహి' భయహేతుః అని వున్నది గనుక ద్వితీయా ద్వైభయం భవత్ అనిశ్రుతి ఉన్నది గనుక అభేదమే భేదమనుకోండి 69 బ్రహ్మమే మాయ, అహంకారస్వరూపముగనుక అదిగాక జగద్విలక్షణమైనసాక్షిణి. మాయామయమే విశ్వము, బ్రహ్మమేజగత్తు, జగత్తేబ్రహ్మము, 70 అందరు, యీ గుర్తెరిగే చైతన్యస్వరూపులే. అందుకే ఆత్మ, అందుకే గురువాక్యము లేక బ్రహ్మభ్రాంతి పోదు. 71 గురువాక్యము గలిగితే అప్పుడే బ్రహ్మభ్రాంతితో గూడా జగద్భ్రాంతి సార్వకాలం లేకపోవును. అందుకే గురువాక్యముకంటె అకులు లేరు. అటుతరువాతధి వున్నదే వున్నది, సార్వకాలం వొక్కతీరే. 72 ఈ శరీరమందు వున్నది లేక వున్నది, గనుక నిజస్వరూపము. యీ గుర్తెరిగే చైతన్యము పుట్టకమునుపే స్వతః సిద్ధమై చలించక పరిపూర్ణముగావున్నది 73 గురువాక్యం చేత సకలసంశయరహితము తనకు తానే అవును, అది వారిశిష్యులకేకాని మరి వొకరికి వారి ప్రభావము తెలియదు.

74 చైతన్యమే రెండు, సగుణనిర్గుణము. నిర్గుణమున్ను చైతన్యమనే మాయోపాధి. గుర్తెరిగే మాయోపాధి లేనిది శుద్ధమనే నిర్ణయము. శుద్ధముకంటె అధికము లేదు. 75 చైతన్యమనే మాయకే శబలమనె సౌజ్ఞ యీ గుర్తెరిగే చైతన్యమే సగుణబ్రహ్మ. నిర్గుణబ్రహ్మమున్ను. 76 యిరువై అయిదోది పరమాత్మ, అదే పరమపురుషుడు. పురుషుడు ప్రకృతితోటిపోయె గనుక యీ శరీరమందు వున్నది లేకపోయితె వున్నది సర్వత్రా వున్నది 77 యీ శరీరమందు యెన్నడులేదు. వ్యాప్యవ్యాపకముకంటె వేరే కనుక అనుభవము లేకనే స్వతస్సిద్ధమైయుండును. అదే అంటే 78 'యస్మాత్క్షరమతీ తోహ మక్షరాదపిచోత్తమః' అని భగవద్వాక్యం వున్నది గనుక అక్షర పరబ్రహ్మముకంటె వేరే అని సిద్ధాంతము. 79 యింతేకాదు క్షేత్రజ్ఞాఖ్యాత్మనః అక్షరాదపిచోత్తమః మూలప్రకృతికంటే వేరే నిజస్వరూపము.

Dr K Dayanandaswamy eBooks


ప్రకాశములేని ప్రకాశము నిజానకు స్వభావము. ఆ పరబ్రహ్మము నిజము వలెనే అత్యంత గురుసాంప్రదాయరహితులకు తోచును. 80 ఆ నిజము శబ్దాతీతం అయివున్నదానికి యేమీతోచదు, యీ శరీరమంతు వున్నదిలేక వున్నదిగనుక ప్రవృత్తికి మూలంలేదు, నివృత్తికి మూలంలేదు 81 గురు సామర్ధ్యంచేత ఉన్నదానికి సామర్ధ్యంలేదు అదే అదిగనుక ముగ్గురికి మూలంలేదు 82 యెరుకే పరమేశ్వరుడు, యెరుకే మహత్తత్వం, దానికి మూలం శూన్యం, అవతారములకు మూలము శూన్యము, యెరుకే అవ్యాకృతం 83 అందుకే జ్ఞానసామర్ధ్యము, యెరుకకే యిచ్ఛాశక్తి, క్రియాశక్తి కద్దు, ప్రపంచములో యెరుకకన్న అధికమైనదిలేదు 84 జ్ఞానానికే సకల సామార్థ్యాలుగలవు దానిచేతనే వెర్రివాణ్ణిచేసె, గురుకృపచేతగాని ఆవెర్రి తిరుగదు 85 సాందీపునివంటి గురువుకావలె, కృష్ణస్వామివంటి శిష్యుడు దొరికితే ఆవెర్రి తిరుగుతుంది. 86 యెరుకకే త్రిపుటిఅనేసౌంజ్ఞ, సకల సంకల్పాలు యెరుకకే, గురుకృపచేత మూలమాయ సార్వకాలం లేక పోవును. యెరుకలోనే స్వరంతోచును. 87 అవస్థలకు మూలం యెరుకే, సర్వం జ్ఞప్తియనే మాయఅని దృఢం, సూర్యునియందు చీకటిలేనట్టు నిజమందు వొక్కటియనేది రెండుఅనేది యెన్నడూలేదు. 88 మరియేమి వున్నదంటే అహంబ్రహ్మస్మి అనేమూలమాయ క్షేత్రజ్ఞస్వరూపమనే మూలమాయగనుక యిరవైఅయిదో తత్వమనేఆత్మ యీ ఆత్మనే పరబ్రహ్మ స్వరూపము అన్నారు. 89 అయమాత్మ బ్రహ్మఅనే శృతివున్నది గనుక పంచవిగ్ంశ ఆత్మాభవతి అనే శ్రుతి వుండనే వున్నది 90 యిరువైఅయిదో వాడు జీవుడున్న్న, ఈశ్వరుడే జీవుడు జీవుడనే క్షేత్రజ్ఞుడే జీవాత్మ, జీవాత్మే అక్షరపరబ్రహ్మము 91 "ఈ అక్షరపరబ్రహ్మమును యీ శరీరమందు లేకుండా యెవ్వరుచేతురో వారే సాందీపులు 92 యీ శరీరమందు లేక అంతటా యెవ్వరున్నారో వారె అక్షర పరబ్రహ్మముకంటె అతీతులు, వారికి పరబ్రహ్మము వున్నది అనే భ్రాంతియెన్నడూలేదు. 93 యీ శరీరమందువున్నది లేకవున్నారు" గనుక సార్వకాలం వొక్కతీరె. పుట్టాలేదు. చావాలేదు వొక్కటైనా వికారం లేక సార్వకాలం వొక్కతీరుగానేవున్నారు

Dr K Dayanandaswamy eBooks



94 అది యేలాగంటె, వున్నది దేహాకారం యెన్నటికికాదురనుక వున్నది, వున్నట్టే వున్నది.

95 "ఈశరీరం లేదుగనుక యీ శరీరమందు యెన్నడులేదు. స్వతః సిద్ధమైన పరిపూర్ణము యెందులో ప్రవేశిస్తుంది, యెక్కడికిపోవును, మరల యెక్కడికి వస్తుంది 96 గురువాక్యంచేత యీ శరీరమందు వున్నదాన్ని సార్వకాలం లేకుండా చేసేది గనుక వొక్కటైనా భ్రాంతిలేకపోయె. యింతకంటె అధికంలేదు" 97 యీ గుర్తెరిగే మూలమాయ ఏలాగు వున్న దంటే సూర్యునియందు చీకటి వున్నదన్నట్టువుంది వుక్కుస్తంభాన్ని పురుగుతొల్చినట్టు తొలుస్తూ నిప్పుకు చెదలు తగిలినట్టు పట్టివున్నది 98 ఇటువంటిదాన్ని లేకుండా చేతామని ప్రయత్నమే వున్నదానికి విఘ్నము. యేలాగైనాకాని గురువులేకనివారణముకాదు 99 అందుకే "శ్రీకృష్ణస్వామి సాందీపుని వద్దకిపోతె దృష్టాంతాలు చెప్పంగానే యీ శరీరమందులేక సర్వత్రా మరల వున్నవాడు అయ్యి కట్టెలమోపులు మోసినాడు." అలాగే బలరాముడు కుచేలుడు. వశిష్ఠాదులకంటె పెద్దలు బ్రాహ్మణులు 100 గనుక దాచారసంపన్నులు గనుక వారికి తల్లి దండ్రిలేక దేవతాభ్రాంతిలేక అగ్రవర్ణ సంబంధములేక వున్నారు. గనుక కలవు.

101 దానిచేతనే వెర్రిచేసె, గురుకృపచేతగాని ఆవెర్రి తిరుగదు 102 కృష్ణస్వామి వారిని వివరిస్తె స్వామి అనుకున్నాడు గనుకసాందీపునికంటె యెవ్వరు అధికులులేరు, స్వామి యేలాగు వున్నాడో అలాగే కనుక్కున్నాడు. గనుక తమరు అలాగేవున్నారు. 103 ఇద్దరికి ప్రపంచంవున్నదని యెరుకలేదు, లేదని యెరుకలేదు, దాని స్పర్శలేదు 104 "యీ శరీరమందు వున్నది లేక వున్నారు గనుక లేనిది లేకవున్నారు. అలాగే యెవ్వరికి సూచన అయితె వారల్లా ఆటువంటివారే" 105 భావాభావ వివర్జితం అని వున్నదికనుక అందుకే "యిరువై ఆరోవాడు యేలాగు వున్నాడో అలాగేవున్నాడు," సాక్షిణి మాయ సార్వకాలం లేకవున్నవాడు. 106 వారికి యిరువై ఆయిదోవాడు సూర్యునియందు చీకటిలేనట్టే. సార్వకాలం లేకవున్నారు. వారికి వుక్కుస్తంభాన్ని తొలిచేటందుకు పురుగుకు శక్యము

Dr K Dayanandaswamy eBooks



కాదు, అలాగే యీ మూలమాయ వారిని చలింపచేసేటందుకు శక్యముకాదు, నిప్పుకు చదలు బట్టెటందుకు యేలాగు శక్యముకాదో అలాగే వారిని చెదగొట్టేటందుకు శక్యముకాదు. 107 ఉన్నది వున్నట్టే వున్నది గనుక అది వ్యాపకముకాదు వ్యాప్యముగాదు. గనుక అది కారణముకాదు, కార్యముకాదు. గనుక యీ శరీరమందు యెన్నటికిలేదు 108 ఆదిమధ్యాంత శూన్యం గనక నిజభక్తులకు బంధమోక్షరహితము చేసును. నిజవస్తువు, నిత్యనిర్గుణ, నిరాకారం, జ్ఞానంలేదు, గనుక వ్యవహారానికి మూలం లేక పోయెను. వ్యవహారంలేనిది నిజస్వరూపం. 109 మునిగినవాణ్ని తీసి బైటవెయ్యవలెను. మేలుకొన్నవాడు నిద్రబోయినవాణ్ని లేపవలెను. 110 గురువాక్యంచేత భ్రాంతిలేనివారికి, నిద్రలేదు, జాగ్రతలేదు, స్వప్నంలేదు. బ్రహ్మానుభవములేదు. సార్వకాలము వొక్కటీరే, కనుక 111 శరీరమందు వున్నది లేకవున్నదిగనుక సార్వకాలం పరిణామ వికారములేక వున్నది ఉన్నది దేహంకారము యెన్నటికికాదు, 112 ఈ శరీరమందు సూర్యుని యందు చీకటి లేనట్టే జ్ఞానం యిందులేదు. అది లేకుంటే శుద్ధసంజ్ఞ. మహాఅద్వైతమే శుద్ధం అనిపించుకుంటుంది 113 యీ గుర్తెరిగే చైతన్యమే అహంకారం ఇది లేకుంటే నిరహంకారం 114 యీ శరీరమందున్నది లేదు గనుక దృష్టాంతంలేదు. ఒక్కటిలేని ఒక్కటి గనుక ఉన్నది యెరుగదు, అందుకే ఎరుక తానుగాడు 115 ఆ యెరుక సూర్యునియందు చీకటివున్నట్టున్నది. యెరుకే అంతఃకరణము గనుక 116 అభేదజ్ఞానం లేనిదే శుద్ధం "యెరుకేలింగశరీరం" యీ దేహమువల్లను యెరుకపుట్టెను, సత్వాత్సంజాయతెజ్ఞానం అని వున్నది గనుక 117 గురుకృపచేత సూర్యునియందు చీకటి పోయినట్టు లేకపోవును. అటుతరువాత వొక్కటైనా వికారంలేకపోవును. అవస్థలకు మూలం యెన్నడులేదు 118 గురువాక్యం చేత సర్వాన్ని తీసుకపోయెగనుక యెరుకే స్వస్వరూప అనుసంధానం అదే మహాకారణదేహం 119 సర్వాన్ని గుర్తెరిగే యెరుకే తుర్యావస్థ, నేను యెరుకగాను, వికారంలేని దేహమందులేనిది సర్వత్రావున్నది 120 ఉన్న దానికి అభిమానంలేదు, ఉన్నదానికి స్థానంలేదు ప్రమాణంలేదు, యీ శరీర మందు వున్నది లేదు గనుక గుణాలులేనిది వున్నది. 121 యెరుకకంటే

Dr K Dayanandaswamy eBooks


విశేషంలేదు వొక్కటైనా వాననలేనిది "పరమానందం" 122 గురువాక్యం చాత వాసనాక్షయము ఆయెను. గురువాక్యం ఇషువంటిది. ఉన్నదానికి వొక్కటైనా అవస్థలేదు. సుఖదుఃఖ రహితమాయెనుగనుక 123 ప్రత్యగాత్మ అనేయెరుకే అభిమాని. మహామాయ అనేక్షేత్రజ్ఞ స్వరూపము సూర్యునియందు చీకటి లేనట్టే యీ శరీరమందు ఆత్మజ్ఞానము యెన్నడు లేదో ఉన్నదానియందు బ్రహ్మ అనే మాటలేదు. 124 యెరుక యెప్పుడు లేకపోతె అప్పుడే నామరూపంలేక పోవును. యెరుకలేకుంటే జ్ఞానంలేదు. సర్వజ్ఞత్వంలేదు, కించజ్ఞత్వంలేదు, 125 జ్ఞానం యెన్నడు లేదు గనుక యేదివున్నదో అదేశుద్ధం, దానికి మొదలు కొనలేదు గనుక అదేఅది, నామంలేదు రూపంలేదు 126 యీ శరీరమందు వున్నది లేకవున్నది గనుక సార్వకాలం అదే వున్నది, మాట్లాడదు, చూడదు 127 త్రిపుటి యేలాగువుండీని వినుట యెన్నడు సంభవించదు. అందుకే యీశరీరమందు వున్నది యెన్నడులేదు. ఉన్నదానికి అర్థమాత్రసౌజ్ఞ 128 ఉన్నది కారణం గాదు, గనుక కార్యాలకు మూలం యెన్నడులేదు, గనుక 129 "యెరుక తోటే నాదంపోయెను. చిత్తేనాదం, చిత్తేకళ, చిత్తెబిందువు, వొక్కటి లేకుంటే అనేకాలు యెన్నడులేవు" 130 "యీ శరీరమందు వున్నదిలేక వుండటమే శుద్ధప్రసాదము. యెంగిలిఅన్నం యెన్నటికికాదు," 131 ఉన్నది యెన్నడు తినదు గనుక ఒక్కటి లేకుంటే అనేకాలకు మూలం యెన్నడు లేదు 132 బింబంలేదు గనుక ప్రతిబింబం యెన్నడులేదు 133 'యీ శరీరమందు వున్నదిలేక వున్నది గనుక వ్యవహారంకించిత్తు సంభవించదు' 134 నిరాకార నిరాభాసమైన దానికి యేలాగుచెప్పను. శక్యంలేదు. గనుక యేమీ చెప్పగూడదు. 135 సాధనములేదు భ్రమకుమూలం అహంబ్రహ్మాస్మి అనే జ్ఞప్తిరూపము గనుక యెన్ని చెప్పిన గురుసాంప్రదాయంలేక, వున్నట్టువడదు 136 ఉన్నదానియందు సూర్యుని యందు చీకటి లేనట్టే పరబ్రహ్మ స్వరూపం యెన్నడులేదు 137 ఉన్నదానికి వికారాలులేవు గనుక పరబ్రహ్మ స్వరూపంవంటిది యెన్నటికికాదు 138 భ్రాంతికి మూలం అదేకనుక గుణత్రయానకు మూలం యెన్నడులేదు. యీ గుర్తెరిగే చైతన్యమునకు మాయాజ్ఞానమని వున్నది 139 యీ గుర్తెరిగే శరీరంకంటే మునుపే నిజస్వరూపం

Dr K Dayanandaswamy eBooks



తానే తానై స్వతస్సిద్ధమై వున్నది 140 ముఖ్యం అరుంధతివంటి నిరాలంబ స్థూలం అరుంధతితోటే ప్రయోజనం వాడికెను. 141 "యీశరీరమందు వున్నది గుర్తెరిగేచైతన్యం విసర్జించితే నిరాలంబమే స్వతస్సిద్ధము" 142 సాక్షిత్వం నిషిద్ధమని గుర్తెరిగేది, స్థూల అరుంధతివంటిది గనుక దానికి ప్రయోజనము తీరెను. 143 ముఖ్య అరుంధతి దొరికెను గనుక యిదిజ్ఞాపకం వస్తే అదేచైతన్యము 144 "అందుకే యీ గుర్తెరిగే చైతన్యం అనే పరబ్రహ్మం నీవుకావు. అది లేకుంటే యేలాగు వున్నదో అదే నిజస్వరూపమనే అచలం" 145 అదిశుద్ధమని కీర్తివాక్కైనా బాధలేదు గనుక శుద్ధం గుర్తెరిగే చైతన్యమని నమ్మకుమా! యిది మహారహస్యం. యింతకంటే అధికంలేదు.

ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే వేదాంత విచారణే
సాందీపవాక్య పంచమ ప్రకరణము
సంపూర్ణం

శ్రీ సద్గురుభ్యోనమః

# అఖండానుభవరహిత ప్రకరణము

శ్లో॥ బ్రహ్మానందం పరమసుఖదం కేవలంజ్ఞానమూర్తిం
ద్వంద్వాతీతం గగనసదృశం తత్త్వమస్యాదిలక్ష్యం
ఏకం నిత్యం విమల మచలం సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం సద్గురుం తన్నమామి ॥

ద్వా, అంటే యెటువంటివారికి తెలియవలె. ఆ ప్రకారం దానికి వున్న దనిచెప్పరాదు. రెండవది మరి వొకటి. అహంకారం వున్నదని చెప్పరాదు.

Dr K Dayanandaswamy eBooks



యీ దేహములో అహంకారం వున్నది. అహంకారం లేనిది వున్నది గురువాక్యంలేక కుదరదు.

అహంకారం లేని స్వరూపం వున్నట్టు తోచును. గురువాక్యానంతరం స్వతఃసిద్ధమేవ.

జ్ఞానభక్తి వైరాగ్యాలు అహంకారానికే - గురువాక్యానంతరం సాధనాసాధ్య, పరామర్శరహితం. శిరచ్ఛేదవత్ - అహంకార రహితమేవ పుణ్యపాపరహితం.

తానులేని తనకు యెవరు కర్త ? సార్వకాలం తానులేని పిమ్మట తానులేని తానే.

నేను యేమీలేదు - నీవు యేమీలేదు - కోటి యేమి చెప్పను ? నేను నీవు లేని తరువాత యేది వున్నదో అది వుండజూచి అదే బయలని నిశ్చ యించుకొని అదే అంతా అని అభ్యాసం చేయవలె. చేస్తేఅది అఖండానుభవ రహితం అగును.

ఏమి చేసినా అదే. యేమి చూచినా అదే. యేమి మాట్లాడినా అదే. మాటిమాటికి అదే. విన్నా అదే. చెప్పినా అదే.

అది యెటువంటిదో అటువంటిదే అంతా. దానికి నామంలేదు. రూపం లేదు. అంతాతానే - తానేఅంతా. తానులేని తాను - నిజస్వరూపం అంతా - తనకు పుట్టుకలేదు. వునికిలేదు. యెప్పుడు యేకప్రకారం సర్వకాలం మౌనం కర్తాభోక్తాతాను - తానులేని తాను - తానులేనితనకు తానువుంటే యెరుక వున్నది - మరుపువున్నది - నేనులేకుంటే రెండూ లేవు.

నేను లేనిది యెప్పుడు వున్నది - నేనువుంటే అది నేను కలిసి వున్నట్టు వుంచుంది. గనుక నేను అనే యెరుకే అహంకారం. అహంకారం లేనిదానియందు అహంకారం కప్పినట్టు తోచినది. గనుక కప్పుతీస్తే పుట్టుక చావు లేనిదే వున్నది. అహంకారం తనను యెరుగును - దేహాదిపదార్థాలను యెరుగును. అహంకారం లేనిదాన్ని యెరుగదు.

Dr K Dayanandaswamy eBooks



"అహంకారమే జగత్తుకు వేదశాస్త్రిలకు బీజం. విత్తనం జ్ఞానస్వరూపం అదే." కర్మస్వరూపం అదే అహంకారము లేనిదానికి జ్ఞానకాండ యెందుకు ? కర్మకాండయెందుకు ? తానే నిర్మలజ్ఞానం. తానే నిజజ్ఞానం తానే నిజబోధ, తానే ఆద్యంతరహితం. తాననేటివృత్తి నాశరహితం. తానే వృద్ధి క్షయ రహితం - తానుకొట్టదు - తానుకొట్టబడదు. తాను యేమిటిని కొట్టుఛాడుతాను యేమిటిని చంపుఛాడు - సచ్చిదానందరహితుడు తాను అయివుంటే మంచిది.

ఇదిగాక తాను మరివొకడుకాడు. దేహముకాదు - తానేతాను, తాను తాను అంటే యెరుక. తాననుట యెరుకకాదా - సుషుప్తియందు - వున్నదే అని సంశయ పడితే రెండోది యేమీ లేనిది - యెరుకే అన్నది - హీనవికారమైన యెరుక యేమీయెరుగక ఉండును. అది ఉన్నదా లేదా యేది సత్యం

ఆచార్యప్రసాదం గలవారికి వున్నది, లేనిది, యెరుక - ప్రసాదమంటే అన్నమని భ్రమతోచిని, 'ప్రసాదమంటే అనుగ్రహము.'

శ్లో॥ ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోపజాయతే
ప్రసన్న చేతసోహ్యాసు బుద్ధిః పర్యవతిష్ఠతి ॥

అని వున్నది గనుక సార్వకాలం వొకప్రకారం వుండును గనుక, నేను పోతే అంతాపోయె, నేనువుంటే అంతా వున్నది, నేను లేకుండ చెప్పిన వారు గురువులు.

"జ్ఞాన భక్తి వైరాగ్యాలులేవు, యెవరు గురువులు, వినేవారుయెవరు, చెప్పేవారు యెవరు, భ్రాంతికి మూలం యెవ్వరు? భ్రాంతికి మూలం నేను," నా దేహం నా మనసు నాచిత్తం నా చీరె నా రవికెనాముంత నా చెంబు నేనువేరే దేహంవేరే, నేను దేహమును గుర్తెరుగుదును, దేహమునన్ను గుర్తెరుగదు, నన్ను నేను యెరుగ, దేహాదిపదార్థాలను యెరుగుదు, సర్వం నేను లేకుంటె సుఖములేదు దుఃఖంలేదు. యింతకంటె దొడ్డదిలేదు, యిటు వంటివారు దొరికేది బహుదుర్లభము,

Dr K Dayanandaswamy eBooks



బహుమార్గు నేనులేదు, తానే అంతా, వ్యవహారములేదు, నేనే అంతా అని వెరువకచేస్తే తప్పు.

సర్వకాలంయెరుకకు వెరచి పరిపూర్ణమును అవలంబించితే చాలు, వొక్కటే వ్యవహారము, అంతా తానే, తానే అంతా, ౧౦౦ అంతా తానేఅని దేహపతన పర్యంతం యీలాగు యుక్తివుంటే వ్యవహారానకుపనిలేదు, యిది సిద్ధాంతం, యిదేసత్యం యిదే మహారహస్యం, మహాగూఢం, యేమీలేదు.

మళ్లా నేనువుంటే జ్ఞానం వున్నది, అజ్ఞానం వున్నది, అహం అంటే అహంకారం, అహంకారము అంటే అహం, నేనుఅనేది దేహములోవున్నది, దేహములో నేను నిజమైతే అంతా నిబద్దే, నేను లేకుంటే అంతా ఏమీలేదు, నేను వొకకాలమందు వుండేది వొకకాలమందు లేకపోయ్యేది,అహంకారానకు స్వభావం నేను గనుక లేకవుంటే లేనిమనస్సు లేనేలేదు, లేనిమాయ లేనే లేదు, గనుక లేనిమనస్సు లేకవుంటే వారు పుణ్యపాపరహితులు, జన్మ మరణరహితులు, నిష్టానేమ పర్యవసాన పరిసమాప్తి ॥

"శ్రుతి॥చిదః । ఇత్యుపదేశః । చిత్తమితి।కా ఉపదేశః । ఏవంస్థూల అరుంథతి । దర్శనద్వారా ముఖ్యఅరుంధతి । దర్శనవత్ । చిత్వా । ఇత్యు ప దేశః । జీవత్వం చైతన్యం బ్రహ్మక్షేత్రజ్ఞ । లక్షణాఖ్యం । పరాప్రకృతి త్వాత్ । చైతన్యదర్శనమేవ । స్థూల అరుంధతి దర్శన బ్రహ్మదర్శనమేవ । ముఖ్యఅరుంధతిదర్శనం శఖ్యత్వాత్ రూపరహితమేవ । సూక్ష్మాత్మనామ దర్శనంచ చ్ఛిద్రహితత్వాత్ చిదేహతత్వయితి । బోధేనాఖిలా । బోధామూ ర్ఖానాం ఉపదేశార్థం విధీయతే ॥"

శ్లో ॥ కర్మశాస్త్రికులో జ్ఞానం తార్కేనైవాస్తెనిశ్చయః
సాంఖ్యయోగేభిషాపన్నః శాబ్దికాశత తత్పరః॥
ఏకం ఏవో వేదాంతజ్ఞాన స్వానుభూతి విరాజితే ॥

ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షితప్రభావే, వేదాంతవిచారణే,
అఖండానుభవరహితం షష్ఠమ ప్రకరణము
సంపూర్ణం.
శ్రీసద్గురు చరణారవిందార్పణమస్తు

Dr K Dayanandaswamy eBooks



శ్రీ శివరామ దీక్షితీయమను - బృహద్వాశిష్ట అచలబోధ సిద్ధాంతమునందు చలాచలవాక్యములకు హైద్రాబాదు మహారాజ్ గంజ్ వాస్తవ్యులయిన శ్రీమద్భాగవతశ్రీ కృష్ణదేశికులవారిచే వ్రాయబడిన

**

# సద్దృష్టాంతములు

## (ప్రమాణములు)

—: నిదాఘఋభుసంవాదము :—

శ్లో॥ సర్వవాచావధిః బ్రహ్మం । సర్వచిత్తావధిర్గురుః ।
సర్వదోషావధిః శూన్యః । స్వస్వాత్మా న సంశయః ॥ 1

శ్లో॥ సర్వవర్జిత చిన్మాత్రం । సర్వానందమయః పరః ।
సర్వతేజః ప్రకాశాత్మా । స్వస్వాత్మా న సంశయః ॥ 2

శ్లో॥ అయం పదార్థరహితః । ఇదం శబ్దార్థవర్జితః ।
అహం పదార్థశూన్యశ్చ । స్వస్వాత్మా న సంశయః ॥ 3

శ్లో॥ సర్వానుభవనిర్ముక్తః । సర్వధ్యాన వివర్జితః ।
సర్వజ్ఞాన కళాతీతం । స్వస్వాత్మా న సంశయః ॥ 4

శ్లో॥ అహం వాక్యార్థతోదూరః । బ్రహ్మాస్మీత్యతిదూరతః ।
శాంతం బ్రహ్మాస్మివాక్యాంతం । స్వస్వాత్మా న సంశయః ॥ 5
తచ్ఛబ్దవర్జస్త్వం శబ్దహీనో । వాక్యార్థవర్జితః ।
క్షరాక్షర విదిర్ణోయం । స్వస్వాత్మా న సంశయః ॥ 6

శ్లో॥ యత్ర మంత్ర మమంత్రంవా । మాయా విద్యా న విద్యతే ।
ద్రష్టృదర్శన దృశ్యాది । స్వస్వాత్మా న సంశయః ॥ 7

Dr K Dayanandaswamy eBooks


శ్లో॥ అఖండైకరసో నాయం । ఆనందోఽస్మీతి వర్జితః ।
సచ్చిదానంద హీనోఽయం । స్వేషాత్మా న సంశయః ॥ 8

శ్లో॥ సనిర్దేష్టు మశక్యోఽయం । వేదవాక్యై రగమ్యతః ।
స్యాత్తేనాను భవాద్దూర । స్వేషాత్మా న సంశయః ॥ 9

శ్లో॥ యచ్చకించి ద్బహి ర్నాస్తి । కించిదంతః క్రియా నచ ।
యస్యలింగం ప్రపంచంవా । స్వేషాత్మా న సంశయః ॥ 10

శ్లో॥ నాస్తియస్య శరీరంవా । నజీవో భూతభౌతికః ।
వార్తావా జ్ఞాన మేకంవా । స్వేషాత్మా న సంశయః ॥ 11

శ్లో॥ యస్యకారణ కార్యంవా । భోగ్యంవా భోగమేవవా ।
నాస్తిరూపం నామవాపి । స్వేషాత్మా న సంశయః ॥ 12

శ్లో॥ యస్యాత్మావప్యనాత్మావా । నాస్తివర్ణాదికం క్వచిత్ ।
సద్వాసద్వా స్థితంవాపి । స్వేషాత్మా న సంశయః ॥ 13

శ్లో॥ సత్యాసత్యా యస్యనాస్తి । యస్యనాస్తి క్షరాక్షరం ।
గుణంవా విగుణంవాపి । స్వేషాత్మా న సంశయః ॥ 14

శ్లో॥ యస్యవాచా మవాచంవా । శ్రవణం మననం నచ ।
గురుశిష్యాది భేదోవా । స్వేషాత్మా న సంశయః ॥ 15

శ్లో॥ యస్యనాస్తి ప్రపంచోఽయం । వేదా లోకా స్సురాసురాః ।
యత్తదాద్యంతక్షయం శూన్యం । స్వేషాత్మా న సంశయః ॥ 16

శ్లో॥ యత్రధర్మ మధర్మంవా । శుద్ధం వా శుద్ధమన్వపి ।
యత్రకాల మకాలంవా । స్వేషాత్మాన సంశయః ॥ 17

శ్లో॥ యత్రసర్వ మసర్వంవా । యత్రాత్మా బ్రహ్మనిర్ణయః ।
నిశ్చయా నిశ్చయంవాపి । స్వేషాత్మా న సంశయః ॥ 18

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ ఆత్మనిర్ణయ మేత త్తే। నిదాఘ కథితం మయా।
సకృ చ్ఛ్రవణమాత్రేణ। బ్రహ్మైవ భవతిస్వయం ॥ 19

—: సదానందయోగి శతకము :—

గీ॥ అతి రహస్యంబు బట్టబయ•లౌ ననంగ
వినియు దెలియ రదేమొకో•వెర్రిమతులు
మాయబలమేకదా యింత•మరుగుజేసె
నవ్యతరభోగి శ్రీ సదా•నందయోగి.

శ్రు॥ జగద్విలక్షణం బ్రహ్మ-బ్రహ్మణోన్యం నకించన
బ్రహ్మాన్యం భాతిచేన్మిధ్య- యధా మరు మరీచికా. 1

శ్రు॥ యత్రనాన్య త్పశ్యతినాన్యచ్ఛృణోతినాన్యద్విజానాతిస భూమా. 2

శ్రు॥ కార్యోపాధి రయంజీవః - కారణోపాధిరీశ్వరః
కార్యకారణ తాం హిత్వా-పూర్ణబోధోవశిష్యతే. 3

శ్రు॥ నారాయణా త్పరంవస్తు-తస్మిన్నాహం కదాచన
గుణత్రయం నవిద్యంతే - వికారరహితం సదా. 4

శ్రు॥ సత్యం జనవిరోధాయ అసత్యం జనరంజకం. 5

-•- సీతారామాంజనేయో క్తి. -•-

గీ॥ ఆదిమద్యాంతములు లేని • యట్టి ప్రకృతి
ఆదిమద్యాంతములు గల • దయ్యుతోచె
ఆదిమద్యాంత రహితా ద్వ • యాత్మనకును
ఆదిమద్యాంతములు గల్గ • నావరించె. 6

శ్రు॥ సత్యంచానృతంచ సత్య మభవత్ 7

Dr K Dayanandaswamy eBooks

శ్లో॥ క్రమేణాహం క్రమేణత్వం-క్రమేణోపాసకో జనాః । 8
క్రమేణేశ్వరభావత్వం-క్రమమూల మిదంజగత్ ॥

—: వసిష్ఠోక్తి :—

శ్లో॥ క్షర స్సర్వాణిభూతాని-కూటస్థోక్షర ఉచ్యతే ।
ఉత్తమః పురుష స్త్వన్యః-పరమాత్మేత్యుదాహృతః॥ 9

—♦ భగవద్వచనం ♦—

శ్లో॥ నజాయతే న్రమియతేవా కదాచిన్నాయం భూత్వాభవితావాన భూయః।
అజోనిత్యః శాశ్వతోయం పురాణో నహన్యతే హన్య మానేశరీరే॥10

శ్లో॥ నైనం ఛిందంతి శస్త్రాణి-నైనం దహతిపావకః।
నచైనం క్లేదయంత్యాపో-నశోషయతి మారుతః॥
అచ్ఛేద్యోయ మదాహ్యోయ-మక్లేద్యోశోష్యఏవచ।
నిత్యః సర్వగతస్థాణు-రచలోయం సనాతనః॥ 11

శ్లో॥ ద్వంద్వైర్విముక్తా స్సుఖదుఃఖసంజ్ఞైర్గచ్ఛంత్యమూఢాః పదమవ్య
యంతత్ ॥

శ్లో॥ నతద్భాసయతేసూర్యో-న శశాంకో న పావకః ।
యద్గత్వాన నివర్తంతె-తద్ధామ పరమం మమ ॥ 12

శ్లో॥ ద్వావిమౌ పురుషౌ లోకె-క్షరశ్చాక్షరమేవచ ।
క్షర స్సర్వాణిభూతాని ॥ 13

శ్లో॥ యస్మాత్క్షర మతీతోహ-మక్షరా దపిచోత్తమః ।
అతోస్మి ల్లోకవేదేచ-ప్రథితః పురుషోత్తమః ॥ 14

శ్లో॥ మాయావిద్యద్వయోర్మిథ్యా-చిదాభాసాద్వయోర్నహి ।
అఖండైకరసం బ్రహ్మ-తదాత్మానం సునిశ్చితం ॥ 15

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ మత్స్థాని సర్వభూతో న-చాహంతేష్వవస్థితః ।
అనాది మత్పరంబ్రహ్మ-నసత్తం నాసదుచ్యతే ॥ 16

—— అద్దములో నగరమువలె ——

శ్లో॥ అనాదిత్వా న్నిర్గుణత్వా-త్పరమాత్మాహ మవ్యయః ।
శరీరస్థోపి కౌంతేయ-నకరోతి నలిప్యతే ॥ 17
వ॥ పరిపూర్ణ ఆత్మ దేహములో యెట్లా యిమిడేని?

శ్లో॥ తద్విష్ణోః పరమం పదం సదా పశ్యంతి సూరయః । 18

శ్లో॥ తతః పదంతత్పరిమార్గితవ్యం యస్మి౯గతా ననివర్తంతిభూయః ।19

శ్లో॥ ఉల్కాహస్తో యథాకశ్చి-ద్ద్రవ్యమాలోక్యతాంత్యజేత్ ।
జ్ఞానేన జ్ఞేయమాలోక్య-పశ్చాద్జ్ఞానం పరిత్యజేత్ ॥ 20

శ్లో॥ అజ్ఞాన కలుషం జీవం-జ్ఞానాభ్యాసాద్వినిర్మలం ।
కృత్వా జ్ఞాన స్వయం నశ్యే-జ్జలం కతక రేణువత్ ॥ 21

శ్లో॥ షడ్వింశః పురుషోత్తమః ॥ 22

శ్లో॥ పంచవిగ్ంశ ఆత్మా భవతి ॥ 23

శ్లో॥ నవ్యక్తః పూర్వమస్త్యే వ-నపశ్చాచ్చ వినాశతః।
ఆదావంతె చయ న్నాస్తి-వర్తమానే పితతదా॥ 24

24 వ-తత్వం-ప్రకృతి.

శ్లో॥ క్వచద్వైతం క్వచాద్వైతం శ్వేమహీస్థిత తస్యమే ।
క్వప్రారబ్దాదికర్మాణి ॥

25 దో తత్వంపురుషుడు,

శ్లో॥ ఆత్మైవమ్మాయా,

Dr K Dayanandaswamy eBooks



## 26 వ-తత్వం పురుషోత్తముడు.

శ్లో॥ సత్వాత్సంజాయతే జ్ఞానం. 27

శ్లో॥ అశరీరం సర్వదా అస్తి-శరీరం రహితం సదా ।
ఇయమేవ సద్యో ముక్తి-రన్యథా భ్రమకారణం॥ 28

శ్లో॥ నాస్తిసత్యం విచారేస్మిన్నుత్పత్తి శ్చాండపిండయోః మత్థాని
సర్వభూతాని నచాహంతేషవస్థితః ॥ దర్పణస్థ నగరం. 29

క॥ అణువనియును విభువనియును
సణువిభువులు నాత్మగావు • యవిమనువనియుఁ
ఘనతర్కవాదభేదము
లను దగులుటగాక నిష్క • ళం బెవ డెరుగుఁ 30

—: భావార్థదీపిక :—

సర్వదా మాం అహం న వేద । ప్రత్యక్చైతన్య మాయారహిత త్వాత్ । తస్మాత్కదాచిన్మాయయా వేద । మాయయానవేద । ఆదర్శన స్వభావాత్ । అవ్యక్తమితి ప్రసిద్ధమేవ । అవ్యక్తంనామ ఆదర్శనం । ఆదర్శ నాదాపతితాత్పునశ్చ దర్శనంగతా । ఇతిస్మృతేః । విద్యుదభ్రానిమేషవత్ । వర్షవత్ । పాషాణాగ్నివత్ । మధనాగ్నివత్ ; వసంత కాలేగహనే అగ్ని జాతవత్ । ఖద్యోతవత్ । తస్మాదగ్నిః సర్వదా । అంతరే నాస్తి బాహ్యే నాస్తి । ద్వైతాపేక్షయా కాష్టాది సహాయేన అస్త్యేవసామర్థ్యేనచతత్వాతు । స్వయంప్రకాశమానత్వాత్ । ఉష్ణస్వభావాత్ । దాహక సామర్థ్యత్వాత్ । యావత్పర్యంత మస్తి తావత్పర్యంత మేవా ప్రగల్భాః । తద్వచ్చిదగ్నిః । తస్యమూలంనాస్తి । ఆగంతుకత్వాత్ । సామర్థ్యేన ప్రసిద్ధః । యావదస్తితా వత్పర్యంత మే అస్తీతిభ్రమః విచారరహితత్వాత్ । విచారేణ అస్త్యతిసర్వ శూన్యమేవ । గర్జితవత్ । శంఖనాదవత్ భేర్యాది వాద్యవిశేషవత్ । అట్ట హాసవత్ । దుఃఖవత్ । ఉదరరోగవత్ । తద్వత్కదాచిత్కామేవశశవిషాణ

Dr K Dayanandaswamy eBooks



వత్। వంధ్యాపుత్రవత్। ఖంపుష్పవత్। చిదగ్నిః। అసద్భావత్వాత్।నరశృంగ వత్। తస్మాత్మిధ్యాజ్ఞానేన మిధ్యాభ్రాంతిః। మిధ్యాజ్ఞానస్యలక్షణం కిం క్షేత్రాదికం నామకిం। శరీరాధికం జానాతి। విజానాతి। విజ్ఞానమితి ప్రసిద్ధమేవ। విద్యేతి। ప్రకృతిరితి। పురుష ఇతి। ఆత్మేతి। క్షేత్రజ్ఞ ఇతి। సచ్చిదానందమితి। పరమాత్మే ఇతి। పరమేశ్వర ఇతి। కూటస్థ ఇతి। బ్రహ్మేతి। ద్రష్టేతి। శ్రోతేతి। విజ్ఞాతేతి। ఏతాని మిధ్యాజ్ఞానస్వరూపాణి। జ్ఞానమేవ జీవోపాధిః। తస్యైవ అద్వైతసంజ్ఞ। అభేదసంజ్ఞ। నిర్గుణసంజ్ఞ। మాయా విద్యేత్యాది సంజ్ఞ। తస్మాత్ వేదనేన వేదనం। మిధ్యేతిదృఢాభ్యాసః। తదాచిజ్జడ భ్రాంతి రహితః। జన్మాది భ్రాంతిరహితశ్చ। సర్వశూన్యేన సర్వశూన్యమితిదృఢనిశ్చయ ఏవ విచారస్య ఫలం। సఏవ బంధ మోక్ష రహితః। జ్ఞానాజ్ఞాన రహితత్వాత్। తం కోవేద। అంధపురుషద్వయవత్। అలం విస్తారభయాత్॥ భావార్ధదీపికా సమాప్తః

—: అనుభవామృతము :—

శు౧॥ శుభమహ మవాస్స్యేమీతి। వేదనరహితేనవదతి। తత్సమయే అహంవృత్తి శూన్యత్వాత్। సుఖం కోవేద। దుఃఖం కోవేద। జ్ఞానస్య మూలం కిం। అజ్ఞానస్య మూలం కిం। కోవేద। అహం వృత్త్యాఖ్యాంజీవోపాధి విలయేసతి। తస్మిన్కాలే వేదనమస్తి

వానవా। యధా హంజాయతే। తధావదతి। అహమితి తత్వమితి। జ్ఞానమితి। విజ్ఞానమితి। భేదమితి। అభేదమితి। బ్రాహ్మణోహం। చండాలోహం। నిర్గుణః। సగుణః। ఇతివ్యవహారో వినివృత్తే స్వభావః। వర్ష సమయే। గర్జితాది పటాటోపవత్। సకాలే సత్యవద్భాతి। అగ్నివత్। సూర్యవత్। చంద్రవత్। తద్వత్కదాచిత్ కమేవజ్ఞాపకః। అంధకార వతు। జ్ఞాపకరహితః। విచారవతాం ఉభయరహితః। అహంవృత్త్యాఖ్య జ్ఞాపకరహితత్వాత్। కదాచిదాస్యపి। సర్వశూన్య నిశ్చయః। అయమేవ। జీవాఖ్యోపాధిరహితః। తస్మాత్; నవిచారవతః॥ యేమీలేదు, నేను యేమి లేద్దు। సర్వదా ఇదమేవవిచారః। ఇదమేవ నిజగురూపదేశః। వ్యవహార

Dr K Dayanandaswamy eBooks



కాలే భోజనకాలేచ దృఢాభ్యాసః । అయమేవ చిజ్జడరహితః । క్షేత్ర క్షేత్రజ్ఞ రహితః । సగుణ నిర్గుణరహితః । ప్రకృతి పురుషరహితః । ఈశజ్జీవర హితః । సదసద్రహితః । జ్ఞానాజ్ఞాన రహితః । విద్యావిద్యారహితః । భేదాభేదరహితః । పుణ్యపాపరహితః।ధర్మాధర్మరహితః। ప్రవృత్తి నివృత్తి రహితః జీవేశ్వర రహితః । కూటస్థ బ్రహ్మరహితః । బాహ్యే సర్వశూన్య మితిస్మృతేః। అంతరె అహం సర్వశూన్యమితి స్మృతేః। అయమేవ సర్వేషాం భావార్థః । ఏషః పరిసమాప్తిః । నశ్రౌతస్మార్తానామావశ్యకం । సర్వేషాం భుక్తవదుపేక్షా రహితత్వాత్ । జ్ఞానస్య మూలం । సర్వశూన్యమితి । వాగ్వ్యా పారమాత్రమేవ విచార రహితానాం ప్రయోజనం । తత్థరాదీనాం స్వభావ వత్ । మూర్ఖానాం మూలం నాస్తి ॥

అనుభవామృతము సమాప్తం

—: సర్వార్థసారము :—

సీ॥ శ్రీదేశికోత్తమ ♦ చిన్మయచిద్రూప
విన్న వించెద నొక ♦ విషంబున్న
నమలంబు నద్వయ ♦ మగుణ మవ్యక్తంబు
నగు నిరామయ కేవ ♦ లాత్మయందు
నామరూపక విని ♦ర్ణయ కారణంబగు
నీజగద్ద్వైతవ ♦ మెట్లు గలిగె
ననిన నిట్లనియె ని ♦ రాకారమున నన్య
మొదవు నా చిత్తంబు ♦ జదరువలన

గీ॥ మిగుల నాభాసమయ్యె న ♦ విద్యసుమ్ము
భ్రాంతిచే జూడ విశ్వమై ♦ పరిణమించె
తెలివిచే జూడ నాత్మయై ♦ తేజరిల్లు
గాన వేరొండు వస్తువు ♦ గానబడదు.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ ఆత్మదప్ప నింక ♦ నన్యంబు లేదంటి
రింక భ్రాంతి దోచ ♦ నితర మేది
యెట్లు భ్రాంతిగలిగె ♦ నెవ్వరి కది దోచె
నానతియ్యవలయు ♦ ననిన జెప్పె.

గీ॥ తోచెనని చెప్పినందున ♦ తోచె శంక
పుట్టెనని చెప్పదలచిన ♦ మొట్టమొదలు
నామరూపగుణాది వ♦ ర్ణములు లేవు
దానపుట్టిన దని చెప్ప ♦ తగవుగాదు.

క॥ కావున నిది పుట్టుటలే
దావిర్భవ మగుటలే ద ♦ నాద్య మనంతం
బై వెలయు నిండి వదలక
నే వికృతులులేక నడరు ♦ నేక విధమునన్.

గీ॥ వినుము సుప్తికి తెలివి యే ♦ విధముచేత
ధర్మమగుచుండు నాత్మత ♦ త్వమున నటుల
కారణములేని కార్యమై ♦ కానబడుచు
దాననేతోచు విశ్వంబు ♦ దాన నణగు.

సీ॥ జన్మప్రవృద్ధి నా ♦ శంబులన్నవి లేక
నామరూపంబు లె ♦ న్నటికి లేక
స్థూల సూక్ష్మంబులు ♦ క్షుత్పిపాసలు లేక
శోక మోహాదుల ♦ శుద్ధిలేక
కర్తృత్వ భోక్తృత్వ ♦ కర్తవ్యములు లేక
రక్తశుక్లాది వ ♦ ర్ణములు లేక
ఖేద మోద వినోద ♦ భేదంబులును లేక
పరికింప పుణ్యపా ♦ పములు లేక

Dr K Dayanandaswamy eBooks



గీ॥ నెరుక మరుపు లేక ♦ నెందున నంటక
నియతి లేక తెలివి ♦ నిద్రలేక
పగలు రాత్రిలేక ♦ భాసిల్లు నెయ్యది
యది నిజస్వరూప ♦ మమలహృదయ.

—: వేమన శతకము :—

గీ॥ ఎరుక బ్రహ్మమనెను ♦ యిల శంకరార్యులు
తెలివి బ్రహ్మమనుచు ♦ దెలిపె వ్యాసు
లెరుక తెలివి, రెంటి ♦ నెరుగడు వేమన్న
విశ్వదాభిరామ ♦ వినురవేమ.

శ్లో॥ వాచాతీతం మనోతీతం । భావాతీతంచ తత్పదం
జ్ఞానాతీతం నిరంజన్యోః । కళయాసూక్ష్మభావయేత్॥ 36

—: భాగవతము :—

నయత్రవాచో నమనో నసత్వం
తమోరజోవా మహదాదయోమి
నప్రాణబుద్ధింద్రియ దేవతావా
నసన్నివేశః ఖలు లోకకల్పః.

నస్వప్న జాగ్రం నచతత్సుషుప్తం।నఖంజలం భూరనిలోగ్నిరర్కః
సుషుప్తివచ్ఛూన్య వదప్రతర్క్యః । తన్మూలభూతం పదమామనంతి ॥

—: రామ స్తవరాజము :—

సీ॥ అఖిల ప్రపంచంబు ♦ లణగిన యవ్వల
యందును సర్గాది ♦ యందు శాంత
మగు రూపమొక్కటి ♦ యవశిష్టమయి యుండు
నస్తమించన్ని స్సూర్యు న ♦ ట్లతండు

Dr K Dayanandaswamy eBooks



యజరు డనామయు ♦ డజు డాది దేవుండు
పరమాత్మకుడు సదా ♦ శివుడు దాన
సర్వమూలంబును ♦ సర్వంబు జేయుచు
సర్వాత్ము డన సడి ♦ సన్నవాడు

గీ॥ నిగమ వాగ్గోచరుడుగాక ♦ నిగుడు నెవ్వ
డరయ మోక్షంబునం దతి ♦ వ్యక్తు డెవ్వ
డతని కాత్మాదినామంబు ♦ లరసిచూడ
కల్పితంబులు గాని ని ♦ క్కములుగావు.

క॥ విదితంబుగ నద్దేవుని
సదమల రూపంబునందు ♦ సంక ల్పోర్మల్
బొదలుచు విచ్చుచు వెలుగును
మదివిస్మృతిచేయు నెండ ♦ మావులభంగిన్.

—: సీతారామాంజనేయము :—

క॥ నే ననిన తనువునకు నభి
మానమునకు నర్థమగు ప్ర ♦ మాదము వలనన్
గాన నివిరెండనర్థము
లౌనే ననునేన కేవ ♦ లాత్ముడ ననఘా.

గీ॥ ఇతర సంకల్పములులేక ♦ యెపుడు తాను
సచ్చిదాత్ముడ నని సుప్ర ♦ సన్న వృత్తి
తన్నుగనువాని చిత్తంబు ♦ తనకుదానె
పొలయు తనయంద నింధనా♦ నలము పగిది.

వచనం॥నీవు దేహాది వ్యతిరిక్తుండ వగుటంజేసి జన్మాస్తిత్వ వృద్ధిత్వపరిణా
మాపక్షయ వినాశంబులును, బాల్య కౌమార వయోజరావస్థలను,

Dr K Dayanandaswamy eBooks



వర్ణాశ్రమకుల గోత్ర నామ రూప దేశకాలాది కంబులును, స్థూలత్వ కృశత్వ దీర్ఘత్వ హ్రస్వత్వ నీలత్వ రక్తత్వాదికంబులును, నిరీంద్రియుండవగుటం జేసి వచనాదాన విసర్గానంద కర్మంబులును, శబ్ద స్పర్శ రూప రస గంధ విషయ సంఘంబును, అప్రాణుండవగుటం జేసి, చలనవళన, ధావనా, కుంచనా, ప్రసర నాదికంబులును, క్షుత్పిపాసాదికంబులును, అమనస్కుండ వగుటంజేసి, సంకల్ప వికల్పంబులును, రాగద్వేష కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్య యీర్ష్య అసూయ దంభ దర్పాహంకా రేచ్ఛాతృష్ణా విచికిత్సా శ్రద్ధా లజ్జా దయభయా శోకా ధైర్యాధైర్య దైన్యాదికంబులును, నిత్యానిత్య వివేక వైరాగ్య శమ దమోపరతి తితిక్షా శ్రద్ధా సమాధానముము ముక్షు శ్రవణ మనన నిధిధ్యాసజ్ఞానాజ్ఞానాదికంబులును' ధీవిలక్షణుండవు నిరహంకారుండవగుటం జేసి, వక్తృత్వదాతృత్వ' గంతృత్వ, విసర్జత్వానంద త్వంబులును, శ్రోతృత్వ, స్ప్రష్టత్వ, ద్రష్టృత్వ, రసయిత్వ, ఘ్రాతృత్వంబులును, కర్తృత్వ భోక్తృత్వ, జ్ఞాతృత్వ, మంతృత్వ, హంతృత్వ, మాతృత్వ, ధ్యాతృత్వాదికంబులును, నీకు లేవు. నీవు కేవల చిద్రూప ప్రత్యగభిన్న బ్రహ్మ చైతన్య మాత్రుండవు, గావున నేను శరీరేంద్రియప్రాణ మనోబుద్ధి చిత్తాహంకారంబులునుగాను. స్వయం ప్రకాశ సచ్చిదానందస్వరూపాత్ముండ నని నిన్ను నీవు విలోకించునమాధి సమయంబునసకల వికారసమన్వితమనోరహితుండవు కావే.

కం॥ తనుదా గానని మనుజుని
మనము నిరోధింపబడక ♦ మసలుచు దిరుగున్
తనుదా గనిన పురుషునె
మ్మనమానందాబ్ధియందు ♦ మగ్నత బొందున్

మ॥ వనితానందన చందనాది విషయ ♦ వ్రాతంబులంబొంది చ
య్యన నంతంతకు సొక్కు నెమ్మనము బ్రహ్మానందవారాశి వ్రా

Dr K Dayanandaswamy eBooks



సన యొక్కించుక సోకెనేనియు వినా ♦ శంబొందు నానాద్రు పు
ష్పనటద్భృంగము చంపక ప్రసవసం ♦ స్పర్శా ప్తిగూలుంగతిఁ.

శు॥ బ్రహ్మణోన్యం నకించన.

—: భాగవతదశమస్కంధము :—

దిగ్గన నశరీర వాణి దివినిట్లనియెఁ.

**వచనం॥** అశరీరవాణి అంటె ఆకాశవాణి

ఆకాశశరీరం బ్రహ్మ, ఆకాశాత్మా

శు॥ ఆకాశస్యగుణః శబ్దో నిశ్శబ్దో బ్రహ్మ ఉచ్యతే॥

శ్లో॥ ఇంద్రియాణి పరాణ్యాహు । రింద్రియేభ్యః పరంమనః
మనసస్తు పరాబుద్ధి ర్యో బుద్ధేః పరతస్తుసః
అనాహతస్య శబ్దస్యతస్యశబ్దస్య యోధ్వనిః
ధ్వనిరంతర్గతం జ్యోతిః జ్యోతిరంతర్గతంమనః
తన్మనోవిలయం యాతి తద్విష్ణోః పరమంపదం॥

—: అవధూతగీత :—

శ్లో॥ ఆత్మానం సతతం విద్ధి । నిర్వికారం నిరంతరం
అహంధ్యాతా పరంధ్యేయ । మఖండంఖండ్య తేకధం ॥

శ్లో॥ నఘటోనఘటాకాశో । నజీవోజీవవిగ్రహః ।
కేవలం బ్రహ్మసంవిద్ధి । వేద్యవేదక వర్జితం ॥

శ్లో॥ వేదానలోకో నసురా నయజ్ఞా । వర్ణాశ్రమా నైవకులైవజాతిః ॥
నధూమమార్గోనచదీప్తిమార్గో । బ్రహ్మైకరూపం పరమార్థతత్వం ॥

శు॥ అద్వైతంకేచిదిచ్ఛంతి । ద్వైతమిచ్ఛంతి చాపరే
సమంతత్వం నజానంతి । ద్వైతాద్వైత వివర్జితం ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ వ్యాప్యవ్యాపక నిర్ముక్త । స్త్వమేకః సకలం యది ।
ప్రత్యక్షంవాపరోక్షంవా । హ్యాత్మానం మన్యసే కథం ॥

శ్లో॥ స్వరాది వర్ణరహితం । శబ్దరూప వివర్జితం।
కథంయాంతి సమం తత్వం । మనోవాచా మగోచరం॥

శ్లో॥ మాయాతీతం కథంవేత్సి । మాయాస్థానం నవిద్యతే।
తత్వమేకమిదం సర్వం । వ్యోమా కారం నిరంతరం ॥

శ్లో॥ మహదాది జగత్సర్వం । నకించిత్ప్రతిభాతిమే ।
బ్రహ్మైవ కేవలం సర్వం।కథం వర్ణాశ్రమస్థితిః ॥

శ్లో॥ నపుంసకత్వం పుంస్త్వంచ । స్త్రీత్వంమేనచకల్పనా ।
సానందంవా నిరానందం । ఆత్మానం మన్యసే కథం॥

శ్లో॥ నహిపంచాత్మకో దేహో । విదేహోవిద్యతే నహి ।
ఆత్మైవ కేవలం సర్వం । తురీయంతు కథం త్రయం ॥

శ్లో॥ నబద్ధోనైవ ముక్తోహం । నచాహం బ్రహ్మణః పృథక్
నకర్తానచభోక్తాహం ।వ్యాప్యవ్యాపక వర్జితం॥

శ్లో॥ నగురు ర్నోపదేశశ్చ ।నచోపాధి నమేక్రియాః
విదేహంగగనంవిద్ధి । విశుద్ధోహం స్వభావతః॥

శ్లో॥ యది సర్వగతో దేవః । స్థిరః పూర్ణోనిరంతరం ।
అంతరంహి నపశ్యామి । సబాహ్యాభ్యంతరంకథం॥

శ్లో॥ నజాతోహం మృతోవాపి । నమేకర్మ శుభాశుభం ।
విశుద్ధం నిర్గుణం బ్రహ్మ । బంధముక్తిః కథం భవేత్ ॥

శ్లో॥ సాకారంచ నిరాకారం । నేతినేతీతి సర్వదా।
భేదాభేద వినిర్ముక్తం । వర్తతే కేవలం శివం ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ సాపిభ క్తం విభ క్తంచా । నహిదుఃఖ సుఖానిచ
నహిసర్వమచి త్తంచా । విద్ధిచాత్మాన మవ్యయం॥

శ్లో॥ నాహంకర్తా న భోక్తాచా । నమేకర్మ పురాతనం
నమేదేహా విదేహోవా । నిర్మమేతి మమేతికిం॥

శ్లో॥ సర్వాఖ్యారహితంయచ్చ । సూక్ష్మాత్సూక్ష్మతరంపదం
మనోబుద్ధీంద్రి యాతీత । మతర్క్యంచ జగత్పరం॥

శ్లో॥ అదృశ్యం సహజంయత్ర । హ్యహంతత్రకధంభవేత్
త్వమేవహికధంతత్ర । కధంతత్రచరాచరం॥

శ్లో॥ నభోపమంచ యత్ప్రోక్తం । తదేవ గగనోపమం
చైతన్యం దోషహీనంచ । సర్వం సంపూర్ణమేవచ॥

శ్లో॥ ఆకాశం తేనసం వ్యాప్తం । తద వ్యాప్తంచకేనచిత్
నబాహ్యాభ్యంతరం దిష్టం । నవిభేదం నిరాకులం॥

శ్లో॥ సుసూక్ష్మత్వా దదృశ్యత్వా । న్నిర్మలత్వా చ్చయోగిభిః
సాలంబనాది యత్ప్రోక్తం । క్రమాదాలంబనం త్యజేత్॥

శ్లో॥ భావగమ్యం నిరాకారం । సాకారం దృష్టిగోచరం
భావాభావ వినిర్ముక్తం । అంతరాత్మా తదుచ్యతే॥

శ్లో॥ నిర్ద్వంద్వనిర్మోహ మచింత్య శక్తిః
తమీశమానంద ముపైతిశాశ్వతం
ముద్రాదికం చాపి న యత్రభాసతే
తమీశ మాత్మానః ముపైతిశాశ్వతం.

శ్లో॥ వేదో నదీక్షా నచముండనక్రియా
గురుర్న శిష్యో నచమంత్ర సంపదః

Dr K Dayanandaswamy eBooks



నశాంభవం శాక్త మకార్మికంవా
నపిండరూపంచ పదాదికంవా॥

శ్లో॥ ఆరంభ నిష్పత్తి ఘటాదికంవా
తమీశ మాత్మాన ముపైతి శాశ్వితం
యస్యస్వరూపే సచరాచరం జగ
చ్చోత్పద్యతే లీయతేవా కధాచిత్,
పయోవికారోర్ణవ ఫేన బుద్బుదా
స్తమీశ మాత్మనముపైతి శాశ్వితం॥

శ్లో॥ నానాత్వమేకత్వ మధోభయత్వ
మణుత్వదీర్ఘత్వ మహత్వశూన్యతా
మాతృత్వ మేయత్వ సమస్తవర్జితం
తమీశమాత్మానముపైతిశాశ్వితం॥

శ్లో॥ నసన్నిరోధో నచదృష్టిరాసనం
బంధోవిబంధో నచయత్రభాసతే
నాదప్రకారోపిన యత్రకించి
త్తమీశ మాత్మాన ముపైతి శాశ్వితం॥

శ్లో॥ మనోనబుద్ధి ర్నశరీరమింద్రియం
తస్మాత్స్వరూపాణి నభూతపంచకం
అబ్జాకృతిశ్చాపి న యద్స్వరూపం
త మీశ మాత్మాన ముపైతి శాశ్వితం॥

శ్లో॥ మనోవచో యత్ర నశక్త మీరితుం
తనుం కధం చిత్రగురూప దేశః
ప్రాయః కధాము క్తిపతిర్గురూణాం
క్వచిత్ర చిత్రంచ మహాంప్రవశ్యే॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ అగుణవిగుణభాగో వర్తతే నైవకించి
ద్రతివిరతివిహీనం నిర్మలం నిష్ప్రపంచం
అగుణవిగుణ హీనం వ్యాపకం విశ్వరూపం
కథమివమిహ వందే వ్యోమరూపం శివాఖ్యం ॥

శ్లో॥ నాహం దేహో జన్మమృత్యుఃకుతోమే
నాహంప్రాణః క్షుత్పిపాసాకుతోమే
నాహంకర్తాబంధమోక్షఃకుతోమే
నాహంద్రష్టాదృశ్యజాలః కుతోమే॥

శ్లో॥ నిర్మూల మూలరహితోహి సదోదితోహం
నిర్ధూమ ధూమరహితోహి సదోదితోహం
నిర్దీప దీపరహితో హి సదోదితోహం
జ్ఞానామృతం సమరసం గగనోపమోహం ॥

శ్లో॥ నిష్కామ కామరహితోహి కథంవదామి
నిస్సంగ సంగరహితోహి కథంవదామి
నిస్సార సారరహితోహి కథంవదామి ॥జ్ఞానా॥

శ్లో॥ అద్వైత రూప మఖిలంహికథంవదామి
నిత్యం హ్యనిత్యమఖిలంహి కథంవదామి
సక్తంహ్యసక్తమఖిలంహి కథంవదామి ॥జ్ఞానా॥

శ్లో॥ స్థూలం హి నో నహికృశం నగతాగతంచ
హ్యాద్యంత మధ్యరహితం నపరాపరంచ
సత్యంవదామి ఖలు భో పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ నిర్భావ భావరహితో నభవామి వత్స
నిర్యోగయోగరహితో నభవామి వత్స
సంవిద్ధి చైకమఖిలం సమబంధమోక్షం ॥జ్ఞానా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ నిర్బోధ బోధగహనం నభవామి చేతో
నిర్లక్ష్య లక్ష్యగహనం నభవామి చేతః
ఆసన్న రూపగహనం నభవామిచేతో ॥జ్ఞానా॥

శ్లో॥ సంవిద్ధి సర్వకరణీసి నభోనిభాని
సంవిద్ధి సర్వవిషయాంశ్చ నభోనిభాంశ్చ
సంవిద్ధిచైకమమలం సమబంధమోక్షం ॥జ్ఞానా॥

శ్లో॥ సంసార సంతతి లతా నచమే కదాచిత్
సంతాప శాంతి రసుఖం నచమే కదాచిత్
అజ్ఞాన బంధనమిదం నచమే కదాచిత్ ॥జ్ఞానా॥

శ్లో॥ సంతాప దుఃఖజనకం నమనః కదాచిత్
సంతాప మోహజననీ నచధీః కదాచిత్
యస్మాదహంకృతిరయం నచమే కదాచిత్ ॥జ్ఞానా॥

శ్లో॥ సంతాప సంతతిమనో నచమేవికారః
సంసారసంతతి మనో నచమే వికారః
సత్యం స్వధర్మజనితో నచమేవికారః ॥జ్ఞానా॥

శ్లో॥ నిష్కంపకంచ నిధనం నవికల్పకమ్మే
స్వప్నప్రబోధనిధనం నవివాహితమ్మే
నిస్సారసారనిధనంచ చరాచరంచ ॥జ్ఞానా॥

శ్లో॥ నోవేద్య వేదకమిదం నచహేతు తర్కం
వాచామగోచరమిదం నమనో నబుద్ధిః
హ్యేవంవిధోహి భవతః పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ నాభిన్న భిన్నరహితం పరమార్థతత్వ
మంతర్బహిర్న వధం పరమార్థతత్వం
వాక్యంపదన్న చరితం నహి వస్తుకించిత్ ॥జ్ఞానా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ రాగాదిదోషరహితం త్వహమేవతత్వం
వాగాదిదోషరహితం త్వహమేవతత్వం
దోషావిదోషరహితం త్వహమేవతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ జ్ఞానత్రయం యదినచేదికధం తురీయం
కాలత్రయం యదినచేదికధంవినశ్చ
శాంతం పదంహి పరమం పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ దీర్ఘోలఘుప్లుతఇతీహ నమేవిభాగో
విస్తారసంకట ఇతీహ నమేవిభాగః
కోణంచతస్రచ ఇతీహ నమేవిభాగం ॥జ్ఞానా॥

శ్లో॥ మాతాపితాచ తనయాచ నమేకదాచి
జాతంమృతంచ నమనో నచమే కదాచిత్
నిర్వ్యాకులం స్థిరమిదం పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ నిశ్శుద్ధ శుద్ధ మవికార మనంతరూపం
నిష్కండఖండ మవికార మనంతరూపం
నిర్లేపలేప మవిచార మనోవిరూపం ॥జ్ఞానా॥

శ్లో॥ బ్రహ్మాదయః సురగణాః కధమత్రసంతి
స్వర్గాదయోవసతయః కధమత్రసంతి
యద్యేక రూప మమలం పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ నిర్నేతినేతి నిమమతాహి కధంభవామి
నిశ్శాంత శాంతరహితో హి కధంభవామి
నిశ్శోక శోకరహితోహి కధంభవామి ॥జ్ఞానా॥

శ్లో॥ నిష్కర్మ కర్మపరమం సతతంకరోమి
నిస్సంగ రూపసహితం సతతం వినోదం
సత్యామృతే నరచనా నచమే వినోదో ॥జ్ఞానా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ మాయాప్రపంచరచనా నచమేవికారః
కౌటిల్య దంభరచనా నచమేవికారః
సత్యానృతంచరచనా నచమేవికారః ॥జ్ఞానా॥

శ్లో॥ సత్యం వదామి ఖలునైవ నజాతు సత్యం
సత్యం వదామిరజసా ఖలునైవజాతం
సత్యం కథంహి సతతంహి సితాసితంవై ॥జ్ఞానా॥

శ్లో॥ సంధ్యాది కాలరహితం నవియోగయోగో
అంతః ప్రబోధరహితో బధిరో నమూకః
ఏవం వికల్పరహితం నిజభావగమ్యం ॥జ్ఞానా॥

శ్లో॥ నిర్జీవ జీవరహితం సతతంవిభాతి
నిర్బీజ బీజరహితం సతతంవిభాతి
నిర్వాణ బంధరహితం సతతంవిభాతి ॥జ్ఞానా॥

శ్లో॥ సంభూతివర్జితమిదం సతతంభాతి
సంహారవర్జితమిదం సతతం వివిభాతి
సంసారవర్జితమిదం సతతం విభాతి ॥జ్ఞానా॥

శ్లో॥ ఉల్లేఖమాత్రమపితే నచవస్తుకించిత్
నిర్లజ్జమానస కరోషికథం విలాపం
శాంతం షడక్షరపదం పరమాత్మతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ కిం నామరోదిషి సఖే న జరానమృత్యుః
కింనామరోదిషి సఖేనచజన్మదుఃఖం
కింనామ రోదిషి సఖే నచతే విషాదం ॥జ్ఞానా॥

శ్లో॥ కింనామరోదిషి సఖేనచతే స్వరూపం
కింనామరోదిషిసఖే నచతేరిమిత్రం
కింనామరోదిషిసఖే నచబంధమోక్షా ॥జ్ఞానా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ కింనామరోదిషి సఖేనచతేతపాంసి
కింనామరోదిషిసఖే నచతేమనాంసి
కింనామరోదిషి సఖేనచతేంద్రియాణి ॥జ్ఞానా॥

శ్లో॥ కింనామరోదిషి సఖేనచతే ప్రకామః
కింనామరోదిషి సఖేనచతే ప్రకోపః
కింనామరోదిషి సఖే నచతే ప్రమోహః ॥జ్ఞానా॥

శ్లో॥ ఐశ్వర్య మిచ్ఛసి కథం నచతేన వేద్మి
ఐశ్వర్య మిచ్ఛసికథం నచతేనకృత్స్నం
ఐశ్వర్య మిచ్ఛసి కథం నచతే మమేతి ॥జ్ఞానా॥

శ్లో॥ లింగత్రయంచనను మిత్ర నమేనతేచ
నిర్భేదభేదరహితం నచమే నతేచ
నిర్లజ్జమానసికథం నచభాతిభిన్నం ॥జ్ఞానా॥

శ్లో॥ నోచాణు మాత్రమపితేహి విరాగరూపం
నోచాణు మాత్రమపితేహి సరాగరూపం
నోచాణు మాత్రమపితేహి వికారరూపం ॥జ్ఞానా॥

శ్లో॥ ధ్యానం నమే హృదయతే నచతే సమాధి
ధాన్యం నమే హృదయతే నచతే సమాధి
ధ్యానం నమే హృదయహే నచతేసమాధి ॥జ్ఞానా॥

శ్లో॥ కథమిహ పరమార్థం నైవమానందరూపం
కథమిహ పరమార్థం జ్ఞానవిజ్ఞానరూపం
యదివర పరమేకం వర్తతే మోహరూపం
ధఘానషవనరూపం విద్ధి జ్ఞానరూపం ॥జ్ఞానా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ సమగగన విహీనం విద్ధివిజ్ఞానమేకం
గగనమివ విశాలం విద్ధివిజ్ఞానమేకం ॥జ్ఞానా॥

శ్లో॥ నశూన్యరూపం నవిశూన్యరూపం
నశుద్ధరూపం నవిశుద్ధరూపం
రూపం నరూపం నభవామి కించి
త్స్వరూపరూపం పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ నిస్సారసారసరసం కథితంమయాతే
నత్వంహి నాహమిహభో నగురుర్నశిష్య
స్వచ్ఛస్వరూపసహజం పరమార్థతత్వం ॥జ్ఞానా॥

శ్లో॥ విందతి విందతి నహి నహిమంత్రం
నహినహి ఛందోలక్షణతంత్రం
సమరసమగ్నో భావితపూతః
ప్రలపిత మేతత్కథ మవధూతః॥

—:◆: లఘు వాసిష్ఠము :◆:—

(దశమోధ్యాయే)

శ్లో॥ కల్పాంతహియవోయాంతు
యాంతుచైకత్వ మార్ణవః
పతంతుద్వాదశాదిత్యానాస్తినిర్మన నక్షతిః॥

శ్లో॥ మనోదృశ్యమిదం సర్వం-యత్కించిత్సచరాచరం
మనోపిహ్యమనోభావ-ద్వైతంనైవోపపద్యతే॥

శ్లో॥ నేతినేతీతి నేతీతి-శేషితం యత్పరంపదం
నిరాకర్తుమశక్యత్వా-తదస్మీతిసుఖీభవా॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ నిరంశత్వా ద్విభుత్వాచ్ఛ-తథానైశ్చలభావతః
బ్రహ్మవ్యోమ్నో రభేదో స్తి-చైతన్యం బ్రహ్మణోదికం॥

శ్లో॥ నిద్రాదౌ జాగర స్యాంతే-యో భావ ఉపజాయతే
తంభావం భావయేత్సాక్షా-దక్షయానంద మశ్నుతే॥

## దా స బో ధ

సదసద్రహితః, చిజ్జడరహితః, సుఖదుఃఖరహితః. చైతన్యమేవ పరాప్రకృతిః, అపరాప్రకృతిర్జడం, పరాప్రకృతిః పురుషః. సఏవ క్షేత్రజ్ఞః, సఏవాత్మ, చైతన్యమేవ, మాయానిర్గుణః సఏవసగుణం సదా, అద్వైతరహితః నిర్గుణరహితత్వాత్॥

శ్లో॥ సర్వం బ్రహ్మమయం యస్య-నతస్య పృధగస్తివై
ఏకాంత సేవనం వ్యర్థం-వ్యర్థం మౌనాదిసాధనం॥

శ్లో॥ యస్యాభిమనోమోక్షేపి-దేహేపి మమతాం
తథానవా జ్ఞానీ నహ-యోగి కేవలం దుఃఖభాగసౌ॥

శ్లో॥ గృహీతో బ్రాహ్మణో మ్లేచ్ఛైః-ప్రాయశ్చిత్తంచ రెన్మనః
మ్లేచ్ఛైః సంకర్యతేనైవ-తథాభాసః శరీరకః॥

శ్లో॥ ఆబ్రహ్మస్తంబపర్యంతం దృశ్యతె శ్రూయతేచయత్
సైషా ప్రకృతిరిత్యుక్తా-సైవమాయతి కీర్తితా॥

శ్లో॥ స్థూలం సూక్ష్మం కారణాఖ్య-ముపాధి త్రితయంచతే
ఏతైర్విశిష్టో జీవస్యా-ద్విముక్తః పరమేశ్వరః॥

శ్లో॥ స్థూల సూక్ష్మాదిదేహానా-మాత్మన్యారోపఏవచా
అపరాధస్తతోప్యేషాం-సమ్యగత్రప్రకీర్తితః॥

శ్లో॥ నిద్రాభిక్ష స్నానశౌచ-నెచ్ఛామి నకరోమిచ
ద్రష్టారశ్చేత్కల్పయంతు-కింమే స్యాదన్యకల్పనాత్॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ గుంజాపుంజాది దహ్యేత-నాన్యారోపిత వహ్నినా
నాన్యారోపిత సంసారధర్మానేవ మహంభజే॥
సర్వదా నక్షేతాత్రివలంబనం
నిరాలంబజ్ఞానమేవాత్మత్వాత్ నిరాలంబజ్ఞానమేవ పరమేశ్వరః
నిరుపాధికత్వాత్ సోపాధికక్షేత్రజ్ఞః
"వాచరంభణమేవ ఉపాధిఃకారణా భవతు॥ ఏతదితిరహస్యం॥"

శ్లో॥ ఏతత్తే రామ వక్ష్యామి కార్యకారణతాం వినా
స్థితాబ్రహ్మణి విశ్వశ్రీః ప్రతిభామాత్రరూపిణీ
నిజప్రకృతికృత ప్రపంచం యత్రవిశ్వమిదంభాతి
కల్పితం రజ్జుసర్పవత్ ఆనందం పరమానందం
సబోధస్త్వం సుఖంచరా॥

శ్లో॥ అహోవికల్పితం విశ్వమజ్ఞానా న్మయిభాసతే
రౌప్యం శుక్తౌ ఫణిరజ్జావారిసూర్య కరేయథా
ప్రత్యక్షమ ప్యవస్తుత్వా ద్విశ్వం నాస్త్యమవేద్యయి॥

—: అ వ ధూ త గీ త :—

శ్లో॥ ఇతస్తతః కథంభ్రాంతః-ప్రధావసి పిశాచవత్
నత్వం నాహం జగం నేతి-సర్వమాత్మేతి కేవలం॥

శ్లో॥ జన్మమృత్యు జరాచిత్తం-బంధమోక్షా శుభాశుభే
కథం రోదిషి రేవత్స-నరూపంచ నతేనమే॥

శ్లో॥ అహోచిత్రం కథంభ్రాంతః-ప్రధావసి పిశాచవత్
అభిన్నం పశ్యచాత్మానం-రాగత్యాగాత్సుఖీభవ॥

శ్లో॥ ఏకోనేకసమం తత్వం-వదంతిహి విపశ్చితః
రాగత్యాగాత్మనశ్చిత్తం ఏకానేకం నవిద్యతే॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ ధర్మార్ధ కామమోక్షాశ్చ-వియదాది చరాచరం
మన్యంతే యోగినః సర్వం-మరీచిర్జల సన్నిభం॥
వాచావధి రనాత్మాచ-గీయతేనామకోటిభిః
గురుప్రజ్ఞాప్రసాదేన-మూర్ఖోవా యది పండితః॥

—: వేమనశతకం :—

క॥ బయలందు బుట్టుసర్వము
బయలందే లీనమౌను ♦ బ్రహ్మాండంబుల్
బయలే తా నని తెలిసిన
బయలందే ముక్తి బట్ట ♦ బయలుర వేమా ౹

—: సదానందయోగి శతకం :—

గీ॥ బట్టబయలైన యాపర ♦ బ్రహ్మ మహిమ
దేశికస్వామి కృపలేక ♦ దెలియరాదు
యెన్ని చదువులు చదివిన ♦ నేమిఫలము
నవ్యతరభోగి శ్రీ సదా ♦ నందయోగి.

—: దక్షణామూర్తి కృతః :—

అతః పరిత్యక్త సమస్తధర్మాః బహిః సదానుష్ఠితసర్వకర్మాః
సదావిరక్తా సుజనానురక్తవిరాజితే జ్ఞాన కుటుంబయోగి॥

శ్లో॥ సుఖీవదుఃఖీవ విభాతిలోకే
రాగీవభోగేవ కరోతిచేష్టా
గతస్పృహోణాపిస్పృహాశుభావం
బిభర్తివేదాంతవిదాం వరేణ్యః॥

శ్లో॥ ఆరూఢమార్గం ప్రతిపద్యమానో
జహాయలోక వ్యవహారవార్తాం

Dr K Dayanandaswamy eBooks



ఏకాగ్రచిత్తస్తదనుక్రమేణ
నిరుద్ధభూమావిహరేతవిద్వాన్॥

శ్లో॥ వాతూల వేగాది వతూలరీత్యా ప్రాచీనగంధేషు ఫలాయి తేషు
నిర్లిప్తభావం భజతిప్రపంచేప్రవర్తమానోపి మహానుభావః॥

శ్లో॥ ఉన్మత్తవచ్చేష్టతికుచ్చితాని సంభాషతీ బాలవదజ్ఞవేషః
బంధః పిశాచేన యథాతథాసా విరెజిరే బ్రహ్మవిదావిలాసః॥

శ్లో॥ క్వచిత్సదాచార శుచిర్యదాస్యా
త్క్వచిద్దురాచార వ్రతోయదా స్యాత్
క్వచిత్ప్రియాశః క్వచిదప్రియాశః
విరేజిరె బ్రహ్మవిదావిలాసః ॥

శ్లో॥ పునాతిలోకత్రయమేష విద్వాన్
దృష్ట్యా పదస్పర్శ వశేన భూమిం
మేరుతృణం తస్యతృణంచ మేరుః
జీవద్విముక్తా విచరే త్పృథివ్యాం ॥

శ్లో॥ యోవేదాదౌ స్వరః ప్రోక్తో । వేదాంతేచ ప్రతిష్ఠితః
తస్యప్రకృతిలీనస్య । యఃపరః సమహేశ్వరః ॥

శ్లో॥ త్యజధర్మమధర్మంచ । ఉభేసత్యానృతే త్యజ ।
ఉభేసత్యానృతే త్యక్త్వా । యేనతేజసితంత్యజ ॥

—: అష్టావక్రోక్తి :—

క॥ అలబ్రహ్మము బొందెద నని
తలచిన జను డందలేడు ♦ తత్వపదంబున్
దలచక ధీరుడుబొందున్
నెలకొని బ్రహ్మస్వరూప ♦ నిష్ఠితిని పత్సా.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ వక్తయును ప్రాజ్ఞుండుద్యోగ ♦ వంతుడైన
నతని మూగగ జడునిగ ♦ నలసునిగను
జేయు నీతత్వబోధంబు ♦ సిద్ధముగను
ప్రాకృతులచే విసర్జింప ♦ బడునతండు.

—: కృష్ణతత్వోదయం :—

శ్లో॥ శుద్ధం బ్రహ్మయ యైవ సామ్యగచితాసోపాధిశుద్ధాత్మనాజాతం
తచ్ఛబలంచ సాత్వికగుణావస్థాన యావైకృతం
సామూలప్రకృతి స్తదేవ పురుషశ్చేశః స్వయం స్వప్రభ
శ్చానాదీకధితౌ తయోహి పరమః కృష్ణ త్వమేతాదృశః.

—:♦: గ ద్య :♦:—

పూర్వోక్త తధా విధాధికారీణాం। నిత్యానిత్య వస్తుపరిశీలన ద్వారా ప్రతిపాద్య బ్రహ్మతత్వా విష్కరణాయ। సాంఖ్యాంగభూత సకల భౌతిక తత్వవినిర్ణయం చికీర్షుః। తత్తత్వాధి దైవతం। శ్రీకృష్ణం ప్రతిశ్లోక మను బధ్నా। తస్మాచ్ఛుద్ధాచ్ఛబలమభూచ్ఛ। బలాదవ్యక్త మవ్యక్తాన్మహత్। మహతో అహంకారః। అంహకారాత్పంచ తన్మాత్రాణి। పంచతన్మాత్రేభ్యః పంచమహాభూతాని। పంచమహాభూతేభ్యోఖిలం జగదితి శ్రుత్యర్థమా విష్కరోతి। శుద్ధమిత్యాదినా తత్వప్రకరణాంతం। శుద్ధమితి శుద్ధాత్మనా శుద్ధం। స్థూలదేహాద్యాకారాన్నిర్ముక్తం। ఆత్మస్వరూపం। యస్యాంత యాతధాదేహి। స్థూలాద్యాకారేణ వికృతం జ్ఞానం తదేహి వికృతం। బ్రహ్మ సంపద్యత। ఇత్యనేనచిదే ప్రధమం।సూలాద్యాకార వికృతమితి ప్రతీయతె। తాదృశప్రతీతీ। బలెనానుభవేనచసిద్ధానాం। వృత్తిజ్ఞానరూపాణాం। ప్రజ్ఞా నానాం। సర్వేషాంస మవాయః। గుణసామ్య మాపాదితా నిర్వికల్పా సత్య గోచరా శుద్ధచిదితి వ్యవహ్రియ తె। తదుక్తం భాగవతే॥

నయత్రవాచో=కల్పః॥ నస్వప్న=నంతి॥ అయఃప్రాకృతికోహ్యే షఃపుర్ణుషావ్యక్తయోర్యదా। శక్తయఃసంప్రలీయంతే వివశాఃకాలవిధ్రుతాః

Dr K Dayanandaswamy eBooks



బుద్ధీంద్రియార్థరూపేణ జ్ఞానం భాతి। తదాశ్రయం।అన్వయ వ్యతిరేకభ్యాం। మాద్యంతవదవస్తు విధితి। అనేన ప్రకారేణ సర్వస్థూలప్రపంచలయె। తత్తదింద్రియాద్యర్థరూపేణ భాసమానానాం సర్వాసాం తత్తత్థ్సూలాను భవోన్ముఖ చతుర్విధ భూతాత్మనాం సూక్ష్మాకారనిర్వికల్పాయ మానవాసనా. రూప భిన్నభిన్న భాసమానచితాం సమాజః జ్ఞానమిత్యుచ్చతె। అత్యేవ శుద్ధతయా బ్రహ్మణితాసాం లయశ్చ సత్యంజ్ఞాన మనంతమితిశ్రుతేః బ్రహ్మణః తత్స్వరూపత్వాత్। తధాజీవగత నిర్వికల్పప్రజ్ఞానరాశిః। చిదితి వ్యవహ్రియ్యతె సవికల్ప ప్రజ్ఞానరూపాణాం జీవానాం సర్వేషాంకాలవశేన సవికల్పత్వ త్యాగసతి బ్రహ్మణిలయః। యధామహానదీనాం నిర్వికల్ప కాలేస్వస్వరూప జలశేషితయా సముద్రేలయః। ఏవముపాధి త్యాగానంత రంజీవానాం బ్రహ్మస్వరూపతా సిద్ధా। సాచచిద్వాసనా విశిష్టతయాభావి స్థూలాద్యాకారాభిముఖీచ అతఏవ నిరూపాధా సతీశ్వరో జ్ఞానరూపః జీవశ్చి త్స్వరూప యితిరూఢిః। తధావిధశుద్ధస్వరూపయాయయాసామ్యగచితా సమానానాంభావఃసామ్యం రూపప్రయుక్తభేదాభావాత్। సత్వాదిగుణానాంత దైకాత్మతాతద్గచ్ఛతీతి సామ్యగా। తయాచితా శుద్ధచితా తధాచ చితిరూప బేదే గుణవైషమ్యంతదభావే గుణసామ్యంచెతి నిర్ణయఇతిభావః। సోపాధి ఉపాధియుక్తం సత్ తన్నిర్గుణమ్ నిరుపాధి నిర్ధర్మం బ్రహ్మైవశుద్ధం ధర్మ రహిత సత్ శుద్ధపదవాచ్యం। శుద్ధచిదుపాధికత్వాచ్ఛుద్ధమిది కధ్యతె। అనిర్వాచ్యే బ్రహ్మణీతి శుద్ధత్వాది ధర్మాణామవ్య సంభవాత్। ననుతథోక్తా వప్యనిర్వాచ్యత్వశుద్ధత్వాది ధర్మాణాం శ్రూయమానత్వాత్ కధం తం నిర్ధర్మకమితిచేత్ శ్రూయాతాం। బ్రహ్మత్వానిర్వాచ్యత్వాదయః నవస్తు సాపేక్షాః। అనవగాహి జ్ఞాన విషయత్వాత్॥

లోకే అవగాహి జ్ఞానవిషయాణాం ధర్మాణామేవ వస్తుసాపేక్షత్వ దర్శనాత్ నిర్వికల్పకంహి తత్। సవికల్పకానాం పదార్థానాం అవగాహి జ్ఞానవిషయత్వాత్। ఘటత్వాదయః। వస్తుసాపేక్షాః నచ బ్రహ్మాపి వస్త్వే వెతి వాచ్యం అవస్తు।జ్ఞానం వినా వస్తుజ్ఞానాసంభవాత్। తత్ర అవస్తువస్తు భిన్నమిత్యుక్తె వస్తుభిన్నస్య పదార్థస్య శశ విషాణతుల్యత్వాత్। వ్యవహా

Dr K Dayanandaswamy eBooks



ర్యాభావే వ్యవహారాభావాచ్చ స్వాత్మనః తద్వస్తురూపత్వేన స్వవ్యతిరిక్త శ్యాత్యంతా సంభవేన భాషణ మపినోపపద్యత ఇతి రహస్యం । మాస్తురహస్యం వస్తుమాత్రం శిష్యత ఏవేతి ధర్మవదేవ ఛదితి చేత్తదపి నానవద్యం సర్వోవవ్యవహారః। ద్వైతమూలః ద్వైతాభావేఇదంవ స్త్వితిగే నాప్యభాష్యత్వా దంతఃకరణ వృత్త్యతీతత్వేనశ్వేనాప్యజ్ఞాయమానత్వాచ్చ నిర్ధర్మకంతదితి పరమార్థః తస్మాచ్ఛద్దాచ బలమభూదితి శ్రౌతవాక్యే కథం శబలమభూదిత్యత్రాహి ॥

## —: ప్రత్యక్చైతన్యమే మనస్సు :—

గీ॥ సర్వశక్తి పరము ♦ శాశ్వతమును పూర్ణ
మవ్యయంబు బ్రహ్మ ♦ మనగబరగి
సర్వదేహములను ♦ శక్తిస్వరూపమై
మనము వెలుగుచుండు ♦ జనవరేణ్య.

## — ♦ వేమనశతకం ♦—

గీ॥ పెక్కు చదువు లేల ♦ తర్కవాదము లేల
ఒక్క మనసుతోడ ♦ నుండెనేని
సర్వసిద్ధుడౌను ♦ సర్వంబు తా నౌను
విశ్వదాభిరామ ♦ వినురవేమ.

రగడ॥ వేమనమాటలు వేదమురా
వేదములోపల వాదమురా
వాదులనోటను బూడిదరా
లేదనెవాడే గాడిదరా.

## —: సర్వార్థసారము :—

గీ॥ లలి నహంకృతి యెన్నరీ ♦ తుల వసించు
తదను వర్తను లెట్లుందు ♦ రిదియు దెలుపు

Dr K Dayanandaswamy eBooks



దనసెరింగించె ... ........ దురహంకృతియును
ఘనశుద్ధ సదహంకృతి ♦ యును వినుము. 1

గీ॥ మేనునేను నాకు ♦ మిత్రులు ధనమును
సతి సుతాదులెల్ల ♦ చాలగలరు
ఒకడు నన్నుగొట్టె ♦ నొకని నే గొట్టితి
ననెడివిధమది దుర ♦ హంకృతియును. 2

క॥ పరికింప జీవమాత్రుడ
పరమేశుడు కర్తభోక్త ♦ భారకు డనుచుఁ
పరతంత్రుడై యుండుట
పరగన్నిరహంకృతియును ♦ పరతత్వనిధీ. 3

క॥ వినయ విచారాన్వితుడై
పనుపడు సుజ్ఞానమొదవి ♦ బ్రహ్మైవాహం
బనియెడిది యుత్తమం బగు
ఘనశుద్ధాహంకృతియువి ♦ కారవిదూరా. 4

—: లలితా స్తోత్రమందు :—

౧ సర్వార్థధాత్రీ సావిత్రీ సచ్చిదానందరూపిణి.

—: వాసిష్ఠము :—

అహంకారంబు జగత్రయంబునందు త్రివిధంబై యుండు। నందు పూజ్యం బొక్కటియు మధ్య మాధమంబులు రెండునుం గలిగి యుండు వినుము.

గీ॥ అమల విమలంబు విశ్వమ ♦ చ్యుతను బరము
నైన పరమాత్మరూపంబు ♦ నేనకాని
అన్యమొక్కటి లేదని ♦ నాత్మనెరుగు
నదియె యుత్తమహంకృతి ♦ యనగబరగు.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ అరయనిన్నింటి వ్యతిరిక్త • మై వెలుంగు
తానవాలాగ్రశత కల్పి • తంబు నగుచు
నెసగు పరమాణురూపంబు • నేన యనెడి
నాయహంకృతి యద్వితీ • యంబు పరము.

క॥ కరచరణాద్యవయవముల
నిర వైచరియించు దేహ • మేనని మదిలో
దిరముగ నిల్చు నహంకృతి
యరయ తృతీయాఖ్య మధమ • మగుదాశరథీ !

వ॥ ఈ అహంకారత్రయంబు వీడిన యతండు పరమనిర్వాణపదంబునొందు. అహంకార రహితులై తొల్లి భీమాదులు పరమపద ప్రాప్తులగుట విస్పష్టంబుగా జెప్పెద నాకర్ణింపుము ॥

కం॥ చిత్తమె ప్రకృతియు పురుషుడు
చిత్తమె సంసార మగుట • చింతించి తగన్
చిత్తత్యాగముజేసి న
రోత్తమ ! యానంద పదము • నొందుము నెమ్మిన్

కం॥ చిత్తంబు గర్త సృష్టికి
చిత్తమె జీవుండుగాక • జీవుడు వేరే
చిత్తమున జేయుగ్రియ క్రియ
చిత్త వ్యతిరిక్తమైన • చింతలు గలవే.

క॥ ఓలిని సంకల్పంబులు
సాలించిన చిత్త మణగి • సంసారమహా
జాలముచెడు నంత శర
త్కాల వియద్భాతి పరమ • తత్వము వెలుగున్.

Dr K Dayanandaswamy eBooks



సీ॥ పరమ వియద్వీధి ♦ బ్రభవించినట్టి సం
కల్పంబు స్వాంత వి ♦ ఖ్యాతినొందు
తాన జనింపుచు ♦ తాన లీనముబొందు
నతడె యీయఖిలంబు ♦ నని యెఱుంగు
హరిహర బ్రహ్మాదు ♦ లందరు నాతని
యవయవ రూపంబు ♦ లైవెలుంగు
ఘన జగత్త్రయమునా ♦ తని పట్టణం బగు
వానితలపున యా ♦ వనజభవుడు

గీ॥ యీ చతుర్దశ భువనంబు ♦ లెల్ల దాన
వనములెల్లను నుద్యాన ♦ వనము లతని
కరయమంథర మేరు హి ♦ మాద్రులరయ
కేళిశిఖరులు నాసింధు ♦ కీర్తి కరయ.

వ॥ శరీర్గృగహంబుల సంకల్ప మహీపాలుం డధమోత్తమ మధ్యమంబులు నగుతమఃసత్వరజోగుణంబులను దేహత్రయంబున విహరించుచు నది యెట్లనిన,

గీ॥ సత్వరూపమైన ♦ సంకల్ప మదియాత్మ
బోధ ధర్మనిత్య ♦ బుద్ధిగలిగి
కేవలంబ యాత్మ ♦ భావంబు తానయై
యవని రాజ్యమేలి ♦ నట్లు యుండు.

గీ॥ సకలసంసార భోగవా ♦ సనలదగిలి
పుత్రదారాది మైత్రుల ♦ మైత్రిగలిగి
జననమరణాది సుఖదుఃఖ ♦ సమితి మిగులు
ఘనరజోరూప సంకల్ప ♦ మనఘచరిత.

Dr K Dayanandaswamy eBooks



క॥ అరయ దమోరూపంబున
పరగిన సంకల్పకీల • భాకృతచేష్టా
పరతను దీనత్వమునై
తరిమిడి క్రిమికీట కాది • తనువులు దాల్చున్.

క॥ వినుమాత్మని సంకల్పము
మన మనబడుగాక మనసు • మరియొక్కటియే
తనరగ సంకల్పంబే
మన మన వచియించుగాక • మహితవివేకా.

వ॥ అట్లుగాన మన స్సంకల్పంబులకు యేమిటిచేత భేదంబు లేక యుండు, మాయావిద్యా సంసృతి, చిత్తంబు, మనంబు, బంధంబు, మలంబు, తమంబు నివి సంకల్పనామకంబులై యుండు. వీనిచేత జగంబు విస్తరింప బడు నట్లగుటంజేసి;

క॥ కడగి సంకల్పజాలంబు • గళితమైన
నంబ రానిల దిగ్వ్యోము • లాదియైన
యఖిలజగములు నడగంగ • నడగియొక్క
చిత్ప్రకాశంబు విమలమై • చిక్కియుండు.

గీ॥ ఆత్మతత్వం బనంతంబు • నద్వయంబు
నిర్వికల్పంబు దానయై • నిండివెలుగు
మూఢుడును బద్ధుడెవ్వడు • ముక్తుడెవ్వ
డన్నియును తన్మయత్వంబు • లరసిచూడ.

వ॥ అట్లుగావున మనశ్శమనంబు మోక్షంబు నగు తద్విలాసంబు గోష్పదంబు యోజనశతంబగు, నీ యర్థంబున కొక్కనిదర్శనంబుజెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ శాస్త్రశిక్షల నిశితమై ♦ చల్లనైన
చిత్తమున తాపచింతల ♦ మెత్తనైన
చిత్తశత్రుని దునుమాడి ♦ చింత లుడుగు
మనఘ యినుమును యినుమున ♦ దునుమునట్లు.

కం॥ జననాయక సంకల్పం
బెనయగనే వెంటబుట్టు ♦ వెబ్బంగిని మ
ర్దన మొందు నెట్లు లయమగు
వినిపింపుము దీనివిధము ♦ విస్పష్టముగాఁ.

కం॥ అనవుడు దాసూరుం డి
ట్లనియె ననంతస్వరూపు ♦ డగు నాత్మునకుఁ
ఘనసంసారోన్ముఖతయె
వినుసంకల్పంబనాగ ♦ వెలయు గుమారా!

వ॥ ఎట్లనిన లవమాత్రంబగు పరమాత్మయే జడస్వరూపంబగు మేఘంబుబోలె సాంద్రంబై చిత్రంబగు; నది ప్రపంచభావంబునను నాత్మ వ్యతిరిక్తంబై తోచు. బీజ మంకురమైన యట్ల సంకల్ప ప్రపంచంబగు నీ సంకల్పంబు తాన జనియించి తానె వర్ధిల్లి తానె యణంగుచుండు. దీన సుఖంబులేదు. దుఃఖంబాపాదించుచుండు నట్లు గావున సంకల్ప భావనలుడిగి శుభంబు బొందుము.

గీ॥ అనఘ సంకల్ప నాశన ♦ మయ్యేనేని
యత్నములు మీద బొడమక ♦ యణగిపోవు
భావనాభావనాత్మను ♦ బరగనేని
అదియె సంకల్పనాశన ♦ మగు గుమార.

గీ॥ కడగి సంకల్పమునను సం ♦ కల్పములను
మనముచేతను మనమును ♦ దునిమివైచి

Dr K Dayanandaswamy eBooks



యాత్మనిష్ఠుండవై యుండు ♦ మట్లసేయ
దుష్కరము నీదుమదిలేదు ♦ దోషదూర.

క॥ పొదవి విడదు సంకల్పం
బదిబోవక నాత్మరూప ♦ మగుపడకుండన్
కదలెడు జలఘటమున తన
వదనము వీక్షింప గాన ♦ బడని విధమునన్.

క॥ వివరింపగ సంకల్పం
బవిరళ సంసార మగుచు ♦ నంతట లెస్సన్
వివిధము లగు దుఃఖములను
భవమొందగ జేయునదియె ♦ బంధంబగుచున్.

క॥ సంకల్పమె చలనంబై
శంకలు మదిదోపజేయు ♦ జాడ్యమొనర్చున్.
పొంకంబణంచు తెలివిని
పంకజభవునైనగాని ♦ భ్రమనొందించున్.

క॥ సంకల్పమె మానస మగు
సంకల్పమె చిత్త మగు ♦ ప్రశస్తంబుగ నా
సంకల్పమె హంకారము
సంకల్పమె బుద్ధియగు వి ♦ చారము చేతన్.

క॥ సంకల్పమర్మభేదము
సంకల్పముచేత దెలియు ♦ సంకల్పము చే
సంకల్పము కొట్టుబడున్
సంకల్పమె సర్వమునకు ♦ జన్మాలయమున్.

Dr K Dayanandaswamy eBooks



క॥ సంకల్పమె శంకించును
సంకల్పమె శంకదీర్చు ♦ సంకల్పంబే
శంకలుదీర్చుట నరయును
సంకల్పమె జ్ఞప్తిరూప ♦ సముదయమెల్లన్.

క॥ సంకల్పమె చేయించును
సంకల్పమె చేయుచుండు ♦ సాక్షిణి యగు నా
సంకల్ప మరయ రెంటికి
సంకల్పము తెలియకుండు ♦ సంశయ మగుచున్.

గీ॥ ఒకటజేయుచుండు ♦ నొకటబల్కుచునుండు
నొకటదలుపుచుండు ♦ నూరకుండు
నున్నచోటనుండ ♦ దూరూరు దిరుగు సం
కల్ప మహిమ నెన్న ♦ గా వశంబె?

క॥ పంకజభవలక్ష్మిధవ
శంకరవజ్రిప్రభృతులు ♦ సంసారములో
నంకిలిగొని విడకుండుట
సంకల్పమువలనగాదె ♦ సత్పురుషవరా.

గీ॥ బహుశతర ఛిద్రఘటజలో ♦ పమితమగుచు
మారుతము మూటగట్టిన ♦ మాడ్కిదోప
సర్వవిధమార్గములచేత ♦ సంచరించు
నిట్టిసంకల్ప మణచువా ♦ డీశ్వరుండు.

గీ॥ తరుచుమాటలేల ♦ తథ్యంబుజెప్పెద
సిద్ధవాక్యమొకటి ♦ చిత్తగింపు
సంశయంబుమగుడి ♦ జన్మకారణము ని
స్సంశయంబు భవ వి ♦ సర్జనంబు.

క॥ జీవుడు జీవుడనంగా
భావింపగ వేరెలేదు ♦ ప్రకృతినియుక్తం
బై వెలయు నహంకారమె
జీవుడనుచు తత్త్వవిదుల ♦ చే జెప్పబడుఁ.

గీ॥ దేహముననుగూడి ♦ తెలివొందు నెమ్మది
యందువలనదోచు ♦ నఖిలమెల్ల
తెలివి జీవగుణము ♦ దేహంబు జనుదాక
బోవ దెవరికైన ♦ పుణ్యచరిత !

— ♦ సానందోపాఖ్యానము ♦ —

సీ॥ నిర్లేపు డీశుండు ♦ నిర్వికల్పు డనంతు
డాద్యుండు నుత్తముం ♦ డప్రమేయు
డమలభావుడు సచ్చి ♦ దానంద విగ్రహుం
డగు మహాదేవుని ♦ యం దవిద్య
శక్తి రౌప్యస్ఫూర్తి ♦ శోభిల్లునని మున్నె
దృష్టాంత మధిక వి ♦ స్పష్టముగను
తెలిపితిగాన న ♦ ద్దేవ దేవునిమాయ
వాగ్బుద్ధులకు జెప్ప ♦ వశముగాదు

గీ॥ న య్యనాదికార ♦ ణాకృతులయ్యెప్పు
సాత్వికంబు రాజ ♦ సంబు తామ
సం బనంగ మూడు ♦ సంజ్ఞల గుణములు
వాటిలక్షణములు ♦ వరుస వినుము.

సీ॥ సత్వగుణంబు వి ♦ జ్ఞాన శుభాస్పద
మై శుభ్రవర్ణమై ♦ యలరుచుండు

Dr K Dayanandaswamy eBooks



రాజసం బతిచంచ ♦ ల వ్యధామూలమై
లోహితరూపమై ♦ రూఢిజెందు
తామసంబు జడ ప్ర ♦ ధాన కోపోద్రేక
మై 'శ్యామలాభమై' ♦ యధివసించు
సౌఖ్య సుజ్ఞాన భా ♦ స్వద్భావమందక
జనము లజ్ఞాన భా ♦ జనములయ్యె

గీ॥ నిజ మొకానొక పురుషుండు ♦ నియతి చిత్ప్ర
కాశుడై మోక్ష సామ్రాజ్య ♦ గతి వహించు
పాంచభౌతిక మఖిల ప్ర ♦ పంచ మనుచు
తెలియదగువాని నెరిగింతు ♦ ధీసమేత.

గీ॥ తల్లిదండ్రులు భక్షింప ♦ దగిన యన్న
పానరసముల షట్కోశ ♦ భరితముగను
కాయముదయించు జనకుని ♦ కతన గలుగు
మజ్జయును నాడు లెముకలు ♦ మౌనివర్య

గీ॥ జననివలన బుట్టు ♦ చర్మంబు మాంసంబు
శోణితంబులిట్లు ♦ చొప్పడంగ
షడ్విధంబులై ప్ర ♦ శస్తమయ్యె శరీర
మిది మహారహస్య ♦ మిద్ధచరిత ః

వ॥ శ్రోత్రత్వక్చక్షు జిహ్వాఘ్రాణంబు లైదును, జ్ఞానేంద్రియంబులు, తద్విషయంబులు శబ్ద స్పర్శ రూప రస గంధంబులు, వాక్పాణి పాద పాయూపస్థ లైదునుం గర్మేంద్రియంబులు, తద్విషయంబులు వచనాదాన గమన విసర్గానందంబులు, మనోహంకార బుద్ధి చిత్తంబులు నంతఃకరణ చతుష్టయంబు త్రిగుణభేదం బని చెప్పంబడు. సత్వగుణంబునం బరిశుద్ధ గుణంబును, ప్రసన్నత్వంబును, నారోగ్యంబునుం బుట్టె. రజోగుణంబున

Dr K Dayanandaswamy eBooks


రాజసభావంబు పుట్టె. తామ సంబునం, గామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యంబులు, నాలస్యంబును, నిద్రయుం, బ్రమాదంబును, వంచన గుణంబు మొదలైనవి పుట్టె. శరీరంబు పాంచభౌతికంబె గావున నందు బుట్టిన గుణంబు లంతఃకరణంబు చేత ధరియింప బడుచున్న యవి కర్ణేంద్రింబువలన వినంబడు, శబ్దాకాశంబున బుట్టి తద్బలంబునం గూడు కొని, యాకాశంబువల్ల వాయువుబుట్టె, వాయుగుణంబు స్పర్శంబు గావున, నందు త్వగింద్రియంబుబుట్టె. ఎగయుటం బడుట వచ్చుటం బోవుట మునుంగుట నివి వాయుగుణంబులు. ప్రాణాపాన వ్యానోదాన సమానంబులనియెడి పంచప్రాణంబులు, నాగకూర్మ కృకర దేవదత్త ధనంజయంబులను నుపవాయువులును దశవాయువులందు ప్రాణవాయువు ముఖ్యంబని చెప్పంబడు; నవ్వాయువు కంఠగోళంబునకుంగ్రింద, నాభిప్రదేశంబునకు మీద, సంచరింపుచు, నాశికారంధ్రంబుల, నాభీకుహరంబున, హృత్పద్మంబున వ్యాపించి యుండు, నదిగదా భాషాశక్తికి మూలకారణంబు, అపాన వాయువు గుదస్థానంబున, మేఢ్రంబున, కటిస్థలంబున, జంఘయుగ్మంబున, జఠరంబున. నాభిప్రదేశంబున, వృషణంబుల, నూరుల విహరించు, నది మలమూత్ర విసర్జనంబులకు బ్రధానంబు; వ్యానవాయువు దృక్కోణంబులం, గర్ణరంధ్రంబులం, గుల్ఫంబులం, జంఘ నాసాపుటంబున నెమలంగి ప్రాణా పానంబులం గూడియుండు; నమ్మూడువాయువులం దేకీభావంబున, సమానవాయువు జఠరాగ్ని సహచరత్వంబు గైకొని, యన్నపానాది రసంబులు, దేహంబందు సమంబుగా పంచిపెట్టుచు, పుట్టు గల్పింపుచు, సర్వనాడీ మార్గంబులం దిరుగాడును. ఉదానవాయువు, కరచరణాద్యవయవంబులం జరియించి, తృష్ణా, క్షుధా, వ్యథలు, మొదలయినవి బుట్టును చర్మ, రోమ, రక్త, మాంస, మేదో, మజ్జాస్థి, సప్తధాతువులయందును, ఉపవాయువులు విహరించుచుండు.

సీ॥ పావకువలన రూ • పవ్యక్తిదీపన
శక్తి ప్రకాశంబు • శౌర్యరూఢి
తేజోవిలాసంబు • ధీవిశేషము సూక్ష్మ
భావంబు గోపంబు • బ్రబలుచుండు

Dr K Dayanandaswamy eBooks



వనకల్పితము జింహ్వ ♦ యును శైత్యమును స్వేద
మును శరీర ద్రవ ♦ మును జలంబు
ఘ్రాణంబు గంధంబు ♦ గౌరవద్రవ్యంబు
లివిభూమిగుణములం ♦ చెరుగవలయు

గీ॥ తత్వములలోన పృధ్వీ ప్ర ♦ ధానభూత
మదిగదా సస్యములకెల్ల ♦ నాలయంబు
దానబుట్టినవస్తువుల్ ♦ మానవులకు
జీవనోపాయములుగావె ♦ సిద్ధవర్య !

క॥ కావున పృధ్వీభూతము
కేవల ముఖ్యం బటంచు ♦ కీర్తింతురు చి
ద్భావులు త్వగాదిధాతువు
లావిర్భావంబుజెందె ♦ నవనిం దొలుతన్

గీ॥ జఠరవహ్నివలన ♦ జంతువుల్ భక్షింప
బడిన యన్నమర్ధ ♦ భాగమగుచు
పక్వమైనపిప్పి ♦ బరగు పురీషమై
గర్భగోళమందు ♦ ఘనవివేక !

గీ॥ అన్నసారంబు మధ్యాంశ ♦ మాయె మాంస
మందు సూక్ష్మాంశమున మనం ♦ బాయెగాన
యన్నమయమని మనముప్ర ♦ ఖ్యాతినొందె
యుదకసారంబు మూత్రమై ♦ యొప్పుమదిని

గీ॥ అంబు మధ్యాంశమున రక్త ♦ మాయె దాని
సూక్ష్మభాగంబు ప్రాణంబు ♦ సువ్వె యట్లు
గాన ప్రాణంబు భువనాత్మ ♦ కంబనంగ
మాన్యు లెన్నుదురధిక స ♦ మ్మతముగాను.

Dr K Dayanandaswamy eBooks



సీ॥ అగ్ని కనిష్ఠాంశ • మాయె శల్యంబులు
మధ్యభాగంబున • మజ్జయయ్యె
సూక్ష్మభాగమునవా • క్స్వరణోద్భవంబయ్యె
నట్లుగావున తేజ • మఖిలలోక
మున కభిన్నాత్మక • మని చెప్పబడె శోణి
తంబున బొడమె మాం • సంబు దాన
మేదోద్భవంబైన • మెదడున కీకస
ములుగల్గె నందున • వెలసెమజ్జ

గీ॥ యట్టిక్రొవ్వున శుక్లంబు • బుట్టె వీర్య
మందు వాతాదిధాతువుల్ • కందళించె
నరయ మాంసంబువల్లనే • నరములయ్యె
మునిజన శరణ్య సానంద • మునివరేణ్య!

వ॥ మరియు శరీరంబునం బదిదోసిళ్ళజలంబు, తొమ్మిది దోసిళ్లరసంబును, యెనిమిది దోసిళ్ల రక్తంబును, నేడుదోసిళ్ళ పురీషంబును, నారు దోసిళ్ల శ్లేష్మంబును, నైదు దోసిళ్లపైత్యంబును, నాల్గుదోసిళ్ళ మూత్రంబును మూడుదోసిళ్ల మజ్జయు, రెండుదోసిళ్ల మేదఃపంకంబును నర్ధాంజలి శుక్లంబు గలదు. తద్వీర్యంబుగదా దేహంబునకు మూలబలంబు;

నదియుంగాక జలంబులుం గపాలంబులుం షూర్తంబులు వాయస తుండంబులనఁ బేరుకొన్న కీకసంబులంగూడి కాయం బష్టవిధాస్థి సందులం జెన్నొందు;

యిదిగాక, అస్థిసంధు లిన్నూటపది గల వవి వికారంబులుం దూదంబులు, సేచనంబులు నులూకముఖంబులు ముద్గరంబులు మండలంబులు శంఖంబులు వృచకంబులు తరుణంబులు నవకంబులనం బంచ విధంబులై షష్టశతత్రయ శల్యంబులుంగలిగియుండునని బుధోత్తములు జెప్పుదురు.

Dr K Dayanandaswamy eBooks



సర్వాంగంబుల మూడుకోట్ల నేబదిలక్షల రోమకూపంబులు విలసిల్లు. భువనత్రయంబున నిట్టిశరీరంబునకంటె నసారంబైన పదార్థం బెయ్యది. తద్దేహంబునం బట్టువడి సాహంకారులై ప్రాణుల మహాపాత కోపపాతకంబుల చేయుచున్నవార లట్టి దేహలక్షణంబు మోక్షాపేక్ష గలిగిన మాన్యులకుంగాని యన్యులకు ధన్యాత్ము లుపన్యసింపంబోరు. మహాత్మా! నీకతంబున నీమహనీయ రహస్యంబు ప్రకాశంబయ్యె, నింక జీవ స్వరూపంబు జెప్పెద వినుము.

మ॥ నిరహంకారుడు చిన్మయాత్ముడు సదా ♦ నిర్వాణ సంధాయకుం
డురుతేజో విభవాభిరాముడు మహా ♦ యోగానురక్తుండు శ్రీ
హరి పద్మోద్భవ కీటకాంత పరిపూ ♦ ర్ణానంద భావుండు శం
కరుడర్కానల చంద్రనేత్రుడు జగ ♦ త్కళ్యాణ పారీణుడై.

క॥ ఆడించువాడుతానే
యాడెడు పురుషుండుతానె ♦ యన్నియుదానే
క్రీడించు విశ్వరూపుని
వేడుకలుంగావె జీవ ♦ వితతులమతముల్.

గీ॥ జగములకు నెల్ల యోనిబీ ♦ జప్రధాను
డచ్యుతుడు శక్తిసహితుడా ♦ ద్యంతరహితు
డఖిలలో కాధినాయకుం ♦ డైనశివుని
మాయ దాటంగ శక్యమే ♦ మానవులకు ?

గీ॥ యేనరునియందు కరుణయో♦ వానిచేత
పుణ్యములు సేయబంచు నే ♦ పురుషుమీద
ప్రీతిగల్గదొ వానిచే ♦ పాతకములు
సేయబంచును సిద్ధంబు - సిద్ధపర్య.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ సంశయాత్మున కెందుమో - క్షంబులేదు
గాన సందేహ మంగాభి - మానమెల్ల
వదలి వేదాంతవాసన - బొందవేనేని
వానిచేతిది కైవల్య - వైభవంబు.

గీ॥ అట్టి పురుషుడు వినడు భ - యంకరోగ్ర
మామకీనలులాయసం - బంధవిపుల
ఘంటికానేక కలిత భీ - కరరవంబు
పరమ పావనమూర్తి స్వ - ప్నమున నైన.

గీ॥ అభవు డానందమూర్తి దే - హంబులోన
లీనమైయుండు జీవని - దానముగను
దానిమర్మంబు నీకు వి - స్తారఫణితి
దెలియ వినుపింతు వినవయ్య - దీనమేతా !

సీ॥ శ్రీమహా దేవుండు - జీవస్వరూపమై
జగముల వ్యాపించు - సర్వగతుల
బ్రహ్మాదులకు పట్టు - బడని పరంజ్యోతి
సచ్చిదానంద ప్ర - శస్తమూర్తి
సకలధర్మములకు - సర్వేంద్రియములకు
సాక్షియై వెలుగు వి - శ్వప్రపభుండు
విషయంబులకునెల్ల - వెలియైన పురుషుండు
నిత్యుడనంతుండు - నిర్మలుండు

గీ॥ నిర్గుణుం డమ్మహాత్ము వ - ర్ణింపదరమె ?
యతని నెరిగినవాడు మో - హంబువలన
విడువబడు మోక్షసామ్రాజ్య - విహితుడగుచు
నిజముగావున శివభక్తి - నిలుపవలయు.

Dr K Dayanandaswamy eBooks



కll సకలము మాయాకల్పిత
మొకటైనను సత్యమనుచు - యోజింపక భా
వుకముంగా దెటులన్నను
ప్రకటాశ్చర్యములు సత్య - పథమున గనమే.

కంll కలలోగన్న పదార్థము
లలవడునే మేలుకనిన - నగ్గతిమాయా
విలసనము మాన్పి తెలిసిన
వెలుగొందుఁ దానుతానె - విశ్వాత్మకుడై.

వll ఇవ్విధంబున విశ్వేశ్వరుండు విశ్వమయుండని భావింపందగు; శరీరంబులు భిన్నంబులు బరమాత్మయేకం బను న్యాయంబున నానావిధ జీవత్వంబు వహించియుండు; జ్ఞానేంద్రియ పంచకంబు కర్మేంద్రియపంచ కంబుప్రాణపంచకంబు అంతఃకరణ చతుష్ట యంబునుంగూడి ఏకోనవింశతి తత్వంబుల లింగశరీరంబయ్యె తల్లింగశరీరంబున ప్రకృతికలిత చైతన్యంబు ప్రతిబింబించుటంజేసి వ్యవహారిక జీవు డనంబరగె; నట్టి జీవునకు క్షేత్రజ్ఞ పురుషనామంబు లిహపరసుఖంబులు; జాగ్రత్స్వప్నాద్యవస్థలు గల వెట్లంటి వేని ముకురమాలిన్యంబువలన ముఖంబు మాలిన్యంబగు తెరంగున మనో బుద్ధ్యహంకార చిత్తంబులం జెందిన దోషంబుల జీవాత్మం డాలోకించు తదన్యోన్య సంబంధంబున జీవాత్మున కంతఃకరణంబునకు మాలిన్యదోష సంప్రాప్తియయ్యె. తదభిమానం బేకీభావంబైన దేహాదులకు పరుండగు జీవాత్ముండు సుఖదుఃఖంబులం బొందు. మధ్యందిన మార్తాండకిరణంబులు మరుహములం బ్రసరించిన మూఢాత్ములకు జలంబని తోచు కైవడి గ్రహిం పంబడని సూర్యుండు గ్రస్థుం డగురీతి జీవాత్మ నిర్లేపప్రభావుండయ్యును సుఖదుఃఖంబులకు లోనగు తెరంగునందోచుటది యవిద్యాదోషంబని తెలి యందగు; పిండాండంబున నఖశిఖపర్యంతంబు వ్యాపించి జీవాత్మ భ్రూమధ్యంబునం దేజరిల్లు; పురంబను నభిధానంబుగల మాంసపిండంబున నాభీకుహరంబునకుం బొడవు "కంఠగోళంబునకుం గ్రిందు మధ్యమందు

Dr K Dayanandaswamy eBooks



హృదయంబు గావున తన్నాళంబునం గూడుకొని సారసకోరకంబు తీరున నధోముఖంబైన దాని సూక్ష్మద్వారంబు దహరాకాశంబని చెప్పంబడు తన్మహనీయ ప్రదేశంబున;

క॥ వాలాగ్రము మెల్లన పది
వేలాంశములగుట పంచి - వేసిన సూక్ష్మం
బేలీలనుండు జీవుం
డాలీలన్ సూక్ష్మరూపి - యై యందుండున్.

గీ॥ అట్టి ప్రత్యగాత్మ - డవ్యయుండు కదంబ
పుష్ప కేసరముల - పోల్కి హృదయ
నళినమందు వెడలి - నాడుల నానాము
ఖంబులై కళేబ - రంబు బొదవు.

వ॥ గావున నాడులు డెబ్బది రెండువేలు గలవని మహాయోగి శిఖామణులు వక్కాణింతు రందు ముఖ్యనాడు లేకోత్తరశతంబని దశేంద్రియంబుల బదేసినాడులు తద్విషయంబుల కభిముఖంబులై యనాదికర్మహేతువునం జేసి స్వప్నాది నీచభోగంబు లనుభవించుకొనుటకు, మహానదులు తీర్థంబుల భరించు చందంబున తత్కర్మంబు లనుభవింపుచుండు, నందొక్కనాడి యూర్ధ్వగతంబై యంతంబులేక సుషుమ్నాఖ్యంబునం బ్రసిద్ధంబై యుండు.

కం॥ ఆనాడియందు జీవము
బోనాడినవాడు పుణ్య • పురుషుడు ముక్తి
స్థానంబు జేరుయోగులు
ధ్యానింతురు దాన చిన్మ • యంబుగజీవున్

గీ॥ తెలియ వినవయ్య రాఘవ • దృశ్యుడయ్యు
తరణి మండలమునదోచు • కరణి జీవు

Dr K Dayanandaswamy eBooks



దడగియున్నాడు లింగ దే • హంబులోన
గానరాకుండు వ్యాపకు • డైనవాడు.

కం॥ ఘటమొండు చోటుకేగిన
ఘటమందలి నభముకూడ • గదలుంగాదే
ఘటభిన్నమైన గగనము
పటుగతి యాకాశమందె• పరగిన భంగిన్

సీ॥ లింగదేహంబున • లీనుడౌ జీవుండు
పూర్ణమహత్వంబు • బొందియుండు
కాయంబువిడుచు త • త్కాల మారోపణ
మాత్రమేకాని ధ • ర్మంబులేదు
కమలాప్తు డఖిలలో • కంబులు వెలిగించు
సరణి జీవాత్మ సు • జ్ఞానరూఢి
యన యజాగ్రత్స్వమ • యంబున సకలంబు
కర్మ సంప్రాప్త భో • గముల ననుభ

గీ॥ వించుకొరకు బొంది • విలసిల్లు తల్లింగ
తనువు జెడదు ముక్తి • గనుటదాక
కర్మరహితమైన • గలుగు నిర్వాణసౌ
ఖ్యము శరీరబంధ • కంబు లుడుగు.

గీ॥ వినుము ఘటము సంభ • వించు టాకాశంబు
నకు ఘటాంబరంబ • నంగపేరు
వెలసినట్లు లింగ • విగ్రహసంగతి
నవ్యయాత్మ జీవు • దనగ బరగు

—౦ సర్వార్థసారము ౦—

చ॥ తనర మనఃప్రకారమును • దా జనియించు విధంబు లెన్నగా
వినవలె నింక దెల్పగద • వే ! మునినాయక ముక్తిదాయకా !

Dr K Dayanandaswamy eBooks



అని వినుతించి వేడిన మ • హాత్రి నెరింగి దయార్ద్రచిత్తుడై
గొనకొని తెల్పె సర్వమును • గోచరమై కొమరారునట్లుగన్.

వ॥ మహాత్మా విను సర్వాధిష్ఠాన కేవల నిర్మలాత్మసత్తామాత్ర సంజనిత మహాచైతన్యంబగు చిద్రూపంబు మాయానియుక్తంబై ఈశ్వర రూపంబనం బరగె; నా యీశ్వరుం డవిద్యా సంయుతుండై జీవ రూపంబున బ్రకాశించె; నాజీవుం డిచ్ఛా క్రియా జ్ఞాన శక్త్యాత్మకంబైన ప్రకృతిసహితంబై యంతఃకరణం బన విలసిల్లె. నాయంతఃకరణంబు మనం బనయ్యె. నామ నంబు నాల్గు విధంబుల నేపారె. నెట్లనిన;

సకల సంకల్ప వికల్పంబులం జెందిముందు మనంబననయ్యె. సకల విచారంబులం దనరి రాజసగుణప్రధానంబై చిత్తంబన నలరె. సకల నిశ్చయజ్ఞానాకారకత్వంబున సత్వగుణ ప్రధానంబై బుద్ధియనంబరగె సకల కర్తృత్వ భోక్తృత్వంబుల బొలుపొంది జీవగుణ ప్రధానంబై యహంకారం బనంబడియె. నదియుంగాక బహువిధంబులం బెంపారె; మరియును;

క॥ మది కదలిక వదలనియెడ
నదియే బంధంబనంగ • నగు వివరింపన్
మది గదలిక వదలినయెడ
నదియే మోక్షంబనంగ • నగు వివరింపన్

గీ॥ అడరగా దశేంద్రి • యములకు మూలమై
పుణ్య దురితకర్మ • పుంజమెల్ల
జరుపుచుండు దుఃఖ • సౌఖ్య పరంపర
లనుభవించు భ్రాంతి • గొని మనంబు.

క॥ తనర నహమికము జీవుడు
ననువొందగ చిత్తమీశ్వ • రాకృతి బుద్ధే

Dr K Dayanandaswamy eBooks



గనుగొన చిద్రూపంబును
మనసే బ్రహ్మస్వరూప • మని తెలియదగుఁ,

గీ॥ మనమువలన నయ్యె • మరియు సంసారంబు
మనము వలననయ్యె • మరి జగములు
మనము వలననయ్యె • మరితజ్ఞతాజ్ఞతల్
మనము వలన నెరుక • మరుపులయ్యె

గీ॥ మాయ యనగ వేరె • మరిలోకమున లేదు
మానసంబె మాయ • పూనిచూడ
మానసంబునెడసి • మాయ దానుండదు
మాయ నెడయకుండు • మానసంబు.

క॥ మనమును మనమే యెరుగును
మనమును మనమే వధించు • మనమును మనమే
వినుతించును నిందించును
మనమునకు మనంబె హితుడు • మరిశత్రుడగుఁ

క॥ తలపగ జాగ్రత్స్వప్నం
బులయందున నుభయదేహ • ములచే నానా
చలనత్వంబుల దొరకొని
మలయును బహురూపములను • మానసమెపుడుఁ

క॥ ఆరయ తేజోమయమై
యారూఢి జరింపుచుండు • నాభాసంబై
యేరూపంబును గూడిన
నారూపంబగునుగాన • నగుమానసముఁ

గీ॥ క్షణిక మాత్రముననె • జగమెల్ల దిరుగును
సకలతనువులందు • సకలవృత్తు

Dr K Dayanandaswamy eBooks



తెనసియుండునరయ ♦ నేకమైయుండును
నిలకడనుటలేక ♦ నెమ్మనంబు.

క॥ దయయును నిర్దయయును మరి
భయమును నిర్భయము క్షుత్తు ♦ పరితృప్తియు సం
శయమును నిశ్చయమును వెస
నియమానియమంబులివి జ ♦ నించె మనమునన్

గీ॥ సాత్వికమునుగూడి ♦ సాధువిధంబున
రాజసమునుగూడి ♦ రాజురీతి
తామసమునుగూడి ♦ దనరు రాక్షసిభంగి
వెలయు హృదయమిట్టి ♦ వృత్తులెనసి.

కం॥ లలినుత్పత్తి స్థితిలయ
ములు జాగ్రత్స్వప్నసుప్త ♦ ములు వివరింపన్
పొలుపుగ బాల్యాద్యవస్థ
లలరుచు సహజ ప్రవృత్తు ♦ లగు మనమునకున్

గీ॥ రమ్యసుజ్ఞాన భక్తి వై ♦ రాగ్యములకు
కలితధర్మార్థ కామమో ♦ క్షంబులకును
వెరవెసంగ ప్రవృత్తి ని ♦ వృత్తులకును
మూలముగ నుండు స్వాంతంబు ♦ ముఖ్యమగుచు.

గీ॥ దారపుత్రాది సంసార ♦ ధర్మములను
భ్రాంతి బెనగొని చింతము ♦ పామరత్వ
మడరి వ్యవహారి యగుచు కా ♦ మాదివృత్తు
లెనసి వర్తిలు నజ్ఞాన ♦ మున మనంబు.

Dr K Dayanandaswamy eBooks



గీ॥ సగుణ నిర్గుణములు • సత్య మసత్యంబు
వెనప్రవృత్తియును - నివృత్తి ప్రియము
నప్రియంబు సకల - వ్యత్యయమాదిగా
గలవి యెల్ల మనము - వలన బొడము

గీ॥ మనమునందు బుట్టు - మనమున వర్ధిల్లు
మనమునందు దుదను - మగ్నమొందు
మనము కారణంబు - దనర సర్వమునకు
మనమునకు నసాధ్య - మనగలేదు

గీ॥ మనము దెలియరాదు - మాధవుకైనను
మనము దెలియరాదు - మాధవునకు
మనము దెలియరాదు - వనజోద్భవునకైన
నన్యులెంత వార - లరసిజూడ.

గీ॥ మనము గెలుతుమనుచు - మాటమాత్రమెకాని
మనము గెలుచువారు - మహినిలేరు
హరిహరాబ్జభవుల - నాడింపుచున్నది
యితరజనులనంగ - యెంతవారు ?

గీ॥ ఆత్మతప్ప నింక - నన్యమౌ సకలంబు
దెలియ నెమ్మనంబు - వలననయ్యె
మనము నెనసెనేని - మరిమరి దుఃఖంబు
మనము నెడసెనేని - మలయుసుఖము

క॥ మనమే తానై యుండిన
కనుచూపున విశ్వమెల్ల - గానగతోచుణా

Dr K Dayanandaswamy eBooks



మనమును పరిత్యజించిన
మనమనగా నేది విశ్వ - మన నే దింకన్.

క॥ వినుముత్పత్తికి జాగ్రత
మొనయంగా స్థితికి స్వప్న - మును లయమునకున్
దనర సుషుప్తియు నీగతి
నునుకులు మానసమునకు ద్వ - జోత్తమ యనినన్.

గీ॥ మరియు నడిగెనతడు - మానసమునకు న
వస్థ లెన్ని తెలుప - వలె మునీంద్ర
యనిన నానతిచ్చె - నరయగా నాలుగు
చిత్తగింపు మెరుగ - జేతు నవియు

వ॥ చిత్తగింపు మావివరం బెట్లనగా తామస రాజస సాత్వికంబులగు మూడుగుణంబులకు తదతీతంబైన నిర్గుణంబు గూడి నాలుగవస్థలగు. వీటికి విక్షేపంబును గతాయాతంబును సంశ్లిష్టంబును సులీనకంబును నీనాలుగు విధంబులందు తామసరాజసంబైన నవస్థాద్వయంబు విసర్జించి సాత్విక నిర్గుణంబులను నవస్థాద్వయంబు పరిగ్రహింపవలయు ననిన విని యజ్ఞ వర్యుం డిట్లనియె.

గీ గాలికన్న తీవ్ర - గతి సంచరించు న
శ్వద్ధదళము పగిది - చంచలించు
నున్నచోట నిమిష - ముండదీ నెమ్మది
దీనినైజ మెట్లు - మాను ననిన.

చ॥ గురు డెరిగించె బ్రాహ్మణున - కున్మదినిల్పు విధంబునేర్పడన్
గురుకులవాసమున్ గురున - కున్ ఘనసేవయు సత్సమాగమం

Dr K Dayanandaswamy eBooks



బరయ నిరంతరంబు నిగ - మాంతవిచారము లిట్లుజేసినన్
బొరయదు చంచలత్వమును - పొల్పుగ నుత్తమసాధనం బగున్.

గీ॥ ఆర్తుడగుచును శ్రద్ధా స - మన్వితముగ
నామమంత్రానుసంధాన - మేమరకను
నిరత మొనరింపనందున - నెమ్మనంబు
మగ్నమగు చంచలత్వంబు - మాను ననఘ.

గీ॥ వేసటయు మాంద్యమశ్రద్ధ - విడిచి దిటము
బూని యాసక్తి జాగ్రతల్ - బొంది యొంటి
నేకతంబున గ్రంథావ - లోకనంబు
జేయుచుండిన గదలదు - చిత్తవృత్తి

—: రామ స్తవరాజము :—

గీ॥ అనఘ యామరించి - నట్టి దృశ్యములకు
తల్లివంటి చిత్త - దర్శనమున
చిత్రప్రతిఫలితంబు - జీవుడై కనుపట్టు
గాన నింతపట్టు - మానసంబె

గీ॥ లోత కూటిమనను - లోసానికై పెన్గు
త్రోవగాని ముక్తి - త్రోవబట్టు
పోవనీదు నిజము - పోడిమియామాయ
రంకులాడి చూడు - రాజచంద్ర!

క॥ వేయేల నొక్కమాటను
మాయాసంసారమెల్ల - మడియించుటకై
యాయము జెప్పెద మనసే
కాయేంద్రియ విషయకార్య - కారణ మనఘా.

Dr K Dayanandaswamy eBooks



క॥ మనసే మాయాజగములు
మనసే సంసారదోష - మార్గము సర్వం
బును మనసే కాని మరే
మిని లేదనుచును నెరింగి - మెలగు నృపాలా.

సీ॥ మనసయా సంసార - మాయావికారముల్
మనసయా లౌకిక - మహిమలన్ని

మనసయా జీవులు - మనసయా జగములు
మనసయా లోభాది - మత్సరములు

మనసయా స్త్రీలును - మనసయా పురుషులు
మనసయా సుఖదుఃఖ - మలినములును

మనసయా పాపంబు - మనసయా పుణ్యంబు
మనసయా యఖిలాశ్ర - మంబులెల్ల

గీ॥ మనసు లేకున్న నొకటైన - మాయలేదు
మాయ లేకున్న నొకటైన - మనసులేదు
యఖిలజగము మనోమాయ - లవుట దెలసి
బ్రతుకనేర్చినవారలు - బ్రహ్మవిదులు.

—: గురుగీత :—

గీ॥ సర్వభ్రాంతులు మనసున - సంభవించు
సర్వభ్రమలును మనసుచే - సమసిపోవు
అట్లుగావున మనసు చి - దాత్మయందు
జేర్చ యమనస్కమంత్రుడు రా - జీవనేత్రి ॥

Dr K Dayanandaswamy eBooks



## సీ తా రా మాం జ నే య ము.

—: పంచచామరం :—

మనంబె స్థూల సూక్ష్మముల్ ప్ర - మాతృమానమేయముల్
మనంబె కామ రోగ రోష - మత్సరాది వృత్తులున్
మనంబె సర్వధర్మముల్ - మనంబె బంధ మోక్షముల్
మనంబె దృశ్యమంతయున్ క్ర - మంబుచే నెఱింగినన్.

గీ॥ సర్వ సంసారమును మాన - సమున నొదవు
సర్వ సంసారమును మాన - సమున నుండు
సర్వ సంసారమును మాన - సమున నీణగు
సర్వ సంసారమును మాన - సంబె యగును.

వ॥ అది యెట్లంటె :

చ॥ మనము సుషుప్తియం దెనసి - మ్రగ్గిన నేమియు దోపకుండు నె
మ్మన మటు మేలుకొన్నను స - మస్తజగంబులు గల్గి దోచు నీ
ఘనతర బంధమోక్షమయ - కారణ కార్యములెల్ల తానయై
యనిశము లోవెలిం దిరుగు - నారయ నెమ్మన మట్లు గావునన్.

వ॥ మరియు నమ్మనంబు కార్యకారణంబై సంకల్పంబు సంసారంబు సర్వ వాసనామయంబు బంధ మోక్షాత్మకంబు నన నొప్పు కారణకార్యంబై యవిద్యయు ప్రకృతియు నజ్ఞానంబు మాయయు ననం దనరు. నట్టి మానసంబులేమి యమనస్కం బట్లగుటంజేసి ;

శ్లో॥ అనాకాశ మాకాశ మాకాశరూపం
నిరాకార సాకార ఓంకార గమ్యం
సహస్రార మధ్య స్థ బిందుస్వరూపం
చిదానందరూపం శివోహం శివోహం.

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ సచ్చిదానంద మద్వైతం సర్వభూతాంతరస్థితం
నమామి సద్గురుం ధీరం జగన్నాథేంద్రయోగినం.

శ్లో॥ మాయాంతు ప్రకృతిం వింద్యా న్మాయినంతు మహేశ్వరం
ద్యావా పృధివీ జనయం దేవ ఏకః ॥

శ్లో॥ విశ్వస్యకర్తాభువనస్యగోప్తా ॥
ఈశాన స్సర్వ విద్యానా మీశ్వర స్సర్వ భూతానాం
బ్రహ్మాధిపతిర్బ్రహ్మణోధిపతిర్బ్రహ్మ శివోమే అస్తు సదాశివోం ॥

—: కృష్ణ తత్వోదయము :—

వస్తు భిన్నస్య పదార్థస్య శశవిషాణతుల్యత్వాత్ వ్యవహార్యాభావే వ్యవహారాభావాచ్చ స్వాత్మనః తద్వస్తురూపత్వేన స్వవ్యతిరిక్తస్యాత్యంతా సంభవేన భాషణమపి నోపపద్యత ఇతి రహస్యం. మాస్తు రహస్యం. వస్తు మాత్రం శిష్యత ఏవేతి ధర్మావదేవతదితిచేత్తదపినానా వద్యం సర్వోపివ్య వహారః ద్వైతమూలః,

ద్వైతభావేఇదం వస్త్వితి కేనాప్యభాష్యత్వాదంతఃకరణ వృత్త్యతీత త్వేన స్వేనాప్రజ్ఞాయచ్ఛృద్ధాచ్ఛబల మభూదితిశ్రౌతవాక్యే కధంశబలమ భూదిత్యత్రాహ సాత్వికగుణావస్థాన యా సాత్వికః సత్వగుణః సఏవగుణః ప్రధానంయస్యాస్సా సాత్వికగుణామాయా తస్యాః అవస్థానం స్థితిర్యస్యాం సా తయాశుద్ధ సత్వప్రధాన మాయామయ మేత్యర్థః యయైవచచితా వైకృతం వికృతమేవవైకృతంః కారమాపన్నంసత్ శబలంజాతం శుద్ధసత్వ ప్రధానజాత మిత్యర్థఃతదేవమాయాసం వళితమిత్యుచ్యతే. ననుశుద్ధచిత్ప్ర కృతి ప్రధానస్త్వేశ్వరః కధంసశబల ఇతిచేచ్ఛబలమేవతయోస్సామాన్య విశేషవికార విశిష్టత్వమాత్రభేదాత్ తహిఃకిం నామవికారే సామాన్యత్వ విశేషత్వం అస్థూలోపాధిప్రయుక్తం ప్రధమంస్థూలోపాధిప్రయుక్తం ద్వితీయ మితి సూక్ష్మదృశాజ్ఞాతవ్యంసా మూలప్రకృతిః యాసామ్యవైషమ్య భావమా పాదితా సేత్యర్ధః మూలప్రకృతిః మూలావిద్యాతదేవ చిదవచ్ఛిన్న మేవ

Dr K Dayanandaswamy eBooks



పురుషః పురుషపదవాచ్యః ప్రకృతిం. పురుషంచైవ విద్యనాది వుభావపీతి గీతోపనిషదిస్వయమీశఃసాధనాంతర శూన్యవానిత్యర్థః స్వప్రభశ్చ స్వప్రకాశ రూపశ్చ తధాచసాధనాంతర నిరపేక్షయా స్వయం ప్రకాశవిజ్ఞాన వానిత్యర్థః తౌప్రకృతి పురుషౌ అనాది ఆదిరుత్పత్తిః నవిద్యతే అర్యయోస్తౌ అనాది సౌకృష్ణత్వం తయోర్ద్వయోర్మధ్యేపరమః అనంతఃసాతుసాంతానుకధమజ న్యాయాస్తస్యా స్సాంతతెత్యత ఆహఈదృశఇతి అంతత్వ సాధకదృష్టాంత రహితోహీతి ప్రకరణార్థః సానతధా తధాహిప్రకృతిః సాంతాసప్రకృతి యోగిత్వాత్ ఘటప్రాగభావవత్ అనాదిత్యేపి ప్రాగభావస్య ఇహైవఘటా ఇతిప్రత్యక్షేణనాశదర్శనాత్ విద్యాప్రాగభావస్యాపి విద్యోత్పత్తిదశాయాం సాంతత్వస్య అనుభవసిద్ధత్వాదితి తధాచ ఆనంతకోటికోటి ప్రత్యక్ష్నిష్ఠః ప్రజ్ఞానరాశిః చిచ్ఛబ్దవాచ్యాతాదృశ చిత్కోటికోటినామేకరాశిః జ్ఞానపద వాచ్యాచ భవతీతి ప్రకరణార్థః యథానేకనద్యంతర జలరాశిః అర్ణవపద వాచ్యా తాదృశానేకార్ణవానామేకరాశి రేకార్ణవవాచ్యా తద్వదితిభావః ననుశుద్ధచిత్ప్రకృతిమయత్వేన తస్యచిన్మయ త్వసిద్ధౌ శుద్ధబ్రహ్మణియా చిన్మయతాసానాది మూలప్రకృతిరితివక్తవ్యే శుద్ధచిద్రూప మూలప్రకృత్యు పహితం. చైతన్యం గుణవిశిష్టమితి లభ్యతే కిలతత్రతగుణీభూతమూల ప్రకృతేః పారమార్థి కత్వా త్తద్వైశిష్ట్యం కధముపపద్యత ఇతిచేదత్రోచ్యతే భాసమానస్యాపి తద్వైశిష్ట్యస్యరజితత్వప్రకారకశు క్తివిశేష్యక జ్ఞానవ త్తస్యా వ్యయదార్థ జ్ఞానవిలసిత తాన్ననిత్యం వైశిష్టంతత్కాలే వైశిష్ట్యమివదృశ్యత ఇతిభ్రాంతి జ్ఞానమూలంతత్ తహి౯విశేషభూతశుక్త్యాదావివాత్రరూపాదికం భావ్యంతదభావాత్ సదృష్టాంతరసిద్ధిరితిచే దత్రాపి సమాధానం నిరూపేపి జపాకుసుమరూపే సరూపకుసుమాదిభ్రాంతిదర్శనాదృష్టాంతసిద్ధిరితితధాపి తహి౯ ననుబ్రహ్మపదార్థస్య జపాకుసుమవద్గుణత్వాభావా త్తదసిద్ధిరితి చేన్న తస్యజ్ఞానరూపత్వేన గుణవత్వసిద్ధే రపినిగు౯ణత్వాభిధానాద్గుణేగుణానంగీ కారాచ్చ తతశ్చ నచరక్తఃపీతఃశుభ్రోవర్ణ౯ఇతీవచ్ఛాక్షుషస్యాదితి వాచ్యం స్వరూపభూతజ్ఞానేన తధాప్రతీతేః । తచ్చస్వానుభవవేవేత్యలం శాఖా పల్లవితేన

Dr K Dayanandaswamy eBooks



ననుచిత్ప్రకృతి ప్రయుక్తమపి నిష్కళం నిష్క్రియం శాంతం నిరవద్యం నిరంజనమితిశ్రుతేః నిర్వికారత్వేన తద్ఘటావచ్ఛిన్నాకాశమివ భవేత్ నతతో జగన్నిర్మాణం సంభవతి నఘటావచ్ఛిన్నాదాకాశాత్కాంచనక్రియాపి భవతీతి సర్వై రనుభూయతేయద్వానస్వాతంత్ర్యేణాపి తయోస్తత్సంభవతి నిర్వికారత్వా జ్జడత్వాచ్చ చిత్ప్రకృత్యోరిత్యాశంకాంపరిహరతి స్వాంత ఇత్యనేన శ్లోకేన

యాశుద్ధసత్వ ప్రధానచిత్ప్రకృతిః పౌరుషబలాత్ పురుష స్యేదం పౌరుషం తచ్చ తద్బలంచ తస్మాత్ శబలాఖ్య పురుష సత్తావశాదిత్యర్థః స్వయంజడాపి స్వాంతర్గుప్త సమస్తజీవనికరప్రారబ్ధయోగం స్వాంతర్గుప్తానిచ తాని సమస్తజీవనికరప్రారబ్ధాని ధర్మాధర్మరూపాణితేషాం యోగుణయోగః తమేవసృష్టిం హేతుం కారణం అపేక్ష్యశుద్ధసత్వాధికాశుద్ధసత్వగుణప్రధానా అభూదితిశేషఃయథాధరణీస్థితం సూక్ష్మవటబీజం వర్షజలహేతుమపేక్ష్య దైవబలాత్స్థితంభవతి ఏవమియ మపితదాస్థితవతీతిభావః నన్వపేక్ష్యస్థితవతీత్యనేన నజడాయాస్తస్యాః సంభవత్యపేక్షాకుత స్తత్సృష్టిసిద్ధిరితి చేదుచ్యతే యథాలోహఖండికాయోమణి సన్నిధానసత్తయా వికారిణీభవతి తథేయమపితచ్ఛబలసత్తయా వికారిణీభవతి వికారశ్చతస్యాంప్రత్య గంతఃకరణకృత్తయః అతోపేక్షాచ సంభవతి తథాహురాచార్యాః అనాపన్నవిరాస్సన్న యస్కాంతవదే వయబుద్ధ్యాదీంశ్చాల యేత్ప్రత్యక్సోహమిత్యవధారయేతి ఉక్తార్థఏవ సాఉక్తసత్వగుణ ప్రధానామాయాతదుత్పత్తిరగ్రేవివిచ్యతె తదుపాధికః శుద్ధసత్వ ప్రధానమాయోపాధికః శబల పురుషః ఈశ్వరఇత్యర్థః సంత్యక్తహేత్వంతరః స్వసత్తావ్యతిరిక్త సాధనాంతరహితః నియమవాన్ ధాతాయథాపూర్వమకల్పయదితి స్వాజ్ఞారూపశ్రుత్యుక్త సంకల్పవాన్ తత్సకలంజగత్స్రష్టుంఈశః సమర్థః అభవత్ భోక్తృష్ణేతిసాతిశయద్యోతకః.

శ్లో॥ సాంతగుప్తసమస్తజీవనికర ప్రారబ్ధయోగంహియా<br>
సృష్టిహేతు మపేక్ష్య పౌరుషబలా త్సం శుద్ధసత్వాధికా<br>
సామాయా సదుపాధి క స్సపురుష స్సంత్యక్త హేత్వంతర<br>
స్స్రష్టుంతత్సకలంజగన్నియమ వా నీశోభవత్కృష్ణభో ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ తద్ధేతునాసా ప్రకృతిస్త్రిధాభూ దవ్యక్తతత్త్వంచ మహచ్చతత్త్వం
మహానహంకార ఇతీశకృష్ణ క్రమాత్తమస్సత్వరజః ప్రధానా ॥

అధునా ప్రసంగవశాత్ తస్యాః శుద్ధసత్వప్రధానత్వే సమాయాత్వ ముక్త్వా తస్మాచ్ఛుద్ధాచ్ఛబలమభూచ్ఛబలాదవ్యక్త మిత్యాద్యనుక్రమభంగ పరిహారార్థం తామేవమూలప్రకృతిం సవిశేషమాహతద్ధేతునేతి అనంతకోటి జీవాదృష్టి హేతు నాసా త్రిగుణాత్మికామూలప్రకృతిః సామ్యభావాపన్నమూల ప్రకృతిరిత్యర్థః అవ్యక్తతత్వమితి మహత్తత్వమితి మహానహంకారః మహ దహంకారశ్చేతిత్రిధా త్రిభిః ప్రకారైరభూత్ జాతా కథంభూతాసతిక్రమాత్ క్రమమనతిక్రమ్యల్యబ్లోపేపంచమి తమః సత్వరజః ప్రధానా తమః ప్రభృతి తద్గుణ ప్రధానా అయమభిప్రాయః యదాజీవాత్మదృష్టాభియోగకాలే స్వోపాధిక పురుషసత్తయా గుణానాంచలనంత దేవవైషమ్యమిత్యుచ్యతేతత్ర తమః ప్రధానాసతీ అవ్యాకృతరూపావ్యక్తమభవత్ తథాగుణవైషమ్యే ప్రధాన భూతస్వాకారాకారితపురుషావచ్ఛిన్న తమోగుణాత్సకాశాదుత్పన్నం యత్స త్వం తత్ప్రధానాసతిమహత్తత్వమభవత్ తథాతమో గుణజన్య సత్యము ద్భూత తత్పురుషావచ్ఛిన్న రజోగుణప్రధానాసతి మహదహంకారాశ్చా భవత్ అనేనజడాయాః సప్తదశావయవరూపాయాః త్రిగుణాత్మికాయాః తస్యామూలవిద్యాయాః జీవాదృష్టసహాయ పూర్వక మవ్యక్తాదితత్వాకార పరిణామః.

అధిష్ఠానావచ్ఛిన్న తత్పరమపురుషాదేనః నతు కేవలస్వాధీన ఇతి జ్ఞేయం ఏతచ్చాగ్రే స్పష్టీభవిష్యతి.

శ్లో॥ సత్వప్రధానామహతీ త్రిధాభూ
ర్విశుద్ధసత్వాధికభాక్చమాయా
మలీమసంసత్వ మధిష్ఠితాన్యా
సైకాత్వనేకాత్వితి దైవకృష్ణ॥

సత్వేతి సత్వప్రధానా మహతీమహత్తత్వ రూపమూల ప్రకృతిః విశుద్ధసత్వాధిక భాక్సతీతి శుద్ధంచతత్ సత్వంచ తస్య ఆధిక్యం తద్భజ

Dr K Dayanandaswamy eBooks



తీతితాదృశీ కేవలశుద్ధగుణప్రధానా సతీతిభావః మాయాతదామలీమసం మలినం సత్వం సత్వగుణ అధిష్ఠితా తత్ప్రధానాచ సతీఅన్యా అవిద్యేతిచ మలినసత్వ ప్రధానావిద్యేత్యర్థః ఏవంద్వివిధాద్విః ప్రకారాఅభూత్ శుద్ధసత్వ ప్రధానత్వ మలినసత్వప్రధానతే అపితస్యాంతె నైవహేతుబలెన సంవృత్త ఇతిభావః మాయాచా విద్యాచ స్వయమేవ భవతీతిశ్రుతేః తదర్థం.

స్వయమేవ మహదధిష్ఠానావచ్ఛిన్న ద్వితీయచైతన్యా వచ్ఛిన్నం మహత్తత్వం మాయావిద్యారూపేణ ద్విధాభూదితి ద్వయోర్మధ్యేప్రథమోక్తా మాయాఏకా అఖండా ఏకాశ్రయత్వా దేకత్వ సంఖ్యావతీర్థః ఇతరా అనంతరోక్తా అవిద్యా అనేకాఖండరూపాఅనేకాశ్రయత్వా దనేకత్వ సంఖ్యావతీత్యర్థః హేకృష్ణ తవై వేతి పూరణీయం తథాచ త్వమేక ఏవేశ్వరజీవభేదేన లోకం ప్రవిష్ట ఇతిభావః తథాచశ్రుతి : తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్ తదను ప్రవిశ్య సచ్చత్యచ్చాభవదితి నవ్యాశ్రయవ్యామోహినీ మాయా ఆశ్రయవ్యామోహి న్యవిద్యేతిలక్షణబలేన ఆశ్రయ వ్యామోహిత్యా వ్యామోహత్వా ధర్మాశ్రయత్వ ప్రతీతేః ధర్మ్యవగాహి జ్ఞానవిషయతయాత యోర్మాయా విద్యయో ర్వా స్థవ త్వంస్యాద్యటా దేరివేతిచేన్న అనధ్యస్తదృష్ట్యా ధర్మ్యవగాహిజ్ఞాన విషయత్వేపి తయో రధ్యస్తత్వదృష్ట్యా తదవగాహిజ్ఞాన విషయత్వాభావాత్ శుక్త్యాదా వధ్యస్తానాం రజితత్వాదినామ పారమార్థికత్వాదితి ఏతిదర్థ వాచకె ఏవహి మా యావిద్యే యామాసామాయెతి యానవిద్యత ఇత్యవిద్యేతి యత్తదోర్నిత్యసంబంధాత్ అత్రమానిషేధ నిషేధశ్చ మృషార్థవాచకః నతువిద్యమానస్య నివృత్తివాచకః అతఏవనవిద్యత ఇత్యవిద్యేతి పునర్నిర్వచనం తయోరేకత్వాభిప్రాయెణ్య ఏతత్సర్వం ముక్తదశాయాం అభ్యస్తదృష్టిసంభవా దారుఢానామేవ దృశ్యతఇత్యనవద్యం

శ్లో॥ సమష్టివ్యష్ట్యాత్మకశక్తి రేవం
జీవాత్మదైవాభిధహేతు రీశా
ద్విధాచ మాయావరణాచ శక్తి
ర్విక్షేపశక్తిస్త్వితికృష్ణసాభూత్ ॥ —— సమష్టిరితి.

Dr K Dayanandaswamy eBooks



విద్యావిద్యాత్వేన ద్వివిధాయాః మాయాయాః పునరపివిధివశాత్ ద్వైవిద్యాదర్శ యన్నాహ సమష్టిరితి సమష్టివ్యష్ట్యాత్మకశక్తిః వృక్షవద్వ్యష్టిః వనవత్సమిష్టిః వృక్షాణాంసమూహోవనమితివత్ సర్వలింగదేహసముదాయః సమష్టిః ప్రత్యేకలింగ దేహోవ్యష్టిః ప్రకృతికార్య కారణరూపె వ్యష్టిసమష్టి తయోః ఆత్మాస్వరూపం యస్యాః సానమిష్టివ్యష్ట్యాత్మికాసాచ సాశక్తిశ్చ ఈశాఈశానశీలా సామాయాఏవం ఉక్తప్రకారేణ జీవాత్మనాం యద్దైవంప్రారబ్ధం తదేవహేతుర్యస్యాః తధావిధాసతి ఆవరణశక్తిరితి విక్షేపశక్తిరితి ద్వివిధా ద్విఃప్రకారాఅభూత్ తర్హిఽకిం ప్రథానామాయా ద్విధాభూదితిచేదుచ్యతే ప్రధానత్వేన తమోయోగేసా ఆవరణశక్తివిక్షేపశక్తిద్వయాత్మికాభవతి ఆవరణశక్తిస్తావత్స్వరూపంసదృష్టాంతంనిగద్యతెయధాల్పో పిఘనః అనేక యోజనవిస్తృతమర్క మండలం ద్రష్టృజననేత్ర మండల మాచ్ఛాద్య తన్ముఖేన్ముఖేన ప్రసిద్ధార్క మండలాచ్ఛాదకత్వేన దృశ్యతె తధాపరిచ్ఛిన్నమజ్ఞానమపి అపరిచ్ఛిన్నం స్వప్రకాశమాత్మానం దృష్టృత్వాద్యుపేతాంతఃకరణమాచ్ఛాద్య తన్ముఖేన తమాచ్ఛాదయ తత్సాదక త్రైవావరణశక్తిరితి విక్షేపశక్తే స్తావత్యదృష్టాంతం నిగద్యతేవిక్షేపశక్తిలింగాది బ్రహ్మాండాంతం జగత్సృజేత్యథారజ్వజ్ఞానంస్వావృ తాత్మని స్వశక్త్యాసర్పఽవత్వాదికముద్భావయతి ఏవం మూలాజ్ఞానమపి స్వశక్త్యాస్వోపాధిక పరమపురుషే ఆకాశాది ప్రపంచ ముద్భావయతి తథాహురాచార్యాః

శ్లో॥ ఘనచ్ఛన్నదృష్టి ఘఽనచ్ఛన్న మర్కఽం యథామన్యతె నిష్ప్రభంచాతిమూఢః తథాబద్ధవద్భాతి యోమూఢదృష్టేః సనిత్యోపలబ్ధి స్స్వరూపోహ మాత్మేతి.

శ్లో॥ దైవేన యోగేనా తదా త్వవిద్యాప్రజ్ఞానశక్తిద్వేఽ విధాంతరంగా బభూవ తజ్జీవ విభాగభేదే హేతుః సతీకృష్ణతమః ప్రథానా.

దైవనేతి తదాయదామాయాప్రోక్త శక్తిద్వయపతి జాతాత దేత్యర్థః అవివ్యాపిమాయాకార్యభూతాపి అజ్ఞానశక్తిః అంతరంగా అంతఃకరణశక్తి

Dr K Dayanandaswamy eBooks



శ్చేతి ద్వివిధాసతిద్వైనజీవాదృష్టే నతేనైవయోగేనసాధనే నతజ్జీవవిభాగభేదే తేచతె జీవాశ్చతుర్విధాండ జోద్భిజ స్వేదజ జరాయుజాదిప్రాణినః తేషాం యోవిభాగః తత్తత్స్థూలాదిరూపవిభజనంతస్యభేదే విశేషహేతుః సతీబభూవ నాకిం ప్రధానా బభూవేత్యాశం కాయామాహ తమః ప్రధానాస్వజన్యత మోగుణ ప్రధానేత్యర్థః.

శ్లో॥ ద్విషడ్వికల్పాన సహత్వరేశితుః
శక్తిస్సభూతాది రభూద్రజోధికః
వైకారిక సైజసతామపిస్త్వితి
జ్ఞానక్రియాద్రవ్యమయస్సకంసహ॥

ద్విషడితి ద్విషట్ ద్వాదశతెచతె వికల్పాశ్చతాఅసహత్ అసహతి నిరుక్తద్వాదశవికల్పహేతుభిర్యుక్తిభిరనిర్ధార్యమాణెత్యర్థః తథాహి సాన సత్ నాసత్ నాపిసదసత్ నతదతీతా ఏవంనవ్యక్తా నావ్యక్తా నాపివ్యక్తావ్యక్తా నతదతీతా తథానభిన్నా నాభిన్నా నాపిభిన్నాభిన్నా నతదతీతా ఇత్యేవంద్వాదశవికల్పాః తెఏషామర్థః సాపరెశితుః శక్తిః మూలావిద్యా నసత్ స్వరూపె నిర్ధారితె అప్రతీయ మానత్వాత్ నాప్యసత్ సర్వత్రలోకె అజ్ఞానిః ప్రతీయమానత్వాత్ నసదసత్ విరుద్ధధర్మయో రేకత్రాన వస్థానాత్ నతదతీతా అనవస్థాస్యాత్ తథాఆత్మనఃభిన్నా అహమజ్ఞ ఇత్యనుభవాత్ రత్నజ్యోతిరివాపృధగ్భానమానత్వాచ్చ నాప్యభిన్నా ఏతదంతె తదంతప్రసక్తెశ్చ నాపిభిన్నాభిన్నా విరుద్ధధర్మయో రేకత్రానవస్థానాత్ నతదతీతా అనవస్థాస్యాత్ నవ్యక్తాఅవ్యక్తాత్వేనశ్రుతిగురు ఖాభ్యాంశ్రూయమాణత్వాత్ నావ్యక్తా ప్రత్యక్ష విషయత్వాచ్చ నవ్యక్తావ్యక్తా విరుద్ధధర్మయో రేకత్రానవస్థానాత్ తదతీతా అనవస్థాస్యాత్ ఏవంకేనాప్యనిర్వచనియ్యత్వాత్ మృగయోయమివవర్తరూపోక్తా తదుక్తం దత్తాత్రేయదిగంబరైః ఆధిష్టానేవికారేయోనిమిత్తేన వినాన్యధా మరీచ్యంబ ఇవాభాతి వివర్తోసావతాత్వికః ఇతి।

పరేశితుః పరమాత్మనః శక్తిః మూలప్రకృతి రేవరజోధికః క్రమాత్ తస్యైరుత్పన్న సత్వగుణజన్య రజోగుణప్రధానఃభూతాదిఃఅహంకారఃఆభూత్

Dr K Dayanandaswamy eBooks



భూతానామాకాశాదీనాం కారణగుణశబ్దాది జన్యత్వేన ఆదిః కారణమిత్యర్థః ఏతేనపరశక్తిరేవ స్వకార్యరూపాసతి రజోగుణప్రధాన మహదహంకారో అజాయతేతిభావః సఃమహదహంకారః జ్ఞానక్రియాద్రవ్యమయః జ్ఞానక్రియా ద్రవ్యశక్తి ప్రధానః వైకారికః తైజసః తామసశ్చేతిత్రిధా అభూత్ తద్యథా వైకారికః సాత్వికః జ్ఞానశక్తి ప్రధానః ఆకాశాదికారణ గుణశబ్దాద్యధిష్ఠాతా అధునావైకారికాది భేదప్రదర్శనార్థం పునరపి ప్రకృతిస్వరూప నిరూపణమితి నపౌనరుక్త్యం హే కంసహన్నితి హేకృష్ణసంబోధనం యదాత్వం కంసం హతవాన్ తథాగుణత్రయాత్మకం మదీయం త్రివృతంజహీతి తాత్పర్య జ్ఞాపకం॥

---

—: సకల వేదాంత సారగ్రంథోక్త :—

# అచలవాక్యములు

1 బయలనగా పరమార్థము 2 పరబ్రహ్మము 3 పరిపూర్ణము 4 అది స్థానము 5 ఊర్ధ్వము 6 నిశ్శబ్దము 7 సగుణనిర్గుణరహితము 8 స్వప్రకాశ మానము 9 నిర్వగతము 10 పూర్ణము 11 శుద్ధము 12 నిర్వికారము 13 నిరంజనము 14 నిరవయవము 15 నిర్మలము 16 నిత్యము 17 నిర్విష యము 18 నిరుపాధికము 19 సన్మయచిన్మయ ఆనందమయ రహితము 20 సర్వభూతాబహిరంతర అనావృతము 21 అనిపదాతీతము 22 లయ విక్షేపమును అంటని స్థానమే నిరాలంబము 23 ఆనిరాలంబమే బయలు

—: చలవాక్యములు :—

1 అవస్థాత్రయమనగా లయవిక్షేపకషాయములు 2 లయవిక్షేపమే అవిద్యోపాధికమైన ఘటము 3 ఘటమే శరీరము 4 శరీరమనే ఘటములో

Dr K Dayanandaswamy eBooks



బహిరంతర అనావృతమై వ్యాపించియున్నదే పరమాకాశము 5 ఈ ఘటా భావదృష్టే నిర్లక్ష్యము 6 ఈ ఘటములో వ్యాపించిన ఆకాశమునకే ఘటాకాశ మని దహరాకాశ మని హృదయాకాశ మని చెప్పబడును.

—(౦) సకలమనగా (౦)—

7 లయవిక్షేపము 8 తనుత్రయము 9 అవస్థాత్రయము 10 దృశ్యము 11 అసత్తు 12 సాకారము 13 భావము 14 సర్వవిషయము 15 వ్యక్తావ్యక్తము 16 లక్ష్యము 17 శబలము 18 స్థావర జంగమాత్మకమైన ప్రపంచము 19 చరాచరము 20 వృత్తి; క్రియ 21 క్షరం 22 కర్మము 23 బేధము; దేహము 24 అనాత్మ 25 విజాతీయము 26 కార్యము 27 విషయము 28 ఘటము 29 క్షేత్రము 30 సవికారము 31 ఆభాసా 32 ప్రత్యగాత్మ 33 సకల దృశ్యవిలక్షణమై నటువంటి చూపే ప్రత్యగాత్మ 34 విలక్షణము 35 జాగ్రచ్ఛృతు 36 నిర్లక్ష్యము 37 జ్ఞప్తి 38 యెరుక 39 తెలివి 40 ద్రష్ట 41 దేహి 42 పురుషుడు 43 ఆత్మా 44 స్మృతి 45 జ్ఞానం 46 వెలుగు 47 ప్రకాశము 48 జ్యోతి 49 శుద్ధజీవుడు 50 సూత్రాత్మ 51 సర్వసాక్షి 52 సర్వాధారుడు 53 నిరాకారుడు 54 నిర్విషయుడు 55 నిర్వికారుడు 56 నిర్వికల్పుడు 57 పరుడు 58 అంతరాత్మ 59 అక్షరుడు 60 అసంగుడు 61 అభావుడు 62 ప్రత్యక్చైతన్యము,

63 ప్రత్యగాత్మయయిన తాను పరమాత్మయైన తనను చూడవలసినది.

64 ప్రజ్ఞానమందు ప్రజ్ఞానస్ఫురణయే ఆవకాశము

65 తన్నుతాను యెరిగేటందుకు యెరుకే కారణమైనది

66 తనను తాను మరిచేటందుకు యెరుకే కారణమైనది

67 యీ యెరుక మరుపులే సదసత్తులు

Dr K Dayanandaswamy eBooks



68 భావా భావములు 69 పట్టువిడుపులు 70 క్షరాక్షరములు 71 ప్రకృతిపురుషులు 72 సాకారనిరాకారములు

73 యెరుక మరుపుల రెంటికి చిత్ప్రకృతి అనే చిత్కారణమే అవకాశమైనది 74 చిత్ప్రకృతి అనగా అధిష్ఠానమందు అధిష్ఠానస్ఫురణయే.

75 చిత్ప్రకృతే పరావిజ్ఞాన శక్తిరూపమై త్రిగుణాత్మకమైన మహామాయ.

76 యెరుక అనగా చిత్తమె 77 ప్రకృతిపురుషులు చిత్తమె 78 యెరుక మరుపులు రెండూ చిత్తమేనని వశిష్ఠులు శ్రీరాములకు చెప్పినాడు.

79 పశ్యంతిజ్ఞానచక్షుషా అని వున్నది

80 చిదాదిత్యే చిత్కారణస్ఫురణే సదసత్తులకు అవకాశము

81 ఆదిత్యకిరణస్ఫురణ మృగజలాభావాభావములకు అవకాశమైనది 82 ఈ చర్మచక్షుశ్శ్రోత్రాలకు పరమార్థగమ్యం గాదని శ్రుతులు చెప్పచున్నవి.

83 జ్ఞానచక్షు అనగా యేదో తెలుపవలసినది

84 సకల లక్ష్యములు సకలయోగములు సకల తపస్సులు సకల మంత్రానుష్ఠానము సకల వేదాంత శ్రవణములు యివి అన్నియు పరంపరా మోక్షసాధనములుగాని సాక్షాత్సాధన కాదు

85 సద్గురుడు సకల లక్ష్యములకు అలక్ష్యమానమైన నిర్లక్ష్యము అనుగ్రహము చేయును

86 దీన చిత్త విక్షేపలయ కషాయాలు మరిత్యాగమైనిరావరణమైన వస్తు సాక్షాత్కారమౌను

**ఈ అనుభవమందు సకల యోగసాధనలు నిలిచెను**

Dr K Dayanandaswamy eBooks



87 విక్షేపరహిత మాయెను గనుక మాతృకా స్వరూపమైన మంత్రో చ్చారణకు మనోకల్పన లేకపోయెను

88 సంకల్పరహితమె మోక్షము

89 అక్షరోపాసనవలన మోక్షము గలుగును నిర్గుణసాయుజ్యముక్తి దొరుకును

90 అక్షర పురుషుడే మోక్షమును పొందును

91 యేది సద్గురుడు చెప్పునో దానియందు సంశయములు లేకనమ్మి కగలిగి చేసితే అదేముక్తి నిచ్చును

92 సంశయమే బంధము

93 ఆత్మవిషయుడైనను విషయదృష్టికి విషయుడుకాడు అవిషయ దృష్టికి విషయుడగును.

94 శ్రుతులు విషయమేగనుక శ్రుతులకు కనుపడువాడుకాడు

95 శ్రుతులు పలికి పలికి యెప్పుడు మౌనము అయినవో అప్పుడు వస్తు సాక్షాత్కారమగును అదే నిశ్శబ్దము

96 అవిషయదృష్టికి ఆత్మ విషయుడయ్యే వున్నాడు

97 అవిషయదృష్టి నిరుపాధికచూపు

98 అవిషయదృష్టికైతే ఆత్మవిషయుడె

99 వినేది విషయమె, చూచేది విషయమె, పలికేది విషయమె, తలంచబడునది విషయమె

100 ఆత్మ వినేవాడు కాడు, పలికేవాడు చూచువాడుకాడు.

101 ఆత్మ వినకనే వినేవాడు, చూడకనే చూచేవాడు, పలుకకనే పలికేవాడు, తలచకనే తలిచేవాడు, విని వినని వాడు, అంటి అంటనివాడు.

Dr K Dayanandaswamy eBooks



102 ప్రత్యక్చైతన్య పర్యంతం ఉపాధిని చూచుచున్నది. "అంత పర్యంతము తానైన పరమాత్మను చూడదు, ఉపాధిని వదలిన చూపే పరమాత్మను చూచును"

103 ఉభయానకు ప్రజ్ఞానమందు, ప్రజ్ఞాన స్ఫురణయే అవకాశము, యిదే అర్ధమాత్రకయని చెప్పబడును,

104 ఉపాధే అన్యము, ఉపాధ్యభావమె అనన్యము.

105 "సకలదృశ్యమునుచూచే చూపునిలుపుటయే అమ్ముదొడగుట, స్వరూపదృష్టియందు, విస్మృతిగాకుంటయే గురుజూచుట, గతాయాత విరహితమై యెడతెగని చూపే గురిదగులవేయుట. యిది స్వానుభవ విద్య."

106 యిటువంటి అనుభవముగలపురుషుడే, అనన్యభజనపరాయణు డనబడును, లయవిక్షేప నిరసన పూర్వకముగా చేయబడినదియె అనన్య భజన యనబడును, దీనినే అనన్యభజన అనన్యస్మరణ అనన్యధ్యానము, అనన్యశరణు అనన్యయోగము, అని చెప్పబడును.

107 జ్ఞానము వైరాగ్యము యోగము యీమూడు లయవిక్షేప నిరసన కాలమందే సంభవించును.

108 నిరుపాధికదృష్టిచేత చేయబడినకర్మ బ్రహ్మకర్మయనం బడును, కర్మదృష్టి లేదుగనుక కర్మమనబడదు.

109 యీ పురుషుడు సంకల్పత్యాగుడు గనుక చేసినా చేయని వాడె. చేయకున్నను చేసినవాడె యగును.

110 సర్వకర్మ పరిత్యాగమె స్వభావము.

111 దేహాభిమాన సంగదృష్టి నిరసనమైనది గనుక విధినిషేధ దృష్టిలేదు. గనుక శుభాశుభకర్మ పరిత్యాగమనబడును.

Dr K Dayanandaswamy eBooks



112 మాయా విద్యోపాధి ద్వయము నిరసనమైనది గనుక సర్వజ్ఞత్వ కించిజ్ఞత్వ ధర్మకర్మాలన్నియు పరిత్యజింపబడుచున్నవి.

113 "నిద్ర అనగా స్వరూపమందుస్మృతిదప్పుట. యిదే అజ్ఞానము, యిదే నిద్ర, విస్మృతి, మరుపు, లయము, అవధానము, సుషుప్తికారణము, తమస్సు, మాయ, ప్రకృతి, అవ్యక్తము, ఉపరమము, సామమము, చిత్తము, చీకటి, మనస్సు, ఆవరణము, స్మారకము తప్పుట, పరమము, మృత్యువు."

114 జాగ్రత స్వప్నముల ప్రవర్తన దుఃఖరూపము ఆ దుఃఖనివర్తి కాలమే నిద్రయనబడును.

115 సకల ప్రపంచం సుషుప్తిలో మరపుచేత లీనమైనది గనుక తిర్గిపునః అవ్యక్త మహదహంకారమైన కల్పన స్ఫురించును.

116 మనసు మొదలయిన సకలేంద్రియములు జాగ్రతస్వప్న వ్యాపారములయందు అలసి దుఃఖనివృత్తి కొరకు సుషుప్తి యందు లయ మగును.

117 "ప్రాజ్ఞులకు తన్మయత్వ మందిరమే యోగనిద్ర. సకల ప్రపంచము వారియందు యెరుకచేత లీనమైనది గనుక తన్మయత్వ మని పించును. దీనిపేరే ఉన్మన్యవస్థ, అమనస్కము, నిర్వాణము, పరమ పదము, తన్మయత్వము యోగనిద్రయన బడును."

118 యెరుకచేతనెగాని మరపుచేతనెగాని సుషుప్తిసమయమందు ప్రపంచోపరమముకన్నాము. అదేబ్రహ్మానందమని యనిపించుచున్నదంటివా.

119 "అవ్యక్తాద్వ్యక్తయఃసర్వాఃప్రభవంత్యహరాగమే"యనివున్నది. యిదిగాక "రాగత్యాగ ప్రలీయంతె తత్రైవావ్యక్తసంజ్ఞకె" యని వున్నది గనుక సుషుప్తిని బ్రహ్మానందసుఖమని యనగూడదు.

120 సకలప్రాణుల జాగరాది ప్రపంచము వ్యక్తమనబడును. ఈ వ్యక్త ప్రపంచము సుషుప్తియనే అవ్యక్తమునందు ఉదయించుచు లీనమవుచు వున్నది గనుక యిది దినప్రళయ మనబడును.

Dr K Dayanandaswamy eBooks



121 "అవ్యక్తాదీని భూతాని" అని వున్నది.

122 దేహాంతమందును ప్రపంచోపసంహారము కాదు. "వాసాంసి జీర్ణాని యథా విహాయ" అని వున్నది.

123 దేహాభిమానసంగుడయిన దేహి యీయింటిలోని పురుషుడు ఆ యింటిలోనికి పోయినట్లు పాతవస్త్రము విడచి కొత్తవస్త్రమును ధరించినట్లు నూతనశరీరమును ధరించును. అది యెట్లనగా స్థూల శరీరము మాత్రము భంగమైనదిగాని అనాదికాలవాసనామయమయిన లింగశరీరము భంగము కాదు. ప్రాణిచేసిన కర్మమె ప్రాణోత్క్రమణకాలమందుయాతనాశరీరగతమై సంసారద్వారా లోకాలోకములకు పోయి అక్కడి సుఖదుఃఖములను అనుభవించి క్రమముగా పంచభూతగతమై ఓషధులయి అన్నమై శుక్లశోణితరూపమై గర్భమందు స్థూలశరీరాకారాముగా యోనిద్వారా బయటికివెళ్ళుచున్నాడు.

124 స్థూలశరీరము సూక్ష్మశరీరమును విడిచియుండదు.

125 బ్రహ్మదేవుని దినప్రళయమందయినను ప్రపంచోపసంహారము కాధాఅంటె, కాదు. ఎట్లనగా,

126 మనుష్యులవలెనే బ్రహ్మకు దినప్రళయము గలదు, అదేఅతని సుషుప్తి (ధాతా యధా పూర్వమకల్పయత్) అనివున్నది. యివియేనాలుగు ప్రళయములు, లింగశరీరాభిమాని బ్రహ్మ, స్థూలశరీరాభిమాని జీవుడు.

127 మాయయే లింగశరీరము, యెరుక. అవిద్యయే స్థూలశరీరము, మరుపు.

128 అయిదవప్రళయమే ఆత్యంతిక ప్రళయము, వివేకప్రళయము యీ ప్రళయము సద్గురుకరుణవడసినవారికే దీనియందే నాల్గు ప్రళయములు సంహారమగును, ఆత్యంతిక ప్రళయమే మహాకారణశరీరము. యిదే మోక్షసాధనము. మహాప్రళయమే నిజమోక్షము. దీనియందే పంచవిధ ప్రళయములు ప్రళయ మవును.

Dr K Dayanandaswamy eBooks



129 త్రిపుటి సహితమయిన ప్రపంచ నిరసనము శ్రీ సద్గురువుల వారి కటాక్షము వినా కలుగదు.

130 సహజానందసుఖ విశ్రాంతియందు చిత్తము నిమగ్నమగుటయే తన్మయత్వసిద్ధిని. ఈ తన్మయత్వసిద్ధివలన ప్రాణికి సంసార దుఃఖతాపనివారణ మగుచున్నది.

131 తన్మయత్వ పురుషుడే చిన్మయ ప్రకృతియుక్తపురుషుడు, ఇతడే సర్వజ్ఞుడు ఇతడే మాయోపాధికుడు, అనన్యప్రేమ రసముచేత చేయబడిన సగుణోపాసన పురుషుడు.

132 సవికల్పమే సంప్రజ్ఞాత సమాధి యనబడును, యిదే సగుణ సాయుజ్యముక్తి, యిదే అన్వయనిష్ఠ.

133 చిత్ప్రకృతివిలీనమే సులీనావస్థ, యిదేనిర్వికల్పసమాధి, యిదే సులీనా భూమిక, యిదే సహజామనస్కము, కేవలమనోవిలీనదశ, యిదే జీవన్ముక్తి.

134 సవికల్ప సమాధి సంశ్లిష్ట భూమిక.

135 నిర్వికల్ప సమాధి సులీనభూమిక.

136 (1) అన్వయమే సవికల్పము (2) వ్యతిరేకమే నిర్వికల్పము (3) శబ్దమే చిత్ప్రకృతి (4) నిశ్శబ్దమే అధిష్ఠానము (5) శబ్దమే సవికల్పము (6) నిశ్శబ్దమే నిర్వికల్పము (7) నిశ్శబ్దమే శబ్దము (8) శబ్దమే నిశ్శబ్దము (9) నిర్వికల్పమే సవికల్పము. సవికల్పమే నిర్వికల్పము (10) సత్పదమే చిత్పదము (11) చిత్పదమే సత్పదము (12) నిర్గుణమేసగుణము (13) సగుణమే నిర్గుణము (14) నిరాకారమే సాకారము (15) సాకాకారమే నిరాకారము.

137 పూర్ణానుభవమందు యిప్పుడు చెప్పిన ప్రకారము అభేదమై అఖండమై యుండును. ఇదే అఖండైకరస మనిస్వానుభవమందు ప్రసిద్ధి.

Dr K Dayanandaswamy eBooks


138 లెస్సగా నిద్రపోయిన పురుషుని ఉపజనులు ప్రతిధ్వనులుచేసి లేపితే మేలుకొన్నాడు. ప్రబోధ చేయకపోతే లేవకపోవును. యిది నిర్వికల్పసమాధికి దృష్టాంతము. సర్వదా సులీనచిత్తుని శరీరము పరాధీనమని చెప్పబడును.

139 నిద్రబోయిన పురుషుడు నిద్ర తృప్తినిబొంది తనంతట తానే లేచినాడు. యిది సవికల్పసమాధికి దృష్టాంతము

140 నిద్రలేనిదే తన్మయత్వసిద్ధి, యిదియే యోగనిద్ర.

141 నిర్నిద్ర యనగా సుషుప్తివంటి నిద్రలేనిదే. తన్మయత్వ సిద్ధి యిది చిత్ప్రకృతినిష్ఠగనుక చిత్ప్రకృతి విలీనమే సులీనదశ, సులీనత్వసిద్ధియే నిర్నిద్ర యనబడుచున్నది.

142 నిద్రవచ్చేటందుకు తెలివిని బొందేటందుకు యేమి కారణమో అనగా,

నిద్ర వచ్చేటందుకు ఆత్మస్వరూపమందు విస్మృతి యగుటయే అజ్ఞానము. ఆయజ్ఞానమే మరుపు. మరుపే నిద్రవచ్చేటందుకు కారణము, దుఃఖరూపమైన జాగరాది సర్వ ప్రపంచముయొక్క ఉపరమకాలమే నిద్ర వచ్చేటందుకు హేతువు, నిద్రవచ్చేటందుకు నిద్రయేహేతువు, తెలివిని పొందేటందుకు నిద్రయొక్క స్ఫురణయె తెలివి గనుక తెలివిని బొందే టందుకు నిద్రయే హేతువు, సుషుప్తియొక్క స్ఫురణయే విక్షేపము గనుక అవిక్షేపమే మేలుక, మేలుకయే తెలివి.

143 విక్షేపము, తలంపు, సంకల్పము, ఊహాపోహ, జాగ్రత స్వప్నములు, వృత్తి యివి యన్నియు విక్షేపశక్తియొక్క పర్యాయ నామములు.

144 తెలివి నొందేటందుకు నిద్రయే కారణ మనబడుచున్నది.

145 నిద్రకు కారణము యేమనగా నిద్రను యెరిగే యెరుకే కారణము, మరియొక కారణములేదు.

Dr K Dayanandaswamy eBooks

146 దేహాదిసర్వవిలక్షణమైన ప్రజ్ఞానమందు ప్రజ్ఞాన స్ఫురణయే నిద్రకు కారణమని చెప్పబడును.

147 తన్ను తాను యెరుగనిదే మరుపు, ఆమరుపే నిద్ర, మరుపు తోచేటందుకు యెరుకే కారణమయినది.

148 అధిష్ఠానమందు అధిష్ఠానస్ఫురణయే కారణమయినది.

149 సూర్యునియొక్క కిరణమే మృగజలాభాస తోచేటందుకు కారణము. కిరణదృష్టివ్యతిరిక్తముగా మృగజలాభాస తోచదు. మృగజలము నివర్తించేటందుకు కిరణమే హేతువైనది. కిరణదృష్టి మినహా మృగజలాభాస నివర్తించదు.

150 అటువలెనే చిదాదిత్య చిత్కిరణదృష్టిమినహా మృగజలాభాస ప్రతీయమాన మైనటువంటి ప్రపంచాభాస నివర్తించదు.

151 ఈ అనుభవము సర్వకాలము సమాధి నిష్ఠగల పురుషునికి గమ్యమానమేగాని మిగిలినవారు యీ శ్రవణము విన్నప్పటికిని అనుభవము లేనివారు గనుక మనస్సున పట్టదు. అట్లుచూచిన నిద్రకు యెరుకే హేతువు.

152 సాంఖ్యమనగా దేహిదేహములయొక్క యితరేతర విభాగ దర్శన సిద్ధిపొందబడినటువంటి సారాసార విచార వివేకజ్ఞాన దృష్టియే సాంఖ్యము.

153 బాహ్యాంతర గుణకర్మ ధర్మత్యాగమే సాంఖ్యము.

154 కేవల జ్ఞాననిష్ఠయే సాంఖ్యము.

155 దేహాది సర్వవిషయత్యాగతయా కేవల ప్రజ్ఞానమందు ప్రజ్ఞాన దృష్ట్యాస్థిరభూతమే సాంఖ్యము. యిదే జ్ఞానయోగము.

156 సంగఫలత్యాగశీలతయా చేయబడినటువంటి స్వభావ నియత కర్మాచరణ సిద్ధియే యోగము.

Dr K Dayanandaswamy eBooks



157 సంగమే స్థూలశరీరము, ఫలమే సూక్ష్మశరీరము, యీరెంటికి కారణము విక్షేపము.

158 విక్షేపమే సంకల్పము. సంకల్పమే సంగఫలము. వీటియొక్క త్యాగమేసంగ ఫలత్యాగము.

159 తద్వారా చేయబడినటువంటి స్వభావ కర్మాచరణసిద్ధియే యోగము.

160 సాంఖ్యము వినా యోగప్రాప్తిలేదు. యోగము వినాసంగఫల త్యాగము సంభవించదు. ఎట్లనగా బాహ్యాంతరగుణకర్మ త్యాగమే పరమార్థ సన్యాసముగనుక పరమార్థ సన్యాససిద్ధి జ్ఞాననిష్ఠ సాంఖ్యము గనుక బాహ్యాంతర గుణకర్మత్యాగము వినా సంగ ఫలత్యాగము సంభవించదు.

161 యోగత్యాగులకు పరమార్థదర్శనసిద్ధియే ఫలము.

162 కర్మఫలత్యాగమే శరీరద్వయనిరసనము. శరీరద్వయనిరసనమే సర్వగుణ సంగ ఫలత్యాగము.

163 యోగమనినను త్యాగమనినను రెండు ఒక్కటే.

164 సాంఖ్యమే ఆరూఢదశాసిద్ధి, యోగమే ఆరురుక్షత్వము.

165 కేవలమనోవిలీనమే ఆరూఢదశాసిద్ధి, వ్యతిరేకమే సాంఖ్యము.

166 దేహాది సర్వవిషయప్రేమ తోచకూడనిదేఅనన్యప్రేమ.

167 ప్రత్యేక ప్రత్యేక యోగజ్ఞాన వైరాగ్యముల నుంచి వర్తమాన జన్మమందు మోక్షములేదు, పరంపరా గలుగ గలదు.

Dr K Dayanandaswamy eBooks



168 శాస్త్రజన్యజ్ఞానము ప్రమాణముగాని ప్రత్యక్షముగాదు.

ఇతి శ్రీమద్భాగవత శ్రీ కృష్ణదేశికేంద్ర ప్రభావే
వేదాంత విచారణే చలాచల వాక్య

సదృష్టాంత, ప్రమాణ
సప్తమ ప్రకరణం
సర్వము సమాప్తము.

శ్రీ సద్గురు చరణారవిందార్పణమస్తు.
జై సద్గురు మహారాజకీ జై

## శ్రీ మద్రామడుగు శ్రీ శివరామ దీక్షితాచల

## పరిపూర్ణ స్వామి వారి కృతతత్వము

## అష్టకములు

1. కలయవచ్చూ కలయరాదు। కలయవచ్చూ పూర్ణనికలయవచ్చూ దివ్యపదమును । దేశికాన్వయ ధీరుని పారమూగాదయ్యేమది । బ్రంహ్మ బేద్యమగోచరం అది అంత్యమభావమై । పరిపూర్ణ నిత్య నిరంజనం ॥

2. కాలమును తామేగెగతిమితి । మీరియున్నది నిరతమూ అమిత పారావారమయమది । నిండుపూర్ణనిరామయం బాధలెరుగదు బోధకందదు । వికలశూన్యభావమూ అంటిఅంటక అంతతానై । అమల నిత్యనిధానమూ ॥

3. ఉత్తజగమున తాను నిలచితె । బట్టబయలుననుండురా ఘట్టిగా గురు కరుణలేకను । వట్టిపల్కది దెలియరా యితరులాకిది యీవియగునా। తానెగాననితత్వమూ ధండిగా శివరామయోగుల । సమ్మతంబై యుండురా ॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీసద్గురుపరబ్రహ్మణేనమః

# శ్రీ మద్బృహద్వాశిష్ఠమను

# శ్రీ శివరామ దీక్షితీయము

## శరీర రహిత ప్రకరణము

తృతీయ భాగము

(నవమ ప్రకరణములు)

గ్రంథ ముద్రణకర్త

శ్రీదాసానంద ఈపూరు శేషపాణి

1988

— ఇతి శ్రీమద్రామడుగు శ్రీ శివరామదీక్షితప్రణీతము —

Dr K Dayanandaswamy eBooks

శ్రీ సద్గురుభ్యోనమః

# శ్రీ శివరామదీక్షితీయ్యమను బృహద్వాసిష్ఠం అచలబోధ సిద్ధాంతం

శ్రీశివరామదీక్షితులవారి అచలబోధ। తుర్యాతీతం। ప్రతిపాదించె। నిశ్శబ్దమార్గం। నవమ ప్రకరణాలు ॥

॥ పూర్వభాగం ॥

## ★ శరీరరహిత ప్రకరణము ★

### —: 1 అధ్యారోపాపవాదం :—

గురువు ॥ గుర్తెరిగేశరీరం యేమీలేదు। కోటిమాట్లకు ఇదేజ్ఞాపకం। యింత కంటె యెక్కువలేదు। గనుక। యిది మరువవద్దు

కలలోశరీరం మేలుకొంటే యేమీ లేదు। అని నిశ్చయం వున్నట్టు వుండవలె। యీలాగైతెనే భ్రాంతిరహితం।

మూలంలేని యీ గుర్తెరిగే శరీరంతోటి। యేమివున్నాదని। ఆశపడ్డా। భ్రాంతిరహితంకాదు।

Dr K Dayanandaswamy eBooks


యేమీలేని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం । వున్నాదని భ్రాంతి । రజ్జుసర్పభ్రాంతి ।

వుత్తతాడువలె పుట్టనిచావనిది । సకలదేశాలయందు । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు । చలించక వుండంగా । పాముతోచినట్టు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం తోచిందిగాని । కలలోవచ్చినశరీరం । వుండిమేలుకొంటే । యేమీ లేదు అని । నిశ్చయం అయినట్టు । గురువాక్యం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదుఅని । చెప్పంగానె । అలాగె నిశ్చయంకావలె । కాకపాయనా । మరివకమార్గంలేదు ।

యేమార్గంనమ్మినా । రాజమార్గంకాదు । దొంగతోవలకు । లెక్కలేదు ।

యిషువంటి గురువాక్యం । మూడుకాలాలయందులేదు । ఇది నమ్మక । మరివకటినమ్మినా । ఆశమాత్రమెకాని । భ్రాంతిపోదు । విస్తారం అవును ।

బుద్ధిమంతులుఅయినవారికెగాని । మిగిలినవారికి శఖ్యంకాదు। యిదిభ్రాంతిలేని విచారం ।

గురుశేవవున్నకొద్దిరుచి । గురుభక్తి విస్తారంగావున్న కొద్ది తనకుదృఢం । గురువాక్యం విడువకూడదు । యిదిజ్ఞానకర్మాల వంటి కలతవాక్యంకాదు । యింతకంటే అధికంలేదు ।

—: 2 శ్రీ రుక్మిణి కృష్ణసంవాదం :—

కృష్ణస్వామియొక్క జాగ్రతయిషువంటిది । స్వామికంటె యెక్కువ అయింది శ్రీ రుక్మిణి అనే అమ్మవారు । ఆమెదె జాగ్రత । యెక్కువ ఘటిది ।

Dr K Dayanandaswamy eBooks



రుక్మిణి—॥ శ్రీ కృష్ణస్వామి । సాందీపునిదగ్గరికి పోయివచ్చిన తర్వాత । యేమి విచారిస్తిరి అని అడిగితే ।

కృష్ణస్వామి॥ చెప్పకుండంగా ।

రుక్మిణి—॥ సరె అని । సమాధానపడ్డది ।

కృష్ణస్వామి॥ యీమె నాకంటె ఘట్టిది అని । నేను మరచిపోయ్యేనుఅని । ఆమెతో యీ మహావాక్యమైన । రహస్యం చెప్పినాడు । "మూలంలేని యీ గుర్రెరిగేశరీరం యేమీలేదు" అనిఅన్నాడు।

రుక్మిణి—॥ అనంగానె । కలలో శరీరంమేలుకొంటే । యేమైనా వున్నాదే । అలాగే "మూలంలేని యీగుర్రెరిగేశరీరం యేమీలేదు" అని అన్నాది ।

కృష్ణస్వామి॥ అంటే । శాబాసు । అనినవ్వి । ఆమెయందు । భక్తిగలవాడై వున్నాడు । మిగిలినవారు స్త్రీలెకాని । భ్రాంతిరహితులుగారు । అని శాంతి చాత వున్నాడు ।

## —♦ 3. గురుశిష్యసంవాదం ♦—

శిష్యుడు ॥ అట్లైతె కలలో వచ్చిన శరీరం । మేలుకొంటె యేమీలేదు । ఇది అలాగె ।

గురువు ॥ మూలంలేని యీగుర్రెరిగేశరీరం । గురువాక్యంచాత । మేలుకొంటె యేమీలేదు ।

శిష్యుడు ॥ సరిపాయ । కలలో వచ్చిన శరీరం యీ శరీరం వక్కటేనా । యీషత్తుయేమైనా యక్కువా తక్కువా ।

గురువు ॥ శరీరానకు మూలంలేదు । గనుక రెండు సమానమే । కాని అది లేతశరీరం । యిది ముదురు శరీరం ।

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు ॥ అలాగుకాదు । గురో । దీనికంటె అదేపెద్దది । యిదే అనాద । యా లాగంటె సిద్ధమైనయేనుగ । చౌడోలి । రాజు । అనేకకోట్ల గుఱ్రాలు । అనేకకోట్ల మనుష్యులు । మూలంలేకనే వచ్చిరి । వచ్చినూరేండ్లు వుండి । సకలమైన ధర్మాధర్మాలుచేసిరి । అనేకమైనగోదానాలు । భూదానాలు చేసిరి ।

1॥ అందులో సన్యాసులు । అద్వైతమెదొడ్డదని కొందరితో వాదించిరి ।

2॥ పెద్దవైష్ణవుడు । విశిష్టాద్వైతమనియుక్తిచేశి । అద్వైతం అఖండమనె ।

3॥ అందులో పెద్దమధ్వాచారి । యేమీలేనిదేహాన్ని చూచి । నేనుచేస్తాను అని । జీవుడువేరే । యీశ్వరుడువేరే అని । ద్వైతమే లెశ్శ అనిజేసె ।

4॥ అందులోనే భాస్కరాచార్యుడు అనే మనుష్యుడు । జ్ఞానం నిబద్ధిఅనె । అదియేలాగంటె । కుక్కగుఱ్రెరిగే స్వభావం కలది । అలాగె అందరు తనకుతానే గుఱ్రెరిగేవారు । అందుకె తనకు తానే యెఱగు । అనేకకోట్లువచ్చినా యెరుగు । యిది గుఱ్రెరిగేది అభేద్యం । నాకంటెయందరు వేరేవున్నారో అందరు అభేదమె ।

అందుకేజ్ఞానంనిబద్దె । కర్మాలునిబద్ధేఅన్నాను । గుఱ్రెరుగక । కర్మాలుచెయ్యరుగనుక । యీగుఱ్రెరిగేజ్ఞానమేసకలకర్మాలుచేస్తుంది । గనుక । కొందరు దేహంచేస్తుంది అనిఅన్నారు । అంటెతప్పుగాదు । అదెఅంటె వచ్చేటప్పుడు గుఱ్రెరిగే జ్ఞానశరీరాలేవచ్చినవి । గనుక । వున్నంతసేపు జ్ఞానం వుండనే వున్నాది । మేలుకొంటే యేమీలేదనిఅందరికి యెరుకే అప్పుడు యేమియేమిగుఱ్రెరిగితిమో । అవ్వి । ఆపెద్దలు । ఆసిద్ధాంతాలు । మేలుకొంటె యేలాగుయేమీ

Dr K Dayanandaswamy eBooks



లేదో । ఆలాగె । మూలంలేని యీ గు ర్రెరిగేశరీరం యేమీలేదు అని । చెప్పంగానె । పుట్టనిచావనిది । సకలదేశాలయందు । సార్వకాలాలయందు । సమస్తమైనవస్తువుల యందు । మొదలు కొనలేక । తనకుతానె స్వతఃసిద్ధమైవుండె । జ్ఞానంఅంటె ।

గురువు ॥ యేమో । సార్వకాలం ఒక్కటీరె । అందుకె సకలభ్రమలకుమూలం । మూలంలేని యీగు ర్రెరిగేశరీరమేకాని । మరివకటిలేదు । గురువాక్యం తప్పవిడిచి । శాస్త్రవాసనలో । ప్రవేసించెనా । భ్రాంతి తిరుగదు ।

శిష్యుడు ॥ అయ్యా । కలలో వచ్చిన శరీరం మేలుకొంటె । యేమీలేదు అని ధృఢం అందరికిక ద్దుగదా । నాకుమీరు । ఆదేహానకు మూలం లేదని చెప్పితిరి । మూలంలేని యీ గు ర్రెరిగే శరీరం చేసింది । నమ్మవద్దు అని అంటిరి । మీరునాకు మూలంలేని యీ గు ర్రెరిగే శరీరం యేమీలేదని చప్పంగానె యేదివున్నదో । ఆదేవుండె । యిక భ్రాంతియవరికి । మళ్లామళ్లాఅంఛారు । మహారాజవు । మీరునరేకాని । నాకుమహాభయం ।

గురువు ॥ అస్టైతె । కలలోవచ్చి కొంత సేపువుండి । మేలుకొంటే సగం పోయి । సగంవుంటుండె యేమీ భయం । యేమీలేదు ।

శిష్యుడు ॥ ఆలాగె । యీవాక్యంచాత । నాకుయీమూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీలేదు అని ధృఢం । చెప్పినప్పుడే అయింది ।

గురువు ॥ యింతేకాని । సార్వకాలంలేదుగదా అనె ।

శిష్యుడు ॥ అయ్యా । కలలోయెప్పుడైనా । యేడిస్తె । తనకులేకవున్నా దుఃఖం వస్తుంది । అయ్యాకాని చెప్పండి ।

గురువు ॥ బంగారుమూటకట్టుకొని పొయ్యేవారితో కూడా వకగవ్వఅయినా। యేమీ లేకవున్న వారుకూడాపోతె । భయంలేని వారికి భయం పుడుచుంది । వున్న వారినహవాసదోషంచాత ।

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు ॥ అశ్లైతె । వున్నవారికి । లేనివారికి సహవాసం । కద్దాలేదా ।

గురువు ॥ కలలోకొందరికికద్దు ।

శిష్యుడు ॥ నీకువున్నదాలేదా ।

గురువు ॥ నాకుసార్వకాలంవొక్కతీరె ।

శిష్యుడు ॥ అశ్లైతె । నీకు సుఖందుఃఖం వున్నదాలేదా । నేనుయేమీ । నాతో చెప్పండి నేనుపోఛా । వెర్రివారి సహవాసంవుంటె వెర్రి పట్ట గలదు నత్తివారి సహవాసం చేస్తె నత్తివచ్చును ।

గురువు ॥ శాబాసు । ఘట్టివాడవె । నీకుయింతదృఢం యెప్పుడువున్నదో నావద్దికిరాకు । నాతోకూడా వుండకు । నాజోలిపుచ్చుకోకుఅనె ।

శిష్యుడు ॥ అయ్యా । వొకవిజ్ఞాపన । దృఢంయవ్వరికి । వచ్చేదియేమి । పొయ్యేదియేమి । కూడావుండేదియేమీ । అందరిజోలిపుచ్చుకునేది యేమీ ।

గురువు ॥ యేమో ।

శిష్యుడు ॥ మీరు చెప్పకుంటె । యెవరు చెప్పుఛారు ।

గురువు ॥ అశ్లైతె । అడిగేవారు యెవరుఅనె ।

శిష్యుడు ॥ నాకుయేమీతెలియదు । నేనుచదువుకోలేదు । నేనుయేమీయెరుగ ।

గురువు ॥ యెరుగకుంటె జ్ఞానివె । అజ్ఞానివె । అనె । నాకు యిషువంటి నీచపుమార్గం । చెప్పలేదు । మాగురుస్వామి । లంచగొండివారు కారు ! నాకు రాజమార్గం సూచనచేశినారు । వారివంటివారువారె కాని । వారికిబదులులేరు ।

### —: 4. బోధాదికారులు :—

శిష్యుడు ॥ ఆమార్గం యెషువంటిది ।

గురువు ॥ అదిపరమగుహ్యం ।

Dr K Dayanandaswamy eBooks



1. మూలంలేని యీగు త్రైరిగెశరీరం అయివున్న । పతీతులకుచెప్ప వద్దన్నారు ।
2. శాస్త్రాలు నిబద్ధి అని నమ్మినవారికి చెప్పవద్దన్నారు ।
3. దేవతాభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
4. యెదురుబడివాదించేవారికి చెప్పవద్దన్నారు ।
5. గురుశేవచెయ్యనివారికి చెప్పవద్దన్నారు ।
6 నేనుయేదిఅంటె । అదె అనే మూఖులకు చెప్పవద్దన్నారు ।
7. కర్మాలునిబద్ధి అనినమ్మిన అప్రమాణులకు । చెప్పవద్దన్నారు।
8. స్త్రీలభ్రాంతిగలవారికి చెప్పవద్దన్నారు ।
9. జ్ఞాన భ్రాంతిగలవారికి చెప్పవద్దన్నారు ।
10. భక్తిభ్రాంతిగలవారికి చెప్పవద్దన్నారు ।
11. వైరాగ్యం దొడ్డదనేమూఖులకు చెప్పవద్దన్నారు ।
12 మొద్దుబుద్ధిగలవారికి చెప్పవద్దన్నారు ।

   1. సూచనచెయ్యంగానె । కనుక్కునెవారికి । చెప్పమన్నారు ।
   2. అనుమానంలేనివారికి । చెప్పమన్నారు ।
   3. స్త్రీలేకాని । పురుషులేకాని । భ్రాంతిరహితం కావలెనని మిక్కిలి ఇచ్చ వున్నవారికి చెప్పమన్నారు ।

13. మోక్షభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
14. బద్ధులమనిభ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।
15. అనుభవభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
16. అదేనేనుకావలెను ।అనేభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
17. అదేనేను అయితిని అని అనుభవం కావలెనుఅని భ్రాంతి వున్న వారికి చెప్పవద్దన్నారు ।
18. నేను నేను అని వాదించేవారికి చెప్పవద్దన్నారు ।
19. నామతమేదొడ్డది అనెవారికి చెప్పవద్దన్నారు ।

Dr K Dayanandaswamy eBooks



20. శ్రవణభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
21. మననభ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।
22. ధ్యానభ్రాంతివున్నవారికి చెప్పవద్దన్నారు ।
23. ద్వైతభ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।
24. అద్వైతభ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।
25. విశిష్టాద్వైత భ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।
26. మతాంతర భ్రాంతి వున్నవారికి చెప్పవద్దన్నారు ।

4. "వొక్కటైనా భ్రాంతిలేకుండా । యవ్వరు సూచన చేశేరు । అని అత్యంత ఆసక్తి । గలవారిని । సంవత్సరం చూచి । సూక్ష్మప్రజ్ఞ వుండెనా సూచన చేసేది ।"

—:♦: 5. అనాధికారలు :♦:—

విద్యావిద్యాతీతమైనమార్గం దుర్లభం । అని దొంగతనంచాత । వచ్చివుండెనా । సూచనచాయకూడదు ।

తనకుతాను గ్రహించెనా । మరిదొడ్డవాడు । వాడికివాడె మునిగిపోథాడు । కాని । పుట్టనిచావనిది । సకలదేశాలయందు । సార్వకాలాలయందు । సమస్తమైన నస్తువులయందు । మొదలు కొనాలేని । అచలంయొక్క । జాడదొరకక । గాఢానిద్రలో । కుక్కలు। పందులు । గాడ్దులు । మునిగిమళ్లా తేలినట్టు । తేలుథాడుగాని ।

గురుస్వామి కటాక్షం వంటిదికాదు । వాడుదొంగల్లొదొంగ । సాంప్రదాయకుడుకాడు । అయితెమనకుయేమి । కాకుంటె మనకు యేమిపని । మా సాంప్రదాయం భ్రాంతిలేని సాంప్రదాయం ।

— ః 6. భ్రాంతిలేని సాంప్రదాయం ః —

శిష్యుడు॥ యాలాగుచెప్పండి ।

Dr K Dayanandaswamy eBooks



గురువు॥ కలలో తనకుతానె । యీ గుర్తెరిగే శరీరంవచ్చి । తనకుతానె కొంత కాలంవుండి । వెంటనెయేమీలేదు ।

శిష్యుడు॥ ఆలాగె । యీ గుర్తెరిగే శరీరానకు । మూలంలేనిదే । తనకు తానే తనవంటి మూలంలేని । ఆడదాన్ని చూచి । పెండ్లి ఆడి । కొడుకులగని । బిడ్డలగని । అనేకమైన ఆడవాండ్లను । మొగ వాండ్లను । విడిచి । తానువక్క గురువు అనెవార్ని చూచి । నాకు యీ సంసారభ్రాంతి తగిలింది । నాకు శీఘ్రంగా భ్రాంతి లేకుండా । సాధనలు లేకుండా అనాయాసమైన రాజమార్గం సూచన చెయ్యండి । చేస్తె । శీఘ్రముగా కనుకుంచాను । ఇది మహాఅనాయాసమైన రాజమార్గం అని । ఆడపిని వచ్చినాను ।

గురువు॥ యిదియెంత । రెప్పపాటుకంటె అనాయాసం ।

శిష్యుడు॥ నాకుమహా సముద్రంవలెవున్నాది ।

గురువు॥ ఉండని। నీకు మహాతీవరం యేమిఅనె ।

శిష్యుడు॥ అయ్యా చూస్తువుండంగానె । యీ గుర్తెరిగే శరీరం యేమీలేక పోచుంది । అనేభయం నాకుకద్దు। అందుకోసం మహాతీవరం ।

గురువు॥ అయితెనీవు యేమి అంఛావు ।

శిష్యుడు॥ పుట్టనిచావనిది । సకలదేశాలయందు సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు । మొదలుకొనాలేనిది । చెలించక వున్నది । యెక్కడవున్నది ।

గురువు॥ అదియేమి ।

శిష్యుడు॥ అన్నా। అని నాలుగుదిక్కులు । మీదా । కిందా । చూచిచూచి । సరెకాని । నేనుయేలాగుకానుఅనె ।

గురువు॥ నీకు వున్నాదోలేదో అని అనుమానం లేదుగదా అనె ।

Dr K Dayanandaswamy eBooks



శిష్యుడు॥ అంటె । నేనువున్నాదని అన్నావున్నది । అనేకకోట్లకొద్ది । లేదు లేదు అన్నావున్నది । నేను యింతసేపు యేమోఅనుకున్నా । ఆశ్చర్యపడ్డా। యిప్పుడు అయితేనో । అదితప్పువిడిచె । రెండోది యేమీలేదు । అనినాకుదృఢమె । యెషవంటి మూఢులకు । మూర్ఖులకుదృఢమె। యిది అనాయాసమె। అందుకె మీ మార్గం। రాజమార్గం । సరెకాని ।యీ దేహం యేలాగువచ్చె।

గురువు॥ ఘట్టివాడవె । మును పెచెప్పితిమె ।

శిష్యుడు॥ మీ కాళ్ళకు మ్రొక్కుతా । యింకొక్కసారి చెప్పండి ।

గురువు॥ అష్టైతెవిను । కలలోదేహాలు యెక్కడనుంచి వచ్చినవిచెప్పు ।

శిష్యుడు॥ యేమీలేదు । అవి తనకుతానె వచ్చినవి । తనకుతానె వున్నవి । సమస్తమైన వ్యవహారాలుచేశినవి । మేలుకొంటె యేమీలేదు ।

గురువు॥ అడనిబద్ధేనా ।

శిష్యుడు॥ యిది అందరికి దృఢమె ।

గురువు॥ యీలాగె । మూలంలేని యీగుర్తెరిగె శరీరంయేమీలేదు । యిది నిబద్ధేనా ।

శిష్యుడు॥ యిదియదార్థం । నిబద్ధియేమీ లేదు । అబద్ధంయేమీ లేదు । శరీరం లేనిదే వున్నది ।

గురువు॥ శాబాసు । ధన్యుడవె । యెంతవాడవు ।

శిష్యుడు॥ యీ లాగు యవరుచేప్పిరి । అని చూతామంటే । యేమీలేదు । యెప్పటి అచలమెవుండె రాకడాలేదు । పోకడాలేదు । వున్నది వున్నట్టెవుండె ।

గురువు॥ మునుపటి ఆడమనిషికంటే దొడ్డవాడవు యీవిద్యకు తగ్గవాడవే। యీలాగువుండవద్దా । యిదె మహాదొడ్డగురుసాంప్రదాయం ।

మిగిలినవి దొంగత్రోవలు। ఛీ । ఛీ । వాటిని స్మరించరాదు । చూడరాదు । వినరాదు । యిది యేమీలేదు ।

Dr K Dayanandaswamy eBooks



పుట్టనిచావని । అచలంవంటిదికాదు । రెండోదియేమీలేదు । యీ మార్గం సార్వకాలం వొక్కతీరే । చెయ్యటం యేమీలేదు । విడువటం యేమీలేదు । వూరికె వుండటం యేమీలేదు ।

విన్నావా । శరీరజన్యం । గుర్తెరిగేజ్ఞానం । అజ్ఞానంవలన కర్మాలు । యింతెకాని ।

శరీరంలేనిబట్టబయలుకు । యెరుకాలేదు । కర్మాలులేవు । సార్వకాలం వొక్కతీరే ।

యీశరీరం యెషువంటిదంటె । సర్వశూన్యం యెషువంటిదో అషువంటిది ।

శరీరంలేకుంటె యేలాగువున్నదో । ఆలాగె పరిపూర్ణం వున్నది ।

అందరు పరిపూర్ణమెకాని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమనె ఆవరణం చేత వున్నారు ।

యీఆవరణం అనాయాసంగా । కలలో వచ్చిన యేనుగమేలు కొంటేయెమీలేదు అని । తనకుతానె దృఢంఅయినట్టు । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు అని దృఢం ఆయనా । తనకు తానె । పరిపూర్ణం స్వతః సిద్ధమై చెలించక వున్నది ।

యీశరీరం చాతకాదు । శాశ్వితమైనది । యెటుయేమీలేనిది । వి త్తనములేని చెట్టు వున్నది అని యెప్పుడునమ్మి ।

యెప్పుడుసన్యాసియేమీ లేనివాడు । యేమీ లేనివాడె సన్యాసి, సన్యాసికి మూలం యేమీ । శరీరానికి మూలంయేమో అదే మూలం । శరీరానకు మూలంలేదు । సన్యాసి శరీరమెగనుక । యేమీ లేని శూన్యమె స్యనాసి ।

Dr K Dayanandaswamy eBooks



## — 7. శంకరాచార్యుల వాక్యాలు —

1. అందుకె । యేమీలేని జీవుడువున్నాడు అని అన్నాడు ।
2. అవిద్య వున్నది అన్నాడు ।
3. ప్రకృతి వున్నది అన్నాడు ।
4. ఆత్మవున్నది అన్నాడు ।
5. కారణం వున్నది అన్నాడు ।
6. గుర్తెరిగే జ్ఞానం వున్నది అన్నాడు ।
7. అజ్ఞానం లేదు అన్నాడు ।
8. సచ్చిదానందం వున్నది అన్నాడు ।
9. జాగ్రతకద్దు అన్నాడు ।
10. సుషుప్తి అన్నాడు ।
11. తుర్యాతీతం అన్నాడు ।
12. జడాకాశం అన్నాడు ।
13. గుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే ఆత్మవలన । ఆకాశం పుట్టింది అన్నాడు ।
14. యీ శరీరంలో । కనుక్కోవలె నన్నాడు ।
15. శరీరం లోపటలేదు బయిటలేదు అన్నాడు ।
16. చిదాకాశం అన్నాడు ।
17. "ఆత్మానఆకాశః సంభూతః" । అని శృతి అన్నాడు ।
18. "ఆకాశస్యగుణశ్శబ్దో నిశ్శబ్దోబ్రహ్మపుచ్యతె" అని వున్నాది ।
19. మాట్లాడేది సగుణం అనెనా । నిర్గుణం అనెనా । అంటె । గుర్తెరిగే చైతన్యం మాట్లాడదు అన్నాడు ।
20. "ఏనవాచాకరోతి" అనిశృతిఅన్నాడు ।
21. యేనం గురుతెరిగే చైతన్యం అనె । జ్ఞానంచాతనె మాట్లాడు ఛాడు అని వున్నాది ।

Dr K Dayanandaswamy eBooks



22. గుర్తెరిగే నేనునిర్గుణం। గుర్తెరుగబడె శరీరాది పదార్థాలు సగుణం అన్నాడు।

బ్రహ్మసాక్షాత్కారంఅయితె। మొదలుజేశేదే సిద్ధం। సార్వకాలం శరీరం విడిచిలేదు। పట్టుమనిలేదు। తనకుతానే ఆసుకొయ్యవలె తిరుగుచుంది। తనకుతానె స్వాధీనంలేదు। మందికేమి స్వాధీనం అయ్యాని। వున్నట్టువుంచుంది। చూస్తూవుండంగానె యేమీలేదు। గన్క నమ్మరాదు।

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అనె। నరకాన్ని విడువలేక। సుఖమనెస్వర్గానకు ఆశపడితే। దుఃఖప్రాప్తి అయితె। లింగమూర్తికి క్లేశమె। తనకుమహాక్లేశమె। గుర్తెరిగే మహాలింగమైవున్నాడు। గనుక। అందరు గుర్తెరిగేవారు।

కాని। విష్ణుభక్తులు యీ గుర్తెరిగేచిత్తును। విష్ణువని। చిద్రూపమె నారాయణుండనె మాత్రమేకాని।

స్వర్గనరకములు। లింగమూర్తికి। నారాయణునకి। సమానమే। బియ్యానకు అనేక పేర్లు వున్నమాత్రమేకాని। సకలతిప్పలు బియ్యానకు యేలాగో ఆలాగే। కాని। మూలంలేని యీ గుర్తెరిగే శరీరాన్ని। తప్పించుకునేయుక్తి యెవరికీ గూఢంగానె వున్నాది।

యీ శరీరం పుట్టకమునుపు। శరీరం యేమీలేదు। చచ్చిన తర్వాత యీ శరీరం యేమీలేదు।

వున్నకాసంతసేపు మందికూతలువిని। అనేకభ్రమలచాత। అనేక మంది వున్నట్టు। తానువుండి। కొనకు। తాను యేమీలేదు।

యీలాగె। అనేకమందిరాను। వుండి। మళ్ళాయేమీలేదు। చచ్చిన వారు మళ్ళాపుడుఛారు అనేటందుకు। యేమీలేదు గనుక। యిదిమళ్ళాపుడుచుంది అని యేలాగుఅన। కలలో మర్యాదలేనట్టు। అనేకాలు తనకుతానె తోచి। తనకుతానె యేమీలేదు। యిషువంటిదాన్ని వున్నదని భ్రాంతిపడే

Dr K Dayanandaswamy eBooks



మాత్రమెకాని । వున్నది వున్నట్టు పడదు । ప్రసూతి అయితే చిన్నపిల్లకు। చంటిమీదిఆశవున్నట్టు యివి అన్ని కలతవాక్యాలె ।

—ం 8. పరిపూర్ణబోధ. ం—

యిప్పుడు యదార్థంగావినుండి సంసారమంటె : మూలంలేని యీ గుర్రెరిగే శరీరం । యేమిచేస్తెఅది అది । సంసారం ।

శరీరం లేకమునువు । కేవలం బట్టబయలుగానె వున్నాది ।

యీ శరీరం యేలాగు వచ్చినదంటె । ఫలానిదానివలన వచ్చినది అని । ప్రమాణంలేదు । యీ శరీరానకు । మొదలు యేమీలేదు । మొదలు వుంటే । యిది ప్రమాణమె అవును ।

మూలంలేని యీ గుర్రెరిగే శరీరం యెప్పుడువచ్చె । యెప్పుడు వుండె సార్వకాలం యీ శరీరం వున్నదని యెరుగదు । లేదని యెరుగదు। వ్యవహారం యెప్పుడు మొదలుబెడితె । అప్పుడెవున్నట్టు వుంచుంది । వ్యవహారం చాలించంగానె యేమీలేదు ।

ఇతి శ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే । వేదాంత విచారణే ।

శరీరహిత ప్రథమప్రకరణం ।

సంపూర్ణం

---

శ్రీసద్గురువేనమః

# అహంకారనిరసన ప్రకరణము

శ్లో॥ శుద్ధేసుషుప్తి దృష్టాంతం । తస్మిన్నాహంకదాచన ।
తద్వ్యత్సదాపియస్యాస్తి । ప్రపంచనాస్తి సర్వదా ॥ 1॥

శ్లో॥ యథానాహంతథాశుద్ధం । తస్మాత్ శుద్ధేననిర్ణయః ।
జగదస్తితికోవేద । నాస్తికోన చనిర్ణయః ॥ 2॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో ॥ ఆత్మాతీతం కేవలాత్మా । దేహోనాస్తికధాచన ।
అస్తినాస్తీతికోవేద । నిర్ణయోనాస్తిసర్వదా ॥ 3॥

—: 1. యెరుకలక్షణం :—

యీ శరీరానకుమూలం । నేనుగుర్తెరుగుదును । అనె అహంకారం అనె యెరుకెమూలం । యెరుకెజ్ఞానం । యీయెరుక అనె జ్ఞానమె అందరు। అందరియందువున్న। అహంకారంవొక్కటెగనుక। వొక్కటే అహంకారం।

యీ అహంకారంచేతనే । కులాలు । గోత్రాలు । నేనుమాలవాణ్ని । నేనుమాదిగవాణ్ని అని । ప్రత్యక్షంగా అనుభవం ।

అహంకారానకె వున్నదిగనుక । అహంకారంలేకుంటె । నిర్ణయం లేదు । నిర్ణయంలేకుంటే । జగత్తువున్నదో లేదో । అహంకారంవుంటే అన్ని వున్నవి ।

అహంకారం వొకటెగాని । దాని వ్యాపారాలు వేరెవేరె । అహంకారానకు వేరులేదు । బదులులేదు । అన్ని దేహాలయందు వొక్కతీరుగానె వున్నది । గనుక । అందుకె నేనునేను అనేది సమానమె ।

నేనునేను అనే యెరుకెజ్ఞానం । జ్ఞానమెయెరుక । యెరుకెజ్ఞానం జ్ఞానందొడ్డదని శాస్త్రంవుండెనా। అందరుజ్ఞానులెగనుక। అందరువొక్కటె

అహంకారాలు అనేకాలు లేవుగనుక । అహంకారమె దేవుడు । అహంకారంలేకుంటే । పరబ్రహ్మన్ని యెవ్వడుయెరుగు ।

అహంకారమె పరబ్రహ్మస్వరూపం । అహంకారంవుంటె అన్ని వున్నవి । అహంకారం లేకుంటె । దానితోటెఅన్నిపాయను । అందరు అహంకార స్వరూపులె । అందరు అహంకారంవలననె పుట్టినారు ।

నేను తురకవాణ్ని అని । అహంకారానకె యెరుక । అహంకారం తురకది । నేను నేను అనె అహంకారమల్లా తురకది । నేను నేను అనె

Dr K Dayanandaswamy eBooks



అహంకారం అన్నికులాలు మోసుకొని వున్నది। అహంకారంలేకుంటే, దానితోటె। అన్ని కులాలు పోవావి।

అహంకారమె వేదశాస్త్రిలను కల్పించింది।

అబద్ధమనేది అహంకారమే । నిబద్ధి అనేది అహంకారమే। అహంకారంవలననె వ్యవహారం। అహంకారంలేకుంటే। వున్నదోలేదో। నిర్ణయంలేదు।

నిర్ణయంలేకుంటే। యెవరికి మూలమేలేదు।

అహంకారం చేశిన శాస్త్రిలు। అహంకారానకె ప్రమాణం। అహంకారం లేకవున్నవారికి। దేనితోటిపనిలేదు।

"అహంకారమెగురువు। అహంకారమె శిష్యుడు। అహంకారానకె మతాలు। అహంకారం శరీరం వొక్కటే।"

శరీరం వేరె అని। అహంకారం వేరెఅని। అన్నది అహంకారమె

1. తాను వేరె అయితే। జంధ్యాలు తానెవేసుకోవలె। శరీరానకు యాల వెయ్యవలె।
2. తానె లింగం కట్టుకోవలె। శరీరానకు యాలకట్టవలె।
3. తానెజపం చెయ్యవలె। శరీరం యాల చేస్తుంది।
4. తానెచక్రాంకితం చేసుకోవలె। భుజాలకు యాల చెయ్యవలె।
5. తానెబొట్టు పెట్టుకోవలె। శరీరానకు యాలబొట్టుపెట్టవలె।

అందుకె। తానువేరె। శరీరంవేరె అని। వాదించేది। తత్వవాదం' అదె మాయావాదం।

అందుకె। అహంకారంలేనివారు। యీ శరీరమందు లేకవున్నారు గనుక। "వారె యిరువైలారోది అయిన అత్యంత విలక్షణులు। వారెశ్రేయః పతి। వారె ఆత్మఅనె శరీరంలేక వున్నవారు। యీ శరీరమందు అహంకారం లేక వున్నవారు। పరవస్తువువారు"। అందుకె భగవద్వచనం।

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ నారాయణాత్పరంవస్తు । తస్మిన్నాహంకదాచన ।
గుణత్రయంనవిద్యంతె । వికారరహితం సదా ॥
ఇదంవస్తునారాయణాత్పరం । శేషం । స్పష్టం ।

ఆచార్య కటాక్షంచేతకావలె । ఆచార్యకటాక్షం లేకపోతె । యీ గుర్తెరిగే చిద్రూపమనె అహంకారమెలయివుండి । అహంకారంలేకపోవలెను అని అనుకుంచు వుంచుంది ।

"యిరు వైయ్యెదోది అయినయెరుక అనె। అహంకారమనె ఆత్మశరీరం గనుక । ఆత్మేశరీరం । అహంకారంలేక । యిరు వైఆరోదిఅయ్యె । యిర వైయెదోది అయిన । యెరుక అనె ఆహంకారం లేకపోతె సరి ।"

వున్నది యీ శరీరమందు లేకవున్నది । అన్నదిలేక పాయగనుక కావటంలేదు । వున్నది యీ శరీరమందు లేకవున్నది । గురువాక్యంలేక కుదురదు ।

యిరువైయ్యెదోది అయిన । అహంకారాన్ని । సార్వకాలం లేకుండా చేశినవారే గురువులు ।

అహంకారంతోటి సర్వంలేకపాయగనుక । యీ యెరుకె సంశయానకు మూలం । ఆయెగనుక । సకలభ్రమలు యీయెరుకకె । యీ యెరుకె కల్పనకుమూలం । యీ అహంకారంలేకుంటే పరమశాంతితానె అవును ।

గురుమూలంగా । కావలెను । అహంకారంలేని గురుసాంప్రదాయం కావలెను ।

"అహంకారసహితమైనవి । మతాలు । వైదీకం । వేదాలేసత్యమని నమ్మెమార్గం గనుక । అహంకారంతో కూడుకున్నది వేదోక్తమార్గం ।"

—:o: 2 అహంకారరహితులలక్షణం॥ :o:—

అహంకారంలేని శైవానకు । వైష్ణవానకు । వైదీకం । అహంకారం తోటే పాయను ।

Dr K Dayanandaswamy eBooks



అహంకారంలేకుంటే । వేదాలను వేదోక్తమార్గాలను యెవ్వడు యెరుగు । వేదాలు వెర్రివాడుఅయినా । అహంకారునికెగాని । అహంకారం లేని ।

1. బసవన్నగారికి ।

2 నమ్మాళ్వార్‌గారికి ।

3 స్వామిజియ్యరుకు ।

4. శంకరాచార్యులకు। యెందుకు। వారికి అహంకారంలేదు గనుక।

రామానుజాచార్యులు బ్రాహ్మడు అయితె। రెడ్డికులం। నమ్మాళ్వార్ గారి దాసుడు యెందుకుఆయ । బ్రాహ్మడు శూద్రవాని శిష్యుడు యెందుకు ఆయ । వైష్ణవులు బ్రాహ్మలుగారు ।

బ్రాహ్మడు చన్నయ్యభక్తుడు ఆయెగనుక। బసవన్నగారు బ్రాహ్మడు గాడు ।

—:♦: 3 పంచబ్రహ్మల లక్షణం॥ :♦:–

మను బ్రహ్మకమ్మరవాడు గనుక । బ్రహ్మసమ్మంధులు బ్రాహ్మలు గారు ।

మనుబ్రహ్మయొక్క కూలివాండ్లు మనుష్యులు। మనుబ్రహ్మయొక్క కూలివాండ్లె । సర్వంమనుబ్రహ్మ నిర్మాణమె ।

1. మనుబ్రహ్మ కమ్మరవాడు ।

2. వానితమ్ముడు మయబ్రహ్మ వడ్లవాడు ।

3. వానితమ్ముడు త్వష్టబ్రహ్మ కంచరవాడు ।

4 వానితమ్ముడు శిల్పిబ్రహ్మ కాశవాడు ।

5. వానితమ్ముడు హిరణ్యబ్రహ్మ కంసాలవాడు ।

వీరె దేవతలతంత్రులు । వీరె మనోద్ధారకులు । వీరె అకారాదిక్ష కారాంతవర్ణాలు కల్పించినవారు ।

Dr K Dayanandaswamy eBooks



బ్రహ్మనిర్మాణమెటువంటి తా । బ్రహ్మకల్పనే ।

మనుబ్రహ్మ కల్పనలేక బొడ్డుతెగదు। అషుతర్వాత గొడ్డలిలేక పనివెళ్ళదు ।

బ్రహ్మసంమ్మంధుడు బ్రాహ్మడుగనుక । బ్రహ్మమె యెక్కువ । కర్మంవలన నిర్మాణం ।

మతంగ మహాముని అరుంధతిగురువు । శ్యామలాశక్తి తండ్రి । వ్యాసులకంటే దొడ్డవాడు ।

పుట్టుబ్రాహ్మలువేరే । వడుగు బ్రాహ్మలువేరే ।

**మనుబ్రహ్మమెసర్వం** । బ్రహ్మకంటెయెక్కువ యెవ్వరులేరు । విచారిస్తె ఇదేసత్యం ।

యీ బ్రహ్మమనె అహంకారంలేక । సార్వకాలం । వొక్కతీరుగా వున్నవారె । బ్రాంతిలేనివారు । యీ శరీరమందు అహంకారంలేక వున్నవారె । బ్రాంతిలేకవున్నవారు ।

గురుస్వామి సాందీపుని వంటివారు కావలె। అయితె । యీ యెరుక సార్వకాలం లేకుండాచేస్తారు । వారేగురువులు ।

చూచి గుర్తెరిగేది అహంకారం । అనేది అహంకారం। వినేది అహంకారం । మాట్లాడేది అహంకారం । భోజనంచేసేది అహంకారం । రుచి। అరుచి । గుర్తెరిగేది అహంకారం ।

అహంకారం । యెరుకవొక్కటె । యెరుకే చిద్రూపం । శ్రీమన్నారాయణరూపం । అహంకారంలేకుంటే చిత్తేవుండదు । అహంకారంలేకుంటే నామంలేదు । రూపంలేదు । పరబ్రహ్మతోకూడా ముక్తిఅయ ।

"అహంకారంలేకుంటే పరమపదం। అహంకారంలేకపోవటమెముక్తి।"

అహంకారంజ్ఞానం వొక్కటే । అహంకారంలేకుంటే । జ్ఞానంయెషవంటిదో ।

Dr K Dayanandaswamy eBooks



దేహముందున్న అహంకారం వదిలితె సరి । కైంకర్యంచాతగాని అహంకారం వదలదు ।

## —: 4. కైంకర్య లక్షణం :—

కైంకర్యమె పరమరహస్యం। దేహాభిమానం లేకుంటేసరి। కైంకర్యంకంటే అధికమైనభక్తిలేదు । గోపికలు కైంకర్యంచేతనె కడతేరినారు।

"కైంకర్యంఅంటె కింకరత్వం । స్వతంత్రం విడుచుటం । ఆచార్య కటాక్షంకొద్ది నడవటమె కైంకర్యం। కైంకర్యంవలననె । జన్మరాహిత్యం।"

"దేహం ఆచార్యుని శ్రీపాదాలపాదరక్ష । వారుయేమైనా చెయ్యని వారి కటాక్షంకంటే అధికంలేదు। వారె సంసారసముద్రం దాటించెవారు ।"

"తీర్థం కైంకర్యమె। ప్రసాదం। కైంకర్యమె। కైంకర్యంతోటి అహంకారంబోవును।

ఇదే పరమరహస్యం । దీనినుంచె పరమశాంతి । కైంకర్యమెముక్తి ఫలం ।"

"ఆచార్యుని సమ్మతమె ప్రసాదం । యింతకంటే రహస్యంలేదు ॥ దేహం ఆచార్యునికి సమర్పిస్తెసరి। తనుమనోధనములందు వంచనకూడదు।"

## —: 5. క్షేత్రక్షేత్రజ్ఞలక్షణం :—

క్షేత్రమైవున్నవాడె । మేడిపండువంటివాడు ।

క్షేత్రమును గుర్తెరిగిన క్షేత్రజ్ఞుణ్ని అని అయివున్నవాడే మూలమాయ । అనె పరాప్రకృతి వేపకాయవంటివాడు ।

దేహమును గుర్తెరిగెనా మేడుపండువంటివాడు ।

దేహమును గుర్తెరిగెవాడ్ని నేను అని నిశ్చయంవుండెనా వేపకాయ వంటివాడు ।

యీ దేహం క్షరోపాధి । యీ దేహమును గుర్తెరిగేనేను అక్షరోపాధి

యీ రెండు అయివున్న। రెండింట్లో వొకటివున్నా । వాడెపతీతుడు

Dr K Dayanandaswamy eBooks



యీ రెండు కోశస్వరూపాలుకనుక । యీ రెండే ప్రకృతిద్వయం । యీ రెండె ప్రకృతి పురుషులు । యీరెండెసగుణనిర్గుణాలు । యీరెండె విద్యా విద్యలు । యీ రెండె సదసత్తులు । యీ రెండె జడాజడాలు । యీ రెండె సుఖదుఃఖాలు । యీ రెండె జ్ఞానకర్మాలు । యీ రెండె సకల యజ్ఞాలు । సకలయోగాలు । సకల యాత్రలు । సకల చదువులు । సకల నేమాలు । సకలఅనేమాలు । బ్రహ్మహత్యాది పాతకాలు ।

మేడిపండువంటి దేహం । వేపకాయవంటి క్షేత్రజ్ఞస్వరూపం అయి వుండుట । యీ రెండు వున్నవి అని । వినంది । చూడంది । యెరుగంది । తననిర్ణయం । అందరు యీ రెండువున్నవని। మరివొకటి । విననివారె । యెరుగనివారె । చూడనివారె । గాబరా అయివున్నారు ।

గుర్రాలుయెగబడితె । తల్లిని బిడ్డపట్టక । తండ్రిని కొడుకుపట్టక । యెక్కడివారు । అక్కడనే గాబరా అయివున్నారు। యింతెకాని మరివొకటి లేదు ।

చలి లేనివణుకుడు యెందుకు । నిజగురుకృపకారణం।

1. వేదశాస్త్రాలచాతకాదు ।
2. శ్రవణాదులచాత కాదు ।
3. గురుదేవతాత్మైక్య జ్ఞానతత్వం చాతకాదు ।

సమ్యగ్దర్శనం । మోక్షసాధనం । గనుక । గుర్తెరిగే చైతన్యమె నేను । అనెనిశ్చయంతోటి వుండెనా । వేపకాయఅయివున్నట్టె ।

యిందుకు ప్రపంచం । మేడిపండువంటిది ।

పారమార్ధికం । యీ దేహాన్ని గుర్తెరిగే చైతన్యం అయి । నేనువేప కాయవంటివాణ్ని ।

యీ రెండు అయివుండని ।

నిజగురువులసాంప్రదాయంవిని యీ మేడిపండును । వేపకాయను తిన్నగా దానిజాడ కనుక్కోని । సార్వకాలం యేకప్రకారంగా ఆయినా । భ్రాంతి పుట్టదు ।

Dr K Dayanandaswamy eBooks



మేడిపండును విడువకూడదు । వేపకాయకాకూడదు । మేడిపండును పుట్టించేది వేపకాయ నేనే । మేడిపండును విడిచేదినేనే । యిందుకొరకు । మేడిపండు విడువవద్దు వేపకాయకావద్దు । విచారించిన । విచారించకున్నా యీ రెండుమధ్యవచ్చి । మధ్యపొయ్యేవె ।

యీరెండింటిని । వినంది । చూడంది । యెరుగంది । లోపటబయిట అని మర్యాదలేంది । సార్వకాలం యేకప్రకారంగా । వున్నది । చెయ్యనిది। చేయించంది । జ్ఞానకర్మాలువినంది । నేను గురువును । నీవు శిష్యుడవు । అనేభావనలేంది । అయ్యేదినాకుయట్లాఘటించీని । యేమిశేత । అని సంశయంపుట్టింది । మానావమానాలను । వినంది । చూడంది । యెరుగంది ॥ యేమీలేదు । అనే చావులేంది ।

ఆయన సత్తాఅషువంటిది గనుక । తానుపుట్టనిచావనివాడె । అషువంటి తనకు । మేడిపండువంటి శరీరం అయివున్నవారికి । నేనే నేను అని అద్వైతం వాదం చేసేదే । వేపకాయవంటి । చైతన్యంవున్నవారికి పడదు ।

ఇతి ॥ శ్రీ మద్గురు శివరామదీక్షితప్రభావే । వేదాంత విచారణే ।

అహంకార నిరసన ద్వితీయప్రకరణం ।

సంపూర్ణం

శ్రీసద్గురుభ్యోనమః

# చైతన్య నిరసన ప్రకరణము

## —: 1. మతాల లక్షణం :—

యెప్పటి అచలమెకాని । యేసాధన । యేశృతి । యేయుక్తి । యే అనుభవం । పనికిరాదు । మొదలుకొనాలేక తనకు తాను స్వతఃసిద్ధమై వున్నది గనుక । వున్నదెవున్నది । అచలంగాక రెండోదానికి మూలంలేదు।

Dr K Dayanandaswamy eBooks



ఇందుకు భూమండలమందు । భ్రాంతిలేనివారు । వున్నారేమో అని। వెతుక్కోవలెను । వెతికిచూచి । వారితోకూడావుండి । వాడిజాడకనుక్కోవలెను ।

1. కనుక్కొక । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం నేను అని నమ్మివుండెనా । అంతరమందు । గుర్రెరిగె యెముడుకవలె వుండి చస్తాడు ।

2. బాహ్యమందు గుర్రెరిగె పందివలెవుండి చస్తాడు ।

3. వైరాగ్యంచేత సన్యాసంచేసితిరిగెనా । గుర్రెరిగె । గాడిదెవలె వుండి చస్తాడు ।

4. యోగాభ్యాసంచేసి తిరిగెనా । గుర్రెరిగె దొమ్మరివానివలె । సాధించి । వొకనాడు పడిచస్తాడు ।

5. వాయుధారణచేశెనా । గుర్రెరిగెపాము వలెవుండి చస్తాడు ।

6. కర్మాలు చేశెనా । గుర్రెరిగె । పంచబ్రహ్మలవలె । చాకలవానివలె । మంగలవానివలె । కుమ్మరవానివలె । సాలెవానివలె । మేదరవానివలె । మాదిగవానివలె । వుండిచస్తాడు ।

యేమి చేసినా । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం యేమీలేదుఅని । చేసినవాడె అచలుడు ।

"యీ గుర్రెరిగే శరీరం యేమీ లేదుఅని। సార్వకాలం యెడతెగక । నిద్రవచ్చినదనుక । ప్రతిదినం మరువక । చచ్చినదనుక । అభ్యాసంచేసినవాడు పుట్టనిచావని అచలమెకాని । మరివొకటికాదు । యిదినమ్మినవారికి । రాకడాలేదు । పోకడాలేదు ।"

7. యిదిగాక । మూలంలేని యీగుర్రెరిగేశరీరం చేసినపర్యాప వినెనా । గుర్రెరిగె పెద్దపులివలెవుండి చస్తాడు ।

Dr K Dayanandaswamy eBooks



8. మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం చేసినది । యేదినమ్మ । రాదు। నమ్మినా। సంకెళ్లుతగిలినట్టే । మోక్షభ్రాంతి అయినా। బంధభ్రాంతిఅయినా తగిలి। శాస్త్రవాసనచాత । లోకాంతరగ మనమైనాతగిలి । దానంతవాడై । నరకమనె శరీరం విడువ బడక మణిగేది । తేలేది । సుషుప్తి అనె అంధకారంలో । సుఖమనె దురాశచాత । మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం తప్పినా । తప్పకుండా । అతుకు పెట్టుకొని । నేనుదొరను అని । గు ర్తెరిగెయేనుగవలెవుండిచస్తాడు ।

—• 2. పరిపూర్ణ బోధ •—

శీఘ్రంగా యీ గు ర్తెరిగే శరీరం లేని అచలమైవున్న గురువునువెతు క్కొని । వంచనలేక శేవజేసి । వారియొంగిలి తినుకుంచు ।

1. క్రియాశూన్యం యేలాగు ।
2. భోంచెయ్యకపోవటం యేలాగు ।
3. జన్మరాహిత్యం యేలాగు ।
4. యీ గు ర్తెరిగే శరీరానకు । ఆధారం । యెవ్వరు ।
5. సకలనియమాలు ।
6. సకలఅనియమాలు ।
7. ధర్మం ।
8. అధర్మం ।
9. పుణ్యం ।
10. పాపం ।

యెవరుచేశెవారు । యీ పది అడిగి తెలుసుకోవలె ।

1. చెప్పశఖ్యంగాని । ప్రశ్నలు । గ్రంధాలు । యెవ్వరుచేశి నారు । పుట్టనిచావని అచలం చేశిందే । మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం చేశిందే । యిది వొకప్రశ్న ।

Dr K Dayanandaswamy eBooks



2. పుట్టనిచావనిది వొక్కటి । పుట్టిచచ్చేది వొక్కటి వున్నాదే, యిది వొకప్రశ్న ।

3. జగద్భ్రాంతి । యెవ్వరికివచ్చింది । యెవ్వరికి పోవును । వొక్కటే అని। కొందరుఅంచారు । వొక్కటి యెటువంటిది। అది యెక్కడవున్నది । అది నేను వొక్కటే అంచారు ।

4. పుట్టేవాడ్ని । చచ్చేవాడ్ని నేనుఅయితి । పుట్టనిచావనిది అది అని। అది వేరె । యిదివేరెనా । అది యిది వొక్కటేనా ।

యెవ్వరు భ్రాంతి పుట్టకుండాచెప్పరు । యేశాస్త్రాలు భ్రాంతిలేకుండా చెప్పలేదు । యెటువంటివాండ్లకు చెప్పంగానె । భ్రాంతిపోవద్దా ।

1. నిప్పుదగ్గరికిపోతె । చలిపోయినట్టు వుండవలె ।
2. దాహానకు పుచ్చుకుంటే దప్పితీరినట్టు వుండవలె ।
3. భోజనంచేస్తె ఆకలితీరినట్టు వుండవలె ।
4. ప్రయాణంనడచియింటికివస్తె ఆయాసం తీరినట్టువుండవలె।
5. రోగికి అవుషదంయిస్తె । రోగంపోయినట్టు వుండవలె ।

అన్నిసరేకాని దాటించేవాడు ఘట్టివాడుకావలె ।
అయినా । దాటించేవాడు చెప్పినట్టువినవలె ।
వినక । వాడమీదినుంచి కిందికిదుమికితె । వాడ్నియేమిచెయ్య వలె। వానికెభయంవుండవలె। సార్వకాలంగురుశేవచెయ్యవలె।

1. భార్యశేవ ।
2. కొమాళ్లశేవ ।
3. ప్రభువులశేవ । చేస్తెగాని వారుస్వాధీనం కారు ।

యిదివారివలెకాదు । దీర్ఘకాలం గురుశేవచేతగాని । భ్రాంతిరహితం కాదు ।

Dr K Dayanandaswamy eBooks



## —♦ 3. భ్రాంతిరహిత యుక్తి ♦—

1. భ్రాంతిరహితం అయ్యే యుక్తి। అద్వైతం వలె గుర్తెరిగే చైతన్యం నీవు అన్నట్టుగాదు।
2. చిత్తులోచిత్తు। విశిష్టం అన్నట్టుగాదు।
3. నీవువేరె। యీశ్వరుడు వేరె। అన్నట్టుగాదు।
4. నీవు జీవుడు। నీవుయీశ్వరుడు అన్నట్టుగాదు।
5. ద్వైతంవున్నది। అద్వైతంవున్నది। అన్నట్టుగాదు।
6. అంతా చైతన్యమనె సమరసజ్ఞానం అన్నట్టుగాదు।
7. నేనుగుర్తెరిగేవాడ్ని। గనుక అపరోక్షజ్ఞానంఅన్నట్టుగాదు।
8. గుర్తెరిగేవిషయి అన్నట్టుగాదు।
9. గుర్తెరిగేజ్ఞానమె। బ్రహ్మం అన్నట్టుగాదు।
10. యిది గుర్తెరిగే దృక్కుగాదు।
11. గుర్తెరిగే సాక్షిగాదు।
12. గుర్తెరిగే సాక్షిణిఅన్నట్టుగాదు।
13. నీవు గుర్తెరిగేవాడవు అన్నట్టుగాదు।
14. మోక్షమనె భ్రాంతి వంటిదిగాదు।
15. బంధమని। భయపెట్టినట్టుగాదు।

యీ గుర్తెరిగేశరీరం। యేమీలేదని చెప్పి। సమాధానం చేశెవారు। దుర్లభం।

యీ శరీరానకు। మూలంవున్నదనె మూర్ఖులువిస్తారం।

"స్వప్నదేహాలకు। మూలంలేనట్టు యీ గుర్తెరిగేదేహానకు। మూలం లేదు। యెంతవారికి తెలియదు।"

మూలంలేని యీగుర్తెరిగే శరీరమె నాకుమూలం వున్నాదిఅని। అన్నాది। నమ్మవలెనని। నన్నుయేమీలేదని। నీళ్ళలోచాపను బయటవేశినట్టు। వేశేరని। నేనే నాకుమూలం వున్నాది అని। అనుకున్నాను।

Dr K Dayanandaswamy eBooks



పుట్టనిచావనిది। మొదలుకొనాలేనిది। అచలంగనుక। నావంటిది గాదు। నా జోలెదానికిపట్టదు।

"మొదలులేనినేను। అచలంలోవుండి। యిన్నివింతలు। యిన్ని శాస్త్రాలు। యిన్ని అవతారాలు। యెత్తుకుంచు। వున్నాను."

"నామూలం యెవ్వరూ యెరుగరు। నేనురాతిని। దేవుడ్ని అనిపించి తీర్థాలు సాగించేదాన్ని కట్టెను దేవుడ్ని అనిపించి। అందరిని రప్పించే దాన్నినాజాడ నాకెతెలియదు। మందికేమి తెలిసేని।"

నాకు నేనేకాని। యెవరితోటి ప్రయోజనంలేదు। నాకు నేనేవస్తా। నాకునేనేవుంఛా। నాకునేనే యేమీలేదు। నాకు నేనేమూలం। సముద్రంలో చాపవున్నట్టువున్నా।

"మొదలుకొనలేని। అచలం। పుట్టదు। పుట్టించదు। చావదు। సార్వ కాలం వొక్కతీరె."

మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నట్టె వుంచుంది। యేమీలేదు భ్రాంతిలేకుండా చెప్పేగురువు దుర్లభం।

భ్రాంతిలేనిగురువు। యెక్కడవున్నాడోఅంటే। అదివేదశాస్త్రాలచాత అవుచుందేమోఅంటే। యీగుర్తెరిగే శరీరమేసర్వం। అన్నదిగనుక। సార్వ కాలం వికారంతప్పదు।

అదెఅంటే మూలంలేని యీగుర్తెరిగే శరీరం చేశిందిగనుక।

మొదలుకొనలేనిది। పుట్టనిచావనిది। యేమీయెరుగదు। గనుక యేమీ చెయ్యదు।

సమస్తం యీమూలంలేని యీగుర్తెరిగే శరీరానకుతోస్తుంది। యీ గుర్తెరిగేశరీరం యేమీలేకపోతే। యేమీలేని అచలమె స్వతఃసిద్ధమైవున్నది।

గనుక। "మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు"। అనిసంత తం। విడువకూడదు। యిదెషోడశిమంత్రం। "మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు।" యిద్ది విడువవద్దు। ఆవరణాంతం వుండవలె।

Dr K Dayanandaswamy eBooks



వుండెనా। పుట్టనిచావని అచలం స్వతఃసిద్ధం। దానికి మొదలులేదు। కొనాలేదు। సార్వకాలం వొక్కతీరె।

"అచలం యెక్కడవున్నదంటే। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదుఅని। దృఢమైతె। స్వంఃసిద్ధమై। పుట్టనిచావని అచలం। సకలదేశాల యందు। సార్వకాలాలయందు। సమస్తమైన వస్తువులయందు। జ్ఞానకర్మాలు యెరుగక। తనకుతానె। వున్నది।"

మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు। అనిసంతతం। సార్వ కాలం అభ్యాసం చేశెనా। వొక్కటిఅయినా బాధవుండదు।

వున్నదేవున్నది। వున్నదానికి। రాకడాలేదు। పోకడాలేదు। పుట్టని చావనిది। గనుక।

## —: 4. ప్రకృతి పురుషసంవాదం :—

ప్రకృతి॥ కలలోవొక ముత్తైదపుట్టె ।

పురుషుడు॥ ముత్తైదనువెతుక్కొంచు । మూలంలేని పురుషువొచ్చె । వీరుయిద్దరు । తల్లిదండ్రిలేకనె వచ్చిరి। వీరుయిద్దరు అయోని సంభవులు ।

పురుషుడు॥ నీ పేరు యేమిఅని అడిగితె ।

ప్రకృతి॥ నా పేరు ప్రకృతిఅనె। నీ పేరు యేమిఅని అడిగితె ।

పురుషుడు॥ నాపేరు పురుషుడనె । నీకులం యేమిఅని అడిగె ।

ప్రకృతి॥ నీ కులం యేమీఅనె । నాకుతల్లిలేదుఅనె ।

పురుషుడు॥ నాకు తండ్రిలేదుఅనె।

ప్రకృతి॥ నా స్వరూపం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమెకాని। మరి వొకటిలేదుఅనె।

పురుషుడు॥ మూలంలేని యీగుర్తెరిగే శరీరమె నా స్వరూపంఅనె ।

Dr K Dayanandaswamy eBooks



ప్రకృతి॥ అప్తైతె నీకునాకు శరీరమె యెక్కువతక్కువగాని। యిద్దరం' మూలంలేని యీ గు ర్తెరిగే వాండ్లమే।

పురుషుడు॥ నీకు శరీరంలేదా అనిఅడిగె ।

ప్రకృతి॥ నేనువేరె। శరీరంవేరెఅనిఅనె ।

పురుషుడు॥ అప్తైతె। సుఖదుఃఖం శరీరానకా । నీకాఅనె ।

ప్రకృతి॥ శరీరం సుఖం యెరుగదు । దుఃఖం యెరుగదు । విలక్షణమైన నాకు లేనే లేదు అనె ।

పురుషుడు॥ అప్తైతె । ప్రకృతివేరె । పురుషుడువేరెనా । ప్రకృతిపురుషుడు వొక్కటేనా । అని అనె ।

ప్రకృతి॥ నాశరీరం ప్రకృతి । నేను పురుషుణ్ని । నావంటివారె అందరు'

పురుషుడు॥ అప్తైతే నీవు నేను వొక్కటేనా ।

ప్రకృతి॥ నీకునీవే । నాకునేనే । అనె ।

పురుషుడు॥ అనంగానె । మంచిదిఅని పురుషుడు మాయమాయ ।

ప్రకృతి॥ యీ ప్రకృతి యెక్కడచూచినా । యేమీలేదు । యెంతవెతకినా యెక్కడలేదాయ। జాడాతెలియకపాయ। తనకుతానె తపస్సు చేశె। చేస్తె। చెయ్యంగ చెయ్యంగ పురుషుడువచ్చె ।

పురుషుడు॥ యెందుకు తపస్సుచేస్తావుఅని అడిగె ।

పకృతి॥ అడిగితె నీ పేరు యేమి అనిఅడిగె ।

పురుషుడు॥ అడిగితె గురువుఅనె ।

ప్రకృతి॥ గురువుఅంటే యేమీఅనిఅడిగె ।

పురుషుడు॥ చెప్పుఛాగాని । నీ పేరు యేమీఅని అడిగె ।

ప్రకృతి॥ అడిగితె! నా శరీరంప్రకృతి । నేనుపురుషున్ని అనె ।

Dr K Dayanandaswamy eBooks



పురుషుడు॥ యీలాగునీవెపేరు బెట్టుకున్నావా। యెవరైన అన్నారా।

ప్రకృతి॥ యేమైనా సంశయమాఅనె।

పురుషుడు॥ అంటేసరేకాని। యీ శరీరమనె ప్రకృతికి। నేనుఅనే పురుషునికి। యేమైనా సంమ్మంధం వున్నదాలేదా। చెప్పుమా।

ప్రకృతి॥ నేనుఅనుకున్నాను నాకుయెరుకలేదుఅనె।

పురుషుడు॥ ప్రకృతిఅనె శరీరంకంటె। పురుషుడుఅనె నీ కంటె। అధికం యేమైనా వున్నాదాలేదాఅంటె।

ప్రకృతి॥ నన్ను నేను యెరుగుదు। నా శరీరమనె ప్రకృతిని యెరుగుదు। మీవంటివారు కోట్లకొద్దివచ్చిన యెరుగుదు। మనయిద్దరికంటె। అధికం వున్నాదని యెరుగ।

పురుషుడు॥ అట్లైతె। మీకుమీరె స్వతంత్రులా। మీకుమూలం వున్నాదె అని అడిగితె।

ప్రకృతి॥ మామూలంయెరుగ। అధికం వున్నాదనియెరుగ। నన్ను యేలాగైనా కడతేర్చుమనె।

పురుషుడు॥ నీకు యేమిచింతఅని అడిగితె।

ప్రకృతి॥ నీపేరు గురువుఅంటిరె। అదియెట్టువంటిదో। అని చింతవొక్కటె' నాకు మూలంయేమోఅని। నాకు తెలియదుఅని చింత।

పురుషుడు॥ అట్లైతె। చెప్పుతావిను। నేను నీ కోసమేవచ్చిన। నేనుపుట్టని చావనివాణ్ని। నాకుపేరులేదు। నేను నడుమంత్రాన నీ వలెనే వచ్చినాను। నీవు తపన్ను చెయ్యగానె। నేను। నీకు। శాంతి జాడ। చెప్పుదామనివస్తిని। నాకు సార్వకాలం। మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలేదు। నీకు జాడ వున్నట్టే వున్నది.

ప్రకృతి॥ యిదియేమి। హాశ్చర్యం। నాకు తెలియదు అనె।

Dr K Dayanandaswamy eBooks



పురుషుడు॥ తెలుపుచ్ఛావిను ।

ప్రకృతి॥ చెప్పండి ।

పురుషుడు॥ యెప్పుడు వొక్కతీరుగా వుంఛావా । కొంతశేపు వొకతీరుగా వుంఛావా అనె ।

ప్రకృతి॥ నేను నిద్రవస్తె నిద్రపోఛా। కలగంటేకలగంఛా । మేలుకొంటే మేలుకొంఛా ।

పురుషుడు॥ యీమూడు । శరీరానకా నీకా । చెప్పుమా ।

ప్రకృతి॥ నేను యేమీలేదు । నిద్రవస్తె నిద్రబోచుంది । నేను కలగంటే కలగంచుంది । నేను మేలుకొంటే మేలుకొంచుంది । నన్ను విడిచి శరీరం వుండదు । శరీరాన్ని విడిచి నేను వుండ । నిద్ర బోతె నన్ను నేను యెరుగ । శరీరాన్ని యెరుగ ।

పురుషుడు॥ అష్టైతె శరీరంవేరె । నీవువేరె అని ముచ్చటాడుఛావు ।

ప్రకృతి॥ అదియేమీలేదు । నేను శరీరం వొక్కటే । మునుపుయేమో అనుకున్నాను । నాకు నేనే భ్రమశినా । నేనే రెండు పేర్లుబెట్టు కున్నా । పూర్వమందు నేను యేమి యెరుగ । వొకమొగవాడు వచ్చివుండె। వచ్చినీవు ప్రకృతివా। పురుషుడవా అనిఅన్నాడు । అంటే రెండేమో అని । నేనే శరీరం । నేనే ప్రకృతిని । నేనే పురుషుణ్ని అన్నా !

పురుషుడు॥ యిదినడుమంత్రమె । యింతెకదా । యిక వున్నట్టువిను । మొదలుకొనాలేనిది వున్నది । దానికి వుత్పత్తి స్థితిలయాలు లేదు । యేమీ లేకపోవుటం లేదు । సార్వకాలం వొక్కతీరె । వొక్కటైనా వికారం లేదు । పుట్టని చావనిదానికి । యేమీలేదు అని అందరికి సమాధానమె ।

ప్రకృతి॥ సరెకాని । అదియెక్కడ వున్నది । శీఘ్రంగా సూచనచెయ్యండి। యెప్పుడు యెప్పుడా అనివున్నది। అదెసాధ్యమా। అసాధ్యమా! మీరు యేలాగు కనుకొంటిరి ।

Dr K Dayanandaswamy eBooks


పురుషుడు॥ నాకు నీవలెనే ఆపేక్షవుండంగా। వొకఆడిదివచ్చి తెలిపినతరువాత। నమస్కారం చేతామంటే। యేమీలేదు। కేవలం అచలమెకాని। రెండోదిలేదు।

—:♦: 5. అచల పరిపూర్ణబోధ :♦:—

ప్రకృతి॥ అలాగెనాకు శీఘ్రంగా తెలుపండి ।

పురుషుడు॥ లెస్సనిను। కలలో యేనుగవచ్చి । పంన్నెండు యేండ్లువుండి । యేమీలేకపాయ । వెంటనే కోట్లకొద్ది లొటిపెటలువచ్చి । నూరేండ్లువుండి యేమీలేకపాయ। వెంటనె భూమండలం। అనేక సముద్రాలు। ఋషులు। మునులు। యోగీశ్వరులు। చిత్రవిచిత్రమైన గుర్రాలు । బంగారుపాలకీలు । వెండిపాలకీలు । కృష్ణావతారాలు యాభైకోట్లు। రామావతారాలు నూరు కోట్లు। సీతలకు లెక్కలేదు। ముండలు మూడుకోట్లు। ఆడివల్లా గోపికలె ।

వచ్చేటప్పుడు యెక్కడనుంచి వచ్చిరోకాని। మనుష్యులకు మనుష్యులు। గుర్రాలకుగుర్రాలు। గాడ్దులకుగాడ్దులు। కుక్కలకు కుక్కలు । పందులకు పందులు । యేనుగులకు యేనుగులు । లొటిపెటలకు లొటిపెటలు । అనేకాలు యీ చొప్పునపుట్టే । అనేకదినాలువుండి। చూస్తూవుండంగానే। యేమీలేకపాయ।

యీలాగే వచ్చేదివుండేది। మేలుకొంటే యేమీలేదు। వొక్కటొక్కటైనాలేదు। అలాగే నీరాకడా నీవునికి ।

ప్రకృతి॥ పుట్టనిచావనిదానిజాడా చెప్పండి ।

పురుషుడు॥ అదిఅసాధ్యం। యెంతవారికి తెలియదు ।

ప్రకృతి॥ మీకుయాలాగుఅయింది అంటే ।

పురుషుడు॥ స్సూచన చెయ్యంగానె అదెవున్నది ।

Dr K Dayanandaswamy eBooks


ప్రకృతి॥ నాకు ఆలాగె సూచనచెయ్యండి ।

పురుషుడు॥ పుట్టనిచావనిది । సకలదేశాలయందు । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు । చెలించక సార్వకాలం వొక్క తీరుగానె వున్నది।

ప్రకృతి॥ యింతెకదా । నాకువేరె వున్నట్టువున్నది । నేనుయాలాగుకాను అనె।

పురుషుడు॥ నీవు అదియెన్నటికికావు । నీవుఅదికాదు। అదినీవుకావు। అది అదె। నీవునీవె। నీకుదానికి। చాలాయెక్కువతక్కువ వున్నది। అది మొదలుకోనాలేనిది । నీకు మొదలుకొనావున్నది। దానికి వుత్పత్తి స్థితిలయంలేదు। నీకు వుత్పత్తిస్థితిలయం వున్నది । గనుక। చాలా యెక్కువతక్కువ వున్నది।

ప్రకృతి॥ సరె। వున్నదివున్నట్టు। చూడబడెయుక్తి । సూచనచెయ్యండి । యేమికష్టపేడుఛావయ్యా। శీఘ్రంగా చెప్పండి। దరిద్రుడు ధనవంతుడైతె । ధనకాపేయంలావు । ఆలాగె మీరు శ్రమపడి సంపాదించినారుగనుక। శీఘ్రంగా దయరాదు। యిది నమ్మునో నమ్మదోఅని చెప్పరు। నాకుయెంత కఠినమైన పరవాలేదు । చెప్పేవారు వున్నట్టు చెప్పితెసరి।

పురుషుడు॥ నీకు తీవరం । మహాలావు।

ప్రకృతి॥ స్వామీ। మూలంలేని యీ గుర్తెరిగె శరీరం। మిరుగుడు పువ్వు వంటిది । మెరుపువంటిది । మేఘంవంటిది । రెప్పపాటుకంటె శీఘ్రంగాపొయ్యేది।

పురుషుడు॥ యింతేకదా । కలలో వచ్చినశరీరం యేమాయ । చెప్పుమా ।

ప్రకృతి॥ మూలంలేందిగనుక యేమీలేదు ।

పురుషుడు॥ యీ గుర్తెరిగే శరీరానకు ; మూలం వున్నాదె ।

Dr K Dayanandaswamy eBooks



ప్రకృతి॥ అవు । అదియేమి । యిదియేమి । రెండువొక్కటె ।

పురుషుడు। అష్టైతె । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు అని సంతతం సార్వకాలం యెడతెగకుండా అభ్యాసంచేస్తె సకల భ్రాంతి రహితం అవుచుంది ।

ప్రకృతి॥ సరెకాని । నాకుతోస్తుంది । వున్నా । యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । మూలంలేందిగనుక । యిషువంటి మూలంలేని శరీరం వచ్చినా యేమీలేదు ॥ కలలో శరీరం యేలాగు । యేమీ లేదో । అలాగె । మూలంలేని యీగుర్తెరిగే శరీరంయేమీలేదు । సర్వం యీగుర్తెరిగే శరీరంయేలాగో । అలాగే । పుట్టనిచావని అచలం తనకుతానె స్వతఃసిద్ధమైవున్నడి। సరె. అసాధ్యంఅంటె భయం ఆయ। యేసాధనాలేక। పరిపూర్ణమై స్వతఃసిద్ధమైవున్నది। యేమిహాశ్చర్యం । జ్ఞానకర్మాలు । సకలభాష్య సిద్ధాంతాలు । యెక్కడపాయనన్నా । యెంతహాశ్చర్యం ।

పురుషుడు॥ సరెకాని । యెంతఘట్టివాడు అయినా । మూలం లేని యీగుర్తెరిగేశరీరం యేమీ లేదుఅని । సంతతం । సార్వకాలం మరువక వుండవలెను । యెంతప్రజ్ఞావంతుని కైన। యీ అభ్యాసం సార్వకాలం వుండవలె । వుండకపాయనా భ్రాంతిపుడుచుంది । అశ్రద్ధకూడదు । యింతకంటె యెక్కువలేదు ।

యిషువంటివారికి । పుట్టనిచావనిది। సకలదేశాలయందు । సార్వకాలాలయందు। సమస్తమైన వస్తువులయందు । చెలించక । మొదలుకొనాలేకా । తనకుతానె స్వతఃసిద్ధమై వున్నది ।

గనుక । కావలెనని యిచ్ఛలేదు । అయితినని ఆశలేదు సార్వకాలం వొక్కటీరె ।

ప్రకృతి॥ గురు కటాక్షం చాత అనాయాసంతయ । వొక్కటైనా భ్రాంతి పుట్టకపాయ । చేశినా । విడిచినా । వూరికెవున్నా । వొక్కటే ప్రకారం ।

Dr K Dayanandaswamy eBooks



అచలం చెలించదుగనుక । దరువాజతీసివేసినట్టు ఆయ । వున్నదే వున్నది । "మూలంలేని యీగు రెరిగే శరీరం యేమీ లేదు" । కలలోవచ్చిన శరీరం యేమీలేదు । అనినిశ్చయంఅయి నట్టు ఆయ ।

పురుషుడు॥ యిదే గురువాక్యం। యింతకంటె అధికమైన గురువాక్యంలేదు। సార్వకాలం శరీరంలేని అచలం మాత్రమేవుండె । యిదేవిచారా నకు ఫలం । యిందుకు జ్ఞాపకం ।

శ్లోకం॥ అశరీరం సర్వదాస్తి । శరీరంరహితం సదా ।
అయమేవసద్యోముక్తి । రన్యద్భ్రమకారణం ॥

మూలంలేని యీగు రెరిగేశరీరం రాకమునుపు। అచలమె వున్నది । వున్నప్పుడు అచలమెవున్నది । యీగు రెరిగేశరీరం యేమీ లేదు అన్న । అచలమెవున్నది । చచ్చినా అచలమె వున్నది ।

ఇతి ॥ శ్రీ మద్గురు శి రామదీక్షితప్రభావే । వేదాంత విచారణే ।

చైతన్యనిరసన తృతీయప్రకరణం ।

సంపూర్ణం

శ్రీసద్గురుభ్యోనమః

# నిజగురులక్షణ ప్రకరణము

శ్రీ నిజగురువే నమః॥ దేహం మేడిపండు, జీవుడు వేపకాయ. మేడిపండు విచ్చరాదు, వేపకాయ తినరాదు, రెండూనిషేధములే, రెండూ వాకటే, ఒకటి లేకపోతే, ఒకటి కానరాదు.

శరీరానకు మూలంలేదు, మూలం కలదనే వారు మూర్ఖులు, గురు సాంప్రదాయం దొరకనివారు.

Dr K Dayanandaswamy eBooks



"నిజగురువు కావలె, నిజగురువు దొరికేది దుస్తరం, నిజగురు, దొరికితే భ్రాంతివుండదు, మొదట ఒకటి, తుదను వొక్కటి చెప్పరు ఆయనకు యిన్నివిధములు తెలియవు, యెప్పటికీ వొక విధమే, అడగగానే చెప్పరు, డబ్బు కాశపడరు."

డబ్బుకాశపడేవారు డబ్బుమాటలేకాని యెంతయిస్తే అంతే చెప్పు తారు, అన్ని కల్లమాటలే, ఆమాటలవల్ల మనస్సునకు కలతే, కలతదీర్చే గురువుకావలె.

"కన్నులు చెవులు ముక్కులు మూసేదికాదు, అందువల్ల కొందరు చెడిపోయినారు, ప్రాణానికే హానివచ్చును. క్రిందిగుడ్డు మీదికి, మీదిగుడ్డు క్రిందికి త్రిప్పేదికాదు, అందువల్ల కండ్లు లొత్తలే, తలమీద చెయ్యిపెట్టి ప్రమాణము చెయ్యడముకాదు, అది అప్రమాణమే, అందువల్ల యేదిలేదు."

## :♦:— 1. మాయాగురు లక్షణము :♦:—

"ఆకు అలము మేకలవలె తినడముకాదు, కొంగలవలె మునగడము కాదు, మలమూత్రములు తినడముకాదు, మధుమాంసములను భుజించడము కాదు, వావివరసలు తప్పడముకాదు, పుల్లైఆకులు నాకడముకాదు, గంజాయి తాగడముకాదు, కాకులవలె దేశముమీద తిరగడముకాదు, వాడ కొట్లాటలు గావు."

"నీవు నేను వొకటే ననడముకాదు, కులంచెడడముకాదు, అందరి యిండ్లల్లో తినడముకాదు, అందరికాళ్ళు పట్టుకోవడముకాదు, అన్నిపుస్తకాలు వ్రాయడముకాదు, అందరిగూర్చి అడుక్కు తినడముకాదు, మనుష్యుల చూచినచోట గొణగడముకాదు, మనుష్యులతో మాట్లాడక పోవడముకాదు, దిగంబరులై జగమంతా తిరగడముకాదు, సన్యాసియై యెద్దు మోతబరువు కట్టుకోవడముకాదు, మాటలునేర్చుకొని మనుష్యులను ఓడించుటకాదుచదువు అనేది చదువుకొని అందరితో చండితనంబుడుగనట్టు కాదు," యిందులో యేదీకాదు, యీజాడలు యెందుకు కొరగావు.

Dr K Dayanandaswamy eBooks



—:o: 2. నిజగురులక్షణము :o:—

"మంచిసాంప్రదాయం తెలియవలె, మాటలుమాటలద్వారె, రాజమార్గం సూచనకావలె, రాజమార్గంచెప్పేవారు తొందరపడరు, దయదాక్షిణ్యాలులేవు తనవాడు నావాడులేదు, బీదా బిక్కలేదు, డబ్బుయే గానిలేదు, చిన్నా పెద్దా లేదు, నిజగురువుకు బంగారువెండిలేదు మురుగులు గొలుసులులేవు, వస్త్రాలు వాహనాలులేవు, చదువులు ప్రసంగాలులేవు, యేమోతీరుగా వుంటారు, చచ్చిన వారివలె వుంటారు, ప్రతిమవున్నట్టే వుంటారు, గురిగింజల బంతివలె వుంటారు, కాలినబట్టవలె వుంటారు, కొండవలె వుంటారు, కొయ్యవలె వుంటారు."

"కొట్టినా పలకరు, తిట్టినా పలకరు, నెత్తికొట్టుకున్నా పలుకరు,తెలియనప్పుడు మహాకఠినుల వలెనేవుంటారు, తెలిసితే నవనీతమే, దాహంతీర్చే వారు సంగీతాల, సాహిత్యాల, ఆటల, మాటలపాటల, ఆశ్రయాల, అనాశ్రయాల, దంబాచారాల, ఠక్కుల, టాటోటుల, నక్కవినయాల, చాకర్ల చూకర్ల, మహిమల తెచ్చుకుంటారు, అది అటువలెకాదు."

"దీర్ఘకాలము గురుసేవ చేయవలెను, అప్పుడుగాని భ్రాంతిరహితము కాదు, యీ భావం తెలిసినవారివద్దికి యెవరైనా తెలుసుకోవలెననిపోతె, వీరితో వారు మాట్లాడనే మాట్లాడరు, విని చెవుడు కనిగుడ్డిగానుంటారు, రహస్యముగ అనుకుంటారు, అందరూ మెచ్చే మాటలనుకోరు, అవి విన సహ్యతగా నుండవు, ఆదియందున విషమే, అంతమందున అమృతమే. వీరికి వారుబోధ చేసేవరకు, చీమలు పారుకాడినట్లు వుంటావి, మొండివేసుకొని వారిమాటలు వింటూ, వారిజాడలు తెలుసుకుంటూ వుంటే తనంతట తనకే తెలుస్తున్నది."

యీ శరీరానకు మూలంలేదు, యిదివుండేదికాదు, నీటి బుగ్గవంటిది, కలలో శరీరంవంటిది, యీ దేహము యేమీలేదు, యీ దేహం నిరాధారం, దీనికిమూలంలేదు, దీనిని నమ్మరాదు, దీనిని యెప్పుడు లేకుండా చెయ్యవలె

Dr K Dayanandaswamy eBooks



దీనిని నమ్మితే అనేకాలు తోస్తుంది, యిదిలేనేలేదు, యిదియెవరికి తెలియదు, అందరు అతుకు మెత్తని వ్యాపారమే।

నామార్గం వొక్కరైనా యెంతమాత్రం విచారించరు. నా మార్గము నమ్మినవారికి నరకమే సంప్రాప్తము. నామార్గము వదలినవారికి అంతా వైకుంఠమే.

## 3. అద్వైతము

అద్వైతము అహంకారమతము, నేను బ్రహ్మను, నేను విష్ణువును, నేను శివుడను, నేను దేవుడను, అని అనుకోవడమే కాని, బ్రహ్మకాలేదు, విష్ణుకాలేదు, శివుడుకాలేదు, దేవుడుకాలేదు, యెప్పటిదేహమే, యెప్పటి మనసే కాని కోరికల కోరడమే. మాలవాడు కూడా నేనుబ్రహ్మనని అనుకుంటాడు. అనుకుంటే అయినాడా, తాను యేది అనుకుంటే అది అవుతాడట, తాను బ్రహ్మకానేకాడు, మాటమాత్రము అంటాడు, తానన్నమాట వెంబడి నిజమే నని భూషిస్తే సంతోష పడుతాడు, లేకుంటే తగని కోపము, తన కోపము తనను చంపుచున్నది, తాను వికారాలు పడుతాడు, ఆ వికారాల ప్రకారము జరగదు, నేననే వాదము బలమైయుంటున్నది.

## 4. ద్వైతము

ద్వైతముభ్రాంతిమతము, యెందుకంటె, నాకు విమానమువస్తున్నది. దానిమీదనుకూర్చుంటాను. ఆకాశమునకు పోతాను, దేవునియెదుట కూర్చుం టాను, ఆకలిదప్పులు లేవు. నాకు మహాసుఖము కలుగుచున్నది, నాయంత వారు యెవరూ కాబోరు, అని భ్రాంతి పడుతారు, యిందులో వొకటిలేదు, అవి అన్ని కలలో ముచ్చట్లు, యిందుకేనా భ్రమ, యీభ్రమను వదలవలె యీభ్రమకే భ్రమపడుతారు, భ్రమవదలమంటే మునిగి పోతుంది అని అంటారు, భ్రమరహితమే కావలెను.

Dr K Dayanandaswamy eBooks



## — 5. నామార్గం —

నేను యెప్పుడు వచ్చినానో; నాకు యెవరు ఆధారమో, నా సంగతి విచారించవలె. నామార్గంవదలవలె. నామార్గం నరకం నా మార్గమేబంధం నామార్గం విడిచినవారికి నరకములేదు. స్వర్గము లేదు, నామార్గంవిడుచుటకు నిజగురువుకావలె, నామార్గం నానా విధాలు, నానా వికారాలు, నానా రూపాలు, నానానీచాలు, నానాఘనాలు, నానామురిపెములు, నానా విశేషాలు నానా పారమార్థికాలు, నానా విధాలుగాను వున్నది.

శిష్య :—అయ్యా నామార్గం చెప్పండి, నేను వుండేవాడనా, పొయ్యేవాడనా, నాకు దేహానకు సంబంధము కలదా లేదా.

గురు ; – ఈ దేహంకలలో దేహంవలెవచ్చినది, దేహాన్ని విడిచినేను వుండను, నన్ను విడిచి దేహం వుండదు, యీ వుత్తబట్టబయలు యేమీలేదు, నశించే దేహము వొకప్పుడు వుండేదికాదు, నిత్యమైన వస్తువ వొకప్పుడు లేకపొయ్యేది కాదు, సమస్త ధర్మములతో కూడుకొని యున్న యెరుకను విడిపిస్తాను, లేకపోతానని భయపడ బోకుము, నీవు యెప్పటికి లేనివాడవే. నీవులేవు, నీకు దేహంలేదు, నీవువుంటే దేహం వున్నది, నీవునికికి రాకడకు పోకడకు జాగా లేదు, నీవు యేలాగున వచ్చినావో ఆలాగుననే లేకపోతావు అందుకేమి సందేహము లేదు, నీకు నిజగురూపదేశమయితే కలలో వచ్చిన శరీరము మేలుకుంటే యేలాగున యేమీలేదో ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు, యీ వుత్త బట్టబయలు యేమీలేదు, కోటిమాటలకు యిదే జ్ఞాపకం, యింతకంటే యెక్కువలేదు గనుక మరువవద్దు.

ఇతి శ్రీశివరామదీక్షితప్రభావే, వేదాంత విచారణే,

నిజగురులక్షణ॥ చతుర్థప్రకరణం

సంపూర్ణం

శ్రీ నిజగురు పాదార్పణమస్తు

Dr K Dayanandaswamy eBooks



# ద్వాలక్షణము

శ్రీ నిజగురవే నమః॥ ద్వా, అంటే మహాగూఢముగా నున్నది, యేటు వంటివారికి తెలియదు, అది తెలియవలె, తెలియకుంటే యేమీ తెలియదు. ద్వా, లోకమందు ప్రసిద్ధము, లేకపోతె కొందరికి ఒకటే ప్రసిద్ధము. ద్వా, వున్నదికాదు, ఒకటివున్నది కాదు, లేదు అంటే ఎవరికిగిట్టదు, ఉన్నదన్నా లేదు, లేదు అన్నాలేదు, తానేఒకటి అని అంటారు, తానేరెండుఅని అంటారు, తానే యెల్లప్పుడు వున్నాడు అని అంటారు. తానే లేకపొయ్యేది యెంత వారికి తెలియదు, నిజము వొకరికిన్ని రుచిలేదు. అందరికి అబద్ధమే రుచి, అబద్ధమే అబద్ధమును నిజమని అనుచున్నది. అబద్ధమును యెరిగేవారే అందరు, అది అబద్ధము గనుకనే అందరికి ప్రయాస, అలవికాదు, అగోచరము, ఆలోచనకు చిక్కదు, మనస్సుకు అతకదు.

యోగులుకావలె, జోగులుకావలె, సన్యాసులు కావలె, సంసారులు కావలె, ఉపాసకులు కావలె, కనులు మూసుకోవలె, ముక్కులు బిగించుకోవలె, వూపిరాడకపోవలె, మోతపుట్టవలె, కొయ్యకావలె, కోపమణగవలె, కోరికెచావవలె, యెన్నిచేసిన యేమిలేదు, అట్లయినా తనకే చేటు, యిట్లయినా తనకేచేటు.

చేటు పాటు లేనిది చెప్పితే తెలిసేది, ఆశ పొయ్యేది, ఆయాసము లేకపొయ్యేది, అందరియందు వుండేది, అన్ని దేశాలయందు వుండేది, అహంకారము లేనిది, ఆపదలేనిది. తానని యెరగనిది, తన్నుతా తలచనిది, యితరుల కెరుగరానిది, ఏకమై యుండేది, రెండుగానిది, వొకటిగానిది, గురువువల్ల తెలిసేది, తెలియనేరక ద్వాఅంటారు. ద్వా అంటే యిటువంటిదని తెలియవలె, ఆ ప్రకారం దానికివున్నదని చెప్పరాదు, దానికి యేమిలేదు, దానికి వున్నదని గురుపుత్రులు యెరుగరు, గురుసూచన లేనివారు గురిలేని

Dr K Dayanandaswamy eBooks



మాటలుచెప్పుతారు, గురువుయెరిగినవాడై తే శిష్యుడికియెరుకే, గురువుఎరుగని వాడై తే, ఆకోవంతా యెరుగనివారే, అందరికి అదేమార్గము, అదేఒకమతము, అదే సిద్ధాంతము బలవంతులై తేసరి, అంగబలము వుంటేసరి, అందరిమతాలు అలాగే, మతాలన్ని తెలియవలె, భ్రిమదీరవలె, తెలిసినవాడు చూపినదారిసరే, తెలియనివాడు చూపేదారిఅడివే, గుడ్డివాడి వెంబడిబోతే అందరు అడుసులోనే పడుతారు, ఆ అడుసేఅందరికి అగమ్యం, అది తప్పించుకోలేరు. అడుసులో వున్నారు, అవలకి పొయ్యేమార్గము ఆడుక్కోవలె, అనుగ్రహం రావలె, అను సరణకలగవలె, ఆశలేని గురువు కావలె.

ఆశగల గురువు అడుసులోనే వేసును. ఆయనఆశ దీరవద్దా, శిష్యుడు ఆశకొద్ది అడుసుకే అపేక్షించును. యివ్వకుంటే కోపము, యిచ్చి కడతేరడు, యివ్వకపోతే కడతేరడు.

ఆశలేని గురువు అగుపడడు, ఆయనకు అహంకారము లేదు, అభిమాని కాడు, అది తెలిసేది కఠినము, ఆయనయొద్ద చేరవలె, ఆయనవలెనే వుండ వలె, ఆయనభావము తెలియవలె, అడగగానే చెప్పడు, చెప్పకపోయినాడని రాకూడదు, ఆయన భావానకు శిష్యుడుపోవలె, శిష్యుడుతరువాత పోవునేమో గాని గురువు యితనితో పాటుపడవలె, యెందుకంటే చదువుకునే వానితో కూడా ఆచార్యులు ఓనమాలు వ్రాయవలె, వాని ప్రయాసమంతయు వీరికే, అందుకే అడగగానే చెప్పడు. అతికితే చెప్పుతాడు. అతికించుకోడు, అంటు కోవలె, తాకడముకాదు, ఆమాటా యీమాటాకాదు.

ఆప్రకారం వున్నదానికి చెప్పరాదు, రెండోది మరివొకటికాదు, ఒకటి వుంటెనే రెండోది, వొకటి లేకపోతే రెండోది యెక్కడవున్నది, ఓ వుంటే నా వున్నది, ఓ అంటేయేమి, నా అంటేయేమి, ఓయెక్కడవున్నది, యేమయి పోతూవున్నది. యెవరు యెరుగరు, యెందుకు యెరుగరు, లంజతనం వంటిది, లంజ రంకు యెరుగునా? రంకు యెవరితోనైనా చెప్పునా, యెందుకు చెప్పడో, వొకటి వుంటేనే వెయ్యి రెండువేలు, లక్షలు, కోట్లు వున్నవి, విత్తు

Dr K Dayanandaswamy eBooks



వుంటే చెట్టు వున్నది, కొమ్మలు వున్నవి, పండ్లువున్నవి, పండ్లుకొయ్యబోయి విరగపడ్డాడు, మృతిబొందినాడు, యేమి వున్నది ? తానువుంటేగదా.

## 1. దృష్టాంతము

తానేలేడు, మనిషివుంటే పాప వున్నది, మనిషిలేకపోవలె, విత్తువుంటే చెట్టువున్నది, విత్తులేకపోవలె, చీకటి వుంటే వెన్నెలవున్నది, చీకటిపోవలె, సుఖమువుంటే దేహమువున్నది, సుఖములేక పోవలె, జ్ఞానంవుంటే అజ్ఞానం వున్నది, జ్ఞానంలేకపోవలె, జీవుడువుంటే బ్రహ్మవున్నాడు, జీవుడు లేక పోవలె, నరకమువుంటే స్వర్గము వున్నది, నరకములేక పోవలె, స్త్రీ వుంటే పురుషుడు వున్నాడు, స్త్రీ లేకపోవలె, చిత్తంవుంటే చలనం వున్నది, చిత్తము లేకపోవలె, తాను వుంటే అభిమానం వున్నది. తాను లేకపోవలె, తాను యెక్కడవున్నాడు, యెప్పుడు లేక పోతున్నాడు, తెలియదు.

సుషుప్తిలో తాను వున్నాడా ? లేదుగదా కాకుంటే మూర్ఛలో తాను వున్నాడా ? లేదుగదా కాకుంటే మరుపులోను తాను వున్నాడా ? లేదుగదా కాకుంటే సమాధిలోను తాను వున్నాడా ? లేదుగదా. కాకుంటే మరణము లోను తాను వున్నాడా ? లేదుగదా కాకుంటే గురూపదేశానంతరం తాను వున్నాడా ? లేదుగదా కాకుంటే కలలో వున్నాడని తెలియని వానికి వున్నాడు, లేకుంటే జాగ్రతలో వున్నాడు అని తెలియని వారికి వున్నాడు. తెలిస్తే అప్పటప్పటికి కలవలె వున్నాడు, అదైననుగురువుచేత కల దీరితే తెలుసును, కలలో వారే గురుశిష్యులు.

## 2. గురు శిష్యులు

అంటే కల నిజమౌనా, అంటే కలనిజ మగునా ? అంటే కలకు మూలముకలదా, అంటే కలకు మూలం కలదా, వింటే కలవలెనే నమ్మ వలెనా వింటే కలవలెనే నమ్మవలెనా, వింటే కలలో దేహంవలెనేనా, వింటే కలలో దేహం వలెనా, వింటేకలవిడవ కూడదా వింటే కల విడవకూడదా, వింటేకల విడిస్తే కుదరదా వింటే కల విడిస్తే కుదరదా? వింటే కల గంటే దృష్టాంతము, లేదు,వింటే కలకంటే దృష్టాంతములేదు.

Dr K Dayanandaswamy eBooks



అహంకారమువున్నదని చెప్పరాదు, గురువు లేకుంటే వున్నది, గురువునకు లేదు. కాలినబట్ట మడతలు మడతలుగా కనుపడుతూవున్నట్టు, యేనుగ మ్రింగిన వెలగపండు కనుపడుతూ వున్నట్టు, మాడిన గింజలు కనువడుతూ వున్నట్టు, వుంటేనేమి, చల్లారిన బూడిదె కచ్చిక కనుపడుతూ వున్నట్టు వుంటేనేమి, అహంకారము లేనిగురువు కనుపడుతూ వుండును, వుంటేనేమి.

నేతిబీరకాయ అంటే నెయ్యికారునా ? కారదే, అంటేనేమి, బెల్లం కొండ అంటే బెల్లం వుండునా? వుండదే, అంటేనేమి, అప్పచ్చికొండ అంటే భక్ష్యములు వుండునా, లేవే, అంటేనేమి, అహంకారంగల వారలు, అందరు అహంకార స్వరూపులే, అని అంటారు, లంజ పతివ్రతను తనవంటిదే నని అంటుంది, అంటేనేమి, అంటే సరే, లేనివారికే కనవలె, లేనివారు వున్న వారినికూడా కనలేరు, వున్నవారు లేరు, వారిని కనలేరు, అహంకారము నిలిచేదికాదు, అహంకారానకు మూలం లేదు, కలవలెనే వచ్చినది, అహంకారానకు కులగోత్రాలు లేవు, అన్ని కులాలు అహంకారమే, అహంకారానికే శాస్త్రాలు కలిగినవి, అహంకారమే కవనాలు చెప్పినది, అహంకారానికే పెండ్లిండ్లు వడుగులు స్త్రీ స్వరూపాలు పురుషస్వరూపాలు. అహంకారానికే నియతాలు, అనియతాలు, అహంకారానికే స్నానాలు, సంధ్యలు, అహంకారానికే స్వర్గ నరకాలు, యమధర్మరాజు, యమదూతలు అహంకారమే, అహంకారానికే చిన్నా పెద్దలు, అన్నిజీవులు అహంకారమే, అహంకారము నిలిచేది కాదు, శాశ్వితము కాదు, యెప్పుడు వుండేది కాదు, సీటిబుగ్గవంటిది, సీటిబుగ్గ యెంతసేపు వుండును, నిముషములో పోవును, నిప్పుమీద పొగ వంటిది, పొగనిలుచునా, నిముషములో యెక్కడిది అక్కడనే పోవును, మేఘమువంటిది మేఘముయెంతసేపు నిలుచును, అంతసేపే అహంకారము, మెరుగుడు పువ్వు వంటిది, నిముషములో కనుపడి కనుపడక పోవును, తామరాకుమీది నీటిముత్యము వంటివి, ఆకు కదిలితె అంతలో పోవును, మంచువంటిది, మంచు యెంతసేపు నిలుచునో అంతసేపు, అహంకారము వురుము వంటిది, గబ గబా వురిమిపోవును, యెక్కడ పుట్టునో, యెక్కడ

Dr K Dayanandaswamy eBooks



పోవునో, మెరుపువంటిది, తళుక్కున మెరయును, అటువంటిదే అహంకారము, కలవంటిది, కలలో వస్తువులు యెంతసేపు నిలుచునో, అంతసేపే, మంటికుండవంటిది క్రిందపడి పక్కున వగిలిపోవును, అద్దంమీది పెసరగింజ వంటిది, యెంతసేపు నిలుచునో, రెప్పపాటువంటిది, యెంతసేపు మూతపడక నిలుచును, సంకల్ప వికల్పముల వంటిది, సంకల్పమైనా వికల్పమైనా యెంతసేపు, కనుకనే అహంకారము నిజమని నమ్మితే నిష్ఫలమే, బుడ్డనునమ్మి యేటబడ్డట్టే, మట్టిగుర్రమెక్కి నీళ్ళలో దిగినట్టే, వెంపలితోను యేనుగను కట్టినట్టే, మునుగకొమ్మ పట్టుక వ్రేలాడినట్టే, నీళ్ళలో వుప్పును దాచినట్టే. మిద్దెమీద, పరుగెత్తినట్లే, వడిగండ్లు దాచుకున్నట్టే, చెట్టు ఎక్కి చేతులు విడిచినట్టే, పాసిన అన్నము మూతపెట్టుకున్నట్టే, ముల్లుమీద అరిటాకు పడ్డట్టే నిత్యము కాదు.

గురూపదేశానంతరం అహంకారం వుండదు, సింహమును చూచిన యేనుగుచందము, గరుత్మంతుని చూచిన సర్పము చందము, మంటను ముట్టిన కర్పూరము చందము, చంద్రునిగన్న తామరపుష్పముల చందము, సూర్యునిగన్న నల్లకలువల చందము, దీపశిఖియందు దగులు కొన్న మిడుతల చందము, వానలేని పయిరులచందము పులినిగన్న మేకల చందము, గూరూపదేశానంతరం అహంకారం లేదు.

పరిపూర్ణము తెలియవలె, అందరికి, తెలియదు, అంతటా వున్నది, సూర్యోదయ మయియుండగాగుడ్డివాడుకానలేడు, క్రిందవుండి తామరపుష్పమును కప్పకానలేదు, అటువలెనే గురువు లేకుంటే అది యెవరు కానలేరు, గురువులేక సంసారసాగరమును దాటలేరు, ఓడలేక మహానదిని దాటలేనట్లు, ఓడ నడిపేవాడు గట్టి వాడు కావలె, అస్త్రావ్యస్తమయితే బాగానే వుంటుంది, నట్టేట పుట్టిముంచును, అందుకేమి సందేహం లేదు.

## 3. తాను లక్షణము

అంతా తానే, తానే ప్రకృతి, తానేమహత్తు, తానే అహంకారము, తానే ఆకాశము, తానేవాయువు, తానే అగ్ని, తానే జలము, తానే భూమి,

Dr K Dayanandaswamy eBooks



తానే ఓషధులు, తానే అన్నము, తానే జీవుడు, తానే జ్ఞాత, తానే మనస్సు తానే బుద్ధి, తానేచిత్తము, తానే అహంకారము తానే ప్రాణము, తానే అపానము, తానే వ్యానము, తానే ఉదానము, తానే సమానము, తానే శ్రోత్రము, తానే త్వక్కు, తానే చక్షువు, తానే జిహ్వ, తానే ఘ్రాణము, తానే శబ్దము,, తానే స్పర్శము, తానే రూపము తానే రసము, తానే గంధము, తానేవాక్కు, తానే పాణి, తానే పాదము, తానే పాయువు, తానే ఉవస్థ, తానే స్థూలము తానే సూక్ష్మము, తానే కారణము, తానే మహాకారణము, తానే కామము తానే క్రోధము, తానే లోభము, తానే మోహము, తానే మదము, తానే మత్సరము, తానే క్షుత్తు, తానేపిపాస, తానేశోకము, తానే మోహము, తానే జననము, తానే మరణము, తానే అన్నమయము, తానే ప్రాణమయము తానే మనోమయము, తానేవిజ్ఞానమయము, తానే ఆనందమయము, తానే హిరణ్మయము, అంతాతాను.

లేని తాను నిశ్చయము, లేనికల వున్నట్టు లేకపోవలె, గురువు వల్ల తాను లేకపోవలె తానులేకపోతే యేదిలేదు, తాను లేకపొయ్యేమార్గమే తెలియవలె, తాను యెప్పుడు లేకపోతే అప్పుడే యేదిలేదు.

నిదురే దృష్టాంతము, నిదురలో తానులేడు, అప్పుడుయేమి వున్నది, అటువలెనే యెప్పుడూ తాను లేకనే వుండవలె, యెప్పుడు తాను లేకపోతే అప్పుడు ప్రపంచము లేదు. యెప్పుడు తాను వుంటే అప్పుడే ప్రపంచము వున్నది, తానుగురువువల్ల లేకపోతాడు, యేమతములోనయినా తాను లేకుంటేనే ముక్తి, ముక్తి అనగా విడవబడడము, బంధము విడుచుట, తానే బంధము, తాను లేకుంటే యేబంధములేదు, జీవబ్రహ్మైక్యమనగా భ్రమ, యెందుకంటే తాను లేకుంటేనే ఐక్యము, తానువుంటే ఐక్యము లేదు, తాను వుంటే జీవత్వమే, జీవత్వము లేకుంటే గదా ఐక్యము, అందరి మార్గము ఒకటే.

అందురు లేనికథ కావించుతారు, మేము కావించము, మాకు రాచ కార్యములేదు, ఆశవుంటేకదా, ఆశలేకుంటే ఆ రాచకార్యాలు అరోచకము,

Dr K Dayanandaswamy eBooks



ఆనూయము, కట్టె కొట్టె తెచ్చె, అంతే మా రాచకార్యము, మేము రాచ కార్యాలు అంగీకరించము, మాకు శిష్యులు లేరు, యెవరైన మేము గురువు లమని అనుకున్నారా, మాకేమి, అతనితో పనియేమి అతనిని అడగడము, మాకు సముద్రము మోకాటి బంటు, మమ్ములను యెవరు అంటారు, భయ ములేదు, మాకు ఒకరి ప్రస్తాపము లేదు, ఒకరున్నారా, మేము వున్నామా.

కలలో మాటలకు కలతకువస్తారా. సాంగత్యము చేస్తారా. మాగణము విచారిస్తారా, మరియాదా తెచ్చుకుంటారా, కలగావిచారిస్తాము. విచారిస్తే యిప్పుడేలేదు. విచారించరా. యింకా కొన్నాళ్ళకులేదు. జొన్నగింజకాదు, ప్యాలపుగింజ మొదటి పేరుకాదు. రెండో పేరుకలలో ఒక శిష్యుడు. మా వద్దికి వచ్చెను. యెవరయ్యా మీరంటిమి. బ్రాహ్మణులమనె. యెందుకు వచ్చినారంటిమి. మీతో పని వుండి వచ్చినామనె. అంతటవారికి మాకుకలలో అనేక ముచ్చట్లు జరిగే, అవి చెప్పుచున్నాను.

మీరు తెలిశినవారు అని చెప్పిరి. మాకు భ్రమ పుట్టినది. సంసార మందు భ్రమలేదు, ధనమందు భ్రమలేదు, ధాన్యమందు భ్రమలేదు, తల్లి దండ్రులయందు భ్రమలేదు. నాకు నరకము లేకుండా స్వర్గమందున వుండేటట్టుగా అనుగ్రహముచేయవయ్యా. మీకు వందనము చేశేము. చెప్పి నట్టు వినేము అని మాతో భాషించె. అతనికి భ్రమతీర్చవలెననే వుద్దేశము న్నూ కలిగె,

యేమోయి శిష్యుడా ? నరకము స్వర్గము రెండు వున్నవని నీకు తోచుచున్నవా. ఒకటి వున్నదని తోచుచున్నదా. అని అడిగితిమి

శిష్యు- రెండు తోచుచున్నవనె.

గురు- యేలాగు తోచుచున్నవి ? యెవరైనా చెప్పినారా, నీకే తోచెనా అని అడిగితిమి.

శిష్యు- వారికివారు అనుకోగా వింటిమనె.

గురు- వారికివారు యేలాగున అనుకొనిరి. వారికి యేమి ఆధారము. అని అడిగితిమి

Dr K Dayanandaswamy eBooks



శిష్యు- శాస్త్రాధారమనె.

గురు- శాస్త్రములు యెవరు చెప్పినారు అని అడిగితిమి.

శిష్యు- తలావొకటి చెప్పినారనే

గురు- అందరు వొక తీరుగా చెప్పినారా, అనేక విధములుగా చెప్పినారా ?

అని అడిగితిమి, ఆశాస్త్రములు యిప్పుడు చెప్పినవా, వెనక చెప్పినవా అని అడిగితిమి.

శిష్యు - యిప్పుడు జెప్పినారు. వెనుకను చెప్పినారు అనె.

గురు - యిప్పుడు చెప్పినవారు యే ఆధారముచేత చెప్పినారని అడిగితిమి.

శిష్యు - వెనుకటివి జూచి ముందు జెప్పినారనె.

గురు - వెనుకవారు యేలాగున చెప్పినారు. అని అంటిమి.

శిష్యు - అందరు వొకరు జెప్పినవి జూచి వొకరు జెప్పినారు గాని యెవరు చూచి చెప్పినవారులేరు అనె.

గురు - అయితె యిప్పుడు యేమంటావు అని అడిగితిమి.

శిష్యు - ద్వైతమంటే యేమి అనే

గురు - ద్వైతమనగా రెండు. రెండు అంటే జీవుడు, దేవుడు.

శిష్యు - జీవుడు యెటువంటివాడు ? దేవుడు యెటువంటివాడు ?

గురు - జీవుడు అంటే అణువు. దేవుడుఅంటే విభువు

శిష్యు - జీవుడు యెక్కడవున్నాడు. దేవుడుయెక్కడవున్నాడు?

గురు - జీవుడు శరీరములో వున్నాడు, దేవుడు స్వర్గమందు వున్నాడు.

శిష్యు - దేవుడు అంటే విష్ణువా, శివుడా ?

గురు - విష్ణువు దేవుడే, శివుడు దేవుడే.

శిష్యు - యెవరు యేమి ఆనందమును యిస్తారు ?

గురు - యిద్దరు యిచ్చేది వొకటే ఆనందము.

శిష్యు - అయితే యిద్దరిని నమ్మవలెనా ?

గురు - శివుడయినా విష్ణువైనా వొక్కడే దేవుడని నమ్మవలె

Dr K Dayanandaswamy eBooks



ఆనూయము, కట్టె కొట్టె తెచ్చె, అంతే మా రాచకార్యము, మేము రాచ కార్యాలు అంగీకరించము, మాకు శిష్యులు లేరు, యెవరైన మేము గురువు ల మని అనుకున్నారా, మాకేమి, అతనితో పనియేమి అతనిని అడగడము, మాకు సముద్రము మోకాటి బంటు, మమ్ములను యెవరు అంటారు, భయ ములేదు, మాకు ఒకరి ప్రస్తాపము లేదు, ఒకరున్నారా, మేము వున్నామా.

కలలో మాటలకు కలతకువస్తారా. సాంగత్యము చేస్తారా. మాగణము విచారిస్తారా, మరియాదా తెచ్చుకుంటారా, కలగావిచారిస్తాము. విచారిస్తే యిప్పుడేలేదు. విచారించరా. యింకా కొన్నాళ్ళకులేదు. జొన్నగింజకాదు, ప్యాలపుగింజ మొదటి పేరుకాదు. రెండో పేరుకలలో ఒక శిష్యుడు. మా వద్దికి వచ్చెను. యెవరయ్యా మీరంటిమి. బ్రాహ్మణులమనె. యెందుకు వచ్చినారంటిమి. మీతో పని వుండి వచ్చినామనె. అంతట వారికి మాకుకలలో అనేక ముచ్చట్లు జరిగె, అవి చెప్పుచున్నాను.

మీరు తెలిశినవారు అని చెప్పిరి. మాకు భ్రమ పుట్టినది. సంసార మందు భ్రమలేదు, ధనమందు భ్రమలేదు, ధాన్యమందు భ్రమలేదు, తల్లి దండ్రులయందు భ్రమలేదు. నాకు నరకము లేకుండా స్వర్గమందున వుండేటట్టుగా అనుగ్రహముచేయవయ్యా. మీకు వందనము చేశేము. చెప్పి నట్టు వినేము అని మాతో భాషించె. అతనికి భ్రమతీర్చవలెననే వుద్దేశము న్నూ కలిగె,

యేమోయి శిష్యుడా ! నరకము స్వర్గము రెండు వున్నవని నీకు తోచుచున్నవా. ఒకటి వున్నదని తోచుచున్నదా. అని అడిగితిమి

శిష్య- రెండు తోచుచున్నవనె.

గురు- యేలాగు తోచుచున్నవి ? యెవరైనా చెప్పినారా, నీకే తోచెనా అని అడిగితిమి.

శిష్య- వారికివారు అనుకోగా వింటిమనె.

గురు- వారికివారు యేలాగున అనుకొనిరి. వారికి యేమి ఆధారము. అని అడిగితిమి

Dr K Dayanandaswamy eBooks



శిష్య- శాస్త్రాధారమనె.

గురు- శాస్త్రములు యెవరు చెప్పినారు అని అడిగితిమి.

శిష్య- తలావొకటి చెప్పినారనే

గురు- అందరు వొక తీరుగా చెప్పినారా, అనేక విధములుగా చెప్పినారా ?

అని అడిగితిమి, ఆశాస్త్రములు యిప్పుడు చెప్పినవా, వెనక చెప్పినవా అని అడిగితిమి.

శిష్య - యిప్పుడు జెప్పినారు. వెనుకను చెప్పినారు అనె.

గురు - యిప్పుడు చెప్పినవారు యే ఆధారముచేత చెప్పినారని అడిగితిమి.

శిష్య - వెనుకటివి జూచి ముందు జెప్పినారనె.

గురు - వెనుకవారు యేలాగున చెప్పినారు. అని అంటిమి.

శిష్య - అందరు వొకరు జెప్పినవి జూచి వొకరు జెప్పినారు గాని యెవరు చూచి చెప్పినవారులేరు అనె.

గురు - అయితె యిప్పుడు యేమంటావు అని అడిగితిమి.

శిష్య - ద్వైతమంటే యేమి అనే

గురు - ద్వైతమనగా రెండు. రెండు అంటే జీవుడు, దేవుడు.

శిష్య - జీవుడు యెటువంటివాడు ? దేవుడు యెటువంటివాడు ?

గురు - జీవుడు అంటే అణువు. దేవుడుఅంటే విభువు

శిష్య - జీవుడు యెక్కడవున్నాడు. దేవుడుయెక్కడవున్నాడు?

గురు - జీవుడు శరీరములో వున్నాడు, దేవుడు స్వర్గమందు వున్నాడు.

శిష్య - దేవుడు అంటే విష్ణువా, శివుడా ?

గురు - విష్ణువు దేవుడే, శివుడు దేవుడే.

శిష్య - యెవరు యేమి ఆనందమును యిస్తారు ?

గురు - యిద్దరు యిచ్చేది వొకటే ఆనందము.

శిష్య - అయితే యిద్దరిని నమ్మవలెనా ?

గురు - శివుడయినా విష్ణువైనా వొక్కడే దేవుడని నమ్మవలె

Dr K Dayanandaswamy eBooks



శిష్య - దృష్టాంతముతో చెప్పండి ?

గురు - సూర్యుడు జలఘటములో ప్రతిఫలించినట్లు.

శిష్య - జీవునికి జననమరణములు కలవా, లేవా ?

గురు - లేవు.

శిష్య - సుఖదుఃఖాలు అనుభవించేవారు యెవరు ?

గురు - సూక్ష్మదేహము.

శిష్య - యెన్ని దేహములు ?

గురు - మూడు

శిష్య - దేహములు ఏవేవి ?

గురు - స్థూలము, సూక్ష్మము, కారణము.

శిష్య - యే దేహము యెంత మట్టుకు వుండును?

గురు - ప్రారబ్ధక్షయపర్యంతం స్థూలదేహము వుండును. ముక్తి పర్యంతం సూక్ష్మదేహము వుండును.

శిష్య - జన్మానకు హేతువైనది యేమిటిదీ ?

గురు - సూక్ష్మదేహము.

శిష్య - స్థూలదేహము పోగానే సూక్ష్మదేహము యెక్కడికి పోవును ?

గురు - మరియొక దేహములో జొచ్చును, గర్భనరకమును పొందును.

శిష్య - యీ సూక్ష్మదేహము యేలాగున లేకపోవును ?

గురు - జీవబ్రహ్మైక్యాను సంధానముకలిగినప్పుడు లేకపోవును.

శిష్య - జీవబ్రహ్మైక్యాను సంధానము ఎలాగు ?

గురు - యోగాభ్యాసము చేయవలెను.

శిష్య - యోగాభ్యాసమువలన జీవుడు పరమాత్మయగునా ?

గురు - అవును.

శిష్య - జీవుడు అయినప్పుడు యేమి అనుభవము? పరమాత్మఅయినప్పుడు యేమి అనుభవము ?

Dr K Dayanandaswamy eBooks



గురు - జీవునికి అనుభవములేదు. పరమాత్మకు అనుభవములేదు. సూక్ష్మ దేహమే సుఖదుఃఖములనుభవించేది.సూక్ష్మదేహభంగమే జీవన్ముక్తి.

శిష్య - యీ రెంటిలో మీమార్గము యేది ?

గురు - యీ రెండు మార్గములు గావు.

శిష్య - మరియేమార్గము ?

గురు- మాది భ్రాంతిలేని మార్గము. అనాయాసమార్గము. అడవి మార్గము కాదు. యిది అంతాస్వప్న విచారము. నిర్మలమైనది.

శిష్య- అది యేలాగు?

గురు- ద్వైతము కాదు. అద్వైతముగాదు. "పరిపూర్ణ భావము."

శిష్య- అది యెక్కడనున్నది ?

గురు- అంతటానున్నది.

శిష్య- యెటువలెనున్నది ?

గురు- యెటువలెనున్నదో అటువలెనే యున్నది.

శిష్య- జనన మరణమునకు పొయ్యేది యేమిటి ? యేదేహము ?

గురు- యీ దేహమే.

శిష్య- యీ దేహము యెంతమట్టుకు ఉండును.

గురు- ముక్తిపర్యంతము ఉండును.

శిష్య- ముక్తి లోపల దేహము పోలేదా ?

గురు- పోలేదు, నిదురబోయి లేచినట్లె. యీ దేహము లేకుంటే యేమిలేదు. "దేహములేని యుక్తి సాధించవలె."

శిష్య- ఏలాగున లేక పోవును.

గురు- గురువాక్యముచేత, దృఢాభ్యాసముచేత చిక్కులేని మార్గము తెలియవలెను.

శిష్య- అయ్యా మీ మార్గమే బాగా ఉన్నది. యిది మాకు చెప్పండి. నేను తెలుసుకుంటాను.

Dr K Dayanandaswamy eBooks



గురు- యిది యిప్పుడే చెప్పకూడదు. చెప్పితే నిస్సారము. అతకదు, పాట్లన్ని పడవలె.

శిష్య- ఆ పాట్లన్నీ మీతే పెట్టండి.

గురు- మాకేమి, మాకు తెలుసునా, మాకు తెలియదు. చిక్కులపెట్టము. దీర్ఘకాలము గురుసేవచేయవలె "గురుసేవ అనగా సాంగత్యమే."

శిష్య- గురుసేవ చేసెదము. మీ భావమే సాధించెదము. మిమ్మనే నమ్మి కష్టపడెదము.

గురు- కష్టానికే ఫలము.

శిష్య- యేమి కష్టము చేయవలె ?

గురు- శాంతముతో నుండి తెలుసుకోవలె. తెలిసే పర్యంతము ఉండవలెను. తెలిసేది మహాదుస్తరం, తెలిసేది నిత్యముకాదు, నిత్యము నిత్యమ య్యేవున్నది. నిత్యానకు నిలకడ కలదు. శబ్దముకాదు. స్పర్శకాదు. రూపముకాదు. రసముకాదు. గంధముగాదు. బ్రహ్మకాదు. విష్ణుకాదు. యేది కాదు.

శిష్య- యేదిగాకపోతే యెటువంటిది.

గురు- అంటే యెటువంటిదో వారికి వారే తెలియవలె. యెవరుచెప్పేరు. యెవరు చూపేరు. యెవరు పట్టుకోనేరు. నిదురబొయ్యేటప్పుడు యేమియు న్నదో అదే వున్నది. అదే అన్ని దిక్కులా యున్నది అదికదలదు, అది మెదలదు. అది పలకదు. అదిముట్టదు. అదిగిట్టదు. "ఒకదాన్ని పుట్టించదు," అన్నీ అందులోనే తోచినవి. అందులోనే పోతావి అందులోనే యున్నవి. అది యెందులోనూలేదు. అది వొకదానను చిక్కదు. దానిని యెవరు చెప్పే రు. యెవరు గురుసేవ చేస్తే వారికి తెలుసును గాని, యితరులకు యెవరికి తెలియదు. వాదభేదములకు రాదు. వాదము చేయరాదు. అది సులభము గానే తెలియును. తానే లేకపోతేసరి,

శిష్య- తాను లేకపోయ్యేది యేలాగు ?

గురు- యోగములయందున తానేవుంటాడు, మంత్రము లయందున తానే వుంటాడు, ధ్యానములయందున తానే వుంటాడు, అన్నిటా తానేవుంటాడు,

Dr K Dayanandaswamy eBooks



గురువు చెప్పితేగాని తాను లేకపోడు, గురువుకు నామాలు పెట్టేమట్టుకు చెప్పరాదు, సూచనచెయ్యంగానే కనుక్కునే శక్తివుంటే చెప్పవలె, లేకపోయెనా చెప్పేవారే తెలియనివారు; "ధనము యిచ్చి తెలుసుకుందామంటే తెలియనే తెలియదు, ధనము తీసుకొని చెప్పితేబాగానే వుండును; ఒకరిమాట ఒకరికి అతకనే అతకదు." మనస్సుకు తేటకావలె, మనస్సు లేకపోవలె, మనస్సు కరగవలె, చెప్పేగురువుకు మనస్సు యెంతమాత్రము లేనేలేదు. కలలో చెప్పినట్టు వుంటున్నది, అన్నీ కలలో ముచ్చట్లేను, కలకు మూలం లేదు. దానికి అదే పుట్టుచున్నది, దానికి అదే పోవుచున్నది, దానికి మరియాదలేదు, తానువుంటే కల, లేకపోతే కలలేదు, కలదోచిన శరీరం యేలాగో అలాగే. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు. యీ వృత్తబట్టబయలు యేమీలేదు.

ఇతి॥ శ్రీ శివరామదీక్షిత ప్రభావే, వేదాంతవిచారణే, అహంకార నిరసన పంచమ ప్రకరణం సంపూర్ణం.

# సకలమత నిరసన ప్రకరణము

శ్రీ నిజగురవేనమః॥ కలలో వైష్ణవుడు వచ్చినాడు, దేవుడుతిలకము గలవాడు, శంఖుచక్రములు గలవాడు, పీతాంబరము ధరించినవాడు, తులసిమాలికలు గలవాడు. బ్రహ్మసురేంద్రవందితుడు, వైకుంఠ నిలయుడు, లీలామానుష విగ్రహుడు, జగద్వ్యాపకుడైన విష్ణువు, అని యీలాగున పలికినాడు.

శైవమతస్థుడు వచ్చినాడు :- జటలు ధరించినవాడు, పులితోలుగప్పుకున్నవాడు, విభూతిచేత నలంకరింపబడిన దేహముగలవాడు, రుద్రాక్ష

Dr K Dayanandaswamy eBooks



మాలికధరించినవాడు, వేదవందితుడు, సృష్టిస్థితిలయములకు కర్త అయిన వాడు, జగత్సాక్షాకరుడైన శంకరుఁడు అని యీలాగున పలికినాడు.

శాక్తేయపరుడు వచ్చినాడు :- శిరస్సున పుష్పములు ధరించుకున్నటువంటిది, ముఖమందు రక్తమును తిలకముగా ధరియించినది, మహిషాసురమర్దని, పరాశక్తి, సృష్టికర్త, లోకమాత, యింతకంటే వేరే దైవము లేదు, అని పలికినాడు.

మహమ్మదీయుడు వచ్చినాడు :- దేవుడు వున్నాడు, అతనిపేరు అల్లా, అతనినే నమ్మవలయును, యితరము నమ్మకూడదు, మహమ్మదు మతోద్ధారకుడు, ఆదిపురుషుడు, ఖురాన్ అను వేదమును నమ్మవలె. కల్మా అనుమంత్రమును నమ్మి అయిదుపూటలు నమాజుచేయవలె. అబద్ధము, చౌర్యము, వ్యభిచరించుట, మత్తుపదార్థ స్వీకారము కూడదని అన్నాడు పీరు, పైగంబరు, వలీ, అనువారిని గౌరవించవలె అన్యోన్యభావము గలిగి వుండవలె అని అన్నాడు.

క్రైస్తవుడు వచ్చినాడు:- దేవుడు వున్నాడు, అతనినేనమ్మి ప్రార్థించవలె యేసుక్రీస్తు మతోద్ధారకుడు, బైబిల్ అను వేదమును నమ్మవలె, విగ్రహారాధన కూడదు, అన్యోన్యభావము గలిగివుండవలె అని అన్నాడు.

బౌద్ధుడు వచ్చినాడు:- దేవుడు వున్నాడేమో చూడలేదు. సర్వప్రపంచము స్వాభావికము, బుద్ధియే ప్రధానము, అహింసయేపరమధర్మము, పరోపకారబుద్ధిగలిగివుండవలె అన్యోన్యభావము గలిగివుండవలె అని అన్నాడు.

నైయాయికుడు వచ్చినాడు :- సృష్టి కర్త బ్రహ్మ, స్తితికి కర్త విష్ణువు, లయానకు కర్త శివుడు, ప్రపంచము త్రిమూర్త్యాత్మకమైయున్నది, యింతకంటె నితరములేదు, అని పలికినాడు.

మీమాంసకుడు వచ్చినాడు :- యాగాదుల కధిపతి దేవేంద్రుడు. దేవతలు, సూర్యుడు మొదలైన నవగ్రహములు ప్రపంచాని కధిపతులు, కర్మ జనులకు దైవస్వరూపమై యున్నదని పలికినాడు.

Dr K Dayanandaswamy eBooks



వేదాంతి వచ్చినాడు :- సమస్త భోగములు నిరర్థకములు, సకల ప్రపంచము నీటిబుగ్గలవలె నిత్యముగాదు, గనుక సన్యసించి దండ కమండలములు ధరించుకుని విరక్తిచేత నుండుట వుచితము, పరమాత్మ జ్ఞానానంద స్వరూపుడు, నిర్మలుడు, నిర్వికారుడు, నిత్యుడు, నిర్గుణుడు, నిశ్చలుడు, నిరాకారుడు, నిష్కాముడు, నిరీహ్యుడు, నిష్కళంకుడు, నిష్కంవనుడు, నిష్క్రియుడు, నిష్కల్మషుడు, నిష్కలుడు,నిష్కరుడు,అని పలికినాడు.

సాంఖ్యమతస్థుడు వచ్చినాడు :- శరీరము, చీము, నెత్తురు, యెముకలు, కండలు, ప్రేవులు, మలము, మూత్రము, పురుగులు, నరములు, మొదలయిన హేయశరీరము, దీనియందు, ఆశవదిలి మహత్తరమయిన పరమాత్మను నమ్మిప్రవర్తించవలెనని పలికినాడు.

పౌరాణికుడు వచ్చినాడు :- దుష్టనిగ్రహశిష్టసంరక్షకుడు, రాక్షసాంతకుడు, భోగిశయనుడు, సకల జగదధిపతి అయిన శ్రీమన్నారాయణ మూర్తి తప్ప వేరే యితరములేదు, అని పలికినాడు.

జ్యోతిష్కుడు వచ్చినాడు :- లోకమందు భూతభవిష్యద్వర్తమానముల గుర్తెరిగినవాడు, దూరదృష్టి గలవాడు, సూర్య చంద్రాది గ్రహములు గావున వారికంటె యితరము లేదు అని పలికినాడు.

వైద్యుడు వచ్చినాడు :- సమస్తరోగములు నివారించును, దేహదారుఢ్యము కలగజేసును, గనుకనే సర్వ వస్తుస్వరూపమైన, భూమి కంటె యితరమైనది లేదు, అని పలికినాడు.

వైయాకరణుడు వచ్చినాడు :- శేషావతారుడైన శ్రీమన్నారాయణ మూర్తి తప్ప వేరే దైవము లేదు అని పలికినాడు.

అలంకారికుడు వచ్చినాడు :- శృంగారరసము, హాస్యరము అద్భుత రసము, రౌద్రరసము, వీరరసము, యీ మొదలైన రసములతో, సమస్త జగత్తు కూడుకొని యున్నది గనుక, అలంకారమే దైవస్వరూపమని పలికినాడు.

Dr K Dayanandaswamy eBooks



## 1. నాస్తికునికి మీమాంసకునికి సంవాదము.

నాస్తికుడు :- దైవము కలడని, జన్మాంతర సంప్రాప్తమని యాగాదులవలన స్వర్గాది భోగములని పలుకుట విచారించగా, అప్రత్యక్షము, నిజముకాదని పలికినాడు, యజ్ఞమందు పశువును జంపుట హింస గనుగ హింసాకార్యములకు మోక్షము లేదని అన్నాడు.

మీమాంసకుడు :- యాగమందు పశువును జంపుటవలన, స్వర్గమునం దుండే దేవతలు, పరివారములు తృప్తినిపొంది, యాగము చేసినవారి కోరికెను యిస్తూ వున్నారు, అందువలన యజ్ఞమందు పశువును జంపుట హింసగాదు. అని అన్నాడు.

నాస్తికుడు :- స్వర్గమెక్కడ, దేవతలుయెక్కడ, కులమెక్కడ, జన్మాంతరము యెక్కడ, అన్నీ అబద్ధమని పలికినాడు.

మీమాంసకుడు :- వేదశాస్త్ర పురాణములయందు ప్రసిద్ధముగా చెప్పబడి యున్నది దానిని యేలానిందింపుచున్నావు.

నాస్తికుడు :- వేదశాస్త్రపురాణాదులు కల్పనలే కాని నిజము కాదని పలికినాడు.

మీమాంసకుడు :- జన్మాంతరము లబద్ధమయితే పురుషుడు, సుఖదుఃఖములు భాగ్యములు యేతీరున అనుభవింపుచున్నాడు ?

నాస్తికుడు :- కర్మ యెటువంటిది, యేలాగున దృష్టమగుచున్నది, జన్మాంతరములు వున్నట్టు ప్రమాణము లేదు, శరీరములు ప్రవాహములవలె వాటికవియే వచ్చుచున్నవి పోవుచున్నవి, సకలము భ్రమతప్ప యేమీలేదు.

మీమాంసకుడు :- వేదాంతముగా పలుకుచున్నాడు, బ్రహ్మసత్యము జగన్మిథ్య అని పలుకుచున్నాడు.

నాస్తికుడు :- పరమాత్మ యెటువంటిది జగత్తు యేలాగున అబద్ధము అని అడిగెను.

Dr K Dayanandaswamy eBooks



వేదాంతి :- పరమాత్మ క్రియాహీనము, అనాకారము, నిర్గుణము ఆనందస్వరూపము అవాఙ్మానసగోచరము.

నాస్తికుడు :- జగత్తు అబద్ధమాయెను, పరమాత్మవుండి నిరర్థకమే, లేక నిరర్థకమే ఆయెను, కాదా, ఆపరమాత్మ క్రియాహీనుడాయెను, అనాకారుడాయెను, నిర్గుణుడాయెను, అందువల్ల పరమాత్మ లేకనేపోయెను, ప్రపంచము అంతకుముందే లేకపోయెను, అందువల్ల యేమీ లేదుకదా, యిక ఆలోచన యెందుకు అని అడిగెను.

తార్కికుడు - పరమాత్మ స్వతంత్రుడు యేలాగంటే అలాగే కాగలడు గనుక పరమాత్మకలవాడే, ప్రపంచముగలదే, గనుక ఒకటి అబద్ధము కాదు.

నాస్తికుడు :- అవశాత్తు వర్షప్రదమయినట్టి ప్రళయ వాయువు గొట్టినట్టు దృశ్యము కనుపడును, స్వర్గములేదు జన్మములేదు, నరకములేదు, ధర్మములేదు అధర్మములేదు, కర్తలేదు, భర్తలేదు, హర్తలేదు, సమస్తము అబద్ధము, పాపపుణ్యములు లేవు, స్వదార పరదార దోషములున్నూ లేవు హింస అహింసలు లేవు గావున యధేచ్ఛముగా విహరించవలయు, అని, నాస్తికుడు పలికెను.

తార్కికుడు :- పాపపుణ్యములు లేకపోతే విధవమనుష్యులకు వివాహము చేయవచ్చునుగదా.

నాస్తికుడు:- చెట్టుకు గాలికొట్టి ఆకులు రాలితే, రాలిన ఆకుతిరిగి యిగురుపెట్టినదా.

తార్కికుడు :- శాస్త్రములు ప్రతిపాదిస్తూవున్నవి. అవి అబద్ధమన డానకు సూర్యచంద్రగ్రహణములు నిజమగుచుండగా అబద్ధమని చెప్పరాదు అనిఅన్నాడు.

నాస్తికుడు :- భగవంతు డనే పేరుతప్పు, ప్రత్యక్షము యేమీలేదు అనిఅన్నాడు.

Dr K Dayanandaswamy eBooks



తార్కికుడు :- భగవంతు డుండుటచేతనే జగత్తుకలిగినది, లేక పోతే జగత్తు యేలాగునకలిగెను. కారణములేని కార్యముగలదా అని తార్కికుడు అన్నాడు.

నాస్తికుడు :- ప్రపంచము యెన్నటికి యీలాగునే వున్నది, గానీ ఒకప్పుడు పుట్టనూలేదు గిట్టనూలేదు.

తార్కికుడు :- తండ్రిలేని కొమాళ్ళుగలుగుదురా, కుమ్మరవాడు లేని కుండలు యేర్పడునా, పొగవున్నప్పుడు అగ్నివుండదా, కనుక పరమాత్మగలడు.

గురు :- యీలాగే సకలమతాలవారు వూరికే వాదింపుచున్నారు, ఒకరిమాట ఒకరికిగిట్టదు, ఒకరుచెప్పితె ఒకరువినరు, ఒకరియుక్తికంటె వొకరియుక్తి అధికముగానే వున్నది, యుక్తులతో యేమి కారణము, యుక్తి లేని యుక్తిగలగవలె, సాదనలేని సంగతి తెలియవలె, మతాలకేమి యెవతి మతము వారిదే, యెవరిమాటవారిదే, యెవరికితోచినట్టు వారుచెప్పుతారు, యెందుకు యిన్ని అగచాట్లు, యెవరివల్లను యేమీ తెలియదు, గురువుకావలె, గురువు మంచివాడుకావలె, దేహము యేలాగంటిదో తెలియవలె, దేహము యెవరివల్ల కలిగెను, దేహానకు ఆధారంయేమి, దేహము వున్నదోలేదో, వుంటే యెన్నటికీ వున్నది, లేకుంటె మొదట లేనేలేదు, మధ్య లేకపోయినదన్న మాట కాదు, దేహము నిత్యమా, నిత్యమైతే నిత్యమే, నిత్యమని యెవ్వరు అనరు, ఒకదేహముమాత్రము వున్నదని అంటారు, ఆదేహము యేలాగున నిత్యమో, ఆదినిత్యమైతే యిదినిత్యముకాదు ? ఆమాట యెందుకు, మూలం యేమి, మూలం లేదని, చెప్పేవారుయెవరు, మూలంలేదంటే నమ్మినవారు యెవరు, యెవరునమ్మినారో వారినే నమ్మవలె, వారిమాటనే వినవలె, వారితో హితమే చెయ్యవలె, యివ్వనక్కరలేదు, పుచ్చుకో నక్కరలేదు, అన్నిటికీ గురువే ముఖ్యము.

ఆ గురువు పరమగురువే, ఆ గురువు మహాశక్తిమంతుడు, అతను కలలో అందరికి స్వరూపముచేతను వచ్చి అగుపరుస్తాడు, జాగ్రత్తలో

Dr K Dayanandaswamy eBooks



నలుగురివలెనే మనుష్యరూపమయి వున్నాడు, తరువాత పరిపూర్ణమైవున్నాడు, పరిపూర్ణము తలచినచోటనే వున్నది, తలవనిచోట కూడ ఉన్నది, తలచేది యిదే, తలవనిది యిదే, దీనికే చేటు, యిది నిలచితే అన్నికొనసాగును, గురూపదేశము పరిపూర్ణమే, పరిపూర్ణమే తాను కావలె, తాను కాకుంటే యేలాగు, తానువుండి తాను పరిపూర్ణము కావలెనంటే కాబోదు, తాను లేక పోవలె. తాను వుండంగా తాను లేకపోదు, గురూపదేశమువల్ల తనువుతాను కూడా లేకపోవలెను.

కొంతమంది తనువులేదు తాను వున్నాడని ఉపదేశము చేస్తారు, అది చాలదు, అనుభవముకాదు, తాను లేకపోవలె, తానే తనకు బంధం, తా ననే బంధం తొలగవలె, తాననేముణక తా లేకపొయ్యేవాడైనా తా నుంటాననే తెలుస్తాడు, ప్రవాహేముమీద పరున్నట్టే, దాచుకున్నట్టే, తాననేవాడుదేవుడట, యెవరైతేనేమి, తాను దేవుడయితేనేమి జీవుడయితేనేమి, మనిషిఅయితేనేమి, కుక్క అయితేనేమి ? ఏలాగున అనుకుంటే నేమి కష్టసుఖాలు దప్పునా ? దేవుడైతే, లేదంటే శ్రీరాములు దేవుడు కాడాబాధలు దప్పెనా, కృష్ణస్వామి దేవుడుకాడా, యెరుకలవాని చేత చావలేదా, యెవరైతేనేమి, యేలాగున అయితేనేమి, అనేక జన్మాదులు గలవు. ఆజన్మాలు లేకపోవలె, దేనికి జన్మాలు అంటే దేహానికే జన్మము, చస్తే దేహము పోలేదా అని అందురేమో, పైధోవతి పోతే శరీరము పోయినదా ? కుబుసము వూడితే పాము చచ్చినదా? విత్తువుంటే చెట్టుకానేరదా ? చెట్టు వుంటే విత్తుకానేరదా ? చెట్టుపోతే విత్తు పోదు. విత్తుపోతే చెట్టుపోవును, విత్తుకు చెట్టుకు భేదమా, రెండు ఒకటేను, యీ శరీరము యేలాగంటి దనగా, అరటి చెట్టు వంటిది, అరటి చెట్టుకు అన్నీ పొరలే, వకపొరపోతె అన్ని పొరలు పోవును, ఆ పొరపోయినట్టే ఉంటుంది. తిరిగి ఆ పొరకమ్ముకుంటుంది, యెన్నిపొరలుపోతేనేమి, యేపొర పోయినా ఆపొర తిరిగి ఉండనే ఉన్నది. దానికి అనేక పిలకలు పుట్టుతావి. ఆ పిలకలన్ని వనమైనది, ఆ వనములో మొదట చెట్టు యేదో తరువాతది యేదో, యేలాగు కనపడుతుంది, అన్ని మొదటిచెట్లే, అన్ని చివరి చెట్లే అందుకు ఒక దృష్టాంతము.

Dr K Dayanandaswamy eBooks



ఒక వనమందున వకటి అరటి చెట్టు, దానికి కొమ్మలనేకాలు, అనేక సంవత్సరములనుంచి ఉన్నది, అనేకసార్లు చెట్టు పొరలన్ని విడిచిపోయెను, గుట్టలు గుట్టలు యేర్పడెను, యెన్నిపొరలువిడిపోయిన, యెన్ని గుట్టలు పడిన చెట్టు ఆలాగే ఉన్నది, చెట్టు విస్తరించి దొడ్డెల్లా చేవుకొనెను, చెట్టు ఆకులుకొట్టిరి, నడిమికి కొట్టిరి, కొట్టిన కొన్ని రోజులకు యథాప్రకారము గానే వుంటే, నేల త్రవ్వి బొత్తిగా తీసివేసిరి, అలాగే శరీరము వకటేకాని రెండులేవు, మూడులేవు, అచలము వకటి, శరీరము వకటి, రెండు. శరీరం వున్నంత సేపు అచలము లేదు, శరీరము లేకపోతే అచలమే, అది చెప్ప వలెనా తెలిసేవున్నది, యేలాగంటే, వక శరీరానకు అనేక తొడుపులు ఊడిపోవుటే మరణమని అంటారు, అది మరణముకాదు, కూకుడు వేళ్ళతో పోవలె, శరీరము నిత్యమని నమ్ముతారు మాటలు మాత్రము అనిత్యములని చెప్పుతారు, ఆ వరుసను, అహమునుయేల నమ్మవలె.

అదియేమి, బంగారమా, వెండియా, యినుమా, యిత్తడా, సీసమా ? బంగారమైతె దాచుకోనయినా వచ్చును, వెండి అయితే సొమ్ములు అయిన చేయించుకోవచ్చును. యిది యేది కాదు. అది చచ్చేది, నీటిబుగ్గవంటిది, నీటి బుగ్గను దాచుకుంటే, పడగండ్ల వంటిది, వడగండ్లవంటి శరీరము వట్టిదను కోరాదా, వట్టిదని గట్టిచేస్తే ఒక జన్మమయినలేదు, లేకపోతే జన్మములు ఉన్నవి, నిదురబోయి తిరిగి లేచినట్లు, మూర్ఛబోయి, ఆ మూర్ఛ తెలుసు కొన్నట్లు, యెందుకు యింతభ్రమ పడుతారు యీ దేహము రక్తశుక్లములు గావా ? రక్తశుక్లములచూచి మురియవలెనా, బురదగుంటలో యీదులాడ వలెనా, సముద్రములో బడి చావవలెనా, యింత వెర్రి యెందుకు ?

దేహము పోతే విముక్తిలేదు, అంకురమును పోగొట్టవలెను, అంకు రము నేటిదికాదు, అది యేలాగున వచ్చినదో తెలియదు, అది యేలాగున పోవుచున్నదంటే, ఆవరణము లేని గురువు కావలె, ఆవరణము లేని గురు వైతే పోతుంది, ఆవరణము లేని గురువును కనుక్కొనేదే దుర్లభము, అతను దొరికితే భ్రమ పోతున్నది, లేకపోతే, పొట్టుదంచుకున్నట్లు వుంటున్నది,

Dr K Dayanandaswamy eBooks



ఆకాశముగుద్దినట్లు వుంటున్నది, నీళ్ళమూట కట్టుకున్నట్టు వుంటున్నది, నలుపుకాదు, తెలుపుకాదు, యెరుపుకాదు, పసుపువర్ణముకాదు.

మామతము అద్వైతమతముకాదు, ద్వైతముకాదు, విశిష్టా ద్వైతము కాదు, చలముకాదు, అచలముకాదు, యేదీకాదు, సులభసూక్ష్మము, యిది తెలిస్తే వారులేరు, బ్రహ్మకాదు, విష్ణుకాదు, శివుడుకాదు, యెవరూగాదు, యిది వకరికి చెప్పరాదు, దీనికర్తలువేరై యున్నారు, వారు యెవరంటే చెప్పేము.

"చెప్పినామని చింతచేయబోకుము, దీర్ఘ కాలముశాంతుడై, తామసము లేక, గురుసేవ చేసేవారు, గురువును తల్లి, దండ్రి, దైవము, చుట్టము, పక్కముగా నమ్మేవారు, గురువుయొక్క రుణము తీర్చుకొనేవారు. గురువు మీదనే యెల్లప్పుడు దృష్టిగలవారు, గురువు చెప్పినసంగతి మరువకుండా వుండేవారు, గురువును యెవరైన దూషణచేస్తే వినిసహించనివారు, గురు వాక్యముల యందు తన ప్రాణమునువినియోగపరచువారు, గురువు నామ మును మంత్రముగా యెల్లప్పుడు దలచువారు, గురువును నరునిగా భావించక దైవముగా దలచువారు పంద్రెండు సంవత్సరములు యెడతెగకగురుసేవ చేయువారు, గురువుకు ఒకానొక సమయమందు, తామసముగలిగెనా ఓర్చు కొనువారు, గురు భార్యను తల్లిగా భావించువారు, గురువు కనుపడ్డచోట యెంతమంది వున్ననూ సందేహవడక నమస్కరించువారు, గురూపదేశాన కర్తలు, మేము ఆలాగున చేసినాము, మాకు అందువల్లనే భ్రాంతిరహిత మైనది."

"మేము ముందు పుట్టుతామనే చింతలేదు, చస్తామనేచింతలేదు, వున్నా మనే దృష్టిలేదు, కన్నామతే ఆశలేదు, చేసుకున్నామనే దాక్షిణ్యములేదు, లేకపోయెననే విచారములేదు, మాభావము తెలిసేవారు మావలెనే వుండవలె అంతధైర్యము కలగవలె, చస్తామని యేడిచేవారికి మేము చెప్పము, యేమైనా యిస్తామనేవారికి మేముచెప్పము, గుర్రాలుయిచ్చినా చెప్పము, యెనుగులు యిచ్చినా చెప్పము, ధనము యిచ్చినా చెప్పము, ధాన్యము యిచ్చినా చెప్పము

Dr K Dayanandaswamy eBooks



సేవకావృత్తిచేయించుకోవలెననే ఆశలేదు, చెప్పుకోమని బుజ్జగించము చెప్పుకోకపోయినా రని కోపగించము, మా కేమికావలశినది, తెలిసేమట్టుకు వుండేది, చెప్పినమాటలు వినేది తోచిన మాటలు ఆడిగేది, యింటిమీద ఆశ వుంటే యింటివద్దనే వుండేది, దీనిమీద ఆశవుంటే దీనివద్దనే వుండేది, తెలుసుకొనే సామర్థ్యం కలిగితే మరుగు పెట్టము, మేము పెట్టవలెనా, తెలియ లేకపోతే ఆదేమరుగై వున్నది, తెలివికలిగితే బట్టబయలు అయ్యే వున్నది, ఆబట్టబయలుకు యెరుకమరుపులు గలవా, యెన్నడూలేవు, మాకేమిభయము, యెంతవాడైతేనేమి?"

బ్రహ్మగాని, విష్ణువుగాని, శివుడుగాని, మాకుయెవరు లక్ష్యములేదు, మేముమేము అనడము మాకు స్వభావమే, అయిన యెరుకవుండి మేము అనడములేదు, యేలాగంటే, కలవరించినట్లు, నిదురలో యెవరితోనో యేమో ముచ్చట్లు కలవరించినట్లు, యింతేను, యెరుకచేత మేమే బ్రహ్మనని వకరి వలె మేము అనలేదు, నేనేశివుడను, అని అనలేదు, నేనేవిష్ణునని అనలేదు, నేనేశక్తినని అనలేదు, నేనేబ్రాహ్మణుడను అని అనలేదు, నేనే రాజును అని అనలేదు, నేను వైశ్యుడనని అనలేదు, నేను శూద్రుడను అని అనలేదు, నేను చండాలుడను అని అనలేదు, నేను తురకను అని అనలేదు; మాకు లేనేలేదు, కలలో కలవరిస్తూ వున్నాము, మాకు యీ దేహము వుండేమట్టుకు కలవ రింతలే, మా కలవరింత తీర్చు కున్నాము, తీర్చుకొన్నను కొంచెము వున్నది, తలప్రాణము తోకను వున్నట్లు, తలగొట్టిన మనిషి నడిచినట్లు, కల్లుద్రావినమనిషి చరించినట్లు, నిదురలో అటుయిటు పొర్లినట్లు, నేను కలలో వున్నాను, విచారిస్తే లేను, విచారించకుంటే వున్నాను, నామాట యెవరితో చెప్పను, నేను మహా కఠినుడను, నిర్భాగమాటము. వకరి సంగతి నాకేమి కావలె, యీవేళ కావలశివుంటే. రేపో, యెవరితో మాట్లాడను, యెవరితో పలుకాడను. యెవరితో విచారించను. యెవరితో యెందుకు, యెందరువున్నా యిప్పుడేరి. బెల్లంవుంటే యీగలు ముసురుతావి. లేకపోతే యేమి ముసురు తావి. యీ భయములు యెవరికి. నాకులేవు.

Dr K Dayanandaswamy eBooks



శంకరాచార్యులకు లేవు, స్వామి జియ్యర్లకులేవు. నమ్మాళ్వారి గారికి లేవు. బసవన్నగారికి లేవు, అహంకారము యెంత మాత్రము లేదు. మేము అభిమానాలు వుంచుకోము. మంచివిద్య యెక్కడ వున్నా సాధించినాము. అందుకే మమ్మును, అందరు నిందించినారు. అందుకూ, ఒప్పుకున్నాము. మేము చండాలులముకాము. "అహంవృత్తి యెవకివున్నదో వారుచండాలులు" మేలాగైతె మాకేమి, మేముయేలాగున్నను మేమే పోతిమి. మాతోకూడ వచ్చేవారు యెవరు, మాతో కూడా వుండేవారు యెవరు. మా సంగతి తెలుసుకునేవారెవరు, తెల్సుకునేవారికి చెప్పుతాము, తెలియనివారికి యేల చెప్పవలె, యేల బలవంతము చెయ్యవలెను.

మే మేమైనా భుజాలు కాల్చవచ్చినామా, కుయ్యో మొర్రో యనగా లింగాలు కట్టవచ్చినామా, కన్నులు ముక్కులు చెవులు మూయవచ్చినామా, నెత్తిమీద చేతులు బెట్టి బాసలుచేయ వచ్చినామా, ముసుకువేసి చేతులు కొరకవచ్చినామా, కానికార్యములు చేయవచ్చినామా, పదిమందిని గూర్చుకొని మదుమాంసములు అపరాత్రివేళ అనుభవించ వచ్చినామా, మాకు యెందుకయ్యా, మాకుయెవరు యేమిచెప్పినారో వారిమాట మాకు నమ్మకమయినది, మాకుసూటిగా వున్నది, మాకు జన్మరహితమయినది, భ్రమ నివారించినది, యికమేము ఆశపడము, ఆకలిలేనివారికి అన్నముపెట్టితే యేలాగో, అలాగు. ఆకలి కాక అన్నముతింటే అజీర్ణముచేసి తలనొప్పి పుట్టి వాకర్లుబెట్టి ప్రాణముమీదికి వచ్చును. కాగా, మాకు ఆశలేదు, వకరి మాటలు చెవులుదూరవు, వకటిచూడ బుద్ధిపుట్టదు, వకరి మాటపలుకులలో నుండము, వకరికి బద్ధులము కాము, వకరినిమేము బద్దులము చేసుకోము, మాకుయెందుకు ?

యీ బోధ మార్గం మంచి మార్గమే, మా మార్గము మేము మొదట అవలంబించి యిప్పుడు విడిచినాము. గురువును మరచినాము, దైవమును మరచినాము, తల్లిని మరచినాము. తండ్రిని మరచినాము. ప్రపంచమే మరచినాము. దేహమే మరచినాము. యిక మాగతి నిర్గతి. మా జీవనం నిర్జీవ

Dr K Dayanandaswamy eBooks



నం. మా బ్రతుకు. అతుకు బ్రతుకుమా సాటి యెవరూ లేరు, మేము మేము అనిపొంగము మేము యేమి చూచుకొని అందుకు.

ధనము మాకు నిల్వదు. ధాన్యమూ నిల్వదు. మేమే నిల్వము. మేము మేమేగాని వకటిలేదు. అహంకారము శరీరములు యెక్కడెక్కడను వున్నవో అక్కడనల్లా భ్రమలు వున్నవి. అంతటా అన్నీ అహంకారములై వున్నవి.

ఒక అహంకారము రాజు. ఒక అహంకారము బంటు. యీ అహంకారాలు అనేక రూపాలు. అనేక నామాలు. అనేక విచిత్రాలు. అనేక సామ్రాజ్యాలు. అనేక యుక్తులు. అనేక నరకాలు. అందరూ అహంకార స్వరూపాలు. అ యహంకారమును విడిచితే చాలును అది విడుచుట యేలాగంటే.

"మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని తెలుసుకోవలె, యిది తెలిసితే చాలును. యిది షోడశాక్షరి, ఈ షోడశాక్షరి కృష్ణస్వామికే యెరుక, రుక్మిణీదేవికే యెరుక, బసవన్నగారికి యెరుకే, సాందీపులవారికి యెరుకే, శంకరాచార్యుల వారికి యెరుకే, శ్రీధరస్వామివారికి యెరుకే, నమ్మాళ్వారికి యెరుకే."

యీ యెరుక సత్యముకాదు, యెరుక సత్యమని నమ్మరాదు, యెరుక సత్యమని నమ్మేవారు అందరు, యెరుకేలేనిదే.

సుషుప్తిలో యెరుక వున్నగా, మూర్ఛలో యెరుక వున్నదా, మరుపులో యెరుక వున్నదా, మరణములో యెరుకవున్నదా, లేదు. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు, యిదే మొదటి ఉపదేశం చేయవలసినది.

"శిష్యుని పద్మాసనం వేసుకొనియెదుట కూర్చోమనేది, శరీరములోనే సమస్తలోకములు వున్నవని అనుకోమనేది, జీవుడు పరమాత్మ సూక్ష్మ దేహము, యీ దేహమే నేను అనుకోమనేది, యీ దేహమే సమస్తలోకములు సమస్త దేవతలుగా ననుకోమనేది, యీదేహము సత్యమూ, అసత్యమూ అని అడగవలసినది యిది అసత్యమేనని పలుకునుయి ,కను సత్యమేమిటిది అని

Dr K Dayanandaswamy eBooks



అడగవలశినది. యేమిలేదని శిష్యుడు చెప్పుచుండును, యేమీలేకుంటే సత్యమును రూపింపుమని అడిగేది. యేమీ తోచక వూరక మాట్లాడుకుండా వుండును. యేమీ లేదు అన్నమాటే సత్యమా అని అడగవలశినది, అవును యేమీలేదన్నమాటే సత్యమేనని పలికెనా గట్టివాడే, తెలియక తన్నుకులాడెనా అననికి సామ్యములు చెప్పవలెను."

## 2. మహిషాకృతి

ఒక గురువు వద్దకు ముక్తినిగోరి చలను డనే శిష్యుడు వచ్చెను, అతను పన్నెండ్రెండు సంవత్సరములు శుశ్రూష చేసెను, అతనియందు గురువుకు అనుగ్రహము వచ్చి ఆతనికి వుపదేశము చేసెను, చేస్తే తెలియకపోయెను, అందుకు గురువు చాలా వ్యసనపడి శిష్యుని బిలిచి నీవు మహిషాకృతిపై తిరుగుమని చెప్పెను, అందుకు అతను సమ్మతించె, తానే ఒక మహిషముగా భావించుకొని గొప్ప కొమ్ములు గలిగినట్టు యేర్పరుచుకొని తల వూరికే విసురుకుంటూ తిరుగసాగెను, అందుకు గురువు చూచి తల విసురుకుంటూ తిరుగుతా వేమని అడిగెను, కొమ్ములుపొడవు అగుటచేత తిరుగుతాననెను, ఆ కొమ్ములు నరికివేసి తిరుగుమనెను, ఆలాగే చేసెను, తర్వాతను కొన్నాళ్ళకు రెండుకాళ్ళు నరికివేయమనెను, ఆలాగే చేసుకుంటూ నడిచెను, తర్వాత కొన్ని దినములకు రెండుకాళ్ళు కూడా నరికివెయ్యమనెను, ఆలాగే చేసెను, యెక్కడికి కదలకుండా పడివుండెను, కొన్నాళ్ళకు రెండు తుండెములు యెక్కడనైనా కాల్చివెయ్యమనెను, ఆలాగే చేసెను, అందువల్ల నిర్మలమై యుండెను. గనుక నిజగురువు దొరికిన యెడల శిష్యుడు యోగ్యుడైతే అతని మనస్సు యేలాగైనా కుదిర్చి నిర్మలము చేసును, గనుక యోగ్యమైన గురువును విచారించుకోవలెను.

## 3. వృక్షాకృతి

ఒక గురువు వద్దికి వక శిష్యుడు ప్రవేశించెను. అనేక కాలము శుశ్రూష చేసెను ; అంతట ఆ గురువుకు అనుగ్రహము వచ్చి ఉపదేశించెను. అది మనస్సుకు పట్టకపోయెను. అందుకు గురువు చాలా వ్యసనముతో

Dr K Dayanandaswamy eBooks



యేలాగు నైనా మనస్సు నిర్మలం చేయవలె నని తలంచి వక వృక్షమును చూపించెను. ఆ వృక్షమునకు వి త్తనము లేదనుకో మనెను. తరువాత కొమ్మలు లేవనుకో మనెను. ఆ వృక్షము సంపూర్ణమై యున్న దనుకో మనెను. అంతట ఆ వృక్షముకూడా లేదనుకొమ్మని యలాగున వున్నదని అడిగెను. స్వామీ యేమీ లేదని చెప్పెను, ఆలాగే యీ వృత్త బట్టబయలు యేమీ లే దనెను. అందుకు,

శిష్య :- వృక్షమనగా యేమి ? వృక్షము సంపూర్ణ మనగా యేమి? కొమ్మలనగా యేమి ? అది లేకపోవడ మనగా యేమి ? అని అడిగెను అందుకు,

గురు :- వృక్ష మనగా ప్రపంచము. సకల జీవులు ఆకులు పుష్పములు పిందెలు, కాయలు ఆలాటి జగద్వృక్షము, అంతటా సంపూర్ణమై వున్నది. ఆది వి త్తన మనగా ప్రకృతి. ఆ ప్రకృతి లేకుంటే ప్రపంచము లేదు, ప్రపంచము లేకుంటే జీవులు లేరు. జీవులు లేకుంటే యేమీ లేదని చెప్పెను.

శిష్య :- నిత్య మనగా యెటువంటిది చెప్పవయ్యా ! అని అడిగెను.

గురు :- ఓ పిచ్చివాడా ! అనిత్యమని వుంటేనే నిత్యమనితోచేది. అనిత్యము లేకపోతే నిత్యమని తోచేది యెవరికి ? వెన్నెల వుంటేనే చీకటి వున్నది గాని లేకుంటే యెక్కడిది ? అబద్ధము వుంటేనే నిజము కావలెగాని లేకపోతే నిజ మెందుకు, మంచి వుంటే శత్రు వున్నది, గొడ్రాలు వుంటే బిడ్డతల్లి వున్నది, ముండ వుంటే ముత్తైదు వున్నది. లంజ వుంటే పతివ్రత వున్నది, పాపముంటే పుణ్యమున్నది, ధర్మముంటే అధర్మమున్నది, సుఖము వుంటే దుఃఖమున్నది, జ్ఞానమువుంటే అజ్ఞానము వున్నది, సుకృతము వుంటే దుష్కృతము వున్నది, దేవుడు వుంటే జీవుడు వున్నాడు, రూపము వుంటే నామము వున్నది, క్షరము వుంటే అక్షరమున్నది, ప్రకృతి వుంటే పురుషుడు వున్నాడు, ఆవు వుంటే దూడ వున్నది, తల్లి వుంటే బిడ్డ వున్నది, కార్యము వుంటె కారణము వున్నది.

Dr K Dayanandaswamy eBooks



వకటివుంటే రెండువస్తావి. వకటనకుంటే రెండేలవస్తావి, వకమాట పుట్టితె రెండుమాటలు పుట్టుతావి. యిట్లా తెలుసుకోవలెగాని. వూరికె మాట్లాడితె యేలాగు, యెన్నిదినములు చెప్పినా యేమి లేకపోయెను ? నిత్య మేమి ? అనిత్యమేమి ? నీకు సత్యమని చెప్పినవారు యెవరు ? నిత్యము వుంటే అనిత్యము వున్నది. వకటివున్నది రెండులేవు అని అనుకోబోకు. రెండులేకపోతావి. యెటువంటివారికి తెలుస్తావి, వకటివుంటె రెండుఅనరా, వకమాటకుబోతే వకమాటరాదా. చెట్టువుంటే కొమ్మలుగావా. మానువుంటే పచ్చివున్నది. మానువుంటె పచ్చివున్నప్పుడు యిగురుపెట్టదా. వెంబ్రుకలు వుంటే కొప్పువుండదా ? యెన్నికొప్పులయినా పెట్టవచ్చును. మన్నువుంటె కుండలుగావా. బంగారువుంటే సొమ్ములుగావా. నూలువుంటే బట్టలుగావా చెఱకు వుంటే బెల్లముకాదా. నిత్యమువుంటే అనిత్యముగాదా, అనిత్యము వుంటే నిత్యమగుచున్నది. నిత్యముంటే అనిత్యమగుచున్నది నిత్యము వుంటే అనిత్యముంటుంది. ఆమాటలు తలవబోకుము.

నిత్యమన్నా నీవే. అనిత్యమన్నా నీవే. గుణమన్నా నీవే. అగుణ మన్నానీవే, యెరుకన్నానీవే, మరుపన్నానీవే, జీవుడన్నానీవే, దేవుడన్నా నీవే, క్షరమన్నానీవే, అక్షరమన్నానీవే, ప్రకృతిఅన్నానీవే, పురుషుడన్నా నీవే, లోకమన్నానీవే, అలోకమన్నానీవే, యింద్రుడన్నానీవే, చంద్రుడన్నా నీవే, కార్యమన్నానీవే, కారణమన్నానీవే నీవులేనివాడవే, నీవు లేకపోతేసరి.

నిత్యములేదు, అనిత్యములేదు, గుణములేదు, నిర్గుణములేదు, యెరుకా లేదు, మరుపూలేదు, జీవుడూలేదు, దేవుడూలేదు, క్షరమూలేదు, అక్షరము లేదు, ప్రకృతిలేదు, పురుషుడులేదు, లోకమూలేదు, అలోకమూలేదు. యింద్రుడులేదు, చంద్రుడూలేదు, కార్యమూలేదు, కారణములేదు, నీవూలేదు. నేనూలేదు, నేనువుంటే సరి అన్ని వున్నవి నిదురలో చూడలేదా నేనులేను, అప్పుడు యేమివున్నది, నేను వుండి యేమీలేదు. అంటే యేమీపోదు. నేను లేకుంటే సరి యేమీలేదు అన అక్కర లేదు. లేనివాడు భూమిలోనే లేడు. లేనివాడు లేనివాడే.

Dr K Dayanandaswamy eBooks



నేను లేనివాడుదుర్లభము. నేను లేకపోవడం గురువు చేతనే కాని గురువుకంటే యెవరిచేతనూ కాదు. గురువు వుండవలె. గురువు లేనివాడే నేను అనేవాడు. లోకమందున గురువేకాని మరివకరు కారు. నేను లేనివాడు లోకమందున శిష్యుడుకాని మరివకరు కారు, నేనులేని వానితో సమానం యెవరూ కారు. నేను లేనివారిని కనేది దుర్లభము. నేను లేని వారు అం దరివలెనే వుంటారు. నేనులేనివారు దగ్ధపట న్యాయముగా నుంటారు.

నేను లేనివారు నేతిబీరకాయవలెనే వుంటారు. నేనులేనివారు బెల్లం కొండవలెనే వుంటారు. నేనులేనివారు యేనుగుమ్రింగిన వెలగకాయవలెనే వుంటారు. నేనులేనివారు వేయించిన పెలగింజలవలెనే వుంటారు. నేనులేని వారు వొగుడాకువలెనే కనుపడుచూ వుంటారు. నేనులేనివారు దేహము తెలి యకనే వుంటారు. నేనులేనివారు నిదురకుముందు కూరుకపాట్లువలెనే వుంటారు. నేనులేనివారు మూర్ఛపోయినవారివలెనే వుంటారు. నేనులేనివారు మందమతివారివలెనే వుంటారు. నేనులేనివారు బాలునివలెనే వుంటారు. గావున నేనులేనివారు అగుట దుర్లభము. నేనులేనివారని తెలుసుకోవడము దుర్లభము, అంతంత మాత్రము వారు తెలుసుకొనజాలరు. అంతవారు తెలుసుకోగలరు. యెంతవారికి యెరుకలేదు. యెరగరు. యింతవా రంతవా రవుతారు. గాని వారెంతవారుకారు. యెంతవారిని అంతవారు యెరుగుదురు. పాములజాడా పాములకు యెరుక అయినట్టు. దొంగలజాడా దొంగలకు యెరుకైనట్టు. జారులజాడా జారులకు యెరుక అయినట్టు, అయ్యలజాడా అయ్యలకు యెరుక, అమ్మలజాడ అమ్మలకే యెరుక.

ఉప్పు పులుసునకు కాదు, పులుసు దగ్గునకు కాదు, దగ్గు తనకు కాదు, నా మాటలు వారికి గావు, ఆ మాటల కామాటలే, యీ మాటల కీ మాటలే, యిందుకు భేధమా ?

శిష్య :- అయ్యా ! దేహము లోపలనే కనుక్కోవలెనని అంటారు? దేహములోనే గానిఅంతటా లేదా, అంతటావుంటే అందరూ కనుక్కోరాదా?

గురు :- అందరికి తెలియదు ఓడ నడిపేవాడు వుండవలె, ఒడుగు చేసేవాడు ఒకడు వుండవలె, చదువు చెప్పేవాడు వుండవలె, ఒడుగుచేసె

Dr K Dayanandaswamy eBooks



బ్రాహ్మణుడు అయినాడట, అందుకు ముందు శూద్రుడు అయినాడా. అప్పుడు బ్రాహ్మణుడే కాడా, అది యెవరికి తెలియదు ? అలాగే గురువులేనివాడు తెలియనివాడు, గురువు కలిగిన తరువాత గురుపుత్రుడు. తరువాత గురువులు లేరు, శిష్యులులేరు, మొదటనే కష్టము, మొదట చదువుకొనేవారు కష్టపడుతారు. అంతకష్టము గురువు పడుతాడు, యెందుచేతనంటే, వానితో కూడా వీడు గుంట ఓనమాలు వ్రాయవలె, కర్మచేసేవాడు వానికి కర్మమే చాకలివాడు కర్మకుడే, మంగలవాడు కర్మకుడే, కుమ్మరవాడు కర్మకుడే, చాకలవాడు యెప్పుడు నీళ్ళల్లోనే వుంటాడు, కుమ్మరవాడు యెప్పుడు కొత్త కుండలే చేస్తాడు. మంగలివాడు యెప్పుడూ మండలనే చేస్తాడు, వారికి నరకమేకాదా ? కర్మకలిగితే మనిషి శుచిభూతుడుగా వుంటాడు. మనసు శుచిభూత మవుతుందా ?

మలిన వస్త్రములు ఒకడు కట్టుకొని మాట్లాడుతాడు. మంచి వస్త్రములు ఒకడు కట్టుకొని మాట్లాడుతాడు. వస్త్రములు మాట్లాడినవా ? మనుష్యులు మాట్లాడినారా ? కర్మ అలాగంటిదే. కర్మకు కర్మే ఫలము. ఆ కర్మకు యే ఫలము లేదు.

కొంతమంది వైకుంఠమని అంటారు. ఆ వైకుంఠమందు చేరితే ఆనందమని అంటారు.ఆనందము వుంటే దుఃఖము లేదా, శరీరము వున్నది గదా, మనస్సు వున్నదిగదా, ఆనందము వున్నదిగదా, మనస్సు లేకపోతే ఆనందము లేదు గదా, ఒక్క ఆనందము వుంటేఆనందమేకాదు. దుఃఖము వుంటేగదా సుఖ దుఃఖము వుండేది, ఆనందము ఆనందము కాదు. ఆనందము తోచితే ఆనందముకాదు. ఆనందానకు అనుభవము లేదు. అనుభవము యేమీ నిదురలో వున్నట్టు వుంటున్నది, నిదురలోని ఆనందమేమి, ఆనందము లేకపోవడమేమి, మాకు యేఆనందము లేదు. మేము ఆనంద మనుష్యులము కాము. మేము వుండవలెననే యిచ్ఛలేదు. మేము లేకపోవడమేనిజము. మేమే మేము, మాకు యేమి ఆనందము. మమ్ముకు నిలిపే వారు యెవరు.మమ్మును నిలిపితే శక్తిమంతులే. మాటలు మాత్రము అంటారు. మాటలు నమ్మకము కాదు. ఉత్పత్తి చెస్తానని బ్రహ్మ యింటింటికి తిరుగుచున్నాడా? ప్రతిమనిషిని

Dr K Dayanandaswamy eBooks



కలవమని తంటాలు పెట్టుచున్నాడా ? అందరికి గర్భాధానము చేయుచున్నాడా? విష్ణువు అందరిని పోషిస్తానని అందరికి మొహరీలు యిస్తున్నాడా? తవ్వెడు మానెడు అప్పుయిస్తూవున్నాడా ? యెట్లాపోషిస్తూవున్నాడు? శివుడు అందరియింఢ్లకు తిరిగి లయం చేస్తానని గొంతులు పిసికి చంపుచున్నాడా? కాదు.

ఇతి శ్రీశివరామదీక్షత్రప్రభావే, వేదాంతవిచారణే,
సకలమతనిరసన షష్ఠమ ప్రకరణం సంపూర్ణం
శ్రీ నిజగురుపాదార్పణ మస్తు.

# 7. యోగ నిరసన ప్రకరణము

శ్రీ నిజగురవే నమః॥ యోగముచేయవలెనంటారు, యోగముచేస్తే కణతలు తీపే పుట్టును, అందువల్ల మరణమే సంభవించును, మరణానికే వొప్పుతారు, మంచియోగులైతే మరీచావే, ఆఖరకు తలపగులును, అందువల్ల ముక్తియట, ఆముక్తిగాకపోతేనేమి, కొంగయెప్పుడు తపస్సు చేస్తున్నది, ఆ తపస్సు అందరూ చేయవచ్చును, దొమ్మరవాడు యెప్పుడున్నూ చేసేది సాధనే, ఆసాధనతో యేమి ఫలము, అందువల్ల యేమీలేదు, పాము యెప్పుడున్నూ వాయుభక్షణే చేస్తున్నది, ఆఖరుకు అదిచస్తున్నది, అందువల్ల యేమీ లేదు, యెప్పుడున్నూ మేకలు ఆకుఅలమే మేస్తున్నవి అందువల్ల యేమీలేదు అందువల్ల కాయసిద్ధి అగుచున్నదా ? లోకులు పొయ్యేవన్నియు వెఱ్ఱి వెఱ్ఱి పోకలు, ఆ పోకలవల్ల యేమికలదు ?

రాతిని దేవుడు అని అనుకున్నారు, అరాయి నడిచిరాలెదే ? అందువల్ల యేమిగలదు ? ఆ దేవుని తాళ్ళుబెట్టి కదలకుండా కట్టుతారు, కటకటా అనరు, యీసంగతి యెందుకు తెలియరు, రాళ్ళు దేవుళ్ళయితె రాసులు మ్రింగవా ? అని అన్నారు, అందువల్ల వేమన వెఱ్ఱివాడు అని అన్నారు,

Dr K Dayanandaswamy eBooks



లోకుల వాక్యాలు వెఱ్ఱివాక్యాలు అయెను ధ్యానమున్నూ ప్రయాసే, జపము న్నూ ప్రయాసే, అన్నీ ప్రయాసలే, యీ అన్యాయము యేమి ? యిది బాగా వుండలేదు, యిందువల్ల యేమీ లేదు, అంటే యెవరికి తెలియదు.

ఇతి॥ శ్రీ శివరామదీక్షితప్రభావే, వేదాంత విచారణే,
యోగనిరసన సప్తమ ప్రకరణం సంపూర్ణం
శ్రీ నిజగురుపాదార్పణ మస్తు.

# 8. పరిపూర్ణ ప్రకరణము

శ్రీ నిజగురవేనమః ॥ సకల దేశములయందు వున్నది. సకల కాలములయందు వున్నది, సకలవస్తువులయందు వున్నది, చలనము లేకుండా వున్నది, చావు పుట్టుక లేకుండా వున్నది, వృత్తి బట్టబయలై యున్నది. రెండోది లేకుండా వున్నది, అవనిలో నున్నది, నీరులో వున్నది, అగ్నిహోత్రములో నున్నది, వాయువులో నున్నది, ఆకాశములో నున్నది, అహంకారములో నున్నది, ప్రకృతిలో నున్నది, మాయలో నున్నది, మహత్తులో నున్నది, కన్నులలో నున్నది, ముక్కులలో నున్నది, చెవులలో నున్నది, వాక్కులలో నున్నది, చేతులలో నున్నది, కాళ్ళలో నున్నది, కడుపులో నున్నది, తలలో నున్నది, తలపులలో నున్నది, తనువులలోనున్నది, తత్త్వాలలో నున్నది, అక్షరాలలో నున్నది, అహంవృత్తులలో నున్నది, అంతటా నున్నది, సురులలో నున్నది, గిరులలో నున్నది, చెరువులలో నున్నది, తరువులలో నున్నది, హరులలో నున్నది, కరులలో నున్నది, పూళ్ళలో నున్నది, గుళ్ళలో నున్నది, రాళ్ళలో నున్నది, రోళ్ళలో నున్నది, ప్రేళ్ళలో నున్నది, గోళ్ళలో నున్నది, తేళ్ళలో నున్నది, నోళ్ళలో నున్నది, మళ్ళలో నున్నది, పళ్ళలో నున్నది, దళ్ళలో నున్నది, గొడ్లలో నున్నది, గుడ్లలో నున్నది,

Dr K Dayanandaswamy eBooks



బుడ్లలో నున్నది, వడ్లలో నున్నది, చీమలలో నున్నది, దోమలలో నున్నది, పాములలో నున్నది, వేములలో నున్నది, ఆములలో నున్నది, సాములలో నున్నది, కాలత్రయములలో నున్నది, లోకత్రయములలో నున్నది, దేహత్రయములలో నున్నది, కారణ త్రయములలో నున్నది, సకలదిక్కులా నున్నది.

ఇతి॥ శ్రీ శివరామదీక్షితప్రభావే, వేదాంత విచారణే,
పరిపూర్ణ అష్టమ ప్రకరణం
సంపూర్ణం

# ౯. అచల ప్రకరణము

శ్రీ నిజగురువేనమః ॥ సృష్టికి పూర్వము సృష్టికి పరము సృష్టి లేనప్పుడు సృజన లేక యున్నది. సకల దేశముల, సకల కాలముల, సకల వస్తువుల చంచలము లేక యున్నది. యెనిమిది దిక్కుల మీదను క్రిందను నడుమను నిండియున్నది. చలనము లేక, మలనములేక, ఆది మధ్యాంతములు లేక పరిపూర్ణమై యున్నది. బయలై ఏకమై బాధ రహితమై కేవలాత్మయై యున్నది. అది సగుణ నిర్గుణము గానిది. అది సదసత్తులుగానిది. అది సాకార నిరాకారములు గానిది. అది జీవుడు క్షేత్రము జగంబులు నామ రూపములు గానిది. అది కారణ కార్యములును గానిది. అది పాపపుణ్యములు బంధ మోక్షములు గానిది. అది జ్ఞాన కర్మములు గానిది. అది క్షరమక్షరములు సత్యాసత్యములు గానిది. అది ఖండా ఖండములు గానిది. అది రాకలకు పోకలకు రానిది. అది వసుధలో నణగదు, నీళ్ళలో మునగదు.

Dr K Dayanandaswamy eBooks



అగ్ని చేతకాలదు. గాలికి గూలదు. చేతులకు చిక్కదు. కన్నులకు కనుపడదు. కలదోచిన శరీరం యేలాగో ఆలాగే. మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు. యీ వృత్తబట్టబయలు యేమీలేదు.

ఇతి॥ శ్రీ శివరామ దీక్షిత ప్రభావే, వేదాంత విచారణే, అచల నవమ ప్రకరణం పూర్వభాగము సర్వం సంపూర్ణం
శ్రీ గురుచరణారవిందార్పణ మస్తు.

శ్రీ శ్రీ శ్రీ

శ్రీ మద్రామడుగు శ్రీ శివరామదీక్షితాచల పరిపూర్ణ స్వాములవారికృతం.

:• తత్వము •:

1. రామయోగివిందూగొనారే। ఓ ధన్యులారశివ రామయోగి విందూగొనారే॥
2. రామయోగివిందూగొని । నామరూపాక్రియలూమీరా
కాదిమూలాకార్యకారణ । కావలాదరిజేర్చెవిందూ ॥రా॥
3. నామరూపనటనస్తోమా । భ్రామికామూలాముబాసి
దేశకాలప్రాంతమూలా । వాసనాలయలేనిపొందు ॥రా॥
4. చూపురూపుయేకామయ్యే । లోకమెల్లాగాలిపొయ్యే
ప్రాపులేనిపుటూచావు । మూలమాయామారిపొయ్యే ॥రా॥
5. ఆవరణవిక్షేపమూల । భ్రాంతులాకడత్రోచేవిందూ
గానరానితానునిలను । లేనిజాడగానడిందూ ॥రా॥
6. గట్టివరుసాదెలిపివేగా । బట్టబయలూ భ్రాంతు లుడిపే
పట్టరానిపరమాశివునీ । గుట్టుదెలిసిగూడామొదవె ॥రా॥

శ్రీ శ్రీధరసద్గురు మహరాజకీజై

Dr K Dayanandaswamy eBooks

ఓం

శ్రీ గురుభ్యోన్నమః

# శ్రీ మద్బ్రహాద్వాశిష్ఠము

అను

# శ్రీ శివరామ దీక్షితీయము

నాలుగవ భాగము

(ఉత్తరభాగము - ఏబది ప్రకరణములు)

.... శ్రీ శివరామ దీక్షితప్రభువుల ప్రణీతము ....

దీనికి మూలము శ్రీమద్భాగవత కృష్ణదేశిక ప్రభువులవారి చేతివ్రాత గ్రంధమును, శ్రీమత్పిల్లాన లక్ష్మణ దేశిక ప్రభువులవారి చేతివ్రాత గ్రంధమును, శ్రీమత్పిల్లాన శంకరప్రభువుల శిష్యపరంపరలో శ్రీవెంపటి లక్ష్మినరసింహముగారి ధర్మపత్నిద్వార సేకరించినవ్రాతగ్రంధమును ఆధారముగా తీసుకొనిఇంతవరకు అముద్రితముగా వున్న భాగములను ఇందులో సంపూర్ణముగా చేర్చి ఉన్నది వున్నట్లుగా అచ్చు వేయించబడినది.

ద్వాదశ ఉపదేశ ప్రకరణములు

షోడశ స్వప్న దృష్టాంత ప్రకరణములు

భ్రాంతి రహిత ద్రాష్టాంత ప్రకరణములు

ప్ర కా శ కు లు —

Dr K Dayanandaswamy eBooks

# ఓం



# శరీర రహిత ప్రకరణము

## ఉత్తర భాగము

## తృతీయోధ్యాయః

మూలం లేని యీ గుర్తెరిగే శరీరాన్ని । తప్పించుకునే యుక్తి । యవ్వరికీ గూఢంగానే వున్నది. యీ శరీరం పుట్టక మునుపు. శరీరంయేమీ లేదు । చచ్చిన తరువాత యీ శరీరం యేమీ లేదు. వున్నకాశంత సేపూ, మంది కూతలు విని, అనేక భ్రమలుచేత, అనేకమంది వున్నట్టు, తానూ వుండి, కోనకు తానూ యేమిలేదు. యీలాగే అనేక మంది రానూ, వుంది మళ్ళా యేమీలేరు । చచ్చిన వారు మళ్ళీపుడుచారు । అనేటందుకు యేమీ లేదు గనుక, యిది మళ్లా పుట్టుచుంది. అని యాలాగు అన, కలలో మర్యాదాలేనట్టు ఒక కలలో శరీరం మరివక కలలోనికి తిరిగిరానట్టు । అనేకాలు తనకు తానె తోచి, తనకు తానే యేమీలేదు యిషవంటిదాన్ని వున్నదని, భ్రాంతి పడే మాత్రమేకాని, వున్నది వున్నట్టూ పడదు ప్రసూతి అయితే చిన్నపిల్లకు చంటిమీద, ఆశవున్నట్టూ, తల్లికి ఆశవుండే మాత్రమే । మహా వుపద్రవం వస్తే, యెవ్వరి ఆశా ముందర పడదు. తల్లికి తల్లె, పిల్లకు పిల్లె, యెవరు చన్ను యిస్తే వారి మీదనే పిల్లకుఆశ, తగులుచుంది. యీలాగేకాని, యేమీలేని దానికి, మర్యాధ యేమీ లేదు. పుట్టనిచావని పరిపూర్ణంకు, యేమి

Dr K Dayanandaswamy eBooks



భ్రాంతిలేదు. అందుకే దొంగ గురువు కాకుండా, మాయ వేషాలు గాకుండా శరీరంలేని గురు సాంప్రదాయం విచారించి, శరీరంలేని పరిపూర్ణం వున్నది. వున్నట్లు ఆయనా, వొక్కటైనా భ్రాంతి పుట్టదు. భ్రమలకు మూలం. మూలంలేని యీ గుత్తెరిగే శరీరం గనుక, యిది లేకుండా విచారించవలెను,

## పంచమ స్వప్నము

మళ్ళా మూలంలేని యీ గుత్తెరిగే శరీరం వచ్చి । పుట్టని చావనిది, పుట్టి చచ్చేదాని లోపట వున్నదా । బైట వున్నదే । అని అడిగె ।

గురు - నీవు చెప్పుమా ।

శిష్య - నాకు లెస్సా తెలియదు । నాకు నేనే కాని । పుట్టని చావని దాని జాడా యెరుగ ।

గురు - నీవె పుట్టని వస్తువవుకావు గదా ।

శిష్య - నేను యెందుకు అవుఛా । నాకు మూలంలేదు అని । మీరె యెరుగుదురు ।

గురు - రాద్ధాంతంగావచ్చేది । వున్నంత శెపు వుండేది , కలలో పెద్దపులి వలెనె, మేలుకొంటే యేమీలేదు । మూలంలేని యీ గుత్తెరిగే శరీరంకు పుట్టనిచావని దాని దశజ్ఞానం, గురుమూలంగా సూచనకాగానె । యేమీ లేదు । యేనుగకు, సింహ్వం స్వప్నమందు వస్తే యాలాగు మరణమో । అలాగే మూలంలేని యీ గుత్తెరిగే శరీరానకు । యీ లాగు యెప్పుడూ । పుట్టని చావనిది । యెక్కడ వున్నదో యషువంటిదో । దాన్ని సూచన ఆయనా ? అలాగె.

శిష్య - స్వామి, నాకు దాన్ని సూచన చెయ్యండి, చెప్పి చెప్పకతొల్లె కనుక్కొంఛా ।

గురు - అషయితె కనుక్కొ । నీవు యేమీ ।

శిష్య - మూలంలేని యీ గుత్తెరిగే శరీరం నేను ।

Dr K Dayanandaswamy eBooks



గురు - ఇంతేనా। నీకు యింకా యేమైన పేరు వున్నదా।

శిష్య - ఇంతేకాని। వెనకటి ముచ్చటయేమీ చెప్ప। అనెను। ఛీ, ఛీ, పోనీ, యేమీ ముందర యేమి చెప్పకొన్నా మన్నించరు।

గురు - ఛీ, ఛీ అబద్దాలలో యేమీలేదు। వచ్చినట్టు విను।

శిష్య - దయ చెయ్యండి అనె।

గురు - ఇప్పుడు నీవు యెక్కడనుంచి వచ్చినావు।

శిష్య - నాకు మూలం యేమీ లేదు।

గురు - మళ్ళా యెక్కడికి పోచావు।

శిష్య - యేమైనా వున్నంతశేపూ నా ప్రభావం। పోయినా యేమీలేదు। మధ్య వచ్చినా। యీలాగువున్న। వుట్టని చావని దాన్ని। కను క్కొవలెనని। యిచ్చ పుట్టింది। నీవేమో। మీ కాళ్ళకు మొక్కు ఛా। వెనకటి పుస్తకాల్లో ముచ్చట తేకండి। అదినేనే చేశినా। నాకే మళ్ళా ముచ్చట చెప్పితిరి। అవ్వి ఆలాగె వుండనీ।

గురు - అష్టైతె నూచన చేతు।

శిష్య - చెయ్యండి।

గురు - పుట్టని చావనిది। మొదలూకొనాలేనిది। సార్వకాలం వొక్కతీరు గా వున్నది। సకలదేశాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। చలించక వున్నది। ఇటువంటి దానియందు నీవు కూర్చున్నావు। అదినీవు కావు। నీవుఅది కావు। నీకూదానికి కొంచమైనా సంబం ధం లేదు।

శిష్య - సరేకాని। నా వర్తమానం యిక యీలాగు।

గురు - కలలో వచ్చిన యేనుగ మేలుకుంటె యేలాగూ।

శిష్య - నాకు లెస్స చెప్పుము।

గురు - నూచన చెయ్యంగానే తెలియవలె। అయినా విను। మేలుకుంటె। కలలో చూచినావా లేదా। గుర్తెరిగినావా లేదా।

Dr K Dayanandaswamy eBooks



శిష్య - గుర్తెరిగినా ।

గురు - ఆ యెరుక నిన్ను గుర్తెరిగిందా । లేదా ।

శిష్య - గుర్తెరిగింది ।

గురు - ఇప్పుడు వున్నదా లేదా ।

శిష్య - యేమీలేదు ।

గురు - మహామొద్దువు । సరె । అన్న । సరె । ఆలాగె గుర్తెరిగే శరీరం యేమీ లేదు । వినిపాయ ।

శిష్య - యక్కడికిపాయ ।

గురు - యెక్కడికి పాయనో । చూతామంటే యేమీ లేదు । అంతా అచలమె ॥ ... .... ...

గద్య ॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత
ప్రభావే, వేదాంత విచారణే, ఉత్తరభాగే,
శరీర రహిత ప్రకరణన్నామ తృతీయోధ్యాయం
సంపూర్ణం

★ ★

ఓం

# అథచతుర్థోధ్యాయః

## ★ అష్టమస్వప్నము ★

యీలాగు వుండంగానే కలలో అయోనిసంభవుడు వక్కరాజు, చతురంగబలాలతోటి వచ్చె, అందరూ రాజువలెనె, అయోనిసంభవులు, వచ్చిన సేనంతావస్తూనే, అయ్యానాకు మూలంయేమని అడిగే, నీతో కూడా

Dr K Dayanandaswamy eBooks



వచ్చిన వారికి అందరికీ । మూలంయేమో । అదేనీకు । అనె । అయ్యానాతో
కూడా । యేనుగలు । గుర్రాలు । లొటిపిటలు । కుక్కలు । గాడిదలు ।
పందులు । పిల్లులు । యెలకలు । పెద్దపులులు । శింహ్వాలు । అనేకమంది
గుర్రాలు । తోమేవాండ్లు । అనేకంవున్నారు । అనేకమైన స్త్రీలు వున్నారు ।
వారికినాకూవక్కటే మూలమాః అనె । అందరూ అయోని సంభవులుకారా।
అనె । సరెకాని నేనుమాత్రమే అనుకున్న । అదేభ్రాంతి । అందరూ మొదలు
యేమిలేకనే వచ్చినారు। నీకు తల్లీదండ్రియేలాగులేరూ । అలాగే సమస్తమైన
వారికిలేరు । నీవూ అందరి సమానుడవే । కాని । నీకు వక్కటి యెక్కువ ।
నేను మొదలు యేమీలేని వాణ్ణి అని । యెరిగెనన్ను అడిగినావు । యెవ్వరి
కైనా తెలుసునోలేదో అని । అడిగినావు । నాకుయెరుకె । అనె । స్వామీ ।
నేను తప్పవిడిచి యిఘయెవ్వరూ లేరు అనుకొన్న। నావంటివారు అందరూ,
అని యెరుగ । యిప్పుడు అందరి వంటివాణ్ణి అనిసంశయం వచ్చింది.
అందరికంటె యెక్కువ వాణ్ణి చెయ్యండి । అయ్యా । దాందేమి । పుట్టని
చావనిది వున్నది । అది నీకు సూచన చెయ్యంగానే । అదే కాని వఘటీ నీకు
భ్రాంతి వుండదు । ఛీ । అది సూచన అయిన తర్వాత నేను వుండనా ।
యిందుకు అందరితో సమానంగా । ఛీ । అదివుండెటట్లు । మూలంలేని యీ
గుర్తెరిగే శరీరం యేమీలేదు । అని తనకుతానే నిశ్చయం । అయ్యేటట్టు ।
సూచన చెయ్యండి । అది నాకు సమాధానం । అప్పైతెవిను । నీవూ సీతో
కూడా వచ్చినసేనా । మొదలూకొనా లేనిదానిలో వున్నారు । నీవు కావు ।
నీకంటేవేరే । సరే । అప్పైతే నాకు మొదలులేదు । కొనాలేదు । నావంటిదా
యేమి । నీవంటిదికాదు । అప్పైతేనీవుయేమీ । నేనుమూలంలేని యీగుర్తెరిగే
శరీరాన్ని । అనె । అంటె । నీకు మొదలులేదు । కొనలేదు । యేదివున్న
దంటె । నీకుయేది వున్నది । తలకాయమొదలు । కాళ్ళకొన । యివ్వే ।
నేనుదీనికి అనలేదు । మరిదేనికి । యీగుర్తెరిగే శరీరానికి । మొదలయేమీ
లేదు । కొనాయేమీలేదు । అని అన్నాను । యిదిసరె । నాకుచులకనే ।
యిప్పుడునీవు వున్నావాలేదా। నేనువున్నా। మహాతిన్నగా సూచనచెయ్యండి।
నాతో వచ్చిన వారికి తెలియకుండా। అలాగే। మొదలుకొనాలేని శరీరానకు ।
మొదలూకొనా వున్నదికాదు । యీగుర్తెరిగే శరీరంకంటే వేరే । మొదలు

Dr K Dayanandaswamy eBooks



కొనాలేనిది । రాకడపోకడాలేనిది । పుట్టనిచావనిది, సకలదేశాల యందూ । సార్వకాలాల యందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించకతనకు తానే శరీరంలేనిదివున్నది । సరే । యీశరీరానకు మొదలుయేమీలేదు । కొనాయేమీలేదు । వున్నప్పుడు । యాలాగునిర్ణయం । కలలోకోటియేనుగులు వుండే । మేలుకొంటే యేమాయ । యేమీలేదు। యింతేనా । యింతే । శరీరం యేమీలేదు అనితెలుసుగదా । వున్నప్పుడు । యీమూలంలేని యీగుర్తెరిగే శరీరం । యేమీలేదు । అంటెతప్పా । యేమితప్పు । యేమీలేదు । వున్నది యెన్నటికిలేకపోదు । లేనిదికాశ్శేపు వున్నాయేమీలేదు । చెలించేదియేమీలేదు గనుక । అచలం వున్నది సరేకాని । రాజా । మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు । మొదలుయేమీలేదు । కొనాయేమీ లేదు । అని । నీకే యెరుకా । లేకయెవ్వరైనా చెప్పినారా । యిదియేమి ఆశ్చర్యం । యిదియంత । కలలో యిదియెక్కడనుంచి వచ్చె । యిది యెక్కడవుండే । అడిగి చూడంగానే । యెక్కడికిపాయ । యేమీలేదు । అలాగే కాని । పరిపూర్ణంవున్నదని । సూచన మాత్రంలేదు । దానికి అదే స్వభావం । యిదే ఆశ్చర్యం । దానిలో పలవుండి । దాన్నియెరుగదు । చాలు । వున్నదేవున్నది । మూలంలేనియీ గుర్తెరిగే శరీరంయేమీలేదు । అనంగానే । అచలం స్వతస్సిద్ధం । మూలం లేని యీగుర్తెరిగే శరీరాలకు । మూలంయేమీలేదు । కొనకుయేమీలేదుగనక । వున్నకాశ్శేపూ । మూలంలేని యీగుర్తెరిగే శరీరంయేమీలేదు । యిదేగురు వాక్యం । యిది నమ్మిన వారికి । బంధంలేదు । మోక్షంలేదు । సార్వకాలం పరిపూర్ణమె । యిషువంటి వారె పుట్టని చావని వారు ॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । ఉత్తర భాగే శరీర రహిత ।
ప్రకరణంన్నామ చతుర్థో అధ్యాయం ।
సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

# అహంకార నిరసన ప్రకరణము

## ద్వితీయోధ్యాయః

కలలో మళ్ళామూలంలేని, యీగుర్తెరిగే శరీరంవచ్చె। మునపటిదే మరిహోటే। యేది ఆతేయినేమి। మునపటి దానికి మూలంయేమీలేదు। యిఘకోట్లకొద్దీవచ్చినా। మూలంయేమీలేదు। మనకు యేమిభయం। శరీరం లేనిది। మొదలూకొనాలేనిది। రాకడా పోకడాలేనిది। సకలదేశాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। చలించకవున్నది। సార్వకాలంవొక్కతీరె। మూలంలేని యీగుర్తెరిగే శరీరం। వున్నాయేమీలేదు। చచ్చినాయేమీలేదు। సార్వకాలం శరీరంలేకనేవున్నది। చలించకవున్నది। సరేశాబాసు।యీలాగు వుండవద్దా ॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే।

వేదాంతవిచారణే। ఉత్తరభాగే అహంకార నిరసన ప్రకరణం।

నామద్వితీయోధ్యాయం సంపూర్ణము ॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

# తృతీయోధ్యాయః

## షష్ఠమ స్వప్నము

మళ్ళామూలంలేని యీగుర్తెరిగే శరీరం కలలోవచ్చె । వచ్చి । గురుస్వామీ । మీరునాకు । మూలంలేని గుర్తెరిగే శరీరం లేకుండా । శరీరం లేకనె సకలదేశాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించక వుండేటట్టు । మళ్ళాపుట్టుకాచావూలేనట్టు । మొదలుకొనాలేక । సార్వకాలం వక్కటీరుగా వుండేటట్టు । సూచనచెయ్యండి । చేస్తైనరకమనె శరీరాన్ని విడిచిపెడుఛా । అంటె । మునుపునీకు కావలెనని అంటె వచ్చిందే । అయ్యా నేను యెన్నడూ అనుకోలేదు । నడుమంత్రానతనకు తానే వచ్చింది। అంటె । విచారిస్తె యీగుర్తెరిగే శరీరానకుమూలము యేమీలేదు । నేనేనేను । యీ వచ్చినవాటినుంచి యేదైనా వకచింత । కాశ్మేషు। అయ్యా। అయినాశాశ్వితం లేదు। స్వస్థతలేదు। అంటెపాయ । ఉన్నంతసేపూవుండి । దరిజేరుదామంటె నాకువచ్చేటప్పుడూ । మూలంయేమీలేదు । పోదామంటె వుండేటందుకుస్థానం యేమీలేదు । నాకుబ్రతికి వున్నంతశేపూ చచ్చినట్టు పడివుండవలె । లేని సమయంవస్తే నేనుయేమీలేదు । రెండోదియేమీలేదు । కేవలం అంధకారమే అంధకారమని నీకేయెరుక । నీవువిన్నావు। గనుకానరే । నేను యేమీలేదు । నాకువెనకయేమీలేదు । ముందరాయేమీలేదు। అనిచింత । నీవేలేవు । నీకేమి

Dr K Dayanandaswamy eBooks



చింత । నామాటయేమి । గానినాకుశాంతిలేదు । యేద్రైనాదండి ఆసరాదొరికితె । నాకుస్వస్థత । లేకుంటె భ్రాంతిపోదు । అష్షైతెనీకుభ్రాంతి వున్నదే । నీవు యేమీ । నేనుమూలంలేని యీగుర్రెరిగే శరీరమును । నీకుయేమికావలే। సరే। యిటువంటివి అనేకకోట్లు వచ్చినావున్నా । యేమీలేకపోయినా । చలించక వుండేదికావలె । సరే । మంచిమాట । నీకుకావలిస్తే । సూచనచేస్తాకనుక్కో । మూలంలేనియీగుర్రెరిగే శరీరానకు మూలంయేమీ లేదుగదా । యేమీలేదు । యెక్కడికిపాయ । యేమీలేనిదియక్కడ నుంచి వస్తుంది । యెక్కడికి పోచుంది । మూలంలేనియీగుర్రెరిగే శరీరంయేమీలేదుగదా । యేమీలేదు । సరెసరె । అష్షైతే నీవుయేమి । యేమీలేని యీగుర్రెరిగేశరీరమును నేను । సరె । సూచనచేతు । చెయ్యండి । పుట్టనిచావనిది । మొదలూకొనాలేనిది । సకలదేశాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । సార్వకాలాలయందూ । చలించక । వక్కటీరుగానే యున్నది । యేమీలేనియీగుర్రెరిగే శరీరమై యున్న । నీకు । దానికి యీవత్తుసంబంధంలేదు । నీజోలిదానికి పట్టదు । దానిజోలి మనకు అవశ్యకంకాదు । అదిజాడపడకుంటె । మనస్సుకు శాంతి లేదు । గనుక । సరేనా । యిఘనేను యేమిఅడుగ । నేను అందులోనే వున్నా । దానికి బదులులేదు । నావర్తమానంనాకే తెలుసు । యేమితెలుసు మునుపునాతో చెప్పినట్టె । మళ్లాచెప్పు । యేమీలేనియీగుర్రెరిగేశరీరం యేమీ లేదు । పుట్టని చావనిది వున్నదే । అది మూలం లేని యీగుర్రెరిగే శరీరం, వున్నదాన్నికనుక్కొని । వుంటె । బాధ । వున్నదానికి శరీరమెలేదు । యేమీ లేని యీగుర్రెరిగే శరీరంయేమీలేదు । బాధయెవ్వరికి । బాధలేకపోవడం యెవ్వరికి । శాబాసు । సరేకాని । వక్కదృష్టాంతరంచెప్పుమా । నిద్రలో వెయ్యియేనుగలువుండి మేలుకొంటె యేమాయ । యేమీలేదు । అలాగేపుట్టని చావనిది । రాకడాపోకడాలేనిది । మొదలుకొనాలేనిది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించక సార్వ కాలం వొక్కటీరుగా వున్నది । సూచనకాంగానే యేమీలేదని । యీగుర్రెరిగే శరీరం యేమీలేదు । శరీరంలేనిది వున్నది । శాబాసు । మరీదొడ్డ వాదవు । యీలాగువుండవద్దా । సరె । సరె । సరె॥ గద్య॥ ఇతి శ్రీ మద్గురు

Dr K Dayanandaswamy eBooks

శివరామదీక్షిత ప్రభావే ।

వేదాంత విచారణే । ఉత్తరభాగే । అహంకార

నిరసన । ప్రకరణం నామతృతీయోధ్యాయం.

సంపూర్ణము.

శ్రీ గురుచరణారవిందార్పణ మస్తు

ఓం

# చతుర్థోధ్యాయః

## నవమ స్వప్నము

కలలో మరివక రాజు వచ్చె । వస్తూనే నా నిర్ణయం నాకుతెలుసు । నాకు తెలియనిది యేమైనా వుండెనా । నాకు శీఘ్రంగా సూచన చెయ్యండి అనె । పుట్టని చావనిది । రాకడా పోకడా లేనిది । సార్వకాలం వక్కటీరుగా యున్నది । మొదలుకొనా లేనిది । వున్నది అనె । స్వామీ । స్వామీ । నాకు అమువంటి దానిజాడ । యవ్వరైనా సూచన చేశేరాయని । మహా అపేక్ష చేత వున్నాను । అయ్యా । అది యెక్కడవున్నదో । నాకు శీఘ్రంగా। సూచన చయ్యండయ్య । చేస్తాగాని । నీ వర్తమానం నీకు తెలుసునంటివి । నీ వర్తమానం కొంచెం చెప్పుమనె । నాకు మూలం యేమీ లేదు । కొనకు స్థానం యేమీలేదు । నాకు నేనేవచ్చి కాశ్శేపు వుండి । కొనకుసూన్యమైపోఛా।

Dr K Dayanandaswamy eBooks



సూన్యమంటె యేమీలేదు అనుట యిషు నీకు యేమి కావలె । యీ ప్రకారాన పాములు । కొంగలు । గద్దలు । గువ్వలు । పిట్టలు । చిలుకలు । గొర్రెంకలు । నెమళ్ళు । బాతులు । హంసలు । డేగలు । మొదలు యేమీ లేనిదీ వచ్చి । కాశ్శేపు వుండి । కొనకు శూన్యమాయ । నేను వాటివలెనె అయితే। మీ దర్మాన పుట్టని చావనిది । వున్నదని వింటిని । విన్నందుకు నాకు సూచన అయితె । మళ్ళా నాకు యీ దేహ భ్రాంతి పుట్టక పోయి। కొనకుయేమీ లేదు । అని నీకే తెలుసు । నీకేమి కావలె యీలాగు అన్ని జంతువులకూ సమానమె । యిషువంటి రాజు నై । అన్నిటివంటి వాణ్ణికావలెనా । స్వామీ । నాకు సావకాశం లేదు । సూచన చెయ్యండి । అషయితే నీవు । శరీరం లేని దానిలోనే వున్నావు । నేనా । నేనా । యేమి । సరె । సరె । దానికి మొదలు లేదు కొనలేదు । సరె । సూచనాయ । యిక అదే పుట్టని చావనిది । సరె । మరి వకటి నేనెందుకు అన । అదెరాకడా పొకడా లేనిది । యింకా దానికి మొదలూ కొనాలేదు । యింక । యిషు మీరు దయచెయ్యండి । నేనుమొద్దును అనుకూనేరని । మళ్లా సూచన చేశినారు । మీ వంటి వార్ని యెవ్వర్నీ చూడలేదు । సరె । శాబాసు । నేనేమి । నడుమంత్రపువాణ్ణి । మొదలూ యేమీ లేదు । కొనకూ యేమీలేదు । సార్వకాలం వొక్కటీరె । వొక్కటీరుగావున్నది । శరీరంలేనిది లెస్సా । యెంత దొడ్డది అయితె నేమి । కొనకు యేమీ లేదు । విను । సార్వకాలం వొక్కటీరుగా । చలించక । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । గట్టిగా వున్నది । సరేనా । యిందుకు అనుమానం వున్నదే । కోటి మాట్లకూ లేదు లేదు అని అన్నా వున్నదే అది । అదే వున్నదీ । మూలం లేని యీ గుర్రెరిగే శరీరం యేమీ లేదు । అని అనంగానే । స్వత సిద్ధమై అచలం । తనకు తానే వున్నది । ప్రయత్నం చాత సాధ్యం కాదు । ప్రయత్నం చేశేది యేమీ లేదు గనుక । రాజా । యీ శరీరం యీలాగులేదో । వకదృష్టాంతం చెప్పుమా । యీ కలలో కోటి యేనుగలువుండె । యిషు చూడంగానే యేమాయ । యేమీ లేదు । యేమీ లేదని అందరికి దృడమె । నాకు వారికి వక్కటి యెక్కువ తక్కువ, యేమీ । మీరు సూచన చేశిన దాన్ని వుంద

Dr K Dayanandaswamy eBooks



జూచి। మళ్ళీ యీ వున్న శరీరం యేమీలేదని। మునుపటి దృఢం వలెనె దృఢం కద్దు। మునుపే వున్నదానికి। సంశయంలేదు। దృఢం లేదు। సార్వకాలం వక్కటిరె॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే। ఉత్తరభాగే అహంకార
నిరసన ప్రకరణం న్నామచతుర్థోధ్యాయం
సంపూర్ణము.
శ్రీనిజ గురు చరణార విందార్పణ మస్తు॥

శ్రీ నిజగురవేనమః

# చైతన్య నిరసన ప్రకరణ ప్రారంభః

## ప్రధమ స్వప్నం

మూలం లేని యీ గుర్తెరిగే శరీరం। సర్వం నావలన పుట్టినదని। తనవంటి వారితో చెప్పితే నమ్మి వున్నారు। పుట్టని చావనిది। మొదలూ కొనాలేనిది గనుక। అచలం। యేమీ అనలేదు। చలించక సార్వకాలం వక్కటిరుగానే యున్నది। మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే। సకల

Dr K Dayanandaswamy eBooks



అబద్ధాలు ఆడింది। యీ గుర్రెరిగే శరీరమె చంచలం। యిటువంటి చంచల స్వభావము కలది। యేమి చెప్పినా। చెలించి పొయ్యేవెగాని। వక్కటైనా పుట్టని చావని అచలం గాదు। చంచలము చెప్పినది। స్థిరమని నమ్మే మాత్రమెకాని। యీ గుర్రెరిగే శరీరంతో గూడా పోవాలి। యీ గుర్రెరిగే శరీరం చెప్పినది। యిషువంటి గుర్రెరిగే శరీరాలే నమ్మేవాలిగాని। పుట్టని చావని అచలం వినదు। చూడదు।ఆడదు। పిరుగదు। యెన్నటికీచలించదు। యీ గుర్రెరిగే శరీరమే సకలవినోదాలు చేసి। మాయమైపోచుంది। తనకు తానే స్వతసిద్ధమై యున్న అచలానకు। యేజోలీలేదు। మధ్యను వచ్చి। మధ్యను పొయ్యేది। యీ గుర్రెరిగే శరీరమె। సకలవినోదాలుచేశి। యేమీ లేకపోచుంది। అచలానకూ। చంచలమైన శరీరానకూ। కొంచమైన సంబంధం లేదు। సమస్తమైన। మహత్తులు యీ గుర్రెరిగే శరీరానివె। గాని పుట్టని చావని అచలానకు। వక్కటైనా మహత్తులేదు। అచలం గనుక। రాకడాలేదు పోకడాలేదు। సార్వకాలం వక్కటీరె। యీ గుర్రెరిగే శరీరంతో యీ షత్తుసంబంధంలేదు। దానికి అదే। దీనికిదే కాని। యీ గుర్రెరిగే శరీరానకు పుట్టని చావని అచలముకూ। కొంచమైనా సంబంధము లేదు। సంబంధం లేనిదే। సంబంధం వున్నదని। మూలము లేని యీ గుర్రెరిగే శరీరమె అన్నది। సార్వకాలం వక్కటీరుగా వున్న అచలం యేమీ అనక। వక్కటీరుగానే యున్నది। యిందుకు అనుమానం యెవ్వరికీ లేదు। పుట్టని చావని అచలం యేమీ చెయ్యదు। అని అందరికీ సమాధానమె।యీ। పుట్టి చచ్చే శరీరానకు। అచలం మూలము కాదు। మూలము అనరాదు। అది గాక మరివకటి అషువంటిది వున్నది అని అనరాదు। అందరూ యీ మూలం లేని యీ గుర్రెరిగే శరీరమె। చేశిన శాస్త్రాలు। వేదాలు। పురాణాలు నమ్మి। అదే యిది। యిదే అది। అని అనుకొన్నారు। మూలంలేని యీ గుర్రెరిగే శరీరమె। నానా మార్గాలు చేశినది। నాకు మూలం లేదని। వొకవేళ్లకనుక్కొనేరని। వేదాలు శాస్త్రాలు। శృతులు। సూత్రాలు। బాష్యాలు। స్మృతులు। యితిహాసములు। అనేక కధలు చేశి। యెవ్వరికీ యీ మూలము తెలియకుండా। కాదుబడచేసి। తానుచేశినవి। తనంతవారికి।

Dr K Dayanandaswamy eBooks


చూపుకుంచూ । యెన్నటికీ । భ్రాంతి తీరకుండా । తానె ముందరపడి । ఆ చలాన్ని స్మరించక । చలమెస్తి రమని । మళ్లాకొందరు నమ్మకపొయ్యేరని (అద్వైతశిద్ధాంతం) శరీరం అబద్ధం । నేను నిబద్ధి అనిన్నీ కల్పించి । మళ్లా మరివక ప్రకారం (విశిష్టా ద్వైత శిద్ధాంతం) నేనూ శరీరం వక్కటె అని కొందరితో (ద్వైతశిద్ధాంతం) నేను వేరే । నాకంటేవేరే యీశ్వరుడు వున్నాడని । తాను చేశిన సృతులు । ముందరపెట్టుకొని । కీచులాడుకొంచూ ।యిదినిబద్ధి । అది అబద్ధం । అనుకొంచూ । సార్వకాలం యీ గుర్రెరిగేశరీరం నేను అనుకుంచూ । వివేకం । అవివేకం అని । నిబంధనలు చేసుకుంచూ । గురువూ । దేవుడూ । నేనూ।వక్కటెఅని తెలుపుకొంచూ । అదియేలాగంటె మహాకఠినం అనుకొంచూ । మహారహస్యం అనుకొంచూ । నేను యీ గుర్రెరిగే శరీరమె । దేవతా యీ గుర్రెరిగే శరీరమె । నీవు యీ గుర్రెరిగే శరీరమె। అని చమత్కారాలు చేశి చూపి । మూలంలేని యీ గుర్రెరిగే శరీరమె చేశిన గ్రంధాలు। పుస్తకాలు । వినిపిస్తూ । అన్యోన్యం సంతోషం పడుకొంచూ। కొన్నాళ్లకు । తానూ।దేవతా యేమీ లేకపోతే । అప్పుడు గాఢానిద్రలో మునిగి పోయినట్టు పోఛాడు । యింతేకాని । వున్నది వున్నట్టు పడకపాయె । మూలం లేనిది । యిదియని తెలియకుండా। "అందరూ గుర్రెరిగే శరీరానకు కారణం వున్నది అని । భాష్యాలుచేసినారు । గనుక । పుట్టని చావని అచలం వారు కారు । మందికాకుండా । మధ్యను అరికట్టినారు । భాష్యాలనే తాళ్లతో । యీ గుర్రెరిగే శరీరాన్ని । ఘట్టిగా కట్టివేశినారు । తనకు యెప్పుడు సమాధానమైతే । అప్పుడు తాళ్లతోకూడా మునిగి । కొంత సేపటికి మళ్ళా తేలుచుంది । మళ్ళా మళ్ళా సకలమైన చమత్కారాలు చేస్తుంది । యింతేకాని । గురువు కావలెనని కోరదు । తన మతం తనకే । సమ్మతంగాని । యేమతం నమ్మదు । భూమండలంలో । శరీరం లేని వారు వున్నారని । యెవ్వరూ యెరుగరు । చెప్పినా నమ్మరు । తనకు శక్యంకాదు । అందుకే భ్రాంతిలేని గురువు దుర్లభం।" అందరివలె వుంఛాడు । నమ్మిక వుండదు । విడచిన వారు దొడ్డవారు । అందరివలె వుంటె అందరివంటివాడే అని। అనిపిస్తుంది । గాని । శరీరం లేని వాడని । అనిపించదు । అత్యంత గురుసాం

Dr K Dayanandaswamy eBooks



ప్రదాయంలేని వారు । గనుక । యీ రహస్యం । అద్వైత సిద్ధాంతం వంటి దిగాదు । యిదే కాకుంటె యే సిద్ధాంతమునకూ । మూలంలేదు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరమె । సకల సిద్ధాంతాలకూ మూలం । యీ గుర్రెరిగే శరీరం వున్నంతశేపూ । సమస్తమైన లీలలూ అనుభవింపబడుథావి । రెంటో దాని చేత అనుభవింపబడదు । అనుభవించేవాడు వక్కడే గనుక । అంతా బ్రహ్మానుభవమె। మూలంలేని యీ గుర్రెరిగే శరీరం వక్కటె గనుక । అ నుభవంచాత అనుభవింపబడుథావి । గనుక । అంతా బ్రహ్మానుభవమె । మూలం లేని యీ గుర్రెరిగే శరీరం వున్నంతశేపూ అనుభవం । యీ గుర్రె రిగే శరీరం యేమీ లేదు అని । యెప్పుడువింటె । అప్పుడు పుట్టని అచలం స్వతసిద్ధం । అయి వున్నదిగనుక । మూలంలేని యీ గుర్రెరిగే శరీరంచాత సాధ్యంకాదు । అచలం స్వతసిద్ధమై వున్నది గనుక । యీ ఆవరణంలేకుం టె । పుట్టని చావని అచలమె వున్నది । మూలంలేని యీ గుర్రెరిగే శరీర మును । విడిపించే గురువు వుండెనా । అతి సులభం । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చేసిన పుస్తుకాలు । విని నమ్మినా । దీనివంటి చంచలుడే అయ్యె । కొంతసేపువుండి । కొంతసేపులేక । మళ్ళా వుండి । మళ్ళాలేక । యీ ప్రకారాన । అచలంలేనేలేదని । నేనేఅచలం అనుకోని । నిద్రలోతాను చేసిన పుస్తకాలతో కూడా । మునిగి । లేచినా । మళ్ళా మునుపటివలెనె । సకలమైన భ్రమలచాతవుండి । మళ్ల భ్రాంతి తిరుగక । క్లేశపడుథాడు । అందుకే యే గురువును అంటె ఆ గురువును నమ్మక । "మూలంలేని యీ గుర్రెరిగే శరీరమనె ఆవరణంలేని వార్నిగా చూచి । వారి ముచ్చట విని । వారినడత జూచి । వారి దగ్గర వున్న శిష్యుల జూచి । ఆ శిష్యులు శాంతి చాత వున్నారో । వారిజాడా కనుక్కోని , వారి జాడా చెప్పకపోయిరా । మీ గురువు యవ్వరు అని అడిగి । వారిజాడా చెప్పిరా । వారి వద్దికి పోయి చూస్తె । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చేశిన శంకరభాష్యం నమ్మి వు న్నారో । లేక । యితర భాష్యాలు నమ్మి వున్నారో । గీతా శాస్త్రమును న మ్మి వున్నారో । యేదైనా వకమత గ్రంధమును నమ్మి వున్నారో । లేక శాస్త్రవాసనా । దేహవాసనా । యితరవాసనలు నమ్మి వున్నారో । వార్నిచూ చి । భూమండలమందు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరంలేని అచల స్వ

Dr K Dayanandaswamy eBooks



చూపుకుంచూ । యెన్నటికీ । భ్రాంతి తీరకుండా । తానె ముందరపడి । అ చలాన్ని స్మరించక । చలమెస్తి రమని । మళ్లాకొందరు నమ్మకపొయ్యేరని (అద్వైతశిద్ధాంతం) శరీరం అబద్ధం । నేను నిబద్ధి అనిన్నీ।కల్పించి । మళ్లా మరివక ప్రకారం (విశిష్టా ద్వైత శిద్ధాంతం) నేనూ శరీరం వక్కటె అని కొందరితో (ద్వైతశిద్ధాంతం) నేను వేరే । నాకంటేవేరే యీశ్వరుడు వున్నా డని । తాను చేశిన సృతులు । ముందరపెట్టుకొని । కీచులాడుకొంచూ ।యి దినిబద్ధి । అది అబద్ధం । అనుకొంచూ । సార్వకాలం యీ గు రైరిగేశరీరం నేను అనుకుంచూ । వివేకం । అవివేకం అని । నిబంధనలు చేసుకుంచూ । గురువూ । దేవుడూ । నేనూ।వక్కటెఅని తెలుపుకొంచూ । అదియేలాగంటె మహాకఠినం అనుకొంచూ । మహారహస్యం అనుకొంచూ । నేను యీ గు రై రిగే శరీరమె । దేవతా యీ గు రైరిగే శరీరమె । నీవు యీ గు రైరిగే శరీ రమె। అని చమత్కారాలు చేశి చూపి । మూలంలేని యీ గు రైరిగే శరీరమె చేశిన గ్రంధాలు। పుస్తకాలు । వినిపిస్తూ । అన్యోన్యం సంతోషం పడుకొంచూ। కొన్నాళ్లకు । తానూ ।దేవతా యేమీ లేకపోతె । అప్పుడు గాఢానిద్రలో ము ణిగి పోయినట్టు పోఛాడు । యింతేకాని । వున్నది వున్నట్టు పడకపాయె । మూలం లేనిది । యిదియని తెలియకుండా। "అందరూ గు రైరిగే శరీరానకు కారణం వున్నది అని । భాష్యాలుచేసినారు । గనుక । పుట్టని చావని అచ లం వారు కారు । మందికాకుండా । మద్యను అరికట్టినారు । భాష్యాలనే తాళ్లతో । యీ గు రైరిగే శరీరాన్ని । ఘట్టిగా కట్టివేశినారు । తనకు యెప్పు డు సమాధానమైతే । అప్పుడు తాళ్లతోకూడా మునిగి । కొంత సేపటికి మ ళ్ళా తేలుచుంది । మళ్ళా మళ్ళా సకలమైన చమత్కారాలు చేస్తుంది । యిం తేకాని । గురువు కావలెనని కోరదు । తన మతం తనకే । నమ్మతంగాని । యేమతం నమ్మదు । భూమండలంలో । శరీరం లేని వారు వున్నారని । యెవ్వరూ యెరుగరు । చెప్పినా నమ్మరు । తనకు శక్యంకాదు । అందుకే భ్రాంతిలేని గురువు దుర్లభం।" అందరివలె వుంఛాడు । నమ్మిక వుండదు । విడచిన వారు దొడ్డవారు । అందరివలె వుంటె అందరివంటివాడే అని। అని పిస్తుంది । గాని । శరీరం లేని వాడని । అనిపించదు । అత్యంత గురుసాం

Dr K Dayanandaswamy eBooks



ప్రదాయంలేని వారు । గనుక । యీ రహస్యం । అద్వైత శిద్ధాంతం వంటి దిగాదు । యిదే కాకుంటె యే శిద్ధాంతమునకూ । మూలంలేదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె । సకల శిద్ధాంతాలకూ మూలం । యీ గుర్తెరిగే శరీరం వున్నంతశేపూ । సమస్తమైన లీలలూ అనుభవింపబడుఛావి । రెంటో దాని చేత అనుభవింపబడదు । అనుభవించేవాడు వక్కడే గనుక । అంతా బ్రహ్మానుభవమె। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వక్కటె గనుక । అనుభవంచాత అనుభవింపబడుఛావి । గనుక । అంతా బ్రహ్మానుభవమె । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతశేపూ అనుభవం । యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు అని । యెప్పుడువింటె । అప్పుడు పుట్టని అచలం స్వతసిద్ధం । అయి వున్నదిగనుక । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంచాత సాధ్యంకాదు । అచలం స్వతసిద్ధమై వున్నది గనుక । యీ ఆవరణంలేకుంటె । పుట్టని చావని అచలమె వున్నది । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమును । విడిపించే గురువు వుండెనా । అతి సులభం, మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చేసిన పుస్తుకాలు । విని నమ్మినా । దీనివంటి చంచలుడే అయ్యె । కొంతసేపువుండి । కొంతసేపులేక । మళ్ళా వుండి । మళ్ళాలేక । యీ ప్రకారాన । అచలంలేనేలేదని । నేనేఅచలం అనుకోని । నిద్రలోతాను చేసిన పుస్తకాలతో కూడా । మునిగి । లేచినా । మళ్ళా మునుపటివలెనె । సకలమైన భ్రమలచాతవుండి । మళ్ల భ్రాంతి తిరుగక । క్లేశపడుఛాడు । అందుకే యే గురువును అంటె ఆ గురువును నమ్మక । "మూలంలేని యీ గుర్తెరిగే శరీరమనె ఆవరణంలేని వార్నిగా చూచి । వారి ముచ్చట విని । వారినడత జూచి । వారి దగ్గర వున్న శిష్యుల జూచి । ఆ శిష్యులు శాంతిచాత వున్నారో । వారిజాడా కనుక్కోని , వారి జాడా చెప్పకపోయిరా । మీ గురువు యవ్వరు అని అడిగి । వారిజాడా చెప్పిరా । వారి వద్దికి పోయి చూస్తె । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చేశిన శంకరభాష్యం నమ్మి వున్నారో । లేక । యితర భాష్యాలు నమ్మి వున్నారో । గీతా శాస్త్రమును నమ్మి వున్నారో । యేదైనా వకమత గ్రంధమును నమ్మి వున్నారో । లేక శాస్త్రవాసనా । దేహవాసనా । యితరవాసనలు నమ్మి వున్నారో । వార్నిచూచి । భూమండలమందు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలేని అచల స్వ

Dr K Dayanandaswamy eBooks



రూపులు వున్నారవ । వారి ఆచారమేమి । వారి శాస్త్రాలు యేమి । వారు రారా పోరా । వారి జాడా యేలాగు । వారు పుట్టినారాలేవా । వారికివేద శాస్త్రాలు ప్రమాణమా । అప్రమాణమా । వారికి తల్లి । దండ్రి । భార్యా । బిడ్డలు ।వున్నారా లేరా । వారికి కులగోత్రాలు వున్నవాలేదా । వారు యేలాగు పుట్టిరి । వారి మూలము యేమీ । అచలంయేలాగు । ? వారు యెవ్వరో కాని । వారి మూలంనాకు తెలియదు । పుట్టని చావని అచలం వున్నాదని చెప్పి । యేమీ లేకపోయిరి । యేది అని అడుగు దామంటె । యెక్కడ చూచినా అచలమె వున్నది । మొదలు లేదు కొనలేదు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం యేమీలేదు । సముద్రంలో వాడ మునిగినట్టు । భూమండలం మునిగిపాయ । నాతోకూడా యే సిద్ధాంతం। యేమిలేకపాయ । ఇది యేమి।ఆశ్చర్యం। కలలోదేహంవలె । యీ గుర్రెరిగే శరీరం యేమీలేదు । అందుకే యీ గుర్రెరిగే శరీరం మూలం లేనిది । కలలో యేనుగ యెక్కడి నుంచి వచ్చెనో । యెక్కడికి పాయనో । అట్టె చూస్తె । అంతా అచలమె । యీ గుర్రెరిగే శరీరం యేమీ లేదు । అందుకే అచలానకు శరీరం లేదు । శరీరం లేకుండంగానే । అచలం। అందుకే పుట్టని చావనిది । అందుకే । మూలంలేని యీ గుర్రెరిగే శరీరానికే । సకలభ్రమలూ । అందుకే । అచలులు । యిదికాక । యే శిద్ధాంతం నమ్మినా । రాకడాపోకడా తప్పదు । అందుకే భ్రాంతిలేని త్రోవ దొరికేది కఠినం । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం వున్నదని చెప్పినా । లేదు ।లేదు అని చెప్పినా భ్రాంతిపోదు । యిషువంటి గురుసాంప్రదాయం దొరికితె । మూలం లేని యీ గుర్రెరిగే శరీరం యేమీలేకుండా । సూచన చేస్తారు । చేస్తె । వక్కటైనా భ్రాంతి వుండదు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చెప్పిన మాట । వక్కటి విన్నా । మునపటి వలెనె సకల నిశ్చయాలు । సకల సంశయాలు । వుండి బాధిస్తూ వుంచావి । ఆవరణం లేని గురువు ఆయనా । ఆవరణం లేకుండా చాస్తాడు । వినేవారికి । భ్రాంతి రహితంకాకుంటె చెప్పేవారిదే జాడ్యము । యీ వుపదేశం।మునుపు యెవ్వరి దగ్గరా తెలుసుకోక । తనదగ్గరకు వచ్చిన వారికి చెప్పితే ।శీఘ్రంగా అతుకుచుంది । శాస్త్రవాసనగల శిష్యుడు ఆయనా । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చేశిన । శాస్త్రాలలో వున్నట్టు చెప్పేది । యీ గుర్రెరిగే శరీరం । మునుపు। యేలాగుతాను

Dr K Dayanandaswamy eBooks



చెడకుండా చేసుకొన్నాడో । ఆలాగే చెప్పేది । వచ్చిన వారి అభిప్రాయం కొద్దీ చెప్పేది । "యీ రాజమార్గం చెప్పితె జన విరోధం।" మూలంలేని యీగు రైరిగే శరీరం చేసినట్టూ చెప్పితె। తెలిసినవాడె అని జనరంజకం । ఇందుకు సమ్మతము ॥

శ్లో॥ సత్యం జనవిరోధాయా । అసత్యంజనరంజకం ॥
ఆసనేనసురవిక్రంతి । దధీక్షీరె గృహేగృహే॥

గద్య॥ ఇతిశ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే
వేదాంతవిచారణే । ఉత్తరభాగే చైతన్యని
రసనప్రకరణంనామ ప్రథమోధ్యాయం
సంపూర్ణము

# ద్వితీయోధ్యాయ ప్రారంభః

## మతాల లక్షణం

మూలంలేని యీగు రైరిగే శరీరం । తనకూ తనవంటివారికీ, సమాధానం అయ్యేటట్టు । నా నామతాలు । అనేకశాస్త్రాలు । అనేకశ్రుతులు । అనేక భాష్యాలు । కొందరికి వకతీరు । కొందరికివకతీరు । యెవ్వరిది వారికిదొడ్డది

Dr K Dayanandaswamy eBooks



అని । సమాధానంచేశి । తనమూలంతెలియకుండా । ఆచార్యస్వాములు అని పేరు పెట్టుకొని। కొన్ని। యీమూలంలేని యీగు రైరిగే శరీరమె । మధ్వమత మని । కల్పించినది। ఇదే భాగవతసాంప్రదాయం। నాదిఅనివకభాష్యంచేశినది। మూలంలేని యీగు రైరిగే శరీరమె। నేనుమ్లేచ్ఛురాలనని । మ్లేచ్ఛశాస్త్రిలు । మ్లేచ్ఛభాషచాత । చేశినది । యింతేకాని పుట్టనిచావనిఅచలం । శరీరంలేనిది గనుక। యేశాస్త్రంచెప్పలేదు। శాస్త్రంచెప్పిన వారికి । చెప్పినట్టూనడవకుంటె కోపం । నడువకుండినా సరె । నన్ను విడువకుండినాసరె । నాకుమూలం లేదని । యెవ్వరుఅనుకొందురో అని । యింతవిస్తారంగాచేశి । చాతపట్టుకొని వున్నా । యీలాగువున్నాగాని । మూలంలేని యీ గు రైరిగే శరీరమె। తప్పున అచలంవున్నదని । వినిబైటపడినా । నీళ్ళలో నుంచి చేపబైటపడి చచ్చినట్టె । "యప్పటి అచలమె । యింతేకాని యేసాధనా । యేశ్రుతి యేయుక్తి । యేఅనుభవమువనికిరాదు ।" మొదలూకొనాలేక । తనకు తానేస్వతసిద్ధమై యున్నది । గనుక । వున్న దేవున్నది। అచలంగాక। రెండోదానికి । మూలం లేదు । యిందుకు భూమండలమందు భ్రాంతిలేని వారు । వున్నారేమో అని। వెతుక్కోవలె । వెతికిచూచి । వారితోకూడావుండి । వారిజాడా కనుక్కోవలె। కనుక్కోక । మూలంలేని యీగురైరిగే శరీరమేనేను । అనినమ్మివుండెనా । 1 అంతరమందు గురైరిగేయముడుకవలె పడిపోథాడు।2బాహ్యమందు గురై రిగే పందివలెవుండి చాస్తాడు । 3 వైరాగ్యంచాత సన్యాసించెనా గురైరిగే గాడిదవలె వుండి చస్తాడు । 4 యోగాభ్యాసంచేశినా గురైరిగే దొమ్మరివాని వలె సాధించివకనాడు పడిచస్తాడు। 5 వాయుధారణచేశితా గురైరిగే పాము వలె వుండిచస్తాడు । 6 కర్మాలుచేశినా । గురైరిగేపంచ బ్రాహ్మలవలె । 1 చాకలివానివలె । 2 మంగలివానివలె । 3 కుమ్మరివానివలె । 4 మేదరి వానివలె । 5 మాదిగవానివలె । వుండిచస్తాడు । యేమిచేశితా । మూలంలేని యీగు రైరిగే శరీరంయేమీలేదు । అనిచేశినవాడే అచలుడు । యీగురైరిగే శరీరం యేమీలేదు । అని సార్వకాలం యెడతెగక । నిద్రవచ్చినదాకా ప్రతి దినంమరువక । చచ్చినదనుకా ।అభ్యాసంచేసినవాడు పుట్టనిచావని అచలం గాని । మరివకటికాదు । యిదినమ్మినవారికి । రాకడాలేదు । పోకడాలేదు । యిదిగాక యీమూలంలేని యీగు రైరిగే శరీరంచేశిన । మర్యాదావినెనా ।

Dr K Dayanandaswamy eBooks



గుర్తెరిగే పెద్దపులివలె వుండిచస్తాడు। మూలంలేని యీగుర్తెరిగే శరీరం చేసినమర్యాదా। యెదీనమ్మరాదు। నమ్మేనాసంకెళ్ళుతగిలినట్టె। మోక్షభ్రాంతి అయినా। బంధభ్రాంతి అయినా। తగిలి। శాస్త్రవాసనచేత। లోకాంతర గమనమైన తగిలి। దానంతవాడై। నరకమనె శరీరాన్నివిడువబడక। మునిగేదితేలేది। "సుషుప్తి అనే అంధకారంలో। సుఖమనెదురాశచాత। మూలంలేని యీగుర్తెరిగే శరీరంతప్పినా। తప్పకుండా ఆతుకుబెట్టుకొని। నేనుదొరనని గుర్తెరిగే యేనుగవలె।వుండిచస్తాడు।" శీఘ్రంగా యీగుర్తెరిగే శరీరంలేని। అచలం అయివున్న గురువును। వెతుక్కొనేది। వెతుక్కొని వంచన లేకశేవజేసి। వారియెంగిలి తినుకొంచూ।

### పది ప్రశ్నలు :-

1. క్రియాశూన్యంయాలాగు ?
2. భోంచెయ్యక పోవటంయాలాగు ?
3. జన్మరాహిత్యం యాలాగు ?
4. యీగుర్తెరిగే శరీరానకు ధొరయెవ్వరు ?
5. గ్రందాలు యెవ్వరుచేశినారు ?
6. పుట్టనిచావని అచలం చేశిందా। మూలంలేని యీగుర్తెరిగే శరీరం చేశిందా ?
7. పుట్టనిచావనిది వకటి। పుట్టిచచ్చేది వకటి! రెండూవున్నవె। వక్కటి వున్నదె ?
8. జగద్భ్రాంతియెవరికి వచ్చింది। యెవరికి పోయింది ?
9. వక్కటె అనికొందరు అంచారు। ఆవక్కటి యెషువంటిది। యెక్కడ వున్నది ?
10. అదీనేనూ వక్కటె అంఛారు। పుట్టేవాణ్ణి చచ్చేవాణ్ణి నేను అయితిని' పుట్టనిచావనిది। అది అనిరి। అదివేరె యిదివేరేనా। అదియిది వక్కటేనా ?

Dr K Dayanandaswamy eBooks



యీవది ప్రశ్నలు అడిగితెలుసుకోవలెను॥ చప్పశక్యంగాని ప్రశ్నలు। యెవ్వరూ భ్రాంతి పుట్టకుండా చెప్పరు। యేభాష్యాలు భ్రాంతిలేకుండా చెప్ప లేదు। యెటువంటి వారికి చెప్పగానేపోవద్దా 1 నిప్పుదగ్గరకుపోతే చలి పోయినట్లు వుండవలె। 2 దాహానికి పుచ్చుకుంటె। దప్పితీరినట్టు యుండ వలె। 3 భోంచేస్తె ఆకలితీరినట్టుయుండవలె। 4 ప్రవాసంనుంచి యింటికి వస్తే। ఆయాసం పోయినట్టుయుండవలె। 5 రోగిష్టిమందు పుచ్చుకొంటె। రోగంపోయినట్టు యుండవలె। అన్నిసరేకాని। దాటించేవాడు। ఘట్టివాడు కావలె। అయినా। దాటెవాడు చెప్పినట్టూ వినవలె, వినకవాడ మీదనుంచి దుమికితే వాణ్ణి యేమిచెయ్య ? వానికేభయం వుండవలె। సార్వకాలం గురు శేవవిడువక వుండవలె। భార్యశేవ। కొమాళ్ళశేవ। ప్రభువులశేవ। చేస్తే కాని స్వాధీనంకారు। వారివలెకాదు। దీర్ఘకాలం శేవచేతగాని। భ్రాంతి రహితం కాదు। భ్రాంతిరహితం అయ్యేయుక్తి।

1. అద్వైతంవలెగుర్తెరిగే చైతన్యం నీవుఅన్నట్టు కాదు
2. చిత్తులో చిత్తువిశిష్టం అన్నట్టుగాదు.
3. ద్వైతం వున్నది అన్నట్టుగాదు.
4. అంతాచైతన్యమనె సమరసజ్ఞానము కాదు.
5. నేను గుర్తెరిగే వాణ్ణి గనుక। అపరోక్ష జ్ఞానం అన్నట్టుగాదు.
6. గుర్తెరిగేవిషయీ అన్నట్టుగాదు.
7. గుర్తెరిగే జ్ఞానమే। బ్రహ్మము అన్నట్టుగాదు.
8. నీవేగుర్తెరిగే వాడవు అన్నట్టుగాదు.
9. యీగుర్తెరిగే దృక్కుగాదు.
10. గుర్తెరిగే సాక్షిగాదు.
11. గుర్తెరిగే సాక్షిణి అన్నట్టుగాదు.
12. మోక్షమనే భ్రాంతి అన్నట్టుగాదు.
13. బంధమని భయపెట్టినట్టుగాదు.

Dr K Dayanandaswamy eBooks



యీగు ర్రెరిగే శరీరంయేమీ లేదు అని చెప్పే । సమాధానం చేసేవారు దుర్లభం । యీ గుర్రెరిగే శరీరానకు మూలం వున్నదని చెప్పేమూర్ఖులు విస్తారం । స్వప్న దేహాలకు మూలంలే్ట్టే । యీగు ర్రెరిగే దేహాలకు మూలం లేదని। యెంతవారికీ తెలియదు । మూలంలేని యీగు ర్రెరిగే దేహమే । నాకు మూలం వున్నాదని । అన్నాది । నమ్మవలెనని । నన్ను యేమీలేదు అని । నీళ్లలో నుంచి చేపనుబైటవేశినట్టు। వేశిరని। నేనే నాకు మూలం వున్నాదని చెప్పుకొన్నా । పుట్టనిచావనిది । మొదలూకొనాలేని అచలంగనుక । నా వంటిది కాదు । నాజోలేదానికిపట్టదు । మొదలూకొనాలేని నేను । అచలం లోనేయుండి । యిన్నివింతలు । యిన్నిశాస్త్రలు । యిన్నిఅవతారాలు యెత్తు కుంచూ । వున్నాను । నామూలంయెవ్వరూ యెరుగరు। నేనురాతినిదేముడని పించి తీర్థాలుసాగించేదాన్ని । కట్టెను దేముడనిపించి । అందరినీ రప్పించే దాన్ని । నాజాడనాకే దెలియదు । మందికి యేమీతెలుసును । నాకునేనేకాని యెవ్వరితోటిప్రయోజనములేదు । నాకునేనేవుంచా । నేను యేమీలేదు । నాకు నేనే మూలం । సముద్రంలోచేప వున్నట్టువున్న । మొదలుకొనాలేని అచలం పుట్టదు । చావదు। సార్వకాలం వక్కటిరే। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం వున్నట్టెవుంచుంది । యేమీలేదు । 'భ్రాంతిలేనట్టు చేప్పేగురువు దుర్లభం' । భ్రాంతిలేని గురుసాంప్రదాయం । యక్కడవున్నాదో। అది వేదశాస్త్రాలిల చేత అవుచుందేమో అంటె । గుర్రెరిగే శరీరం సర్వమని వున్నాది । గనుక । సార్వకాలంవికారం తప్పదు । అదేమీఅంటె । మూలంలేని యీగు ర్రెరిగే శరీరంచేశింది । గనుక మొదలూకొనాలేనిది । పుట్టనిచావనిది । యేమీయెరు గదు । గనుక । యేమీచేయ్యదు । సమస్తం యీమూలంలేని । యీగు ర్రెరిగే శరీరానికే తోస్తుంది । "యీగు ర్రెరిగే శరీరంయేమీలేకపోతే । యేమీలేని అచలం స్వతసిద్ధమై వున్నది గనుక ।మూలంలేని యీగు ర్రెరిగేశరీరంయేమీ లేదు అనిసంతతం । విడువకూడదు । యిదేషోడశాక్షరీ మంత్రం । మూలా భావమిదంజ్ఞాతం న శరీరంనకిమపి । ఆద్రం । మూలంలేని యీగు ర్రెరిగే శరీరంయేమీలేదు । అని ఆవరణ పర్యంతం । వుండవలెను । వుండెనా । పుట్టనిచావని । అచలం । స్వతశిద్ధం ।" దానికి మొదలూకొనాలేదు । సార్వ కాలంవక్కటిరే।అచలంయెక్కడవున్నది అంటె। మూలంలేని యీగు ర్రెరిగే

Dr K Dayanandaswamy eBooks



శరీరంయేమీలేదు । అని సంతతం । సార్వకాలం । అభ్యాసంచేశెనా । వక్క్రైనాభ్రాంతి వుండదు । వున్నదే వున్నది । వున్నదానికి రాకడా పోకడా లేదు । పుట్టనిచావనిదిగనుక॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే । ఉత్తరభాగే, చైతన్య
నిరసన ప్రకరణన్నామ ద్వితీయోధ్యా
యం సంపూర్ణము.

ఓం



# తృతీయోద్యాయం ప్రారంభః

## ద్వి॰యు స్వప్నం

నీకు యేమీకావలె ? రాకడాపొకడాలేనిదీ । సార్వకాలం వక్కతీరుగా యున్నదీ । మొదలుకొనాలేనిది । పుట్టుకాచావూలేనిదీ । సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ। చలించకతనకుతానే స్వతసిద్ధమైవున్నది। దాన్ని సూచనకావలె। సూచనచేస్తాగాని మళ్లాఅడుగవు

Dr K Dayanandaswamy eBooks



గదా । మళ్లాఅడుగ । నేనేమైనా చదువుకొన్న మొగవాణ్ణేనా । నాకు ఇది మాత్రం సూచన అయితే । సరి । అప్పైతే । నీవుయేమి । మూలం లేని యీ గుర్రెరిగే శరీరంనేను । యిప్పుడుయేతీరుగా అడిగినావో । ఆతీరుగా వున్నదో లేదో । అని సంశయంలేదుకదా । కోటిమాట్లకూ వున్నది । అప్పైతే అమ వంటిదానియందే నీవు వున్నావు । సరే, సరే । ఘట్టిగా వున్నదిగదా । కోటి మాట్లకూవున్నదిగదా। కోటిమాట్లకూ వున్నది। నాకు యేమి విచారంవున్నా। యేమీలేదు । కొనకూయేమీలేదు । ఆలాగేకాము । యిప్పుడుకలలో వచ్చిన యేనుగలుమేలుకొంటె యాలాగుయేమీలేదో । ఆలాగే । యిప్పడైతే । సర్వ కాలంవున్నది । అదిలేక సముద్రంవలెవక్క తీరుగా వుండవలే । యేమీ । అప్పైతే అది యేమీలేదు । కేవలం అచలమె । సార్వకాలం వక్కతీరే । వ్యవహారంయాలాగు । యవ్వరికి । యేమి । అన్నా । ఆశ్చర్యం యిది ఆశ్చర్యమె । యేమీలేదు। అనేటందుకు యేమీలేక పాయ । యిఘయాలాగు అన్నా । యిదియంత ఆశ్చర్యం । 'యిదిగురు స్వామికే తెలియవలెగాని '। అనరాదు । వారికి శక్యంగాదు । బహుకఠినం । అమవంటి వారితో కూడా వుంచి । చూడవలె । చూచినాశఖ్యం । కానట్టెయున్నది । అన్నా । అందుకే బ్రహ్మవిద్య అతిసులభం । అతికఠినం । స్వామీ । నాకుచాలు । నాకు స్వభావమె। శరీరమనే వ్రణంవుండె కలలోయేనుగు మేలుకొంటె। యేలాగో ఆలాగే । తనకు తానె యేమి లేదు । అని యేలాగు దృఢమో ఆలాగే । మీ సూచనచాత మూలం లేని యీ గుర్రెరిగే శరీరం। ఆలాగు అయనా సార్వకాలంవక్కతీరే । సరేకదా । సరే, సరే । చాలుశాభాసు। చదువుకొన్న వారికంటె । నీవుదొడ్డవాడవు । యీలాగు వుంచవద్దా । అమ్మా' యిఘవంటి వారు । యేలాగుఅంటె ఆలాగునడువరుగదా । యిది ప్రమాణమనినడువరు గదా । యిదిఅప్రమాణ్యమని విడువరుగదా।అయ్యాయిన్నిటికీమూలం యేమో అదేకలలో యేనుగ । మేలుకుంటె తనకుతానే దృఢం అయ । యేదివున్నదో అదేవుండె । యిఘముచ్చటవద్దు ।చాలు । చాలుస్వామీ । యెక్కువముచ్చట ఆడేటందుకు । మూలంయేమీలేదు । అనిసిగ్గు యుండవలె । అయ్యా । హాపీఅనె । వూరకె అది వున్నది అంటె వుండిపాయ । వున్నది వున్నట్టు సూచనఅయిన వారికి । ముఖంచెల్లదు । మునపటివలె చలామణిలేదు

Dr K Dayanandaswamy eBooks



చెల్లనిరూపాయి వలెనె। రాగిరూపాయిపాటిదికాదు। యిందుకు అనుమానం లేదు। అన్నా। అబద్ధాల పుస్తకంవలెనె। ఆలాగుకాదు। యిది అపాటిది కాదు। మూలంలేని యీగు రెరిగేశరీరానకు మూలంలేదు। బదులులేదు। యీలాగుపుండవలె। నిజగురు సాంప్రదాయం।

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే। ఉత్తరభాగే, చైతన్య నిరసన
ప్రకరణన్నామ, తృతీయో ద్ధ్యాయం
సంపూర్ణము.



# ఓం

# చతుర్థోధ్యాయం ప్రారంభః

## తృతీయస్వప్నం

మరిహోనాడు। కలలో ఆడమనిషి వచ్చి।నాకు వక్కటైనా సాధన చెయ్యండె। తనకు తానె। స్వతసిద్ధమై వున్న దాన్ని। సూచన చెయ్యండి అనె। అంటె యిదియంత। అనంగానె। నూరుదొమ్మరిగెడల। యెత్తుగల యేనుగ। చౌడోలిరాజు కూడా వచ్చె।దానిమీదనే। పెద్దచెరువులు।రాజులు। గుఱ్ఱాలు। అనేక ఫిరంగీలు। తోపులు। తుపాకులు। అనేకమైన ఆడవాం

Dr K Dayanandaswamy eBooks


ళ్లు । దాని మీద చిన్న చిన్న యేనుగలు । దానిమీదనె । వంటలూ । భోజ నాలు । నిత్యానూరు వేల పుట్లకైనగలు । పదివేలమంది ఆడవాండ్లు లెస్సా రాళ్ళు । లేకుండా బాగుచేసి । పెద్ద గోనె పట్టాపరచి । ముందర పోస్తె । మూడు ఘడియలకు పలహారం చేసేది । చేశిన తరువాత । తూర్పుసముద్రం వద్దికితోలుకుపోతే । వొక్కబొట్టు లేకుండా పీర్చేది । మళ్ళా తోలుకవచ్చి । పదివేలమంది । యినుపగొలుసులు వేశి । కట్టివేశి । లక్షచరుకు మోపులు ముందరవేస్తె । తినుకుంచూ వుండేది । యీ గురువు గాభరా అయ్యి । చూస్తూ వుండేది । వుండంగానే । ఆడదివచ్చి' అయ్యా । శీఘ్రంగా । పుట్టని చావనిది । మొదలూకొనాలేనిది । సార్వకాలం వక్కతీరుగా యున్నది । నాకు శీఘ్రంగా సూచన చెయ్యండి అనె । చేస్తె యేమి అనె । దాన్ని వుండ జూచి । సకలభ్రమలకూ । మూలమైన యీ గుర్రెరిగే శరీరాన్ని విడిస్తె । శరీరం లేని అచలమె వుంటుంది అనె । యేలాగు విడుస్తాను అనె । యిది కఠినం లేదు । అది వున్నదని నమ్మిక అయితె సరి । నీకు నమ్మిక అయితె సరి । నీకు నమ్మిక లేకుంటె । యాలాగు । అది పుట్టని చావనిది అయితె సరి । యిషువంటి మూడులకూ సంశయం వుండదు । అట్లైతె విను । పుట్టని చావనిది । సకల దేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్త మైన వస్తువులయందూ । చలించక । సార్వకాలం వక్కతీరుగానే ।మూలం లేని యీ గుర్రెరిగే శరీరం రాక మునుపు । వున్నది । యేమి । అషయితె కనుక్కొంటి । కనుక్కొంటె । మళ్ళా ।సూచన చెయ్యుమా । యిషువంటి మూలం లేని గుర్రెరిగే శరీరాలు అనేక కోట్లు రానీ । పోనీ । దానికి యేమీ భావం లేదు । అదె అంటె సార్వకాలం అచలమే గనుక । అట్లైతె సరె । అయ్యా మీరు యెంత వారు । అని అంటె । నేనేమి । నాకంటె అధికం యీ యేనుగను చూడుమనె । అంచూయుండంగానె ।అనేక యుద్ధం ఆయ।అయితె యెక్కడివి అక్కడనె । అడ్డంపడె । అయ్యా । మీరు సూచన చేశినఅచలం। వక్కతీరుగానె వున్నది అయ్యా । అనె । వున్నదిగదా అనె । పుట్టని చావ నిది । సకల దేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమయిన వస్తు వులయందూ । చలించక । ఘట్టిగా వున్నది । అనె । అషయితే సరేకాని । వక్కకార్యం వున్నాది అనె । చెప్పండి । అనె । మూలంలేని యీ గుర్రెరి

Dr K Dayanandaswamy eBooks



గేశరీరం యేమీ లేదు। అంటె యెందుకు సమాధానం లేదు। యిదే కోటి మాట్లకూ సత్యం। సత్యం। అనె। తలుకులతోటి నాలుగుకోట్లు మొహిరీలు। తెచ్చి ముందర పెట్టంగానె। యీ గురువు మేలుకొనె। మేలుకొంటె ఆ యేనుగ యేమీ లేదు। ఆడదియేమీలేదు। యెప్పటి అచలమనె గురువువుండె। అయినాగాని శాభాసు। ఘట్టిదానవు। ఆయేనుగది గొలుసు అయినాలేదు। అలద్ది అయినాలేదు। తిన్నశనగలు యేమాయెనో। తాగిన నీళ్ల యేమాయెనో। ఆదివున్నస్థలం యేమానో। చూతామంటె యెమీలేదు। అలాగే మూలంలేని। యీ గుౖరెరిగే శరీరంయేమీలేదు। అనిరాద్ధాంతం। రాద్ధాంతమే శిద్ధాంతము। అషైతె సరె స్వామీచాలు॥

శ్రీ అరిగేరామస్వగురు చరణార విందార్పణమస్తు॥

గద్య ఇతి॥ శ్రీ మద్గురు శివరామ దీక్షిత ప్రభావే।

వేదాంత విచారణే। ఉత్తరభాగే।

చైతన్య నిరసన ప్రకరణంన్నామ

చతుర్ధోధ్యాయం ,సంపూర్ణము.

ఓం

# అథవుపదేశ ప్రకరణ ప్రారంభః

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య। మామేకంశరణంవ్రజ।
అహంత్వా సర్వపాపేభ్యో, మోక్షయిష్యామిమాసుచ॥

టీ॥తా॥ హేమనుష్యుడా। సమస్తమైన ధర్మా ధర్మాలు। గలయెరుక అనె అహంకారాన్ని। సమూలంగా ఆచార్యకటాక్షంచాత। పరిత్యజ।

Dr K Dayanandaswamy eBooks


పరిత్యాగం చెయ్యిమా । వొక్క అహంకారంలేని । మాం । నన్ను గురుమూలంగా । శరణంవ్రజ। నాకంటె అన్యులులేరని నమ్మిక । నమ్మటమే శరణుసుమా । అహంకారములేనినేను । త్వాకారమైన చిద్రూపమైన । నిన్నువిడిపిస్తాను ।మాసుచ । లేకపోతావుఅనిదుః । ఖపడకుమా॥

యెరుకనాకే యెరుక । నేను యెరుగుదును । నేనుయెరుంగను । అని వున్నాదిగనుక । అహంకారమె జ్ఞానం । అహంకారం తోటిసర్వంపాయ । గనుక । నమస్కారం చేసేవారులేరు । నమస్కారంలేదు । అదివైష్ణవ శిద్ధాంతం॥ శైవశిద్ధాంతం యీలాగే। వైదీకం యీలాగుకాదు। చరమార్థంతో కూడా తిరుమంత్ర ద్వయంవడిసె । అహంకారంతోటె అన్నిపాయె । జ్ఞాన భక్తివైరాగ్యాలకు మూలంలేదు । చెప్పందియేదో । వినందియేదో । చూడంది యెదో । యెరుకమరుపులేందియెదో । నేననే అహంకారంలేందియెదో । నీవని యెరుకలెందియెదో । దేహమువున్నదోలేదో । అని సంశయంలేందియెదో సమస్తమైన వ్యవహారాలు లేందియేదో । స్త్రీపురుషనపుంసకరూపంగాంది యేదో । పుట్టుకాచావుయెరుగందియేదో । ప్రకృతిఅనె శబ్దంలేంది యేదో , వర్ణాశ్రమాలను యెరుగందియేదో । ధర్మాధర్మాలను యెరుగంది యెదో , పుణ్యపాపాలువర్తమానాలు యెరుకలేంది యేదో । ఖర్మజ్ఞానం లేందియేదో । సార్వకాలం జీవజగద్భావంలేంది యేదో । వాసనత్రయంలేందియేదో। శ్రవణ మననదిధ్యాసలనుయెరుగందియేదో । జాగ్ర । స్వప్న । సుషుప్తి। తుర్యావస్థలు । వున్నవనియెరుగంది యేదో । సగుణనిర్గుణాలు గాందియేదో , బంధమోక్షాలులేందియేదో । నేనుగాందియేదో । నేనూనీవు అనే జ్ఞానరహితమైందియేదో । ఆకాశాది భూతాలను యెరుగందియేదో । విషయీ । విషయాలను యెరుగంది యేదో । పైన సాధన రహితమైందియేదో । సర్వద్వంద్వరహితమైందియేదో । నేను మేనులరహితమైంది యేదో । జడాజడాలను యెరుగందియేదో । లోకాంతరాపేక్ష రహితమైంది యేదో । సదసత్తులుగాందియేదో । సుఖదుఃఖాలు లేందియేదో । జ్ఞానభక్తివైరాగ్యాలు లేందియేదో । మేమీలేదని యెరుగంది యేదో । గురు శిష్యభావరహిత

Dr K Dayanandaswamy eBooks



మైందియేదో । తల్లి । తండ్రి । లోకాలు । దేవతలు । వేదాలు । శాస్త్రిలు । పురాణాలు । సూత్రాలు। యితిహాసాలు । ధొరలు । దొంగలు । బ్రహ్మ హత్యాది మహాపాతకాలు। బ్రహ్మణులు। మాదిగలు। వ్యాసాది మహారుషులు। సంధ్యావందనాది నిత్యనైమిత్యాది ఖర్మాలులేంది యేదో । అదితానని యెరుకలేని స్వరూపం । అటువంటిదాన్ని । భగవాన్లు మొదలైన వారు యెరుగుదురు । అటువంటివారు సార్వకాలం అయ్యేయున్నారు । యెవ్వరూ యిప్పటికి । అటువంటి స్వరూపంకాలేదు । స్వతసిద్ధమైంది గనుక । సార్వ కాలంకల్పనా రహితమైనదానియందు । కల్పన వున్నట్టూలేనట్టూ । వుండె మాయచాత । కల్పనతోచ బడ్డట్టు । అవుతుంది । గురుసాంప్రదాయం । వున్నదివున్నట్టూ తెలుపక । శ్రవణాదులలో ప్రవేశింపబెడితె । శాస్త్రిలనే బొందల్లోతట్టి। భ్రాంతివిస్తరిస్తూ । అదిఅవును । యిది కాదు । అంతాఅదే నేనేఅంతా । అంతానేనే । అనే అహంకారమనె యెరుకచాత । అదివున్నంత శేపూ । యీలాగు అనుకోని । అదిలేకపోతె । దాంతోటేలేకపోధా । మళీ। అది వున్నట్టు వుంటే । భ్రాంతిబోక । దరిదొరుకక । కాలంగడిపెనా । జననమరణభ్రాంతి వున్నట్టు । వుంచుందష । సార్వకాలంయేక ప్రకారంగా వున్నదానికి। భ్రాంతివున్నదోలేదో। నిర్ణయంచేశెనా। అందరివంటిభ్రాంతుడే । అహంకారంతదైక్యం అయినట్టు అవుచుంది । యిందుకొరకు శీఘ్రంగా వున్నదివున్నట్టూ తాత్పర్యమాయెనా । శతృక్షయమైనట్టు । అమతర్వాత ।। తాత్పర్యానకు మూలంవుండదు । సుఖదుఃఖరహితమై । ఆదిమధ్యాంత। రహితమై । వుంధావు । రాకడాపోకడాలేదు । స్వరూపస్థితికంటె । మరి వొకటి అధికంవున్నదని । అహంకారం వున్నదోలేదో । వున్నదని యెరిగితే జ్ఞాని । యెరుగనంటె అజ్ఞాని । వున్నదోలేదో అంటె సంశయం । యేమీలేదు అంటె బౌద్ధుడు । సార్వకాలం మూలంలెని పరాప్రకృతి స్వరూపమే॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే । ఉత్తరభాగే ఉపదేశ ప్రకరణంన్నామ
ప్రథమోధ్యాయః. సంపూర్ణము.

శ్రీ అరిగే రామస్వగురు చరణారవిందార్పణ మస్తు॥

Dr K Dayanandaswamy eBooks

॥ ఓం ॥

# ద్వితీయోధ్యాయః

## ★ చతుర్ధ స్వప్నము ★

మళ్ళా కలలో వక స్త్రీ వచ్చె। వచ్చి। మీరు యెవ్వరు అని అడిగె యెవ్వరైతెనేమి అనె। యేమీలేదుగాని। అయ్యా। మీరు వక్కరే వున్నారు యేమి అనినాకు సంశయం అనె ?। నీకు యేమిశంఖ। నీవు వున్నావు గదా। అనె। నేను యిప్పుడు వస్తి। నేను రాక మునుపు। వక్కరూ యాలాగు వున్నారని। నాకు సంశయం అనె ?। పుట్టిన దానికల్లా భయం కద్దు అనె। అష్టైతె పుట్టని చావనిది వున్నాదా ?। అనె। అది వుండంగానె భయం లేక వున్నా। నేను సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। చలించక సార్వకాలం వొక్కతీరుగా।అష్టైతె అదినాకు। సూచనచెయ్యండి ?। అనె। అది నమ్మె వారు దుర్లభం। యవ్వరూ। పుట్టని చావనిది వున్నది అంటె। నమ్మరు। యిషవంటి మూలం లేని శరీరం। నమ్మకుంటె। లేకపోదు గదా ?। వుండగానే యేమి। మీ వంటివారికి సూచన చెయ్యంగానె నమ్మిక కద్దు। యీ పుట్టని చావని అచలం యెవ్వరికి కావలె। శీఘ్రంగా సూచన చెయ్యండి। అనె। అష్టైతె విను అనె। నీవు యేమి। అనే। నేను మూలం లేని యీ గుత్తెరిగే శరీరాన్ని। ఆనిర్నయం మొదలు చెప్పనా। అనె। నా నిర్ణయం। నేను యరుగుదు। నేను అనేక నిర్ణయాలు చేసినా। మీరు కావలిస్తే చూడండి అనె। కృష్ణవద్ది నుంచి గోదావరిదాకా। యెంతవెడల్పో। అంతవెడల్పుది। తాట్యాకు కమ్మల పుస్తకం।

Dr K Dayanandaswamy eBooks



తెచ్చి ముందర పెట్టి । విడిచి చూస్తే । ముత్యాలవంటి అక్షరాలు।నూరేసి పంక్తులు । వక్కటైనా అబద్ధంలేదు।స్త్రీలింగాలు । పుంల్లింగాలు । నపుంసకలింగాలు । తప్పకుండా విశేషం । యేలాగో ఆలాగవిశేషణాలు । తప్పకుండా । వున్నావి । యిది అబద్ధం లేని ప్రతి । అంతటి శ్రీతాళా ఆకులది । రొండో పుస్తకం తెచ్చి । ముందర విడిచి చూస్తే । అక్షరాలు లెస్సా లేవు । వుత్త అబద్ధాల తడికె । స్త్రీ లింగం దగ్గర పుల్లింగం । పుల్లింగం దగ్గర నపుంసక లింగం । యెమి లెస్సలేవు । బూతుల తడిక । సరె చూస్తి । వక పుస్తకంలోని బద్ధులు । రొండో పుస్తకంలో అన్నీ అబద్ధాలు । లెస్స । అదె రొండూ నీవే చేశినావు । వొక పుస్తకంలో అబద్ధాలుయేమి । నాకే మూలం లేదు । వాటికేమి మూలంఅనె । సరె అ ప్రమాణీకురాలవే । నేను వున్నంత శేపూ ప్రమాణం । అప్రమాణం రొండూకదు । మీ వలె । పుట్టనిచావనిజాడ తెలిస్తె । రొండూ యేమీలేదు । అనుకొందు । నేను మూలంలేని యీ గుర్తెరిగే శరీరమై వున్న । మీరు శరీరంలేని వారు । పుట్టనిచావని వారు గనుక। నాకు మూడు తిప్పలు । కొందరు నావంటి మూలంలేని యీ గుర్తెరిగే శరీరమై యున్నారు । నాకు రెండు తిప్పలు । వుంటే వుండేది । లేకుంటె లేక పొయ్యేది । అది యాలాగు । వచ్చినావున్నా కొనకు యేమీలేదు । అందుకే కలలో । వచ్చి కొంతసేపు వుండి । మేలుకొంటె యేమీ లేదు । అందుకే రాకడ యెక్కడనుంచియో । అది యెవ్వరికి తెలియదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం కొన్నాళ్ళు వుండి । కొనకు చూడంగానే యేమీ లేదు । స్వప్నంలో శరీరం మేలుకొంటె యేలాగో ఆలాగే । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు । పుట్టని చావనిది । మొదలూ కొనాలేనిది । సకలదేశాలయందూ । సార్వకాలాల యందూ । సమస్తమైన వస్తువులయందూ । సర్వకాలం చెలించక । వక్కతీరుగానె యున్నది । నాకు సూచన చెయ్యవయ్యా । నీవు అందులోనె వున్నావు । యేమి ః నేను అందులోనె వున్నా ః యిది యేమయ్యా ఆశ్చర్యం । అప్పైతె మళ్ళా చెప్పండి । పుట్టని చావనిది । మొదలూ కొనా లేనిది । సకలదేశాల యందూ । సార్వకాలాల యందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించక సార్వకాలం వక్కతీ

Dr K Dayanandaswamy eBooks



రుగానె వున్నది । యింతేకాదూ । యిది అవునోకాదో అని । గాడిదవంటి మనిషికి । అయినా సంశయం వుండదు । అవి లేదు లేదు అని కోటిమాట్లు అన్న లేకపోదు । మూలంలేని యీ గు రైరిగే శరీరం । వున్నది వున్నది అన్న । యేమీ లేదు । కలలో యేనుగ మేలుకొంటె యేమీ లేదని । తనకు తాను యేలాగు నిశ్చయమో । ఆలాగే పుట్టని చావని అచలాన్ని । సూచన చేసి । మూలంలేని యీ గు రైరిగే శరీరం యేమీ లేదు । అని దృఢం వుండుటయె విచారానకు ఫలం । మూలం లేని యీ గు రైరిగే శరీరం తోటి । కావలెనని అనుకొన్న యేమీ లేదు । మూలంలేని యీ గు రైరిగే శరీరంతోటి అయితిని అన్నా యేమీ లేదు । సార్వ-లం శరీరం లేక పోవుటమే విచారానకు ఫలం । మాటిమాటికి । కలలో శరీరం మేలుకొంటె యేలాగో । ఆలాగే । అని దృష్టాంతం వుండవలె । అది యిది వక్కసారె వచ్చి । అది యేమీలేకపోతె । యిది వెనక్కి చిక్కి । పెండ్లి ఆడి । సంసారనిపించుకొంటూ యున్నది । దానికంటె యిది మరీ మాయవిది । దీనికి ఆసరా । లేక వున్నది । మూలం లేని యీ గు రైరిగే శరీరానికి । యేమిలేకపోను । యిన్ని యీల మూలంలేని యీ గు రైరిగే శరీరం షమీలేదు । అని అనుకొంటె చాలు । యే ప్రయత్నం పట్టదు । గనుక । స్వతసిద్ధమై వున్నది గనుక । సార్వ కాలం వక్కతీరె । యిషువంటి గురుసాంప్రదాయెమె । భ్రాంతిరహితమైంది। మూలంలేని యీ గు రైరిగే శరీరం వున్నది గాదు । లేకపోయింది గాదు । అందుకే భ్రాంతి । వున్నదానికి యేమీలేదు । అంటె వొక్కటైనా వుండదు। కల వచ్చిన శరీరానకు । అనేక భ్రాంతులువుండి । మేలుకొంటె యేమీలేదు। కొన్నివుండి కొన్ని పోయినవి కావు । ఆలాగే యీ మూలంలేని యీ గు రైరిగే శరీరం యేమీలేదు । గనుక । అంతకంటే యెక్కువలేదు । మా గురు సాంప్రదాయం అషువంటిది । సరె । సరె । సరె । శ్రీ గురుచరణార్పణము.

గద్య॥ ఇతిశ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే
వేదాంత విచారణే । ఉత్తరభాగే
ఉపదేశ ప్రకరణన్నామ । ద్వితీయోధ్యాయం
సంపూర్ణము

Dr K Dayanandaswamy eBooks

శ్రీ నిజగురవేనమః

# చతుర్థోధ్యాయం ప్రారంభః

గురువు ।మూలంలేని యీాగు ర్తెరిగే శరీరం యేమీలేదు । యీాశరీరం రాకమునుపు । అచలమె వున్నది। వున్నప్పుడు అచలమె వున్నది । మూలం లేని యీాగు ర్తెరిగే శరీరం యేమీలేదు । అని అన్నా అచలమె వున్నది । చచ్చిన తర్వాత అచలమె వున్నది । మూలంలేని యీాగు ర్తెరిగే శరీరం యేమీలేదు । కోటిమార్లుకూ యిదే జ్ఞాపకం । యింతకంటె యెక్కువలేదు । గనుక । యిదిమరువ వద్దు । కలలో శరీరం మేలుకొంట్టె యేమీలేదని నిశ్చయం వున్నట్టు । వుండవలె । యీాలాగే భ్రాంతిరహితం । మూలంలేని యీా గుర్తెరిగే శరీరం యేమి వున్నదని ఆశ పడ్డాబ్రాంతి రహితంకాదు । యేమీలేనిదే మూలంలేని యీా గుర్తెరిగే శరీరం । వున్నదనే భ్రాంతి రజ్జు, సర్పభ్రాంతి । వుత్తలాడువలె । పుట్టనిచావనిది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించకవుండ గా పాముతోచినట్టు । మూలంలేని యీాగు ర్తెరిగే శరీరంతోచిందే కాని । విచారిస్తే కలలో వచ్చినశరీరం వుండి । మేలుకోంగానే। యేమీలేదు । అని నిశ్చయం వున్నట్టు । గురువాక్యం । మూలంలేని యీాగు ర్తెరిగే శరీరంయేమీలేదు । అని చెప్పంగానె । అలాగే నిశ్చయంకావలె । కాకపోయినా । మరివొక మార్గంలేదు । యేమార్గంనమ్మినా । రాజమార్గంకాదు । దొంగతోవలకు లెక్కలేదు । యిమువంటి గురువాక్యం మూడుకాలాల యందూ లేదు ।యిది నమ్మకమరి వకటినమ్మినా । ఆశమాత్రమె కాని భ్రాంతిపోదు । విస్తారం

Dr K Dayanandaswamy eBooks



అవుతుంది । బుద్ధిమంతులు అయినవారికేగాని । మిగిలినవారికి శఖ్యంకాదు। యిదే భ్రాంతిలేని విచారం । గురుశేవ వున్నకొద్దీరుచి । గురుభక్తి వున్నకొద్ది ధృఢం । గురువాక్యం విడువతూడదు । యిది జ్ఞాన కర్మాల వంటికట్ల వాఖ్యంకాదు । యింతకంటె అధికంలేదు । కలలోవచ్చిన దేహంమేలుకొంటె యేమీలేదు । యిది ఆలాగే । మూలంలేని యీగుర్తెరిగే శరీరంగురువాక్యం చాతమేలుకొంటె । యేమీలేదు ।

శిష్యు - సరిపాయ। కలలోవచ్చినశరీరం యీశరీరంవక్కటేనా । యీషత్తు యేమైనా యెక్కువ తక్కువా ।

గురు - శరీరానకు మూలంలేదు। ఆశరీరానకు యీశరీరానకు మూలంలేదు। రొండూ సమానమే । కాని । అదిలేత యిదిముదర శరీరం ।

శిష్యు - ఆలాగు కాదు । గురుస్వామీదీనికంటె అదె పెద్దది । యిదేఅనాధ, యాలాగుఅంటె । శిద్ధమైన యేనుగచౌడోలిరాజు । అనేక కోట్లగుర్రాలు । అనేక మనుష్యులు । మూలంలేకనే వచ్చిరి । వచ్చి । నూరేండ్లువుండిరి । సకలమైన దర్మాలు అధర్మాలుచేశిరి । అనేకమైన గోదానాలు । భూదానాలు చేశిరి । అందులోనే సంన్యాసులు । అద్వైతమని కొందరితో వాదించిరి । పెద్దవైష్ణవుడు । విశిష్టాద్వైతమని యుక్తిచేశి । అద్వైతంఅబద్ధమనె । అందులోనె పెద్దమర్ద్వాచారి యేమీలేని శరీరాన్ని జూచి । నేనుచాస్తాను । అని । జీవుడువేరే । యీశ్వరుడు వేరెఅనె । ద్వైతమునె లెస్సచేసె । అందులో భాస్కరాచార్యుడనే మనుష్యుడు । జ్ఞానంనిబద్దె అనె । అదియేలాగంటె , కుక్కగుర్తెరిగే స్వభావముగలది గనుక । ఆలాగే అందరూ తమకు తామె గుర్తెరిగేవారు । అందుకే తనకు తానె గుర్తెరుగు । యీగుర్తెరిగేవి అభేదం। నాకంటె వేరేయెందరు వున్నారో । అందరూ అభేదమె । అందుకే । నేను, జ్ఞానంనిబద్దే । కర్మాలునిబద్దే అన్నాను । గుర్తెరుగక కర్మాలు చెయ్యరు గనుక । యీగుర్తెరిగే జ్ఞానమె సకలకర్మాలూ చేస్తుంది । అని అన్నారు । కొందరు దేహంచేస్తుంది అని అన్నారు । తప్పుకాదు । వచ్చేటప్పుడు । గుర్తెరిగే జ్ఞానశరీరాలె వచ్చినవి । గనుక । వున్నంతశేపూ జ్ఞానంవుండనే

Dr K Dayanandaswamy eBooks



వున్నాది । మేలుకొంంటె యేమీలేదు । అని అందరికీయెరుకె । అప్పుడు యేమేమిగు రై౽గితిమో । అవ్వి । ఆపెద్దలు । ఆశిద్ధాంతాలు । మేలుకొంంటె యేలాగుయేమీలేదో । అలాగే మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । "అనిగురుస్వామి చెప్పంగానె ।"పుట్టనిచావనిది । సకలదేశాంయందూ ।సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । మొదలూకొనాలేక తనకు తానె స్వతసిద్ధమైవుండి । జ్ఞానమంటే యేమో । ఖర్మాలుఅంటె యేమో । సార్వకాలంవక్క తీరె । అందుకే సకలభ్రమలకూ మూలం । మూలంలేని యీగు రైరిగే శరీరమెకాని । మరిహోటిలేదు । గురువాక్యం తప్పవిడిచి । శాస్త్రవాసనలో ప్రవేశించినా । భ్రాంతితీరదు ।

శిష్య - అయ్యా। కలలోవచ్చిన శరీరాలు మేలుకొంంటె యేమీలేదు అని।అందరికీ దృఢంకద్దుగదా । నాకుమీరు । ఆదేహానకు । యీదేహానకు మూలంలేదని చెప్పితిరి। మీరునాకు మూలంలేని యీగు రైరిగే శరీరంయేమీలేదని చెప్పంగానే యెదివున్నదో అదెవుండె । యిఘభ్రాంతియెవ్వరికి । మళ్ళా మళ్ళా భ్రాంతి అంఛారు । మహారాజువు । మీరు ॥

గురు - సరేకాని నాకు మహాభయం ।

శిష్య - అష్టైతేకలలో వచ్చినది । కొంతశేపువుండి । మేలుకొంంటె । సఘం పోయి । సఘంవుంచుందే ।

గురు - యేమీ । ఔ ।

శిష్య - యేమీలేదు । ఆలాగే మీవాక్యంచాత నాకుమూలంలేని యీగు రైరిగే శరీరంయేమీలేదు । అనిదృఢం చెప్పినప్పుడే అయింది ।

గురు - యింతేకాని సార్వకాలంలేదు గదా అనె । అందుకే కలలో యెవ్వరై నాయేడిస్తె । తనకు లేకున్నాదుః ఖంవస్తుంది ।

శిష్య - అయ్యా । కానిచెప్పండి। బంగారు మూటగట్టుకొని పొయ్యేవారితో కూడా వగగవ్వ అయినాలేని వాడుకూడా బోతె। భయంలేని వానికి భయంపుడు చుంది వున్నవారి సహవాసదోషం చేత ।

Dr K Dayanandaswamy eBooks



గురు - అష్లయితే వున్నవారికీ లేని వారికీ సహవాసంకద్దా లేదా ।

శిష్య - కలలో కొందరికిగద్దు । స్వామీ మీకువున్నదా లేదా ।

గురు - నాకు సార్వకాలంవక్క తీరె । నీకు సుఖదుఃఖం వున్నాదా లేదా ।

శిష్య - నేను యేమీ నాతోచెప్పండి । నేనుపోధా । వెర్రివారి సహవాసం వుంటె । వెర్రిపట్టగలదు। నత్తివారి సహవాసంచేసైనత్తి వచ్చినట్టు।

గురు - శాబాసు గట్టిదానవె । నీకుయింతదృఢం యెప్పుడు వున్నదో । నా వద్దికిరాకు । నాతోకూడా వుండకు । నాజోలిపుచ్చుకోకు । అనె ।

శిష్య - అయ్యా । వక్క విజ్ఞాపన । ధృఢంయెవ్వరికి । వచ్చేది । యేమి పొయ్యేది యేమి । కూడా వుండెది యేమి । అందరిజోలి పుచ్చు కొనేదియేమి ।

గురు - యేమో ।

శిష్య - మీరు చెప్పకుంటె యెవ్వరుచెప్పుధారు ।

గురు - అష్టైతె అడిగే వారుయెవ్వరు అనె ।

శిష్య - నాకు యేమీతెలియదు । నేను చదువుకోలేదు । నేను యేమీయెరుగ।

గురు - యెరుగకుంటె నీవు అజ్ఞానివో । నాకుయిషువంటి నీచపుమార్గం నాగురు స్వామిచూపలేదు । నాగురుస్వామిలంచగొండి వారుకారు । నాకు రాజమార్గం సూచనచేశినారు । వారివంటి వారు వారే కాని వారికి బదులులేరు ।

శిష్య - ఆ మార్గము యెషువంటిది ।

గురు - అదే పరమ రహస్యం । పరమగుహ్యం ॥ మూలంలేని యీగు ్తెరిగే శరీరం సార్వకాలం యేమీలేనిది । పుట్టనిచావనిది । సకలదేశాల యందూ । సార్వకాలాలయందూ । సమ స్తమైన వస్తువులయందూ ॥

Dr K Dayanandaswamy eBooks



మొదలూకొనాలేకవున్నది । యిషువంటిదాని యొక్కజాడదొరుకక గాఢనిద్రలో॥కుక్కలు । పందులు । గాడిదలు । మణిగితేలినట్టు తేలుచారు । గాని । గురుస్వామి యొక్క కటాక్షం వంటిది కాదు వాడు దొంగల్లో దొంగ । సాంప్రదాయకుడు కాడు । అయితేమనకు యేమి । కాకుంటే మనకుయేమీ పోని ॥

శిష్య - స్వామీనాకుచాలు । తమవల్లయదార్థమాయ ॥

గద్య ॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రణావే, వేదాంత విచారణే, ఉత్తరభాగే, ఉపదేశ ప్రకరణన్నామ చతుర్థోధ్యాయం సంపూర్ణం

ఓం

# అథ మహా వాఖ్య స్వప్రకాశ ప్రకరణ ప్రారంభః

గురుస్వామి ॥ పుత్ర బట్టబయలుకు । ప్రత్యగాత్మ లేదు । ప్రాజ్ఞుడు లేదు । తైజసుడు లేదు । విశ్వుడులేడు । యీ పుత్రబట్టబైలుకు । తుర్యావస్థ లేదు । సుషుప్త్యావస్థలేదు । స్వప్నావస్థలేదు । జాగ్రతావస్థలేదు । మహాకారణం లేదు । కారణం లేదు । సూక్ష్మదేహంలేదు । స్థూలదేహంలేదు

Dr K Dayanandaswamy eBooks



యీ వృత్త బట్టబయలుకు । అవస్తవాసులు లేవు । అవస్తలులేవు । శరీరాలు లేవు । యీ పంద్రెండు అనగా ౪ అభిమానములు, ౧ విశ్వ, ౨ తైజస, ౩ ప్రాజ్ఞ, ౪ ప్రత్యగాత్మలు । ౪ శరీరములు, ౧ స్థూల, ౨ సూక్ష్మ, ౩ కారణ, ౪ మహాకారణము । ౪ అవస్థలు ౧ జాగ్రత, ౨ స్వప్నము, ౩ సుషుప్తి, ౪ తుర్యం । మొత్తం ౧౨ మూడు నాలుగు పంద్రెండ్రు యేమీలేవు। హిరన్మయకోశమన్న యెరుకె। ఆనందమయకోశమన్నా యెరుకె।విజ్ఞానమయ। కోశమన్నాయెరుకె ।మనోమయకోశమన్నా యెరుకె । ప్రాణమయకోశమన్నా యెరుకె। యెరుకకెఅర్ధం।అన్నమయకోశమన్నా యెరుకె। యీ బట్టబయలుకు యీ ।ఆరు యేమీలేవు । ప్రపంచమెన్నడూ యేమీలేదు । యీ బట్టబయలుకు యేమీలేదు । యిదే గురువాక్యం । యిదిగాక జ్ఞానం యొక్క ఆశ వున్నా। కర్మయొక్క ఆశవున్నా । అడవి మార్గంలో కలసి । కుక్కల వలె రానూ పోనూ । శ్రమ విస్తారం పడుచాదష । యీ రెండూ యేమీలేదు । ద్వాదశాక్షరీ పరమాత్మ । శరీరంల్లో లేదు । శరీరం లేదు । రెండో ప్రకారం కాదు గనుక।యీవృత్తబట్టబయలుకు యేమీలేదు । యీప్రంద్రెండు యీ వృత్తబట్ట బయలుకు పుట్టినవి కావు। అనగా 4 అభిమానములు 4 శరీరములు 4 అవస్థలు యేమీలేదు । యీ వృత్త బట్ట బయలుకు జ్ఞానం లేదు । యీ వృత్త బట్టబయలుకు అహంకారం యెన్నడూ యేమీ లేదు । గనుక । లేని మాయ యీ యెరుక । యీ యెరుక । లేని చైతన్య స్వరూపిణీ । లేని మాయనులేదని కన్నవారికి । యీ వృత్త బట్ట బయలు పుట్టని చావనిది । యీ వృత్త బట్ట బయలు చెడి యన్నడూ శరీరాకారం కాలేదు । వెనకటికీ కాలేదు । యిప్పటికీ కాలేదు । ముందర కాబోదు । సార్వకాలం రెండో ప్రకారం గాక । వక్క తీరుగానే యున్నది । ప్రపంచానకు । యీ వృత్తబట్టబయలు కారణం కాదు । తానె పుట్టని చావనిది । ప్రపంచాన్ని యేలాగు పుట్టించె।ప్రపంచం। యొక్క జోలే లేదు ।

## అసాంప్రదాయ లక్షణం

పుట్టని ప్రపంచాన్ని । వున్నదనేటందుకు । వింద్యాంశులకు । విచారించిన సన్యాసులకూ । జడలు పెంచిన యోగీశ్వర్లకు । అహంకారులైన

Dr K Dayanandaswamy eBooks



జ్ఞానులకు । శిగ్గుగాదేమో । పుట్టని మాయను వున్నదని । యనుకున్నవాడె గురుసాంప్రదాయ రహితుడు । వాడె అసంస్కారి । వాడె గురుమూలంగా వేదశాస్త్రాలను విచారించనివాడు । యీ వుత్తబట్టబయలు యేమీ లేదని । గురువాక్యం చెప్పుకోలేదు । ద్వాదశాక్షరీ "అభావంశివంఅశివంనలిప్యతే" యిదే గురువాక్యం । యీగురు వాక్యం సార్వకాలం స్మరిస్తూయుండవలెను। యీ వుత్తబట్టబయలె నిరంజనం । అంజనమంటె లేని అహంకారం । యరుక । జ్ఞప్తి । జ్ఞానం । అని ప్రపంచంల్లో అనుకొన్నారు । యీ వుత్తబట్టబయలుకు । యెన్నడూ లేదు గనుక । యీ వుత్తబట్టబయలు మాత్రమే వున్నది । వుత్తబట్టబయలు చొర్రదు । వెళ్ళదు । మనుష్యాకారం యెన్నడూ కాలేదు । ముందర కాబోదు । సార్వకాలం రెండో ప్రకారంగాక । వొక్కతీరుగానె యున్నది । యీ వుత్తబట్టబయలె నిరంజనం । జ్ఞప్తిలేనిది । నిషేదంగనుక । జ్ఞానం జోలేకూడదు జ్ఞానం లేని వుత్తబట్టబయలు గనుక॥

॥శ్లో॥ సర్వసూన్యమయం రూపం । జన్మ శూన్యం స్వభావతః ।
జన్మభావేన మృత్యుశ్చ । పరిపూర్ణం స్వభావతః ॥

అచల పరిపూర్ణ బ్రహ్మము యొక్క స్వరూపము। ఆకాశాది సమస్త వస్తువులూ లేక । సర్వశూన్యమైనదియున్నూ । సహజముగా జన్మములేనిది యున్నూ । జనన మరణంబులు లేని స్వభావముతో । సంతటనూ నిండిన యచల పరిపూర్ణమే వున్నది । 'యీ వుత్తబట్టబయలు పరిపూర్ణము' । యీ వుత్తబట్టబయలు వలన । పుట్టని ప్రపంచాన్ని యీలాగు వున్నదందు । వున్నదంటె అంతకంటె అబద్ధంలేదు । ఆ వర్తమానమె కూడదు । ప్రపంచాన్ని వున్నదని అనుకోరాదు । యీ వుత్తబట్టబయలు సార్వకాలం వున్నది॥ ఏనం పరమాత్మ ॥భ॥గీ॥సాంఖ్యం॥శ్లో॥ నైనంఛిదంతి శాస్త్రాణి । నైనందహతి పావకః । నచైనంక్లేదయంత్యాపో । న శోషయితి మారుతః ॥23॥

శ్లో॥ అచ్ఛేద్యోయమదాహ్యోయ । మక్లేద్యోశోష్యయేవచ
నిత్య సర్వ గతస్థాణు । రచలోయంసనాతనః ॥

Dr K Dayanandaswamy eBooks



యీ వుత్తబట్టబైతే నిశ్చయం । చైతన్యం నిషేధం గనుక । జ్ఞప్తి లేని మాయ । గనుక । లేని ప్రపంచం లేదని । దృఢం వుంటె సరి ॥

## * బయలు లక్షణం *

యీ వుత్తబట్టబయలు వొక్కతీరుగానే యున్నది। యీవుత్తబట్టబయలు తప్ప విడచి । రొండోది యేమీలేదు । లేని యెరుకే ప్రపంచం । ప్రపంచమేలేని యెరుక । యీ వుత్తబట్టబయలె వున్నాది । యీ వుత్తబట్టబయలె నిరాకారం । యీ వుత్తబట్టబయలె నిర్గుణం । యీ వుత్తబట్టబయలె నిర్వికారం । యీవుత్తబట్టబయలు పిండాకారం । గాడిదాకారం కాలేదు । బ్రహ్మాండాకారం కాలేదు । యీ వుత్తబట్టబయలెవున్నది । యీ యెరుకే । లేని మాయ । యీ అహంకారంలేని మాయ । లేనేలేదు । యీవుత్తబట్టబయలుకు ప్రపంచానకూ కొంచెమైనా సంబంధం లేదు । యీ వుత్తబట్టబయలు రెండో ప్రకారం కాదు । యన్నడూ కాలేదు । మునుపూ కాలేదు । యిప్పుడూ కాలేదు । ముందర కాబోదు । సార్వకాలం వొక్క తీరుగానే యున్నది । యీ వుత్తబట్టబయలె పుట్టని చావని పరమాత్మ । నిరంజనుడు । పురుషోత్తముడు। యీవుత్తబట్టబయలుకు రాకడా లేదు పోకడా లేదు । అచలం గనుక । సచ్చిదానంద స్వరూపిణీ । శక్తి స్త్రీ పురుషశ్చ । పరమాత్మ వలన పుట్టని ప్రపంచాన్ని యేమని వ్రాయ । యీవుత్తబట్టబయలు వలన వక్కటైనా పుట్టలేదు । పుట్టింది యేమీలేదు । యేదిమూచినా అదె । యేమి మాట్లాడినా అదె । వుత్తబట్టబయలు మాట్లాడదు । వూరికే । వుండదు । యీ వుత్తబట్టబయలుకు సంసారము లేదు । యీ వుత్తబట్టబయలుకు సమరసాది ద్వంద్వాల ప్రాప్తమేలేదు । గనుక । నిషేధం చెప్పనేలేదు । సార్వకాలం వుత్పత్తి స్థితిలయాలకుకర్తమును పేలేదు । ముందరాలేదు ॥

## -♦ యెరుక లక్షణం ♦-

యీవుత్తబట్టబయలుకు జ్ఞానమున్నూ । కర్మమున్నూ । సూన్యమైగనుక । భోంచెయ్యటం లేదు । ఖర్మమూలేదు । పరిపూర్ణస్వభావం గనుక। యీవుత్తబట్ట బయలు వలన అహంకారం పుట్టనేలేదు । గనుక । భ్రాంతి

Dr K Dayanandaswamy eBooks



యెవ్వరికి । యీవుత్తబట్టబయలుకు భ్రాంతియెన్నడూలేదు । ప్రపంచంపుట్టనే లేదు । పరమాత్మకు జ్ఞానమున్నూ । ఖర్మమున్నూ నూన్యమె। సార్వకాలం వొక్క తీరుగానే యున్నది । ప్రపంచంపుట్టనేలేదు గనుక । మాయయెషు వంటిదో అమువంటివాడే యీశ్వరుడు । ఈశ్వరుడే జీవుడు । జీవుడే అహం కారుడవ। అహంకారమె జ్ఞానమవ । జ్ఞానమెబుధ్యవ । లేనిమనస్సేజ్ఞప్తివ । చిత్తే చిత్తమవ । అంతఃకరణ మన్నా యెరుకె। అన్నారు । యీ వుత్తబట్ట బయలె అమృతం । అమృతమంటె మరణంలేనిది । యీ వుత్తబట్టబయలు పుట్టని చావని పరిపూర్ణం । యీ వుత్తబట్టబయలు । పందాకారం । గాడిదా కారం । మనుష్యాకారం । యెన్నడూ కాలేదు । ప్రపంచం పుట్టనేలేదు గను క । మూడులకు । ఉత్పత్తిస్థితి । లయాలకు ।మూలం వున్నదని భ్రాంతి కద్దు । యీ వుత్తబట్టబయలె పరబ్రహ్మం । యెరుగదు । పరబ్రహ్మంకు మొదలులేదు । మధ్యలేదు । కొనలేదు । యీ వుత్తబట్టబయలుకు జన్మం లేదు । మరణంలేదు । యీ వుత్తబట్టబయలుకు జ్ఞానఖర్మాలు యేమీ లేవు । కర్తలేను గనుక । సువర్ణాలంకారం అయినట్టు కాలేదు । యీవుత్తబట్టబయ లు నిరంజనం । అనిసౌజ్ఞ । జ్ఞానమని ప్రసిద్ది మాత్రమె । నేతిబీరకాయ అంటె నెయ్యికారిందె । జ్ఞప్తిలేని అబద్దం। యీ వుత్తబట్టబయలు యేమీ లేదు। అని నిబంధన । ఉన్నదన్నా నిషేధం గనుక । యీ వుత్తబట్టబయలుకు । జన్మం యెన్నడూ లేదు ప్రత్యగాత్మ అన్నా జీవుడె । జీవుడు వున్నాడని అనుకోరాదు । పరిపూర్ణం వలన పుట్టలేను గనుక । సమస్త శాస్త్రాల్లో జీవు డని । అనుకొనిరె । మిక్కిలి గురుమూలంగా వేదశాస్త్రాలను విచారించని వారు । విచారిస్తే నిబంధనలేదు । యీ వుత్తబట్టబయలుకు । జీవుడు లేడు। జగత్తులేను । పుట్టనేలేను । గనుక । యీ వుత్తబట్టబయలు వలన వకటైనా పుట్టనేలేదు । గనుక పుట్టింపె యేమీ లేదు।జ్ఞాన భ్రాంతి । ఖర్మ భ్రాంతి అంతా అనుభవమె । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం । వున్నంత శేపూ అనుభవం । యీ గుర్తెరిగే శరీరం యేమీ లేదు । అని యెప్పుడు అంటే అ ప్పుడే । పుట్టని చావని అచలం స్వతసిద్ధమె వున్నది గనుక । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం చాత సాధ్యం కాదు । స్వతసిద్ధమై వున్నది గనుక । అచలమె వున్నది। యీ ఆవరణం లేకుంటె పుట్టని చావని అచలమె వున్నది।

Dr K Dayanandaswamy eBooks



మూలం లేని యీ గుర్తెరిగే శరీరం విడిపించే గురువు వుండెనా । అతి సులభం యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చేశిన పుస్తకాలు । విని నమ్మినా దీని వంటి చంచలుడే అయ్యె । కొంత సేపువుండి । కొంతశేపులేక । మళ్ళా వుండి మళ్ళా లేక । యీ ప్రకారాన అచలం లేనేలేదని । నేనే అచలం అనుకోని । నిద్రలో తాను చేశిన పుస్తకాలతో గూడా మునిగి లేచినా। మళ్ళా మునుపటివలె । సకలమైన భ్రమల చాత వుండి । భ్రాంతి తీరక దరి దొరకక క్లేశపడుఛాడు ॥

-♦ బోధ లక్షణం ♦-

అందుకే యేగురువు అంటె ఆగురువును నమ్మక । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలేని వార్ని జూచి। వారిశిష్యులు శాంతిచాత వున్నారో మూలం లేని యీగుర్తెరిగే శరీరం అయివున్నారో । శరీరంలేక వున్నారో । వారి జాడకనుక్కోని । వారిజాడచెప్పక పోయిరా । మీగురువు యెవ్వరు అని అడిగి । వారిజాడ చెప్పితె । వారివద్దికి పోయిచూస్తె । మూలంలేని యీ గుర్తెరిగేశరీరంచేశిన శంకరభాష్యంనమ్మివున్నారో । యితరభాష్యాలు నమ్మి వున్నారో । యేదైనా వకమత గ్రంధంనమ్మి వున్నారో । లేక శాస్త్రవాసనా। యితరవాసనలచాత నమ్మివున్నారో । వార్ని । భూమండలమందు । మూలం లేని యీగుర్తెరిగే శరీరంలేని అచలస్వరూపులు వున్నారష । వారిఆదారం యేమి । వారిశాస్త్రాలు యేమి । వారురారా పోరా । వారిజాడ యేలాగు । వారు పుట్టినారాలేదా । వారికి చావువున్నదాలేదా । వారికి కులగోత్రాలు వున్నవాలేదా । వారికి వేదశాస్త్రాలు ప్రమాణమా అప్రమాణమా । వారికి తల్లి । దండ్రి । భార్య । బిడ్డలు । కొడుకులు । వున్నారాలేదా । వారికి మూలంయేమి । అచలంయేలాగు ? వారుయెవ్వరోకాని వారిమూలం నాకు తెలియదు । పుట్టనిచావని అచలం వున్నదని చెప్పి । యేమీలేక పోయిరి। యేమని అడుగుదామంటె। యక్కడచూచి నా అచలమె వున్నది। మొదలూ కొనాలేదు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు । సముద్రంలో వాడమునిగినట్టు । భూమండలం మునిగిపాయె । దానితో కూడా యేశాస్త్రం యేమీలేకపాయె । యేమి ఆశ్చర్యం । కలలోదేహంవలె మూలంలేని యీ

Dr K Dayanandaswamy eBooks



గుర్తెరిగే శరీరంయేమీలేదు। అందుకే యీగుర్తెరిగే శరీరంకు మూలంలేదు। కలలో యేనుగయెక్కడ నుంచి వచ్చెనో। యెక్కడికిపాయెనో। చూస్తె అచలమె। యీగు ర్తెరిగే శరీరంయేమీలేదు। అందుకే అచలానకు। శరీరం లేకుండంగానే అచలం। అందుకే పుట్టనిచావనిది। అందుకే మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు। సకలమైన భ్రమలూ। అందుకే అచలులు। యిది గాకయేశిద్ధాంతం నమ్మినా। రాకడాపోకడా తప్పదు। అందుకే భ్రాంతిలేని తోవదొరికేది కఠినం। మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నదని చెప్పినా లేదు। లేదుఅని చెప్పినా భ్రాంతిపోదు। యిటువంటి గురుసాంప్రదాయం దొరికెనా। వక్కటైనా భ్రాంతివుండదు, మూలంలేని యీగుర్తెరిగే శరీరం చెప్పినమాట వొక్కటివిన్నా। మునపటివలెనె। సకలనిశ్చయాలు। సకల సంశయాలు।వుండిబాధిస్తూ వుంఛావి। ఆవరణంలేని గురువుఆయనా। ఆవరణంలేకుండా చేస్తాడు। వినేవారికి భ్రాంతిరహితంకాకుంటె। చెప్పె వారిదేజాడ్యం। మూలంలేని యీగుర్తెరిగే శరీరంయేమీలేదని చెప్పి। సమాధానం చేసేగురువుదుర్లభం। యీమార్గం సార్వకాలం వక్కటీరె। సార్వ కాలం అచలమెకాని। యీమూలంలేని యీగుర్తెరిగే శరీరమెనానామతాలు। అనేకశృతులు। అనేకమైన పురాణాలు। చేశి। యింటింటాపెట్టి। యెవ్వరికీ। తనమూలం। తెలియకుండా। తానేముందరపడి। యెవ్వరైనా విచారిస్తె। నీళ్ళలో నుంచి చాపబైటబడ్డట్టు। యీయెరుక శూన్యమయ్యేయుక్తిచాత। శాంతి పొందుట గురుసాంప్రదాయం ॥

శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం। భ్రమేణోపాసకోజనః।
భ్రమేణేశ్వర భావత్వం। భ్రమమూలమిదం జగత్॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే। ఉత్తరభాగే మహావాక్య
స్వప్రకాశ ప్రకరణంన్నామ
ప్రథమోధ్యాయం. సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

౦౬౦

# ద్వితీయోధ్యాయం ప్రారంభః

## చతుర్దశస్వప్నం

యీ కలలోనె వెనకటి అయిదు గురూ వచ్చిరి। అంటె 1 సన్యాసి। 2 పెద్ద పట్టె నామాల అయ్యవారు। 3 అద్దక బట్టవలె వున్నమనిషి వచ్చె 4 రొమ్మున పెద్దలింగం కట్టుకొని ఆయన వచ్చె। 5 వకగురువువచ్చె। యీ వచ్చిన వార్లయిదుగురులో వొక్కరు శరీరంలేనివారు అనిరి। ఆయనే గురువు। అదే భ్రాంతిలేనిమార్గం। జ్ఞానకర్మర హితమైంది। సర్వవృత్తి శూన్యమైంది। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। క్రియాశూన్యమై। చలించక। తనకుతానె స్వతసిద్ధమైవున్నది। అషువంటిదాన్ని। మూడుకన్నులు వున్నవాడైనా। సూచన చాయలేదు। యిది అషువంటిది। వచ్చి అడుగంగానే। సూచన చేస్తూవుండంగానే। కను క్కొమంచారు। నేను యషువంటిది అని సూచన చేస్తానో। అషువంటిదాని యందే నీవు వున్నావు। మీరు సూచన చేశినట్టూ వున్నది। మళ్లా అడుగవు గదా। "అడుగకుండా అన్నం వడ్డిస్తె। యందుకు అడుగ।" విను పుట్టని చావనిది। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। సార్వకాలం వొక్కతీరుగా। చలించక తనకు తానె స్వతసిద్ధమై। వొక్కడాన్ని అయినా ముట్టుకోనిది। అనేక మందికి సూచన చేస్తే। అనేకమంది భ్రాంతిరహితులై యున్నారు। "సరె యిదిగాక మరిహోదానికి మూలంలేదు। మూలంలేని యీ గురైరిగే శరీరం యేమీలేదని యిప్పుడు సూచన చేశినా। మూలంలేని యీ గురైరిగే

Dr K Dayanandaswamy eBooks



శరీరం తోటి । యీ పరిపూర్ణమును । సాధించుదామని । యెన్ని సాధనలు చేశినా । యే సాధనా యేయుక్తి । యేశృతి । యేస్మృతి । యేశాస్త్రము । యే అనుభవము । ముందరపడదు । యెన్నిచేశినా చేశినవి పడవు । తనకు తానే స్వతసిద్ధమై వున్నది । చెలించక వున్నది । అదే అచలం "। గుణాలు లేనిది ।గనుక। వక్కటైనా వికారం లేదు । యిషవంటి మూలం లేని శరీ రాలు । కోట్ల కొద్దీ వచ్చినా । పోయినా । అది ఆలాగే వున్నది । యీ గుర్తె రిగే శరీరానకు దానికి సంబంధం యెంత మాత్రం లేదు । దీనివంటిది అది కాదు । కలలో యేనుగవచ్చె । దానిమీదనె అనేక మంది మనుష్యులు వచ్చి రి । వారు మనను గుర్తెరిగినారు । వార్ని మనము గుర్తెరిగినాము । వారూ మనము అనేక ప్రసంగాలు చేశినాము । వారు మేలుకొంటె। మనము యేమై నా వున్నామా । వారికి । మనము మేలుకొంటె మనకు వారుయేమైనా వున్నా రా । వారూ మనమూ కూడా । వున్నప్పుడూ లేనప్పుడూ । దానికి యెన్న టికీ భయంలేదు । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వంటిది కాదు గదా । అదిగాక । రొండోది యేమైనా వున్నదా । అదే అది । చాలు । వ్యవహారానకు మూలం యేమీ లేదు । యేమో । శాబాసు । యెంత దొడ్డవాడవు। మీరు సూచన చేశినంతట యవ్వరికి సంశయం వుండదు । యిఘయేశంఖలూ పుట్టవు । యెప్పటికి అదే వున్నది । అదే అది ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే

వేదాంత విచారణే । ఉత్తరభాగే, మహావాక్య

స్వప్రకాశ ప్రకరణన్నామ ద్వితీయోధ్యా

యం. సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

# తృతీయోధ్యాయః

౧॥క॥ జగద్భ్రాంతి పోవుటసొగసగునె యోగముడిగి। సొంపుగమదికిం। తగజెప్పుమంచు వేడిన। నగవుచు శ్రీగురుడు పలికె నయమల రంగన్॥

౨॥క॥ లేని ప్రపంచములేదని। మానసమునదోచినపుడె। మాయ దొలుగగన్। కానంబండు చిద్బ్రహ్మము। తానెయిలలోన వెలుగుతధ్యమువత్సా॥

వున్నాదంటెలేదు। వున్నాదని మాటలేకుంటె తాను వున్నట్టేవున్నది। శరీరంలేకుంటే యెరుకలేదు। కండ్లులేకుంటే। చూపేలేదు। శరీరమేలేదు గనుక చెవులులేవు। చెవులులేవుగనుక వినటంలేదు। ఆలాగే శరీరంలేని దానికి నాలికెలేదుగనుక। రుచిలేదు। ఆలాగే శరీరంలేదు గనుక నోరులేదు, గనుక మాట్లాడటంలేదు। మాటలులేవు। నాలికలేదు। గనుక రుచియెరుగదు అరుచియెరుగదు। ఆలాగే శరీరంలేదు గనుక। ఖర్మఅనే అహంకారంలేదు। గుర్తెరుగటంలేదు। కర్తాలేదు। ఆలాగేశరీరంలేదు గనుక। భోంచెయ్యటం లేదు। కాళ్ళులేవు। చేతులులేవు। అందుకే రాకడాలేదు। పోకడాలేదు। యివ్వటంలేదు। తీసుకోవటంలేదు। వున్నవానికి యెరుకాలేదు। మరుపూ లేదు। శరీరంలేదుగనుక చెయ్యటంలేదు। చేయించడంలేదు। శరీరంలేదు గనుక పుట్టుకాలేదు। చావూలేదు। జీవుణ్ణీయెరుగదు। ఈశ్వరుణ్ణీ యెరుగదూ।

Dr K Dayanandaswamy eBooks



బ్రహ్మనూయెరుగదూ । వున్నదానికి వికారంలేదు । గనుక దేహాకారం యెన్నటికీకాదు । ఉన్నదానికి గుణాలు యెన్నటికీలేవు । శరీరానకు మూలం యేమోవున్నట్టు వున్నది । ఉన్నదివున్నట్టే వున్నది । ఉన్నది అని నిర్ణయం చాయదు । వేదశాస్త్రాలు యెవ్వరివల్ల ఆయెనో । వున్నదానికి శరీరంలేదు గనుక । వ్యవహారమెలేదు । శరీరంయెవరికి వున్నదో । యెవరికిలేదో । వున్నదానికి వక్కటైనా భ్రాంతిలేదు । సాధనములేదు । సాధ్యమూలేదు । వున్నంతశేపూ గుర్తెరిగే సచ్చిదానందమనే దేహభ్రాంతితోటి । సచ్చిదానంద మనె జ్ఞానంచాత । సాధ్యంకాదు । కర్మాలచాత సాధ్యంకాదు। అద్వైతంచాత వున్నది వున్నట్టుపడదు । విసిష్టాద్వైతానకు మూలంలేదు। "వేదశాస్త్రాలకు పంచాశద్వర్ణముకె మూలం। యీపంచాశద్వర్ణాలకూ మూలంయేమో । వున్న దానిచాతకాదు । సకలభాష్యాలు । సకలసిద్ధాంతాలు । సకలమంత్రాలు । సకలయంత్రాలు । సకలతంత్రాలు । యెవ్వరివలన పుట్టినవో । ఉన్నదానికి వాటిజోలేలేదు । వున్నాదానికి వక్కశరీరమైనా లేదు । నాల్గుదేహాలు యెక్కడవున్నావో । వున్నదానికి వికారంలేదు గనుక । జాగ్ర । స్వప్న । సుషుప్తి । తుర్యావస్థలులేవు । వున్నది శరీరాకారం కాదు గనుక । దెహమే లేదు । దేహాభిమానియనె ప్రత్యగాత్మలేదు । ప్రాజ్ఞుడులేదు । తైజసుడులేడు। ఈశ్వరుడుయెక్కడ వున్నాడు?। లేని యీభ్రాంతులుపోక। వున్నదివున్నట్టూ పడదు । వున్నదివున్నట్టూ గురుకటాక్షంచాత సూచన అయితే । వక్కటైనా యిశ్చ వుండదు । అందుకే వున్నది శ్రవణంచాయదు । మననంచాయదు । ధ్యానంచాయదు । స్వతసిద్ధమై వున్నది గనుక । వున్నది విద్యో । జ్ఞానమో। ఆత్మో । బ్రహ్మో । జీవుడో । ఈశ్వరుడో । వున్నదివకటో । రెండో । యేమీలేనిదానివలె వున్నది । వున్నట్టెవున్నది । వున్నదానికి కావలెననియిశ్చ లేదు । అయితిని అని అనుభవములేదు । వున్నది వున్నట్టె వున్నది । నిజ గురువుకృపకలిగితె । మనసు నిశ్చయము కుదిరిపోతే । వున్నదివున్నట్టే యున్నది॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ గురూణా వర్ణత్యాగో । అనావర్ణ ముత్తమం ।
పరిపూర్ణం పూర్ణమేవా । పూర్ణాచల సముద్రవత్॥

జనుడు సద్గురువు వలన। దేహేంద్రియాది సమస్తవృత్తులనూ గలిగి యుండిన । ప్రకృతి పురుషులనెడిశరీరయాత్మలను ' దీశివేయ బడిన వాడై । ఆవర్ణరహితమైన అచల పరిపూర్ణుడై । చలనములేని మహాస ముద్రమువలె । ఆపరిపూర్ణ స్వరూపుడైన వాడగును॥

శ్లో॥ ఆశరీరం సర్వదాస్తి । శరీర రహితంసదా ।
ఇయమేవసద్యో ముక్తిః । అన్యధాభ్రమకారణం॥

పుట్టకమునుపు శరీరం యేమిలేదు । చచ్చిన తరువాత శరీరంయేమీ లేదు । కలతోచిన శరీరాలు యెరుక వుండంగానే ' యేమీలేదు । ఆలాగే యీ మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । యప్పటి అచలమే వున్నది.

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే । ఉత్తరభాగే । మహావాక్య
స్వప్రకాశ ప్రకరణంనామ, తృతీయో ధ్యాయం
సంపూర్ణము

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

# చతుర్థోధ్యాయం ప్రారంభః

యీ కలలో వక మనిషివచ్చె । "పుట్టని చావని దానివిషయమై నాకు అనుమానంలేదుగాని । నేనుయేమీ అనిఅనుకొంచ్చా ? నీవు యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానివి । నాకు మూలంలేదా ? మూలంలేదు ॥ నాబ్రతుకు యేమి ? కేవలంభ్రాంతి మాత్రమె కాని । కలలో యేనుగను యినుప గొలుసుల తోకట్టి వేశినాము । నూరు చెరుకు మోపులు ముందరవేస్తె । తినుకుంచూవున్నది । యిది యెక్కడి నుంచి వచ్చినది । యవ్వరి వలన పోయింది । యెప్పుడు విచారిస్తే ।అప్పుడె । ఉన్నది వొక్కలాగే వున్నది । యేనుగవంటిదే యీ శరీరం । తనకు తానే యేమీలేదని దృఢం । గురు కృపచాత ఆయనా । వ్యవహారం విడిచేటందుకు । పట్టేటందుకు మూలం యేమీలేదు । సార్వకాలం వొక్కతీరె । అందుకే పుట్టని చావని దాన్ని । చెప్పిచూపి పాయ । ఉన్నది వొక్కతీరుగానే యున్నది । పోయిందాని జాడ లేదు । యెన్ని ప్రకారాల మూలం వున్నదనేటందుకు । తోచకభంగపడే మాత్రమె । వున్నది లేదనియవ్వరూ అనరు । అందరూ శరీరంలేని వారే । వున్నది విచారించవలె । శరీరానకు మూలం వుంటే వ్యవహారం నిబద్ధే । లేకుంటె అబద్ధమె । గురువాక్యం మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీ లేదు ॥ "అయమచలః । అచ్ఛేద్యః । నజాయతే । న్మ్రియతె । శరీరంన

Dr K Dayanandaswamy eBooks



భూత్వా । అభవితాన భూయః । నభూత్వా'తస్మాత్ అజః । నిత్యః । శాశ్వతః । పూర్వార్ధ శరీరె । అన్యమానే సతి । నహన్యతే । యేనమచలః । నమంతారం। యః । మనన్యతే । యేనమచలః।అజః । శాశ్వతః । పురాణః॥ నహంతారం । యః । మనన్యతే । యేనమ చలం । హారమితి । యమనతే । తౌ । వుభౌ । నవిజానీతః । నహంతి । నహన్యతె ॥"

గీ॥ సాం॥ ౧౯॥ శ్లో॥ యః । ఏనం । హంతారంవేత్తి । యశ్చ । యేనం । హతం । మన్యతె । ఉభౌ।తౌ । నవిజానీతః । అయం । నహంతి నహన్యతె॥

గీ॥ ౨౦॥ శ్లో॥ వేదావినాశినం నిత్యం । యఏనమజమవ్యయం । కథం నపురుషః పార్థకం । ఘాతయతి హంతికం॥ ఓయీ అర్జునుడా । యే పురుషుడు । యీ ఆత్మను । యేకరూపిగాను (అస్తిభాతి ప్రియందూప రహితుని గానున్నూ) అస్వభావవికారరహితుని గానున్నూ॥ పుట్టుకలేని వానిని గానున్ను । క్షయరహితుని గానున్ను । యెరుగుచున్నాడో । ఆపురుషుడు । యెవ్వనిని యెట్లుచంపుచున్నాడు? । యెవ్వనియెట్లు చంపించుచున్నాడు ? అందుకే క్రియలేని అచలంగనుక । యెంతవార్లకూ కఠినంవలెనె వున్నది । యీ శరీరం యేమీలేదని స్మారకంవచ్చెనా । అచలమెవున్నది । ఉదకాన్ని నాచుకప్పినట్టె కప్పినది । యింతేకాని యింతకంటె సులభలేదు । గురుసాంప్రదాయం శరీరంలేని సాంప్రదాయంకావలె । కాకపోయెనా । శరీరం కంటె వేరె నరకంలేదు । సమస్త భ్రమలకూ శరీరమె మూలం । శరీరం వంటివే అన్నీ । శరీరం వలన సచ్చిదానందంపుట్టింది । సచ్చిదానందమె అనాత్మ। ఆత్మానచ్చిదానందమె। పుట్టినశరీరమెల్లా। గుర్తెరిగేది పరబ్రహ్మ । సార్వకాలాలయందూ గురుమూలంగావిచారించిన వారికి । అచలమేవున్నది। చెలించె శరీరానకు మూలంలేదుగనుక। యేమీలేదని శిద్ధాంతం । శిద్ధాంతమే రాద్ధాంతము । అందుకే మూలంలేని యీగుర్తెరిగే శరీరంయేమీ లేదు । సార్వకాలం శరీరంలేకుంటె యేమీలేదు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నదని అనుకౌనిరా । అందరివంటి మూఢులే । జ్ఞానులే । శరీరంలేని వారు । యెవ్వరో । వారేవిచారపరులు । వారె చెలించనివారు । వారె బంధ

Dr K Dayanandaswamy eBooks



మోక్షములు లేనివారు । వారే శరీరాత్మలు లేనివారు । చెయ్యక చేయించక సార్వకాలం వక్కతీరుగా వుండేవారు ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । ఉత్తరభాగే ।
మహావాక్య స్వప్రకాశ ప్రకరణంన్నామ
చతుర్థోధ్యాయం ,సంపూర్ణము.
శ్రీ గురుచరణారవిందార్పణ మస్తు

ఓం

## అథ అమల ప్రకాశ ప్రకరణము
## ప్రారంభము

యీ వుత్తబట్టబయలు వలన । భగవానులు పుట్టనే లేదు । పుట్టని చావని వాడని గీతల్లో వుండనే వున్నది। పుట్టని చావని వాడు । అయోధ్య లో యేలాగుపుట్టె । పదహారు వేల గోపికలు అష్టభార్యలు । అనే మాటకు మూలం లేదు । యీ వుత్తబట్టబయలే పుట్టని చావని పరబ్రహ్మము అనె

Dr K Dayanandaswamy eBooks



అత్యంతవిలక్షణము । గనుక । యీ భూమ । సకలదేశాలయందూ । ఉన్న దశ । సార్వకాలాలయందు ఉన్నదశ । సమస్తమైన వస్తువులయందూ వున్నదశ । తాను యెరుగడు । జ్ఞానా జ్ఞానాలు లేనివాడు గనుక । ఆదిమ ధ్యాంత శూన్యుడు గనుక । తాను యెక్కడ వున్నాడు । తనకు మొదలు లేదు । మధ్యలేదు । కొనలేదు । వున్న యీ బట్టబయలు । యాలాగువున్న దో ఆలాగె వున్నది । తురకలు పంధి వలన పుట్టినారు । బ్రాహ్మణులు బ్రెవలన పుట్టినారు । నక్కవలన నారాముడు పుట్టినాడు । కుక్కల వలన కోతులు పుట్టినవి । యీ నారాయణుని వలన ప్రపంచం పుట్టనేలేదు । అని యెవ్వరూ యెరుగరు । అభిమానమె పంది । కోపమె కుక్క ॥ ఖుదా కూచ్ నహీః ॥ ఆషా । మైఫణాలేదష ॥ కుక్కవలె కరవ వచ్చేది యేమో కోపంమైఫణా । కాదేమొ చాష్టలన్నీ వూరపంది చాష్టలే। కుక్కచేష్టలు కొన్ని ఊరపంది చేష్టలు విస్తారం । దాని మీద తురకలకు యెందుకు కోపమో । ఖుదాను బాగా యెరిగిన వాని వలె వున్నాడు। గురువూ మనిషి వంటి వాడె, అయితె । అందరూ సమానమె । మొదలు యేమి వున్నదో । అది పందిని పుట్టించిందే । మనిషిని పుట్టించిందే । పందాకారం। మనుష్యాకారం ఆయెనా తమదినిరాకారమషా । నిర్గుణ మషా । ప్రపంచాకారం యెన్నడూ కాదషా । యీ వూరపంది యెవరివలన పుట్టి నాదో । ఆవుకొడుకు బసవన్న। యెద్దు। అనుట । యెద్దుసాంప్రదాయం కొందరిది । ఛీ। ఛీ। మొదలు చక్కనైతె । కొనవెళ్లా చక్కనె । మొదలు వంకరైతె । కొనవెళ్ళా వంకర । యీ వుత్త బట్టబయలు మాత్రం । శుద్ధం । యిదిగాక యెవ్వరి మార్గం అడవె । యీ బట్టబయలు మాత్రం వున్నది । పుట్టని చావనిది । యింతకంటె యెక్కువ లేదు । సార్వకాలం వక్కతీరె। వెనకటికీ కర్తపుట్టలేదు । యిప్పుడూ పుట్ట లేదు । ముందరపుట్టబోదు। అభిమానమె వూరపంది। పంది పుట్టుకయెరిగిన వాడె గురువు । తన పుట్టుకయెరిగినా సరె । యీ పరమాత్మే పరమాత్మ । యీ వుత్తబట్టబయలే వుత్తబట్టబయలు । దీని వలన ప్రపంచం యెన్నడూ పుట్టనే లేదు । ముందరా పుట్టబోదు । సార్వకాలం వుత్తబట్టబయలె ॥

Dr K Dayanandaswamy eBooks



## -: నిష్కర్ష లక్షణము :-

శంకరాచార్యుల నిష్కర్షయింతే। స్వామి జియ్యరూ యింతేఅన్నారు। మొట్ట మొదలు బట్టబయలే వున్నది। జ్ఞానాజ్ఞానాలు కోటి శాస్త్రీలులోనూ। చీయని తీశి వెయ్యనే వేశేరు । అహంకారం లేకుంటె జ్ఞానం యెక్కడ వున్నది । సార్వ కాలం యెడతెగక । యీ వృత్తబట్టబయలు వున్నది । కోటిమందిని అడిగినా । కోటి శాస్త్రీలు చూచినా । పుట్టని చావనిది । యీ వృత్త బట్టబైలే అని నిష్కర్ష । యిదె అన్ని దిక్కులా వున్నది । అహంకారమేమో తెలియదు । యీ వృత్తబట్టబయలుక । జన్మము లేదు । మరణము లేదు। "భూమా।" అంటె గుర్తుమెరుగనిది । విననిది । చూడనిది। "భూమా" అని పేరు ॥శృ॥ "యత్రనాన్యత్ పశ్యతి । నాన్యశ్శృణోతి। నాన్యద్విజానాతి సభూమా"॥ అదే వృత్తబట్టబయలు । జ్ఞానా జ్ఞానాలు మొదలైన ద్వంద్వాలు నిషేధంగనుక। శుద్ధంయీబట్టబయలు యిదెలెస్స। గనుక। యింతకంటెదొడ్డదిలేదు । శాశ్వతమైనది యిదె । జ్ఞానం వెతికినా లేదు । ద్వంద్వ రహితమైనదియిదె। ద్వైతాద్వైతరహితమైనపరమతత్వం। యిదే ప్రకాశవిమర్శరహితమైనపరమతత్వం। యిదే "యీ వృత్తబట్టబయలుయేమీలేదు।"యీ ప్రపంచం పుట్టనేలేదు। గనుకసమయాచారం మహాదొడ్డది। కర్తలేదుగనుక। విధియెవ్వరినిగూర్చి। నిషేధం యెవ్వరినిగూర్చి।"యీ వృత్తబట్టబయలుకు యేమీలేదు। వేదశాస్త్రసారాతీతం । యిదే ॥యిదే॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే ।

వేదాంతవిచారణే । ఉత్తరభాగే

అమల ప్రకాశ ప్రకరణన్నామ ప్రథమోధ్యాయం ।

సంపూర్ణము.

శ్రీనిజ గురు చరణార విందార్పణ మస్తు ॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

# ద్వితీయోధ్యాయః

## ** కవీశ్వర లక్షణము **

వృత్తబట్టబయలు "యీవృత్తబట్టబయలె పరమపురుషుడు।" యీపరమ పురుషునివలన। క్షేత్ర క్షేత్రజ్ఞుడనె జీవుడుపుట్టనేలేదు। క్షేత్రమనెశరీరమున్నా లేదు। అంతాపుట్టనిచావని బట్టబయలు। అత్యంత విలక్షణమైంది। పుట్టనిచావంది గనుక। ప్రపంచంపుట్టనేలేదు। గనుకభగవానులుపుట్టనేలేదు। గనుకభగవానులు॥ కల్పితుడు। కవీశ్వరుడు పుట్టినాడు । పట్టాభిషేకం కల్పించినాడు। పురాణాలు అప్రమాణమె। పరమాత్మ వలనఅహంకారం పుట్టనేలేదు। పుట్టనిఅహంకారం వలన । పుట్టినవి । లేని తామస పురాణాలు । అప్రమాణపు వేదాలు । వట్టి మాటలు యేలాగు అబద్ధమో । ఆలాగే అబద్ధం । యీ వృత్తబట్టబయలే సత్యం । పుట్టని ప్రపంచమె అసత్యం । మతాలు అడవిలోత్రోవ । ఛీ। తలువ రాదు । అహంకారంతో పుడుఛావి । అహంకారంతో లేకపోఛావి । పుట్టని ఛావని మార్గం కాదు । శరీరం పుట్టక మునుపు । వృత్తబట్టబయలె వున్నది। శరీరం వున్నప్పుడూ । యీ శరీరం లేకపోయినప్పుడూ । యీ శరీరంకాలి పోయినప్పుడూ । యీ పుట్టని చావని బట్టబయలే చలించక వున్నది । కోటి మాట్లకూ యీ వృత్తబట్టబయలుకు యేమీ లేదు । యీ వృత్తబట్టబయలుకు శరీరం యెన్నడూ లేదు గనుక । జీవుడు పుట్టనేలేదు ॥

## *-೦-* ప్రభు లక్షణము *-೦-*

యీవృత్తబట్టబయలెప్రభుస్వామి, యీప్రభువువలనప్రపంచంపుట్టనేలేదు అని 'లీలచేసిన। కవీశ్వరునికియెరుక। శైవశిద్ధాంతాలుకుప్రపంచంపుట్టనేలేదుఅని

Dr K Dayanandaswamy eBooks



యెరుక'యీవుత్తబట్టబయలె ప్రభుస్వామి। యీప్రభుస్వామి వలన।కర్మలుగాని కర్తృత్వముగాని।ఖర్మ ఫలసం యోగముగాని। పుట్టనేలేదు। పాపపుణ్యంబులు, బంధమోక్షంబులు । పుట్టనేలేదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంవలన సర్వమున్నూ పుట్టినవి। సర్వమున్నూ యీగుర్తెరిగే శరీరంతోనేపోఛావి॥

॥గీ॥ కర్మ, సన్యాస, యోగం ॥౩॥ ॥అ॥శ్లో॥౧౪॥ నకర్తృత్వంన కర్మాణి। లోకస్యసృజతప్రభుః। నకర్మ ఫలసంయోగం। స్వభావస్తుప్రవర్తతే

॥౧౫॥ ॥శ్లో॥ నాదత్తె కశ్యచి త్పాపం । నచైవశుకృతం విభుః ।
అజ్ఞానే నావృతంజ్ఞానం । తేనము హ్యంతిజంతవః ॥

యీ ప్రభువు వలన ప్రపంచం పుట్టనేలేదు । ప్రభువు అన్నా । పరమపదమన్నా । యీ వుత్తబట్టబయలుకే సౌజ్ఞ । యీ వుత్తబట్టబయలు వలన । పుట్టని చైతన్యాన్ని । వున్నదని యీలాగు అన । ఛీ । పుట్టనిచావని । యీ వుత్తబట్టబయలు మాత్రమె వున్నది । గీతాభాష్యాల్లో । (అనగా యేమీలేని బ్రహ్మమేయున్నదని అభిప్రాయం।) "యీ వుత్త బట్టబయలు మాత్రమె వున్నది। అని శంకరాచార్యులుగారు అన్నారు।" సూత్రభాష్యమందు । పుట్టని చావని యీ వుత్తబట్టబయలు మాతం । వున్నది । వుపనిషద్వాక్యాలయందు । పుట్టని చావని వాడె పరబ్రహ్మం । అమృతం యిదే కారణకార్యం లేక వున్నది । యిదె సదసత్తులు గానిది ।యిదే మొదలు చెప్పవలె । పరమాత్మ వలన పుట్టని । క్షేత్రక్షేత్రజ్ఞులను । చెప్పరాదు యీ నామ రూపములులేని । క్షేత్ర క్షేత్రజ్ఞులు పుట్టనేలేదు । యిందుకు ॥

గీ॥ శ్లో॥ క్షేత్ర క్షేత్రజ్ఞయో రేవంనామరూపవివర్జితాత్ ।
పుట్టనిచావని వాడె పరమ పురుషుడు । విలక్షణం అహంకారం । జ్ఞానాజ్ఞానాలు మొదలైన ద్వంద్వాలు పుట్టలేదు గనుక ద్వంద్వరహితము॥

గద్య ॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షితప్రభావే ।
వేదాంత విచారణే । ఉత్తరభాగే । అమలప్రకాశ
ప్రకరణన్నామద్వితీయోధ్యాయం । సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ నిజగురవేనమః

# తృతీయోధ్యాయః

*o* ఏకాదశ స్వప్నము *o*

కలలోనె వక్కస్త్రీ వచ్చె । వస్తూనే । "నాకు మొదలు యేమీ లేదని యెరుగుదు । వున్నప్పుడూ నావర్తమానం । నాకే యెరుక । సార్వకాలం శరీరంలేకవున్నది । వున్నదని విన్నా । దాన్ని సూచనచెయ్యండి."

గురు- వున్నది ।

క. స్త్రీ- యెక్కడ వున్నది ? యెషువంటిది ?

గురు- అదిపుట్టని చావనిది । శరీరం వున్నా శరీరాన్ని ముట్టనిది । రాకడ లేంది । క్రియాశూన్యమైంది । మొదలూకొనాలేనిది । సార్వకాలం వొక్కతీరుగా వున్నది । సకలదేశాల యందూయున్నది । సార్వ కాలాలయందు వున్నది । సమస్తమైన వస్తువులయందూ చలించక అచలంయొంద్ను వున్నది । చెలించక అచలమనె ప్రశిద్ది చాత వున్నది । యిషువంటి దానియందు నీవు వున్నావు ।

క. స్త్రీ- యింతేకదా । సరెగురుస్వామీ సరె। యిది వొకవేళ్ళతోచు।

గురు- యేమని ।

క. స్త్రీ- యిదియోమో అనుకొందు । యిది పుట్టనిచావనిది అనియరుగ యిప్పుడు నాకు యింతకంటె ప్రకటమైంది । యేదీలేదు అని ॥

Dr K Dayanandaswamy eBooks



యిప్పుడు తోస్తుంది। కుండముందర వున్నట్టు వున్నది। యిదె పుట్టని చావనిది । అని తోచక పాయ। యిప్పుడు అయితే। పాషాణాలకూ। వృక్షాలకూ । వేరు అయినట్లు ఆయ। కోటి యుక్తులు అయినా। పుట్టని చావనిది। మూలం లేని యీగు ఱ్ఱెరిగే శరీరం కాదు।

గురు- యిదికల్లలేని గురుసాంప్రదాయం । కలవారిచాత యీలాగు సూచన అయింది। నీవు యిది చూచి। భ్రాంతిరహితం అయ్యేది। అయినామళ్ళా మళ్ళాచూడు। వ్రాసుకో। (యిది గురూపదేశం లేని వారికి। గురుకటాక్షం కలిగెవరకూ। యంతవారైనా జాడకాదు।) చలం। అచలం। యీరెండేకాని। మూడోది। వివేకమైన। అవివేకమే। పుట్టనిచావనిదానికి। మొదలూకొనాలేని దానికి। రాకడాపోకడాలేనిదానికి। క్రియాశూన్యమైన దానికి। సార్వకాలం వొక్కటీరుగా వున్నదానికి। మూలంలేని యీగు ఱ్ఱెరిగే శరీరం లేక। తనకుతానే స్వతసిద్ధంగా। మూలంలేని యీగు ఱ్ఱెరిగే శరీరం రాకమునుపూ। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। తనకు తానె స్వతశిద్ధమై యున్నది। యిటువంటిది యేమి। చెయ్యడుగదా।

క. స్త్రీ.- కలలో నిర్ణయాలు యెవరుచేశిరి।

గురు- యీపుట్టని చావనిదానిలోనె। మొదలూ కొనా యేమీలేక। కొనకూ యేమీలేక। యీకలలోనే తనకు తానే వచ్చి। సమస్తమైన నిర్ణయాలు। సకలవినోదాలు। అనేకభాష్యాలు। అనంతమైన వేదాలు। శాస్త్రాలు। పురాణాలు। ఖిల్లాలు। పట్టణాలు। పల్లెలు। అనేకసిద్ధాంతాలు। తనకు మనస్సునకు వచ్చినట్టుగా చేశి। తనకు తానేకొనక సూన్యం అవుచుంది।

స్త్రీ. శి- సూన్యం అంటె యేమి ?

గురు- ఉన్నప్పుడు నీపేరు యేమి అని అడిగే దిక్కులేదు। అది పోయిన తరువాతను। యేదిచూచినా। మన్నుపోసి అంజలికాచినట్టె।

Dr K Dayanandaswamy eBooks



పెరుగు అంబలి తాగబోతె । బురదమన్ను । వున్నప్పుడు । నీవు యెక్కడనుంచి వచ్చినావు । మళ్ళాయెక్కడికి పోఘావు । అని వొక్కడైనా అడుగలేదు । వచ్చిన వారల్లారానూ । వచ్చి తమ కార్యాలు చేసుకపోనూ । వున్న । వాండ్లకూ మనకూ। సుఖమైనా దుఃఖమైనా। పుట్టనిచావని దానికి యేమీలేదు । తనకు తానే వచ్చి॥

స్త్రీ. శి- నేను వున్నప్పుడు । మీ పేరుయేమీ అని అడిగి । వక్కనాడు। అడిగినా । అడిగితే । మూలంలేని యీగురైరిగే శరీరం నేను । అనుకొంఛాడు ।

గురు- దాందేమోయీ । మనకే కలలో అనేకమైనవి । కన్నులచూచి ఫలానిది యిది । ఫలానిది యిది । అని గురైరుగు ఛామా లేదా । అవి మనను యెరుగునా యెరుగవా । కలలో వచ్చి ధొరతోటి మనుష్యుల తోటి । మనమువ్యవహారాలు చేశినామా । లేదా । పుట్టని చావని దాని జాడ వాండ్లు యెరుగరు । మనమూ యెరుగమూ । అషువంటి వాండ్లమాట యేమి నిబద్దోయీ । ఛీ । వారినీ వారిమాటలనూ నమ్మినవాండ్లు చెడిపొయ్యేదె । అయినా । మనంయిషుమొఘుంకాంగానె । యేమీ లేదు । మనదేభ్రాంతి।పుట్టని చావనిది యీ జోలే యెరుగదు। మూలం లేని యీగురైరిగేశరీరం రాకముందు । వున్నప్పుడు। కొనకుయేమీ లేకపోయినా। పరిపూర్ణం సార్వకాలం వక్కతీరె । అందుకే సార్వకాలం శరీరం లేనివారు। దొడ్డవారు । దొడ్డగురుసాంప్రదాయం । సులభమా ।॥

క. స్త్రీ- కఠినమా । అనె ।

గురు- నాకైతె కఠినంవలె యున్నది ।

క. స్త్రీ- యింతకంటె సులభంలేదు । స్వామీపుట్టని చావనిది యెక్కడ వున్నది । అదియెషువంటిది । దానికి మొదలూకొనావున్నదాలేదా। దానికిరాకడాపోకడా వున్నదాలేదా । దానికి క్రియవున్నదాలేదా । దానికి శరీరం వున్నదాలేదా । అది యెక్కడవున్నది ।

Dr K Dayanandaswamy eBooks



గురు- అది నమ్మవు ।

క. స్త్రీ- మీరు సూచనచేస్తూ వుండంగానే । తాత్పర్యంచేసుకొంఛా ।

గురు- సరెకాని నీవు । యేమి । యదార్ధంగా జెప్పుమా ।

క. స్త్రీ- నాకు వచ్చేటందుకు మూలంలేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థానంయేమీలేదు ।

గురు- నీవు । పుట్టనిదానికి యేలాగు మొదలూకొనాలేదో । అలాగేనా ।

క. స్త్రీ- అలాగు కాదు। నేను మూలంలేని యీగు ౘెరిగే శరీరాన్ని గనుక। యీశరీరానకు మొదలు వున్నది । కొన వున్నది । విత్తనంలేని చెట్టు వంటి వాణ్ణి ॥ యీశరీరం యెక్కడనుంచి వచ్చెనంటె ।

గురు- యీశరీరానకి మూలంవున్నదని ; యెవ్వరైనా అనిరా । వారు కలలో యేనుగవలె వుండి । దాని మీద కుర్చుండి । ఉన్నది అని అన్నారని । నమ్మితే । మేలుకొంగానె । ఆయేనుగ మీద మనిషి వున్నాడా ?

క. స్త్రీ- యేమీలేదు ।

గురు- మూలంలేని యీగు ౘెరిగే శరీరానకు మొదలువున్నదా । కొనకు ప్రవేశించేటందుకు స్థానంవున్నదా । అనె ।

క. స్త్రీ- యేమీలేదు అయ్యా । యెవ్వరూ యీలాగు అనంగా వినలేదు । అషయితె చులకనవలె వున్నది ।

గురు- యేమైనా మూలంలేని యీగు ౘెరిగే శరీరం వున్నంతసేపే । ఉన్నది అనేది । లేదుఅనేది । పుట్టని చావనిది । వుండెనా । అది యేమీ అనదు। సకలవ్యవహారాలూ యీశరీరానికే। అనిగు ౘెరుగు। గనుక । యింత కంటె అధికంలేదు॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే । వేదాంత విచారణే । ఉత్తరభాగే । అమలప్రకాశ ప్రకరణన్నామ తృతీయోధ్యాయం. సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks



# ఓం

## చతుర్థోధ్యాయః

మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । యీశరీరంకంటె। నీచంలేదు । అధికం లేదు । అధికం యిదే । నీచంయిదే । యేనుగ అధికం। యెల్క నీచం । సింహ్వాం యెక్కువ । యేనుగ తక్కువ । పిల్లియెక్కువ యెల్క తక్కువ । అందరూ మూలంలేని యీ గుర్తెరిగే శరీరమెకాని । కుక్కకుబ్రహ్మజ్ఞాని అనివాడుక। కోడికికాలజ్ఞాని అనివాడిక । చీమకు దివ్యజ్ఞాని అని వాడిక ॥ అన్ని యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరాలకె । కనుక । గుర్తెరుగందివక్కటీ లేదు । పుట్టని చావనిది సార్వకాలం వక్కతీరుగావున్నది । దానిలో । మధ్యవచ్చి । మధ్యనె యేమీ లేకపొయ్యేదానికి । కొంచమూ సంబంధములేదు । అశాశ్వతమైంది । మూలంలేని యీగుర్తెరిగే శరీరం మెరుపువలెనె । మెరిపిస్తుంది । వెంటనే యేమీలేదు । ఆలాగే కలలో తప్పున రాంగానే । గుర్తెరుగుఛాము । మనను అవి గుర్తెరుగు । వారూ మనమూ । పుట్టని చావనిది । మొదలూ కొనాలేనిది । సార్వకాలంవక్కతీరుగా వున్నది । శరీరం లేనిది । క్రియా శూన్యమైంది । రాకడాపోకడా । లేనిది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాకమునుపే । చలించక। తనకు తానే స్వతసిద్ధమై యున్నది.

Dr K Dayanandaswamy eBooks



## ★ ద్వాదశస్వప్నం ప్రారంభం ★

ఆ స్వతసిద్ధమైవున్న దానియందు । మీరూమేమూ వున్నాము । దానియందె వున్నాము ॥

క. శ - అదిమాత్రమే వుండేటట్టు । సూచనచేశే వారు కావలెనని । చూస్తూ వున్నాను ॥

గురు - అటయితె విను । "యీ పుట్టని చావనిది యీలాగువుండంగానె । యీ కలలోనే వెనుకటి అయిదుగురూ వచ్చిరి । ఆంభోల మీద యెక్కివచ్చిరి । వారి వెంటనే అనేకమైన లష్కరూ । వొక్కొక్కరికి నూరుకోట్ల మంది శిష్యులూ । కోటి గుర్రాల మీదకాకితపు పుస్తకాలున్నూ । కోటియద్దమీదకమ్మాకుల పుస్తకాలున్నూ । శ్రీతాళాకుల పుస్తకాలు విస్తారం । కొన్ని అనేకమైన సంగటాలు । సార్వకాలం తీర్థసాగినట్టె । అనేక మందివాకడా పోకడా । యీ అయిదుగురు గురువులే । అందరూ మధ్యవచ్చినవారె । అందులో శరీరంలేని ఆయన వున్నాడని ॥ ప్రశిద్ధి కద్దు । అది యేమో అని ఆయననే అందరూ చూడ వస్తురు । వచ్చిచూస్తే । అందరూ కూర్చున్నట్టె కూర్చున్నాడు । యిది యేమి అన్నా అనుకొంటిమి । మనకు కావలసినట్టు యెవ్వరైనా సూచనచేసేరేమో । అని చూతామనుకొనిరి । అయితె ఆయ । కాకుంటె కాకపాయి । అడుగుదామని అడిగిరి । పొయ్యేటప్పుడు వారికి । వారి లష్కరునకు । సకల సామగ్రి । గడ్డికట్టెలతోకూడా । తీసుకపోయిరి । నమస్కారాలు చేశిరి । చేశి । స్వామీ మొదలు యేమీలేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమీలేదు । మాకుమేమే వస్తిమి । సకల భాష్యాలతో । వుంటిమి । మాకు పుట్టని చావనిది । మొదలూ కొనాలేనిది । సార్వకాలం వొకటీరుగా వున్నది। శరీరం లేనిది । క్రియా శూన్యమైనది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించక । తనకు తానె స్వతసిద్ధమై వున్నదాన్ని । సూచన చెయ్యంగానె । వెంటనే మేముయేమీ లేకుండా । మాకు సూచనచెయ్యండి। సాధనచెయ్యండె మాకు స్వత సిద్ధం కావలె ? ॥"

Dr K Dayanandaswamy eBooks



గు. లు- కాని మీరు యేమి ॥ అని అడిగిరి । [అయిదుగురు]

క. శ- మేముమాతోకూడా వచ్చిన వారికి మొదలూకొనా యేమీలేదు । మధ్య వచ్చి వున్నాము । మేము మూలంలేని యీ గుర్తెరిగే శరీరము । మాకంటె అధికంలేదు । మాకంటె నీచంలేదు ॥ అనం గానే అందులో వక గురువు పక్కునన్వె ।

శ. లే- నవ్వంగానే ఆనలుగురూ చిన్నబోయిరి । పోయి ఆనలుగురూ ఆలో చనచేసిరి । దీనికి యేమి విచారం అనిరి ॥ దాందేమి మీ దగ్గర విస్తారంగానె వున్నవి ॥ మా దగ్గర విస్తారంగానెవున్నవి ।

శ. లే. పుస్తకాలు విడచి విచారించండి । అనె । ఆనవ్విన గురువు ॥ నలు గురూ అదే పనిమీద వుండిరి । నవ్విన ఆయన యెప్పటి వలెనె కూర్చున్నాడు । అందులో కొందరు అయ్యా మేము అడిగినది సూచన చెయ్యకపోతిరి। అనె ।

శ. లే- అంటె పొయ్యె టప్పుడు వారి దగ్గరకు పొయ్యేరండి । చూస్తూ వున్నారు అనె । అంటె పొయ్యేటప్పటికి । అనేకకోట్లమంది పుస్త కాలువిడచి । చూస్తూ వున్నారు । అక్కడికి పోయిబోంచేశి । అందరూ నవ్విన ఆయన దగ్గరకు వచ్చిరి ॥ అందరమూ మొద్దు లము కాము । మమ్ము మేము యెరుగుదుము । మా వంటి వారుకోట్ల కొద్దీ వచ్చినా యెరుగుదుము । కాకుంటెనె మాకు మొదలు యేమీ లేదని । గుర్తెరిగి నామూ । అలాగే మాకు ప్రవేశించేటందుకు స్థానం యేమీ లేదని గుర్తెరిగి నామూ। మాకల్లా పుట్టనిచావనిది। యెక్కడ వున్నదని ఆశ తగిలింది । అది మాత్రం సూచన చెయ్యండి ॥ అయితె సరి । మాకుయేమీ పట్టదు । మరిహోటి । శరీరంలేక కొందరు వున్నారు అంటె అది యోలాగో అని । రెండు ఆశలు వున్నవి ॥

శ. లే- నవ్విన ఆయన । అయితె శరీరం యెక్కడికి పోకుంది అనె ॥ కొనకుయేమీ లేదు ॥ యిది అందరికీ సమానమె । యిఘయేమి ॥

Dr K Dayanandaswamy eBooks



సార్వకాలం శరీరంలేకనే । వక్కతీరుగా వుండవలె॥ ఆగురువు । వుండేరు అనె ॥ ఆనలుగురూ । నవ్విన ఆయన దగ్గరకు వచ్చిరి । "యే పుస్తకంలోనూ ।అడవి మార్గమె । కాని । తమరు అడిగినట్లూ సమాధానంచేతామంటె । దొరుకదు । ముందర యెవ్వరు దగ్గరకు వచ్చిదండమైనా పెట్టరు । చేతులోవుప్పు । పుట్టదు । లేనిపోని అపకీర్తి । యన్నడూ యీలాగు పిడుగుపడలేదు। అనిరి "॥ నవ్విన ఆయన । పుస్తకాలు కట్టించండి । పోఛాము అనె ॥ అనంగానే నేటి దాకానడచిన వాండ్లు । చిన్నపోయిరి ॥ పోయీ । అయ్యా । ఆనలుగురూ దొడ్డవారే కాని । మీరు మాకు సూచన చెయ్యగలరు । అనితోస్తుంది అనిరి ॥

గురు- అనంగానె । కూచిచెయ్యుమనె ।

శ. లే- కూచిచేసిరి। అయ్యా । అయ్యా । సూచనచెయ్యరూ అనిరి ।

గురు- అంటెపుట్టనిచావనిది । మొదలూకొనాలేనిది । రాకడాపోకడాలేనిది। సార్వకాలం వొక్క తీరుగావున్నదానిలోనే మీరువున్నారు అనె ।

శ. లే- మేమువున్నాము అనె ॥

గురు- అనంగానె । సరె । సరె । అనిరి ॥

[రొండో కూచి ఆయ ॥]

శ. లే- ప్రజల్లారా।మీరూ మేమూ యింతపర్యంతమూ। కూడావున్నాముగదా॥

ప్రజ- వున్నాము ॥

శ. లే- మమ్ముల మీరూ యెరుగుదురు । మిమ్ముల మేము యెరుగుదుము మేము మేలుకొంటె । మీకూమాకూ యేమీలేదుగదా ॥

ప్రజ- యేమీలేదు ॥

శ. లే- మీరూ మేమూ । యేమీలేదని । తనకు తానె దృఢమూ । యేమైనా కష్టపడవలెనా ? ।

ప్రజ- యేమీ కష్టంలేదు । పుట్టని । చావనిది వున్నది। గదా।వున్నదే అది॥

Dr K Dayanandaswamy eBooks



శి. లే- మనవంటి వారు కోటి మందిరానీ । పోనీ । దానికి యేమికావలె ॥

ప్ర. జ అవునుయయ్యా । మీరే గురువుకు తగుదురు । అందుకె శరీరం లేని వారని వాడికె ।

మూడో కూచికాంగానె ॥ యీ ప్రజలెల్లా మేలుకొనిరి । మేము మేలుకొంటె యెక్కడ చూచినా యేమీలేదు । అగ్రారాల లద్దేనాలేదు । యేమి ఆశ్చర్యం । యేమీ లేదు । యేది వున్నదో అదెవున్నది । ఆ గురువు చెప్పనె । చెప్పెగదోయీ । మేము మేలుకొంటె । మీరు మాకు యేమీలేదు । మీరు మేలుకొంటె మీకుమేము యేమీలేదు । యిఘయీలాగు । యీలాగు చెప్పేగురువు యెక్కడ వున్నాడోయీ । సరె । కాని । ఆనలుగురూ యెమీకారు । వారి పుస్తకాల్లో వున్నదె వారికి నమ్మికె । ఆనమ్మిక । ఛీ । యిప్పుడు ఆపుస్తకాలు యెమాయి । యెమీలెదు । ఆలాగె అది చూచి । చెప్పె వారు యెమైరి । వారూయేమీలేదు । అనేకమంది శిష్యులు యేమైరి । యేమీలేదు । యిన్నిగావలె। మేలుకొంటె యేమీలేదు । అప్పుడూ । ఇప్పుడూ । పుట్టని చావనిది । మొదలూకొనాలేనిది । సార్వకాలం వక్కతీరుగా వున్నది । శరీరం లేనిది । రాకడాపోకడాలేనిది । సార్వకాలం వక్కతీరుగా వున్నది । శరీరంలేంది । క్రియాశూన్య మైంది । సకల దేశాలయిందూ । సార్వకాలాలయిందూ । లోపటా బైటా అనేమార్యాదాలేక సమస్తమైన వస్తువులయిందూ చలించక। దేన్నిస్మరించక । తనకు తానే స్వత సిద్ధమై వున్నది । యిఘవంటి దాన్ని । గురుస్వామి సూచన చేశినారు । చయ్యంగానె ॥ శ్రు ॥ ఆకాశఫలపాత వాన్ ॥ ఆలాగు యెక్కడా సూన్యంకాదు । కోటి మాట్లూ వున్నదన్నా । మూలం లేని యీగు రైరిగే శరీరం యేమీ లేదు । లేదన్నా పుట్టని చావనిది లేకపోదు । యిదేశిద్ధాంతం ।

Dr K Dayanandaswamy eBooks



శిద్ధాంతమేరాద్ధాంతము । చాలు వేసట వస్తుంది। నీకు చాలుగదా॥
నాకుచాలు గురుస్వామీ॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే ఉత్తరభాగే । అమల ప్రకాశ ప్రకరణ
న్నామచతుర్థోధ్యాయం। సంపూర్ణము ॥
శ్రీ గురుచరణారవిందార్పణ మస్తు
ఉత్తర భాగము సమాప్తము

ఓం

# అథ ఉత్తర భాగ ప్రారంభః

## అమృత సార ప్రకరణము

యీ వృత్తబట్టబయలు తనకు తానె స్వతసిద్ధమై చలించక వున్నది। ప్రపంచం పుట్టనేలేదు । యిది నిజ గురువు వుపదేశం । యీవృత్తబట్టబయలె పరిపూర్ణం,యీవృత్తబట్టబయలు నిజగురువు చెప్పకకానలేరు ॥శృ॥ ఆచార్యవాన్ । స్వరూపోవేదాః ॥ అని వున్నాది గనుక ॥శృ॥ ఖంబ్రహ్మ ॥ అని సిద్ధాంతవాక్యం వుండనెవున్నాది । వున్నాభ్రాంతి మార్గంమొదటిదికాదు । మొదలుయేది వున్నదోఅదె చెప్పినాడు। "నిజగురువు । పుట్టనిచావని గురువు కావలె ।శరిరం ఆయి వున్న గురువు పనికిరాడు । అహంకారం అయివున్న

Dr K Dayanandaswamy eBooks


గురువు పనికి రాడు । పుట్టనిచావనిది యేదో । అదే సత్యమనిచెప్పె గురువు కావలె । జ్ఞాన మార్గం నిషేధమే । కర్మమార్గమూ నిషేధమే గనుక । పుట్టనిచావనిది యీవృత్తబట్టబయలు గనుక । యిది మొదలు చెప్పవలె । పుట్టని ప్రపంచంయొక్క జోలే కూడదు ।" యీవృత్తబట్టబయలు వలన । మాయ పుట్టనేలేదుగనుక । యీవృత్తబట్టబయలు మాత్రమే వున్నది । యీ వృత్తబట్టబయలు అత్యంత విలక్షణం । యీవృత్తబట్టబయలు వలన । క్షర మనే చైతన్య స్వరూపిణీ అనే మాయ । పుట్టనేలేదు గనుక । యేమీలేదు । యీ వృత్తబట్ట బయలుకు । పరాయేమీలేదు । లేకుంటెక్షరమనె శరీరం యేమీలేదు । యీవృత్తబట్టబయలె వున్నది । యీవృత్తబట్టబయలు పుట్టదు । పుట్టించదు । అందుకే । ప్రపంచం పుట్టనేలేదు । చావదు । యీవృత్త బట్ట బయలు మాట్లాడదు । యీవృత్తబట్టబయలుకు । వక్కటైనా బాధలేదు । జన్మంలేదు గనుక । జన్మం లేకుంటె అహంకారంలేదు । అహంకారం లేకుంటే । ప్రపంచభ్రాంతి యెవ్వరికి । యిందుకు ॥

శ్లో॥ జన్మాభావే ఖర్మంనాస్తి । ఖర్మాభావేఫలం నహి ।
ఫలాభావేభయంకుత్ర । భయాభావేనసంశయః ॥

అందుకే । ప్రపంచంయెక్కడ వున్నాది । యీవృత్తబట్ట బయలుకు యేమీలేదు । యీవృత్తబట్టబయలే పరిపూర్ణం । యీవాక్యం నంతతం మరు వక యాది వుండవలెను । ప్రయత్నం చెయ్యవలెను । యీవృత్తబట్టబయలె అత్యంత విలక్షణం । యీవిలక్షణం వలన వికారం పుట్టనేలేదు। యిది "నిజ గురు వాక్యం మొదటిది వుపదేశం । పుట్టని చావనివాడె । పరబ్రహ్మం । పుట్టనిదే అమృతం । అత్యంత విలక్షణం । వలనప్రపంచం పుట్టనే లేదు । గనుక । యిది మొదటి వుపదేశం । యిది మహారహస్యం । రాజగుహ్యం । పరమగుహ్యం । అనాదికారులకు చెప్పరాదు। అనేనీమంవున్నాది।" 1పుణ్యం యిశ్చవున్నవారికి చెప్పరాదు । 2 పాపం యిశ్చవున్నవారికి చెప్పరాదు । మిక్కిలి గురు సాంప్రదాయం యెరుగరు । యీ బట్టబయలుప్రభావం యెరుగరు । యేకులం అయి వున్నారో । వారికి వుత్పత్తి స్థితిలయాలుకలిగి వున్నావి । అప్రమాణానికే వేదంప్రమాణం । యీవృత్తబట్టబయలె పుట్టని

Dr K Dayanandaswamy eBooks



చావనిది । జ్ఞానాజ్ఞానాలు । శూన్యం । యీ వుత్తబట్టబయలె నిర్భాయ్యం । సంతతం మరువకయాది వుండవలెను । యీవు త్తబట్టబయలువలన సత్తు పుట్టనేలేదు । అసత్తూపుట్టనేలేదు । యీవు త్తబట్టబయలె నిరంజనం । నిర్వికారం ॥ నిర్గుణో । నిష్క్రియో । నిత్యో । నిర్వికారోనిరంజనః॥ అత్యంత విలక్షణమైన స్వరూపం॥ చిదంతి సర్వశాస్త్రాణి ॥ మొదటి సాక్షిణీమాయ । పుట్టనేలేదు ।యీవు త్తబట్టబయలె అత్యంత విలక్షణం ॥ మొదటి సాక్షిణీయె । లేని యెరుక॥

గీ॥ సాం॥ ద్వి॥ అ॥ శ్లో॥ విషయాది నివర్తంతె । నిరాహారస్యదేహినః ॥
రసవర్జం రసోప్యస్య।పరందృష్ట్వానివర్తతె॥

నింద్రియములచేత । నింద్రియార్థ గ్రహణము చేయునట్టి । దేహాభిమానముగల । అర్జునకు । (శబ్దాది విషయములు) అభిలాషయున్నూ । అభిలాషవినాగా । నివర్తించుచున్నవి । పరిపూర్ణముచూచిన । స్థితప్రజ్ఞునికి (ఆ అభిలాషయున్నూ) నివర్తించుచున్నది । యీవు త్తబట్టబయలు వలన వేదాలు ।భగవద్గీతలు । పుట్టనేలేదు । యీ వుత్తబట్టబయలుకు జ్ఞానాజ్ఞానాలు। విద్యావిద్యలు । సదసత్తులు । అనె ద్వంద్వాలు । పుట్టనేలేదు గనుక । యిదే అత్యంతవిలక్షణం । యీవు త్తబట్ట బయలుమునుపే వున్నాది । యీవాఖ్యం సంతతం మరువకవుండవలెను । వుంటె యేమీ తోచదు। అక్షరం పాపమె। క్షరంపాపమె । యీరెండూ దోషస్వరూపాలు । యిందుకు ॥ క్షరాక్షరోపాధిద్వయదోషేణా ఉత్కృష్టః । అనిశంకరాచార్యులుగారు ౧౫ దో అధ్యాయం భాష్యంలో అన్నారు । యీవు త్తబట్టబయలేనిరాకారం । నిర్గుణం।నిరంజనం। యిందుకు॥

శ్లో॥ నిర్గుణోనిష్క్రియోనిత్యో । నిర్వికారోనిరంజనః।
నిర్వికారోనిరాకారో । నిత్యముక్తో స్మినిర్మలః ॥

శృతి॥ అనణ్వ, మస్థూల, మహ్రస్వ, మదీర్ఘ, మజమవ్యయం ।

Dr K Dayanandaswamy eBooks



అరూపగుణ వర్ణాక్యం । తద్బ్రహ్మైత్సవదారయేత్॥ బ్రహ్మష । విష్ణుష । మహేశ్వరుడష । చీ । చీ । లోకులమాటలూ కాకుల కూతలు॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే, వేదాంత ।
విచారణే । అధ ఉత్తరభాగే అమృత సార
ప్రకరణన్నామ । ప్రవమోధ్యాయం ।
సంపూర్ణము

ఓటం

# ద్వితీయోధ్యాయః

యీ శరీరమందే శరీరం లేక వున్నది । అత్యంత నిర్మలమైనది । అత్యంత స్వశ్ఛమైనది । చూడనిది ॥ యిటువంటి వస్తువయొక్క విచారణ 1 సాందీప 2 శ్రీ కృష్ణుడు 3 శ్రీ దరస్వామి 4 జ్ఞానేశ్వర్లుకున్నూ 5 శివరామదీక్షితుల వారికి యెరుక । శ్రీధర స్వాములవారు 1 సాందీవ 2 శ్రీ కృష్ణ 3 శ్రీసుఖ 4 శంకరాచార్య 5 వ్యాస 6 రామానుజాచార్యుల గారి 7 మధ్వాచార్యులవారి । వీరి అందరి భావార్థం యెరుగు ॥ వారివంటి వారువారె॥ వారిభావం శివరామదీక్షితులవారికే యెరుక॥ యీబోధయెవ్వరు తెలుసుకుంఛారో । వారికి యీ ఏడుగురి అభిప్రాయం తెలుస్తుంది ॥ జాగ్ర। స్వప్న । సుషుప్తి । తుర్యాలు । తుర్యాతీతాలు ! లేనిది ॥ కంటిలోపాప అనె

గుత్తెరిగే ఆత్మలేనిది ॥ గురువాక్యము ॥ మూలంలేని యీ గుత్తెరగేశరీరం యేమిలేదు ॥ యీ వుత్తబట్టబయలు । సత్యం । సత్యం । సత్యం ॥

గద్య॥ ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే వేదాంత ।
విచారణే । అధ ఉత్తరభాగే । అమృత సార
ప్రకరణనామ । ద్వితీయోధ్యాయం ।
సంపూర్ణము ॥

ఓం
౧౧౧

# తృతీయోధ్యాయః

★ దశమ స్వప్నము ★

యీ కలలోనే ముసలివృద్ధువచ్చె। వస్తూనే। "నామూలంనాకుతెలియదు।యెంత వారికి తెలియదు । యీరహస్యం చెప్పండి అనె?

గురు- యిదియెంత నీవు పుట్టని చావనిది । మొదలూ కొనాలేనిది । శరీరం లేనిది । రాకడా పోకడా లేనిది ॥ సార్వకాలం వొక్కతీరుగా వున్నది । క్రియాసూన్యమైనది । భోంచెయ్యనిది । వొక్కటైనా భ్రాంతి లేనిది । సక

Dr K Dayanandaswamy eBooks



లదేశాల యందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయం। చలించక వున్నదాని యందు నీవువున్నావు॥

ము. శి- యింతదొడ్డదానియందా । నేను"

గురు - సూచన అయిందా లేదా॥

ము. శి- నేను యెన్నడూ వినంది। అత్యద్భుతమైంది। ఆథాత్మా శ్రవణంచేస్తిరి యిషువంటిదినాకు యెవ్వరైన సూచన చేశేరేమో అని । నాయిశ్చ వుండి వుంటిని ?

గురు- నీకు సూచన అయిందా ॥

ము. శి- యదార్థంగా వున్నది । అది నాకు సూచన అయినది । అరచేతిలో వుసిరికాయవున్నదో లేదో । అని అనుమానంలేనట్టు । యథార్థంకావలె ?

గురు- నీకు అయిందాలేదా ।

ము. శి- అయినట్టే । కాని । యిషువకసారి వినిపించండి। అనె।

గురు- విను ।

ము. శి- సరె । సరె। లెస్సావింటిని । మరీ వున్నది । యిషువంటిది లేదని యంత మూఢునికీ। మూర్ఖునికీ । అనుమానంలేదు । యిదే దృఢం

ఆయ । మూలం చెప్పండి అనె ?

గురు- చెప్పుథాగాని । నీకు సూచన అయింది పోదుగదా ।

ము. శి- నాకూ దానికీ । యేమి సంబంధం। నా వంటి వారలు కోట్ల కొద్దీ రానీ । పోనీ । నీళ్ళల్లో । పసుపు బండవలె వున్నదానికి।సార్వకాలం వక్క తీరె । యంతప్రవాహం వచ్చినా దానికి యేమి కొదువ ।

గురు- యక్కడ అయినా నీళ్ళకేగాని । దానికి సార్వ కాలం వక్కతీరె "యిషు నీ వర్తమానం విను । నీకు తల్లీ । దండ్రి యెవ్వరైనావున్నారా"॥

ము. శి- యీ మాట నేనెన్నడూ వినలేదు। యీ పాపపుమాటనేడు వింటిని। అదె । మేము అయోనిసంభవులము ॥

గురు- చూస్తెనీవు వక్కడివే । చాలామందివున్నట్టు ముచ్చటాడుచున్నావు॥ యీలాగు వుండంగానే । అనేకకోట్ల గుర్రాలు । యేనుగులు । మనుష్యులు ।

Dr K Dayanandaswamy eBooks



రధాలు । అనేక ఖిల్లాలు । మూడుపాళ్ళు । వుత్తనుదుర్గవాండ్లూ । బూడిద గాండ్లూ । నామాలవాండ్లూ । అనేకమంది గుఱ్ఱాల దగ్గెరవాండ్లూ॥శాబాసు। వృద్ధయ్యా । వీరంతా అయోనిసంభవులెకారా । సరె । సరె ॥ వృద్ధా । తల్లీ తండ్రీ అనవెరాదు ॥ శ్రు॥ నానృతాత్ పాతకంపర ॥ అని వున్నది । అబ ద్ధంకంటెవేరే పాపం లేదు । యీ వచ్చిన వార్ని అడిగేవుసుమ్మా । తప్పున నెత్తి కొట్టి పోతారు ॥

ము. శి- అషయితే నేను అడుగనే అడుగ । యీ దుఃఖం నాకు యెందుక య్యా । నాకు మూలంయేమి ?

గురు- నీకు సూచన చేశినది మూలంకాదుగదా ॥

ము. శి- అది యెన్నటికీ కాదు ।

గురు- అషయితే నీకు మూలం యేమీ లేదు ।

ము. శి- కొనకు యెక్కడికిపోతా ।

గురు- నీకు యెరుకేలే ।

ము. శి- నేను వున్నంతసేపే నాకు యెరుక ।

గురు- నీవు యెప్పుడు లేవు ?

ము. శి- నేనా యెప్పుడంటే అప్పుడే శూన్యం ।

గురు- సూన్యమంటే యేమి ?

ము. శి- యేమీలేదు అనుట ।

గురు- నీవు లేకపోతే, నేను శూచన చేసింది లేకపోదు గదా ।

ము. శి- అది రాను లేదు పోనూలేదు । వుండేది । యేమీలేకపొయ్యేదినాకే ।

గురు- నీకు యేమీ లేవని దృఢమె కదా । యిషనీకు యేమి కావలె ?

ము. శి- పుట్టని చావనిది నేను కావలెనని యిశ్చలేదుగదా । గాడిద గుఱ్ఱం యన్నడూ కాదు గదా । నేనేమి, మొదలు యెన్నటికీ లేదు । కొనయన్నటికీ లేదు । కాశ్శేపు వున్నప్పుడు యేమీ లేదు। కొనకూ యేమీ లేదు । గనుక । యిషవంటిది నాకు । కావలెనని యిశ్చలేదు । ఆయితేనే అబద్ధాలు వట్టవు

Dr K Dayanandaswamy eBooks



స్వామీ ॥ పుట్టని చావనిది వున్నది అని నమ్మిక వుండి । మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు । మొదలుయేమీలేదు । కొనయేమీలేదు।కొనకువున్నప్పుడు యేమీలేదు । గనుక ॥

గురు- శరీరం వున్నప్పుడు । శరీరంలేని దాన్ని వుండజూచి । సార్వకాలం శరీరం లే కుండేది । యిదే భ్రాంతి లేని మార్గం । యింతకంటె అధికం వున్నదని యన్నడూ ఆశవద్దు । వున్నది వున్నట్టు చూచి । లేనిది యేమీ లేదని । సార్వకాలం మరువక వుంటెచాలు । తాను లేకపోవటమే విచారానకు ఫలం ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । అథ ఉత్తర భాగే ।
అమృతసారప్రకరణం నామ । తృతీయో ధ్యాయం
సంపూర్ణము

# చతుర్థో ధ్యాయః

:♦: త్రయోదశ స్వప్నము :♦:

యీ కలలోనే వక అబ్బమనిషివచ్చె। వస్తూనే॥ నేను వున్నంతశేపూ వుండేది । లేకపోతే యేమీలేకపొయ్యేది । యీ వుండుండం లేకపోవుటం । రెండూ నాకు స్వభావమే । నాజాడ తెలియక । కొందరు సుషుప్తి అని । మరణం అని అనుకొన్నారు । సుషుప్తి । మరణం । అనేది మంది అనంగా దొరికించుకొన్నా । నాకు సుషుప్తి యెరుకలేదు । మరణం యెరుకలేదు । తప్పున వచ్చేది వుండేది । సుఖమైనా దుఃఖమైనా అనుభవించేది । కొనకు

Dr K Dayanandaswamy eBooks



అందరూ చూడంగానే । యేమీలేదు । యీ లాగు నిత్యం కోటి మాట్లు వుండే ది । యేమీ లేకపొయ్యేది । వుండుటంలేకపోవుటం నాకు స్వభావమె । మంది కి హాశ్చర్యం ।

గురు - అయితే నీవు యెక్కడ నుంచి వచ్చినావు ?

అ. మ- నాకు మూలం యేమీలేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమీలేదు ।

గురు - నీవుయేమి ?

అ. మ- నేను మూలంలేని యీ గుర్రెరిగే శరీరమును । నన్ను నేను యెరుగుదు । నేను వున్నంతశేపూ కోట్ల కొద్దీ వచ్చినా యెరుగుదు ।

గురు - యింతేకదానీకు యిప్పుడు యేమికావలె ?

అ. మ- పుట్టని చావనిది।రాకడా పోకడా లేనిది।సార్వకాలం వొక్కతీరుగా వున్నది। మొదలుకొనాలేనిది। సకల దేశాలయందూ । సార్వకాలాలయందూ సమస్తమైన వస్తువులయందూ । చలించక। తనకుతానే।స్వతసిద్ధమై వున్నది సూచన కావలె ॥

గురు - సూచన చాస్తాగాని । మళ్ళా అడుగవు గదా ॥

అ. మ- మళ్ళా అడుగ । నేనేమైనా చదువుకొన్న మగవాణ్ణే । నాకుయిది మాత్రం సూచన అయితే సరి ।

గురు - నీవు యేమి

అ. మ- మూలం లేని యీ గుర్రెరిగే శరీరము నేను ।

గురు - యిప్పుడు యేతీరుగా అరిగినావో । ఆ తీరుగా వున్నదో లేదో అని సంశయం లేదు గదా ॥

అ. మ- కోటి మాట్లకూ వున్నది ॥

గురు - అటువంటివాని యందే నీవు వున్నావు ॥

అ. మ- సరె। సరే।

Dr K Dayanandaswamy eBooks



గురు - ఘట్టిగా వున్నది గదా । కోటిమాట్లకూ వున్నది గదా ?

అ. మ- కోటిమాట్లకూ వున్నది । నాకుయేమి విచారం వున్నా యేమీలేదు, కానకు యేమీతేదు ॥ ఆలాగేకాదూ ॥

గురు - యిప్పుడు కలలో యేనుగవచ్చె । వచ్చిన యేనుగ యేలాగు యేమీ లేదో ఆలాగే ॥

అ. మ- యిప్పుడు అయితె సర్వకాలం వున్నది ॥

గురు - కేవలం అదిలేక సముద్రం వలె వక్కటీరుగా వుండవలె ॥

అ. మ- యేమీ అష్టైతె । అదియేమీలేదు । కేవలంఅచలమే । సార్వకాలం వక్కటీరె । వ్యవహారం యాలాగు ॥

గురు - యెవ్వరికి ?

అ. మ- యేమీఅన్నా ఆశ్చర్యం । యిదిఆశ్చర్యమే । యేమీలేదనేటందుకు। యేమీ లేకపాయ । యిషయాలాగు । యిదియంత ఆశ్చర్యం। "యిది గురు స్వామికే తెలియవలె । అనరాదుగాని వారికి శక్యం కాదు । బహూతకఠినం। ఆషువంటి వారితో కూడావుండి చూడవలె । చూచినాశక్యం కానట్టేవున్నది । అన్నా, అందుకే । బ్రహ్మవిద్య । అతికఠినం । గురుస్వామికటాక్షం వలన। అతి సులభం"। స్వామీ నాకు స్వభావమె । శరీరం అనె వ్రణం వుండె ?

గురు - "కలలోయేనుగ మేలుకొంటె । యేలాగు యేమీ **లేదని తనకుతాను** యేలాగు దృఢమో । ఆలాగె సూచన చాత । మూలంలేని యీ గుఱ్ఱెరిగేశరీరం ఆలాగు, ఆయెనా । మూలంలేని యీ గుఱ్ఱెరిగే శరీరం యేమీ లేదు । యేమీలేకుంటె సార్వకాలం వక్కటీరె।" సరెకదా ॥

అ. మ- సరె । సరె ॥

గురు - శాటాసు చదువుకొన్న వారికంటె నీవు దొడ్డదానవు । యీలాగువుండవద్దా । అమ్మా । యిషువంటివారు యాలాగు అంటె । ఆలాగు నడువరు గదా । యిది ప్రమాణమని నడువరుగదా । యిన్నిటికి యేది మూలమోఅదే కలలో యేనుగ ।మేలుకొంటె యేమీలేదని । తనకు తానెదృఢం వుండవలె॥

Dr K Dayanandaswamy eBooks



అ. మ- దృఢం ఆయ ॥

గురు - ఆ దృఢం యేమీ లేకపోవలె ।

అ. మ- దృఢం యేమీ లేదు । యేది వున్నదో అదె వుండె ॥

గురు - యిఘ ముచ్చటే వద్దు ॥

అ. మ- చాలుస్వామి చాలు । యెక్కువముచ్చట ఆడేటందుకు । మూలం యేమీ । లేదని శిగ్గువుండవలె । పూరికేతడివున్నదంటే వుండిపాయె । యేది వున్నదో అదే వుండి పాయె ॥

గురు - వున్నది వున్నట్లూ సూచన అయిన వారికి । ముఖం చెల్లదు । మునపటి వలెనె చలామణీలేదు । చల్లని రూపాయివలెనె । రాగిరూపాయిపాటిదికాదు । మూలం లేని యీ గు రెరిగే శరీరం యేమీ లేదు । పుట్టనిచావని దానికి బదులు లేదు । యిందుకు అనుమానం లేదు ॥

అ. మ- అన్నా, అబద్ధాలు పుస్తుకంవలె ।

గురు - ఆలాగు కాదు పుట్టని చావని పరిపూర్ణానికి బదులు లేదు । యీ లాగువుండవలె గురుసాంప్రదాయం॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।

వేదాంత విచారణే । అథ ఉత్తరభాగే ।

అమృతసార ప్రకరణన్నామ ।

చతుర్థోద్యాయం । సంపూర్ణము॥



Dr K Dayanandaswamy eBooks

ఓం

౧౧౦

# ధర్మాధర్మ నిరసన ప్రకరణ ప్రారంభః

శ్లో॥ ఛిదేవదేవశ్చిదిమేవలోక । శ్చిదేవభూతాని ఛిదేంద్రియాణి ।
కర్తాఛిదంతాః । కరణంచిదేహ । ఛిదేవసర్వం । పరమాత్మరూపం।

శ్లో॥ ఛిదేవచిత్త్రి । చిన్మాత్రం । చిదంచిన్మయమేవచ ।
చిత్తంచ। చిదహమేవచ। లోకాఛిదంతి సంగ్రహః॥

శ్లో॥ చిదేవపంచ భూతాని । చిదేవభువనత్రయం ॥
విజ్ఞాన మధురాసస్య । ఽహమహస్మి చిదేవహి ॥

శ్లో॥ చైతన్యం శాశ్వితం శాంతం। వ్యోమాతీతం నిరంజనం ।
నాదబిందుకళాతీతం । తస్మైశ్రీ గురవేనమః ॥

* విచారణ *

ఓంశిద్ధోహం । బుద్ధోహం । ఓంహంసోహం । ఓంఅహంబ్రహ్మాస్మి ।

Dr K Dayanandaswamy eBooks



ఓంజీవేశ్వరైక్య జ్ఞానం॥ యీజ్ఞానమె బ్రమస్వరూపం। జ్ఞానమే పరబ్రహ్మ స్వరూపం జ్ఞానమే పరమాత్మ। గుర్తెరిగేది। నేను॥

1 నేను గుర్తెరిగేది యెక్కడవున్నాదో అంటె। అది పరోక్షజ్ఞానం।

2 నేను గుర్తెరిగేది యిక్కడఉన్నాదంటె। అది అపరోక్షజ్ఞానం।

3 నేను గుర్తెరిగే ప్రకృతిని అంటె అది సాక్షాత్కారం।

జ్ఞానముకంటె దొడ్డదిలేదు। గుర్తెరిగేదే జ్ఞానమని పదిఉపనిషత్తులయందూ చెప్పుచూ వున్నది। సాక్షి అంటె గుర్తెరిగే వాడు। సాక్షిణీఅంటె గుర్తెరిగే చైతన్యస్వరూపిణీ। సాక్షివర్జితాః। అంటె మాయారహితం। అవిద్యారహితం। ప్రకృతిద్వయరహితం। క్షరాక్షరోపాధిద్వయ దోషరహితం। ప్రకృతిపురుషులకే జగత్తుతోస్తుంది। ప్రకృతిద్వయ రహితునికి యేలాగుతోస్తుంది। వున్నదానికివున్నది తోస్తుంది। లేనిదానికి లేనిదిలేనేలేదు। పుట్టనిదికేవలాత్మ। పుట్టేదిచచ్చేది ప్రకృతి ద్వయం।యీ ప్రకృతిద్వయం లేకుంటె। పుట్టుచావులులేనిదేవున్నది। రెండూవున్నవని చెప్పితెసత్యద్వయమవుతుంది। రెండూ వున్నవని చెప్పరాదు। లేనిది యెప్పుడూ లేదు। ఉన్నదియెప్పుడూ లేకపోదు। యిదేవిచారానకు ఫలం।ప్రకృతి ద్వయదోషరహితమె అనుభవము। అనుష్ఠానంలేదు। విచారణమేకారణం। ప్రకృతిద్వయమె అనుష్ఠానంచేసేది। విచారించేది ప్రకృతిద్వయమె। యీప్రకృతిద్వయం లేదని నిశ్చయ పర్యంతరం విచారించవలె। సార్వకాలం ప్రకృతి ద్వయదోషరహితమె మౌనం।

## ♦✱♦ ఉపాధిద్వయ దోషరహిత లక్షణం ♦✱♦

ఉపాధిద్వయ దోషరహితమెమడి
ఉపాధిద్వయదోషరహితమెమైల।
ఉపాధిద్వయదోషరహితమె సుజ్ఞానం
ఉపాధిద్వయదోషరహితమె మహాపూజ

Dr K Dayanandaswamy eBooks



ఉపాధిద్వయదోషరహితమె యాత్రాఫలం
ఉపాధిద్వయదోషరహితమె జన్మరాహిత్యం
ఉపాధిద్వయదోషరహితమె తీర్థం।
ఉపాధిద్వయదోషరహితమె ప్రసాదం
ఉపాధిద్వయదోషరహితమె సిద్ధి
ఉపాధిద్వయదోషరహితమె గురుపూజ
ఉపాధిద్వయదోషరహితమె లోకాతీతం
ఉపాధిద్వయదోషరహితమె యింద్రియజయము
ఉపాధిద్వయదోషరహితమె నియమము
ఉపాధిద్వయదోషరహితమె స్వస్త్రీవర్జితం
ఉపాధిద్వయదోషరహితమె పురుషరహితం
ఉపాధిద్వయదోషరహితమె అఖండైశ్వర్యము
ఉపాధిద్వయదోషరహితమె అమృతం
ఉపాధిద్వయదోషరహితమె అకర్తృత్వం
ఉపాధిద్వయదోషరహితమె అభోక్తృత్వం
ఉపాధిద్వయదోషరహితమె క్రియాశూన్యం
ఉపాధిద్వయదోషరహితమె నిర్గుణం
ఉపాధిద్వయదోషరహితమె గుణాతీతం
ఉపాధిద్వయదోషరహితమె ఉత్తమం
ఉపాధిద్వయదోషరహితమె బీజరహితం
ఉపాధిద్వయదోషరహితమె అచలం। నిర్వికారం। నిరంజనం
ఉపాధిద్వయదోషరహితమె నిష్కళంకము

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । అథ ఉత్తరభాగే ధర్మాధర్మ నిరసన
ప్రకరణన్నామ ప్రథమోధ్యాయం ।

సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

ఓం

# ద్వితీయోధ్యాయః

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ్య। మామేకంశరణం వ్రజా।
అహంత్వా సర్వపాపేభ్యో। మోక్షయిష్యామిమాసుచ॥

శిష్యా, సమస్తమైనటువంటి। ధర్మాధర్మములుగలిగిన యెరుకను। సమూలంగా విడిచిపెట్టిన వాడవై। అన్నిటికంటె। ముఖ్యుడనైన నన్ను। శరణు పొందుము। నేనునిన్ను సమస్త బంధములనుంచి। విడిపించగలవాడను। లేకపోతానని దుఃఖపడకుము.

శ్లో॥ నారాయణాత్పరంవస్తుః। తస్మాన్నాహంకదాచన।
గుణత్రయంనవిద్యంతే। వికారరహితంసదా॥
ఇదంవస్తుః। నారాయణాత్పరం। శేషస్పృష్టః।

ఆచార్య కటాక్షం చాతకావలెను। లేనియెడ యీ గుర్తెరిగే చిద్రూపమనె। అహంకారంవుండి బాధిస్తూవుంచుంది। బ్రాహ్మణ స్వభావః। ఛాండాలస్వభావః। ఆశ్రమాలకు మూలంలేదు। అహంకారం అవిద్యగనుక। లేనిదే అవిద్య। యీ అవిద్య। వాచ్యార్ధం గనుక। అహంకారమె మాయ। యేదిలేదో అదె మాయ। సకల దేశాలయందూ వున్నది। అది శరీరానకు మూలముకాదు। యీ మూలం లేని యీ గుర్తెరిగే శరీరం। అనేక కోటి

Dr K Dayanandaswamy eBooks



బ్రహ్మాండాలు వున్నవని । భ్రాంతి పెడుచుంది । నామూలం లేదని యెవ్వ రితోనూ చెప్పదు । అందరూ తానె అయివున్నది । యింతకంటె కౌతుకం లేదు । అందుకె "చూచిన గురువెల్లా పనికిరాడు । యీ శరీరానకు మూలం యేమీ లేదని । చెప్పి సమాధానం చేసే గురువు కావలె । యీ గుత్తెరిగే శరీరం వచ్చేటందుకు మూలం యేమీ లేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థా నం యేమీ లేదు । అని చెప్పే గురువుకావలె ।" ఉన్నప్పుడు వున్నట్టే వుం చుంది । చూస్తూ వుండంగానే యేమీలేదు । మొదలుకొనాలేనిది , పుట్టనిచా వనిది గనుక । సార్వకాలం వొక్కటీరె । అందుకే సకల దేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । తనకు తానె స్వత సిద్ధమై యున్నదిగనుక । చలించక వున్నది , యిషువంటిది గురువాక్యం చాతగాని తెలియబడదు । బ్రాంతి విడువదు । అందుకే "దరిద్రం తీసివేస్తె ఐశ్వర్యం స్వతస్సిద్ధం గనుక । వస్తుందో రాదో అనియవ్వరూ దరిద్రమును విడువరు । యీ శరిరంలో కొంతనిబద్ధి । కొంత అబద్ధంఅనేది అన్యాయం అందుకే మూలంలేని । యీ గుత్తెరిగే శరీరం యేమీలేదు । అని సమాధానం చేస్తె సరిపాయ । యీ లాగు సూచన అయితే సంశయంవుండదు । సంశ యమె జన్మహేతువ । సంశయమే యెరుక । యీ యెరుకే పరా ప్రకృతి స్వరూపముగనుక । సార్వకాలం । లేనిపరాప్రకృతి స్వరూపమే ॥"

గీ॥ శ్లో॥ అపరేయ మితస్త్వన్యా । ప్రకృతింవిధియే సరా ।
జీవ భూతమహాబాహో । యే విదం ధార్యతే జగత్ ॥

శ్లో॥ ఇదంశరీరంకౌంతేయ । క్షేత్రక్షేత్రజ్ఞయితిదద్విధః ।
క్షేత్ర క్షేత్రజ్ఞయోరన్యం । నామరూపవివర్జితం ॥ క్షేత్ర క్షేత్రజ్ఞ స్వరూపం ప్రకృతి ద్వయదోషరహితమైంది । స్వతసిద్ధమేవా । ఉపాధిద్వయ దోషరహితమైంది । స్వతశిద్ధమేవా । స్వతశిద్ధః ॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే అదఉత్తరభాగే । దర్మాదర్మ ।
నిరసనప్రకరణన్నామ ద్వితీయోధ్యాయః ।
సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

# తృతీయోధ్యాయః

## ♦:♦ సప్తమ స్వప్నము ♦:♦

శిష్యః - విను॥ యీకలలో వక్క సన్యాసి వచ్చె। వెంటనె పెద్ద పట్టైనామాల అయ్యవారు। పుస్తకం చంక బెట్టుకొని వచ్చె। తరువాత అద్దకపు బట్టవలె వున్నమనిషివచ్చె। అషువంటి ఆయనె ముసలి ఆయన వచ్చె। వీరినిచూతామని వైసుఫకీరు వచ్చె। మీరు నలుగురూ నాలుగు దార్లుపెట్టుకొన్నారు। మీకు మీరెపెట్టుకొన్నారా। మీకు యవ్వరైనా చెప్పినారా। అనె। అంటె। విభూతి చమటకు తడిసి పోయింది గనుక। ఫకీరువలె వున్నాడు। యీయనమన మతంవాడె। అనుకోనె। అనుకోనినెత్తిచూచె। రొమ్ముచూచె। చూచి। మనసంబంధమె అనుకోని। మీకులం యేమి అని అడిగె। నాకు కులంలేదు। గోత్రంలేదు। అనె। లేదని నీకే యెరుకా। మరియెవ్వరైనా చెప్పినారా అనె। నాకు చెప్పేవారు యెవ్వరు। నాకంటె వేరె యెరుకలేదు। నేనే అందరిలో వుండియెరిగే వాణ్ణి। నేనే నేను। సమస్తనిర్ణయాలకు కర్తను। నేనే నేను అనె॥ అయ్యవారూ నీవేమయ్యా అనె। నేనునిబద్ధి। యీశరీరం అబద్ధం। అని నిర్ణయం చేసినా। అబద్ధం అంటెలేదు అనుట॥

ప - అషయితే పుట్టింది నీవాశరీరమా॥ అయ్య॥ శరీరమే। నాకుపుట్టుకా

Dr K Dayanandaswamy eBooks



లేదు చావూలేదు। సార్వకాలం వక్కటీరె। నీవు చెప్పవయ్యా। అయ్య వారు। సరె । కాని । నేనువేరె । శరీరంవేరె । అన్నాడు వారూ । మేమూ । నేనూ । శరీరం వక్కటె అన్నాను । నన్ను విడచి శరీరం వుండదు। శరీరాన్ని విడచినేను వుండ । నాతోకలసి వున్నది శరీరం। శరీరంతోకలసి నేను వున్నా । యింతేకాని । రెండుకావు వొక్కటీకాదు । శిలాప్రతిమయాలాగో అలాగే ॥ ఫకీరా ॥ అయ్య వారిని అడుగుమా॥ వ్యవహారంచేశేది। శిలాప్రతిమా। అడుగుమా। మాశిద్ధాంతం వొక్కటీకాదు రెండూకాదు । విశిష్ఠం ॥ ఫకీరా ॥ వ్యవహారం అడిగితివి । మావారిని అడుగు॥

ఫ - వారుమావారా । యేమి॥ యెక్కువ తక్కువ । ఖుట్టులేదు । దంద్వాలు లేవు । అదియేమయ్యా అనె । సన్యాశి । వ్యవహారం నీవు చాస్తావా । శరీరం చేస్తుందె । నేనుయేమిచేస్తా । నేను క్రియా శూన్యుణ్ణి । అకర్తను । అభోక్తను । నేను యేమీచెయ్య । అన్ని దేహధర్మాలె । దేహమెచేస్తుంది అనె ॥ అనంగానే ఫకీరునవ్వె । నవ్వి । ఒద్దకంబట్టవంటి మనిషిని । నీవేమయ్యాఅనె॥ ఛీ । శరీరం యేమి చేస్తుంది । సకల వ్యవహారాలకూ । కర్తనూ । గుర్తెరిగే వాణ్ని॥

॥శ్లో॥ జ్ఞాత్వా కర్మాణికుర్వీతా । అనివున్నది । సమస్తమైనవ్యవహారాలు । నేనెకాని । స్వతంత్ర్యణ్ణికాను॥ నీకంటె వేరుమరి వొకరు। వున్నారా? వున్నారు॥ గురువును యెరిగిన వారా । యెరుగనివారా॥ ? యింత మాసిద్ధాంతం॥ ముసలి మనిషినీవేమయ్యా॥ నీవునిబద్దే। శరీరంనిబద్దే అనే॥నేనూనిబద్దే। శరీరం నిబద్దే। నేనులేనిదీశరీరం చెయ్యదు।శరీరం లేనిది నేను చెయ్య । గుర్తెరిగే నేను జ్ఞానం । శరీరంచేసేది ఖర్మ। జ్ఞానం నిబద్దే । ఖర్మాలూ నిబద్దే । ద్వైతం నిబద్ధి । అద్వైతం అబద్ధం॥ ఫకీరునవ్వి ।మీరు యెక్కడికి పోతారు అనె ॥మేము నల్గురము నాలుగు బాటలవారము । మాకుయేమీ ప్రయోజనంలేనే లేదు। సకల విద్యలు చదువుకొన్నాము । చెప్పుదామంటె చదువుకొనె

Dr K Dayanandaswamy eBooks



వారు లేరు। శ్రవణమైనా చేతామంటె వినే వారులేరు। యెవ్వరైనా వత్తురేమో అని చూస్తూయున్నాము। వస్తైనల్గురూ నాలుగు దార్లు చాతామని। వున్నాము॥ యెవ్వరైనా। వచ్చేరు। రావలెనని తపస్సు చెయ్యమని చెప్పి ఫకీరుపాయ॥ యీనల్గురూ యెక్కడ చూచినా లేరు। యేమీలేదు అని వుండిరి॥ వుండంగా వుండంగా అనేకమంది బూడిద పూసుకొని వచ్చిరి। అనేకమంది నామాల వారు వచ్చిరి। అనేక మంది నాలుగు విధాల వచ్చిరి। రాంగానే। వినవలెనని యిశ్చపుట్టె। పుట్టంగానే। వినిరి। మనమూ యీలాగే కొందరికి। చెప్పుదామని పుస్తకాలు వారి వారి సమాధానంగాశానా వ్రాసుకొనిరి। వ్రాసుకోని। చదువుకొంచూ। చెప్పుకుంచూ వుండిరి। వుండంగా వుండంగా। అనేకకోట్లకొద్దీస్త్రీలు వచ్చిరి। అనేకమైన ఆభరణాలు అనేక వస్త్రాలు। అనేకమైన గుఱ్రాలు। రథాలు। అనేకమైన భానిశవాండ్లూ। మంటితబుకుల్లో। యెక్కి అధాత్తూ వచ్చిరి। రాంగానే చదువులు చాలించి। చెప్పేవారితో కూడా మోహపడి। రతి ఖర్మాలుచాయబట్టిరి। యీలాగు వుండంగానే। ఆవులు। బఱ్ఱెలు। మేకలు। అనేకకోట్ల గొఱ్రెలు, కాశే వాండ్లతోకూడావచ్చిరి। యీమంటితబుకుల్లోయెక్కడచూచినా।నడుములబంటిగడ్డి।యెక్కడనుంచో పెద్దపుల్లువచ్చె। ఆవులురాంగానే।యీమంటితబుకుల్లో అనేకమైనగట్లు। గుట్టలు। గుహలువచ్చె। రాంగానే। పులుల। ప్రవేశించె। యీప్రకారాన। అనేక దినాలు గడచె। దాని మొదలు యెవ్వరికీ తెలియదు। కొనాయెవ్వరికీ తెలియదు। యిది యెంత కఠినం। అందరికీ తెలియకుండా। నల్గురు। యీమూలంలేని యీ గుర్తెరిగే స్వరూపులె। గనుక వారికి యీమూలం తెలుసుననేటందుకు తోచదు॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే। అథ ఉత్తరభాగే।
ధర్మాధర్మ నిరసన ప్రకరణన్నామ।
తృతీయోధ్యాయం సంపూర్ణము.

Dr K Dayanandaswamy eBooks



# ఓం

## చతుర్థోధ్యాయ ప్రారంభః

### సప్తమ స్వప్న అంతర్భాగము

మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం । నేను అని । నిశ్చయంగల వారుకొనకు । మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు । ప్రవేశించేటందుకు స్థానం వున్నదని । అన్నారు। మళ్ళా । వస్తుంది అని అన్నారు । మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు । మోక్షమని మురిపించినారు । మూలంలేని యీగుర్తెరిగే శరీరమె యిన్ని మార్గాలు చేశింది । చెప్పేవానికి చేటు అయితె । వినె వారికి జాగ్రత వుండవలె । అందరికీ యీమూలంలేని యీగుర్తెరిగే శరీరమె । ప్రతిదినమందూ । యేమీ లేదు । కలలో వచ్చిన వాటిని । ఘట్టిగా కట్టివేసుకొన్నట్టు మళ్లామళ్లా నన్నే ఘట్టిగాకట్టివేసుకొంటారు । యీదుఃఖం నాకు యేమి అని । అందరూ చూడంగానే । మూలంలేని యీగుర్తెరిగే శరీరము యేమీలేదు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం ప్రతిదినమందూ । యేమీలేదు । కొనకూయేమీలేదు । యేమీలేని అపకీర్తి । సుషుప్తి అని కల్పించినారు । కొనకు మరణం అని కల్పించినారు । తల్లికి అలవాటైన పిల్లకు తల్లికొనకుచస్తే । ఆపిల్ల । అమ్మా అమ్మా అని । యాదిచేస్తె । నీళ్లకుపోయింది । జియ్యచేశిరాను పోయింది । అన్నట్టు । యీమూలంలేని యీగుర్తెరిగే శరీరం । స్వర్గానకు । పోయింది

Dr K Dayanandaswamy eBooks



నరకానకు పోయింది । అనికల్పించినారు । నేను రానేరాను। వస్తినాకాశ్శేపు వుండి। మీకుతెలిశేటట్టు మళ్లాయేమీలేదు । అనినిశ్చయం అయేటట్టు । కలలో వచ్చికాశ్శేపు । మీతోకూడా వుండి । మీరు అమమొఖంకాంగానే। మీకునేను యేమీలేదు । అని నిశ్చయం అయిందోలేదో ఆలాగే। మూలంలేని యీగు రైరిగే శరీరం । పుట్టనిచావనిది । మొదలూకొనాలేనిది । వక్క్లాపైనా క్రియ లేనిది శరీరంలేనిది। సకలదేశాలయందూ । చలించక । సార్వకాలం వక్క్ టీరుగా వున్నది। సూచనకాంగానె మొదలూకొనా యేమీలేదు । కొనాకూయేమీ లేనిది । మద్వకాశ్శేపువుండి । మేలుకొంటె యేమీలేనట్టు । మూలంలేని యీగు రైరిగే శరీరం ఆలాగు వుంచుంది । శీఘ్రంగా యీమూలం లేని యీగు రైరిగే శరీరంలేని గురుస్వామిని వెతికి । పుట్టని చావనిదాని జాడ సూచన చెయ్యండి అని అడుగవలె । వారిదగ్గర వుండిలెస్పాచూచి । శాంతిపొంద వలె । అనంగానె తప్పుకాదు। మూలంలేని యీగు రైరిగే శరీరంచాత సాధ్యం కాదు । స్వతసిద్ధమై వున్నది గనుక । కలలోరొండోది లేదని ప్రసిద్ధికద్దు । కలతప్ప విడచిరొండో అవస్తలేదు । యేదైనా వున్నప్పుడే గనుక । మూలంలేని యీగు రైరిగే శరీరం వున్నంతశేపూ వుండేది । కొనకుయేమీ లేదు । పుట్టని । చావనిదాని వంటిదికాదు । యీలాగు వుండంగా తప్పున। వక్క్ ఆడిదివచ్చె" నన్ను మీదగ్గర సార్వకాలం । యెడతెగకుండా వుంచు కొండిఅనె॥ గు॥నీకుసమాధానం వుంటెవుండు।నీకు సమాధానంకాకుంటెపో। నేను నిన్ను యేమి అన॥ ఆ॥నాకుక్షణమైనాయెడతెగకుండా। మీదగ్గరవుండ వలెనని వున్నది॥ గు॥వుంటె వుండు। నేనువున్నంతశేపూ॥ ఆ॥మీరునన్నుయే మనకుండు। యెప్పుడులేకపోఛానో।అప్పుడు శిక్షచెయ్యండిఅనె। గు॥అంచూనె బట్టపరుచుకొని । అడ్డంపడె । ఆరునెలలకులేచె । నాలుగు దినాలకు । నేటి దాకా।యక్కడపోయినావుఅనె॥ ఆ॥మందియేమనుకొన్నారు।అనె॥ గు॥మంది మాటలుయేమి॥ ఆ॥మీకు యోలాగుయెరుక వున్నాదో। ఆలాగు చెప్పుమనె॥ గు॥మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు ।నేనువుంటె నాకు యెరుక। నేను యేమీ లేకుంటె యెవ్వరికి యెరుక । వ్యవహారమే లేదు । నేను వుంటే సర్వం । నేను యేమీ లేకుంటె ।యేమీలేదు । ఆ॥అషయితె నీకు మూలం

Dr K Dayanandaswamy eBooks



వున్నదా॥ గు॥నాకు మూలంయేమీలేదు। మంది సుషుప్తి అంఛారు ।అప్పుడు మందిలేరు।నేనులేను నేనురాంగానే నాతోటి వచ్చినారు।వారూ నావంటి వారే। కాశ్శేపు వుండికొనకు యేమీ లేక పొయ్యేది । పుట్టనిచావని దానిజాడ వారు యెరుగరు।నేనుయెరుగ॥ ఆ॥దానిజాడాచెప్పేవారువున్నారు॥ గు॥యెమోశరీరంలేనివారై తేనేమో । మూలంలేని యీగు ర్తెరిగేశరీరంచాత సాధ్యం కాదు। ఆ॥నీకేమియెరుక॥ గు॥అసాధ్యవస్తువ।అని ।పసిద్ధికద్దు గదా॥ మూలంలేనియీగు ర్తెరిగే శరీరంచాత । పుట్టనిచావని దాన్ని । మొదలూకొనాలేని దాన్ని । రాకడాపోకడాలేని దాన్ని । సార్వకాలాలయందూ వొక్కతీరుగా వున్న దాన్ని । రాకడాపొకడాలేనిదాన్ని । సకలదేశాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । చలించక వన్నదాన్ని । వుండజూచి । కలలో యేనుగ మేలుకొంటె। యేమీ లేదని యాలాగు నిశ్చయమైందో। ఆలాగే। ముందట యేమీలేక । కొనకూ యేమీలేక । మధ్యవచ్చి । సమస్త వినోధాలు చేసి । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం మేలుకొంటె । కలలోవచ్చిన యేనుగ। మేలుకొంటె యేమీలేక । పోయినట్టు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు । అని నిశ్చయమే । విచారానకు ఫలం॥ ఆ॥సరె।యిది యేమి। ఆశ్చర్యం । ఉన్నది వున్నట్టె చెప్పితిరి ॥ గు॥ యిది కఠినంకాదు ।అచలం వున్నది । నిబద్దే । చలించే శరీరం యేమీలేదని । నిబద్దే। యక్కడచూచినా పరిపూర్ణమె । చూపులేదు ।మేపులేదు । గానిపూరికే మాట। యిది అసాధ్యం నిబద్దే । అనాయాసం నిబద్దే । యిదే రాజమార్గం॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే, వేదాంత

విచారణే అధఉత్తరభాగే । ధర్మాధర్మనిరసన

ప్రకరణంన్నామ చతుర్థోధ్యాయం ॥

సంపూర్ణము ॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

# అథ భావాభావరహితప్రకరణం ప్రారంభః

యీ పుత్తబట్టబైలు యేమీలేదు । యేమీలేదు అంటె । జననమరణములు। సుఖ దుఃఖములుగల యీ మూలంలేని యీ గుత్తెరిగేశరీరం యేమీ లేదు అనుట । సరే। యిప్పుడు కానుపించె శరీరాలు । కలలోకానుపించె శరీరాలుసమానమాయేమైనా యెక్కువతక్కువ వున్నదా ॥ శి॥యేమీయెక్కువ తక్కువ లేదు । రెండూ యేకరీతేయేకమే । అంటె । యిందుక్కు అనుమానం బోడిముండకైన లేదు । యిదివకసూటె । యిదిఅందరికీ యెరుకేకదా॥ గు॥యెరుకె। అప్షైతెనీవుచెప్పి। అంటె ॥ శి॥నేనానేను యీమూలంలేని యీ గుత్తెరిగే శరీరాన్ని ॥ యీ శరీరానకూ కలలోవచ్చిన శరీరానకూ మూలం యేమీలేదు। గు॥యెవరిసత్తాచేతవున్నవి॥ శి॥వాటికవ్వే।వీటికివ్వే। యెవరిసత్తా లేదు । యీ శరీరాలను రమ్మనే వారు లేరు । పొమ్మనమనె వారులేరు । విచారించని మూఢులు పీటికి । మూలం వున్నదని । భ్రాంతి పొందియున్నారు । విచారిస్తే అందరికీ మూలంలేదని యెరుకే । మనకుకానుపించే శరీరం వంటిదైనాయేమీలేదు॥ గు॥ ప్షై మీకు శరీర వున్నట్టూ, లేనట్టూ. శి॥నాకా కలలో వచ్చిన శరీరం మేలుకొంటె వున్నట్టా లేనట్టా । నేను మేలుకొంటె యేమీలేదు । కొంచమైనా లేదు । యీ శరీరం యేమీలేదు।యెప్పుడుచస్తానా, గు॥ఛీ॥యెప్పుడువిచారిస్తే అప్పుడే।గురుకటాక్షం చాతయేమీలేదు॥ శి॥సిబ్ధే ।

Dr K Dayanandaswamy eBooks



నిబద్ధే । యిందుకు అనుమానం లేదు।కాని। కొందరు చస్తే యేమీలేదంట్నారు గు॥ఆలాగైతె।గురువు యెందుకు । విచారానకు ఫలంయేమి । మొదలుయేమీ లేదు । యీలాగు అందరికీ సమానమె । గురుముఖంగా విచారించిన వారికి యిప్పుడు విచారిస్తే । అప్పుడె యీ మూలంలేని యీ గుర్తెరిగేశరీరంయేమీ లేదు॥ శి॥యీలాగు సరి। యిందుకు అనుమానంలేదు । కాని గురుస్వామీ । నాకు రెండుఅబద్ధాలు తోస్తూవున్నావి॥ గు॥అవియేవి॥ శి॥సుషుప్తిఅనేమాట మరణం అనె మాట। అదియెలాగు॥ గు॥మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేకుంటె యేమో॥ శి॥సరేఅదిజాడే, గు॥ సుషుప్తి। మరణం । అనిమంది కల్పించినారు । యింతేకాని వున్నది వొక్కటె । మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నంతశేపూకలే । గురు మూలంగా యీకలలో వచ్చిన శరీరాలు యెరుక వుండంగానే యేమీలేదు । అని తనకు తానే యేలాగు। జ్ఞానవివేకం చాత దృఢమో । ఆలాగే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదని, తాత్పర్యమాయనా । అదేమేలుకొనుట । యింతేకాని వక్కటైనా అవస్థలేదు। స్వప్నావస్థ గురుడు మేలుకొలిపితె । అదే జాగ్రత । అనే ప్రబోధ । యిం తేకాని నాలుగు అవస్థలులేవు । యింతేకాని । యీ శరీరం వక్కటె । నాలుగు శరీరాలు అనుట । అబద్ధం । సీలివార్త । మూలంలేని యీ గుర్తెరిగేశరీరం మృషాస్వప్నం। యింతేకాని యెరుకముచ్చట్లు యేమీపనిలేదు।శి॥స్వామి। నాకు చాలు । మీరు మహాకష్టపడితిరి । యిటువంటి ముచ్చట । యెవ్వరికైన దృఢంకాకపొయ్యేనని భయం విడువండి । యెంతమొద్దులైనా తనకుతానె దృఢం అవుచుంది । అతిసులభం । యిషవంటిసులభం వున్నదని । యెన్నడూవినలేదు । కఠినం వున్నదని విన్నా । అనేక సాధనలు। అనేకలక్ష్యాలు। అనేక ముద్రలూ । చాత చాలా శ్రమ పడితిని । గానివక్కటైనా అక్కరకు రాకపాయె । సముద్రం కాళ్ళచేత నడిచినట్టు ఆయె । స్వామీ నాకు చాలు । చాలు ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే । అధఉత్తరభాగే । భావాభావ
రహిత ప్రకరణంనామ, ప్రథమోధ్యాయం
సంపూర్ణము

Dr K Dayanandaswamy eBooks

శ్రీ నిజగురవేనమః

# ద్వితీయోధ్యాయః

శి॥ శ్రవణ। మనన। నిధిద్యాస। లేని మార్గం । మీమార్గం అనివస్తి। అది నాకు సూచన చెయ్యండి । సూచనచేస్తే । యీ శ్రవణమనననిధిద్యాసలనుచేసే యెరుకనువిడుస్తాను॥ గు॥అప్పైతేనీవుయేమి॥ శి॥నేనా మూలంలేని యీగుర్తెరిగేశరీరమును॥ గు॥యింతేకదా । యిప్పువిను। ప్రకృతిద్వయరహితమైంది। భావాభావద్వంద్వరహితమైంది । సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ మొదలూకొనా లేక। లోపటా బైటా అనే మర్యాదాలేక । తనకు తానే చలించక వున్నదానియందు । మొదలు యేమీ లేక । కొనా యేమీలేక । మధ్యగదా వచ్చి యిన్ని ముచ్చట్లూ ఆడుచున్నావు । నీవు దాని యందు వున్నావు। అది అంతటా నిండివున్నది। ఆలాగే నీయందువున్నదో లేదో అని అనుమానం లేకుండా వున్నది । సమస్తమైన అనుమానములు గలిగిన । యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదుసరేనా ॥ శి॥చాలున్నామి। చాలు । మీరు సూచన చేసిన ప్రకారం వున్నది ॥

గు॥యింకాయేమైనాఅడుగుతావా। శి॥ యేమి అడుగుదు।శ్రవణ। మనన। నిధిద్యాస। సమాధులు చాతామంటె చాతకాదు । యెరుకకు మూలంలేదు । మూలంలేనిదీ చెయ్యడానికి । శిగ్గు అవును । వున్నది వున్నట్టేవుండె । సాధనాంతర నిరపేక్ష । స్వతసిద్ధమాయ ।సకల నిర్ణయాలు । చేసేశరీరంయేమీ

Dr K Dayanandaswamy eBooks



లేదు । వున్న బైలుకు చైతన్యమనె జ్ఞానంలేదు। ఉన్నప్పుడు అందరికీయెరుకే। శరీరం లేక వున్నది । యేమీలేక వున్నది । గనుక । యేనిర్ణయంచేశేటందుకుమూలం యేమీలేదు॥ గు॥వున్నట్టుతెలుస్తే చచ్చినట్టు పడివుండు॥ శి॥ యీ మాటకొంచెం నయంవలె వున్నది । కలలో యేనుగకొంచమైనా లేదు గనుక । యీ గుర్తెరిగే శరీరం మళ్ళీ వున్నదని యీలాగు అన । యేమీ లేదు । అది సూచన చెయ్యంగానె యెప్పటి పరిపూర్ణమనె బట్టబయలు వున్నది । తనకు అశక్యం । యితరులకు యేమిజాడ । యీలాగు గురుస్వామి యొక్కమహాత్తు వున్నది। గు॥సరేకాని' మూలంలేని యీగుర్తెరిగే శరీరమే నానా మతాలు । నానా శాస్త్రిలు చేశింది । చెలించక వున్నది యేమీచెయ్య లెదు । శంకరాచార్యులవారి అద్వైతం । రామానుజాచార్యులవారి విశిష్టాద్వైతం । సర్వం వారితోటె పోయినది । ఉన్నది ద్వైతాద్వైతరహితమైన పరమతత్వం । చతుర్థపదవితుర్యం । పరమద్వైతం । దశముఖుడు వేరే । శతముఖుడు వేరే అన్నట్టు । యెక్కడబడితె అక్కడనె బట్టబయలు వున్నది । యీ గుర్తెరిగేది । లెకుంటె । యీలాగు వున్నది ఆలాగే వున్నద । గుర్తెరిగే శరీర రహితుడు । సకలభ్రాంతి శూన్యుడు । పరిపూర్ణమెస్వతసిద్ధమై వున్నది గనుక । దాని యత్నము చెయ్యడమె విఘ్నము । యత్నం చేశేదాన్ని తీసివెయ్యడమే ప్రయత్నము । యిది మహాగుహ్యం । మహారహస్యం । యింతకంటె యెక్కువ గురువాక్యం లేదని । పరంపరా ప్రాప్తి అయింది । ఛీ । నీవు బ్రహ్మమనె అద్వైతాలు మాకు యెన్నటికీ పట్టవు । యీ మార్గం గాకయె మార్గం నమ్మినా మునిగి తేలడు । పరిపూర్ణ దేనికీ మూలము కాదు । తనకు మూలంలేదు । యీ గుర్తెరిగేశరీరమె అనేక బ్రహ్మాండాలు వున్నవని భ్రాంతిపెడుచుంది । తనకు మూలంలేదని యెవ్వరితోనూ చెప్పదు। దీన్ని లేదని చెప్పే గురువు కావలె। భ్రాంతి లేకపోవలె। సార్వకాలం పరిపూర్ణమే వుండవలె ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।

వేదాంత విచారణే । అధఉత్తరభాగే ।

Dr K Dayanandaswamy eBooks



భావాభావ రహిత ప్రకరణన్నామ ।

ద్వితీయోధ్యాయం । సంపూర్ణము.

ఓం

౧౧౦

# తృతీయోధ్యాయః

## అచల బోధ సిద్ధాంతం భ్రాంతి రహిత ప్రకరణం

మూలంలేని యీగు ర్తెరిగే శరీరం వున్నాదన్నా సంకటమే । లేదు అన్నా సంకటమే । రొంటాసంకటమె । గురుకటాక్షంచాత । ఉన్నది వున్నట్టూ తెలిపితె । దానిజోలి తనకు పట్టదు । "నిర్ణయం వేదాలచాత కాకపోయింది శాస్త్రాలచాత కాక పోయింది।" ఆచార్యస్వాముల వారులేదని నిర్ణయంచేస్తె । యెవ్వరికీ లేదని నిర్ణయంకాలేదు । నిశ్చయమైతె । పుడుతే । పురుడు యెందుకు పడతారు। చస్తేయెందుకు సూతకం పడతారు। యిందుకు అగత్యలేదని నమ్మిక యెవ్వరికీలేదు । రామానుజాచార్యులు గారు ప్రవాహారూపేణా జగత్తు సార్వకాలం వుండనే వున్నదని । అన్నారు । వారు

Dr K Dayanandaswamy eBooks



వున్నంతశేపూ సుఖదుఃఖములు కలిగి వున్నారు । యీశరీరం యెప్పుడు వున్నది చూడండి । వస్తుంది అన్నందువలన వికారరహితం సంభవించక పాయ । చిత్తేశేషము । చిత్తులో చిత్తేవిసిష్టము । అని అన్నందు వలన వికారరహితంబు సంభవించక పాయె । సుఖ దుఃఖరహితం సంభవించక పాయె । భావాభావరహితం సంభవించకపాయె । శిలాప్రతిమవత్ । అని । దేహిదేహానకు । అవినార్భావసంబంధం । ఉండి చెప్పినారు । గనుక దేహానకు విశిష్టం తప్పదు । దేహానకు వుపద్రం వస్తే । యేద్చేది దేహిగనుక । యీదేహికి సుఖ దుఃఖాలు లేవు అని శాస్త్రం చెప్పుతూ వున్నది । అది పెద్ద అబద్ధం । శాస్త్రాలు అబద్ధాలు । దేహినిబద్ధి । దేహం అబద్ధం । అని శంకరాచార్య స్వాములవారు । శృతి మూలంగా చెప్పినారు । సుఖదుఃఖాలు దేహి వున్నంతశేపే కాని । దేహిలేకుంటె । దేహానకు లేవు । సుషుప్తియందు దేహి లేక పోయినాడు గనుక । సుఖదుఃఖాలు యెరుకలేదు । దేహియుండంగానే సుఖదుఃఖాలు సిద్ధం । దేహినిబద్ధి అయితె । దేహంవున్నదని నిర్ణయం లేదు గనుక । యీదేహి వున్నాడని భ్రాంతివున్నంతశేపూ జననమరణ భ్రాంత్రి తప్పదు। అందుకే అద్వైతం నమ్మకుంటె విశిష్ఠానకు మూలంలేదు । గనుక యీరెండూదగాధాతుర్వాతి త్రోవలు। గనుక యీరెండూ లేకపోతె। మధ్య శిద్ధాంత్తానకు మూలంలేదు । మాటమాత్రమైనా లేదు । అంగడి సాగితె తావత్కాలము అన్ని దినుస్సులు వున్నట్టు వుంభావి। అంగడిలేచిపోతె। మునుపు యెంతో అంతే । మళ్ళీసాగుతె సాగుతుంది । అద్వైతం । విశిష్టా ద్వైతం । అషువంటిదె । స్వప్నావస్తవలెనె । యింతేకాని । యేశిద్ధాంతం నమ్మినా జగద్భ్రాంతి తప్పదు ।"నిజగురుసాంప్రదాయం నమ్మినా అషువంటి వారికి వ్యవహారమే శూన్యమై । సార్వకాలం పుట్టనిచావని పరిపూర్ణులేవారు । అట్టిసాంప్రదాయకునికి । జ్ఞాన భ్రాంతిలేదు । ఖర్మభ్రాంతిలేదు । చూస్తే అందరి వలెనే వుంభాడు । అషువంటి వాడు సమయోచిత ప్రజ్ఞ । చాత బాదలేకుండా । ఉంటాడు । అషువంటి వాని బ్రాహ్మడని నమ్మవద్దు । చాండాలుడని విడవవద్దు । భ్రాంతిరహితం కావలెనని యిశ్చవున్నవాడు । వారిశేవచేస్తే । దయవస్తే । తమవలెనే । జగద్భ్రాంతి లేకుండా చేస్తారు , యింతేకాని మరియొక ప్రకారంగా । సాధనచేశి సాధించుతామంటె సాధ్యంకాదు । స్వతసిద్ధమై

Dr K Dayanandaswamy eBooks



చలించక వున్నదికాబట్టి । సాధనచేత సాధ్యంయెన్నటికీకాదు । సాధన చెయ్యబోయేదే యేమీలేకపోవు చున్నది। గనుక సాధనసాధ్య పరామర్శరహితమైన అచలమే వున్నది॥"

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే
వేదాంత విచారణే । అథ ఉత్తరభాగే ।
భావా భావరహిత ప్రకరణన్నామ ।
తృతీయోధ్యాయం ।
సంపూర్ణము ॥

ఓం

# చతురోధ్యాయః

గు॥మూలంలేని యీగుర్తై రిగే శరీరం యేమీలేదు।యీశరీరంవున్నది। అన్నా యేమీలేదు । కలలో యేనుగ మేలుకొంటె యెలాగో ఆలాగె । యేమీ లేని యీ గుర్తెరిగే శరీరాన్ని చూచి । అందరూ భంగపడ్డారు । దీనికి మూలం వున్నదని అనేక భాష్యాలు । అనేకశాస్త్రాలు । చేశినారుగాని । వక్కరూ దీనికి మూలములేదని విచారించకపోయిరి ॥శి॥ అషయితే స్వామీ మీరునాకు సూచనచెయ్యండి ॥గు॥ యిదియే మహారహస్యం। వంచనలేని శావచేతగాని। సూచన చెయ్యరు । ధీర్ఘకాలం శేవచేతగాని దయరాదు। దయవస్తేఅయ్యా అని అడుగగందే దయచేశి చెప్పుతారు । వంచకుడై సాధూర్తుముండాకొడుకు ఆయెనాశక్తిమతంలో కలుపుతాడు । కలిపితే మునపటికంటె । ఘట్టివాడై

Dr K Dayanandaswamy eBooks



సంతోషపడుతాడు । యేత్వాలు । పిత్వాలుతో సంతోషపెడుతాడు । గనుక మా గురుస్వామి చరణాలేదిక్కని సార్వకాలం యీమూలంలేని యీగుర్తెరిగే శరీరం అయి యేదైనా వకటి చేస్తాడు । స్త్రీలకూ పురుషులకూ సంతోషం । యేత్వాలు। పిత్వాలు లేని వారితో సంభాషణ చెయ్యరాదని నిశ్చయం చేశుకొని । తమ అనుకూలాలతో సహవాసం చేసుకొంటూ । కాలంగడుపుఛారు । మనమె శ్రేష్ఠులమనుకొంచూ కోడివలె । కూసుకొంచూ । కుక్కలవలె సంతోషపడుకుంచూవుంటాడు । లేవంగానే అదేచింత । వంచనలేని శిష్యుడు అయితే భ్రాంతిలేని మార్గంచూపుమంఛాడు । గురుసాంప్రదాయం ధొడ్డదికావలె । ఆచార్యస్వాములవారిమీద అనురాగం । రామానుజాచార్యుల వారి మీద ద్వేషం । లేని గురుసాంప్రదాయం కావలె । జగత్తులేకపోవలె । జగత్తు వున్నది । లేదు అని నిర్ణయం లేని సాంప్రదాయం దొరికితే యదార్థం తెలుస్తుంది ।।శి।। స్వామినాకు మీచరణాలేగతి అని యుంటిని । తమ మార్గం భ్రాంతిలేని మార్గం । అని బహుమంచి వల్లనివచ్చినా । నన్నుయేలాగునైనాకడతేర్చండి ।।గు।। అష్టయితే విను। సకలదేశాలయందూ।సార్వకాలాలయందూ సమస్తమైన వస్తువులయందూ । మొదలూ కొనాలేక। చలించక తనకుతానె స్వతసిద్ధమైనది। 1స్త్రీలింగ । 2పుల్లింగ ।3నపుంసకలింగ। త్రయంకానిది । నిజస్వరూపం । అందుకె । దేవతాకాదు । దేముడూకాడు । బ్రహ్మమూకాదు।లింగంలేనిది। అటువంటిదానియందె నీవు వున్నావు ।।శి।। సరే అష్టైతే నేను అందులోనే వున్నా।దాన్ని కనుక్కోకపోతిని। స్వామీయిడసరె। యికనావర్తమానం చెప్పండి ।।గు।। వినుయిప్పుడుకలలోయేనుగొచ్చివుండె। అదమేలుకొంటే యేమీలెదు । వచ్చేటప్పుడు యెక్కడ నుంచి వచ్చె । యెక్కడికి పోయె । యెవరు రప్పించిరి ।। యెవరు పొమ్మనిరి । అందుకే యీ గుర్తెరిగే శరీరం కలలో యేనుగవలె । మూలం లేకనే వచ్చి । చూస్తూవుండంగానే యేమీలేకపోచుంది । గనుక మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదని గురువాక్యం వచ్చె । యీలాగునే । నిరాకడా । నివునికీ । నీపోకడా । సరెనాయింకా అనుమానమా ।।శి।। స్వామీ నాకుచాలు । యేమిఅడిగేటందుకు శరీరం యీషత్తూలేకపోయింది । యిటువంటివారు యీలాగు వుంటారు । అని సంశయంవస్తుంది ।।గు।। "మూలంలేని యీగుర్తెరిగే శరీరం

Dr K Dayanandaswamy eBooks

లేకుంటె యేలాగో ఆలాగే।వ్యవహారం। యిషువంటి వారు।గు ర్తెరిగే చైతన్య రహితులుగనుక । యేమీ అనరాదు । ద్యానంలేకుండా క్రియా శూన్యులు । మళ్ళా అందరివలెనే చేస్తాడు ।గాని రాగద్వేషరహితుడు ।ఆమహాత్ముని దీర్ఘకాలం సహవాసం చాతగాని తెలియదు । నీచుల ప్రభావం వలె శీఘ్రంగా బైటపడదు । భావాభావరహితులుగనుక । మహాకఠినం। చూచినేర్చుకోవలె । వారిజాడవారి అంతవారికే గాని । మిగిలినవారికి శక్యంకాదు । జనకచక్రవర్తిప్రశిద్ధివలెనె । శ్రీ కృష్ణుని స్వభావమువలెనె । ఆవరణం లేదుగనుక । వారివ్యవహారానికి మర్యాదాలేదు । శరీరంలేని వారుగనుక । భోంచెయ్యని వారు । జ్ఞానకర్మాలు లేవు గనుక యెప్పుడూ వక్కతీరె , సార్వకాలం పెద్దలసహవాసం వుంటె । మహాదృఢం। యింతకంటె అధికం లేదు ॥"

౦ ఓ ౦

# అథ చతుర్థో ద్యాయః

## ★ భావాభావ రహిత ప్రకరణము ★

### : అచలబోధ సిద్ధాంతం :

గురువు - జగత్తు లేదుఅంటే । ప్రత్యేక్షముగా వున్నది । అంటే చూడంగానే యేమీలేదు ।చూస్తేయేమీలేదు । అషైతే వున్నదాన్ని నమ్మటానికి లేదు అనినమ్మినా వున్నది అంటే వుండదు । లేదుఅంటే వున్నది । రెండు సంకటమేవున్నది। రొంటాసంకటమే । గురుకటాక్షంచాత । వున్నది వున్నట్టు తెలిపితే । వు ండేవుండని । లేకుంటే లేకపోసి । దానిజోలి ఉనరు ప . లేదు నిణ్ణయం వేదాల చాతకాకపోయినది శాస్త్రాలచాత కాకపోయినది ।ఆచార్య

Dr K Dayanandaswamy eBooks



స్వాములవారు । లేదనినిర్ణయంచేస్తే । యవరికిలేదని నిశ్చయంకాలేదు । నిశ్చయమైతే । పుడుతే పురుడుయెందుకు చేస్తారు । చస్తేసూతకం యెందుకు పడుతారు । బ్రతికితే సంతోషం । చస్తేదుఃఖం । యెందుకు పడుతారు , అందుకు అదిఅగత్యం లేదని । నమ్మికె యెవరికీలేదు । రామానుజాచార్యుల గారు। ప్రవాహ రూపకంగా । జగత్తు సార్వకాలం వుండనేవున్నదని అన్నాడు । వారువుంటే సుఖదుఃఖములు కలిగివున్నారు । వున్నదెప్పుడు చూండండి చస్తుందిఅని అన్నందువల్ల । వికారరహితం సంభవించకపాయెను । చిత్తేశేషము అని అన్నందువలన । వికారరహితం సంభవించక । సుఖదుఃఖ రహితం సంభవించకపాయ । శిలాప్రతిమెవత్ । అని । దేహీదేహానకు । అవినాభావసంమంధం వుండచెప్పినారు । గనుక । దేహిదేహానకు విసిష్టం తప్పదు । దేహానకు వుపద్రవం వస్తే యేడ్చేది దేహిగనుక । దేహికిసుఖ దుఃఖాలులేవని। శాస్త్రంచెప్పుతూ వున్నది। ఆ పెద్ద అబద్ధశాస్త్రాలు అబద్ధాలు। అబద్ధాలకు । వేదవాక్యాలు అనుకూలాలు । దహినిబద్ధి । దేహంఅబద్ధం । అని । ఆచార్యస్వాముల వారు । శృతి మూలంగా చెప్పినారు । సుఖదుఃఖాలు దేహివున్నంత సేపేకాని । దేహలేకుంటే దేహానకులేవు । సుషుప్తియందు దహిలేకపోయినాడు । గనుక । సుఖదుఃఖాలు ఎరుకలేదు । దేహివుండగా సుఖదుఃఖాలు సిద్ధం । దేహినిబద్ధి అయితే । దేహం వున్నదని నిర్ణయం లేదు । గనుక । దేహివున్నదనేభ్రాంతి వున్నంతసేపు । జననమరణ భ్రాంతి తప్పదు । అందుకే। అద్వైతంనమ్మకుంటే విశిష్టాద్వైతానకు మూలంలేదు । గనుక । ఈరెండు లేకుంటే । మధ్వసిద్ధాంతం మాటమాత్రమైనలేదు అంగడి సాగితే తావత్కాలము అన్నిదినుసులు వున్నట్టువుంటావి । అంగడిలేచిపోతే మునుపుయెంతో అంతె । మళ్ళీసాగుతేసాగుతుంది । సాగకుంటేసాగదు । ఈఅద్వైతం । విశిష్టాద్వైతం । అటువంటిదే । కృష్ణావతారంవలెనె । రామవతారం వలెనే । లోకములో । భాగవతాల ఆటవలెనే । స్వప్నాలవలెనే । ఇంతేకాని । యేసిద్ధాంతంనమ్మినా । జగద్భ్రాంతి తప్పదు। "నిజగురుసాంప్రదాయంనమ్మినా । సర్వశూన్యంకాగలదు । వున్నదనివ్యవహారంలేదు। సార్వకాలం వక్కతీరుగా లేదనేవ్యవహారం లేకుండా । వక్కటైనా వికారంలేక।

Dr K Dayanandaswamy eBooks



పుట్టక చావక వున్నది। యేలాగున వున్నదో అలాగేవుంటాడు। జ్ఞానభ్రాంతి లేదు। కర్మభ్రాంతిలేదు। చూస్తేఅందరి వలెనేవుంచాడు। విడువావిడువడు, పట్టాపట్టడు। అటువంటివాడు సమయోచిత ప్రజ్ఞచాత। బాధలేకుండావుంటాడు। అటువంటివాడు।బ్రాహ్మణుడని నమ్మవద్దు।ఛాండాలుడనివిడువవద్దు। భ్రాంతిరహితం కావలెనని ఇచ్ఛవున్నవాడు। వారి సేవచేస్తే। వారికిదయవస్తే। తమవలెనేజగద్భ్రాంతి లేకుండాచేస్తారు। ఇంతేకాని మరియొక ప్రకారంగా స్వాధీనంకారు। వంచనలేక సేవచేసినాకొద్ది। పైకంయివ్వనిదే స్వాధీనంఅవుతారు। అయ్యా అని అడుగనిదే దయచేసిచెప్పుతారు। వంచకుడైనా ధూర్తుడుముండాకొడుకైనా। శక్తిమతములో కలుపుతారు। కలిపితే మునుపటికంటే ఘట్టివాడై సంతోషపడుతాడు। ఏత్వాలు పీత్వాలు సంతోషపెట్టినవి। గనుక। మాగురుస్వామి చరణాలేదిక్కని। సార్వకాలం యెదైనా ఎకటిచేస్తారు। స్త్రీలకు సంతోషమే। పురుషులకు సంతోషమే। ఏత్వాలు పీత్వాలు లేనివారలతో సంభాషణ చెయ్యరాదని। నిశ్చయంచేసుకొని। తమఅనుకూలాలతో। సహవాసంచేసుకుంచూ కాలంగడుపుచారు। మనమేశ్రేష్టులమనుకుంచూ కోడివలెకూసుకుంచూ। కుక్కలవలే సంతోషపడుచారు। లెవంగానె అదేచింతా। వంచనలేని శిష్యుడు అయితే। భ్రాంతిలేనిమార్గం చూపమని అంచాడు। గురుసాంప్రదాయం మహాదొడ్డదికావలె। ఆచార్యస్వాముల వారిమీద అనురాగం రామానుజాచార్యుల వారిమీద। ద్వేషంలేని గురుసాంప్రదాయం కావలె। జగత్తులేకపోదు। వుండావుండవద్దు। నిర్ణయంలేని। సాంప్రదాయంకావలె। స్త్రీలింగపుంల్లింగ నపుంసకలింగత్రయంచాత చెప్పబడ్డది। నిజస్వరూపం। అందుకే దేవతాకాదు। దేముడుకాదు। బ్రహ్మముకాదు। అంగంలేనివాడు। గనుక। గురైరిగే చైతన్యం కాకుంటే యేమీఅనశక్యంకాదు। ధ్యానంలేకుండంగా। క్రియాశూన్యుడు। మళ్ళి అందరివలెనే చేస్తాడుగాని। రాగద్వేషరహితుడు। ఆమహాత్మునిదీర్ఘకాల సహవాసముచేత కాని తెలియదు। నీచులప్రభావమువలె శీఘ్రంగా బైటపడడు। మహా కఠినం। చూ. నేర్చుకోవలె। వా జాడా వారి అంతవారికె కానిమిగిలినవారికి శఖ్యంకాదు। జనకచక్రవర్తి ప్రసిద్ధివలెనే,

Dr K Dayanandaswamy eBooks



కృష్ణస్వభావము వలెనే। వీరియొక్క జాగ్రతా। ఆవరణం లేనివారుగనుక వారివ్యవహారానకు మర్యాదాలేదు। చెయ్యనివారు గనుక జ్ఞానకర్మలులేని వారుగనుక। ఎప్పుడువక్కతీరే। సార్వకాలం పెద్దలసహవాసము వుండేనే। మహాధృడం ఇంతకంటే అధికంలేదు। యిదినిజగురు సాంప్రదాయం।"

గద్య॥ ఇతి శ్రీ శివరామదీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే అధఉత్తరభాగే।భావా భావరహిత
ప్రకరణన్నామ చతుర్థోధ్యాయం।
సంపూర్ణము ॥
శ్రీ గురుచరణారవిందార్పణ మస్తు

శ్రీ గురుభ్యోనమః

# వృత్తరాల ప్రకరణము

## ప్రారంభః (ప్రథమం)

శరీరత్రయాక్యపరా ప్రకృతి రహితః। చైతన్యాఖ్య పరాప్రకృతి రహితః। యజనాయనమః। సత్యవాఖ్యబ్రహ్మరహితం। జ్ఞాన రహితః। చిద్రూపరహితః। విద్యారహితః। నిర్గుణ రహితః। అద్వైతరహితః। బంధమోక్షరహితః। నేననే చైతన్యరహితః।

సీవనె చైతన్యరహితః । అశ్రబ్దరహితః । పురుషరహితః ।
గురుశిష్యరహితః ।

లక్ష్యార్థరహితమైన । నీవు నేను లేనటువంటి నిజరూపం । ఉత్పత్తి స్థితిలయాలు యెరుగదు । యేమిపుడుచుందో । యేమి వున్నాదో । యేమిలయమవుచుందో । యెవరు యెరుగుదురంటె । యిదె వున్నది । అని చిత్తుకు యెరుక । చిత్తుమాయ అవిద్యా అని వున్నది । గనుక । యిదియెవ్వరుకారో। అదే వారి ముచ్చట, చెప్పేవారు గురువులు । వినేవారు శిష్యులు । యింత కంటే వేరే లేదు , వాడికె యేమి వ్రాతు । సర్వం మీ చరణాలకు నూరు దండాలుగా భావించి। నూరుఉత్తరాలుగాభావించేది ॥ (2)శ్రీమద్యజన। యాజన । అధ్యయ । అధ్యాపక । దానత్రయ । ఖర్మనిరతులయిన । వేదసార స్వరూపమయిన । మహాకారణ దేహరహితులయిన । వేదసారాతీతులయిన మీకు వేదసారాతీతం యేమి వ్రాతు ॥ యేమి వ్రాస్తుందో । యేమి ఆశీర్వదించుతుందో అదే నిజమాయ । అవిద్యా అని పేరు గలిగి । నటువంటి । చైతన్యాన్ని గూర్చి । యీ గుర్తెరిగే చైతన్యం । యేలాగు సమాధానం । అయితే ఆశీర్వచనములు । దండములు । అన్నీ మాయ । మాయనమస్తభాషారూపిణి, సర్వార్థ ధాత్రి సావిత్రి । సచ్చిదానందరూపిణి । అని వున్నది। విచారించిన వారికిలేదు । శిష్యులు మహాకారణ దేహమని । పేరు గలిగినటువంటి చైతన్యరహితులు । గనుక । వున్నదని యెరుగరు । లేదని యెరుగరు । వారికి గుర్తెరుగుటే దోషం । అటువంటి దోషరహితులు । సిద్ధులు। జ్ఞానులె అజ్ఞానులె, నేను యెరుగుదును నేను యెరుగను । అనే చైతన్యమే యెరుక । గనుక చైతన్యం కంటే వేరేలేదు । అన్నీ చెప్పినదిగనుక । "వేదమనగాజడం । మాయ । అవిద్య అనివున్నది" । ఆశాస్త్రిల్లోనే ప్రకృతులు । ప్రకృతులు । రెండు అని వున్నది । చైతన్యం పరా ప్రకృతి జడం । పరాప్రకృతి అని వున్నది । గనుకయిది వింతగాదు । మహాకారణ దేహశరీరత్రయం, అజ్ఞానం అనే మర్యాదా , సర్వం గుర్తెరిగే । చైతన్యమే । అని వేదశాస్త్రిలకు అభిమానం । మనుష్యులు గనుక । ఆలాగే జ్ఞాన స్వరూపులు గనుక । వక్కటే । కలకు మూలం ఖర్మం వేరేలేదు । గుర్తెరిగే చేస్తుంది । గనుక

Dr K Dayanandaswamy eBooks



వేద శాస్త్రి వినోదం చూచి । వెరువవద్దు। గుర్తెరిగే దాని ప్రభావాన్ని గుర్తె। రుగుటే గురు ద్రోహం । సర్వార్ధ మూలం గనుక । అద్వైతం గనుక । ఒకటి లేని ఒకటి నిజం । మీకు పదే లతా ప్రసన్నమై తెలిపిందిగనుక । తెలివివలె వున్నది । యెరుకను గెలిచేది కఠినం । విద్యకంటె అవిద్యవేరు లేదు । ఉత్పత్తి, స్థితిలయాలు । యేమిటి చాతపుడుభావంటే । చైతన్యం సత్తా అని ఆ పుస్తుకాల్లోనే వున్నది। చైతన్యం వుంటే। అలాగే। అదిలేకుంటే యేమిటి సత్తా । యేమి పుడుచుంది । యీ వింతయెవ్వరికీ తెలియదు । భగవానులకు తెలుసును భగవానులు। చిత్తా । అఖండమా । రెండూ లేకుంటే । భగవానులు యెక్కడ । మనం యెక్కడ । మాయకంటే వేరులేదు। యిది విచారిస్తే మీకు చాలు । మళ్ళా మళ్ళా విచారించండి । అమ్మగారికిఅయ్యగారికి వినుపించు । యెరుక । యేమీలేదు అని వుండవలె । జాగ్రత వుంటే వారు శిద్దులు । యిదే అనేకగ్రంధాలు । అమ్మవారి వాక్కున యేమి వస్తే అదే అమృతం । ఆమే అవతారం। అవహితం। గురువాక్యమందు నిష్టవుంటే యిఘయేమీ పట్టదు ॥

ఓం

# వుత్తరాలప్రకరణం ప్రారంభము
## (ద్వితీయము)

*o* అచల బోధ సిద్ధాంతం *o*

♦-♦ కారణతను నిరసన ప్రకరణం ♦-♦

*♦* స చ్చి దా నం ద ల క్ష ణ ము *♦*

మహా కారణాతీత మేతుర్యాతీతము । యీతుర్యాతీతము బోధించే । ఆచార్యులు దొరికితేనిజం । అద్వైతం । మిధ్యాజ్ఞాన స్వరూపం గనుక ।

Dr K Dayanandaswamy eBooks



యిదిగు ర్తెరుగే యెరుకే । సచ్చిదానందం । అదే కన్నులయందు వున్నది దీనికే నీవారసూకం॥ యిందుక్కు॥

శ్లో॥ నీలతోయదమధ్యస్తాత్। విద్యుల్లేఖేపిభాస్వరా।నీవారశూకవ త్తన్వీ। పతా భాస్వ స్త్వణూపమా । తస్యాశ్శిఖాయామధ్యా పరమాత్మా వ్యవ స్థితః॥ అని వున్నది । గనుక ।

గు ర్తె గే యెరుక సచ్చిదానందం।అదేకన్నులయందువున్నది।చూచేది సచ్చిదానందం।గనుక। నేనుయెరుగుదును అనిఅనుభవంవున్నాది।గనుక।నేనే సచ్చిదానందం। యీసచ్చిదానందమేపరదేవతఅనేఅమ్మవారుసర్వాన్నిగుతెఱి రి గేఅమ్మవారు। గనుక। ॥లలితా॥ సప్తకోటిమహామంత్ర స్వరూపాసాక్షిణీ। అనివున్నాది । గనుక । సర్వార్థధాత్రీ । సావిత్రీ సచ్చిదానందస్వరూపిణీ । అనివున్నాది।గనుక।గుతెఱిరిగేసచ్చిదానందస్వరూపులే।అందరూ। యీసచ్చిదానందమనేయెరుకేఅన్నికలాలుఅయింది।అదేంటే।యెరుకతోటే।అందరూనేను ఫలానివాణ్ణి నేనుపలానివాణ్ణి అని అంటారు।గనుక।అందరూయెరుకస్వరూపులే। గనుకయీగుతెఱిరిగే సచ్చిదానందం వుంటేనాఅందరూ బద్ధే।యీగుతెఱిరిగే సచ్చిదానందం లేకపోయనా అందరూలేరు । తనకుతానేస్వతస్సిద్ధమైవున్న । అచలమనే పరిపూర్ణానకు । యెరుకాలేదు । మరుపూలేదు । గనుక । ఆపరి పూర్ణమేదేహాకారంగాకవున్నాది।గనుక।విరోధంలేదు।వికారంలేదు ।గుణాలు లేవు । యింతకంటే యెక్కువలేదు । యీ శరీరం పుట్టకమునుపే । తనకు తానే స్వతస్సిద్ధమై వున్నది । అచలం । గనుక । యెన్నటికీ చెలించదు । దేహాకారం గాక వున్నాది గనుక । యెరుకలేదు । మరుపులేదు । వున్నది వున్నట్టే వున్నది । సార్వకాలం వొక్కతీరే । వున్నది వున్నట్టు తెలిపే గురువు కలతలేని గురువు కావలె ॥

## మతాల లక్షణం

గురువు యెరుక స్వరూపం అయివుండెనా । అరుంధతితండ్రిసాంప్ర దాయంవారే । వసిష్ఠాదులవలె । ఋషీశ్వరులు కర్మయోగులు । కొందరు

Dr K Dayanandaswamy eBooks



శుకుల వంటి విరక్తులు। జ్ఞానులు మునీశ్వరులే। జ్ఞానకర్మరహితమైనశుద్ధ మార్గం వారుకారు। వశిష్ఠాదులే బ్రాహ్మలకు మూలమష। వారి సాంప్రదాయం వారికే యెరుక। శాస్త్రంలేక నడిచేవారే బౌద్ధులు। నులకచంద్రయ్య। చన్నయ్యగారే శైవులు। అప్పయ్య దీక్షితులవారు వారిభక్తుడష। వారిది బసవన్నగారి కులమే। గనుక। రామానుజాచార్యులవారిది బసవన్నగారి కులమే। మారునూరి నంబిగారి శిష్యుడష। తిరుప్పణ్యాళ్వార్లగారిభక్తుడష। మాలవారైనాగాని। మహాపెద్దలష। మతంగ మహాముని। అరుంధతి కులము వాడే। వసిష్ఠాదులతో సమానం। శ్యామలా శక్తితంత్రి గనుక। కొందరు ఋషులు ఆ సాంప్రదాయం వారే। వారు శాక్తేయ మతంవారు। శక్తివున్నదని అనుకొనేవారు కొందరు చార్వాకులు సూర్యుడే దేవుడని నమ్మివున్నారు। "యీషణ్మతాలవారు।కులంచెడ్డ పతితులే।యీషణ్మతాలవారే వర్ణసంకరులు। బ్రాహ్మడు సతంమైతే। క్షత్రియునియొక్క అన్నం యేలాగుతినే। శృతి॥ "ఆర్యాధిష్ఠితావా శూద్రాః" అనివుండె। "ఆర్యాఃప్రయతాః వైశ్యదేవేంనగుమ్సంస్కర్తారశ్యుః। ఆర్యాఃత్రైవర్ణికాః" అని వుండనేవుండెగదా। శాస్త్రంచేతనే కులంచెడేది। శాస్త్రంచేతనేగుతెరిగేజ్ఞానమే చైతన్యం।" సర్వం గుతెరిగే జ్ఞానమే చైతన్యం। చైతన్యమే క్షేత్రజ్ఞుడు। వాడే సచ్చిదానందస్వరూపమైన ఆత్మ। వాడే పురుషుడు। వాడే। ఆత్మ। వాడేఈశ్వరుడు। వాడేసర్వాన్ని గుతెరిగేవాడు గనుక సర్వజ్ఞుడు। వొక్కదేహంలో జ్ఞానం కించజ్ఞురాలు। వాడే కించజ్ఞుడు। కర్మ ప్రతిపాదకశాస్త్రానకు బదులు। జ్ఞాన ప్రతిపాదకశాస్త్ర।జ్ఞానంవలన కర్మం పుడుచుంది। కర్మద్వారా జ్ఞానోదయం అనేవారివెఱ్ఱి యేమని చెప్పవచ్చును। జ్ఞానమేకర్మం చెయ్యమని బోధించే వేదశాస్త్రాలు। గురువులు రెండూవెఱ్ఱి। గుతెరుగుటంచేత కర్మంపుడుచుంది। గుతెరిగేజ్ఞానమే సర్వార్థములు। నేను నేను అని ప్రవర్తించేది స్వతస్సిద్ధమైనజ్ఞప్తి। అదేబ్రహ్మస్వరూపం। అదే ఆత్మ। అదే జీవుడు। అదే ఈశ్వరుడు। గుతెరిగే జ్ఞానానకేసకల ఉపదేశాలు చెప్పేది జ్ఞానం।మాచేది జ్ఞానం।వినేదిజ్ఞానం। అదియెవరు।యెరుగుదురో।వారు యేమిచేస్తారు।యేమివిడుస్తారు।జ్ఞానమే లోపట బైటవున్నదనిచెప్ప

Dr K Dayanandaswamy eBooks



దం।అజ్ఞానంమిధ్యఅని తెలిస్తేదేనిలోపట దేనిబైట। అంతరబాహ్యాలుకల్పితం। బట్టబయలు దేహములోచొచ్చిందా వెళ్ళిపోచుందా । అన్నితిప్పలు । యీగు తెఁరిగే మాయకే। దానిమహిమ యేమని చెప్పవచ్చును।వున్నదం దేవున్నది। చూస్తే లేదు । గురూపదేశానంతరంలేదు। మహావాక్యోపదేశం।యెవరికిచెయ్య। అధి జ్ఞానప్రతిపాదకమే । జీవేశ్వర ప్రతిపాదకం । తదాతీతంనిజం। యెరు కలేనిఘట్టి యెవరికి కలదో వారు శుద్ధపురుషులు । వారేవారు। జ్ఞానులుకారు। అజ్ఞానులుకారు యిదేఉపదేశం । అద్వైతం మిధ్య । జ్ఞానస్వరూపముగనుక। అనృతవాక్యం నమ్మినవారికి కద్దు । సంశయంలేదు ॥

## ♦-♦-♦ యెరుక లక్షణం ♦-♦-♦

కన్నులయందువున్నది యెరుక । అది మాయవ్యాపించి దానికి సమస్తనిర్ణ యాలతో చెప్పబడ్డది। దానికే। జ్ఞానమనిఅన్నా । చైతన్యమనిఅన్నా । జ్ఞప్తి అని అన్నా । క్షేత్రజ్ఞుడుఅనిఅన్నా । అవిద్యఅనిఅన్నా । ఈశ్వరుడుఅని అన్నా । మాయాఅనిఅన్నా । జీవుడుఅనిఅన్నా । ఆత్మఅనిఅన్నా । ప్రకృతి అనిఅన్నా పరబ్రహ్మమనిఅన్నా । సచ్చిదానందమనిఅన్నా । స్వరూపమని అన్నా । పరిపూర్ణమనిఅన్నా । మహా లింగమనిఅన్నా । ఆదినారాయణుడు అనిఅన్నా।హాంకారమని అన్నా। జ్ఞానమయమనిఅన్నా। యిటువంటి మాయకే పరియాయనామాలు ॥

## ♦*-*♦ జ్ఞాన బీజ లక్షణము ♦*-*♦

దానియందు । పెద్దలు । పిన్నలు । యోగులు। భోగులు। జ్ఞానులు । కర్ములు । మౌనులు। ఋషులు । దొరలు । దొంగలు । రాజులు ।భృత్యులు దిగంబరులు । సన్యాసులు । వ్యాసాది మహా మునులు । దశావతారాలు । బ్రహ్మ విష్ణు మహేశ్వరులు । ముప్పైమూడుకోట్ల దేవతలు । బ్రాహ్మలు । మాదుగులు । అష్టాదశవర్ణాలు । సంధ్యావందనాలు । నిత్యనైమిత్తికాలు । కర్మాలు । ప్రతివిద్యాదికజడాలు। కించిజ్ఞత్వాలు। సర్వజ్ఞత్వం । జనన మర ణాలు । సుఖదుఃఖాలు । ద్వైతాద్వైతాలు । భేదా భేదాలు । కర్మాకర్మాలు జ్ఞానా జ్ఞానాలు । నానా మతాలు । నానా వర్ణాలు । నానా నిర్ణయాలు ।

Dr K Dayanandaswamy eBooks



భక్తమహేశ్వరులు । నిమిత్తమైనధాసత్వాలు । గురువులు । శిష్యులు । మహాత్ములు । చిత్రవిచిత్రమైన స్వరూపాలు । పాపపుణ్యాలు । బంధమోక్షాలు । సకలసంశయాలు । సకలనిశ్చయాలు । గుర్తెరిగే జ్ఞానబీజమందు అంతా చెప్పబడ్డది॥

*o* బీజ నిరసన లక్షణం *o*

యిందులోపల చెప్పబడ్డది । ఒకటి వుంటె ఒకటిలేకపోదు । అటుగనుక । "అనేక జన్మాలయొక్క । గురుభక్తినిష్ఠ ఫలప్రాప్తిచాతను । యీ బీజం । నిరసనంచేసే సద్గురువుతావుకుపోయిన। అన్నిటికి మూలం అయింది యేదో దాన్ని లేకుండా చూచి చేస్తాడు । చేసినంతలోనె । యీచంచలమనేది। నాశనమై । యెక్కడ చూచినా అచలమే వుండె"। యిదియేమి అని । అడుగుదామంటె । అడిగేటందుకు తానులేడు । చెప్పేటందుకు గురువులేడు । అచలం మాత్రంవుండె । దానికి రాకడలేదు పోకడలేదు । దానికి మొదలు లేదు కొనాలేదు। దానికి పుట్టుకలేదుచావులేదు। దానికి జ్ఞానంలేదు కర్మంలేదు। దానికిపుణ్యంలేదు పాపంలేదు। దానికి జన్మంలేదు మరణంలేదు । దానికి సుఖంలేదు దుఃఖంలేదు । దానికి బంధంలేదు మోక్షంలేదు । దానికి కించిజ్ఞత్వం లేదు సర్వజ్ఞత్వంలేదు , దానికి నిశ్చయంలేదు సంశయంలేదు , జ్ఞానంలేదు గనుక యిన్నినిబంధనాలు । యీ గుర్తెరిగే దానికే । సకల నిబంధనాలకు మూలమైన । గుర్తెరిగేశరీరము యేమిలేకుండా చూచెనా । పుట్టనిచావని అచలమే స్వతస్సిద్ధమై వున్నది ॥

శృతి॥ "నజాయతే నవిద్యతే । అచ్ఛేద్యోయం అదాహ్యోయం"
నిజగురు కరుణా కటాక్షం । సంపూర్ణమైనవారికి । సార్వకాలం
ఏకాకారస్థితే॥"

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । అధ ఉత్తరభాగే ।
ఉత్తరాల ప్రకరణన్నామ । ద్వితీయోధ్యాయం
సంపూర్ణము॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

# తృతీయోధ్యాయః

శ్లో॥ బ్రంహ్మానందం । పరమ సుఖదం । కేవలం జ్ఞానమూర్తిం ।
ద్వంద్వాతీతం । గగనసదృశం । తత్వమస్యాది లక్ష్యం ।
యేకంనిత్యం । విమలమచలం । సర్వధీసాక్షిభూతం ।
భావాతీతం । త్రిగుణ రహితం । సద్గురుంతంన్నమామి॥

ద్వా॥ బ్రంహ్మానందస్వరూపుండును। పరమసౌఖ్యము నిచ్చువాడును। కేవల । పరమార్ధస్వరూపుండును । జ్ఞానస్వరూపుండును । సుఖ దుఃఖాదిద్వంద్వములు లేనివాడున్నూ। ఆకాశసమానుండును। తత్వమస్యాది మహా వాక్యములుకు । లక్ష్యార్ధమైన। అఖండమైన పరబ్రంహ్మ స్వరూపమున్నూ। అద్వితీయుండుదు । శాశ్వితుండును। విమలుండును। చలనవర్జితుండున్నూ। బుద్ధికి సాక్షిమాత్రుండును । తలంపులకులో బడక అతిక్రమించి। యుండు వాడున్న । సత్వ, రజ, తమోగుణములు । లేనివాడును । అట్టి సద్గురు స్వరూపమును గూర్చి । నమస్కరించుచున్నాను॥ ద్వా॥ అంటే యెషువంటి వారికి । తెలియవలె । ఆప్రకారందాన్ని వున్నదని । చెప్పదాదు । రెండోది మరివొకటి అహంకారం వున్నదని, చెప్పరాదు। అంతాతాను లేనిది అని నిశ్చయం । "యీదేహంల్లో అహంకారము వున్నది । అహంకారము లేనిది వున్నది । గురువాక్యంలేక । అహంకారంలేని స్వరూపం వున్నట్టు తోచదు । గురువాక్యానంతరం స్వతశిద్ధమె । అహంకారం దేహాది పదార్థాలను । యెరుగు । అహంకారంలేని దాన్ని యెరుగదు । ఒకకాలమందు లేక పొయ్యేది అహంకారానికి స్వభావం । అహంకారం లేకవుంటే వారు పుణ్య పాపరహితులు"॥

Dr K Dayanandaswamy eBooks



శృ॥ నిష్ఠానామ పరివ్యసన । పరిసమాప్తి। చిదః నియ్యోపదేశః। చిత్వమితి। ముఖ్య అరుంధతి దర్మనః । జీవితత్వ । చైతన్య । బ్రహ్మక్షేత్రజ్ఞ । లక్ష్యలక్ష్యణాఖ్యః పరాప్రకృతి వాత్ । చైతన్యదర్శనంలేక । స్థూల అరుంధతి దర్శనం । బ్రహ్మదరిశనం॥ లేక॥ ముఖ్యా అరుంధతి దర్శన శబ్దవాత్ । రూపరహితమేవా। సూక్ష్మత్వంనామ। దరిశనంచ। చంచద్రహితత్వాబోధే । నఖిలయో । బోధ । మూర్ఖానాం । వుపదేశార్ధం చిత్తు॥"

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే। అధఉత్తరభాగే।
ఉత్తరాల ప్రకరణన్నామ తృతీయోధ్యాయం
సంపూర్ణము
శ్రీనిజ గురు చరణార విందార్పణ మస్తు ॥

శ్రీ సద్గురుభ్యోనమః

# అచల బోధ సిద్ధాంతం

## చతుర్థోధ్యాయః

### ★ పంచ దశ స్వప్నం ప్రారంభము ★

శిష్య- యీ కలలోనే । వక్కమనిష్యవచ్చే । వస్తూనే నాకు యనమిది దృష్టాంతరాలతో । సూచన చెయ్యండిఅనె । అంటె ।

గురు- మాశాగు అనే । సరేకాని । నీవు యేమీ అని అడిగే । అడిగితే ।

Dr K Dayanandaswamy eBooks



శిష్య- నేను । మూలంలేని యీ గుర్తెరిగేశరీరంను అనే ।

గురు- యీ శరీరానకు । యవ్వడైనాధొర వున్నాడా ।

శిష్య- నేను ధొరనుయరుగ । దొరసాన్నియరుగ । నాకు మొదలుయేమీ లేదని । నాకు యరుకే । నాతోకూడావచ్చినవారే అతి ప్రీతిచాత । పడివుండి । తనవంటి ఆడదాన్ని । తగిలికొడుకులా బిడ్డలాకంచూ వున్నవారం । మాకు దుఃఖం పట్టదు మేము రెండు । మాగాఽలవు న్నాము । స్వతశిద్ధమైమాకు మేమె వస్తాము । వొఘవే కడుపులో వుండి । వెళ్ళివస్తాము । మాకు అనంతమైన ప్రకారాలు । అన్నిని ర్మాణాలు । చేశినాము । మాకంటే అన్యం। పుట్టనిచావనిది। దానికి । మొదలు యెక్కడవున్నాదో । కొనయెక్కడవున్నాదో ।

గురు- దానికి రాకడాలేదు । పోకడాలేదు । సార్వకాలంవొక్కతీరే। శరీరం యన్నటికీ లేదు। క్రియాశూన్యమైంద। సకలదేశాలయందు। సార్వకా లాలయందు । సమస్తమైన వొస్తువులయందు । చలించక తనకు తానే । స్వతశిద్ధమైవున్నది । దానికి వొక్కటైనాపేరులేదు । దానికి అదేకాని । రెండోది బదులులేదు ।మూలంలేని యీ గుర్తెరిగే శరీరా నకు । మర్యాదాలేదు । యిన్నాళ్ళు వునికీ అని । తన సమాధానమే కాని । రెండోదాన్ని చూచి । భయపడదు ।

శిష్య- రెండోది అంటే ।

గురు- పుట్టని చావనిది ।

శిష్య- అదే అంటే । నాస్తానమే అది । నేనువుండేది । దానియందు । పుట్ట నిది । మాతో సంభాషణ చాయదు । మేముదాన్ని । పుష్టిపెట్టి । వ్య వహారం చాయము । మాకు అది మూలంకాదు గదా । మళ్ళా ప్రవే శించేటందుకు । స్తానం కాదుగదా । మాసుఖమేమో, మాదుఃఖమేమో వున్నంతశేపూవుండవలె లేకుంటే యేమీలేదు । దానికి మాకుసమ్మం దంవుంటే। అదీయిదీ వొక్కటే అవును । యిదిమధ్యవచ్చి। మధ్యనే యేమీలేదు। అదిసార్వకాలం వొక్కతీరే । యిది యెప్పుడు విచారిస్తే

Dr K Dayanandaswamy eBooks



అప్పుడే యేమీలేదు'అది విచారించినా విచారించకున్నా। సార్వకాలం। చెలించక । తనకుతానే స్వతశిద్ధమై వున్నది ।

గురు- స్వతశిద్ధమైవున్నది గనుకనే । సాధనచాత సాధ్యంకాదు । అదీనేను వొక్కటే అంటె ' యవ్వరుసమ్మరు । వక్కటీసరిపోదు । మూలం లేని యీగు రెరిగేశరీరంచంచలం ' అది క్రియాసూన్యమైంది । సకల క్రియలకూ । మూలంలేని యీగు రెరిగే శరీరమేమూలం । పుట్టని చావని దానియందేవున్నాను అంటివి। అందరూ అనంగా। అన్నావా। నీకుదృఢమా ।

శిష్య- అదిష్టానమని అనుకోంగా అన్నా ।

గురు- అదిష్టానమువుంట్టె । నీకుమూలం వుండనేవుండే । మళ్ళా ప్రవేసించ్చే టందుకు । స్తానం అదికాదాయేమీ ।

శిష్య- యేమి । ఛీ । ఛీ । అదియేమీలేదు ।

గురు- నాకుమూలం వున్నదనీ అంట్టె । తలలుకొట్టించ్చే । కొనకు ప్రవేశించ్చేటందుకు । స్తానంవున్నది అనిఅంట్టె । మెడలకువులు బోయించ్చే । ఛీ । ఛీ । అషవంటి అధికమైన అబద్ధాలు । వెనక యెందరుకూసినాయేమీ యెదురుగానిలబడిఅనుమను। యెవ్వడు అంటే వాడే।పుట్టేవాడు।కొనకు యేమీ లేకపొయ్యేవాడు । పుట్టనిచావనిది సంభాషణచేస్తుందీ అని। చచ్చినశవాల। తినేవాండ్లు। అయినాఅనరు। తలలుగొరిగే వాండ్లు అయినాఅనరు । బట్టలువుతికే వాండ్లుఅయినా అనరు। పుట్టనిచావని దానికి। వక్కటైనావికారంలేదు । సార్వకాలం వొక్కతీరే ।

శిష్య- నేనుదానియందే వున్నా । గాని । నాకుఅధిష్టానం మరియాదాలేదు ।

గురు- యిషుయేమీ ।

శిష్య- దానికీనాకు యీషత్తుఅయినా । సంబంధం లేకవున్నాము ।

గురు- యిదిసరే । యిదీఅందరికీ । సమాధానమే ।

Dr K Dayanandaswamy eBooks


శిష్యు- శీఘ్రంగానాకు సూచనచెయ్యి ।

గురు- లెస్సవిను । నీకు మొదలూ యేమీలేదని । నీవుయెరుగుదువు గదా । కొనకు యేమీలేదని యెరుగుదువుగదా ।

శిష్యు- ఘట్టిగా యెరుగుదు ।

గురు- నేనుయిషువంటిది అని । నీకుసూచన చేస్తానో । నీవుఅషువంటి దానియందు । కూర్చున్నావు । దాన్నివుండచూడు । అదేపుట్టనిచావనిది । మొదలుకొనాలేనిది । రాకడాపోకడా । లేనిది। సకల దేశాలయందు। సార్వకాలాలయందు సమస్తమైన వస్తువులయందు । చెలించక । సార్వకాలం । వొక్కతీరుగా వున్నది । తనకుతానె స్వతశిద్ధమై ॥

శిష్యు- సరే । సరే । యిషువంటి చెలించనిదానియందే । నేనువున్న । యిందుకు అనుమానంలేదు । నాకు సుఖమైనా । దుఃఖమైనా । వుంచ్చుంది । నేను దానికంటె । వేరేవున్నట్టూవున్న । యిదియేమీలేక । అదె వుండేటట్టుచేతురు ।

గురు- ఆలాగేసూచన చేస్తాగానీ । యెనమిది వుపమానాలు చెప్పమంటివి । యెనమిది యేలాగు । ప్రత్యేక్షంగా వున్నావో । ఆలాగె । పుట్టనిచావనిది । వున్నది పుట్టనిచావనిది వున్నాదోలేదో । రాకడపోకడలేనిది । వున్నాదోలెదో। శరీరంలేనిది వున్నాదోలేదో। భోంచెయ్యనిది వున్నాదోలేదో । సకలదేశాల' యందు। వున్నాదోలేదో । సమస్తమైన వస్తువులయందు వున్నాదోలేదో । సార్వకాలం వొక్కతీరుగా । చెలించక । తనకుతానే స్వతశిద్ధమైవున్నాదోలేదో । అని అనుమానం లేదుగదా ।

శిష్యు- అనుమానంలేదుగాని । మూలంలేనిదిగనుక । యీగుర్తెరిగే శరీరం అందరికీ । కొనకుయేమీ లేనట్టు । మాకుఆలాగు అయ్యీనని భయదే

గురు- నీకుయీలాగుకావలే ।

శిష్యు- గురువాక్యం యెప్పుడువింటే । అప్పుడేవుండవలె । లేనిదియేమీలేక పోవలే ।

Dr K Dayanandaswamy eBooks



-:- మొదటి వుపమానం -:-

గురు- మంచిది। నీకుఆలాగేఅయ్యె। పుట్టనిచావనిది। సూర్యుడు వున్నాడో లేడోఅని అనుమానం లేనట్టువున్నది।

శిష్య- అదియేమీ సాయంకాలానికి యేమీలేదు। యిదిఅచలం।

:-: రెండవ వుపమానం :-:

గురు- చెంద్రుడు వున్నాడోలేడోఅని। అనుమానంలేనట్టు। రాకడపోకడ లేనిది వున్నది।

శిష్య- అదియేమీ। తెల్లవారి యేమీలేదు। యిదిసార్వకాలం వొక్కటీరే।

:-: మూడవ వుపమానం :-:

గురు- భూమి ప్రత్యేక్షంగా। వున్నట్టు। మొదలుకొనాలేనిది వున్నది।

శిష్య- యీభూమికి మొదలు। కొనవున్నది। తనకుతానే స్వతశిద్ధమై వున్నదానికి। మొదలుయెవ్వరూ చూడలేదు। కొనయెవ్వరూచూడ లేదు। యీశరీరంవంటివే యివిఅన్ని।

-:- నాల్గవ వుపమానం -:-

గురు- పుట్టనిచావనిది। నిప్పు ప్రత్యేక్షంగా వున్నట్టువున్నది।

శిష్య- ఆలాగేవున్నదిగాని। కట్టె లేకున్నా। పిడక లేకున్నా। యేమీలేదు। పుట్టనిచావనిదాకి। నిరెండోదియేమీలేదు।

-:- ఐదవ వుపమానం -:-

గురు- పుట్టనిచావనిది। శరీరంప్రత్యేక్షంగా వున్నట్టువున్నది।

శిష్య- శరీరంవున్నప్పుడూ వుండదు। శరీరంలేకుంటే లేకపోదు। సార్వ కాలంయేమీలేదు మూలంలేని యీగుతెఱరిగేశరీరం।

Dr K Dayanandaswamy eBooks



♦:♦ ఆరవ వుపమానం ♦:♦

గురు- పుట్టనిచావనిది । సార్వకాలం। ముందర పెద్దఘట్టూవున్నట్టువున్నది।

శిష్య- ఘట్టూయక్కడవుంటే అక్కడనేవున్నది । పుట్టనిచావనిది । సకల దేశాలయందు వున్నది ।

♦:♦ శ్రీభగవద్గీతా ♦:♦

శ్లో॥ అవినాశితుతద్విద్ధి । యేనసర్వమిదంతతం ।
వినాశమవ్యయస్యాస్య । నకశ్చిత్కర్తుమర్హతి॥

తా॥ దేనిచేత ఈసకలప్రపంచమును వ్యాపింపబడినదో ఆట్టికేవలాత్మనాశము లేనిదని తెలియుము. నాశములేని యీకేవలాత్మకు నాశముగలిగించుట ఎవరికినిశక్యము గాదు. (యీ శ్లోకను బ్రహ్మతత్వమును గూర్చినదని శంకరభాష్యము.)

♦: ఏడవ వుపమానం :♦

గురు- గనక యీపుట్టని చావనిదీ । పెద్దచెట్టూ వున్నట్టువున్నది ।

శిష్య- చెట్టువంటిదికాదు । పుట్టనిచావనిది గొడ్డండ్లచేఛేదింపబడదు । నిప్పు చాతకాలంది నీళ్ళచాతచీకంది । యెండచాత । మాలిచాత యెండిపోంది ।

♦ శ్రీభగవద్గీతా ♦

శ్లో॥ నైనంఛిన్దన్తిశస్త్రాణి । నైనందహతిపావకః ।
నచైనంక్లేదయంత్యాపో । నశోషయతిమారుతః॥

తా॥ యీ కేవలాత్మను ఆయుధములు నరుకజాలవు. అగ్ని దహింపజాలదు. నీళ్ళతడుపజాలవు. వాయువుయెండింపజాలదు

శ్లో॥ అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ । మక్లేద్యో ఽశోష్య ఏవచ ।
నిత్యస్సర్వగతస్థాణు । రచలోఽయంసనాతనః॥

Dr K Dayanandaswamy eBooks



తా॥ ఈ కేవలాత్మ ఛేదింప నలవిగానిది, దహింపనలవిగానిది, తడుపనలవిగానిది, ఎండింపనలవిగానిది, నాశములేనిది, అంతటను వ్యాపించియుండునది, స్థిరరూపమగునది, చలింపనిది, అనాదియైనది.

శ్లో॥ యఏనం వేత్తిహంతారం । యశ్చైనంమన్యతేహతం ।
ఉభౌతౌనవిజానీతో । నాయంహంతినహన్యతే॥

తా॥ యెవడీ కేవలాత్మను వధించువానిగా దలంచుచున్నాడో, ఎవడు ఈ కేవలాత్మను వధింపబడుదానిగా దెలియుచున్నాడో, వారిద్దరును దెలియనివారలు. ఎందువల్లననగానీ కేవలాత్మ వధించునదియునుగాదు వధింపబడునదియునుగాదు కర్తృత్వ, కర్మత్వములురెండును కేవలాత్మకులేవు. అవి వికారములుగాన పరబ్రహ్మకవిలేవు.

*-* యెనిమిదవ వుపమానం *-*

గురు- ప్రత్యేక్షంగా । స్త్రీ ముందరవున్నట్టూ । పుట్టనిచావనిదీ । కండ్లముందర వున్నది ।

శిష్య- స్త్రీ వంటిదికాదు । కేవలం అపవిత్రవస్తువు । మూత్రపురీషాలకంటే తక్కువ ।

గురు- మగవాడు ముందరవున్నట్టూ । కండ్లుయత్తి చూడంగానే పుట్టనిచావనిది । రాకడపోకడలేనిది। సకలదేశాలయందు। సార్వకాలాలయిందు। సమస్తమైన వస్తువులయందు । చెలించక తనకుతానే । స్వతశిద్ధమై వున్నది । దానికి పేరులేదు ఆకారంలేదు । శరీరం కొట్టుబడ్డాఆపుట్టనిచావనిది కొట్టుబడదు ।

శ్లో॥ నజాయతేమ్రియతేవాకదాచి। నాయంభూత్వాభవితావానభూయః ।
అజోనిత్యశ్శాశ్వతోఽయంపురాణో । నహన్యతేహన్యమానేశరీరే ॥

తా॥ ఈ కేవలాత్మ ఒకప్పుడుపుట్టదు. ఒకప్పుడుచావదు. ఒకప్పుడుండి మరలమరియొకప్పుడు ఉండనిది మగాదు ముందుపుట్టక వెనుకవచ్చి

Dr K Dayanandaswamy eBooks



నదియునుగాదు. ఎందువల్లననగా నిదిపుట్టుకలేనిది, మరణములేనిది, ఎల్లప్పుడుఉండునది, అనాదియైనది. శరీరములుహతమైనను ఈ కేవలాత్మహతముకాదు.

శిష్య- యదార్థంగావున్నది । నాకుచాలు।కొంనకూ వాక్యందయచెయ్యండి।

గురు- "మూలంలేని యీగుతెరిగే శరీరంయేమీలేదు" । మూలంలేని యీ గుతెరిగే శరీరంకలలో యేనుగ మేలుకొంటే । యాలాగో ఆలాగే। మూలంలేని యీ గు రైరిగే శరీరం యేనుగ ।మూలంలేని యీగుతె రిగే శరీరం యేమీలేకుంటే । యాలాగువున్నదో ఆలాగే । సార్వ కాలం అదే । పరిపూణం। గనుక।యిది భ్రాంతిలేనిరాజమాగం ।

కల శరీరం మేలుకొంటె యెలాగో ఆలాగే । మూలంలేని యీగు రై రిగే శరీరం యేమీలేకుంటే యేమీ లేని అచలం । స్వతశిద్ధం । యేలాగు వున్నది । ఆలాగే వున్నది । అందుల ప్రయత్నం । యీ షత్తులేదు । సకల ప్రయత్నములకూ మూలం యీ గుర్తీ గనుక । దీన్ని సూన్యమయ్యే యు క్తి గురుకటాక్షంవల్ల । సంపాదించివిచారిస్తే । పరిపూర్ణం తనకుతానే । స్వత శిద్ధమైవున్నది । యిదియే భ్రాంతిలేని మార్గం ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే,
వేదాంత విచారణే । అధఉత్తరభాగే
సాందీప శ్రీకృష్ణ సంవాదే
ఉత్తరాల ప్రకరణంన్నామ చతుర్థోధ్యాయం
సంపూర్ణము

❋ ❋ ❋

Dr K Dayanandaswamy eBooks

ఓం

౧౧౦

# సంకల్ప నివృత్తి ప్రకరణం ప్రారంభము

* -౦- * మహావాక్య ప్రబోధ ప్రకరణము * -౦- *

శ్లో॥ శ్రీపుష్పశైలవాసాయ । పూర్ణాయపరమాత్మనే ।
సమ్యగ్జ్ఞానప్రబోదాయ ,సద్గురు బ్రంహ్మణేనమః ॥

శ్లో॥ మహావాక్యార్థ విజ్ఞాన। వివర్న । గుగబోధతః ।
యథాబుద్ధి సమాలోఖ్య । శిష్యాభిజ్ఞానహేతవే ।

శ్లో॥ యస్య ప్రసాదాదహమేవ।తత్వం । బ్రంహ్మేతివిజానామి ।
నిరస్తమోహాః । తమేవనిత్యం । ప్రభువాత్మ తత్వం ।
శ్రీవాసుదేవం । శిరసానమామి ॥

అర్థం॥ యీ లోకమందు వొకానొక అధికారి। అనేక జన్మాలనుంచి యీశ్వరార్పణంగా చేశిన । నిత్యనైమిత్తికాలచేతనున్నూ । సుగుణోపాస్తి

Dr K Dayanandaswamy eBooks



చేతనున్ను । శ్రద్ధాంతః కరణుండైనవాడున్నూ । యీ మనుష్యులు మొదలుకొని బ్రహ్మలోకపర్యంతరమున్ను । సర్వకర్మ నిర్మితము అనిత్యమని యెరిగి । యీజరామరణ రూపమైన । సంకల్ప సంసారంనుంచి । భయపడ్డవాడై నిత్యానిత్యవస్తువివేకమున్నూ । యిహమూత్రఫలభోగవిరాగమున్ను । శమాదిషట్కసంపత్తిన్నీ । ముముక్షత్వమున్ను । యీ నాల్గుసాధనలతోకూడుకొన్నవాడై । కానుకలు చేత। పట్టుకున్నవాడై ।వేదవేదాంత శాస్త్రజ్ఞుండై అనుభవనిష్టుడై। వుపశాంతికి శిద్ధిఅయిన।సద్గురువునకు। శరణుపొంది।సాష్టాంగద్వాదశ నమస్కారములుచేశి। అడుగుచూవున్నాడు। శిష్య॥హె।స్వామిన్ । పరమగురో । యీ సంసారమునందు । అద్యాత్మిక । ఆది భౌతిక । ఆది దైవిక।తాప తయాలచేత నున్నూ । మిక్కిలికొట్టబడ్డవాడనైతిని । గనుక। యీ సంసారభయంవల్ల । నుండిన్ని।ఆపన్న।పయానలనుండిన్నీ ।సులభంగా యేరీతిని । సత్కరింతురో । ఆరీతిని । సకలవేదాంతాలయొక్క తాత్పర్యార్థం । సంక్షేపంగా నాయందు కరుణాకటాక్షంచాత।అను।గహం చెయ్యండి॥ అని। శిష్య॥అడుగంగాను గురువులు ॥ అను।గహం చేస్తూయున్నారు।శిష్యా। విను । యీ సంసారం । నీ సంకల్పమువల్లనే కలిగినది । యీ సంసారమే బంధమోక్షములు అయింది । యిదేయిం।దాదిదేవతలును। ।తిమూర్తులున్ను। అష్టాంగయోగంబులున్నూ। అష్టశిద్ధులున్ను । అష్టైశ్వర్యములున్ను । సంకల్పమువల్లనే కలిగినవి । యీ సంకల్పమే మూలబీజము।యిదేమూలమాయ। యిదే ।యీ గుర్తెరిగే శరీరమే నానామతాలు । నానా అవతారాలు యెత్తి । తనకుతానే వుండి । తనకుతానే యేమీలేకపోతుంది।యీసంకల్పమేయిచ్ఛ ॥ శృ॥ యిచ్ఛామాత్రప్రభో సృష్టిః ॥ అని వున్నది గనుక । యీ యిచ్ఛకు మూలంలేదు । తల్లితం।డి । భార్యాబిడ్డలు । సర్వమూ యీ సంకల్పమువల్లనే పుట్టిరి । శిష్య ॥ స్వామీ తమరుబోధించినది చాలానయంగా వున్నది । చాలా బాధనివృత్తిఅయినది । గాని । యీ సంకల్పమే బంధమో।మోక్షమో మొదలైనవి అన్నీ అయింది. అంటిరి । యిందుకు శాస్త్రం సంశయంవచ్చింది । అదితీర్చండి॥

గురు- యిది యెంత । విను । నిరాలంబోపనిషత్తు ॥

Dr K Dayanandaswamy eBooks



శ్రు॥ అనాద్యా । విద్యా । వాసనాయ । జాతోహతిమి సంకల్పోబంధః ॥

పితృమాతృసహోదర । దారాపత్యగృహా రామక్షేత్రాది । మమతా। సంసారావరణ । సంకల్పోబంధః। కర్తృత్వాద్య అహంకారసంకల్పోబంధః అణిమాద్యష్టైశ్వర్య, ఆశా,శిద్ధసంకల్పోబంధః। దేవమనష్యాది వుపాసనా । కామ సంకల్పోబంధః । యమాది । అష్టాంగ యోగాభ్యాసాది । సంకల్పో బంధః । వర్ణాశ్రమ । ధర్మకర్మ సంకల్పోబంధః। అజ్ఞాభయ సంశయాత్మ గుణసంకల్పోబంధః । యజ్ఞవ్రత తపోదాన । విధివిధాన । జ్ఞాన। సంకల్పో బంధః। కేవలమోక్షాపేక్ష సంకల్పోబంధః। సంకల్పమాత్ర, సంభవబంధః। అని వున్నది గనుక । యీ సంకల్పరూపమైన । క్షేత్ర క్షేత్రజ్ఞులను । ఆ చార్యకటాక్షంచాత । సమూలంగా విచారించి। సంకల్పక్షయమౌటమే విచా రానకు ఫలం॥ శిష్య।స్వామీ నాకుచాలు। కాని।యీ ప్రపంచోత్పత్తి। యేలాగో అని సంశయంవుండె। గురు॥మును పే చెప్పితినే॥ అషైతేవిను యీసంకల్పమే కారణకార్యరూపమైనది । యీ ప్రపంచం మూడింటివలన । అయినది । మన్ను । కుమ్మరి। కుమ్మరిచక్రము । యీ మూడుకూడి । యేరీతిగాకుండ అయినదో ఆలాగే । యిక్కడసంకల్పము కారణము।అందువల్లచేయబడినవ్య వహారములు కార్యములు । యీ రెంటియొక్క సహాయమునుంచియే । సమ స్త బంహ్మాండములు సృష్టి అయినది । అయితేనిర్వికారము । నిర్గుణము । అగుబట్టబయలు । కారణము కాదు । యీసర్వమూ । సముద్రజలముయందు అలలూ । నూలే వస్త్రముగాను । దోచినట్లు । యీ మాయా ప్రపంచము క్రి మికీటక । వృక్షలతాదులు । యావత్తూ । నీ సంకల్పజ్ఞాన । బీజమందు । దోచుచున్నదిగాని । విచారిస్తే యెండమావులయందు । జలవతుగా దోచును॥ స్వామీనాకు శిష్య॥యిదిదృఢమైనది।యిప్పుడు వున్నది వున్నట్టుగా సూచన। చేశి। నన్ను యేలాగైనా యీచిక్కునుంచి। తేల్పండి ॥ గురు॥ అషైతేవిను । సకలదేశాల యందు । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు మొదలూకొనాలేక సంకల్పరహితమై । ఆది మధ్యాంతరహితమై । యీ జగత్తు వున్నదో లేదో । యెరుగనిది । వున్నది । దానికి ఉత్పత్తిలేదు ।స్థితి

Dr K Dayanandaswamy eBooks



లేదు లయంలేదు। అషువంటిదానియందే। నీవువున్నావు। శిష్యు॥సరేఅషువంటిదానియందే, సరే అషువంటిదానియందా ! నేనువున్నా। అయితే నామూలం యేలాగుచెప్పండి। గురు॥ అష్మైతే విను। యిప్పుడునేను సూచనచేశినది। నీకు మూలంకాదుగదా । యిపు నీ వర్తమానం। విను। కలలో భూమండలంచూచినాము । అనేక దుకాణాలుచూచినాము । అనేకమంది ఆడవాండ్లను చూచినాము । అనేకమంది మగవాండ్లను చూచినాము । వారూ మనమూ ప్రసంగాలు చేశినాము । మేలుకొంటే యేమైనది । యేమీలేదు । వచ్చేటప్పుడు యెక్కడ నుంచి వచ్చిరి । తిరిగి యెక్కడికి పోయిరి । యెవరు రప్పించిరి యెవరు పొమ్మనిరి । అలాగే నీ రాకడా। నీయునికీ । అందుకే యీ జగత్తుకుదిక్కు లేదు। తావత్ కాలంవుండేది । మూలంలేనిది గనుక వకవిధంమర్యాదాలేదు। అందుకే । గురువాక్యం మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు। అని వచ్చినది" శిష్యు॥ సరే। సరే। నా సంగతి కూకుడు।వేళ్ళకు వూడిపాయె । యే ప్రసంగం చేయుటకు మూలంలేదు । గురుసాంప్రదాయం యీ లాగు వుండ వలె । అపద్దాలు నాకు పట్టవు ।చాలుచాలు ॥

గద్య। ఇతి శ్రీ మద్గురు శివరామ దీక్షిత

ప్రణీతే । వేదాంత విచారణే । అథఉత్తరభాగే ।

సంకల్పనివృత్తి ప్రకరణన్నామ ।

ప్రథమోధ్యాయం ।

సంపూర్ణము

Dr K Dayanandaswamy eBooks

శ్రీ గురుభ్యోనమః

# ద్వితీయో అధ్యాయః

యీకలలోనె ఒక అధికారివచ్చె। వస్తూనే స్వామీ। నాకు మోక్ష మందు ఆపేక్షకలిగి వున్నది। నాకు అట్టిమోక్షపదవిని। పొందుటకు। తగిన విచారణ బోధించండి। అనే॥ గురువు॥ అది యెంత॥

శృ॥ నిరాలంబ। నిత్యానిత్యవస్తు విచారాదనిత్యసంసార సుఖదుఃఖవిషయ। సమస్త క్షేత్రమమతాది సమస్తబంధ సంకల్పక్షయో। మోక్షః॥

అని వున్నది గనుక। సత్యజ్ఞానా నందమే తాననితెలియక। విషయ సంసారమమతలోబడి। పోకుండా। యీదేహమే। నేననియెడి మమతలో బడక। తనయొక్క సంకల్ప। నివృత్తి చేసుకొనుటయే। మోక్షంబు అని చెప్పివున్నది। గనుక। యిందుకు మహావాక్యాలు యొక్క అర్థం విచారం వలన। పుట్టిన జీవపరమాత్మల యొక్క। ఐక్యజ్ఞానం। యేదికలదో। అదే మోక్షసాధనమని। సకలవేదాంతాలయందు నిర్ణయింపబడ్డది॥ యిటు వలె। గురుస్వామి వుపదేశంచేస్తే। శిష్యుడు॥ తిరిగి అడుగుచున్నాడు। హేస్వామిన్। యేమహా వాక్యాలను యెరుగను। వాక్యార్థవిచారమున్నూ యెరుగను। యీశ్వరణ్ణీయెరుగను। జీవుణ్ణీ యెరుగను। జీవేశ్వర ఐక్య సంధానము యెరుగను। నాకు బంధంయెందుచేత వచ్చునో। మోక్షం యే ప్రకారం పొందడమో। యెరుగను। గనుక। పరమదయా మూర్తివి గనుక। నాయందుదయ చేతను। లెస్సగా విస్తరించి అనుగ్రహం చెయ్యండి। యీప్రకారం శిష్యుడు ప్రశ్నచాయగా॥ గురుస్వామి॥ అనుగ్రహం చేస్తూ వున్నారు॥ మహామంచి ప్రశ్నలు। చేస్తివి। వీటియొక్క స్వరూపములు।

Dr K Dayanandaswamy eBooks



స్పష్టంగా । చెప్పేము । సావధానంగా వినుము । నాలుగు వేదాలవుపని షత్తులయందూ । నాలుగు మహావాక్యములుగలవు । అవియేవియనిన॥

1. ప్రజ్ఞాప్రతిష్టా "ప్రజ్ఞానం బ్రంహ్మ "। యిది ఋగ్వేదమందు మహా వాక్యం॥

2. "అహం బ్రంహ్మాస్మి"। యిది యజుర్వేదమందు మహావాక్యం ॥

3. "తత్వమశి "। యిది సామవేదమందు మహావాక్యం ॥

4. "ఆయమాత్మా బ్రంహ్మ ।" యిది అధర్వణవేదమందు। మహావాక్యం।

యీనాలుగు వాక్యముల యొక్క తాత్పర్యం చెప్పేము। వాక్యార్ధం। జ్ఞానానకు । కారణపదార్ధం గనుక। వాక్యార్ధ విచారమేముందు । చాయదగినది । అదిత్వం । పదమనిన్ని । తత్ పదమనిన్ని । అసి పదమనిన్ని చెప్పబడి వున్నది గనుక । త్వంపదమనగా జీవుడు । తత్ । పదమనగా యీశ్వరుడు । అసిపదార్ధం । ఐక్యం । త్వంపదార్ధభూతుడైన । జీవునియొక్క స్వరూపం।మాయకు అదిష్టానచైతన్యము। తనేముందుకల్పితమైన। లింగశరీరం। ఆలింగశరీరమందు । ప్రతిఫలించిన చిదాభాసుని యొక్క । ధర్మాలైన ।కించజ్ఞత్వ।కర్తృత్వ భోక్తృత్వములువుండి త్వంపదార్ధస్వరూపమైతత్పదార్ధం । అనగా మాయకు అదిష్టాన్నమైన । బ్రంహ్మచైతన్యం । మాయయందు ప్రతిఫలించిన । చిదాభాసుని యొక్క సర్వజ్ఞత్వ। సర్వేశ్వరత్వాది। గుణాలు । తత్పదార్ధుడైన । యీశ్వరుని యొక్క స్వరూపాలు । అసిపదార్ధం । జీవుడే । బ్రంహ్మ జీవుడు । అని లక్ష్యార్ధం । యీరీతి అనుగ్రహించేస్తే॥ శిష్యుడు॥ అడుగుచున్నాడు । స్వామీ కించజ్ఞత్వాది గుణాలతో కూడుకొన్నటువంటి జీవునికి । సర్వజ్ఞత్వాలతో కూడుకొన్నటువంటి యీశ్వరునికీ । ఐక్యం యెట్లాఅవును । యీ రోధమైన అర్ధమందు । శృతులున్నూ యిటువలె భోధింపుచున్నవి । నాకు సంశయమైతే । లెస్సగా వున్నది । లెస్సగాబోధించండి। అనిప్రశ్న చాయగా॥ గురు॥రావోయి శిష్యుడా అడగదగిన మంచిశంఖ అడిగినావు । సావధానంగా వినుము । యీమహావాక్యములకు । వాక్యార్ధమనిన్ని । లక్ష్యార్ధమనిన్ని రెండు విధాలుగలవు । వాక్యార్ధమంగీకరిస్తే

Dr K Dayanandaswamy eBooks

యెక్కడ ప్రత్యక్షమై యుండునో అక్కడ లక్ష్యార్థమంగీకరింప తగినది। మహావాక్యమందు। లక్షణంచేతను। అయిక్యం బోధింపబడుచున్నది। గనుకలక్షణం। అంగీకరింపతగ్గది। యీలక్షణం మూడు విధాలు। జహర్లక్షణం। అజహర్లక్షణం। జహదజహర్లక్షణం। అనిగలవు। వీటికిపేర్లు। విడిచినలక్షణం। విడువని లక్షణం। విడిచీ విడువని లక్షణం। అని మూడు విధములు॥ శిష్య॥ స్వామీ। యీమూడు విధముల యొక్క। లక్షణములున్ను।మహావాక్యములు యేరీతిని। అయిక్యమవునో। అదిన్నీ వాటికి మహావాక్యార్థ।లక్ష్యార్థ। సహితంగా శ్రీఘ్రంగా। బోధించండి॥ సరె। సరె।

గద్య॥ యితి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే। అథఉత్తరభాగే।
సంకల్పనివృత్తి ప్రకరణన్నామ।
ద్వితీయోధ్యాయం।
సంపూర్ణము.

ఓం

# తృతీయోధ్యాయం
## ప్రారంభః

జహర్లక్షణమనగా। ఒక బ్రాహ్మణుడు। గంగాతీరం నుంచి। స్వదేశాన్ని గూర్చి। వస్తూవుండె। మరివొకబ్రాహ్మణుడు అడిగెను। గంగాతీరమందు। విశేషాలు యేమి। ఏమిఅని అడిగితె। ఆ బ్రాంహ్మణుడు।

Dr K Dayanandaswamy eBooks



గంగాయం ఘోషః । అని గంగయందు గొల్లపల్లె వున్నదని చెప్పెను। యీ మాటకు తాత్పర్యం । గంగా । అనే పదార్థానకు ప్రవాహమని అర్థంగనుక, యీ ప్రవాహమందుగొల్లపల్లెవున్నదని। అంగీకరిస్తే ప్రత్యక్షవిరోధం గనుక, గంగాఅనే పదార్థానకు । అర్థమైన ప్రవాహమందు సర్వాత్మనా విడచిపెట్టి, ఆప్రవాహముతో గూడుకొన్న । గట్టుయందు । గొల్లపల్లెవున్నదనితాత్పర్యం, యిది జహల్లక్షణం । యీ ప్రకారం మహావాక్యమందు । జహల్లక్షణంచెప్పు దామంటే కూడదు । యేలాగంటే । త్వంపదార్థం। గోచరమైన కూటస్థ, చైతన్యపర్యంతమున్న । విడిచిపెట్టితే ముముక్షువై యుండే వారియొక్క, స్వరూపమేలేకపోతున్నది । గనుక। ప్రత్యక్షవిరోధంగనుక । యీ జహల్లక్షణం కూడదు । యే లక్ష్యం చాత యీ వాక్యం । బ్రహ్మమును । బోధింపు చున్నదంటేను । అన్నమయకోశం మొదలుకొని । విజ్ఞానమయకోశపర్యంత మున్న। యీ నాల్గుకోశాలు బ్రహ్మమని చెప్పేవాక్యమందు। జడమైన కోశాలు బ్రహ్మముకాదు । గనుక యీ కోశాలను విడిచిపెట్టి । కోశాలకు అధిష్ఠానమైన చైతన్యం యందే తాత్పర్యం । యిది జహల్లక్షణం। అజహల్లక్షణమనగా పంచక్రోశాంతిః । అనేవాక్యమందు । మంచలు కూతలుపెడుచున్నవి । అని చెప్పితే ప్రత్యక్షవిరోధంగనుక । మంచలనువిడిచిపెట్టి । మంచలమీద। పురుషుడు కూతలుపెట్టుచున్నాడు । అని అజహల్లక్షణము । అని తాత్పర్యం । నిర్ణయింప తగినది । యీప్రకారంగానే వేదాంతమందు ।

శ్రు॥ సత్యజ్ఞానమనంతం బ్రహ్మ । అనే వాక్యమందు । ఆనందమయకోశముతోకూడుకొన్నటువంటి । ఆత్మనుచెప్పుచుండెను । గనుక । ఆ । సచ్చిదానందాయవిడువండే । యే ఆనందమయకోశాన్ని చెప్పుచూవున్నవి । యీ అర్థం మహావాక్యమందు అంగీకరించుదామంటే । కూడదు । అదియేలాగంటేను । కించజ్ఞత్వాదిగుణములతో కూడుకొన్నటువంటి । చైతన్యమైన జీవుడుగనుక । గుణవిశిష్టుండైనవానికి । అయిక్యం చెప్పగూడదు । గనుక యిక్కడ అజహల్లక్షణం చెప్పగూడదు । జహదజహల్లక్షణం అనగా । సోయం దేవదత్తహ । అనే వాక్యమందు । గంగాతీరమందు । అయిదోసం వత్సరమందు దేవదత్తుణ్ణి చూస్తిమి । ఆదేవదత్తుణ్ణి యీ కావేరీ తీరమందు ।

Dr K Dayanandaswamy eBooks



యాభైయ్యేయేటచూస్తిమి । అనే వ్యవహారమందు । ఆదేశంయీదేశంకాదు। ఆకాలం యీకాలంగాదు । ఆ కాలంలో పురుషుడేఅని అంగీకరిస్తే । మాయ చేత బహువిరోధం । యిది యేలాగంటే । గంగాతీరము కావేరీతీరముకాదు, కావేరీతీరము గంగాతీరము కాదు , ఆ కాలం। యీ కాలంకాదు । యీ కాలం ఆ కాలంకాదు । ఆ వయస్సు యీ వయస్సు కాదు । యీ వయస్సు ఆ వయస్సుగాదు । గనుక । ప్రత్యక్షానకు విరోధం గనుక। వాక్యార్థమైన తద్దేశ తత్కాలమున్ను । విడిచి । యేకదేశయేకకాలమున్ను విడిచి । లక్ష్యభూతుడైన దేవదత్తుడె వాక్యార్థం యేలాగో। అలాగే। మహావాక్యానకు తత్పదమందు । వాక్యార్థమైన । మాయాప్రతిబింబ । స్వరూపంగా సర్వజ్ఞత్వాది । గుణములున్నూ । త్వంపదానకు వాక్యార్థమైన అవిద్య। విద్యాప్రతిబింబితమైన । చిదాభాసుని । యొక్క గుణాలున్ను । ప్రత్యక్ష విరోధం గనుక । మాయా సర్వజ్ఞా త్వాదిగుణములున్న । విద్యాకించజ్ఞాత్వాది గుణములున్ను । యీ రెంటినితీసివేశి । లక్షణభూతుడైన చైతన్యమనే । నేత్రమని యెడి। ఆ సచ్చిదానంద బ్రంహ్మమే నీవు । నీవే ఆ సచ్చిదానంద బ్రంహ్మవు । జహదజహ ర్లక్షణంచేత । యీ నాలుగు మహావాక్యాలయొక్క అర్థంక్రమంగా చెప్పుచున్నాను । విను । ప్రజ్ఞాప్రతిష్టితా । ప్రజ్ఞానం బ్రంహ్మ । అనేవాక్యమందు। అర్థం ప్రతిపాదించెడి ॥

శ్లో॥ వినేక్షతేశృణోతీతం । జిఘ్రతీవాకరోతిచా ।
స్వాద్యశ్యాదువిజానాతి । తత్ప్ర జ్ఞానమితీర్యతే ॥

అర్థం॥ కన్నులగుండా । బయలువెడలిన అంతఃకరణ వృత్తులతో । కూడుకొన్న యే జ్ఞానంచాత శబ్దం యెరుగుచున్నదో । యే జ్ఞానం మాట్లాడుచున్నదో । షడ్రసాలు యెరుగుచున్నదో । యీ ప్రకారంగానే సమస్తప్రపంచ । విషయములను । యెరుగుచున్న జ్ఞానమే । ప్రజ్ఞానం బ్రంహ్మ । అనేపదానకు లక్ష్యార్థం । అంతఃకరణమున్న దానివృత్తులైనదేహేంద్రియాదులున్న వాక్యార్థంగా తోసివేశి । ప్రజ్ఞానం । మాత్రమే । త్వం । పదముకు లక్ష్యార్థం । బ్రంహ్మ అనే పదానకు । అర్థం ॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ చతుర్ముఖేంద్రదేవేషు । మనుష్యాశ్వగజాదిషు । చైతన్యమేకం బ్రంహ్మాత్మా । ప్రజ్ఞానం బ్రంహ్మమేత్యపి ॥ చతుర్ముఖుడు మొదలగు దేవతలున్ను । మనుష్య । గజాది । పిపీలకాది । జీవులున్ను । అణుశ్రుతమై । యేకమై చైతన్యమై బ్రంహ్మమనేటి పదానకు । లక్ష్యార్థం । బ్రహ్మశబ్దం మొదలుకొని । మనిషి శరీర పర్యంతము । సకల శరీరాలున్ను । వాక్యార్ధం గనుక । మాయా కార్యమని । తోశివేయ । తగినది గనుక । శిష్యా। సర్వత్రా । అణుశ్రుతమైన చైతన్యమే । బ్రంహ్మ స్వరూపం । చైతన్యమన్నా బ్రంహ్మమన్నా । ఆత్మ అని అన్నా పేర్లు మాత్రమేకాని । వస్తువ । ఒక్కటేగనుక । గుర్తెరిగె । పరబ్రంహ్మమనే। నిశ్చయించుకోవలెను । అహంబ్రంహ్మాస్మి అనేపధానకు అర్ధం ॥

శ్లో॥ పరిపూర్ణం పరమాత్మాస్మి । దేహేవిద్యాధికారిణి ।
బుద్ధేః సాక్షిణాం యాస్తిత్వా । స్ఫురం దహమితీర్యతే ॥

స్వతః । పరిపూర్ణమైనటువంటి పరమాత్మ । యీ మహావాక్యమందు బ్రంహ్మమనేటి । పదానకు లక్ష్యార్థం । కాబట్టి యీ వాక్యాలలో చెప్పిన । బ్రంహ్మమే చైతన్య స్వరూపము । యిట్టి చైతన్య స్వరూపమందు । నేనే । నేను । అని । అనే అయిక్యజ్ఞానమే । మోక్షమార్గమని । శృతులు ఘోషించుతూ యున్నవి । స్వతశిద్ధమై వున్నది । యీవికారాలు యెన్నడూ కాలేదు । అన్ని వికారాలు యీగుర్తెరిగే చైతన్యం వల్లనే కలిగినవి । యీ యెరుకే । యిన్నిశాస్త్రాలు చేశి । తనమూలంతెలియకుండా । యిందులో వింతలు చూపుతూ । వున్నది నీవు కోరిన ప్రకారం । సర్వం బోధించితిని । కదా। శిష్య॥ స్వామీ। మీరు చెప్పిన మహావాక్యం విచారంవల్లనే నేబ్రంహ్మనని తెలిశినది । నాకు శాంతి లేకవున్నది । నేనుఅని అనుకొన్నంతశేపూ। స్వస్థత లేదు గాని । నీ వలనే సర్వకాలం స్వస్థతగా వుండవలెనని। ఆపేక్ష । స్వామీ అట్టివిచారం సూచన చెయ్యండి। మీకాళ్ళకు మ్రొక్కుతా। అయ్యా। శీఘ్రంగా సూచనచెయ్యండి॥ గురు॥ అష్టైతే విను। నీవుయేతీరుగా।అడిగినావో। ఆతీరుగా వున్నదిగదా॥ శిష్య॥ఆహావుండనే వున్నది। యిఘనామూలం చెప్పండి। అనె॥ విను । అది నీకు మూలంకాదుగదా । దానియందు నీవు ఐక్యం కావుగదా ॥

Dr K Dayanandaswamy eBooks



గురుస్వామీ। పర్వతానకు ఆవగింజకు।యెంత యెక్కువ తక్కువ।వున్నదో అంత నాకూదానికీ యేమి సమ్మంధం । కుక్క గంగగోవు అవుతుందా । ఆలాగే నా ఐక్యం। మునుపు । యేమో అనుకొన్నా । యిఘ వాక్యం దయ చెయ్యండి॥ గురు॥కలలో యేనుగ। మేలుకొంటే యేలాగో ఆలాగే। యీమూలం లేని । యీ గుర్రెరిగే శరీరం యేమీలేదు । యీ శరీరానకు మొదలులేదుకొన లేదు । మధ్య తనకు తానే వచ్చి యిన్ని వింతలూ చేసుకొంచూ । వున్నది। యెన్నడైనా శింహ్వం। స్వప్నమందు।వచ్చిన । యేనుగు రీతిగా। యీ గుర్రెరిగే శరీరం । గురుమూలంగా విచారిస్తే ఆలాగే యేమీలేదు।యిదినీకు దృఢ మైందా లేదా । దృఢమే । నాకు చాలు చాలు ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే

వేదాంత విచారణే ।అధఉత్తరభాగే ।

సంకల్పనివృత్తిప్రకరణన్నామ తృతీయోధ్యాయం ।

సంపూర్ణము

శ్రీ గురుభ్యోనమః

# చతుర్థో ద్యాయః

1 శం॥ యిదియేమో గురుస్వామికే తెలియవలె । గాని । అనరాదు । గానివారికీ తెలియనట్టేవున్నది ॥

Dr K Dayanandaswamy eBooks



నివృత్తి॥ వున్నది చెప్ప శఖ్యం కాదు గనుక । చెప్పేది వికారం గనుక । సూచనచేతకనుక్కోవలె ॥

2 శం॥ అదిసూచనఅయితే నీకు వక భ్రాంతీ వుండదు । ఛీ । అది సూచన అయితే నేను వుండా । నాయందు అందరిలోసమానంగా ఛీ । ఛీ ॥

నివృత్తి॥ భ్రాంతికి మూలంవొక్క యెరుకే గనుక । సూచనచాయగానే । శింహ్వాన్ని చూస్తె । యేనుగ యేమీలేకపోయినట్టు । యెరుకలేక పోచుంది గనుక । యీ తోపకంల్లో తోచిం బద్ధులతో సమానంగా యుండదని తాత్పర్యము ॥

3 శం॥ పరిపూర్ణమైన తనకు । భ్రాంతి వున్నదనే భ్రాంతియున్నదూలేదు॥

నివృత్తి॥ భార్యా భ ర్తల వుపమానం వలె = నిర్ణయరహితమైన దానికి । తాను అనే అర్థం చెల్లును ॥

4 శం॥ పరిపూర్ణానకూ । తనకూ వేరులేకుండా యుక్తి తెలుస్తే సరి ॥

నివృత్తి॥ పరిపూర్ణమన్నా । తాను అన్నా వొక్కటే ॥

5 శం॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అభేద్యం ॥౨॥ నాకంటె యెందరు వున్నారో అందరూ అభేద్యమే ॥

నివృత్తి॥ యీ శరీరం వచ్చేటందుకు మూలం యేమీలేదు । కొనకుప్రవేశించేటందుక్కు స్థానం యేమీలేదు । యీ తోపకంల్లో తోచి । మెదలడంయేలాగో। ఆలాగే గనుక । దీన్ని భేదించడానకు శక్యంకాదు గనుక । అభేద్యం ॥౨॥ నాతోసర్వం పోచుంది గనుక । నేను కానిది సత్యం గనుక । అషువంటి సత్యాన్ని యింతాఅంతా అని చెప్పడానకుశక్యంకాదుగనుక। అదిఅభేద్యం ॥

6 శం॥ గుర్తెరిగే దాని ప్రభావాన్ని । గుర్తెరుగుటె గురుద్రోహం॥

నివృత్తి॥ యెరుకను గెలిచేది కఠినం । గురుకటాక్షపాత్రుడు అయినవాడు । యీ షత్తు అయినా । యీ యెరుక । సత్యమని నమ్మినా సరె ।

Dr K Dayanandaswamy eBooks



సర్వంలోపల దీని ప్రభావంతో గూడుకొన్న మహాత్ములలో । వక్కటీసత్యమని నమ్మినా । అదే గురుద్రోహం ॥

7 శం॥ సర్వానర్థ మూలంగనుక । అద్వైతం గనుక । నిర్గుణంగనుక । వొకటి లేని వొకటి నిజం ॥

నివృత్తి॥ యిదే సర్వానకూ మూలంగనుక । అద్వైతం గనుక । నిర్గుణం గనుక । గురుకటాక్షంచాత । యిది యేమీలేని । అదే నిజమని తాత్పర్యం ॥ "అద్వైతమంటె ॥ తనకు తానెస్వతస్సిద్ధమై చలించక । ఉన్నదానియందు యేఁలేదో । అదేఅద్వైతమని భావార్థం ॥"

8 శం॥ ఉన్నది యీ శరీరమందు లేకనే వున్నది ॥౨॥ అన్నదిలేకపాయె గనుక । కావటమే లేదు ॥

నివృత్తి॥ యీ గుర్తెరిగే అహంకారం । యీశరీరం లేకవున్నది । సత్యం యీశరీరమందు । యీగుర్తెరిగే అహంకారం । లేకనే వున్నది॥

౨॥ లేనిది యీగుర్తెరిగే అహంకారమైన శరీరమనే యెరుక । గనుక । యీయెరుకఉన్నదానియందు లేనేలేదు । అని తాత్పర్యం॥

9 శం॥ యిది చూస్తే కానుపించేది స్వభావం । చూచేశరీరం లేకుంటె చూడనిదే వున్నది॥

నివృత్తి॥ దర్పణవతు॥

10 శం॥ మాయసమస్తభాషా రూపిణీ, అయివున్నది । విచారించిన వారికి॥

౨॥ విచారించని వారికి లేదు॥

నివృత్తి॥ నిజ విచారంపొందిన వారికి । చప్పన్నభాషలచేత మాట్లాడే శబ్దమంతా వొక్కటే అనిన్నీ॥

౨॥ శబ్దంభేదమనిన్నీ తాత్పర్యం॥

11 శం॥ నడిచే శరీరమై వున్నాడు గనుక । విడిచిగాభరా అయివున్న గురువు పనికి రాడు॥

Dr K Dayanandaswamy eBooks



12 శం॥ చేశినా । విడిచినా॥ వూరికే వున్నా వొక్కటే ప్రకారం॥

నివృత్తి॥ చేసేది । విడిచేది । ఊరికే వుండేది వక్కటే గనుక । యిది సత్యమని బోధించే గురువు పనికిరాడు॥

13 శం॥ శాస్త్రం చెప్పిన వారికి । చెప్పినట్టూ నడవకుంటే కోపం॥

౨॥ నడవకుండినాసరె । నన్ను విడవకుండినాసరే॥

నివృత్తి॥ శాస్త్రవాసనలచేత వుండేవారికి నిజజ్ఞుడై । శాస్త్రాలలో చెప్పినట్టు । నడువకుండితే కోపం॥

౨॥ తనకు నిష్టయాలాగు అంటె । గురువాక్యం విడువక పోవడమే వారు చెప్పినట్టూ నడవక పోవడమని తాత్పర్యం॥

14 శం॥ చంచలమనే శరీరం చాత శరీరంయేమీ లేదు అని స్మారకంవస్తే। సార్వకాలం శరీరం యేమీలేనిదీ । తనకు తానే స్వతసిద్ధమై వున్నది॥

నివృత్తి॥ యినుముచేత యినుము యెలాగు తెగునో । అలాగే భ్రాంతి రూపమైన యీశరీరం యేమీలేదుఅని । స్మారకం యీశరీరానికే కలుగవలెనని తాత్పర్యం॥

15 శం॥ యీ శరీరమందు వెతికినా । శరీరంలేనిదే వున్నది॥

నివృత్తి॥ యీశరీరానకు హేతువేలేదని । విచారించడమే । యీశరీరమందు వెతకడమని తాత్పర్యం॥

16 శం॥ జ్ఞానం వున్నంతశేపూ ఖర్మాలు వుండనే వుంచవని॥

౨॥ అంబష్టుడు । సంతోషపడె । రజకుడు వొప్పుకొనె॥

నివృత్తి॥ వస్త్రంయెంత చలవచేసినాగాని । వాడు కోంగానే, తిరిగీ అంటుచుంది అనే దృఢం వాడికిన్నీ॥

Dr K Dayanandaswamy eBooks



౨॥ యెంతనున్నగా చేసినాగాని । మరునాడు మోటిక యెత్తుచుంది । అనే దృఢం పీడికిన్ని । యీలాగు వున్నదో । ఆలాగే । యెరుక సత్యమని నమ్మినంత శేపూ । భ్రాంతులనే ఖర్మాలు వుండనే వుంచ వని తాత్పర్యం॥

17 శం॥ చదువుకున్న విద్వాంసులకంటె । వూరికే వున్నరాళ్లనయం । గుంజలునయం । మొద్దులునయం । మోట్లునయం । కండ్లుకలిగిన వాడు । గృడ్డి వాడూ సమానమె । ఆయె॥

నివృత్తి॥ సమస్తంచదివి తెలిసిన వాడున్నూ । యేమీతెలియని వాడున్నూ । నిర్ణయరహితమైన సత్యము తెలియక । సకల నిర్ణయాలూ చేస్తారు గనుక । అది నిర్ణయంచాయలేదు గనుక । యీప్రకారం చదువు కొన్నకండ్లు గలిగిన వాడూ। అట్లాయేమీ చదువుకోని గుడ్డివాడూ। యీయిద్దరూ సమానమని తాత్పర్యం॥

18 శం॥ శ్రీకృష్ణభగవానులు । వైకుంఠం యిషువంటిది అని । చాతచూపి పోయినారు॥

నివృత్తి॥ సూచనచేత కనుక్కోవడమందు॥ హరి॥ కరివతుగా॥

19 శం॥ అద్వైత మనగా॥

నివృత్తి॥ తనకుతానే స్వతసిద్ధమై చలించక వున్నదానియందు । యేదిలేదో అదే అద్వైతమనిభావార్థం । అనగా । వున్నదానియందు । వంధ్యా పుత్రవతుగా । ఖపుష్పవతుగా । మరుమరీచిక వతుగా । దర్పణ వతుగా । శశివిషాణవతుగా । యేయెరుకలేదో । ఆయెరుక సత్య మనినమ్మడము । లోకులభావార్థమని తాత్పర్యము॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత

ప్రభావే । వేదాంత విచారణే । అథ

Dr K Dayanandaswamy eBooks



ఉత్తరభాగే। సంకల్ప నివృత్తి ప్రకరణంన్నామ।

చతుర్థో అధ్యాయం।

సంపూర్ణము

శ్రీ సద్గురు చరణారవిందార్పణ మస్తు॥

శ్రీ గురుభ్యోనమః

# భ్రాంతి రహిత ప్రకరణ ప్రారంభః

## పదహారవ స్వప్నం

యీకలలో మళ్లా గుర్రము మీద యెక్కి వక్క మనిషివచ్చె। గుర్రమూ మేమూ యెందఃలో వున్నామో। అదే పుట్టని చావనిది। అని చెప్పె। నేను యేమీలేదు। యీగుర్రంయేమీలేదు। గురు॥శాబాసు। సరె। సరే। యీలాగు వుండవద్దా। కల తప్ప విడిచి మరి ఒక అవస్తలేదు। యెంత సేపూ। యీ శరీరం మేలుకోకవుంచుందో। అంత సేపూకలే। కలతప్పితె యేమీలేదు యీ శరీరంయేమీలేదు। సుషుప్తిఅని। మరణం అని ప్రజలు కల్పించినారు.

Dr K Dayanandaswamy eBooks



వున్న వేరెండు । కండ్లు మూశినా యెరుకే । కండ్లు తెరచినాయెరుకే । యెరుకలేకుంటే యేమీలేదు । సార్వకాలం శరీరం లేకవున్న దానికి । యేమివున్నదని నిర్నయంచాయ । యేమిలేదని నిర్నయంచాయ । మరిహోటియేమీలేదు । యేమివున్నది । మూలంలేని యీ గుర్రెరిగె శరీరమే సకలనిర్నయాలుకు ప్రమాణం । పుట్టనిచావనిది । క్రియాశూన్యమైనది గనుక । పుట్టనిచావని దానికి యెరుకలేదు । కర్మాలుయెక్కడ వున్నవి । ఛీ । అందుకే ।యీ మూలంలేని యీ గుర్రెరిగే శరరం వున్నదన్నా పాపమె। లేదుఅనా పాపమె తాను పుట్టనిచావని అచలం గనుక । నిర్నయమనే పాతకం తగులకుండా మెదలవలె । నిర్నయం చేశినా । శరీరంలేని । వారు కారు । యెంతవారికి అంతవారినిదంటచాయవలెను । నేను శరీరంలేనివాణ్ణి అనిచేశినా పాపమె ॥ శిష్య॥ అట్లైతేయేలాగు" గురు॥పుట్టనిచావనిది యేలాగు వున్నదో। మొదలు కొనాలేనిది యేలాగువున్నదో। రాకడాపోకడా లేనిది యేలాగువున్నదో। శరీరం లేకనేయేలాగు వున్నదో। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ। సమస్తమైన వస్తువులయందు । చలించక తనకు తానే సంతశ్శిద్ధంగా । యేలాగు వున్నదో , సార్వకాలం యేలాగు వున్నదో । అలాగే యీవత్తు నిర్నయం । అంతాఅదే॥ శిష్య॥సిద్ధులు యాలాగువుంచారు॥ గురు॥ ఛీ।ఛీ। మూలంలేని యీ గుర్రెరిగే శరీరంతోటి శిద్ధియన్నటికికాదు । సాద్యంలేదు । గనుకనే । శిద్ధియెన్నటికిలేదు॥ శి॥వెనుకటివారు అందరూయాలాగుఅయినారు॥ గు॥ఛీ । ఛీ। యెవ్వరూకాలేదు॥శిష్య॥కాకుంటేయందుకు ప్రయత్నంచాస్తారు। గురు॥ అన్ని ప్రయత్నాలవలెనె యీప్రయత్నం। అన్ని యిశ్చలవలెనె యీ యిశ్చ। అన్నీ చేశినట్టెయిది చేస్తారు । మొదలుపెట్టిననాటి నుంచి చేస్తూనే యున్నారు । యిప్పటికిదరి లేదు । జ్ఞానం చాత సాద్యంకాదు । కోటియందుకు చెప్పవలె । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చాతగాదు । యీ శరీరానకు మూలంలేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమీలేదు। పరిపూర్ణంవేరే। శరీరం వేరే వున్నదని యెషువంటి। పశువు అయినా అనడు।పరిపూర్ణవస్తువ వొక్కటే వున్నది। మూలంలేని యీ గుర్రెరిగే శరీరం యేమీలేదు । రెప్పపాటంత శేషూ మరువక వుండవలె । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం। యేమీలేదు। అని నిర్నయంకాక । తన్నుకుంచాడు , మూలంలేని యీ గుర్రెరిగే శరీరం

Dr K Dayanandaswamy eBooks



యేమీలేదు । అని । రెప్పపాటంతశేష్టా । మరువకవుండవలె । వుండకపో యనా యెంత దొడ్డ ప్రజ్ఞావంతుణ్ణి। మోసపెడుచుంది । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే విక్షేపశక్తి । యీ విక్షేపశక్తే ఆవరణశక్తి । విక్షేపం లేకుంటే ఆవరణంపోయ । ఆవరణంపోతే విక్షేపం పోదు । విక్షేపశక్తి ఆ వరణానకు మూలం। విక్షేపంచే తనే అనేక ఆవరణాలు వస్తావి । అందుకే గురుసాంప్రదాయం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలేని సాంప్రదాయం కావలె , సకల భ్రమలకుమూలంలేని యీ గుర్తెరిగే శరీరమే । అందుకే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । యింతకంటే అధికంలేదు। ఇదే గురువాక్యం। పరిపూర్ణం పుట్టని చావనిది, మొదలుకొనాలేనిది ,రాకడా పోకడాలేనిది। సార్వకాలం క్రియాశూన్యమైనది। సకలదేశాలయందూ। సార్వ కాలాలయందూ। సమస్తమైన వస్తువులయందు । చలించక । తనకుతానే స్వత శిద్ధమై। వున్నదిగనుక। అందుల ప్రయత్నంలేదు। మూలంలేని యీగుర్తెరిగే శరీ రం యేమీలేదని, యెన్నికోట్లు చేస్తే అంతదృఢం । వున్నదానికి యిదివిరోధి గనుక । దీన్నికూకుడు వేళ్లతో తీసివెయ్యవలె । యిది అభ్యాసం అయిన కొద్దీ సుఖదుఃఖ రహితం అవుచుంది । యెప్పటి పరిపూర్ణం యెప్పటి వలెనే వుంచుది । పరిపూర్ణం యేతీరుగా వున్నదో ఆతీరుగా కుదురవలె । మూలం లేని యీగు ర్తెరిగే శరీరం యేమీ లేదు అని । సకలక్రియలూ చేశినా । అది క్రియాసూన్యంకాదు । విడిచినా క్రియాసూన్యం కాదు । కొన్నినడచి కొన్ని విడచినా క్రియాసూన్యంకాదు । యిది పరమగుహ్యం । యిదేమహాగుహ్యం। యెంత వారికీ శక్యంకానట్టే వుంచుంది। దీనికి। కలలోయేనుగవచ్చివుండిమే లుకొంటే।కొంతవుండికొంతపోచుందే। యేమీలేదాశి ॥యేమీలేదు।గు॥ఆలాగేగురు వాక్యంచాత॥ఆయె॥ శిష్య॥ యేమిఆయె॥గురు॥మూలంలేనియీగుర్తెరిగేశరీరం ఆయె।యేనుగవలెజాడలేకపోయ। పుట్టనిచావనిపరిపూర్ణమెవుండె। మధ్యవచ్చి। మధ్యపోయె । వున్నది వున్నట్టే వుండె। సార్వకాలం వక్కటితీరె । మూలం లేని యీగు ర్తెరిగే శరీరం । యేమీలేదు । యిది లేకుంటే ప్రసంగాలు నిలిచె యిది మహాగుహ్యం। పుట్టనిది యేతీరుగా వున్నదో। ఆతీరెవ్యవహారంలేనిది। యేలాగు వ్యవహారం చేస్తుంది । గురుకటాక్షం తప్ప విడచి । మరివొక భ్రాంతిలేని మార్గం లేదు । యెవరూ । మూలంలేని యీగు ర్తెరిగే శరీరాన్ని

Dr K Dayanandaswamy eBooks



విడిపించక బోధిస్తారు గనుక । భ్రాంతి తిరుగదు , పుట్టని చావని జాడ తెలియదు॥ అందుకే । స్త్రీ స్త్రీతో గూడ సంతోషపడ్డట్టే । పురుషుడు పురుషుడు సంతోషపడ్డట్టే । వృద్ధిలేదు । క్షయంలేదు । యెప్పుడు యెంతో । అంతే । సార్వకాలం యీమూలంలేని । యీగు రైరిగే శరీరమె । అయ్యి । భ్రాంతుడు అయ్యి వుంటాడు । గనుక । దర్వాజాతీసే గురువుకావలె । దరువాజాతియ్యక । మంత్రాలు । సాధనలు లక్ష్యాలు । మూలంలేని । యీగు రైరిగే శరీరానకు । చెప్పినదరువాజాకు । తాళంవేశినట్టు । తాళంచెయ్యి గురువు దగ్గరలేదు । ఆగురువు వెయ్యయెరుగు । గానితియ్యనేరడు । ఆ గురువుకు మరివొక గురువుతాళం వేశినాడు । యిది అని జాడచూపలేదు । యీలాగే ఒకరికివొకరు । వొకరికివొకరు తలుపుతీసి । పుట్టని చావనిది యిదియని జాడచూపి । తలుపు రెక్కలు విచ్చివేశి । యిదే రాజమార్గం అని। వకసారిసూచన అయితే । మళ్ళావాడు యెవరిని నమ్మడు । వాని తలుపుతీసి వేశిన । మార్గంవానికి దృఢమైతే । వానికి వక్రమైనా బాధలేదు। సార్వకాలం ఒక్కటీరె । అందుకే । శరీరంలేని గురుసాంప్రదాయం అరుదు। మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । పుట్టనిచావనిది తనకు తానే స్వతశిద్ధమై వున్నది । దానికి ప్రయత్నం లేదు । మూలంలేని యీగు రైరిగే శరీరము యేమీలేదు।అని పరిహరిస్తే సరి । వున్నది తనకుతానే స్వతశిద్ధమై వున్నది। దానికిజ్ఞానంలేదు। ఖర్మాలులేవు। యీశరీరమె। జ్ఞానఖర్మాస్వరూపం। యీశరీరంలేక మునుపే మొదలుకొనాలేక , రాకడాపోకడలేక। సకలదేశాల యందు । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు । సార్వకాలం చలించక । వక్కతీరుగా । తనకుతానె స్వతశిద్ధమై యన్నటికీ । శరీరంలేక వున్నది । అందులోనే మూలం లేని యీ గు రైరిగే శరీరం వున్నది । యిది అదికాదు । అది యిదికాదు । పర్వతానకు అవగింజకు । యెంత యెక్కువ తక్కువో । అంత యెక్కువ తక్కువ॥ శిష్యుసరెకాని।మూలంలేని యీగు రై రిగె శరీరానకు వున్నసామర్థ్యం పుట్టని చావని దానికిలేదు । చూడబోతెమొదలు । యేమీలేదు । కొనకు యేమీలేదు । వున్నంతశేపూ।ఆడది మొగవేషం వేశి । మగవాడనిపించుకొన్నట్టు చేస్తుంది । మగవాడు వచ్చిచూస్తే యెప్పటి ఆడదే । యిక్కడ గురుసాంప్రదాయందొడ్డది । ఆయనా । యీ మూలం

Dr K Dayanandaswamy eBooks



లేని । యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । కలలో యేనుగమేలు కొంటే యేలాగో అలాగే । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంవాదన్యాన్యమాయ । యెప్పటి పరిపూర్ణం వుండె । దానికి శరీరంరాను । లేదు । పోనూలేదు । సకలభ్రమలు । శరీరంతోటే వచ్చినవి । శరీరంతోటేపాయ । వున్నంతసేపూ వక్కటీ తప్పదు । సర్వం వుంచుంది । సర్వం శరీరంతోటే పోచుంది । సర్వం శరీరం లేనిదానికి వున్నది ।గనుక । లేకాపోచావి । వుండి । లేదు । లేకాపోలేదు । సార్వకాలం ఒక్కటీరే । కలలో యేనుగ యీశరీరం ఒక్కటే । యిదియేమీలేదు । అదీయేమీ లేదు । రెండూ లేకుంటే వున్నదే వున్నది। శరీరంలేనిదే వున్నది॥ గురు॥శాబాసు । శాబాసు।సరె।సరె। చాలు। చాలు। విస్తారంకూడదు।కొంచంగా। సూచన చెయ్యవలెను।అయితేనీవు యేమి? శిష। మూలంలేని యీగుర్తెరిగెశరీరమును నేను।విచారించిమీకు చెప్పడముకుయేమి తెలుసుకొనిచెప్పుదునుఅన్నా॥గురు॥యేమి॥శిష్య॥గురుస్వామికెతెలియవలెగా నిమళ్లాపలికేటందుకునాకుతోచదు॥ గురు॥సరేనీవుయేదిఅయివున్నావోఅదేనేను అన్నావు । సరే కాని నాకే । యెక్కడా తోచదు । నీవు సార్వకాలం వ్యవహారంచెస్తున్నావా। లేదా॥శిష్య॥యేమిఅదినాకు।లెస్సాతెలియదు॥గురు॥అయితె అనుమానంయెందుకు।మొదలుదొరుకదు।కొనాదొరుకదు॥శిష్య॥మీరుయేలాగు తెలుసుకొన్నారు॥ గురు॥నేనుతెలుసుకొన్నట్టూనాకుతోచదు॥ శి॥అయితెయేలాగువున్నది।మీరుయేలాగుఅయినారు॥ గురు॥నేనుయేలాగోనా।నేనుయేమీకాలేదు। శిష్య॥అయితేమీరు। యేమోఅన్నా నాకుతోచదు॥నాచేతకాదు॥ గురు॥అందుకు బహుసమర్థులు కావలె । చెప్పేది కాదు । చదువుకొనేది కాదు । రెండూ యీ మూలంలేని । యీగుర్తెరిగే శరీరంచేత కాని । పుట్టనిచావని పరిపూర్ణం । చెప్పదు । వినదు । యెరుగదు । అది శరీరంకాదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం అది కాదు। అదిశాశ్వతమైంది। యిదివున్నట్టూ వుంచుంది । అగ్నిహోత్రమువలెనె । చూస్తూ వుండంగానే యేమీలేదు । సకలదేశాలయందూ వున్నదానికి । సార్వకాలం ఒక్కటీరె । సార్వకాలాలయందు వున్నది గనుక వక్కటైనావికారంలేదు । సమస్తమైన వస్తువులయందు లేదు గనుక । సార్వకాలం ఒక్కటీరె । వస్తువులయందు వుండేది । వస్తువులతో కూడా యేమీలేదు । అన్యవసువు పుట్టనేలేదు మొదలు యేమీలేదు

Dr K Dayanandaswamy eBooks



గనుక । కొనకుయేమీలేదు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం । అన్యవస్తువువలెనే వున్నది । నిప్పువంటిది గనుక । వున్నంత సేపూ । కొనకుయేమీలేదు । గనుక । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం అన్యం కాదు । అది కాదు । యేమీలేదు । దీని సామర్థ్యం విస్తారంగనుక । అబ్బా అనిపించుకొంచుంది । ధీరులకు కలలో యేనుగ మేలుకొంటే । యేలాగో । ఆలాగే । సూచనచేసేటప్పుడు యేమీలేదు । అమతర్వాత అంతా పూర్ణమే । మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం తప్పువిడిచి । అంతాపూర్ణమె । యీ శరీరంచిదగ్ని గనుక । యెన్నటికి నమ్మరాదు । మహానమ్మించి । చూస్తూవుండంగానే యేమీలేకపోచుంది । యిది వున్నది అనుకొన్నా శక్యం గాదు । మూలంలేని యీ గు ర్తెరిగే శరీరంయేమీలేదు అని అనుకొన్నవాడే । సకలభ్రాంతి రహితుడు అవుచాడు। పరిపూర్ణంస్వతశిద్ధమై వున్నది । దానికి యత్నంచేయడమే । విఘ్నం। యత్నంచేసేదాన్ని తీసివెయ్యడమేప్రయత్నం శిష్య॥అదియేది॥గురు॥మహాగుహ్యం। మూలంలేని యీగు ర్తెరిగేశరీరం యేమీ లేదుయింతకంటేఅధికమైన గురువాక్యం లేదని।గురుపరంపరా ప్రాప్తి అయింది । దీన్ని నిల్పేవారు । నిల్పుకొనేవారికంటే । భ్రాంతికులులేరు । వారే వికారస్వరూపులు । ఛీ।ఛీ। ఆ వాక్యం మాకుయెన్నటికీ పట్టదు। మూలంలేని యీ గు ర్తెరిగేశరీరం యేమీలేదు । మూడుకాలాలయందు । మూడువేలు । కాలానకు వెయ్యిచొప్పున । ప్రతిదినం । జపంచాయవలె। చేస్తే కృతకృత్యుడు అవుచాడు । యిదిగాకమరిహోటి నమ్మెనా । తగిలినా । మునిగితేలడు । యింతకంటే అధికం । లేదు । మొదలుకొనాలేనిది । పుట్టని చావనిది । రాకడా పోకడలేంది । సార్వకాలం ఒక్కతీరుగావున్నది । సకల దేశాలయందు । ఒక్కతీరుగావున్నదే అచలంగనుక । శరీరంయెన్నటికీగాదు । కలలో అనేక శరీరాలు వస్తావి వాటికి మూలం యెన్నటికీలేదు । సకలదేశాలయందు వున్నది । యీ శరీరానకు మూలంకాదు। సమస్త వస్తువులయందూ వున్నదీ యీ శరీరానకు మూలంకాదు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరమే అనేకకోటి బ్రంహ్మాండాలువున్నవని । భ్రాంతి పెడుచుంది । నాకు మూలం లేదని యెవ్వరితోటి చెప్పదు । అందరూ తానైయున్నది యింతకంటే కొతు

Dr K Dayanandaswamy eBooks



కంలేదు । అందుకే చూచిన గురువెల్లాపనికిరాడు । యీశరీరానకు మూలం యేమీ లేదనిచెప్పే గురువు కావలె। వున్నప్పుడు వున్నట్టెవుంచుంది। చూస్తూ వుండంగానే యేమీలేదు। మొదలూకొనాలేనిది। పుట్టనిచావనిది। గనుక సార్వ కాలం ఒక్క తీరె। అందుకే సకలదేశాలయందు।సార్వకాలాలయందు।సమస్త మైనవస్తువులయందు। తనకుతానే చలించక। స్వతశిద్ధమైనది। యెరుక లేనిది కుక్క। కర్మాలులేవు । యెరుకనుంచే కర్మాలు పుడుచావిగనుక । శరీరమే యెరుక । యెరుకే శరీరం । వేరే అని వెర్రి విడువండి । యీ శరీరంరాక మునుపే పుట్టని చావనిది । మొదలుకొనాలేనిది । రాకడాపోకడాలేనిది । సకలదేశాలయందు । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు । జ్ఞాన కర్మాలు లేకనే । తనకు తానే స్వతశిద్ధమై చలించక । సార్వకాలం ఒక్కతీరుగానే వున్నది । గురువాక్యం చాత భ్రాంతిరహితం । అయితే సరి।మూలంలేని యీ గు రైరిగేశరీరం। యేమీలేదు॥శిష్యు॥ యిదిలేకుంటే ఆది స్వతశిద్ధమా॥గురు॥వున్నదోలేదోఅనిఅనుమానమా॥శిష్యు॥యేమీఅనుమానంలేదు॥వున్నదేఅది।లేనిదే యిది॥ గు॥అందుకే దరిద్రంతీసివేస్తైఐశ్వర్యం స్వత సిద్ధం వస్తుందో। రాదో అని యెవ్వరు దరిద్రం విడువరు। విడిస్తేవత్తామంటే విడువరు॥శి॥వారివలెఅనుమానంలేదు॥గు॥పుట్టనిచావనిదివుండజూచి।మూలం। లేనియీగు రైరిగే శరీరం యేమీలేదని।నిశ్చయంవుంటే చాలు।యేసాదనవద్దు। యేసాధనచేశినాదేహమనే నరకం। విడువదు। యెరుక అనేనిప్పుకాలుస్తూవుంచుంది।యెరుకకంటేవేరేనిప్పులేదు ।చిదగ్ని । దేహాల ।సార్వకాలం।చిత్తుఅనె చింతనిప్పువలె । కాలుస్తుంది । సమస్తమైన శరీరాలు । యెరుకతో కూడా వచ్చినవి । యెరుకతో కూడా యేమీలేదు । సార్వకాలం అచలమే వున్నది । శరీరంల్లో కొంతనిజద్ది కొంత అపద్దం అనేది అన్యాయం అందుకే । గురు వాక్యం మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదని వాక్యం వచ్చింది । చలనంలేకుంటే అచలమే సిద్ధం । చంచలంమూలంలేని యీగు రైరిగే శరీర మేకాని మరిహోటిలేదు । యీశరీరంరాక మునుపు ఒక్కటైనా వికారం లేదు । శరీరమే వికారస్వరూపం । చవులు ఒక తీరుగావున్నవి । కండ్లు ఒకతీరుగా వున్నవి । కాళ్ళువకతీరుగా వున్నవి । చేతులు వొకతీరుగా వున్నవి । ముక్కువొకతీరుగా వున్నది । నోటినిండా పొక్కలు । చుట్టూ

Dr K Dayanandaswamy eBooks



వెంగ్రుడుకలు । లోపలనాలిక । నోరుమాట్లాడుచూవున్నాది । యీవికారాలు శరీరానకు । ప్రత్యక్షంగా వున్నవి। శరీరంలో వికారంలేనిది । వొక్కటైనా లేదు । కడుపులో వికారాలకు లెక్కలేదు । తలలో వికారాలు అనేకము । కాళ్ళల్లో వున్నతిప్పలు చెప్పశక్యంకాదు । యెన్ని అయినా యీశరీరాన్ని మన్నించేటందుకు । ఆధరువులేమ । గురువు అనేశింహ్యాం । మూలంలేని యీగుత్తెరిగే శరీరాన్ని యేమీలేదు అని చెప్పి । అచలమయ్యేటట్టు । చేసి వుండంగానే స్వస్తత ఆయ । అందుకే॥

శ్లో॥ నగురోరధికం । నగురోరధికం ।

అని శాస్త్రం మొరబెట్టింది॥ శి॥మూలంలేని యీగుత్తెరిగే శరీరంయేమీ లేదు। యిది లేకుంటే యేదివున్నదో ఆదే అచలం। కావలెనని యిశ్చవద్దు । కాకపోతిని అని దుఃఖంవద్దు । అయితినని అబద్ధాలు ఆడవద్దు । సార్వకాలం గురువాక్యం మరువకుంటేచాలు॥ గు॥యెటువంటిది గురువాక్యం॥ శి॥మొదలు గురుస్వరూపమేలెన్నవుండచూడవలె॥ గు॥గురుస్వరూపంయెటువంటిది॥శి॥శరీరం లేనిది। పుట్టనిచావనిది। మొదలూకొనాలేనిది। రాకడాపోకడాలేనిది। సకల దేశాలయందూ।సార్వకాలాలయందూ। చలించకవున్నది।జ్ఞానకర్మాలులేకతన కుతానే స్వతసిద్ధమై చలించకవున్నది। గురుస్వరూపం । అటువంటిది । గురు స్వరూపంలోనె । మొదలూ యేమీ లేదు । కొనకూయేమీలేదు। మధ్య తనకు తానె శరీరం వచ్చి । యక్కడా తోచకవున్నది । వుండంగానె వకమనిషి వచ్చి। యిదె గురుస్వరూపమని। కండ్లుతెరచిచూడుమనె॥ గు॥చూచినతర్వాత, విస్తారమైన గురు స్వరూపం వున్నదిగదా అనె॥ శి॥యెక్కడ చూచినా అదె వున్నది॥ గు॥మూలంలేని యీగుత్తెరిగే శరీరంయేమీలేదు । యీగురువాక్యం సార్వకాలం మరువకవుంటె సరి । యీశరీరంచాత । యీవాక్యం తప్ప విడిచి ।మరివొకటి అభ్యాసంచాయకు॥ శి॥ చాలు॥ గు॥ సార్వకాలం వున్నదే వున్నది । లేనిదయేమీ లేక పోయింది॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే అధ ఉత్తరభాగే । భ్రాంతి రహిత

Dr K Dayanandaswamy eBooks



ప్రకరణన్నామ ప్రధమోధ్యాయం।

సంపూర్ణము ॥



# ఓం

# ద్వితీయోధ్యాయః

## అథ పదహారవ స్వప్నం

శి॥ అయ్యా నేను యేమీ అనె॥ గు॥ వున్నది యేతీరుగా వున్నదో ఆతీరుగా వుంచావు। శరీరం। గురువు యెప్పుడు శ్రవణం చేసినాడో అప్పుడే లేదు। యేది వున్నాడో అదె వున్నాది॥ శి॥ సార్వకాలం వొక్కతీరుగా వున్న దానికి। శరీరం రానూలేదు। పోనూలేదు। బాటతొలగి వుండె। బాట మళ్ళా రాజ మార్గం ఆయ! దరువాజాతీస్తె। సరి! దరువాజావేస్తె బాటదొరుకదు। దరువాజాతీసె గురువుకావలె। శిష్యులు మూర్ఖులు కాకపోవలె। యిద్దరూ మంచివారు అయితె బట్టబయలు అయిపాయ। యిక అతుకదు। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం రాజద్వారం। యీదరువాజా వేస్తేరాజ దర్శనం కాదు। యీ దరువాజాతీస్తె రాజ్యంనిండా రాజే। యీ దరువాజా వేశేవారేకాని। తీశేవారులేరు। దరువాజాలేకవున్నవారు। అనేకకోట్లలో వున్నారు। యీ దరువాజాదా లేది। మహాకఠినం। సులభం గురుకటాక్షం లేక శక్యంకాదు। అదిలేకుంటే। శాస్త్రాలు। యీ దరువాజాకు అనంతమైనతాళాలు వేశి। చేతులుదాచుకొని వున్నావి। అన్ని తాళం చేతులు। నిజ

Dr K Dayanandaswamy eBooks



గురువు దగ్గర వున్నావి । ఆయనవెయ్యాగలడు । తియ్యాగలడు । మతాల వారు యీదరువాజాకు పూజ చేస్తూవన్నారు । యెన్నటికైనా దాటేమాఅని నమస్కారాలుచేస్తూ వున్నారు । దరువాజాలోపటవున్నాడని కొందరికిఆశ । చక్కలోపటవున్నాడనికొందరికి ఆశ। గడపకిందవున్నాడని కొందరికిఆశ । తాళపు బుర్రలో వున్నాడని కొందరికి ఆశ। అనేవాడు స్వామి అని కొందరికి ఆశ । ముంతచాతపట్టుకొని పొయ్యేవాడు స్వామి అని అనుకోడు । ఛీ।ఛీ। అది మంచిది కాదు । దాహానికి పుచ్చుకొనె వాడు స్వామష । మూత్రంచేసే వాడు స్వామి కాడు । ఛీ ॥ అదిమంచిదికాదు । మందికి యిషువంటి వెర్రి వున్నది । నేను యేమీ యెరుగ । అందుకే గురువాక్యంతోటి సమానమైంది యేదీలేదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు। అని వినంగానే అచలం స్వతసిద్ధమై వున్నది॥ శి॥యింకాయేమైనా ప్రయత్నంచాయవలెనా॥ గురు॥యేమీలేదు। శరీరంయేమీ లేదు ।యేమిటి చాత ప్రయత్నం చేస్తావు ॥ శి॥స్వతసిద్ధమై వున్నదానికి ప్రయత్నం యెందుకుచాయ,అదినేనుఅవుఛానా । నేనుఅది అవుఛాదే । వున్న పరిపూర్ణంగాక నేను వేరే వున్నానేమో అను కొన్నా । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అనుకొన్నా । నేనుఅను కొన్నట్టుగాక । నాకంటె మునుపే తనకుతానే స్వతసిద్ధమైవున్నది । చలించక వున్నది । అనినేను యెరుగ । నేను అందులోనె వున్నా । అదినన్ను యెరుగదు । నాకంటే వేరే । మొదలూకొనాలేక । రాకడా పోకడాలేక । పుట్టుచావులులేక । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । గుర్తెరుగటం ఖర్మాలూ లేక । తనకుతానే స్వతసిద్ధమై చలించక । సర్వకాలం వొక్కతీరుగానె వున్నది । యీ శరీరం వున్నట్టె వుంచుంది । చూస్తూ వుండగానే యేమీలేదు । పుట్టని చావనిది । శాశ్వతంగా అలాగే వున్నది । శరీరం వున్నప్పుడు। శరీరం నవ్వితేనవ్వదు శరీరం యేడిస్తె యేడవదు । శరీరం తింటేతినదు । శరీరంతాగితే తాగదు। శరీరం నడిస్తే నడవదు । శరీరం మాట్లాడితే మాట్లాడదు । యీ శరీరం వున్నట్టే వున్నది । వొకవేళ యీ శరీరం లేకపోచుంది । అప్పుడో । అది యెప్పటివలెనె వుంచుంది । యీ బట్టబయలు । శరీరంవున్నా । చచ్చినా । వొక్కతీరుగానెవుంచుంది॥గురు॥వుంచుందే॥ శి॥ వుండదా।శరీరానకూదానికి।

Dr K Dayanandaswamy eBooks



యేమి సంబంధం । యిషువంటివికోటిశరీరాలు వచ్చివున్నా । యీ బట్టబయలుకు యేమీచింతలేదు । మూలంలేని యీ గుర్రెరిగేశరీరం దానిసంబంధమైనది కాదు । దాని[ ]పేక్ష్యం యీ షత్తు అయినాలేదు । అది శాశ్వితమైన పదార్థం । జ్ఞానఖర్మాలను యెరుగనేయెరుగదు । యీ శరీరానకు మూలం యేమీలేదు । కొనకు ప్రవేశించేటందుకుస్తానం యేమీలేదు । తావత్కాలం। వుండేటందుకు యేమీలేదు । ఆగంతుకంగా వచ్చేది । వుండేది । వెంటనే యేమీ లేకపొయ్యేది । తనకుతానె స్వతసిద్ధమై వున్నఅచలం । వొక్కతీరుగానె వున్నది । దీనిజోలిదానికి పట్టదు । దాని జోలిదీనికిపట్టదు। మూలంలేని యీగుర్రెరిగే శరీరం యేమీలేదు । దీనికి మూలంయేమీలేదు । కొనకు మేమీలేదు।మెరుపువలె మెరిసేది। వెంటనేయేమీలేదు। గురు॥అందుకే॥

శ్రు॥ ఖద్యోతవత్॥ ఖపుష్పవత్ । తస్మాత్ మిధ్యాజ్ఞానేన ॥ మిధ్యాభ్రాంతి లక్షణః॥

అని వున్నదిగనుక । మూలంలేని యీగుర్రెరిగే శరీరం నేను । అని వున్నవారికి సుఖదుఃఖం తప్పదు । శరీరంలేకనే తనకుతానె స్వతసిద్ధమై వుంచుంది । గనుక । వక్కటైనా భ్రాంతి వుండదు । మొదలూ కొనాలేని బట్టబయలువున్నదాలేదా। దీనికి। అనుమానమా॥శిష్యు॥స్వామీ యిదియెక్కడికి పోచుంది। శాశ్వతంగా యెప్పటికీ వుంచుంది॥గురు॥మూలంలేని యీగుర్రెరిగే శరీరం బట్టబయలులోనె వున్నాది।యిందుకుసంశయంలేదుగదా॥ శిష్యు॥యిందుకు సంశయం యెంతమాత్రమూలేదు । యిషువాక్యందయ చెయ్యండి॥ గురు॥సరెయీవాక్యం సార్వకాలంఅనుకుంటె సమస్తమైనభ్రమలూ పోవావి॥ శి॥అదియెషువంటిది॥గు।అదిపరమగుహ్యం।మహాగురువాక్యం।మహారహస్యం, తలకొట్టినావొకరితో అనరాదు । తానుమరువకూడదు । దీనికంటె ధారవాక్యంలేదు । విను। కలలో యెంతపెద్ద యేనుగఅయినా కాని శాశ్వతంగా వుండదుగదా । గట్టంతబంగారు చూచినా శాశ్వతంగా వుండదు గదా । కలలో భూమండలము చూచినాము । ఆ భూమండలం శాశ్వతంగా వుండదుగదా! కలలో మహాచదువుకొన్న మగవాణ్ణి చూచినాము । ఆమగవాడూ, ఆచదువూ శాశ్వతంగా వుండదుగదా । వచ్చిన వాటికి మూలంయేమీలేదు

Dr K Dayanandaswamy eBooks



గదా । వున్నంతశేపూ యెవ్వరి ఆశాముందరపడదు గదా । మేలుకోంగానె అవి అన్నిప్రవేశించే దానికిస్తానం యేమీలేదు గదా । ఆలాగే మూలంలేని యీగు ర్తెరిగే శరీరానకూమూలంయేమీలేదు । కొనకూయేమీలేదు। వున్నప్పుడు యీశరీరానకు దిక్కుయెవ్వడూలేడు । తనకు తానెపొట్టతిప్పలకు పాటు పడవలె । జరగవలె । యీశరీరానకు భారకుడె వుంటె । ధైర్యం వుండనే వుండు । దిక్కుమాలింది । యీశరీరం కలతో వచ్చినయేనుగను । యినుప గొలుసులతో కట్టివేసుకొంటె । వుండనట్టే । తండ్రికొడుకును నమ్ముఛాడు । తల్లిబిడ్డనునమ్ముచుంది । మొగడుభార్యనునమ్ముఛాడు । వొకర్ని వొకరు నమ్ముకొని వున్నమాత్రమె । కలలోవిమేలుకొంటే యేలాగుయేమీలేదో । ఆలాగే । యేదైనా వొకరోగంమించివస్తే । యీశరీరం యేమీలేదు । కలలో వచ్చిన శరీరం కొంత వుండి కొంత పోదుగదా । ఆలాగే యీశరీరంకొంత వుండికొంతపోదు । వచ్చేటప్పుడు యెంత వచ్చిందో । అంతాయేమీలేదు । స్వప్నంలో వచ్చిన శరీరం । పుణ్యంపాపం చేశిందాలేదా । అవిఅన్ని వ్రాసుకొన్నవారు యెవరు । ముందరవిమర్శించే వారుయెవరు । అదివేరే యిదివేరే కాదు। వొక్కటేవ్యాపారం। వునికీ వొక్కటీరె। కొనకు యెమీలేదు। యీలాగు అన్ని శరీరాలకూసమానమె। పుట్టినవి మళ్ళాపుట్టవు । కలకుమర్యాదాయెవరు చేసినారు । యెవ్వరూ లేరు । కలయెవ్వరిస్వాధీనంలేదు । అందుకే యీజగత్తుకు దిక్కులేదు । యెవ్వరికి యేలాగు అనుకూలమైతె ఆలాగె । యవ్వరెవరి సమ్మతమెమతం । యెమర్యాదానిలువదు । ఆధరువులేనిది గనుక । న్యాయంనమ్మరాదు । అన్యాయం నమ్మరాదు। ధర్మంనమ్మరాదు । అధర్మం నమ్మరాదు। కీర్తినమ్మరాదు। అపకీర్తినమ్మరాదు । యీశరీరానకు యేమివుండి। అని యెవ్వరూ విచారించరు । తనకుతానె పుట్టి । తనకుతానె యేమీలేదు । యీలాగు నిశ్చయంవుంటె । వున్నప్పుడు వ్యవహారానకు కర్తలేదు। వున్నంతశేపూ మూలంలేని యీ గు ర్తెరిగే శరీరమె కర్త । మూలంలేని యీ గు ర్తెరిగే శరీరమే చేస్తుంది । సకలమైన వ్యవహారాలకూ। మూలంలేని యీగు ర్తెరిగేశరీరమే కాని । మరిహోటి చెయ్యదు । చేయించదు। మొదలూ కొనాలేనిది । రాకడాపోకడాలేనిది। పుట్టనిచావనిది। యెన్నటికీ శరీరంలేనిది। సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైనవస్తువులయందూ।

Dr K Dayanandaswamy eBooks



చలించక । తనకుతానె స్వతస్సిద్ధమై । సార్వకాలం వొక్కతీరుగా వున్న దాన్ని। వుండజూచి। మూలంలేని యీగుర్తెరిగే శరీరముయేమీలేదని దృఢం వుంటె చాలు । యింతకంటె అధికం వున్నదని యెన్నడూ భ్రమపడవద్దు। యీ మార్గం సార్వకాలం। వొక్కతీరే । యిది జ్ఞానకర్మాల వంటి కలతవాక్యంకాదు । యింతకంటె అదికం లేదు । యిది నమ్మినవారికి । రాకడా । పోకడాలేదు । సార్వకాలం మొదలూ కొనాలేక । చలించక । యెరుగటం । మరచుట లేక । వొక్కతీరుగానె । వుండక । వుంటాడు ॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।

వేదాంత విచారణే అదడుత్తరభాగే ।

భ్రాంతిరహిత ప్రకరణన్నామ । ద్వితీయోధ్యాయం ।

సంపూర్ణము.

శ్రీ నిజగురవేనమః

# తృతీయోధ్యాయః

•: అథ షోడశిస్వప్నం :•

పుట్టనిచావనిది గాక । శక్యంకానిది వొకవింతవున్నది । ఆ వింతకు మొదలు యేమీలేదు । విచారిస్తె । యేమీలేదు । ఆ వింతనేను అనితగిలింది। ఆవింతను వొదిలించుకొన్నవాడు । భ్రాంతిలేనివాడు। ఆ వింత మూలంలేని

Dr K Dayanandaswamy eBooks

యీ గుర్రెరిగేశరీరమె కాని । మరివొకటి కాదు । సర్వం మూలంలేని యీ గుర్రెరిగే శరీరం తోటెవున్నది । మూలంలేని యీగుర్రెరిగే శరీరం తోటి సర్వంయేమీలేదు । వున్నదితనకుతానె స్వతస్సిద్ధమై వున్నది గనుక। ప్రయత్నం యీ షత్తూలేదు। గురువాక్యంకంటె యెక్కువలేదు । శరీరమనె దర్వాజా తీశివెయ్యని గురువు పనికిరాడు । యిది ఆత్మా । యిదిఅనాత్మా । అని । సఘం నిబద్ధి । సఘంఅబద్ధం। అని చెప్పిన ఆయనె దొంగ గురువు । జ్ఞానం దొడ్డది దేహాది పదార్థాలను యెరిగేవాడవు । నీవు అని చెప్పినాయనె అజ్ఞాని । నేను యెరుగుదును । నేను యెరుగ । అనె జ్ఞానికే। అజ్ఞానంవున్న దిగనుక । జ్ఞానం అజ్ఞానం వొక్కటె । వుంటే రెండూ వున్నవి । లేకుంటె రెండూలేవు । యిందుకు ॥

శ్లో॥ జ్ఞానమజ్ఞానినం దృష్ట్వా । ద్వయోస్త్యజతి నిశ్చయం॥
ద్వయోస్త్య జతి యజ్ఞానం । తజ్ఞానం పరిత్యజేత్ ॥

అని వున్నదిగనుక । జ్ఞానము అజ్ఞానము గలవానిని జూచి । జ్ఞానా జ్ఞానములయందలి । నిజమును విడుచుచున్నది। జ్ఞానాజ్ఞానములనె ద్వంద్వ పదములన్నియూ । నబద్ధములని। యేజ్ఞానము తెలుసుకొనుచున్నదో । అట్టి సుజ్ఞానమునున్నూ విడిచిపెట్టవలెను । యెడమచెయ్యిపని బడితే రెండూ కావలె । కొనకు రెండూయేమీలేదు । మూలంలేని యీగుర్రెరిగే శరీరంచం చలం । మూలంలేని యీగుర్రెరిగే శరీరంలేకుంటె । అప్పుడే అచలంస్వత సిద్ధం । అయివున్నది॥ అందుకే॥ భగవద్గీత॥ సాం॥ ద్వి॥

శ్లో॥ అచ్ఛేద్యోయ॥ మదాహ్యోయ॥ మక్లేద్యోశోష్యయేవచ॥ నిత్యస్సర్వ గతః స్థాణు॥ రచలోయం సనాతనః॥ అయమచలః॥ నిత్యః॥ సర్వ గతః॥ స్థాణుః॥ సనాతనః॥ అయమిత్యర్ధః॥ ఆత్మేతి॥ కేచిదిశ్చతి॥ తదసత్॥ జీవభూతక్షేత్రజ్ఞ॥ పరాప్రకృతి స్వరూపత్వాత్॥ ప్రకృతి ర్నామకిం॥ శరీరమిత్యర్ధః॥

అందుకే గురువాక్యం॥ మూలంలేని యీగుర్రెరిగే శరీరం యేమీలేదు అని రాద్ధాంతం॥ రాద్ధాంతమె సిద్ధాంతము॥ యీగుర్రెగిగే శరీరానకు బీజం।

Dr K Dayanandaswamy eBooks


వుండెనా । యీగు_ర్తెరిగే శరీరం ప్రమాణమె । యీగు_ర్తెరిగే శరీరమునకు బీజం లేకుంటే । అప్రమాణం వేరేకాదు । అందుకే॥

శ్లో॥ అబీజం వృక్షసంపన్నం । శాఖాపల్లవ వర్జితం ।
పుష్పంనాస్తి ఫలంనాస్తి । సంపూర్ణం వృక్షవర్జితం॥

అని వున్నది గనుక । యీగు_ర్తెరిగే శరీరం । యేమిపలికినా అప్రమాణమే । అయమచలః । అజః । నిత్యః । శాశ్వతః । పురాణః । అయమచలః । అచ్ఛేద్యః । అదాహ్యః । అక్లేదః । అశోష్యః । చలించె గు_ర్తెరిగే శరీరానకు చలించక । సార్వకాలం ఒక్క_తీరుగా । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । తనకుతానే స్వతశిద్ధమైవున్నదానికి । జ్ఞాన కర్మాలు లేవు । ఒక్క_టైనా వికారంలేదు । యీగు_ర్తెరిగే శరీరం అదికాదు । అది యీగు_ర్తెరిగే శరీరంకాదు । సార్వకాలం ఒక్క_తీరుగానే వున్నది । రెండూ వున్నవిగనుక హోదాని చేతహోదాన్ని సాధించెనా । శరీరంలేనిది ఒక్క_టే వున్నది । యీకానుపించే శరీరానకు మూలంయేమీ లేదు గనుక । వున్నట్టూ వున్నాయేమీలేదు । విచారించినా యేమీలేదు। యీగు_ర్తెరిగే శరీరం ఒక్క_ నిర్ణయమైతే । సమస్తనిర్ణయాలు ఆయ। మొదలు నిబద్ధిఅయితే కొనవెళ్లానిబద్ధే । మొదలు యేమీలేకుంటే । కొనవెళ్లాయేమీలేదు । యెప్పటి పరిపూర్ణమె వున్నది । అదిలేదు లేదుఅన్నా వున్నది । మూలంలేని యీగు_ర్తెరిగే శరీరం వున్నాదన్నా యేమీలేదు । యిఘుఅతుకదు । యీదగాకూతలు నుంచి యేమి లాభమున్నది । వున్నట్టూ విచారించిన వారు దొడ్డవారు । లేనిదివున్నదని వున్నది లేదని అని । అంటే। యెవ్వరికి బ్రాంతి తిరుగదు। తిరుగకక్లేశపడితే। ఆక్లేశం అబద్ధాలు ఆడిన వారికి । మరిహోరికికాదు । వూరికే వున్నది వున్నట్టూచెప్పి । లేనిదియేమీ లేదని చెప్పితే యేమిపాయ । ? అందుకే చదువుకొన్నపాపాత్ములకంటే । వూరుకే వున్నరాళ్ళునయం । గుంజలునయం । పశువులునయం । కన్నులున్నవాడు గుడ్డివాడు సమానమాయ । యిద్దరిది ఒక్క_టే గు_ర్తెరుగటం గనుక । వున్నది । వున్నట్టూ । లేనిది యేమీలేదు । అని చదువుకున్నవాడు యెరుగకపాయ । ఛీ। గురుసాంప్రదాయం లేని చదువు యెందుకు । యెంత

Dr K Dayanandaswamy eBooks



వారికి దేహాభిమానం । మహాబలువుగా వుంచుంది । అందుకే వున్నది వున్న ట్టూ పడదు మూలంలేని యీగు ర్తెరిగే శరీరంయేమీ లేదని సార్వకాలం అభ్యా సంచేసే వారికి। పుట్టనిచావని బట్టబయలు । అరిచేతిలో వుశిరికాయ వున్నట్టు వుంచుంది । మరిహోటియేసాధనచేశినా యేమీలేనిదేహం । వున్నట్టు వుంచుంది । శీఘ్రంగా భ్రాంతిరహితంకాదు । గురువు దగ్గరవున్నకొద్దీ ఘట్టి। శరీరంలేని గురువుకావలె । శరీరంలేక యేలాగు వున్నాడో । అని చూచి నేర్చుకోవలెగాని। అడిగిచెప్పితె సాధ్యంకాదు । "అటువంటి వారి సహవాసం। వారి సమాగం చాయవలె । యిది యేరహస్యం । చూస్తేశరీరం వున్నట్టే వుంచుంది । అన్యదృష్టికి స్వదృష్టిచేత । యేమిలేని వారు । వారు శరీరం లేకనే సకల ప్రయోజనాలు । చేస్తారు । గురువాక్యంయందు నిష్ట నిల్పిచేస్తా రు । గనుక వారే క్రియాశూన్యులు। వార్కి చేసేటందుకు శరీరంలేదు । విడి చేటందుకు శరీరంలేదు । యేమీలేదనేటందుకు శరీరం యేమీలేదు । సార్వ కాలం శరీరంలేకనే వుంచారుగనుక । వారే పరిపూర్ణులు"। వారే బంధమోక్ష రహితులు । వారే జ్ఞాన కర్మరహితులు । వారే జన్మభ్రాంతిలేనివారు, వారే పుట్టనిచావని వారు। వారే రాకడాపోకడాలేనివారు। వారే సకలదేశాలయందు చలించకవున్నవారు। వారే సార్వకాలాలయందు । ఒక్కతీరుగా వున్నవారు వారే సమస్తమైన వస్తువులయందు । ఆధారం వున్నవారు । వారే సకలవస్తు వులను సృజించనివారు । వారేకర్తలు । కారయితలుగాక । వున్నవారు । వారికి బదులు యెవ్వరూలేరు । వారేవారు । అందరూ పరిపూర్ణులేకాని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని నమ్మి వున్నారుగనక । వారి కంటే నీచులులేరు । వారికంటే పాపాత్ములులేరు । సకలకులాలవారు వారే। వక్కటే అన్నీగనక । పశువులకు మనుష్యులకు సంభాషణమాత్రమే యె క్కువ, తక్కువ । పశువులు పవిత్రం। మనుష్యులు చేడిపోతే। పంచగవ్యం పుచ్చుకుంటే పవిత్రులవుచారని వున్నాది । లోకాచారం । పశువులుయేలాగు నడిచినా । పాపంలేదు పశువులు చదువుకోలేదు గనక । చదువుకుంటే గాని యిది విహిత । అది అవిహితం అని తెలియదు । తెలిశినదువకున్నాసరె । యింతే మనుష్యులకు । పశువులకు । యెక్కువతక్కువ। నడతసమానమె । మూలంయెవ్వరికీ యేమీలేదు । అవాంతరదొరతనం । యీ గుర్తెరిగే శరీర

Dr K Dayanandaswamy eBooks



పుది । యీ శరీరానకు । మూలంయేమీలేదు । కొనకూయేమీలేదు । వున్నంత సేపూ సకలతిప్పలు బడి । కొనకుయేమీలేదు । నానామార్గాలనడచి । నానా భ్రాంతులుబడి । కొనకు యేమీలేదు । చచ్చిమళ్ళా పుట్టడు। ఆలాగుమర్యాదా వుంటే ఆదసత్తాగలది । ఆయ । వున్నట్టే వుండి। యేమీలేదు । పుట్టనిచావని అచలంహోటి । పుట్టిచచ్చేది హోటి । అని రెండు యెన్నడూలేవు । సార్వ కాలం ఒక్కటేగాని । యిదివున్నట్టూ భ్రాంతికద్దు । విచారించనివారికి । అత్యంతగురుసాంప్రదాయరహితులకు।వున్నట్టు వడకుండా। దొంగత్రోవలు। మూలంలేని యీ గుర్రెరిగే శరీరమే చేశిపెట్టంది । వాటినన్నిటినీ తీశివేశి । దరువాజాతగులబెట్టి । రాజబాటచేసే గురువు దొరెకెనా। అప్పుడే ఒక్కటై నా భ్రాంతి వుండక । కృత కృత్యుడు అవుచాడు । యే సిద్ధాంతం నమ్మినా బురదలోగుంజ వున్నట్టు । వుంచాడు । దేహమనే దరువాజా దగ్గర । కావలివాడు । అయ్యీవుంచాడు । ఆవలికిపోలేదు । తాళం వున్నాది గనక ।యీవలికి రాలేదు । గనుక కడుపులో యెముడుకవలె । గుర్రెరుగుభావుంచాడు। గురుస్వామిని వెతుక్కోలేడు । అందరు గురువులె అనుకొన్నాడు ॥

1. జ్ఞానం బోధించినవాడు గురువుకాడు ॥
2. భక్తి బోధించినవాడు గురువుకాడు ॥
3. వైరాగ్యం బోధించినవాడు గురువుకాడు ॥
4. దేవతా భ్రాంతి బోధించినవాడు గురువుకాడు ॥
5. మననం చెయ్యమని చెప్పినవాడు గురువుకాడు ॥
6. ధ్యానం చెయ్యమని చెప్పినవాడు గురువుకాడు ॥

యెన్ని అనివ్రాతు । జన్మభ్రాంతిలేకుండా । చేశినవాడు గురువు । వున్నది వున్నట్టు తెలిపినవాడు గురువు । లేనిది వున్నది । వున్నదిలేదని చెప్పినవాడు పైదార్లుగాని । తమరు దాటలేరు మరివొకరిని దాటించలేరు । లోకులను బెడుస్తూ వుంచారు । ఘట్టివాడు యెవరిని నమ్మడు। చూచి చూచి। సహవాసం చెయ్యవలె । రాజమార్గం అయింది పిల్లబాట అయింది । చూచి విచారించెనా । అషు తర్వాత యేదీ రుచివుండదు । మొట్ట మొదలు। పుట్టని

Dr K Dayanandaswamy eBooks



చావని । దానిజాడ । కనుక్కోవలె । కనుక్కొని। యీదేహపు వర్తమానం అడగవలె । యీ రెండేగాని । మూడో ముచ్చట అడుగవద్దు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరం చంచలం । యీ శరీరందేనియందు వున్నదో । అదే అచలం । మూలం లేని యీ గుర్రెరిగే శరీరం అచలాన్ని స్పురించక, వున్నది । ఆ అచలం । లేని యీ గుర్రెరిగే శరీరాన్ని తగలకవున్నది।దాని పేక్ష్యం దీనికిలేదు। దీని పేక్ష్యం దానికి లేదు । దానికిందిది యిదికాదు। దీని కిందిది అదికాదు। అదిశాశ్వతంగా వుండేది। యిదియేమీలేదు। వెనకాయేమీలేదు। ముందరా యేమీలేదు । వున్నట్టూ వుండేది వెంటనే యేమీలేదు । వి త్తనం లేని చెట్టు । యింతనమ్మదగంది । యేమీలేదు । మూలంలేని యీ గుర్రెరిగే శరీరమే । అనేక అవతారాలు యెత్తినదష । పుట్టనిచావని అచలం యెన్న టికీ । పుట్టదూ చావదూ॥ గు॥యీబట్టబయలు । వున్నదాలేదా॥ శి॥వున్నది॥ గు॥యీ బట్టబయలు పుట్టుటాలేదు। చచ్చుటాలేదు। యీబట్టబయలుకు మొద లుకొనావున్నదాలేదా॥ శి॥యీ బట్టబయలుకుమొదలుకొనాలేదు॥ గు॥యీ బట్ట బయలుకు రాకడాపోకడావున్నదాలేదా॥ శి॥రాకడాపోకడాలేదు॥ గు॥శరీరం వున్నదాలేదా॥ శి॥శరీరంయెన్నటికీలేదు॥ గు॥చెయ్యటం చేయించటంవున్నదా లేదా॥శి॥లేదు॥ గు॥వొకక్కటైనావికారంవున్నదాలేదా॥ శి॥వొకక్కటైనావికారం లేదు॥ గు॥సార్వకాలం ఒకక్కతీరుగా వున్నదా। లేకమరిఒకతీరుగా వున్నదా॥ శి॥సార్వకాలం యేలాగువున్నదో అలాగేవున్నది॥ గు॥యీ బట్టబయలుసకల దేశాలయందు సమంగావున్నదిగదా॥ శి॥సమానంగావున్నది॥ గు॥యీశరీరం వలెకాదుగదా॥ శి॥యీశరీరం వలెకాదు ॥ గు॥యీశరీరాన్ని క్షణమైనానమ్మ రాదు । నమ్మినవార్ని చెరిచేది । మూలంలేని యీ గుర్రెరిగే శరీరంవంటిద గాదియేదీలేదు । యీ బట్టబయలు । సమస్తదిక్కులూ వున్నది। శరీరాలులో పటాలేదు । బైటాలేదు । అబైలు చొర్రా చొర్రదు । వెళ్ళా వెళ్ళదు । అందుకే ॥

శ్రు॥ సర్వదా అంతరేనాస్తిః బాహ్యేనాస్తిః । శ్లో॥అంతః శూన్యో బహిశూన్యో । శూన్యకుంభయివాంబరే । అంతఃపూర్ణో బహి పూర్ణో పూర్ణకుంభయివాంబసి ॥

Dr K Dayanandaswamy eBooks

అందుకే । అచలం । తనకుతానే స్వతశ్శిద్ధమైవున్నది । యెన్నటికి ఒక్కతీరే । ఆకలీలేదు । దప్పీలేదు । యెన్నటికీ । బోంచెయ్యదు। మాట్లాడదు। తలాలేదు । కాళ్ళూ లేవు । అందుకే । గురు వాక్యం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదని శిద్ధాంతం । శిద్ధాంతమేరాద్ధాంతం ॥

మొదలూ యేమీలేదు । కొనాయేమీలేదు । యీ శరీరన్ని యేలాగునమ్మ । వకవేళ నమ్మితిమి । కలలో యేనుగను యినుపగొలుసులతో కట్టివేసుకొని । దానాపెట్టుకుంచూ । చెరుకుమోపులుకొని వేసుకొంచూ । ధర రావలెనని । కావలిపండితే ధరవచ్చి రూపాయలసంచులు । అడిగినట్టూ । యిస్తామని వెంచేసే సమయానకూ । మేలుకొంటే యేలాగో , ఆలాగే । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యింతేకాని । మనము అనుకున్నట్టూ పడేదికాదు । మొదలు ఆధరవులేదు । కొనకూ ఆ ధరవులేదు । వున్నబట్టబయలుకు యీ శరీరం జోలే పట్టదు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం। అనేక అబద్ధాలు ఆడింది । నమ్మకపొయ్యేరు అని । అనేక శాస్త్రాలు చేశి । యింటింటపెట్టింది । మూలంలేని యీగుర్తెరిగే శరీరం । అనేక భాషలు నేర్చుకొని । సమస్తమైన భాషలచేత గ్రంధాలు రచించి పాంచాలపు వారు కౌతుకం నగలు చేశినట్టు చేశింది । విచారిస్తే । కంచువెండి లేందె । యెనిమిదోవన్నె । యేడోవన్నె బంగారం మాత్రం । యక్కడాలేదు। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు గనక । యిటువంటి శరీరం చాత।పుట్టని చావని బట్టబయలు సాధ్యమవుతుందని యేలాగు నమ్మ। గురుకటాక్షంతప్ప విడిచి। "యీ శరీరంచాత సాధించుతాననే మూర్ఖం విడచి । గురు కటాక్షం శీఘ్రంగా సంపాదించుకొని । భ్రాంతిలేని బట్టబయలు అయ్యి । కాలంగడపినవాడు ధన్యుడు । యీ బట్టబయలు వున్నదోలేదో అని అనుమానం లేక , వుండజూచి । మూలం లేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదని । క్షణమైనా మరువక । కాలం గడపినవాడు । భ్రాంతిలేని వాడని రాద్ధాంతం।రాద్ధాంతమే శిద్ధాంతం । సకలశాస్త్రాలు వడియబోస్తే యీ అభిప్రాయం బయటపడ్డాది । యీ అభిప్రాయంచాతనే అనేకమంది । భ్రాంతి లేనివారు అయినారు। సార్వ

Dr K Dayanandaswamy eBooks



కాలం గురువాక్యం మరువకుంటే విచారానకు ఫలమని గురుపరంపరా ప్రాప్తి అయిందిః"

గద్యః ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే। అధఉత్తరభాగే।
భ్రాంతిరహిత ప్రకరణన్నామ తృతీయోధ్యాయం
సంపూర్ణము

౦౬౦

# చతుర్థోధ్యాయః

•-•అధ షోడశ స్వప్నం•-•

గుః యీ మార్గంగాక। మరిహోటినమ్మెనా। భ్రాంతి అధికమయ్యె। సుఖదుఃఖ సముద్రంలోబడి। మణిగితేలదు। శరీరంలేని గురు సాంప్రదాయం చూచేది। శరీరానకు మూలంయేమి అని అడిగి। యీ రెండూ వుండజూచు కొని। పుట్టని చావనిది। యెక్కడ వున్నదని అడిగి। నాకు సార్వకాలం ఒక్క తీరుగా। యాలాగు అయ్యానని। అడిగి।। క్రియాశూన్యం। యాలాగు। జన్మభ్రాంతి యాలాగు బాసిపొయ్యె। సార్వకాలం శరీరంలేక। యాలాగు వుండ। అని అడగవలె। అడిగితిని। దాందాదేమి। యేమీలేని బట్టబయలులో। యేమీలేక వుంటే విచారానకు ఫలం। యీగు త్తెరిగే శరీరం

Dr K Dayanandaswamy eBooks



లో । కొంచం ఆశవద్దా వికారం తప్పదు । యేమీలేని దానిలో గురువాక్యం చాత । యేమీలేకుంటే పరిపూర్ణమే । చలించక వున్నది । పట్టావద్దు విడువా వొద్దు। "యేమీలేదని యాలాగంటే ఆలాగునడువావద్దు।" సార్వకాలం క్రియా శూన్యమె చేసే॥ శి॥శరీరంయేమీ లేకుంటే చేసేదియేమి।గు॥చేసేది వున్నదని। గురువాక్యంవినక ముందు భ్రాంతివుండె। యిప్పుడు గురువాక్యం । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు అని । పరిపూర్ణమైన । అచలమే వుండే । మళ్లా అడిగేటందుకు ఆశలేదు । యీశరీరం తీసివేశిన తరువాత యేమిటి చాత ఆడుగ । యేమీలేని శరీరాన్ని తెచ్చుకున్న దాకా యేమి ఆడేదాకా యేమీ। "మంచిగురువు । ఆయనా మాటే ఆడడు ।శిష్యుడు మూర్ఖుడుఆయనామంత్రం చెప్పితంత్రంలో కలిపితే పాయ । లేకుంటే రుద్రాక్షలు ధరింపజేశినా సరే । దొంగ శిష్యుడు ఆయనా । చక్రాంకితంవేశేది । మరీ ఘట్టివాడు ఆయనా । అగ్ని హోత్రాలు చేసుకొమ్మని చెప్పేది । దేవతార్చన చేసుకొమ్మని చేప్పేది । కాశీనుంచి జగన్నాధం । జగన్నాధం నుంచి రామేశ్వరం । శీఘ్రంగా కావిడిమోసుకొమ్మని । రమ్మనేది । వున్నది వున్నట్టూ మొద్దులకూ । తెలుపకూడదు । యేదాణాతినే వారికి । ఆదాణా పెట్టవలె ।" సర్వసాధారణంకూడదు । బట్టబయలు పుట్టని చావనిది అని। అందరికీ యాదార్ధమే । యెవ్వరూ యెరుగరు । అందరూ యీ బట్టబయలులోనే వుండి। యీబట్టబయలు యింతదొడ్డదని యెరుగరు । యీ బట్టబయలు అచలమని యెరుగరు । యీబట్టబయలులోనే అందరూవున్నారు । యీ బట్టబయలు పుట్టని చావనిదని యెరుగరు । యేమీలేని మూలంలేని యీగుర్తెరిగే శరీరం। నేను । అని । జ్ఞానమనే అజ్ఞానంచాత । భక్తి అనే అభక్తిచాత । వైరాగ్యమనే రాగంచాత , యీశరీరాన్ని ఘట్టిగా కట్టివేసుకున్నారు । పుస్తుకాలనే గుంజలకు । యింతే కాని యీశరీరానకు । మూలంయేమీలేదని యెరుగరు । మధ్యవున్నట్టే వుంచుంది । వెంటనే యేమీలేదు । అని యెరుగరు । యేమీ లేదని అందరికీ యేరుకే । వున్నాది। వున్నాగాని నిద్ర అని అపద్దాలు ఆడు చారు । యేమీలేదు గనుకనే । నిద్రకొంచం వున్నా కల అని అనిపించు కొంచుంది । గాఢా నిద్ర అంటే యేమీ లేదు అనుట మూలంలేని యీగుర్తె

Dr K Dayanandaswamy eBooks



రిగే శరీరం। యేమీలేదు అనుట । అభిప్రాయం । ఆలాగే సార్వకాలం । మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీ లేదు । యిందుకు॥

శ్లో॥ శుద్ధేసుషుప్తి దృష్టాంతం । తస్మిన్నాహం కదాచన ।
తద్వత్యదాపియస్మాస్తి । ప్రపంచం నాస్తినర్వదా॥

అని వున్నదిగనుక । మూలంలేని యీగు ర్రెరిగే శరీరం । యేమీ లేదని నిశ్చయం గలవారు పరిపూర్ణమనే అచలమే వారు । చలించే శరీరం యేమీలేదు గనుక । యీపుట్టని చావని బట్టబయలు వలన । యీ శరీరం పుట్టలేదుగదా! । మరిహోటి మూలం వుండె దాన్ని బైటబెడితే తునకలుబడి చిన్నవాంద్రే తీసివేస్తారు । ఆచార్య స్వాములవారు । మూలంలేని యీగు ర్రెరిగే శరీరమే । శరీరాలకు మూలం అని । యీగు ర్రెరిగే దానికి వికారాలు లేవని । యీగు ర్రెరిగే దానికి కర్మాలు లేవని । యీగు ర్రెరిగే దానికి గుణాలు లేవని । గు ర్రెరిగేది ఒక్కటే అని । గు ర్రెరిగేది బోంచెయ్యదు అని । శరీరం వేరేఅని । గు ర్రెరిగేది వేరేఅని । అందరి చాత భంగపడ్డాడు । గు ర్రెరిగే అన్నంతించుంది అన్నారు । అందరూ గు ర్రెరిగే శరీరం అని అన్నారు । అందరూ యీ మూలంలేని । యీ గు ర్రెరిగే శరీరం ।అని అన్నారు । యీ గు ర్రెరిగే శరీరం తనకు తానే వచ్చి । తనకు తానే యేమీ లేదు । యీపుట్టనిచావని బట్టబయలులో యీగు ర్రెరిగే శరీరం వున్నట్టూ వుండేది । యేమీ లేక పొయ్యేది । స్వభావం । దీనిని నిల్పేవారు । లేరు । యేమీలేని బట్టబయలులో యేమీలేని విత్తనంలేనట్టు । వున్నది । గురుసాంప్రదాయం వలన విచారిస్తే మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీలేదు । పుట్టని చావని బట్టబయలే వున్నది । సార్వకాలం ఒక్కటీరే । గురు మూలంగా యేమీలేని । గు ర్రెరిగే శరీరం యేమీలేదు । అని అనంగానే । అచలం స్వతశ్సిద్ధం । సిద్ధమై వున్నదానికి । మూలంలేని యీగు ర్రెరిగే శరీరం । యేమీలేదు । మూలంలేని యీ గు ర్రెరిగే శరీరం యేమీలేదు అని । చెప్పంగానే పుట్టని చావనిది । మొదలూ కొనాలేనిది । రాకడా పోకడాలేనిది సకలదేశాలయందూ । సార్వకాలాలయందు । సమస్తమైన వస్తువులయందు।

Dr K Dayanandaswamy eBooks



తనకు తానే స్వతశ్శిద్ధమై చలించక । సార్వకాలం శరీరంలేక । పక్కా తీరుగా వున్నది । యిందుకు॥

శ్లో॥ గురూణావర్ణత్యాగః । అనావర్ణముత్తమం ।
పరిపూర్ణం పూర్ణమేవా । పూర్ణాచల సముద్రవత్॥

అని వున్నదిగనక । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నుంచి । సర్వమూతోచింది । శరీరంతోటి అన్నిపోయినవి । వున్నదానికి తోచ లేదు । పోనూలేదూ । యేలాగు వున్నది । అలాగే వున్నది । గురు సాంప్రదాయం దొడ్డది అయనా । భ్రాంతిరహితం అవుంచుది । గురు సాంప్రదాయంలేక । తన కల్పన ఆయనా । మూలంలేని యీ గుర్తె రిగే శరీరం చాత । సాధ్యంకాదు । సాధనసాధ్య పరామర్శ రహితమైంది గనక । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం । సకల కర్మాలకూ మూలం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే మహాలింగం। యీమహాలింగమే నక్కా నారాయణ । అందరూయీ మూలంలేని । యీ గుర్తెరిగే శరీరమే మోసుక వున్నారు। యిన్నటికీవేసటలేదు । శీఘ్రంగా శరీరంలేని గురుసాంప్రదాయం కనుక్కోని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేలాగు వచ్చినదని అడిగి । యదార్థంగా చెప్పెనా నమ్మి । శీఘ్రంగా కనుక్కోవలె। కనుక్కోక శరీరం నిల్పుకోని । సాధనలు చేసెనా । కోటి శరీరాల చేతనైనా । పరిపూర్ణం సాధ్యంకాదు ; తనకు తానేస్వతశిద్ధమై వున్నదిగనుక। రెండోది వున్నాదని రెండో దానికే భ్రాంతి । అందుకే బట్టబయలు వున్నదాలేదా । అని అడిగేది । ఘట్టిగా వున్నది । అనెనా । యీ శరీరానకు మూలంయేమీలేదు । వున్నది అనిఅందరూ గడ్డి తిన్నారు । తిని తించూ వున్నారు । శంకరాచార్యులు దేహాదిపదార్థాలను । గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమనే । పరాప్రకృతిని ఆత్మ అని । అబద్ధమాడి । యీ ఆత్మేపరబ్రంహ్మస్వరూపం అన్నాడు ॥

శృ॥ అయమాత్మా బ్రంహ్మ అనే అబద్ధాల శృతిముందరబెట్టినాడు। ఆ అపద్ధాన్నిలెస్స విచారిద్దాము । గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపమే । పరబ్రంహ్మము అయితే । క్షేత్రమెందుకు। పరబ్రంహ్మ స్వరూపము కాదు।బ్రంహ్మ

Dr K Dayanandaswamy eBooks



జగత్కారణం గనుక । క్షేత్రజ్ఞస్వరూపమైన ఆత్మకూ । బ్రంహ్మకూ వేరు గానట్టె । బ్రంహ్మ కార్యమైన క్షేత్రానకు వేరులేదు। సర్వం బ్రంహ్మస్వరూపమే । కార్యకారణాలకు బేదం యెన్నటికీ లేదు । బ్రంహ్మ సత్యం। జగత్తు లేదు అనుటయెందుకు ।

1. సర్వం గుర్తెరిగే బ్రంహ్మ స్వరూపమే । గుర్తెరిగే చైతన్యమనె । జ్ఞాన స్వరూపం నిబద్ధి॥ ఖర్మాలు అపద్ధం । అని యెందుకు మొరగవలె ।
2. గుర్తెరిగే చైతన్యం నిర్గుణం।శరీరాలుసగుణం అనియెందుకుకుయ్యవలె।
3. దేహాది పదార్థాలను । గుర్తెరిగే బ్రంహ్మస్వరూపం శాశ్వతమైంది । దేహాలు అసత్తు యేమీలేదు అని యెందుకు అనవలె ।
4. ప్రకృతికంటే పరమని యెందుకు అనవలె ॥
5. సుక్తి యందు రజితం తోచినట్టు తోచినదని యెందుకు అనవలె ।
6. వొకటి వున్నది వొకటిలేదు అని యెందుకు అనవలె ।
7. క్షరోపాది అని యెందుకు అనవలె ।
8. అక్షరోపాది అని యెందుకు అనవలె ।
9. జగత్తుకు కారణం వున్నంత శేపూ । కార్యాలు యెందుకు లేకపోవాలి ,

సరే యీలాగు వుండనీ । గుర్తెరిగే శరీరమనే పరబ్రంహ్మమే । శరీరమైన అయిందే । శరీరాన్ని పుట్టించిదే । పరబ్రంహ్మసాన్నిధ్యంవలన । ప్రకృతి కల్పించిందే । గుర్తెరిగే పరబ్రంహ్మముకు వికారాలులేవు అన్నారు । వికారాలు యెవ్వరికి । అకర్త అన్నావు । అభోక్త అన్నావు । రెండోది యేది అబద్దమే । రజ్జువునందు సర్పభ్రాంతి తోచినట్టు తోచింది । యేమివున్నదని భ్రాంతి । కలకు మూలం వున్నదనే వారు కలలో వారే । కలలో అన్న మాటలకూ । శంకరాచార్యుల పాండిత్యానకు । పాటిలేదు। కలవచ్చిన పురుషుని నమ్మవలెగాని మదిహోటి నమ్మేటందుకు । ఆశలేదు । అందుకే శంకరాచార్యులది । హోఅవతారంగాని । పుట్టని చావని పరిపూర్ణులని । అనుకోరాదు।రామా అవతారంవలెనె।కృష్ణావతారంవలెనె। పుట్టనిచావని పరిపూర్ణులు అయితే జగత్తుకు మూలం వున్నదని । యీలాగు యెవ్వరైనా మధ్యవచ్చి

Dr K Dayanandaswamy eBooks



మధ్యనే యేమీలేకపొయ్యె। అప్రమాణికుడు ఆడే వాక్యాలవలె వున్నవిగాని। వున్నది వున్నట్టూపడే యుక్తిగాదు। యిటువంటి అప్రమాణం వలన, యేమిలాభమోగాని। బహుశ్రమపడ్డాడు। దీన్నుంచి ప్రజలకు। సుఖంలేక పాయె। తనకూ మహాపాపం ఘటించె। జగత్తుకు కారణం వున్నదని। పెద్ద అపద్దం ఆడి। అందరినీ అడవిలో కలపి సంకరులు చేశిరి శంకరులు। వక్కటె వక్కటె అని। గుర్తెరిగే చైతన్యం నిబద్ధి అని। అందరూ వక్కటే అని। దేహాలు యేమీ లేవుఅని। సంకర్లుచేశిరి॥ శి॥గుర్తెరిగే శరీరం వక్కటె అని। నమ్మిన వాండ్లకూనరకం తప్పకపాయ। స్వర్గం యిటువంటిదె। శరీరాలకల్లా వక్కటే। గురు॥ శాబాసు। శంకరాచార్యులవారు। జ్ఞానం। నిబద్ధి। కర్మాలు అబద్దం అంటె। గుర్తెరిగే జ్ఞానం వున్నంతశేపూ। ఖర్మాలు వొదులనే వొదులవు। ఆచార్యస్వాములవారు మహాచదువుకొన్నవారెగాని। వారి మార్గం అబద్ధాలమార్గం అని॥

1. చాకలివాడూ అనె। అంటె వస్త్రం (యెంత చలవచేసినాగాని వాడుకొనగానె తిరిగీ మలినం అంటుచుంది। అనె దృఢంవీనికిన్ని)। చీ। యీ గుర్తెరిగె జ్ఞానం వున్నంతశేపూ ఖర్మాలు పోనేపోవు అని॥

2. మంగలివాడు సంతోషపడె। అంటె (యెంతనున్నగా చేశినాగాని మరునాడు మోటికెత్తుచుంది అని వీనికి దృఢం వుండె,) అయ్యో। యెంత వెర్రి మాట అన్నాడు। అనె। లేవంగానె నేనె మాదిగవాణ్ని అని। చెప్పులు ముందరవేసుకోని। కుడుఘాడు। యీ గుర్తెరిగే శరీరమెమాదిగది। నేను। వున్నంతశేపూ। నామాదిగతనంపోదు। నేను యీ గుర్తెరిగే జ్ఞానం। నేనయ్యా అంటె। యెవ్వరూ చారనివ్వరు। యీ గుర్తెరిగే చైతన్యం చెప్పులు కుట్టవెట్టి మూటలు మొయ్య। యింతేకాని। యీగుర్తెరిగే జ్ఞానం గవ్వెకైనా వనికిరాదు। పనికి రాకపాయ। అందుకే॥ రావణాసురుడు। సన్యాసివేషం వేసుకోని। స్త్రీని దొంగలుకపోయినాడు। మూఢులకు దొడ్డదిసీత॥ భ్రాంతి రహితులకు యేమీలేదు। సీత మూఢురాలుగనుక। సన్యాశి అని భక్తిచేత వుంటే। యెత్తుకపోయినాడు। సన్యాసం మొద్దులకు మొద్దు। సన్యాశినినమ్మరాదు। మనిషిని కుక్కనుజేసి। రాత్రి దానితోను సంసారం చేసి। మళ్ళీ

Dr K Dayanandaswamy eBooks



కుక్కను చేస్తాదష । సర్వాత్మనా సన్యాశిని నమ్మరాదు । శరీరాంనల్లానమ్మరాదు । సన్యాసిని మరీ నమ్మరాదు । తమరు చెడిమందిని చెరిచేవాండ్లు ।చీ। చీ। సన్యాసులను స్మరించరాదు। జగత్తుకు కారణం వున్నదన్నవారి పాపం। రెండో వానికిలేదు। యింత అన్యాయం। కలకు మూలం వున్నదని । యెషవంటి వాడంన్నా అని । తమకుతామె వచ్చినారు । మనను యెరుగుదురు । మనమువార్ని యెరుగుదుము। వారురాకున్నా।మనము యేమీలేదువారుయేమీలేదు। కలరాకమునుపు యేలాగువున్నదో । ఆలాగే సార్వకాలంవొచ్చేటందుకు మూలంయేమీలేదుగదా॥ శి॥ యేమీలేదు॥ గురు। ఉన్నప్పుడుపాలించేటందుకు యెవ్వరుఉన్నారు॥ శి॥యెవ్వరూలేరు॥ గు॥యిషవంటిశరీరానకు।పరబ్రహ్మం కారణమంటె యెవరునమ్మెరు।నమ్మి చెడిపొయ్యేమాత్రమె;యీగు ర్తెరిగేశరీరం వికారాలులేనిది అంటె । యెవ్వరునమ్మెరు । యీ గుర్తెరిగేశరీరం వున్నాదని అంటె యేలాగు । మొదలు యేమీలేదు । కొనయేమీలేదు । ఉన్నప్పుడు యేమైనా ఆశవున్నాదేమో అంటె । చూస్తూ వుండంగానే యేమీలేదు । మాటలు । చెయ్యటం । తినటం । బట్టినిబద్ధియేమో అనిపిస్తుంది । మూలంలేని యీ గుర్తెరిగే శరీరాన్ని యేమి ఆధరువు చూచి నమ్మ । అందుకే । యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం చేశిన వ్యవహారానకు । మర్యాదాలేదు । పెద్దపులిని జూచి పశువులు వొణికినట్టు । బలవంతమైనశరీరాన్నిజూచి। బలవంతములేని శరీరాలు వణుకుచావి । యింతేకాని । కేవలం న్యాయంలేదు । కేవలం అన్యాయం లేదు । చక్కి కొద్దీ వ్యాపారం । అడవిలో పెద్దపులివలె యంతవారికీ । మూలం వున్నాదని భ్రాంతికద్దు । యీ శరీరానకు మూలం ఫలానిది అని యెవ్వరూ గెలవలేరు । అబద్ధాలు నమ్మికకు రావు । అందుకే మొట్టమొదలు । బట్టబయలు వున్నదా । లేదా అని అడుగవలె । గట్టిగా వున్నది అనెనా । అప్పుడే భ్రాంతి లేనివాడు అవుఛాడు । అవుఛాడుగాని । యీ శరీరానకు । మూలమేమైనా వున్నాదాలేదా అని అడిగి శీఘ్రంగా తెలుసుకోవలె । తెలుసుకొంటె । మూలం వున్నది అనెనా । కల్తసాంప్రదాయకం అని గ్రహించేది । లేదు అనినా । దృష్టాంత పూర్వకంగా సమాధానం చెప్పండి అనేది । అంటె । యిది యెంత। కలకు మూలం యేమీ

Dr K Dayanandaswamy eBooks



లేదు । కలలో వచ్చి యెంత ప్రతాపం చూపినా । నిబద్ధి అని నమ్మరాదు । వెంటనే మేలుకొంటె వారికి । మనము యేమీ లేదు । మనకు వారు యేమీ లేదు । తనకు తానే స్వతసిద్ధమై వున్న బట్టబయలు యేమీలేదు । యేలాగు వున్నది ఆలాగే వున్నది । దానికి రాకడా పోకడాలేదు। వునికిలేదు । యేమీ లేకపోవుటంలేదు। సార్వకాలం వొక్కతీరే। యిషువంటిది యేమి సాధించిన యేమీలేదు । సార్వకాలం శరీరంలేనిదే వున్నది । తనకు తానే స్వతసిద్ధమై వున్నది । యెన్నటికీ చలించదు ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే,

వేదాంత విచారణే । అధఉత్తరభాగే

భ్రాంతి రహిత ప్రకరణన్నామ చతుర్థోధ్యాయం

సంపూర్ణము

శ్రీమద్రామడుగు శ్రీశివరామదీక్షితాచల

పరిపూర్ణ స్వామివారి కృతం

అష్టకములు

౧. కలయవచ్చూ కలయరాదూ । కలయవచ్చూ పూర్ణుని
కలయవచ్చూ దివ్యపదమును । దేశికాహ్వయ ధీరునీ
పారమూగాదయ్య యేమది । బ్రంహ్మభేద్య మగోచరం
ఆదిఅంత్యమభావమై । పరిపూర్ణనిత్య నిరంజనం॥

౨. కాలమునుతామేగెగతిమితి । మీరియున్నది నిరతమూ
అమితపారా వారమయమది । నిండుపూర్ణ నిరామయం
బాధలెరుగదు బోధకందదు । వికలశూన్య భావమూ
అంటిఅంటక అంతతానై । అమలనిత్య నిధానమూ॥

౩. వుత్తజగమున తానునిలచితె । బట్టబయలున నుండురా
ఘట్టిగాగురు కరుణలేకను । వట్టిపల్కది దెలియరా
యితరులాకిది యీవియగునా । తానెగానని తత్వమూ
దండిగాశివరామయోగుల । సమ్మతంబై యుండురా॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

౧౧౦

# పంచమో ధ్యాయః

♦*♦ అథ షోడశ స్వప్నం ♦*♦

పుట్టనిచావనిది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । జ్ఞానకర్మాలనేవిలేక । ఖర్మాలకు కారణమ నేజ్ఞానం , శూన్యమై జగత్తు వున్నదీ లేదని యెరుగక ॥

నిత్యః॥ సర్వగతః॥ స్థాణుః॥ అచలః॥ సనాతనః॥

అయింది యీ బట్టబయలేకాని । మరిహోటికాదు। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు। అనిర్వృఢం వుంచెచాలు। సార్వకాలం వొక్కతీరె । వరిపూర్ణం తనకుతానె స్వతసిద్ధమై వున్నది గనుక। ప్రయత్నంలేదు యేది ప్రయత్నం చాయబోతుందో । అదె యేమీలేదు । అందుకే మూలం

Dr K Dayanandaswamy eBooks



లేని యీ గు_ర్తెరిగే శరీరం యేమీలేదు। అని రెప్పపాటులో సగంకాలమైనా మరువకవుండవలె। వుండకపోయనా। అందరివంటి భ్రాంతుడే అవుతాడు। యీ రుచి అభ్యాసదారుఢ్యం వున్నకొద్దీ। అనాయాసం। మూలంలేని యీ గు_ర్తెరిగే శరీరం ఆవరణంవలె వున్నది। గురువాక్యంచాత సకలభ్రాంతి రహితం అవుచుంది। యీ గు_ర్తెరిగే శరీరంచాత సాధించుదామని। సాధన చేశినా। యెన్నటికీ సాధ్యంకాదు। యీ బట్టబయలు తప్పవిడిచి। రెండోది యేమీలేదు। యేమీలేనిది మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె। మొదలు యేమీలేదు। కొనకుయేమీలేదు।వున్నప్పుడు గురువాక్యంచాత। మూలంలేని। యీగు_ర్తెరిగే శరీరం యేమీలేదు। అని వున్నప్పుడు కనుక్కొనెనా। వాడు ధన్యుడు। ఉన్నప్పుడు కనుక్కోక పోయనా। అన్నిటి వంటివాడె। శరీరం లేని గురుసాంప్రదాయం అరుదు। దాన్నుంచేకాని। సకలభ్రాంతి రహితం కాదు। ఖర్మాలకు మూలంమూలంలేని యీగు_ర్తెరిగేశరీరమె కాని।మరిహోటి మూలంకాదు। యీశరీరంలో కొంతమంచిది। అని ఆశబడితె। అదెవిషం। కలలో వచ్చిన యేనుగయొక్క దంతాలకు ఆశపడితె। మేలుకొంటె యేమీ లేదు।ఆలాగే మూలంలేని యీగు_ర్తెరిగే శరీరంయేమీలేదు। అని గురు వాక్యంచాత మేలుకొంటె। యెప్పటిబట్టబయలె। యీబట్టబయలువున్నది। యీబట్టబయలును చూడకూడదు। యీబయలెవుండవలె। యీదేహభ్రాంతి నిశ్శేషంగా వొదులవలె। కంటిలో నెరుసువలె బాధపెడుచుంది। అందుకే యీశరీరం లేని మార్గంకఠినం। బుద్ధిమంతులకు శులభం। వేషధారులకు కఠినం। కోటి మాట్లకూ మూలంలేని యీగు_ర్తెరిగే శరీరం యేమీలేదు। అని సంతతం। సార్వకాలం యిదె అనుష్టానం। యింతకంటె లేదు।" గాయత్రీ మంత్రం। పంచదశీమంత్రం। యింతకంటేతక్కువే। పంచాక్షరీయింత కంటె తక్కువ। అష్టాక్షరీయింతకంటె తక్కువ। యెన్నిఅయినా యీశరీరంలేని గురువాక్యంకంటె తక్కువ। యెదిఅంటె అది అల్లా గురు వాక్యం కాదు। మూలంలేని యీగు_ర్తెరిగే శరీరంయేమీలేదు। మూలం యేమీలేదు। కొనకూయేమీలేదు। ఉన్నప్పుయేడూ యేమీలేదు। సార్వకాలం యీ బట్టబయలు వొక్కతీరుగా వున్నది। యేమీలేని బట్టబయలులో। యేమీ

Dr K Dayanandaswamy eBooks


లేక వున్నవారు। భ్రాంతిలేకవున్నవారు ॥ము॥ యీ బట్టబయలుకూ తనకూ వేరుగాకుండావుంటెసరి॥ గు॥బట్టబయలుఅన్నా ॥ తాను అన్నావొక్కటే॥) మూలంలేని యీగు త్తెరిగే శరీరంచాత, అదేనేను। నేనేఅదిఅని। భావనచేస్తే పనికిరాదు। మొదలూకొనాలేక। కేవలం బట్టబయలు అయివుండవలె। కరి నంకాదు। గురువుకల్తలేనివాడు అయితెసరి॥ యాలాగంటే ఆలాగునడిచే గురువుపనికిరాడు॥ ము॥ నడిచేశరీరమై॥ (అయి) వున్నాడు గనుక। విడిచిగాభరాఅయివున్న గురువుపనికిరాడు। (నడచేది।విడిచేది। గాభరాఅయ్యేది వొక్కటెగనుక। యీ॥ (వొక్కటెఅయ్ను) యెరుకసత్యమనె గురువుపనికిరాడు॥ మూలంలేని యీ గుత్తెరిగే శరీరంఅయివున్న గురువుపనికిరాడు॥ సార్వకాలం శరీరంచాత సాధనచేశె గురువుపనికిరాడు॥ యేమీలేని శరీరం నేను అని నమ్మినాడుగనుక। సార్వకాలం యీ మూలంతేని యీ గుత్తెరిగే శరీరంయేమీలేదని। నమ్మికవున్నగురువుకావలె। యిషువంటి గురువుకుశరీరంలేదుగనుక। చయ్యాచెయ్యడు। విడువావిడువడు। పట్టాపట్టడు। శరీరమెలేదు।చేశేదిదేనితోటి॥ ము॥అషయితెగోడవలెవున్నాడా॥గు॥గోడవలెగోడేవున్నది॥ము॥అషయితేశరీరంలేనిగురువుయేడి॥గు॥శరీరంలేనివారికియిశ్చేవుండదు॥ యిచ్చలేకుంటే కేవలం బట్టబయలువారు। కేవలంబట్టబయలుకురాకడాలేదు। పోకడాలేదు, లేదులేదు అని నడచేవారుకొందరు। ఉన్నది ఉన్నది అని నడచేవారుకొందరు। అన్నీ విడిచిగాభరాఅయ్యేవారుకొందరు। అందరికీ యీమూలంలేని యీగుత్తెరిగేశరీరమె। ము॥శరీరంవదలిన గురువువున్నాడోలేడో॥ గు॥ వుండెనా వారితో కూడావుండి। చూడవలెను।చూస్తెశరీరం అయివున్నది। శరీరంలేకవున్నదీ। తెలుస్తుంది। వారు లోంచెయ్యంగా కనిపెట్టిచూడవలె। నీళ్ళు త్రాగంగాకనిపెట్టి చూడవలె।దేహమై ప్రవర్తించేదీ। దేహం లేక ప్రవర్తించేది। తెలుస్తుంది। శరీరంలేక వుండేవారి సామర్థ్యం। చెప్పశక్యంకాదు। సకలకౌతుకాలు శరీరం అయివున్నవారి దగ్గరకద్దు। వారికంటె మాయకులు వేరేలేరు। ఛీ। యిషువంటి వారి సహవాసం। కలలోనైనా చెయ్యకూడదు। సార్వకాలం కలలో వచ్చిన దేహం మేలుకొంటె యేలాగు యేమీలేదో। ఆలాగే। "మూలంలేని యీగుత్తెరిగే శరీరమే నేను। యీశరీరం శూన్యస్వరూపం"। అయినాగాని వున్నదిఅని కలలో వచ్చిన

Dr K Dayanandaswamy eBooks



యేనుగను యినుపగొలుసులతో కట్టివేసు కొనికావలి పండుకొంటె । మేలు కొంటె యేమీలేదు । అని తనకుతానెదృఢంవున్నట్టు వుండెనా । యీశరీరం మందికి చూడవున్నట్టు వుంచుంది । తనకు వున్నదని యెరుకాలేదు । లేదు అని యెరుకాలేదు। సార్వకాలం శరీరం లేకనేవున్నాడు గనుక । శరీరంలేని యీబట్టబయలుకు॥

౧॥ శరీరం వున్నది యెరుక॥
౨॥ లేదు అని యెరుక॥

౩॥ యేమిలేదు అని యెరుక॥

యీ మూడువిధాల యెరుక యీగు రైరిగే శరీరానకే॥ నాశరీరం నీ శరీరం లేని బట్టబయలుకు కాదు । "మూలంలేని యీగు రైరిగే శరీరంకంటె పాపస్వరూపంలెదు । క్షరాక్షరోపాధి ద్వయదోష స్వరూపమని ॥ ఆచార్య స్వాములవారు । పదిహేనో అధ్యాయం భాష్యంలో అన్నారు ।" క్షేత్రక్షేత్ర జ్ఞస్వరూపమనుట అభిప్రాయం । యింతేకాని । ఆత్మనిబద్ధి । అనాత్మ అబ ద్ధం। అనుటకాదు। ఆత్మాఅనాత్మా అనుట కాదు । వెరె వేరే । అనుటకాదు । "సార్వకాలం మూలంలేనియీగు రైరిగే శరీరంయేమీలేదు అనుటఅభిప్రాయం పుట్టనిచావనిది । మరిహోటి వున్నదని యెన్నటికీ సంశయమువద్దు "। యీ శరీరానకు దిక్కుయేమీలేదు । యీశరీరానకు శరీరాలేదిక్కు । మూలంలేని యీగు రైరిగే శరీరాలకు । దేముడు అయినా దేవత అయినా। దిక్కు వున్న దని కలలోనైనా నమ్మవద్దు । యిషవంటి మాయ । యీప్రకారం వున్నట్టే వుండి। చూస్తూవుండంగానె యేమీలేదు । కలతో ప్రపంచం తనకు తానె వచ్చింది । తనకు తానె వున్నది । తనకుతానే యేమీలేదు । గురుకటాక్షం కలిగే దాకా । తన్నుకుంచూ వుంచుంది । తప్పన కలమేలుకొన్నట్టే। మేలు కొనెనా । పుట్టనిచావని బట్టబయలే వున్నది । యేమిలేని బట్టబయలులోనె । మొదలుయేమీలేదు । కొనకుప్రవేశించేటందుకు స్థానంయేమీలేదు । యీగు రై రిగే శరీరం వున్నట్టే వుండి । వెంటనే యేమీలేదు । మొదలూకొనాలేని బట్ట బయలుకు । రాకడాలేదు। పోకడాలేదు । యీబట్టబయలే అచలం గనుక ।

Dr K Dayanandaswamy eBooks



యీబట్టబయలే సకలదేశాలయందూ । సార్వకాలాల యందూ వున్నది । సమస్తమైన వస్తువులయందూ । జ్ఞానకర్మ శూన్యమై । వున్నది । పుట్టిన శరీరాలకే జ్ఞానకర్మాలు । యీబట్టబయలుకు యెరుకాలేదు । కర్మాలూలేవు । ఖర్మాలకు మూలం యెరుక అనే జ్ఞానమే కాని । మరిహాటిలేదు । గు రైరుగక వక్కడైనా ఖర్మాలు చాయబడవు। "గు రైరిగే జ్ఞానం వున్నంతశేపూ । ఖర్మాలుతప్పవు। గు రైరిగే చైతన్యమనె జ్ఞానం నేను అని । గు రైరుగంగానె ఖర్మాలు పారిపోవు ।" జ్ఞానములేని బట్టబయలు యేమిఖర్మాలు చేస్తుంది । గు రైరిగే శరీరం పుణ్యపాపాలకు మూలం । శరీరానకు మూలం । మూలం లేని యీగు రైరిగే శరీరమెకాని । పుట్టనిచావని బట్టబయలు యీశరీరాలకు మూలంకాదు । యీబట్టబయలుకు యెరుకలేదుగనుక । ఖర్మాలు చెయ్యదు । సకల వినోదాలు మధ్యవచ్చి కాశ్మైపు వున్నట్టు వుండి । వెంటనే యేమీ లేదు । మూలంలేని యీగు రైరిగే శరీరం యొక్క ప్రభావమే కాని । రాకడాపోకడాలేని బట్టబయలుకు । సుఖంలేదు దుఃఖంలేదు । మూలంలేని । యీ గు రైరిగే శరీరంయెన్నితిప్పలుబడ్డా । యీబట్టబయలుయేమీ అనదు । యీ బట్టబయలులోతనకు తానెవొచ్చి । తనకుతానెవుండి । తనకుతానె యేమీలేదు। "గురుకటాక్షంచాత। యీ బట్టబయలు సాక్షాత్తు శివుడు అని తెలిపి। మూలంలేని యీగు రైరిగే శరీరంయేమీలేదు అని।ని ర్హేతుకజాయమానా కటాక్షందాసుడైన నాయందు । ప్రసరించెనా । నేను బ్రహ్మను అనే అహూత్యం చెడి । దాసత్వం వదలి। బట్టబయలేఅవుచుంది।" అద్వైతంనమ్మెనా । అడవి లోకలశి । యమలోకమనె శరీరమందు।యముడిక అయివుంఛాడు॥ "బ్రహ్మత్వం పోవలె । దాసత్వం పోవలె । బట్టబయలుఅగుపడవలె । భ్రాంతిలేకపోవలె। మూలంలేని యీగు రైరిగే శరీరం నేనుఅని। యన్నాళ్ళు నమ్మివున్నా । గురుకటాక్షంకలుగదు । దేహం నేను అనే భావనలేకుండా । యెవ్వరుచాస్తారో । వారే గురువులు।" మూలంలేని యీ గురైరిగే శరీరమె పరబ్రహ్మ । మూలంలేని యీ గు రైరిగే శరీరమే దాసుడు । బ్రహ్మకుదాసత్వం కద్దు। దాసునికి । బ్రంహ్మత్వం కద్దు । రెండూ సమానమే। మునుపు బ్రాంహ్మడు రెండోసారి బిక్షుక బ్రాంహ్మడు। బిక్షంసమానమె। వేరే యెక్కువ తక్కువ కాదు । బ్రంహ్మను అన్నా సుఖ దుఃఖాలు తప్పలేదు । దాసుణ్ణి అన్నా సుఖ

Dr K Dayanandaswamy eBooks


దుఃఖాలు తప్పలేదు। రెండూ ఒక్కయేడ్పే। భ్రాంతిరహితం బ్రంహ్మత్వం చాతకాదు। దాసత్వం చాతకాదు। యిద్దరు పరతంత్రులేపుట్టనిచావని బట్టబయలు యశ్వరూ కారు। జ్ఞానకర్మాలు లేని బట్టబయలుకు। శరీరం। యెన్నటికి లేదు। చీ। "బ్రంహ్మత్వం భ్రష్టుదే। దాసత్వం భ్రష్టుదే। రెండూ అహంకారమే। మూలంలేని యీ గుర్తెరిగే శరీరంయేమీ లేదు। యీవాక్యం చాత। అహంకారంమణిగిపాయ। పుట్టని చావని బట్టబయలు బయటబడె। యీలాగుకనుకొన్నవాడు భ్రాంతిలేనివాడు।" సుఖదుఃఖాలకుమూలంమణిగిపాయ। మతం సమ్మత మాయ। అన్నీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరానివె యీ మహిమలు అని అందరికీ తెలిసె। యీ కలనమ్మరాదు। ఒక్కటేకలమేలుకొంటే పుట్టనిచావని। అచలమని। వ్యాపకం। అరచేతిలో। వైకుంఠమనే। పేరుచాత। బట్టబయలు అని వున్నది। ఆ బట్టబయలేవైకుంఠం। అబట్టబయలు చెయ్యదు। చేయించదు।ఆ బట్టబయలుకు స్వతంత్రమూ లేదు। పరతంత్రమూలేదు। యేలాగు వున్నది। ఆలాగేవున్నది। శరీరం ఆగాంతకం। వున్నట్టే వుండేది। వెంటనే యేమీలేదు। మూలంలేని యీగుర్తెరిగే శరీరం। మాట్లాడితే భోంచేస్తే యేమో। మహత్తు వున్నదని। అనిపిస్తుంది। కలలో వచ్చిన శరీరం। గుర్తెరుగదు గదా। మాట్లాడదా। భోంచెయ్యదా। మేలుకొంటె యేమి అయ। యేమీలేదు। మూలంలేని। యీ గుర్తెరిగె శరీరముకు వున్న సామర్థ్యం। పుట్టనిచావని బట్టబయలుకులేదు। సకలసామర్థ్యాలు మూలంలేని యీ గుర్తెరిగె శరీరానికే। యీ శరీరానకు యితరాపేక్షలేదు। స్వతంత్రురాలు యిఘ యేమి అంటే నమ్మరాదు। ఆధరువులేనిది గనుక। అవాంతరదొరతనంచేసినవాడు। చేయించేవాడు దొర। చెయ్యనివాడు చేయించనివాడు। దొరకాడు దొంగాకాడు। ఆయిద్దరికీకద్దు। యీ కలలో దొంగావచ్చినాడు। దొరావచ్చినాడు। కొనకూ యిద్దరూ యేమీ లేదు।పుట్టని చావని బట్టబయలు। సార్వకాలం ఒక్కతీరుగానే యున్నది। చదువాచదువదు।మరువామరువదు।సార్వకాలంశరీరంలేకనేవున్నది। మూలం లేని యీగుర్తెరిగే శరీరం అన్నీపెట్టింది। పుట్టని చావనిది। మొదలుకొనా లేనిది। రాకడాపోకడాలేనిది। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ।

Dr K Dayanandaswamy eBooks



సమ స్తమైన వస్తువులయందూ । తనకుతానే స్వతశ్శిద్ధమై । ఖంవలె చలించక । సార్వకాలం ఒక్కటీరుగా యున్నది । మూలంలేని యీగు ర్తెరిగే శరీరానకు । యీబట్టబయలుకు కొంచమైనా సంబంధంలేదు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరంయేమీలేదు । యీబట్టబయలు చలించక తనకు తానె స్వతశ్శిద్ధమై వున్నది । రాకడాపోకడాలేదు । సార్వకాలం ఒక్కటీరే । యీ శరీరపుజోలి యీబట్టబయలుకు పట్టదు। బట్టబయలుజోలి యీగు ర్తెరిగె శరీరానకు పట్టదు । యీశరీరం యొక్కవికారాలు । యీబట్టబయలుకులేవు। సార్వకాలం యీ మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు । యీబట్టబయలు శాశ్వతంగా ఒక్కటీరుగా।యున్నది। చలించినా దానికి ఒక్కటైనా వికారంలేదు । యెన్నాళ్ళు యీమూలంలేని యీగు ర్తెరిగే శరీరం నేను అని నమ్ముకున్నా భ్రాంతిపోదు । యదార్ధంగా । బట్టబయలు వున్నదని దృఢం । యీశరీరానకు మూలంయేమీలేదు । అని నిశ్చయం యీశరీరానకు । కొనకు ప్రవేశించేటందుకు । స్థానం యేమీలేదని । నిశ్చయం వున్నంతశేపూ యీ శరీరానకు దిక్కుయెవ్వడూ లేడని। దృఢం । వెంటనే యేమీలేని । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యొక్క స్వభావం । యిషువంటిది అని నమ్మి । కలలో తనకుతానె వొచ్చి । తనకుతానెవుండి । తనకుతానే అన్నీతినె ।దానాతినే । విదానాతినె। అన్నంతినే విఅన్నంతినె।గడ్డితినేవి । గడ్డితినె। పండులుతినేవి పండులుతినె। పాలుతాగేవారుపాలుతాగిరి। సురాతాగే వారుసురాతాగిరి । మాంసంతినే వాడు మాంసంతినిరి । యెవ్వరి స్త్రీలతోటి వారుకూడా వుండి । వారిస్త్రీలతోవీరు । వీరిస్త్రీలతో వారు॥ సంతోష పడుకొంచూ । గుర్రాలుతోమె వాని భార్య చక్కనిది అని । ధొరచూచి దానితో సహవాసం చేశేది । గుర్రాలుతోమే వాడు లెస్సావుంటె । రాజుభార్య వాణ్ణిచూచి । వానితో సహవాసం చేసుకొంచూ । కాలంకడుపు కొంచూ । ఆచారం అని । అనాచారం అని । మందికి తెలుపుకొంచూ । మే మే యెక్కువ । మీరేతక్కువ అని అనుకొంచూ । మా ఆచారందొడ్డది। మాఅడవాండ్లు నిప్పువంటి వాండ్లు। మాయిల్లు వంటి యిల్లు యెవరి యిల్లూలేదు । అని । మామగవాండ్లకు సంతోషమని । వచ్చిన వారితోటి । మా మొగవాండ్లు మహా బ్రష్టాకారి వాండ్లు । పొగటివేళమాతో మాట్లాడకుండ్రి । మమ్ముల చూడకుండ్రి । మా

Dr K Dayanandaswamy eBooks



సంగతిచొప్పునమేమేవస్తాము। మీరుమాత్రం సంగతిచొప్పున నడుచుకొండ్రి అనినిబంధన చేసుకొని। యీప్రకారానకలకు మర్యాదా। యెరుకలేకుంటే సరి। వారికి వారె। మనకు మనమె। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు। గనుక యేమీలేనిదీ। తనకు తానె స్వాధీనంకాదు। మంది తనవంటి వారెగనుక। మందికి స్వాధీనంలేదు। వున్నంతశేపూ పెడితెతినె టందుకు గట్టిది। సమయంవస్తే యేమీలేదు। పెట్టిచెడి పొయ్యెదె। కొనకు యేమీలేదు॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే అధఉత్తరభాగే।
భ్రాంతిరహిత ప్రకరణన్నామ। పంచమోధ్యాయం।
సంపూర్ణము.

ఓం

# షష్ఠోఽధ్యాయః

## విశేషావరణ ద్వయ దోషరహిత ప్రకరణం

గురు॥ మూలంలేని యీగుర్తెరిగేశరీరం యేమీలేదు. యీగుర్తెరిగేశరీ రంతిన్నంతశేపే। తిండిలేకుంటె అడ్డంపడె। అందుకే। మూలంలేని యీ

Dr K Dayanandaswamy eBooks



గుర్తెరిగే శరీరం నేను అని నమ్మివుండరాదు। నమ్మకయేమి చెయ్య। మూలంలేని యీ గుర్తెరిగే శరీరంయేమీ లేదని। సంతతంసార్వకాలం। యడతెగక జ్ఞాపకం వుంచుకోని। కాలంగడిపినవాడు। భ్రాంతిలేనివాడు। వాడేపుట్టని చావనిబట్టబయలు। కలలోకొంత నిబద్ది। కొంతఅబద్ధం। అని ద్వంద్వాల నమ్మినా। అడవిలోకలశి। తోవకియెన్నటికీరాదు। "సార్వకాలం మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు। అని నిద్రవచ్చిన దాక। మరణం వచ్చినదాక। రెప్పపాటులో సగంకాలమైన మరువక। వున్నవాడే బంధమోక్షరహితుడు। వాడేక్రియాసూన్యుడు।" వక్క శరీరం యాలాగో అన్నిశరీరాలూ ఆలాగే। మూలంలేని యీగుర్తెరిగే శరీరంలో। కొంచెం నిబద్ది అనుకొన్నవారికి। భ్రాంతిపోదు। తిండి అన్ని శరీరాలకూ సమానమే। మనిషికి మాటలు యెక్కువ। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేది అభ్యాసం। చేస్తె। అదికొందరికి లెస్సా అభ్యాసం। అవుచుంది। కొందరికి కొంచం అవుచుంది। సూక్ష్మబుద్ధికొద్దీ। యింతేకాని। యీశరీరంలో శాశ్వత మైంది కొంచెంలేదు। శాశ్వతమైంది। మొదలూకొనాలేక। శరీరం యెన్నటికీ లేక। తనకుతానె వొక్కతీరుగానే వున్నది। చలించక స్వతసిద్ధమై వున్నది। సకలదేశాలయందూ వక్కతీరె వున్నది। సార్వకాలాల యందూ శరీరంలేకనే వున్నది। సమస్తమైన వస్తువులయందూ ప్రవేశించక। తనకు తానె శరీరంలేక వున్నది। శరీరంలేదు గనుక। యెరుకాలేదు। ఖర్మాలు లేవు। మూలంలేని యీగుర్తెరిగే శరీరం। రాకమునుపు యెరుకాలేదు ఖర్మాలూ లేవు। గుర్తెరిగేది వుంటేకాని। ఖర్మాలులేవు। గుర్తెరిగి కాని ఖర్మాలు చెయ్యరు। ఖర్మాలులేకుంటె శరీరాలులేవు। యెరుకాలేదు। ఖర్మాలులేవు। కలలోశరీరాలు వొచ్చినవి। ఆశరీరాలు గుర్తెరుగు గనుక। సకల ఖర్మాలూ చేశినవి। గుర్తెరుగకుంటె ఖర్మాలు పుడుభావె। జ్ఞానం నుంచెఖర్మాలు।ఖర్మాలకుమూలం యీగు ర్తెరిగేజ్ఞానమే।జ్ఞానంనిబద్ది। ఖర్మాలు। అబద్ధం అని యీకలలోనె వక్క సన్యాసి అన్నాడు। ఆసన్యాసి అప్రమాణీకుడాకాడా। మేలుకొంటె ఆసన్యాశి యేమాయ। యేమీలేదు। యీగుర్తెరిగే జ్ఞానంయేమాయ। యేమీలేదు। జ్ఞానంయేలాగు నిబద్ది।ఖర్మాలు యేలాగు అబద్ధం। జ్ఞానం వున్నంతశేపూ ఖర్మాలు నిబద్దే। జ్ఞానంముణుగుతే। ఖర్మా

Dr K Dayanandaswamy eBooks


లుమునుగుభావి। అంతపర్యంతం। ఖర్మాలులేకపోవు। జ్ఞానమే ఖర్మాలకు మూలం। జ్ఞానభ్రాంతి పాయనా। విడువబట్టదు। జ్ఞానభ్రాంతి వుండెనా, ఖర్మాలు విడిచినాపోవు। గుర్తెరుగుతే కాని ఖర్మాలు చెయ్యరుగనుక। గాఢానిద్రలో యీమూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు। అప్పుడు గుర్తెరిగే జ్ఞానంలేదు। ఖర్మాలులేవు। వ్యవహారమే లేదు। సరేకదా సార్వకాలంఆలాగే। మూలంలేని యీగుర్తెరిగేశరీరం లేకవున్నవారికి।వ్యవహారం లేదుకదా॥ శి॥ వ్యవహారంలేనేలేదు॥ గు॥ శరీరంలేకుంటె యేమీలేదు। వుత్త బట్టబయలే।యేమీలేని దానిలో యేమీలేదుగదా॥ శి॥యేమీలేదు॥ గు॥యీశరీరంతోటె జ్ఞాన ఖర్మాలు। శరీరంలేదు గనుక జ్ఞానమేలేదు। గనుక ఖర్మాలు పుట్టనే పుట్టవు। అందుకే గురువాక్యం కంటె దొడ్డది యేదీ యేమీలేదు। యేమీలేదనేటందుకూ మూలంయేమీలేదు॥ శి॥ వ్యవహారమే లేదు। గనుక గురువులు శిష్యులకు యేలాగు తెలుప॥ గు॥ గురుశేవచెయ్యంగా చెయ్యంగా కాని జాడాదొరుకదు। జాడాదొరికినా వ్యవహారమేలేదు। అందరి వలెనె వుంచాడు। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు। సార్వకాలం శరీరం లేకవుంచారు గనుక। వ్యవహారానకు మూలం యేమీలేదు। అనిదృఢం వున్నవారికి। వున్నది అని అనేటందుకు మూలంయేమీలేదు। లేదు అనిఅనేటందుకు మూలం యేమీలేదు। పుట్టనిచావనిది। మొదలూకొనాలేనిది।తనకుతానే చలించకస్వతస్సిద్ధమైవున్నది। సార్వకాలం వొక్క తీరుగానేవున్నది।సకలదేశాలయందూ సార్వకాలాలయందూ, సమస్తమైన వస్తువులయందూ। శరీరంలేకనే।క్రియాశూన్యమైతానుచెయ్యక। చేయించక। సార్వకాలం భోంచెయ్యక। వక్కటైనా వికారంలేక। శాశ్వతంగా వున్నది। వ్యవహారంలేని దానిలో। వ్యవహారం వున్నట్టు। మూలంలేనియీగుర్తెరిగే శరీరంచాత తోచి వుండె।యిప్పుడు గురుకటాక్షంచాత।యీ శరీరానకూ। కలలోవచ్చినశరీరానకూ। కూడా మూలం యేమీలేదనిచెప్పిరి॥ శి॥ దేనికిమూలంయేమీలేదని చెప్పిరి। గు॥కొనకుకలలోవచ్చిన శరీరాలు యెక్కడ ప్రవేశించినవో। అక్కడికే యీ శరీరాలుపోయెనని చెప్పిరి। శి॥ చెప్పితే రెండూ సమానంవలెనెవుండె। మొదలుయేమీలేదని నిశ్చయమాయ। ఉన్నప్పుడు వున్నదని నాకుతోచివుండె। ఆ తోచడంకలలోవచ్చినది। వీటి

Dr K Dayanandaswamy eBooks



వలెనె యదార్థంగా వుంది । వ్యవహారం చేసి వెంటనే యేమీలేదు । ఆలాగే యీ శరీరాలయొక్క వునికి । అనె ॥ యిప్పుడు గురుస్వామి తెలిపితె । ఆ వునికి యీవునికీ । సమానంగా వున్నట్టే వుండె । కొంచమైనా యెక్కువతక్కువ వున్నట్టు తోచదాయె । యిఘయేమి అంటె । అనేక భ్రమలుకద్దు । కలతో సమానమనితెలిపితె।చులకంగా వున్నట్టు వుండెకాని ।మూలంలేని।యీ గుర్తెరిగే శరీరం।కలలోశరీరం మేలుకొంటె । తనకుతానె యేమీ లేదనినిశ్చయంవున్నట్టు। తావలె । నని నాకు భ్రాంతికద్దు । కలిగితెఆలాగే। అయ్యా ॥ యీ శరీరానకు మూలం యేమీలేదని దృఢం వున్నదిగదా । వున్నప్పుడు నిబద్ధే అనుకోవడం భ్రాంతేకదా॥గు॥ భ్రాంతే నిత్యా కలలోవచ్చేయేనుగలు । గుర్రాలు।లొటిపిటలు। వున్నదా॥ శి॥యేమీలేదు॥ గు॥ఆలాగే యీ మూలంలేని గుర్తెరిగే శరీరం యేమీలేదని నిశ్చయంవుంటెచాలు । పుట్టనిచావనిది తనకు తానె స్వతసిద్ధమై వున్నది । గనుకప్రయత్నం యేమీలేదు। మూలంలేనియీ గుర్తెరిగేశరీరంయేమీలేదు।అనిదృఢంవుంటెచాలు। శి॥యేమిటిచాత ప్రయత్నం చాయ। గు॥యేప్రయత్నాలకూ మూలం యేమీలేదు సకలకర్మాలకూ మూలం। మూలంలేనియీగుర్తెరిగే శరీరమెకాని।రెండోది యేమీలేదు। పుట్టనిచావని బట్టబయలుకు వక్కటైనా భ్రాంతిలేదు । భ్రమలకు మూలంకల । కల కల్పన కాకుంటె శరీరమేలేదు । గనుక, భ్రాంతిలేనేలేదు। యప్పుడుశరీరంలేకుంటె అప్పుడె భ్రాంతిలేదు । గాఢానిద్రలో మూలంలేని యీ గుర్తెరిగే శరీరంయేమీలేదుగనుక। వ్యవహారంలేదు । శరీరంవాంగానే కలశిద్ధం । యీ కలలోనే అనేక భ్రాంతులు శిద్ధం । గుర్తెరుగంగానే భ్రమపడుచుంది । భ్రమవలన ఖర్మాలుచేస్తాడు । శరీరంవలన గుర్తెరగడం । ఖర్మాలూ పుడుథావి । యీ వొక్కశరీరం లేకుంటె । ఖర్మాలూలేవు । జ్ఞానంలేదు । జ్ఞానానకూ ఖర్మాలకూ మూలం శరీరమె । యీ శరీరానకు మూలం యెమీలేదు । యెమీలేని శరీరం యేమిచేశినాయేమీలేదు । శరీరం చేశిన ఖర్మాలు నిబద్ధి అయితే । గుర్తెరిగేది సార్వకాలం వుండవలె। సార్వకాలం గుర్తెరిగేది వుంటె ఖర్మాలు వుండవలె॥ శి॥ఖర్మాలుజ్ఞానంరెండూనిబద్ధిఅయితెనో॥ గు॥శరీరంశాశ్వతంగా వుండవలె॥ శి॥శరీరంశాశ్వతంగావుండనేవున్నదిఅంటేనో॥గు॥చావకపోవలె॥ శి॥ చావనేలేదుఅంటేనో॥ గు॥తద్దినాలుపెట్టకూడదు॥ శి॥తద్దినాలుపెట్టనేలేదు

Dr K Dayanandaswamy eBooks


అంటేనో॥గు॥కొడుక్కు నొప్పివస్తే తం|డిమంచంవద్దకూర్చుంది।ఆవదయెందు పడవలె,కుతల్లిము త్తైదేఅయివుండవలె।ఛీ।ఛీ।ఆ|ప్రసంగం విడువం|డి।యీశరీరానకుమర్యాదాలేదు।యేమీలేదు గనుక।యేమీలేని శరీరానకు।యేమీలేని శరీరమె మూలం । మూలంవున్నదని గడ్డితిన్నారు । భంగపడ్డారు । యీశరీరానకు మూలంవున్నదని । అందరూ మొరిగే మాత్రమేకాని । యెవ్వరి మాటా ముందరపడదు॥ "స్వామిభోంచేస్తాడని నైవేద్యాలు చూపుదురేకాని । అన్నీ భోంచేయడమే నిబద్ధి అయితే । భోంచేసే దానికి పెట్టక । బలుపపురాతికి । యెందుకు చూపవలె । కేవలం నల్లసెనపుగుండుకు యెందుకు చూపవలె । కట్టెకు యెందుకుచూపవలె।ప్రతిమ నిబద్ధి అయితె। ప్రత్యక్షంగా శరీరంవుం। డగా।యెరుకఖర్మాలూలేని।రాగిప్రతిమకు।యెందుకు చూపవలె।రుద్రాక్షకుయెందుకు చూపవలె।శరీరంలేనిదిఅని। మొండిదిఅని యెవ్వరికితెలియక।శరీరాన్ని దొరికించుకొంచారు । శరీరాన్ని గూర్చి జ్ఞాన|భ్రాంతిఖర్మ|భ్రాంతి తగిలింది । మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీలేదు అని। నిశ్చయంగల వారే పరిపూర్ణులు । మూలంలేని యీగు ర్రెరిగే శరీరంయేమీలేదు అని । యీలాగంటె ఆలాగు నడిస్తే వారికి శరీరం వున్నది । అన్నీవిడిచినా వున్నది । కొన్ని దొడ్డవి । కొన్ని చెడ్డవి । అనిమంచివిగ్రహించి । చెడ్డవి విడిచిన వారికి ।మరీ ఘట్టిగావున్నది॥" శి॥ ఆలాగుఅయితే యేలాగునడువ॥ గు॥ నడిచేదియేమి॥ శి॥ యేమో॥ గు।అందుకే మూలంలేని యీగు ర్రెరిగేశరీరం యేమీలేదు అని। దృఢంవుండవలె ॥ అనె॥

## విశేషావరణ ద్వయ దోషరహితప్రకరణం

తనకుతానె దృఢం వుంచుంది॥ యిది దృఢం కావటమే పరిపూర్ణాను భవము॥ మూలంలేని యీగు రెరిగే శరీరమె । ఆవరణం వలెనె వున్నది । వున్నది వున్నట్టె వున్నది । యీ ఆవరణంవేశే వారేకాని । తీశేవారులేరు । లేనివారు అయితే లేకుండా చేస్తారు । వున్నవారు । అయితే । మూలంలేని యీగు ర్రెరిగే శరీరానకు । దరువాజాకు తాళంవేశినట్టు వేస్తారు । నోట్లో మంత్రంవేశి । చేతిలోయోని ముద్రచూపుతారు । యింతేకాని వున్నది వున్న

Dr K Dayanandaswamy eBooks



ట్టూ యెవ్వరూ శూచనచాయరు । మొద్దులకు ముందర పెడితేభోం చేస్తారు । భోంచేశినట్టు అనుభవము । మూలంలేని యీగు ౖరెరిగే శరీరంచాత అనుభవం కావలెనని । అందరికీ అభిలాషకద్దు । మూలంలేని యీగు ౖరెరిగే శరీరంలో కొంచెం సత్యమని । ఆశపడ్డా శరీరంయావత్తూ వుంచుంది । యీశరీరంలో కనుక్కో వలెనని । యీశరీరమెమొరబెట్టింది । వి త్తనం విడువకూడదని । కపటవాక్యం నమ్మిన వారు । భ్రాంతిలేని వారు అవుఛారా॥ శరీరం వలన పుట్టినది శరీరం వున్నంతశేపూ । చప్పట్లుకొట్టి అనేక సంకేతాలు । చేతులు తోటె చూపుఛారు । తప్పవు। శరీర జన్యంగు ౖరెరిగే జ్ఞానం । అజ్ఞానం వలన ఖర్మాలు పుడుఛావి । యింతేకాని యీ శరీరంలేని బట్టబయలుకు । యెరుకా లేదు।ఖర్మాలూలేవు। సార్వకాలం వొక్క తీరె। యీ శరీరంయెషువంటిదిఅంటె అషువంటిది। శరీరంలేకుంటె యేలాగువున్నాదో ఆలాగే। పరిపూర్ణంవున్నది॥ అందరూ పరిపూర్ణులే । గాని మూలంలేని యీగు ౖరెరిగే శరీరమనె ఆవరణం చాత వున్నారు । యీఆవరణం అనాయాసంగా । కలలో వచ్చిన యేనుగ మేలుకొంటే । యేమీలేదు అనితనకు తానె దృఢం అయినట్టు । మూలంలేని యీగు ౖరెరిగే శరీరంయేమీలేదు అని దృఢం అయెనా । పరిపూర్ణం తనకు తానె స్వతసిద్ధమై చలించక వున్నది । యీశరీరం చాతసాధ్యంకాదు । శాశ్వతమైంది హోటి। యేమీలేనిది హోటి । వి త్తనములేని చెట్టువున్నది అని। యెవడునమ్మి। యెప్పుడూ నమ్మడు ॥ శి॥ ౹షయితేసన్యాసియేమి॥ లేనివాడా। వున్నవాడా। గు॥ యేమీలేనివాడేసన్యాశి॥ శి॥ సన్యాశికిమూలంయేమి॥ గు॥ సన్యాశి శరీరమె గనుక । యేమీలేని సూన్యమే సన్యాశి ॥ అందుకే ॥

1. యేమీలేని జీవుడు వున్నాడని అన్నాడు ॥
2. అవిద్య వున్నది అన్నాడు ॥
3. ప్రకృతి వున్నది అన్నాడు ॥
4. ఆత్మ వున్నది అన్నాడు ॥
5 కారణం వున్నది అన్నాడు ॥
6. గు ౖరెరిగే జ్ఞానం ఉన్నది అన్నాడు ॥

Dr K Dayanandaswamy eBooks



7. అజ్ఞానం లేదు అన్నాడు ॥

8. సచ్చిదానందం ఉన్నది అన్నాడు ॥

9. అసంజ్ఞతమః ఆత్మకే జగత్తుఅన్నాడు ॥

10. వొక్కటే కాని రెండోది యేమీలేదు అన్నాడు ॥

11. రెండోది యేమిఅంటె శరీరం యేమీలేదు అన్నాడు ॥

12. శరీరాన్ని గుర్తెరిగేది ఉన్నది అన్నాడు ॥

13. ఈశ్వరుడు వున్నాడని అన్నాడు ॥

14. ప్రకృతులు రెండు అన్నాడు ॥

15. ప్రకృతియేమీలేదు అన్నాడు ॥

16. పురుషుడు యేమీలేదు అన్నాడు ॥

17 ప్రకృతి యేమీలేదు పురుషుణ్ణి నేను అన్నాడు ॥

18. దేహం అబద్ధం దేహినిబద్ధి అన్నాడు ॥

19. జ్ఞానం యేమీచెయ్యదు శరీరం యేమీ యెరుగదు జడం అన్నాడు ॥

20. జ్ఞానసాన్నిధ్యం చాతశరీరం చేస్తుంది అన్నాడు ॥

21. గుర్తెరిగే జ్ఞానంకు వికారంలేదు అన్నాడు ॥

22. శరీరానకు అన్నివికారాలు, వున్నవి అన్నాడు ॥

23. జగత్తుకు గుర్తెరిగే బ్రహ్మము కారణమన్నాడు ॥

24. శరీరంకా .... .... .... .... ....

25. కార్యకారణాలకు బేధం లేదు అన్నాడు ॥

26. సువర్ణాలంకారం యేలాగో ఆలాగే వక్కటే అన్నాడు ॥

27. ఆడదాని వలన జగత్తు పుట్టినది, పురుషునికి స్త్రీ అనే ప్రకృతికీ సంబంధంలేదు అన్నాడు ॥

28. బ్రహ్మమునేను అన్నాడు ॥

Dr K Dayanandaswamy eBooks



29. వారివారి ఖర్మాల చాత పుడుచారు అన్నాడు ॥

30. ఖర్మాలకు కర్తలేడు అన్నాడు ॥

31. భోక్తాలేడు అన్నాడు ॥

32. అనేవాడుతానే, ఖర్మాలకు కర్తా తానె। భోక్తాతానె। అనేమాటలు యేలాగు। సర్వం ఆత్మే అన్నాడు ॥

33. సర్వం బ్రహ్మ స్వరూపమే అన్నాడు ॥

34. జగత్తు లేదు లేదు అన్నాడు ॥

35. సార్వకాలం వొక్కటిరె అన్నాడు ॥

36. సర్వం అహంకారమే చేస్తుంది అన్నాడు ॥

37. వేదాలు తనకుతానె స్వతసిద్ధాలు అయివున్నవి అన్నాడు ॥

38. నేను నేను అన్నా కొన్ని దిక్కుల ఉన్నాడు ॥

39. యీ సంసారం కలవంటిది అన్నాడు ॥

40. జాగ్రత కద్దు అన్నాడు ॥

41. సుషుప్తి అన్నాడు ॥

42. తుర్యాతీతం అన్నాడు ॥

43. యీ శరీరంలోనె కనుక్కోవలె అన్నాడు ॥

44. శరీరంలోపటా లేదు బైటాలేదు అన్నాడు ॥

45. చిదాకాశం అన్నాడు ॥

46. జడాకాశం అన్నాడు ॥

47. గుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనె ఆత్మవలననేఆకాశంపుట్టింది అన్నాడు॥

48. ఆత్మాన ఆకాశస్సం భూతః ॥ అని శృతి అన్నాడు ॥

49. ఆకాశశ్చగుణశబ్దోనిశ్శబ్దో బ్రహ్మవుచ్యతే ॥ అని అన్నాడు ॥ మాట్లాడేది సగుణం। అనెనా। గుర్తెరిగేచైతన్యం బ్రహ్మం గనుక। గుర్తెరిగే చైతన్యం। మాట్లాడదు అన్నాడు ॥

Dr K Dayanandaswamy eBooks



50. యేనవాచం వాఖ్యంకరోతి ॥ అని శృతి అన్నాడు ॥

51. యేనం। గుర్తెరిగే చైతన్యమనె జ్ఞానంచాతనే । మాట్లాడుఛాడు అని వున్నది ॥గుర్తెరిగే నేను నిర్గుణం । గుర్తెరుగబడే శరీరాది పదార్థాలు సగుణంఅన్నాడు ॥

52. నిర్గుణమే సగుణానికి కారణమన్నాడు ॥

53. బ్రహ్మజగత్కారణమైతె । ఖర్మాలు సగుణం యేలాగు అంటె అంతా నిర్గుణమే సగుణంలేదేలేదు అన్నాడు ॥

54. యివి అన్నీ కల్త వాక్యాలే । యిప్పుడు యదార్ధంగా వినుండ్రి ॥

సంసారం అంటే మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమి చేస్తే అదే సంసారం । శరీరం లేక మునుపు కేవలం అచలమే వున్నది। యీశరీరం యాలాగు వచ్చెనంటె। ఫలాని దానివలన వచ్చిందిఅని ఆ ప్రమాణంలేదు। యీశరీరానకు మొదలుయేమీలేదు। మొదలువుంటె యిది ప్రమాణమేఅవును । మూలంలేని యీగుర్తెరిగే శరీరం యెప్పుడు తోస్తే । అప్పుడువున్నది।సార్వకాలంయీశరీరంవున్నదిఅనియెరుగదు।లేదుఅని యెరుగదు । వ్యవహారం యెప్పుడు మొదలుబెడితె అప్పుడే। వున్నట్టు వుంచుంది। వ్యవహారం చాలించంగానే యేమీలేదు । మళ్ళా వ్యవహారం మొదలుబెడితే శిద్ధం । సార్వకాలం శరీరాన్ని విడచీలేదు । పట్టుకొనీలేదు । తనకు తానే ఆసుకొయ్యవలె తిరుగుచుంది । తనకు స్వాదీనంలేదు । వున్నట్టె వుంచుంది । చూస్తూ వుండంగానే యేమీలేదు । గనుక నమ్మరాదు । నమ్మకమనము యేమిచాయగలము । అంటె యీశరీరం మూలంలేంని గనుక । తెగిన గాలి పడగవలె వున్నది । మొదలూకొనాలేని యీబట్టబయలు । వలెశాశ్వతమైంది కాదు । వుంటెవుండేది । వెంటనే యేమీలేదు । గనుక యీమూలంలేని యీ గుర్తెరిగే శరీరం యిషువంటిది అని । గురు మూలంగా విచారించి । మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదని । పరిహరిస్తే సరి । యేసాధనా వద్దు॥

గద్య ॥ ఇతి శ్రీమద్గురు శివరామ దీక్షిత ప్రభావే ।

Dr K Dayanandaswamy eBooks



వేదాంత విచారణే । అధఉత్తరభాగే ।

భ్రాంతిరహిత ప్రకరణన్నామ ।

షష్ఠోధ్యాయం ।

సంపూర్ణము.

శ్రీ నిజగురవేనమః

# సప్తమోధ్యాయః

## అధ షోడశ స్వప్నం

### *- అధవిక్షేపావరణద్వయదోషరహితప్రకరణం -*

యీ శరీరంతనకూతానె త్రండిఅపేక్షలేక। తల్లి ఆపేక్షలేక । పెద్దది ఆయ్యి । యేనుగమీద యెక్కి।అనేకదండుతోటి తనకుతానె వచ్చి । తనకు తానె కొంతసేపు వుండి । తనకుతానె యేమీలేదు । యీలాగే వొకప్రకారం। తప్పున తనవంటిస్త్రీనిజూచి । తనకు తానే గుర్తెరిగి । కూడితే కడుపులోనె శరీరాకారమై పుట్టేదికద్దు । యీపుట్టుకకు ఒకవిధం మర్యాదాలేదు । నానా ప్రకారాలు । మూలంలేంది గనుక । వకవిధంలేదు । అనేక ప్రకారాలు। స్త్రీ పురుషసంయోగం వల్లనే అని మర్యాదాలేదు । తనకుతానే పుడుచావి। తనకుతానే యేమీలేదు । శాశ్వతమైంది ఒక్కబట్టబయలె । యీబట్టబయలుకు విజాతియ్యమైన శరీరంలేదు । యీశరీరమందు వున్నబేదాలు అబట్ట

Dr K Dayanandaswamy eBooks



బయలుకు లేవు । శరీరం వొక్కటే గాని । దీనిలోపట వున్నభేదాలు పేర్లు అనేకాలు॥

1. జ్ఞానం అని॥
2. అజ్ఞానం అని॥
3. యింద్రియాలుఅని॥
4. విషయాలు అని ॥
5. గుణాలు అని ॥
6. అంతఃకరణ అని ॥
7. మనస్సు అని ॥
8 బుద్ధి అని ॥
9. చిత్తమని ॥
10. అహంకారమని ॥
11. వేదాలు అని ॥
12. శాస్త్రాలు అని ॥
13. పురాణాలు అని ॥
14. శృతులు అని ॥
15. ఉపనిషత్తులు అని ॥
16. లక్ష్యాలు అని ॥
17. మంత్రాలు అని ॥
18. తంత్రాలు అని ॥

యెన్ని అనివ్రాతు ॥ యీ శరీరంలో స్వగతభేదాలు అనంతాలువున్నవి॥ తీసివేసినకొద్దీ । మొలుస్తావి । వున్నవాటికీ లెఖ్కలేదు । పోయినవాటికీ లెఖ్కలేదు । వ్రాయశఖ్యం కాదు । స్వజాతీయ । విజాతీయశూన్యమైనది యీ బట్టబయలు । యీ బట్టబయలుకు బదులు లేదు । యీ బట్టబయలుకు శరీరం లేదు । గనక । స్వగతభేదాలు యెన్నటికీలేవు। యేమీలేని బట్టబయలులో। యేమీలేక వున్నవారు పరిపూర్ణులు । యీ శరీరం వున్నంతశేపూకలే గాని। మరివొగటి లేదు । అందరూ స్వప్నావస్తచాతనే వున్నారు । జాగ్రత అయితేనే కల । జాగ్రత్తలేకమునుపు యీ శరీరం యేమీలేదు। గనుక వ్యవహారమేలేదు । వ్యవహారానకు మూలం యీగురైరిగేజ్ఞానమే కాని మరిహోటి లేదు । గురైరిగే జ్ఞానం పుట్టంగానే కల। శిద్ధం యీకలలోనె అనేకచిత్రవిచిత్రాలు పుడుఛావి । వెంటనే యేమీలేదు। యంతవారూ కలగంచూ వున్నారు। కలరాక మునుపు మూలంలేని యీ గురైరిగే శరీరం యేమీలేదు । గనుక మొదలూకొనాలేక తనకుతానె స్వతసిద్ధమై చలించక వున్నది । సార్వకాలం శరీరంలేకనే వున్నది । గనుక వక్కటైనా వికారంలేదు । శరీరంలేక

Dr K Dayanandaswamy eBooks



వున్నదే క్రియాశూన్యం। క్రియా శూన్యంగనుకనే। పుణ్యకర్మాలులేవు। పాప ఖర్మాలు లేవు। శరీరంలేని యీబట్టబయలు చెయ్యా చెయ్యదు। చేయించా చేయించదు। సార్వకాలం వొక్క తీరె। కోటిమాట్లకూ శరీరంలేని గురుసాం ప్రదాయంకావలె। భ్రాంతిలేకపోవలె। భ్రాంతికి మూలం। మూలంలేని యీ గు ర్తెరిగేశరీరమే కాని మరిహోటి భ్రాంతికి మూలంలేదు। సార్వకాలం శరీ రంలేని బట్టబయలుకు వక్కటైనా భ్రాంతి వున్నదని। యెషువంటివాడూ అనడు। మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు। భ్రాంతిలేదులంటె। యెషువంటి। అవివేకుడూ వివేకుడూ కూడా వొప్పడు। లేనివానికి వున్నదన శఖ్యంకాదు వున్నదానికి లేదనశఖ్యంకాదు। పుట్టని చావనిది। మొదలూ కొనాలేనిది। రాకడా పోకడా లేనిది। సార్వకాలం చలించక। వక్కతీరుగా తనకుతానే స్వతసిద్ధమైవున్నది। సకలదేశాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। ప్రవేశించక। వెళ్ళిపోక యేది వున్నదో అదే శాశ్వతమైంది। అని నమ్మి। కారణంలేక। కార్యాలులేక। తనకుతానేవచ్చి। తనకుతానెవుండి। తనకుతానే యేమీలేదు। గనుక యిషువంటి మూలం లేని యీ గుర్తెరిగే శరీరం నేను అని। బ్రమచేత వున్నారుగనుక। పుట్టనిచావనిది। వృద్ధిపొందనిది। ఒక్క బడనిది। వున్నప్పటికైనా। మూలంలేని యీ గుర్తెరిగేశరీరం మాయావర ణం। వుండంగా। యెంతవారికీ తనకుతానే తీసివేసుకొనేటందుకు శక్యం కాదు గనుక। జ్ఞానమనే భ్రాంతిచాత। యిశ్చవిస్తారం పుడుచుంది। కొంత కొంత ఖర్మాలు ఆచరిస్తూ వుంచాడు। యింతేకాని శరీరం లేని గురుసాం ప్రదాయం వున్నది అని యెరుగక। "అద్వైతమనే అడవిలోపులిని దొరికిం చుకొన్నట్టు దొరికించుకొని। గుర్తెరిగే సచ్చిదానందం నేనుఅని। అనుకుం చూ। మునపటికంటె। రాగద్వేషాలు అధికమై। అద్వైపట్టి। శరీరమనే గుహలో। పెద్దపులివలే। గుర్తెరిగే శరీరం నేను అని। లెస్సా గుర్తెరిగి। ఆవులు రాంగానే। ఆవులను గుర్తెరిగి। కదలక। మెదలక। గుండుకింద నతికి। తప్పున పశువును దొరికించుకోని। ఫలహారం చేస్తూవున్నట్టు।యీ శరీరంలో గుర్తెరిగే చైతన్యం నేను అని। నిశ్చయంగలవారు। ప్రజలను క్లేశపెడుచారు। చైతన్యం చెయ్యదు। చేయించదు। అనుకొంచూ సర్వం గుర్తెరిగి। సర్వం గుర్తెరిగినతర్వాత చేస్తూ వుంఛాడు। మధ్య మధ్యనాకు

Dr K Dayanandaswamy eBooks



కర్తృత్వంలేదు అని అనుకొంచూ। శంకరాచార్యులవారి సిద్ధాంతం' దొడ్డది దొడ్డది। అని అనుకొంచూ। నరకమనే శరీరంలో, గుర్రెరిగే చైతన్యం నేను అనుకోని, నమ్ముకోని। పుట్టలోపాములవలె। వకవేళ్ళపెట్టెలో పాము వలె। భుస్సు భుస్సుమని అనుకొంచూ। కాలంగడిపేవారు। యెవ్వరైనా వొకపెద్దలు, యేమీలేరు। సర్వం వుపాధి ఖర్మం। నేను అసంగుణ్ని। ఖర్మాలు మిధ్య' లేనే లేవు। అవిద్యాకార్యాలు' విహితమైన ఖర్మాలువిడు వరాదు। మనకుకావలె లోకసంగ్రహార్థం।నాకు వున్నాసరె। లేకున్నాసరె చెయ్యకపోతే నలుగురూనెత్తి కొడుచారు"। అసంస్కార్లు కొందరు మాత్రం పనికిరాదు। అని అంచారు। కాశీకిపోయినా మూత్రమే యెక్కువ। గోదావరికి పోయినా మూత్రమే యెక్కువ। రామేశ్వరంపోయినా మూత్రమే యెక్కువ। కృష్ణకు పోయినా వారికీ మూత్రమే యెక్కువ। గోవులది యెంతదొడ్డపుట్టుక। గోవులను మించిన పవిత్రవస్తువలేదు। గోమూత్రం యెంత దొడ్డది। యీగుర్రెరిగేది గోమూత్రం తాగితే కాని పవిత్రంకాదు। బ్రాహ్మడుగోవుకంటె తక్కువ। వీడేమోయీ। ద్విపాదపశువు। యంత। గుర్రెరిగే చైతన్యం నేను అనుకున్నా। గోమూత్రంవలెనె పనికి వస్తుందే। ఛీ। గోమూత్రం యెక్కడ బ్రాహ్మడు యెక్కడ। మూత్రమేకాని పురీషణం పనికిరాదు। పంచగవ్యంకంటె పవిత్రం యేదీలేదు। గోవుల పురీషం పనికి వస్తుంది। తిన్నదల్లా అన్నమే। వెళ్ళిందల్లా పురీషణమే గాని' మనిషిది భ్రష్టది। గోవులదీ। బర్లెదీ। యడ్లదీ। దున్నపోతులదీ। మేకలది। గొర్ల ది। పనికి వస్తుంది। గోవులది శ్రేష్టం అని శాస్త్రంపెండతిని పించింది। మూత్రపానం చేయించింది। శాయరానివి యెన్నివున్నావో అన్నీ శాస్త్రాల చాత। మూలంలేని యీ గుర్రెరిగే శరీరమేచేశి। చేయించింది। పుట్టని చావని బట్టబయలు। యేమీచెప్పలేదు। యేమీచెయ్యదు' సార్వకాలం వక్క తీరె। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం తోచకమునుపు' కేవలం' బట్ట బయలు వున్నది। ఆబట్టబయలు। ప్రవేశించదు। వెళ్ళిపోదు। యీబట్ట బయలులోనే అనేక శరీరాలు వస్తావి' తనకుతానే వుంఛావి। తనకుతానే యేమీలేదు। పుట్టని చావని బట్టబయలుకు జ్ఞానంలేదు గనుక ఖర్మాలులేవు।

Dr K Dayanandaswamy eBooks



గనుక పుట్టనేలేదు। పుట్టవు। భేదంలేనే లేదు గనుక। కార్యకారణాలకు భేదంలేనే లేదు। వచ్చిన శరీరాలు జ్ఞానంతో కూడా వచ్చినవి। గనుక జ్ఞానంతోకూడా యేమీలేదు। జ్ఞాన ఖర్మాలులేవు। యీబట్టబయలుకు రాకడా లేదు పోకడా లేదు। సార్వకాలం వొక్కటీరెగనుక। యీబట్టబయలే క్రియా శూన్యమైంది। పుట్టని చావనిది। "యీబట్టబయలుకు శరీరం వున్నదనితోచా తోచదు। శరీరంలేదని తోచాతోచదు। చేసే వారికే అన్నితోస్తావి"। శరీరం నేన్ను అని చేసే వారికి తోస్తావి। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీ లేదు। అని యేలాగు అంటే ఆలాగుచేసే వారికి। అన్నితోస్తావి"। యదా ర్ధంగా కలలో వచ్చిన యేనుగమేలు కొంటె యేలాగుయేమీలేదో। ఆలాగే మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీలేదు। వారిదివారికే తెలియవలె గాని। యితరులకు శక్యంకాదు। వారితో కూడా వుండి చూడవలె। వారి జాడా కనుక్కోవలె। గాని। లేకుంటె తెలియదు। యిది మహారహస్యం। యీలాగు వున్నవారికి। యిశ్చకు మూలంలేదు। యేనిర్ణయం చేశేటందుకు మూలంయేమీలేదు। వున్నది వున్నట్టూ వుండె। యిటువంటి వారే భ్రాంతికి మూలంలేని వారు। వుపాధి నుంచి అన్నితోచి వుండె। యీశరీరోపాధి నుండి అన్నిపాయ। మూలంలేనియీగు ర్రెటిగే శరీరం। తోచినప్పటి నుండీ భ్రాంతి పుట్టింది। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం। కలలో వచ్చిన మనుష్యులు।మేలుకొంటె యేలాగుయేమీలేదో ఆలాగే।శరీరానకుమూలంయేమీ లేదు। వున్నప్పుడు తన సత్తాపి తనకు। గాని పుట్టనిచావని బట్టబయలు। యీశరీరాన్ని పుట్టించింది కాదు। విడువావిడువదు యీశరీరం తనకుతానె మధ్యవచ్చి। మధ్యపొయ్యేది। యీబట్టబయలు శాశ్వతమైంది। మొదలూ కొనాలేదు। రాకడాపోకడాలేదు। పుట్టుకాచావూలేదు। యెరుకాలేదు। ఖర్మాలూలేవు। వక్కటైనా వికారంలేదు। యిశ్చయెన్నటికీలేదు। శరీరం లేదు గనుక। చలించనే చలించదు। యీకలలో శరీరం తోచంగానే। వెంటనే క్రియశిద్ధం। మాటలచాతకుదురదు। సాధనలుచాతకుదురదు। యిది యీలాగు అంటె। కలలో యెన్నికోట్ల ప్రజలు వచ్చినా। వున్నా। అనేక చిత్రవిచిత్రాలుచేశినా। అనేక పుణ్యాలుచేశినా। అనేకమైన మహాపాతకాలు చేశినా। యెంత భాగ్యవంతులు అయినా। యెంత మంత్రవేత్తలుఅయినా।

Dr K Dayanandaswamy eBooks



యంత దరిద్రులు అయినా। యెన్ని ఏన్గులు వున్నా। యెందరు కొమాళ్ళు వున్నా। అనేక గోవులు వున్న। అనేక మొహిరీలు మూలనురాసులువున్నా। యెంత చదువుకొన్నవాడు అయినా। కొత్తగా శాస్త్రిలుచేశేవాడు అయినా వెంటనే మేలుకొంటె యేమీలేదు అని। తనకుతానె యే సాధనా చెయ్యందే। యాలాగు దృఢం వున్నాదో। అలాగే మూలంలేని యీ గుర్రెరిగే శరీరం కొంచమైనా లేదు। సాధనచయ్యందే దృఢంవుండెనా। వాడె పుట్టని చావని బట్టబయలు। వానికి వక్కటైనా వుపద్రవంలేదు। సార్వకాలంవొక్కటీరె। యెన్ని కోట్లు శరీరాలు వున్నా యీలాగే। నోటఅనేటందుకు। శరీరంయీష త్తూరాలేదు। గనుక। నోరు యీలాగువుండి। యిదే భ్రాంతికి మూలంలేని రాజ మార్గం। సార్వకాలం వొక్కటీరె॥ శి॥అషయితె యిషువంటివారు। కదలరా। మెదలరా। భోంచెయ్యరా॥ యాలాగు వుంచారు॥ గు॥కలలో వచ్చిన ప్రజలు మేలుకొంటె యాలాగు వుంచారు॥ యేమీ యీ షత్తూలేదు। యేమీ సర్వ సూన్యం। అరచేతులో బట్టబయలు వున్నట్టువున్నది। ప్రజలు లేనేలేరు గనుక। వ్యవహారమేలేదు॥ శి॥ యావత్తూ ఆశరీరాలు యాలాగుయేమీలేదో। "అలాగే ॥గురు॥మూలంలేని యీగు ర్రెరిగేశరీరం యేమీలేకుండావిచారించు। విచారిస్తే అదియిది సమమె। నోటప్రసంగాలు మొదల పెడితే। బడిచదువు చదువుకో। లెస్సాచదువు నేర్చుకోవయ్యా। నేర్చుకొని అనంతమైనవేదాలు చదువుకో। శాస్త్రిలు చదువుకో। అనేక యజ్ఞాలు చెయ్యి। చేయించు। మహాపెద్దలు అని అనిపించుకో। కుక్కలవలె మొరుగు। గాడిదవలెకుయ్యి। పందివలె చూచిందల్లా యెగబడితిను। ఆవుల వుచ్చతాగు। పెండతిను। కాశీరామేశ్వరంపో। తిర్థాలు చేస్తూ వుండూ। కొనకు కుక్కకు యేమిగతో। నీకూ అదేగతి। యీ భ్రాంతిలేని రాజమార్గం। సాధనలచాత సాధ్యంకానిది। విచారంచాత అతిశులభమైంది। మొద్దుగాడిదకొడుకులకు। రొండుమొద్దులు। ముందరపెడితే। రుంజుకుంచూవుంధారు। మొద్దులకు మొద్దులేగతి। మహా ఆస్తికులకు। అతి సూక్ష్మప్రజ్ఞావంతులకూ॥ దృష్టాంతం యాలాగు వున్న దో అలాగు తాత్పర్యం చేసుకో। మహాగుహ్యం। మహారహస్యం వుత్కృష్ట మైన గుహ్యమని। యవ్వరితో ప్రపంచం ముచ్చట ఆడక। పారమార్థపు ముచ్చట ఆడక। మహాయుక్తి చొప్పునకాలం కడపినవాడు భ్రాంతిలేనివాడు।

Dr K Dayanandaswamy eBooks



యిది ద్వైతం వలె లేదు। లేదు అని యెగబడి చేసె మార్గం కాదు। గుర్తెరిగే జ్ఞానం నేను అని। ఖర్మాలు లేనేలేవు అని। యెగబడిచేశె రాక్షసకృత్యం కాదు। తత్వము దొడ్డదిఅని। యిరువై అయిదోది। గుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే। అవిద్యాస్వరూపమే నేను అని। చేశేది అవిద్యఅని। యెగబడిచేశినట్టుకాదు। యిరువైయైదోది యెషువంటిదో। అషు వంటిదాన్ని కనుక్కోని। శాంతిచాత వున్నవాడే కృతకృత్యుడు। శ్రద్దా మార్గం కావలిసిన వానికి। గురుకుల వాసం చెప్పినట్టూ। దృష్టాంతం చొప్పిన సూచనచేస్తే। దాష్టాంతి కాన్ని। వుండజూచుకొని। శాంతిచాత ఉన్నది వున్నట్టూ। పడితే సరి। కలలోవొచ్చిన శరీరాలు చూస్తూ వుండంగానే। యాలాగో ఆలాగే। మూలంలేని యీగుర్తెరిగే శరీరాన్ని। తాత్పర్యం చేసుకోవలెను। అషు తర్వాత తాత్పర్యానకు మూలంవుండదు। వడ్లుదంచినట్టు దంతామంటె మెగ్గదు। సాధ్యంకాదు। అగ్నిహోత్రాలవలెమదినిచాత మధించినట్టుకాదు।కాశీనుంచి కావిడి మోసుకోనిరామేశ్వరం పోయినట్టుకాదు అప్పుచేశి అన్నదానం చేసినట్టుకాదు। వున్నది వున్నట్టూపడే యుక్తిని కనుక్కోని। సార్వకాలం శరీరంలేని వారిది। జన్మభ్రాంతిలేని మార్గం। శాస్త్రాలు చదువుకొన్నవారు దున్నిన యెడ్లవంటి వారు। వేదం చదువుకొన్నవారి నోరు। దంచిన రోలుమెదిగినట్టు। మెదిగేమాత్రమెకాని। దృష్టాంతం చొప్పిన।దాష్టాంతికాన్ని వుండజూచుకొనే సామర్ధ్యంకుదరదు। యీశరీరం యెన్నిచదువుకొన్నా చదువుకోనిదిదొరకదు।కుక్కలవలె కూశేది। నక్కల వలె వాదిరేది। యింతేకాని కలలో యెన్నిచదువులు చదువుకొన్నా మేలుకొంటె యేచదువూలేనట్టు। అయి। దృఢంయేమీ లేకపాయెనా యప్పటి శరీరంలేని యీబట్టబయలు। చలించక తనకుతానే స్వతసిద్ధమై వున్నది। యీబయలేకదా అని చూస్తూవుండెనా యప్పటికోతి చాష్టలు తప్పవు। మునుపటివలెనే జీవాఖ్యాక్షరోపాధి అనే దోషస్వరూపమై వుంఛాడు॥

శ్లో॥ జీవః॥ సర్వమలం జ్ఞాత్వా। జ్ఞానద్రష్టేతి
ముహ్యతి। క్షేత్రజ్ఞాఖ్య జీవోపాధిని॥

Dr K Dayanandaswamy eBooks



పుట్టని చావని అచలమైన తనకు । అవివేకంచాత కట్టుకోని । నేను యెరుగుదునూ అని । ఖర్మాలు చేస్తాడు॥

శ్లో॥ సంయోద్యంచవివేకేన । జ్ఞానామీతి ప్రవర్తతే॥
క్షేత్రజ్ఞాఖ్య జీవోపాధి విలయే సతి । కేవలో భవతి॥

అదే తత్వాతీతం జగత్తు । తత్వస్వరూపమె । తత్వాతీతం మహా గుహ్యం । పరమరహస్యం । అందుకే ద్వైతాద్వైత రహితమైన పరమ తత్వం। అనె స్తౌజ్ఞ। తత్వాతీతం యిరువైయారోది। అదేశరీరంలేనిది । అదే పుట్టని చావనిది । అదే మొదలూ కొనాలేనిది । అదే రాకడాపోకడాలేనిది । తనకుతానె స్వతసిద్ధమై చలించక వున్నది । సార్వకాలం యేకప్రకారమే । శరీరంలేంది గనుకనే। సకలదేశాలయందూ । జ్ఞానఖర్మ భ్రాంతిలేక ।వొక్క తీరుగా వున్నది । అదే సార్వకాలాలయందూ । మోక్షభ్రాంతిలేక । వొక్కటైనా వికారం లేక । ప్రవేశించక । వెళ్ళిపోక। పెద్దఘట్టు కదలక వున్నట్టు సర్వత్రాదట్టంగా వున్నది । యెడతెగకవున్నది । అందరికీ అది కావలెనని । అపేక్షకద్దు । దానికి యెవ్వరిమీదా అపేక్షలేదు॥ అందరూనాయందే వుండి। నన్ను కనుక్కోలేరు । అన్ని సాధనలచేత కట్టుబడి । జ్ఞానభ్రాంతిచాతకట్టు। బడి । ఖర్మాలు తరంగాలవలె పుట్టినా కొద్దీతీసివేసుకొంచూ । దేహాభిమానం చాత । గురువు అనె మాట మాత్రమైనా తలువక । సమస్త దేశాలయందూ శరీరంలేక । వున్న గురురూపాన్ని । ఛీ। అని । ఉపేక్షచేసి । వచ్చినగురువుల పేర్లు చెప్పుకోని । లెస్సావండుకోని । మా గురువు సమస్తమైన దేహాలయందూ। పిపీలకాది బ్రహ్మపర్యంతరం సకలదేహాలలో వుండి । సమస్తం భోంచేస్తాడు । అగ్నిహోత్రం వంటివాడు । సమస్తంతించాడు । సకలమైనవి తాగుచాడు। వారికిపాలూవొక్కటె। సురావొక్కటె।వారు సకల శరీరాలలో వున్నారు।వారుగుర్తెరిగే చైతన్యస్వరూపులు। అన్నితిప్పలూ పరబ్రహ్మముకే। గుర్తెరిగే చైతన్యం పరబ్రహ్మంగనుక । గుర్తెరుగక వక్కటైనా తినడు । వొక్కటైనాతాగడు । సర్వం గుర్తెరిగేచైతన్యమె। యిటువంటి గురువు మా గురువు ॥ అని వేషదార్లు చెప్పుకొంచారు । మా గురువు మహాదొడ్డవాడు । రామోపాసకుడు । వారి ఆచారం సార్వకాలం మడితోటె వుండేది । సార్వ

Dr K Dayanandaswamy eBooks



కాలం ధంచేవాండ్లు నూకలు బుక్కుచున్నట్లు। సార్వకాలం నోరు వూరికే వుండదు। యేద్దైనా హోపారాయణ చేస్తూ వుండేది। సార్వకాలం దేవుని మీదనే చింత। దీపారాధన యేలాగు గడచేనని చింత। భక్ష్యభోజ్యాలు యాలాగు జరిగేనని చింత। సంసారంనెత్తి కొట్టినారు। దేవతాశేషంక్షుధా శాంత్తి అయితేసరి। యేమైనా భక్తి దొడ్డది। జ్ఞానం వున్నది అన్నానేనే జ్ఞానం। లేదు లేదు అన్నాజ్ఞానం। స్వాభావికమే। భక్తి దొడ్డది। వైరాగ్యం నెత్తికొట్టినారు। స్వామికి వుత్సవం నడిచితేసరి। యిషవంటి వేషదార్ల జోలియేమి। యీకలలోనే అనేక వింతలు తోచిపాయ। యదార్ధంగా భ్రాంతిలేనిమార్గం జూచుకోని। భ్రాంతిరహితమయ్యే యుక్తి చొప్పునవున్న వాడె ధన్యుడు॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే,

వేదాంత విచారణే। అధఉత్తరభాగే

భ్రాంతి రహిత ప్రకరణన్నామ సప్తమోధ్యాయం

సంపూర్ణము

Dr K Dayanandaswamy eBooks



# ఓం

# అష్టమో ధ్యాయః

## ★ క్షేత్ర క్షేత్రజ్ఞ ద్వయదోష రహిత ప్రకరణము ★

శిష్యుడు॥ స్వామినాకుయదార్ర్థంగా భ్రాంతిలేనిమార్గంసూచన చెయ్యండి॥ గు॥చేస్తావిను । యీకలలో వొక్కమనిషివచ్చె । వచ్చికొంత శేపు వుండె । వెంటనే చూస్తూ వుండంగానే యేమీలేదు । యిది నీకు దృఢమా అనుమానమా ॥ శి॥ దృఢమేకాని । కలలోవచ్చినవి । అయోనిసంభవాలు। యిప్పుడు యోని సంభవాలు యాలాగు ఆయ ॥ గు॥ అష్టైతే విను । కలలోనే స్త్రీ పురుషసంయోగంకాలేదా । ఆలాగే గర్భిణీ కాలేదా। ప్రసూతి అయ్యి। పిల్లలు పుట్టరా । పెద్దవారుకారా । వడుగులు కావా । వివాహాలు కావా । మళ్ళా కొడుకులూ బిడ్డలూపుట్టరా । ధొరతనం చెయ్యరా । బిక్షం యత్తరా । దానికి మూలం యేమీలేదు । దీనికి మూలం యేమీలేదు । నీకు యేమైనా యెక్కువ తక్కువ తోచెనా చెప్పు । భ్రాంతి మేలుకొన్నదాకా తప్పదు । వున్నంత శేపూ యీకల నిబద్ధివలె । వుంచుంది । వెంటనే గుర్తెరుగు చుండంగానే । యేమీలేదు । ఆలాగే గర్భిణి అయింది । నీవే గుర్తెరుగుదువు । కొనకు చస్తేయేమీ లేదని నీవే గుర్తెరుగుదువు । కలకూ దీనికి యెక్కువ తక్కువ యేమియేమీయెక్కువ తక్కువ లేదు। సరేకదా ।నీకు వొక్కభ్రాంతివున్నది। అది పోకడపెట్టుకుంటివే నీకంటె అధికులులేరు॥ శి॥అది యెటువంటిది। సూచనచెయ్యండి॥ గు॥చేస్తాగాని యెక్కువప్రసంగాలుచెయ్యవుగదా॥ శి॥యింత్త

Dr K Dayanandaswamy eBooks


మీకు భయంయేమి । ప్రసంగం । పుట్టకుండా సూచన చెయ్యండి॥ గు॥నేను చయ్యంగానే యేమీ । నీవు కనుక్కోవలె॥ శి॥ వున్నట్టు చెప్పితేయేము వంటి మొద్దుకూ వినంగానే । తనకుతానే తోస్తుంది॥ గు॥ నీమాటసరెకాని । యీకలలో వచ్చినశరీరాలు । మనకు యిపుడు కానుపించే శరీరాలు । సమానమా। యక్కువతక్కువా॥ శి॥ యేమీయెక్కువ తక్కువలేదు। యిది హోసూటిదే॥ గు॥ యిదిఅందరికీ యెరుకేకదా॥శి॥ యెరుకే॥గు॥అప్పైతేనీవు యేమి॥ శి॥ నేనా। నేను యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరమును । కలలోవొచ్చినశరీరమునకుమూలం యేమీలేదు॥ శి॥యవ్వరిసత్తాచాతవున్నవి॥ గు॥వాటికవ్వే। వీటికిసత్తా యెవ్వరిదీలేదు। వాటివలెవీటికి యెవ్వరి సత్తాలేదు। వీటికి యివ్వే । యీ శరీరాలను రమ్మనే వారులేరు । పొమ్మనే వారులేరు । వుండుమనే వారులేరు । విచారించని మూఢులు । వీటికి మూలం వున్నదని భ్రాంతిచాతవున్నారు। విచారిస్తే అందరికీ మూలంలేదని యెరుకే॥ శి॥అప్పైతె శరీరం । కలలో వొచ్చిన శరీరాలవంటిదే । కానుపించే శరీరాలవంటిదే। యీలాగైనా వొక్కటె। కలలోవొచ్చిన శరీరంవంటిది అయినా యేమీలేదు॥ గు॥అప్పైతె నీకుశరీరం వున్నట్టాలేనట్టా। శి॥మేలుకొంటె యేమీలేదు । కొంచెమైనా లేదు । యేమీలేదు । యీశరీశం యేమీలేదు॥ గు॥యెప్పుడు చస్తేనా ॥ శి॥ఛీ । యెప్పుడువిచారిస్తే అప్పుడే। గురుకటాక్షంచాత యేమీలేదు । నిబద్దే। నిబద్దే। యిందుకు అనుమానం యేమీ లేదు॥ గు॥అయినా కొనకు చస్తే యేమీ లేదుఅంచారు॥ శి॥అలాగైతె గురువు యెందుకు । విచారానకు ఫలంయేమి । చచ్చిన తరువాత భ్రాంతిరహితం యెవ్వరికి॥ గు॥ఛీ । అది మాట కాదు। చచ్చేది యేమి । మొదలు యేమీలేదు । కొనకూ యేమీలేదు । యీలాగు అందరికీ సమానమే । గురు మూలంగా విచారించినవారికి । యెవ్వుడు విచారిస్తే అప్పుడే । మూలం లేని యీ గుర్తెరిగేశరీరం యేమీలేదు । యీలాగు॥ శి॥ సరే। సరే।యిందుకు అనుమానం లేదు ।గురు స్వామీ నాకు రెండు అబద్ధాలుతోస్తావి॥ గు॥యేవ్విఅవ్వి। శి॥యేవిఅవ్విఅనగా సుషుప్తి అనే మాట।మరణంఅనేమాటా।అదియేలాగు।గు॥మూలంలేనియీగుర్తెరిగేశరీరంయేమీలేకుంటె యేమో॥శి॥సరేఅది జాడే॥ గు॥సుషుప్తిఅని మరణంఅని మందికల్పించినారు।

Dr K Dayanandaswamy eBooks

యింతేకానివున్నదివొక్కటె। మూలంలేని యీగుర్తెరిగేశరీరంవున్నంతశేపూ కలే । గురు మూలంగా కలలో వచ్చిన శరీరాలు । యెరుక తోటి వుండం గానే యేమీలేదు । అని తనకు తాను యేలాగు దృఢమో। "అలాగే గురు మూలంగా మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదని తాత్పర్యమాయ। నా । అదేమేలుకొనుట । యింతేకాని వక్కటైనా అవస్తలేదు । స్వప్నావస్త గురువు మేలుకొలుపితె అదే జాగ్రత యింతేకాని నాలుగు అవస్తలులేవు యీ శరీరం వక్కటె । నాల్గు శరీరాలు అబద్ధం। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం స్వప్నావస్త। గురుకటాక్షంచేత మేలుకొంటె అప్పుడే జాగ్రత। యింతేకాని యెక్కువ ముచ్చట్లు యేమీలేవు"॥ శి॥స్వామీనాకుచాలు॥ మీరు కష్టపడితిరి । శిష్యుడు మొద్దు యేమో అని । బహుభయపడితిరి। యిమ వంటి ముచ్చట యెవ్వరికైనా దృఢంకాక పోయ్యేనని । మీరు భయం విడువండ్రి । యంతమొద్దులు అయినా అనాయాసంగా । తనకు తానె దృఢం అవుచుంది॥ గు॥యేమైనా ఆయాసం వున్నదే॥ శి॥అతిసులభం ॥ యిమవంటి సులభం వున్నదని యెన్నడూ వినలేదు । మహాకఠినం వున్నదని విన్నా అనేక సాధనలు చేశినా । విన్నా । యిప్పుడు విచారించుకొంటె । గట్టుకు మోసిన కట్టెలెవలె వున్నది । వక్కసాధన అయినా అక్కరకు రాకపాయె సముద్రం కాళ్ళచేత నడిచి పోయినట్టు ఆయె॥ గు॥ శాబాసు॥ గురువుఅంటె యీలాగు వుండవద్దా । శాబాసు॥ శి॥అయ్యా సత్యం యవ్వరూ నమ్మరు । అబద్ధాలు మహానిబద్ధి అనిపిస్తుంది। వారు యెంతవారు అనిపిస్తుంది । వున్నది వున్నట్టె సాధనలు లేకుండా । అనాయాసంగా చెప్పి సూచన చేసినవారికి । యేమైనా యిత్తామంటె ।..ఔ । వారికి యేమికావలె । మనకు యేమివున్నది। యెక్కడికక్కణ్నే అనిపిస్తుంది । యెన్నడైనా స్వయంపాకమైనా యిత్తా। మంటె । అనుకూలపడదు । అబద్ధాలు చెప్పిన వారిఖర్మం మంచిది । గనుక బుద్ధిపుట్టింది। వారికిప్రాప్తివున్నది॥ గు॥బహూవిద్యాభాత్నహి॥ శి॥అన్నమాట యెదార్థంవలె వున్నది। యిది యేమోకాని అధికంకు ప్రయత్నంచేశినా ।వారిక్కి ముట్టదు। యిది యేమోకాని। వారికే ప్రాప్తిలేదో మనకేభాగ్యంలేదో। అన్నా। యీవింతతెలియదు।స్వామీనాకుచాలు చాలు॥ గు॥యింకాయేమైనా అడుగుమా॥

Dr K Dayanandaswamy eBooks



శి॥యిశ్చలేదు । నేను యేమి అడుగుదు ।శ్రవణంచేశేటందుకు మూలంయేమీ లేదు । మననంచేశేటందుకు మూలంయేమీలేదు । ధ్యానంచేశేటందుకు శరీరం కొంచెమైనా లేకుండాచేశె । యేదిచేశేటందుకు మూలంయేమీ లేదు । వున్నది వున్నట్టే వుండె । సకలనిర్ణయాలు చేశెశరీరంకొంచెమైనా లేక పాయె । వున్నబట్టబయలుకు । యెరుకాలేదు । ఖర్మాలూలేవు । అని । వున్నప్పుడు అందరికీ యెరుకే । శరీరంలేనిదేవుండె । గనుక । యేనిర్ణయం చేశేటందుకు మూలం యేమీలేదు । వున్నట్టు తెలిస్తె చచ్చినట్టు పడివుండవలె । నన్న మాటకొంచంనయంవలె సూటిగా వున్నది । చస్తే శరీరం యాలాగు యేమీ లేదో । ఆలాగే గురు మూలంగా విచారిస్తే । కలవచ్చిన యేనుగమేలుకొంటె యెలాగో ఆలాగే । మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు । మళ్ళా యేమీ అనేటందుకు కలలో యేనుగకొంచమైనా యేమీ లేదుగనుక । ఆలాగే యీశరీరం యేమీలేదు । అని సూచన చెయ్యంగానే యెప్పటి పరిపూర్ణ । అనె బట్టబయలు వుండె । తనకు అశఖ్యం । యితరులకు యేమిజాడవచ్చె యీలాగు గురుస్వామి యొక్క మహత్తు వున్నదని । యిషువంటి గురు సాంప్రదాయం । యేభాష్య శిద్ధాంతాల చాతవస్తుంది । చదివిచదివిచచ్చేదే కాని। యేచదువుచాత యీలాగు వ్యవహారం సూన్యమయ్యేటట్టు పడదు । అందుకే అందరికీ । శరీరమనె బ్రహ్మరాక్షశిపట్టి । వీభూతి కొందరికి పూయిస్తుంది । తిరుమణి । తిరుచూర్ణం। కొందరికి పెట్టిస్తుంది । కొందరికి భాగవతమనె గొడ్డలివలెపెడుచుంది । కొందరికి నిలువెల్లా । ముద్రలు ధరింపజేస్తుంది । కొందరికి యేమీలేక । ఉత్తనుదుట వుంచుతుంది। కొంద రికి కుంకుమ । కొందరిని సన్యాశుల । కొందరిని ఆహితాగ్నుల । కొందరిని వుపాసకుల । కొందరిని లింగధారుల । చేశి । అందరినీ యీ మూలంలేని యీగుర్తెరిగే శరీరమనె పరబ్రహ్మ యిన్నితిప్పలా పెడుచూవున్నది । గుర్తెరిగే చైతన్యానకు వొక్కటైనా వికారంలేదని । అనుకొంచూ । యిన్ని గుర్తెరిగే చేష్టలు చేసుకొంచూ । యిదెబ్రహ్మఅనెరాక్షసి । దీన్నివిడిపించే వారు । యెవ్వడైనా వున్నాడో లేడో । దేహమనె చెట్టుకు శంకరాచార్యులు అనె సన్యాశి । గుర్తెరిగే జ్ఞానమనె చైతన్యాన్ని । కట్టివేశినాడు । వేశిన మాత్రమె కాని । వుంటె వుంచుంది । లేకుంటె మూలంలేని యీగుర్తెరిగే

Dr K Dayanandaswamy eBooks



శరీరం యేమీలేదు। కలలోవచ్చిన శరీరంమేలుకొంటె యేలాగు యేమీలేదో। ఆలాగే యీమూలంలేని యీగురైరిగే శరీరం యేమీలేదు। నామరూపం లేనిది తనకు తానె చలించక స్వతసిద్ధమై సార్వకాలం। వొక్కతీరుగానే వున్నది।మూలంలేని యీగురైరిగే శరీరంయేమీలేక పొయ్యేది। స్వభావం। యిటువంటి చంచలమైన శరీరాన్ని సత్యమని నమ్మి। మూలంలేని యీగురైరిగే శరీరమె నేను అని। బ్రహ్మానుభవంచాత। సకల అనుభవాలూ చేస్తూ। అనుభవవేదాంతులమని చెప్పుకొంచూ। అచలం యొక్క జాడా యెరుగక। అచలమందే వుండి। అచలంలోనె సంచారం చేసుకొంచూ। అచలంమాకు యెన్నటికైనా జాడదొరికేనా అని। అనుకొంచూ। సుఖదుఃఖం సార్వకాలం అనుభవించుకొంచూ। వేదాంతకాలక్షేపంచాత। అనేకమందిక్లేశపడుచూయున్నారు। శరీరంలేని గురుసాంప్రదాయం కనుక్కొని। సుఖదుఃఖరహితులము కావలెనని। యెవ్వరికీ యిశ్చలేదు। శీఘ్రంగా యేలాగు భ్రాంతిలేక పొయ్యేనని। ప్రయత్నంచా యక। సాధనలచాతక్లేశపడుచూవున్నాడు। గురుశేవచాత। అత్యంత గురుసాంప్రదాయం గల వార్నిజూచి। విద్వాంసుల యొక్క। శిష్యసాంప్రదాయం చూచి। యే శిద్ధాంతం చొప్పునా తగులక। మహాద్వైత సాంప్రదాయం। బేదాబేదరహితమైన। గురుసాంప్రదాయంజూచి। వారిసహవాసం శీఘ్రంగా జేశి। కనుక్కొనెనా। భ్రాంతిలేని వాడు అయ్యి। సార్వకాలం యేకప్రకారంగా। యేలాగు వున్నాడో। ఆలాగే వుంటాడు। మూలంలేని యీగురైరిగే శరీరం చాత సాధిస్తామంటె। యిటువంటి అనేక కోట్లశరీరాలు సాధనచేశినా। పరిపూర్ణందొరుకక। కొనకుకొన్నాళ్ళు। నేను గురైరిగే జ్ఞానమనే బ్రహ్మము నేను అనుకోని। సకలసుఖదుఃఖాలు। సకలభ్రాంతులూ వదలక భంగపడి। కొనకుయేమీలేక పోతారు। యిటువంటి దగాపనులు మా మార్గంలో లేవు। యేమీలెస్సా। సమాధానంగా జూచి విచారించుకోని। పుట్టని చావనిది యీ బట్టబయలు అని మేముఅన్నాము। యీవుత్తబట్టబయలే మొదలూ కొనా లేనిది అనిఅన్నాము। యీ బట్టబయలే అచలము అన్నాము। యీ బట్టబయలుకు యెరుక లేదు గనుక। ఖర్మాలు పుట్టనే పుట్టవు

Dr K Dayanandaswamy eBooks



అన్నాము । యీబట్టబయలుకు శరీరం లేదుగనుక । సార్వకాలం భోంచయ్యేదు అన్నాము । యీ బట్టబయలే క్రియాశూన్యము అన్నాము । యీబట్టబయలు తనకు తానె స్వతసిద్ధమై సార్వకాలం వొక్కతీరుగా । సకలదేశలయందూ వున్నది అన్నాము । యీబట్టబయలె సార్వకాలాల యందూ । వొక్కతీరుగా వొక్కటైనా వికారంలేక । వున్నది అన్నాము । సార్వకాలాలు అంటె । యీశరీరంరాకమునుపు । మూలంలేని యీగుత్తెరిగే శరీరం వుండంగానూ । యీగుత్తెరిగే శరీరం యేమీలేకపోయినా । యీబట్టబయలు వొక్కతీరుగా చలించక । సార్వకాలం వొక్కతీరుగా వున్నది । "యీబట్టబయలుగాక మరిహోటి వున్నదని । యీబట్టబయలు యెరుగదు । యీబట్టబయలును జ్ఞానచక్షుస్సుచాత । వుండజూచినవాడు । భ్రాంతిరహితుడు అవుథాడు । యీబట్టబయలుకు మరిహో బట్టబయలులేదు"। అని అందరికీ నమ్మిక కద్దు । మనకు చడనేలేదు । యెంతదూరం పోయినాయెడతెగక । అంతటాదట్టంగా యెక్కువ తక్కువలేక । మనము పోకమునుపే । ముందర ముందర స్వతసిద్ధమై వున్నది । యిషువంటి బట్టబయలు వున్నదో లేదో అని యిషువంటిమనిషికి సంశయంలేదు। యీశరీరాలు బట్టబయలు వలన పుట్టవుగదా ; కదిలినా। మెదలినా। వ్యవహారమేలేదు। యిషువంటి గడ్డి తినేవాడు అయినా। యీబట్టబయలువలనపుట్టినదనడు॥శి॥అనడుగాని।స్వామి। యీ శరీరాలు అనేక ప్రకారాలుగా వున్నవి । యీలాగు నిర్మాణాలు ఆయ। హో శరీరంవలె హో శరీరంలేదు । యెద్దు హో తీరుగా వున్నది । యెనుపోతు హోతీరుగావున్నది । గుఱ్రముహోతిరుగావున్నది । గాడిదహోతీరుగా వున్నది । యేనుగవొకతీరుగావున్నిది । లొటిపిటి హోతీరుగావున్నది । యెల్క హోతీరుగావున్నది । పంది హోతీరుగావున్నది । పాముహోతీరుగా వున్నది । తేలుహోతీరుగావున్నది। కాకిహోతీరుగావున్నది । గద్దహోతీరుగా వున్నది । పశులప్రకారాలు అనేకవిధాలు । వ్రాయ శఖ్యంకాదు । యిన్నివిధాలు యెవ్వరుచేశిరి । యెవ్వరినుంచి ఆయ । యవ్వరి సత్తాచాతవుండె । కొనకుయెవ్వరి వలన లయం ఆయ । యీ ముచ్చట మాకు సమాధానం అయ్యేటట్టు । అందరూ సరే సరే అని సంతోషపడేటట్టు । వెంటనే భ్రాంతి పొయ్యేటట్టు । అనేక సాధనలు లేక । వక్కసారి వినంగానే । తనకుతానే

Dr K Dayanandaswamy eBooks


ధృఢం అయ్యేటట్టు । అనేక సాధనలులేక । మళ్ళా సంశయం పుట్టేటందుకు మూలం యేమీలేకుండా । సకలభ్రాంతులూ తోచకుండా । శీఘ్రంగా మాకు సమాధానం అయ్యేటట్టు । దయచేసిచెప్పండి । చెప్పుచూవుండగానే । మాకు సమాధానం అయ్యేటట్టు। దయచేసిచెప్పండి। చెప్పుచూ వుండంగానే । మాకు సమాధానం కావలె । మహా త్వరగా శ్రవణం చెయ్యండి॥ గు॥ నీకు మహా తీవ్రం॥ శి॥ తీవ్రం అంటే మీరే అనేకమాట్లు యిదేకలా । యిదేకలా । అని చెప్పితిరి గనుక । దీన్ని నమ్మరాదు అని । తప్పున మీరేమేలుకొందురో, మీవంటివారిని । యెన్నటికి చూచేమో । అనుకుంచూ వుంటిమి । తప్పున మీకు మీరే వస్తిరి । కనుక । వేగిరం చిక్కు విందామని । యిశ్చపుట్టింది॥ గు॥సరెకానినేనుమేలుకొంటె నేనుయేమీలేదు । నీకు యేమీ॥ శి॥నాకు వినిపించేవారుయేరి॥ గు॥ సరె అందుకా । అవ్షైతె విను । నీవు యేమీ?॥ శి॥నేనా మూలం లేని యీ గుత్తెరిగే శరీరాన్ని నేను॥ గు॥ సరె యీ బట్టబయలుకు వక్కడైనా యెరుక వున్నదా॥ శి॥దానికి యేమియెరుకదానికి యెరుకలేదు । యిన్ని శరీరాలు రాకమునుపే అదివున్నది । యీ శరీరాలు వచ్చింది యెరుగదు । పోయిందీ యెరుగదు । అది అవాంతర ధౌరతనం । యీ బట్ట బయలువలెనె। శాశ్వతమైందికాదు। దీనికి వొక మూలం వున్నదికాదు। యీ శరీరం తోచినప్పటి నుంచీ ; అన్నికండ్ల పడుచూ వున్నవి । యీ శరీరం యెప్పుడూ యేమీలేదు । అని తనకుతానెయేమీ లేనట్టు । యెప్పుడు విచారిస్తే అప్పుడే యేదీ తోచదు । యీ శరీరం తనకుతానే యేమీలేకపోవలె । కొనకు చస్తే యేమీలేదు అంఛారు॥ గు॥ఛీ । ఆలాగుకాదు । చావులేకనే। యీ శరీరం యేమీలేదు । యీ శరీరానకు మూలం యేమీలేదు । కొనకు ఛావు యెక్కడిది? । చావు అని మాటమాత్రమే। సుషుప్తి అన్నట్టు । ఛీ।ఛీ । ఆ మాటలు విడువు । యీ శరీరం యేమీలేదు । లేకుంటె మంది సుషుప్తి అన్నారు । మళ్ళా యేమీలేకపొతే మంది మరణం అన్నారు । యింతేకాని విచారిస్తే యీ శరీరం యొక్కరాకడాకు మూలంలేదు । వునికికీ మూలంలేదు । పోకడకూ మూలం లేదు । యీ శరీరానకు స్వభావం । వున్నట్టు వుండేది । వెంటనే యేమీలేదు । సరేకాని । యివ్వుడు యెన్ని విధపు శరీరాలు వస్తావో,

Dr K Dayanandaswamy eBooks



అప్పుడు కలలోయిన్ని విధపు శరీరాలు చూస్తావుగదా॥ శి॥ఆహా చూడనే చూస్తా। లెన్సా గుర్తెరుగుచూ । ఆశరీరాలూ నేను కొంత శేపూ ముచ్చట్లాడు ఛామ। యింతాఅనేక వింతవింత శరీరాలు అనేకచిత్రవిచిత్రాలు। లెన్సా అవి మమ్మలను గుర్తెరుగు । మేము వాట్ని గుర్తెరుగుదుము । మాకూ వాటికీ కొంచమైనా యెక్కువ తక్కువ లేదు॥ గు॥రెండూ సమానమే। గుర్తెరుగు చూవుండంగానే । ఆ శరీరాలు గుర్తెరిగే చైతన్యంతో కూడా యేమీలేదు, ఆశరీరాలు యీ శరీరాలు రాకమునుపే । గుర్తెరిగే చైతన్యమనె జ్ఞానం, అనేక చిత్ర విచిత్రమైన ఖర్మాలు లేని యీ బట్టబయలు యప్పటి వలెనె వున్నది । యీలాగువున్నది ఆలాగే వున్నది । యీ శరీరం ఆ శరీరాలు యెన్ని । యెన్ని తిప్పలు బడ్డా । యేమీ అనదు । చూడబోయితే । యీబట్ట బయలులోనే ప్రపంచం వున్నది । యీప్రపంచానకూ । యీ బట్టబయలుకూ। యేమీసంబంధం లేదు । యీ బట్టబయలుతాను చెయ్యా చెయ్యదు । చేయిం చా చేయించదు। తానే తాను అయివున్నది। సరెకదా॥ శి॥సరె॥ గు॥యిప్పుడు నీకు వొక్క దృష్టాంతం చెప్పుఛావిను ।యీ కలలో శరీరం వస్తే భ్రాంతి॥ శి॥స్వామీవచ్చె శరీరాలు యీ శరీరంకంటె వేరేనా । యీ శరీరమె అనేక శరీరాలు అయిందా॥ గు॥మూలంలేని యీగుర్తెరిగే శరీరానకు। నానా విధపు శరీరాలు తోచినవి । యీ శరీరం కంటె వేరెవేరెతోచినవిగాని । యీ శరీరం కంటె వేరేకావు । యీ శరీరం అనేక చిత్ర విచిత్రాలు అయింది । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతశేపూ । చిత్ర విచిత్రపు శరీరాలు తోస్తావి । యింతేకాని వచ్చేటందుకు మూలం యేమీలేదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరానికే కల్పించే సామర్థ్యం । యీలాగు అవాంతర పిశాచంవలె వున్నది। తల్లిగారి పిశాచంగాదు । తండ్రిగారి సంబంధం వలన వచ్చిన పిశాచంకాదు । చుట్టాలదికాదు । అత్త గారి సంబంధందికాదు । కాశీకి పోంగా తోవలో అడ్డంతగిలిన బ్రహ్మరాక్షశి వలె వున్నది । బ్రహ్మరాక్షశికాదు । మద్య యీ కలలోనే సన్యాశివచ్చి । బ్రహ్మ అనే రాక్షసి అనే పేరుపెట్టి । మందికి తగులపెట్టి పోయినాడు । వున్నబట్టబయలుకు । గుర్తెరిగే జ్ఞానమే లేదు గనుక । యే ఖర్మాలులేక ।

Dr K Dayanandaswamy eBooks



పేరూరులేక । తనకుతానే స్వతసిద్ధమై చలించక । సార్వకాలం వొక్కటీ రుగా వున్నది। యీ బట్టబయలుకు శరీరం లేదు కనుక । వక్కటైనా తోచదు । సకల భ్రమలకూ మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె । యీ శరీరంలేని వారికి యేమితోస్తుంది అన । మూలంలేని యీ గుర్తెరిగేశరీరం లేని। బట్టబయలుకు యెమీ యెలాగు తోచదో। ఆలాగే దృష్టాంతం యెలాగో। ఆలాగే దార్ష్టాంతికమని । సూచనకాంగానే । పుట్టని చావని బట్టబయలే వుంచుంది । అని అన్నారు మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలేనివారి సహవాసం చేశి చూడవలె । చూస్తేయాలాగు తోస్తుంది । విచారించవలె । "విచారిస్తే దార్ష్టాంతికం సూచన చేస్తారు । చేస్తే తాత్పర్యం చేసుకోవలె । చేసుకొంటె । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతశేపూ తోస్తూనే వుంచుంది । తోస్తూ వున్నకొద్దీ । భ్రాంతి విడువదు । భ్రాంతి విడువకపోతే విచారానకు ఫలం యేమి । వున్న యీ బట్టబయలు తానుపుట్టదు । పుట్టించదు । యీ బట్టబయలుగాక । మరిహొగటి । శాశ్వతమైందీ। వొక్కటైనా వికారం లేనిదీ । మరివొకటిలేదు। యీశరీరం మధ్యనే తోస్తుంది । మధ్యనే యేమీలేదు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరానకు । సర్వం తోస్తుంది । యీ శరీరం యెప్పుడు యేమీలేకపోతుందో । అప్పుడె యేమీ తోచదు । యీశరీరాన్ని । కలలోవొచ్చిన యేనుగమేలుకొంటె యేలాగు యేమీలేదో । ఆలాగే యీశరీరాన్ని చూడవలె । ఆలాగు తాత్పర్యం । అత్యంతశూన్యంగా విచారించవలె"। విచారించక । కలలోవచ్చిన యేన్గను పుణ్యానకు అమ్ముకొంటె । పదివేలరూపాయలు వస్తావని ఆశపడెనా । మేలుకొంటె యేమీలేదు । ఆలాగే యీమూలంలేని యీగుర్తెరిగే శరీరంచాత । యేమిసాధనచేశినా। కలలో వచ్చిన యేన్గకు ఆశపడితే । అమ్ముకొనేటందుకు యెంత ఆశవుండునో। ఆ ఆశవలెనే । మేలుకొంటె యేమీలేదు । తనకుతాను దురాశయని । యెరుగకనే యెఱుగు । ఆ దురాశవంటిదే । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంచాత సాధించుతాను పుట్టనిచావని బట్టబయలును అని ఆశ । వూరికే కలలో వచ్చినట్టు తోచింది రానూ లేదువుండనూలేదు । యేమీలేదు॥

Dr K Dayanandaswamy eBooks



శి॥ సరె సరె। యేమీలేదు। యిది యదార్థమే। గురువు అంటె యీలాగు వుండవద్దా॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే।
వేదాంత విచారణే। అథఉత్తరభాగే।
భ్రాంతిరహిత ప్రకరణన్నామ।
అష్టమోధ్యాయం।
సంపూర్ణము
శ్రీ సద్గురు చరణారవిందార్పణ మస్తు॥

శ్రీ గురుభ్యోనమః

# నవమోధ్యాయః ప్రారంభః
# ఆత్మానాత్మ ద్వయదోషరహిత ప్రకరణం

గురు॥ మూలంలేని యీగుర్రెరిగే శరీరానకు। మూలంయేమీలేదు। గనుక। వున్నట్టు వున్నాగాని। మూలంలేని యీగుర్రెరిగే శరీరం యేమీలేదు। అని। కలలోతోచింది। కలలో యేమీలేదు। అనికలదోచిన శరీరాలు। వెంటనే

Dr K Dayanandaswamy eBooks

యేమీచింతలేక । సర్వశూన్యమై పాయను । గనుక , ఆలాగే మూలంలేని యీగు రైరిగే శరీరం । కొంచెమైనా యేమీలేకుంటె । పరమశాంతి తనకు తానే అవుచుంది । సాధనల చాతకాదు । కలలో వొచ్చినట్టు । మూలంలేని యీగు రైరిగే శరీరం నేను అని తోచింది । తోచిన మాత్రమేకాని । శరీరం అయ్యేలేదు । సార్వకాలం శరీరంలేని పరిపూర్ణంస్వభావంచాతనే వున్నాడు। యిల్లు యాదివస్తే । నాయిల్లు । అని యీశరీరంపోచుంది । యెప్పుడైనావో వేళ్లనాకొడుకుయని యాదివస్తుంది । నాభార్యా అని యాదివస్తుంది । సార్వ కాలం పుట్టనిచావని పరిపూర్ణం స్వభావమే । సార్వకాలం యీ మూలంలేని గు రైరిగే శరీరమె అయ్యి । వుంటె । సార్వకాలం యెరుకేవుండు । సార్వ కాలం ఖర్మాలు చేస్తూవుండు । మధ్యతగులుచుంది । మధ్యనే యెమీలేదు । సార్వకాలం మొదలూ కొనాలేని అచలమేకాని । మూలంలేని యీగు రైరిగే శరీరం నేనేమో అని ఆశపడ్డాడు । ఆశపడితే తాను అనుకొన్నట్టూ యేది అయింది। తానుహోటి అనుకొంటె । వున్నది హోటి। రాజమార్గం వుండగా, అడవికి పొయ్యేత్రోవలే । మూలంలేని యీగు రైరిగే శరీరం నేను యేమో అనుకొన్నా॥ శి॥యిప్పుడు యెంతవారైనాతోపతప్పేదికద్దు। యవ్వరైనాయిది బాటకాదని । రాజమార్గంలో పడవేస్తే । మాళ్లా చిల్లరత్రోవలనమ్మనట్టు । మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదని । చెప్పితె । పుట్టనిచావనిది । మొదలూకొనాలేనిది । రాకడాపోకడాలేనిది । తనకు తానే స్వతసిద్ధమై చలించక వున్నది । సార్వకాలం యేకప్రకారంగా వున్నది । దానికి ప్రబం ధం । మూలంలేని యీగు రైరిగే శరీరమె । మరిహోటిలేదు । తనకు తానే కలతోచినట్టు । తనకు మూలంలేని యీగు రైరిగే శరీరం తోచింది । యీ తెరతీశె । గురుసాంప్రదాయం కోట్లలోపల వొక్కరు వున్నాడో లేదో । వారి సహవాసంచేశి చూచే దాకానమ్మరాదు । తెరఅయితె గాలికి । యెగసి పొయ్యేను । శరీరాన్ని ఘట్టిగా రాళ్లగోడవలె నిల్పేవారు కొందరు । గోడవలె నిల్పిన వారు కొందరు॥ అందుకె॥ శంకరాచార్యుల సందూ మా సందూ మూలంలేని యీగు రైరిగే శరీరమనె బట్టతెరవున్నది॥ గనుకమేము పరమపదమనె వైకుంఠము బట్టతెరవేశినట్టు । మూలంలేని యీగు రైరిగే

Dr K Dayanandaswamy eBooks

శరీరంలేని । ఆచార్యకటాక్షంచాత । నిర్హేతుక జాయమానా కటాక్షం । గలిగినా । యీబట్టతెరదీస్తే అంతా వైకుంఠమే । రెండో ప్రతిమలేదు॥ వైకుంఠంలోనే అనేక ప్రతిమలు వున్నావి । వైకుంఠమును యెరుగవు । బట్టతెరవున్నది । తానుతీసుకోలేడు । తనకుతానుపోదు । సామాన్యులు తియ్యలేరు । బట్టతెరవలె । మూలంలేని యీగు త్రైరిగే శరీరం వున్నది । యీతెరదీస్తె । సకల దేశాలయందూ । ఈశ్వరుడు వున్నాడు । ఈశ్వరునకూ కుంఠితంగాని వైకుంఠానకు వేరులేదు । సకలదేశాలయందూ వైకుంఠం వున్నది । యెక్కడను అంటే అక్కడనే విష్ణువు । వున్నాడు । యీరహస్యం యెవ్వరికీ తెలియదు । విష్ణుమాయ యని ప్రశిద్ధికద్దు । అరిచేతులో వైకుంఠం వున్నది। ఆచార్యకటాక్షం గలిగి। మూలంలేని యీగు త్రైరిగే శరీరమనె తెరదీస్తె । కుంటితంగాని వైకుంఠం తనకు తానె స్వతసిద్ధమై చలించక । సార్వకాలం యేకప్రకారంగా వున్నది । యేశిద్ధాంతంనమ్మినా । మూలంలేని యీగు త్రైరిగే శరీరంలేని రాజమార్గంకాదు । మూలంలేని యీగు త్రైరిగే శరీరం నిల్వుకోని । యేమిజెప్పినా । మునపటిగాడిదవాలకం పోదు । అందుకే । మొట్టమొదట బయలు వున్నది గదా అని నిత్యానూరు మాట్లు పది దినాలు చెప్పవలె । ఘట్టిగా వున్నది అని పదకొండో । నాడు అనెనా । వీడు ఘట్టివాడె అని । వాణ్ణి దగ్గర వుండు మనవలె । వుండిశేవ వంచనలేక చేశెనా । భ్రాంతిలేని మార్గం సూచనచాయవలె । మొద్దుఅయెనా వేగిరం సూచన చెయ్యకూడదు । చేస్తెవ్యర్థం అవుచుంది । వెయ్యిమార్లు వుపదేశం చెప్పివుంచవలె । శరీరంలో కొంతనిబద్ధి అని చెప్పినా ఆ గురువు పుత్రమిత్ర కళత్రాదుల తోటినిర్మూలమై । వంశక్షయమైపోధాడు అని । "భరద్వాజులు పలికినాడు।" యేమని అంటె॥

శ్రు॥ సమూలో హవా ఉపరి శిష్యతి । యోదృత మభివదతి ।
తస్మాత్ హమ్య నృతం వక్తుః॥

అని 'ప్రశ్నో పనిషత్' నందు వున్నది । అందుకే । ఛీ । అని యెవ్వరికీ అబద్ధాలు చెప్పకూడదు । అధికారి అయితే నిజం సూచన చేశేది । మూలంలేని యీగు త్రైరిగే శరీరంనకు సార్వకాలం జగత్తుతోచెది స్వభావం

Dr K Dayanandaswamy eBooks

తనకు తానె తోచింది। అందులో యెంతమంది సన్యాసులు తోచినారు। వారు గుత్తెరిగే చైతన్య స్వరూపులా మరి హోస్వరూపులా । అందరూ గుత్తెరిగే వారే । వారూ శరీరం సమానమే । యెరుకచాత వుండంగానే వారు యెక్కడికి పోయిరి । అని చెప్పదు । తనకు తానె తోచింది । వెంటనే యేమీలేదు । తనకుతానె స్వతసిద్ధమైన బట్టబయలులో । తనకుతాను తోచింది । తనకు తానువొచ్చిన శరీరం । యీ శరీరమే నేను అని । అను కొంచూవున్నది । మూలంలేని యీ గుత్తెరిగే శరీరం వుండంగా అనేక శరీరాలు తోస్తావి । కలలోవచ్చిన శరీరాలవలెనె। మూలంలేనియీగుత్తెరిగే శరీరం యేమీలేదు । అని మేలుకొంటె యెవ్వరికి తోస్తావి। యీగుత్తెరిగే శరీరంయేమీలేకుంటె యేమీలేదని తనకు తానె దృఢం వున్నది । యేమి సాధనా చెయ్యందె । తనకు తానె మూలంలేని యీ గుత్తెరిగేశరీరం యేమీ లేదని సరిపుచ్చుకోవలె । యేమీ యెన్నడైనా । కలతోచిన దేహాలు యేలాగు యేమీలేదో । ఆలాగే మూలంలేని యీ గుత్తెరిగేశరీరం యేమీలేదు । అనిసరి పుచ్చుకున్నావా । సరిపుచ్చుకో । లేదా । యెప్పుడైనా మంది। యీ గుత్తెరిగే శరీరం । కలతోచిన శరీరం మేలుకొంటె యెలాగు యేమీలేదో । ఆలాగే యేమీలేదు । అని అనుకొన్నా । నాకు స్మారకం వచ్చి । యెవ్వరూ అనుకో రయ్యా । వూరికే కలవంటిది । యీ సంసారం । అనుకొంచారు। అప్పటిది అప్పుడేపాయ । యీసరిపుచ్చుకొంటె। వున్నదానికి శరీరం యేమీలేదుగనుక। దానికి తోచనె తోచలేదు । అందుకే మూలంని యీ గుత్తెరిగే శరీరముకు । తోచిన శరీరాలు వెంటనే యేమీలేదు । అని । దృఢం వున్నట్టు వుంటెచాలు॥

॥శి॥స్వామీ యిందుకు యేమైనా చెయ్యవలెనా॥ యేసాధనచేస్తే కలదోచిన శరీరాలు యేమీలేదు అని దృఢం అయింది॥ గు॥ యేమీలేదు। తనకుతానె దృఢం వున్నది ॥శి॥ యిక్కడ దృఢంతో కూడా యేమీలేదు ॥గు॥ ఆలాగే కలదోచిన శరీరాలకు దృఢం వున్నదా ॥ మళ్ళా మళ్ళా యేమీలేదని అనుకొంచూ వున్నావా ॥శి॥ వున్నంతశేపూ వున్నట్టు వున్నావి వెంటనే యేమీలేదు ॥గు॥ ఆలాగే గురుమూలంగా యెప్పుడు మేలుకొంటె అప్పుడె కొంచెమైనా శరీరం లేక । కలతోచిన దేహాలవలె । వెంటనే యీ గుత్తెరిగేశరీరం యేమీలేదు । యీ షత్తు ఆశపడ్డా అంతావుంచుంది । యిది రాజమార్గము॥

Dr K Dayanandaswamy eBooks



## •౦• ఆత్మానాత్మాద్వయ దోషరహిత ప్రకరణం •౦•

గు॥ కలదోచిన దేహాలూ యీ దేహాలూ చుట్టాలు। వీరికీ వారికీ మహా స్నేహం । నిత్యా మీరులెస్నా వున్నారు గదాఅని । అన్యోన్యం యేకాంతాలు కద్దు । మీకు యేమీవిపత్తులేదు గదా । నీ కలతోచినవారు అడిగితే । మీకు మీరెదిక్కు । మాకు మేమే దిక్కు అని వీరూ వారూ సమాధానం చేసుకొంచారు । కాని మనము చేశిన పుస్తకాలు చూస్తారుగదా । చూస్తారుగాని । మన లోనె పోటీలు వున్నావి । అదేమి అదేమి వీరూ వారూ సమానమె । అని । గులగుల పుట్టింది । యిఘయాలాగు అన్నా । మనకు మూలం యేమీలేదు అని పుట్టింది । అంతా యీ కలతోచిన దేహాలు యేమీలేదు కదా । ఆలాగే । యీ మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । అని కొందరు అనుకుంచూ వున్నారు ॥శి॥"అషైతె ముణిగె , వెళ్ళి వచ్చినట్టే వుండెను । యీలాగు వున్నది । యే సంతోషం యేమీలేదు । యింతమర్మం యెవరు చెప్పిరి । మనలో సామిద్రోహులు వున్నారు । అషయితే దేవతాభ్రాంతి అయినాలేదా ॥ గు॥ నీవుయేమీలేకుంటే। నీకు యేమి భ్రాంతివున్నాది। ఆలాగె మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । అని సరిపుచ్చుకుంటె యే భ్రాంతికి మూలం యేమీలేదు । అషైతె మన పని కుంకుడు వేళ్ళతో వూడిపాయె । యిప్పటికి ఆలాగే వున్నది । ఔ । యెంత అయినా యీ శరీరంలో గ్రహించినా । కదలకమనమంతా వుంటుము । దరువాజా తగులబెడితే యేకబాటఆయ ।" యెవ్వరి తరం మొదలూ కొనాలేని బట్టబయలు । వెయ్యి మార్లు వుపదేశం చెప్పేది । కలదోచినశరీరాలు వెంటనే యేలాగు యేమీలేదో । ఆలాగే । మీ మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । అని తాత్పర్యమైతె । యెప్పటి పరిపూర్ణం తనకు తానె స్వతసిద్ధమై వున్నది ॥శి॥ మనకు చాటుయేది । మెదల శఖ్యంకాకుండా ఆయ । యింత మీద వుపద్రవమె । మాకు చాడీలు చెప్పినట్టురానూ । వెంటనే యేమీలేదు । మిమ్ములను చూచే వాండ్లు మీజాడా కనుక్కొనిరి । మీరు జాగ్రత చాతవుండరాదు॥ గు॥మీకు మీరే దిక్కు మాకు మేమేదిక్కు। వెనకా యేమీలేదు ముందరా యేమీలేదు। మొగుడులేని ముత్తైదవ తనం । యంతకని ఆపతర్రం । కాని యాలాగైతే

Dr K Dayanandaswamy eBooks



అలాగు మన స్వభావమే యేమీలేదు। మనము దేనియందు వున్నామో। అదే లేకపోదుగదా। సార్వకాలం వొక్కతీరె। యీశరీరాన్ని యెంత నమ్మినా యేమీలేదు। శీఘ్రంగా యీబట్టబయలు వున్నదనినమ్మి। మూలం లేని యీ గుర్రెరిగే శరీరం యేమీలేదని తాత్పర్యం చేసుకోవలెను। యీ గుర్రెరిగే శరీరంచాత లేదు లేదు అంటె। యీశరీరమె అవుచుంది। కల తోచిన శరీరం కొంతవున్నాదా। యేమీలేదు। ఆశరీరాలు యేమైనా అను కొనుచున్నావా। యేమీలేదు। యేమి అనుకొంఛావి। అలాగు మూలంలేని యీగు ర్రెరిగే శరీరాన్ని తాత్పర్యం చేశుకొంటె। పరిపూర్ణం తనకు తానె స్వతసిద్ధమై చలించక వున్నది। విచారంచాతనేగాని। సాధనచాత సాధ్యం కాదు। శ్రమ మాత్రమే ॥శి॥అష్టైతె యెందుకు శ్రమపడ॥గు॥ పుట్టనిచావని బట్ట బయలు తనకు తానె స్వతశిద్ధమై చలించక వున్నది గదా ॥శి॥యీబట్టబయలు శాశ్వతంగావుండనే వున్నది ॥గు॥ యిపుయేమిఅంటె మూలంలేనియీగు ర్రెరిగే శరీరం ఆగాంతకం। కలతోచినట్టు దేహంతోస్తూ వున్నది। యిందుకు యుక్తి॥ కలతోచిన దేహాలువెంటనే యెమీలేదు ; అని తనకుతానే యేలాగు దృఢమో। ఆలాగే మూలంలేని యీగు ర్రెరిగే శరీరంయేమీలేదు। యీరెండు దెహాలూ ఆగాంతకాలె। కలతోచినదేహాలు యీదేహాలు వొక్కటె। రెంటికీ మూలంయేమీలేదు। అని। తాత్పర్యం అయితే సరి। యీ రెంటికీ మూలం యేమీలేదు। మధ్యవచ్చి। మధ్యపొయ్యే వాటికి మధ్యనే తోచింది। మధ్యనే యేమీలేదు। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం లేకుంటె। యేమీతోచదు। సకలభ్రాంతులకూ మూలం। మూలంలేని యీగు ర్రెరిగే శరీరమె। యీశరీ రంలో కొంత సత్యమని ఆశపడ్డా। అంతాయెప్పటి వలెనె వుంచుంది। శరీ రం పుట్టకమునుపే। మొదలూకొనాలేని యీబట్టబయలు తనకుతానె స్వత సిద్ధమై వున్నది। వుండి తాను పుట్టదు। రెండో దాన్ని పుట్టించా పుట్టించదు। సార్వకాలం చెయ్యక। చేయించక। తనకుతానె జ్ఞాన ఖర్మసాధన ద్వయం యొక్క ఆపేక్షలేక। జ్ఞానంచాత। ఖర్మాలుచాత సాధ్యంకాక। వొక్క తీరుగా వున్నది। సాధనసాధ్యపరామర్శరహితమైంది। తనకుతానే స్వత। శిద్ధమై వున్నది। మూలంలేని యీగు ర్రెరిగే శరీరం యేమీలేదు। అనితనకు

Dr K Dayanandaswamy eBooks



తానే విచారించాత । కలలో వచ్చిన శరీరాలు వెంటనే తనకుతాను యేమీ లేదు అని । దృఢం అయినట్టు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం ఆలాగు కొంచమైనా యేమీలేదు । అని తాత్పర్యం లెస్సా అయితే । యెప్పటి బట్ట బయలె । స్వతసిద్ధమై వున్నది । ఆత్మా అనాత్మా అనే అడవిలో వుండెనా । నరఅడవితప్పదు । సకలభ్రాంతులకూ మూలంలేని యీగు ర్తెరిగే శరీరమె గనుక । అది ద్వైతాద్వైతరహితమైన పరమతత్వం॥

*౦* ఆత్మబ్రహ్మోపాధిద్వయదోషరహిత ప్రకరణం *౦*

గు॥ మూలం లేని యీ గు ర్తెరిగే శరీరం యేమీలేదు। అని కలలో వచ్చిన శరీరాలవలెనె, యేమీలేదు । అని సాధనలు చయ్యిందె । తనకుతానె భ్రాంతిరహితం ఆయనా । పుట్టని చావనిది । రాకడా పోకడాలేనిది । తనకు తానే స్వతశిద్ధమై వున్నది । సార్వకాలం వొక్కతీరుగావున్నది । యన్నటికి శరీరంలేనిది । జ్ఞానకర్మశూన్యమైంది । భేదాభేదరహితమైంది । ఆత్మబ్రహ్మ నామరహితమైంది । జ్ఞాన భక్తి వైరాగ్య శూన్యమయింది। శరీరాలలో ప్రవేశించనిది । వెళ్ళిపోంది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । మాత్రంలేక । తనకుతానె । తనంతది రెండోది లేక। తన సంబంధంగాని శరీరాలు గాక । తనకుతానె। ఆ శరీరాల యందు వున్న । అనేక భేదాలుగాక । సార్వకాలం లోంచెయ్యక । ఉదక పానమైనా చాయక । సుఖదుఃఖాల యొక్క గంధమాత్రమైనాలేక । మహాద్వైతమనే నామమును ధరించక । నామమూ రూపమూలేక । సార్వకాలం సంతతం వొక్కటైనా వికారంలేక । చదువుకోక । మరచిపోక । లింగత్రయంగాక । యీలాగు వున్నది ఆలాగేవున్నది।యిశ్చాలేదు । శరీరం గనుక। మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం వక్కటెగాని। రెండో శరీరం లేదు। శరీరం వున్నంతశేపూ స్వప్నావస్తేగాని । రెండో అవస్తలేదు । వక్కటే దేహం । వక్కటె అవస్త । నాలుగుదేహాలూ । నాలుగవస్తలూలేవు । గురుమూలంగా దృష్టాంతంవలె మేలుకొంటె । అప్పుడే జాగ్రత । అంతపర్యంతం కలె । భ్రమకు మూలం వక్కటె । రెండోది యేమీలేదు । అదియేది అంటె ।

Dr K Dayanandaswamy eBooks



మూలంలేని యీ గుర్తెరిగే దేహం ॥శి॥ అయ్యా ॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నకాశ్శేపూ । అయోని సంభవుల గుర్తెరుగుచుంది । కాశ్శేపు యోని సంభవుల గుర్తెరుగుచుంది । వెంటనే మూలంలేని అయోని సంభవులు తోచి । యెరుకవుండంగానే యేమీలేదు । యోని సంభవులు అలాగే । నేను గుర్తెరుగంగానే యేమీలేదు । యీ కలతోటె అయోనిసంభవులు తోచిరి । కలతోచే యోని సంభవులు తోచిరి । వారూ యేమీలేదు । వీరూయేమీలేదు । నాకు తనకు తానే దృఢం వున్నగాని । నా వర్తమానం కల్తగావున్నది । అదేమో । నేను యోని సంభవుణ్ణో , అయోని సంభవుణ్ణో , కాశ్శేపువారు వస్తేవారి వలెనే యున్నా । వీరిని చూస్తేవీరివలెనే యున్నా । అట్టెవిచారిస్తే, ఆ దేహాలకూ మూలంయేమీలేదు । యీ దేహాలకూ మూలం యేమీలేదు । రెండూ సమానమె । అవి శాశ్వతమైన యీ బట్టబయలు కావు । యివి శాశ్వతమైన యీ బట్టబయలు కావు । వాటికి మొదలూ కొనా వున్నదే వీటికి మొదలూ కొనా వున్నదే , వాటికి రాకడా పోకడా కద్దు , వీటికి రాకడా పోకడాకద్దు । అని నాకు తోస్తుంది । మంది అనుకోంగావించా । యదార్థంగా విచారిస్తే , తోచడం మాత్రమే కాని । ఆ దేహాలకూ మూలం యేమీలేదు। యీదేహాలకూ మూలం యేమీలేదు।ప్రవేశించేటందుకు స్థానంయేమీ లేదు మూలంలేని యీ గుర్తెరిగే శరీరం నేను అని అనుకోన్నంతశేపూ। యీ ప్రకారాన తోస్తూ వుంచుంది । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యెప్పుడు యేమీలేకపోతే। అప్పుడే యేమీతోచదు । తోచకుంటె సుఖంయేమీలేదు। దుఃఖం యేమీలేదు।అషయితె సర్వశూన్యమా।అషయితె శరీరంలో కొంతవుంచుకోనా। వుంచుకోవలెనా ॥గు॥ వుంచుకొంటె శరీరం యావత్తు వుంచుంది ॥శి॥ వుంటె యేమి।చల్లలో వెన్నవుంటె బాధయేమి? అది యేమి।పెరుగుతరిస్తే పెరుగులోనే పుట్టింది। చైతన్యం దేహం వలన పుట్టింది ॥గు॥ అని నేను యెన్నడూ వినలేదు పెరుగు కవ్వంచాత తరిస్తే వెన్నపుట్టింది । అని అందరికీ యెరుకే । దేహంలో వున్నది గుర్తెరిగే జ్ఞానం । దేహంవలన పుడుచుంది। త్రిగుణాత్మకం।దేహాదిపదార్థాలను గుర్తెరిగే జ్ఞానం । సత్వగుణం వలన పుడుచుంది॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ పదార్థవాచ జ్ఞానస్య । సత్వకార్యత్వాత్ । సత్వాత్సంజాయతే । జ్ఞానం ।యితి శృతేః । జాగ్రదవస్థాయాంచ । జ్ఞానాధిక్యాత్ । అందుకే॥

శ్లో॥ చిజ్జడంనామ । యోదృష్టాః । సోచ్యుతః ।

అని శృతి వున్నాది । నాశనరహితమైంది అచ్యుతుడు । అని వున్నాది । అషయితే । జాతస్యహి ధృవోమృత్యుః॥ అని వున్నాది గనుక, శరీంతో కూడా యేమీలేదు । అబ్బా।యిది అందరూ అనుకొంచూ వుంఛారు, గాఢానిద్రలో మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు । అనిలెస్సా ప్రశిద్ధికద్దు । శరీరం వున్నంతశే పే । శరీరంలేకుంటే యేమీలేదు ॥శి॥ అషైతే సర్వశూన్యమా ॥గు॥ తనకుతానే యేమీలేదు ॥శి॥ నన్నే మంచావు । శరీరానకు మూలం యేమీలేకుంటే దాని బ్రతుకు యేమి । యిప్పుడు నాకే అయోని సంభవాలు । కలలో అనేక శరీరాలు తోచినావి । గుర్తెరిగే జ్ఞానంతో కూడా తోచినవి । వెంటనే యేమీలేదు । మన ఆశచాత శరీరాన్ని కొంతకట్టి వేశుకొంటె । వుండదలచిందా యేమి ॥గు॥ అషయితె జ్ఞానం దొడ్డది అని ప్రశిద్ధి యెందుకు వున్నది । లోకంలో పాపాత్ముడు ధర్మంచేస్తే । మహాదొడ్డ వాడు అని ప్రశిద్ధివలె । కొంచెం సుగుణం వుంటె ప్రశిద్ధికద్దు । అబద్ధానకు జీవనం ప్రశిద్దే । రాళ్ళు దేవతలనిప్రశిద్ధిలేదా । పూజలు చెయ్యరా । దాందేమి । పంచితంతాగరా । పెండతినరా । యీలాగే లోకవాడికె । యీబట్టబయలు పారిపోచుందా యేమి । మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నాయేమీలేదు। శాశ్వితమైన దానికీ । యేమీలేని యీగుర్తెరిగే శరీరానికీ । యేమిసాటి । యేమీలేని యీగుర్తెరిగే శరీరంలో । కొంతనిబద్ధి । కొంత అబద్ధం అని । కుక్కల వలె మొరిగిందాకా యేమి । గాడిదవలె కూశిందాకా యేమి । నక్కవలె వొల్లిందాకా యేమి । పశువులకు నోరు లేదాయేమి । మనుష్యులు మూలంలేని యీగుర్తెరిగే శరీరాలలో కొంతనిబద్ధి కొంతఅబద్ధం । అని అనుకోంగా విని ।ఛీ। వారివలె మనము మాటలు ఆడవద్దు। అని వూరుకే వుంచూ వున్నవి ।మనుష్యులు యెంతభ్రాంతులు అని అనుకోను। । మాటె అబద్ధమని। నోరు మూసుకోని। మొదలూ కొనాలేని దానిలో పడుకొంఛావి । అవి పుట్టని

Dr K Dayanandaswamy eBooks



చావనిదాని యందే వున్నావి । దాన్నియెరుగవు । మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదు । అని దృఢంగా యెరుగు । వున్నప్పుడు మనుష్యులతో । సర్వం । సమానం । సమానమేగాని । అబద్ధాలు ఆడవు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలో । కొంత నిబద్ధి । అనేది యెందుకు । అనుకొన్నవి । వాదించేటందుకు వాదానకు మూలం । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె । మూలం । మూలంలేని యీగుర్తెరిగే శరీరంయేమీ లేదని । మేలుకొంటె వాదంయేమీ । వాదంయేమీలేదు । వున్నపరిపూర్ణం వాదించదు గదా । వాదించనే వాదించదు । దానికి యెరుక అనే జ్ఞానమేలేదు । ఖర్మాలు యేలాగుపుడుఛావి । జ్ఞానఖర్మరహితమైంది పరమతత్వం । యిది తత్వం వంటిదికాదు । యిది ద్వైతాద్వైతరహితమైనది । జగత్తుతత్వ స్వరూపం । వున్నది । జీవభావజగద్భావములులేనిది ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే,

వేదాంత విచారణే । అధఉత్తరభాగే ।

భ్రాంతిరహిత ప్రకరణన్నామ ।

నవమోధ్యాయం ।

సంపూర్ణము.



Dr K Dayanandaswamy eBooks

ఓం

౧౧౦

# దశమోధ్యాయ ప్రారంభః

యీ మార్గం లక్ష్యంలేని మార్గం । లక్ష్యంవుంటె అన్నీ లక్షణాలే । లక్ష్యభ్రాంతిచాతనే అన్నీ లక్షణాలు తోస్తూవున్నవి । లక్ష్యంలేని యీ బట్ట బయలుకు । యేమిలక్షణ భ్రాంతి వున్నది । లక్ష్యభ్రాంతికిమూలం । అందు కే లక్ష్యంలేకుంటె । లక్షణాలు అనే స్వరూపానకు । మహాకోపం । అందుకే లోకంలో గురియనికద్దు । లక్ష్యం వుండెనా । అందుకే లక్ష్యంతనకు నూటి గాలక్షణమును కల్పిస్తుంది । పెండచాతతాను కొట్టెటందుకు లక్షణమంటె స్వరూపం । స్వరూపాన్ని కల్పించేదిలక్ష్యం । లక్ష్యం వున్నంతశేపూ అనేక లక్షణాలు అనేకస్వరూపాలు తోస్తావి। అందుకే లక్ష్యం లక్షణం వొక్కటె । కార్యకారణాలకు భేదంలేదు గనుక । "భ్రాంతికి మూలం అన్యోన్యం । లక్షణమనె స్వరూపం లేకుంటె లక్ష్యం సూన్యమె"।లక్ష్యం జ్ఞానం। లక్షణం చేశేది ఖర్మాలు । జ్ఞానఖర్మాలు మోక్షసాధనాలని ప్రశిద్ధికద్దు। లక్ష్యలక్షణ రహితమైంది । పరిపూర్ణం । లక్షణంక్షేత్రం । లక్ష్యంక్షేత్రజ్ఞ స్వరూపం । లక్షణ జన్యం లక్ష్యం ॥

Dr K Dayanandaswamy eBooks



శ్రు॥ సత్వాత్సంజాయతే జ్ఞానం ॥

అని వున్నది గనుక । లక్షణాపేక్షయాలక్ష్యం । విషయం వుంటెనే విషయీ । దేహంవుంటేనే దేహీ । దృశ్యం వుంటేనే దృక్కు । పోనీ ఆ ముచ్చటయేమి । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం వున్నంతశేపూ వ్యవహారం । యెప్పుడూ యీ మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదని సరిపుచ్చుకొంటె । అప్పుడే పరిపూర్ణము తనకుతానె స్వతసిద్ధమై వున్నది॥

## ◆-◆ జీవేశ్వర ద్వయదోష రహిత ప్రకరణం ◆-◆

మూలం లేని యీ గుర్తెరిగే శరీరం జీవుడు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం ఈశ్వరుడు । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె ఆత్మ బ్రహ్మ । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేకుంటె । యేమీలేని పరిపూర్ణం । తనకుతానె స్వతసిద్ధమై వున్నది । అదియెటువంటిది అంటె । జ్ఞానం ఖర్మ నూన్యమైనది । పుట్టనిచావనిది ।రాకడాపోకడాలేనిది । సార్వకాలం వొక్కతీరుగానే వున్నది । మూలంలేని యీగుర్తెరిగే శరీరంవున్నంతశేపూ । వున్నదని భ్రాంతి । అనేక శరీరాలు తోస్తూ వుంచావి । పరిపూర్ణానకు శరీరంలేదు గనుక । యేమీతోచదు । కలతోచినా తనకు తానె యేమీ లేదు। అని ధృడం వున్నట్టు । ధృఢం మూలం లేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । అని ధృడం సంపాదించి । వాటివలె । అత్యంతశూన్యంగా । మూలంలేని యీ గుర్తెరిగే శరీరాన్ని తాత్పర్యం చేసుకోవలె । చేసుకొంటె కల తోచినవి యేమీ అనుకోక । యేలాగు సర్వం శూన్యమైపోయెనో । ఆలాగే యీమూలంలేని గుర్తెరిగే శరీరాన్ని తాత్పర్యం చేసుకొని సరి పుచ్చుకోవలె । తానుయేమీలేక పోవలె । అది కఠినంకాదు । మూలం యేమీలేదు । కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమీలేదు । కలతోచినది యేలాగో ఆలాగే । శరీరాన్ని సరిపుచ్చుకోవలె । సరిపుచ్చుకొంటె భ్రాంతి యేమీలేదు । యీశరీరంకొంచెం వుంచుకొన్నా । అంతాయెప్పటి వలెనే । "పరిపూర్ణం యెన్నటికీ జాడరాదు । యీశరీరం వున్నట్టు వున్నది గనుక । యిదేబట్టతెరవున్నది।దీనికి వున్నదనే భ్రాంతి"॥శి॥ యుక్తి ॥గు॥ పరిపూర్ణమైన

Dr K Dayanandaswamy eBooks



తనకు భ్రాంతి వున్నదనే భ్రాంతి యన్నదూ లేదు ॥శి॥ భార్యాభర్తల వుపమా నంవలె । నిర్ణయరహితమైన దానికి తాను అనే అర్థంచెల్లదు ॥గు॥ శరీరంలేని పరిపూర్ణం । తాను గనుక । గ్రహణం పట్టె విడిచె అన్నాడు । పట్టాలేదు । విడువాలేదు । సార్వకాలం వొక్కతీరుగా వున్నది । వున్నది మరువకుంటె యీ శరీరం యేమీలేదు । యీశరీరం యేమీలేకుంటె । వున్నదే అది । వున్నదాన్ని సార్వకాలం మరువక వుంచావా । యీశరీరం యేమీలేదని సరి పుచ్చుకొంఛావా ॥శి॥ నాకు యేమీతెలియదు।యేమీలేని యీశరీరంతోటిసాధ్యం కాదు । అదిస్వతసిద్ధమై వున్నది । గనుక దీనికి యేలాగు యుక్తి ॥గు॥ కల దోచిన శరీరాలు యేమి ఆయ॥శి॥యేమీలేదు॥గు॥ఆలాగే మూలంలేని యీగు ర్తెరిగే శరీరంయేమి లేదు॥శి॥ యీలాగు అనుకోనా॥గు॥అనుకొంచూ వుంటె।యీ శరీరం వున్నట్టూ లేనట్టూ॥శి॥అనుకొంఛూ వుంటెవున్నట్టె॥గు॥కలతోచిన శరీ రాలు మేలుకొంటె యేమైనా వున్నావా॥శి॥యేమీలేదు॥గు॥ యేమీలేకుంటె యీ శరీరాలుయెమను కొంఛావి॥శి॥యేమీ అనుకోవు॥గు॥యీశరీరం యేమీలేకుంటే యేమి అనుకోని అనుకుంఛావి॥శి॥యేమీ అనుకోవు ॥గు॥యిఘఅడుగకు ॥శి॥ నాకువ్యాసట వస్తుంది ॥గు॥సరెకాని।నాకు మహాశ్రమ తోస్తుంది॥శి॥ తోస్తె నీవు యేట్టివాడవు॥గు॥నేను యేమి॥శి॥మూలంలేని యీగు ర్తెరిగే శరీరం।కలతోచిన శరీరం వలెనె।సూచన చేస్తిరి॥గు॥ఆలాగే శరీరం వెంటనే యేమీలేదు॥శి॥కులం దేనికి । గోత్రందేనికి। యెప్పుడుయేది వున్నదో। అదే వున్నది॥గు॥అష్యయితె సరె। మరీసులభంగా వున్నది ॥శి॥ మూలంలేని యీగు ర్తెరిగే శరీరం పుట్టక మునుపు కలతోచలేదు । యీ భూమీతోచలేదు । తోచేటందుకు మూలం । మూలంలేని యీగు ర్తెరిగే శరీరమేగనుక । యీశరీరాలకు శరీరాలే మూలం గనుక । వొకవేళ్ళ లేకుంటె । తనకుతానె స్వతసిద్ధాలు । కలలో తోచినట్టు। వీటికి హోతీరు మర్యాదాలేదు । యీజగత్తు అవాంతరం । సార్వకాలం తనకు తానె స్వతసిద్ధమై వున్నపూర్ణం । చలించక వున్నది । దానికి । యీశరీరంలకూ । కొంచమైనా సంబంధంలేదు । తనకు తానె వచ్చేది । తనకుతానె వుండేది । వెంటనే యేమీలేదు।"మొట్టమొదలు బట్టబయలు వున్న దని ధృఢం చేసుకోని । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు అని

Dr K Dayanandaswamy eBooks



తాత్పర్యం చేసుకొంటె । కలతోచదు। యీభూమీ మొదలయ్నివి తోచవు ।" సార్వకాలం మొదలూ కొనాలేని యీబట్ట బయలు వుంచుంది ॥గు॥ యిదిసరె । మరీ చుల్కనే । కలతోచినవి యేమీ లేదు । అని తోచినా వున్నవి । వున్నంతశేపూ వున్నట్టే తోస్తుంది । కలతో చేటందుకు । మూలం యీశరీరమె గనుకయీశరీరం మొదలు యేమీ లేదని। మేలుకొంటె నయంవలె వున్నది।సరెకాని ॥శి॥ స్వామీ ।యిన్ని మాకు యెందుకు । మీకు యే మార్గం చాత భ్రాంతి లేకపోయిందో । అదేమాకు సూచన చెయ్యండి । మీవలె మాకు భ్రాంతిలేకుంటెసరి ॥గు॥ నావలెనీకు నమ్మికవుండవలెగదా ॥శి॥ నమ్మిక।లేకుండా సూచనచెయ్యండి॥గు॥ అషయితే । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । యేమీలేకుంటె యేమీ లేదు ॥శి॥ అషయితే సర్వసూన్యమా ॥గు॥ ఆహా మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేకుంటె । యాలాగో ఆలాగే ॥శి॥ యేమీలేదని యెరుకే । ॥గు॥ అషయితే మావాదవే। అదేజాడ। యిది వక్కటే భ్రాంతికి మూలంలేని మార్గం । యిషువంటివారు శ్రవణం చెయ్యరు। మననం చెయ్యరు । ద్యానం చయ్యరు। అదె అంటె వున్నది వున్నట్టేవున్నది । లేనిదిలేకనేపాయ । యిషు యేమి చేసెటందుకూ । మూలంయేమి వున్నదని భ్రమపడ । యిదే పెద్దల యొక్క విచారం । యింతకంటె దొడ్డమార్గంలేదు । అనిఅనేక మందిశాంతి పొందినారు । అందరివలెనె వుంఛారు । వారిజాడ వారిఅంతవారికేగాని । మరిహోరికి తెలియదు । యే శిద్ధాంతం నమ్మినా । మూలంలేని యీ గుర్తెరిగే శరీరమే చేశింది గనుక । అనేక కోట్లల్లోపల విచారిస్తే । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంచాత । తనకుతానే స్వతసిద్ధమై చలించక వున్నది । యెన్నటికీ లేకపోదు । యీ శరీరంలేక మునుపు , తనకుతానె స్వతసిద్ధమై, చలించక వున్నది । యన్నటికీ లేకపోదు। యీ శరీరంలేక మునుపు । తనకుతానె స్వతసిద్ధమై తనకుతానె వున్నది । వొక్కటైనా వికారంలేదు । "పరిపూర్ణమైన యీశ్వరునకూ। చలనంయన్నటికీ లేదు । యన్నటికీ పుట్టదు చావదు । అనేక బ్రహ్మాండాలు వొచ్చె । వెంట వెంటనే యేమీలేదు । యీ మాయ వున్నది అంటె । సర్వం యీ మూలంలేని యీ గుర్తెరిగే శరీరాలు

Dr K Dayanandaswamy eBooks



అయ్యి। యీ శరీరాలకుతోస్తుంది । భాగ్య విశేషంచాత । తనకుతానే శరీరం లేని గురుసాంప్రదాయం దొరికెనా । ధనార్జనం కొరకు । సిద్ధక్రియ వేరు ద్రవ్యబోతే । ఆ చెట్టు క్రిందనే । అనేక కోట్ల మొహిరీలు బావిదొరికినట్టు , మొదలూ కొనాలేనిది । రాకడాపోకడాలేనిది । పుట్టనిచావనిది । తనకుతానే స్వతసిద్ధమై చలించకవున్నది। సకలదేశాలయందూ। సార్వకాలాలయందూ । సమస్తమైన వస్తువులయందూ । లోపటాబైటా అనే మర్యాదాలేక । తన మాత్రమే । రెండోది అయిన శరీరాన్ని యెరుగక । స్మరించక । యెందులో ప్రవేశించక । వెళ్ళిపోక యోలాగువున్నది ఆలాగే । శాశ్వతంగా వున్నది " "మూలంలేని యీ గుర్తెరిగే శరీరమె నేను అని । సార్వకాలం యేత్వాలు । పిత్వాలు । చేస్తూ వుండే వారికి । యెన్నటికీ దొరకక । మాలవాండ్లవలె । మేమే యెక్కువ । మాదిగవాండ్లవలె మేమే తక్కువ । అని నమ్మికోని । వండుకోని । తినికొంచూ । మాలవాణ్ణి మాదిగవాడు । అంటుకొంచూ । మాదిగదాన్ని మాలవాడు అంటుకొంచూ । యీ కలతోటెకాలం గడిపిన , వారికి । యేదిగతో అదేగతిగాని । యీ పుట్టనిచావని దానిజాడదొరుకక , ఆలాగే దేహమే నేను అని । నమ్మివున్న వారివలె వుండక ।శీఘ్రంగా శరీరం। లేని గురుసాంప్రదాయంగలవారిని జూచి । యీ శరీరానికి మూలం యేమి అని । శీఘ్రంగా పుట్టని చావనిజాడ । యదార్ధంగా కని । దేహభ్రాంతి కొంచమైనా లేకుండా । దృష్టాంతంచాత । నూటిబడ చూచుకొని । సార్వకాలం శరీరంలేక । పరిపూర్ణం వున్నది వున్నట్టూ పడితె । విచారానకు ఫలం" । అందరూ యెక్కడికి పోతారో । అందరివంటి వారె అయ్యికాలం గడిపెనా । అందరూ యెక్కడికి పోతారో । ఆక్కడికి పోతాడు ॥శి॥యీశరీరానకుమూలం యేమీలేదని।మీరుఅంటిరి।కొనకుప్రవేశించేటందుకు స్థానంయేమీలేదుఅంటిరి।వున్నప్పుడువున్నదియేమోఅని। అందరూ అనుకొంటె మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమిలేదు। అనిమీరే శ్రవణం। చేస్తిరి.యీలాగునిర్ణయమైన తరువాతయేమిభయం॥గు॥అష్టైతెయీలాగునీకు దృఢమేనా॥ శి॥వున్నదివున్నట్టూపడె॥గు॥యీలాగుదృఢం వుంటెసరి।తనకు

Dr K Dayanandaswamy eBooks


తానె స్వతసిద్ధమై చలించక వున్నది। సార్వకాలాలయందూ వున్నది। సకలదేశాలయందూ। సమస్తమైన వస్తువులయందూ। దేనిలోనూ ప్రవేశించక। వెళ్ళిపోక। శరీరాలు కాక। శరీరాలను పుట్టించక। శరీరాలను గుర్తెరుగక। శరీరాలకు ఆధారమైంది। శరీరాలను స్పృశించక। జగత్తు వున్నదనీలేదనీ తోచక। "సార్వకాలం వొక్కతీరుగా వున్నదాన్ని। కుండను ప్రత్యక్షంగా చూచినట్టే। లెస్సావుండజూచి"। యీశరీరానికి మూలంయేమీ అని అడిగితే। యీశరీరానకు మూలం యేమీలేదని చెప్పినా। యాలాగో దృష్టాంతం అడిగి। దృష్టాంతం లెస్సావిని। దృష్టాంతం చప్పిన సమాధానం చేసుకోని।శాంతిఅయ్యేది గురుసాంప్రదాయం। యింతేకాని మూలం। లేని యీగుర్తెరిగే శరీరంచాత। సాధనచేసి సాదించుతామంటె। కోటిశరీరాల చాతనైనా గాని। సాధ్యంకాదు। యీశరీరం మూలంలేనిది। కొనకు ప్రవేశించేటందుకు స్థానం యేమీలేనిది। వున్నప్పుడు వున్నట్టేవుండి। వెంటనే యేమీ లేనిది। అని చూచే ప్రజలకు అందరికీ నిశ్చయంకద్దు। తనకు వున్నంతశేపే। కాని। కొనకు యేమీలేదు। అని నిశ్చయం తనకు। లేనేలేదు। గురు కృపచాత। మూలంలేని యీగుర్తెరిగే శరీరం వున్నంతశేపూ। అనేక శరీరాలు తనకుతానే తోచేవి స్వభావం। కలతోచినట్టె। మేలుక వున్నంతశేపూ తోస్తావి। కలతోచేటందుకు। మూలంలేని యీగురెరిగే శరీరమె మూలంగనుక। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదని తాత్పర్యమాయనా। యేమీతోచదు। తోచేటందుకు। మూలంయేమీలేదు గనుక। తనకు తానెస్వతసిద్ధమై వున్నది। వున్నట్టు పడితేసరి। ఉన్నది వున్నట్టూ పడితే। వక్కటైనా యిశ్చవుండదు। వున్నది వున్నట్టూ పడ్డందుకు యిదే చూచుకోవలె। యిశ్చ యీమూలంలేని యీగుర్తెరిగే శరీరమె కాని। తనకుతానె స్వతసిద్ధమై వున్నదానికి। యిశ్చయెన్నటికీ లేదు। మీరు విచారించండి। యీబట్టబయటకు యేమి యిశ్చ। వున్నది। యీబట్టబయలుకు యెరుకలేదు గనుక। యిశ్చలేదు। గనుక సంసారమనె రతికర్మ లేదు। గనుకతాను పుట్టాలేదు। రెండోదాన్ని పుట్టించాలేదు। తాను పుట్టకపాయ। రెండోదాన్ని పుట్టించకపాయ॥శి॥యీశరీరం యెక్కడనుంచి వచ్చె॥ గు॥యీబట్టబయలును అడుగుభావాన్నన్ను అడుగుభావా॥శి॥యీబట్టబయలుకు।

Dr K Dayanandaswamy eBooks



శరీరంలేదు గనుక । దాన్నియాలాగు అడుగ । అదియాలాగు చెప్పుచుంది। దానికి వ్యవహారమేలేదు॥గు॥సరిగదాయవ్వరినిఅడుగుఛావు।" శి॥మిమ్ములను। ॥గు॥నేనుయేమీ॥ శి॥ మీరు యేమో మాకుచూచేటందుకు లేనిశరీరం వున్నట్టు వున్నది॥గు॥ నీకుశరీరం వున్నదా । ॥శి॥ వున్నది॥ గు॥ నాకో॥ శి॥ మీకూ శరీరం వున్నట్టు వున్నది॥ "మీరుశరీరం యేమీలేదని సూచనచేస్తూ వున్నారు । గనుక । శరీరం లేకపోవడం యాలాగో । అని నాకు ఆశ్చర్యం అవుచుంది । యిదియేమి అనిఅనిపిస్తుంది॥" గు॥ శరీరం వున్నదని మీకేకాదు । నన్ను యెదురుచూచేవారందరికీ । శరీరం వున్నదని యెరుకే । చూచినవారి కల్లా శరీరపు వర్తమానం । శరీరంలేని వర్తమానం తెలిస్తే । మూఢులు యేరి । అజ్ఞానులు యేరి । మూర్ఖులుయేరి । ప్రత్యక్ష ప్రమాణమని వాదించేచార్వాకులుయేరి॥ శి॥అషయితె మేము మూఢులమా॥ గు॥ దేహాలకు మూలం యేదో అది । మీకు యదార్థంగా తెలిసినా సరె । మీ తండ్రిగారికి తెలిసినా సరె॥ మీ తాతగారికి తెలిసినా సరె । మీ ముత్తాతగారికి తెలిసినా సరె । 'మీకు యెవ్వరైనా గురువులు వుంటె వారికి తెలిసినా సరె ।' యిప్పుడుమీరు విచారించి చెప్పినాసరె । శరీరం ఫలానిది అని తాత్పర్యం చేసుకొంటె , నేనూ మీరూ । అందరమూ మూఢులమె । అందరం జ్ఞానులమే । అజ్ఞానులమే । అందరం సమానమే । యిది వున్నట్టుతెలియకుంటె । చాకలి చదువు । కోటి విద్యలూ కూటికొరకే । అని చాకలివాడు అంచూ వున్నాడు । మళ్ళా అందరికీ దాసుడై యున్నాడు । అందరికీ సేవకుడు గనుక । నిత్యులవలెను । యెక్కువ అనుకోడు । మిత్తులవలె మేము తక్కువ అనుకోడు । అందుకే బ్రహ్మకమ్మరివాడు । విష్ణువు సాలివాడు । మహేశ్వరుడు చదువుకొన్నవాని కంటె యెక్కువవాడు । అందరూ సమానమే । యవ్వరి కులధర్మం వారు విడువక । స్వధర్మాల చాతవున్నారు గనుక । అందుకే శరీరం వున్నదిఅని దృఢం వున్నది। అనుమానమూ । వున్నది యెప్పుడు పోచుందో అని । అందరికీ ధైర్యముకద్దు । యీా గుర్తెరిగే శరీరాలు । యాలాగు అంటె ఆలాగేవిని । వున్నంత సేపూ భ్రాంతుల తోటె వుండి । కొనకు సకల శరీరాలూ యేమీలేవు । యక్కడినుంచి వచ్చె యక్కడికిపాయె । అని యవ్వరికీ విచా

Dr K Dayanandaswamy eBooks


రం పుట్టదు । పుట్టినా అనేక దొంగ త్రోవలేగాని । రాజమార్గం వొక్కటీ గాదు॥ శి॥మాకు యిన్ని యందుకు । యీ శరీరంయందు చాతపుడుచుంది । లోకంలో అనేక మాటలు అనుకొంఛారు। మీరు మాకు వున్నది వున్నట్టూ సూచన చెయ్యండి॥ గు॥ "చాస్తావిను। మీ తల్లీదండ్రీ నీకు మూలం। నాకూ అలాగే । వారి స్వరూపం మనము । యంతో అంతే"॥ శి॥అషయితే । వారు యెక్కడినుంచివచ్చిరి॥ గు॥యీలాగువారికివారూ వారికిమనం॥ శి॥అషయితే సార్వకాలం యీప్రకారానవుండె॥ గు॥"వుంటెయేమి। యన్నదులేకపోయింది। సార్వకాలం నీశరీరం నాశరీరం వున్నంతశేపూ । సర్వంవున్నట్టె తోస్తుంది। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం భోంచెస్తె । అన్నరసం శుక్లం అవుచుంది । నీళ్ళు త్రాగితే యీ శరీరంలో ప్రవేశించి । రక్తం పుడుచుంది । మూలం లేని యీ గుర్తెరిగే శరీరానకు యిశ్చ పుడుతే రతి ఖర్మచేస్తుంది । పాలుకాచి తోడుపెట్టిన పెరుగువలె ఘట్టిపడ్డట్టు । పశి । శరీరాకారమై పుట్టి। కొంతశేపు యీమూలంలేని యీ గుర్తెరిగె శరీరం। యెరుకచాత వున్నంత శేపూ । కల । వెంటనే మేలుకొంటె యేమీలేదు । యెరుక వున్నంత్తశేపూ। అనేక చిత్రవిచిత్రాలు । అయోని సంభవుల గుర్తెరుగుఛాడు । తనవంటి యోనిసంభవుల గుర్తెరుగుఛాడు । శాశ్వితమైంది యేది అని । యెవ్వరినీ అడుగడు । యీదేహాలకు దేహాలే మూలం । స్వామి నిర్మాణం చాస్తాడా అనియవ్వరినీ అడుగడు"॥ శి॥ అయ్యా యీ శరీరం వున్నట్టే వుండి । వెంటనే । అడ్డం పడుచుంది । చాలా శేపు యేమీలేదు । అప్పుడు యీ శరీరం యెక్కడికిపోచుంది॥ గు॥యీశరీరంకాంగానే అయోని సంభవులు వొచ్చినట్టు। అవుచుంది । అందులోనే అనేక యేనుగలు । గుర్రాలు । రథాలు , అనేక, మందిస్త్రీలు । వచ్చివున్నట్టే వుంఛారు । యెరుక వుండంగానేయేమీలేదు । అంతలోనే యోనిసంభవుల గుర్తెరుగుఛా।"యీలాగు కొంతశేపు వుండంగా । యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । "యీ శరీరంతోపుట్టెకల । యీ శరీరం యేమీలేకుంటె మంది సుషుప్తి అన్నారు । లేకుంటె మరణం అన్నారు । యింతేకాని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరానికి । మూలం యెరుగ"॥ మూలంలేని యీ గుర్తెరిగే శరీరం । ఫలాని దానియందు ప్రవేశిస్తుందిఅని యవ్వరూ యెరుగరు । యిషవంటి మూలంలేని యీ గుర్తెరిగే శరీరం

Dr K Dayanandaswamy eBooks



వున్నంతశేపూ । నానాకూతలూ మనము కూస్తాము । మనతోకూడా వచ్చిన వారూ కూస్తారు । దీనికి దరి । యవ్వరూ యెరుగరు । యెక్కడ వున్నారో అంతా । అంతా అమావాస్య చీకటిలోనే యున్నారు ! సరేకాని ! వొక్క శరీరం వొక్క నిర్ణయమైతె ! అన్ని నిర్ణయాలు పుడుఘావి॥ శి॥ యేలాగు చెప్పండి॥ గు॥ యీ బట్టబయలు శరీరం పుట్టక మునుపు వున్నాది । శరీరం పుట్టకమునుపు యెక్కడ వున్నది॥ శి॥యెక్కడాలేదు॥ గు॥ యెక్కడనుంచి వచ్చె॥ శి॥ "యేమో అందరూ తల్లీతండ్రీ అంచారుగాని నాకు సమాధానం కాదు ! వారు పుట్టకమునుపు యెక్కడ నుండిరి । అని తోస్తుంది । అది మా చిక్కు । వలె వున్నది । యీ చిక్కు అతి సులభంగా తెలుపువలె । యిది తెలిస్తేగాని మబ్బువిడదు?॥ గు॥అషయితేమరివొకప్రకారంగాసూచనచేస్తావిను శి॥చెయ్యండి॥ గు॥యీ శరీరం పుట్టక మునుపు। యీ బట్టబయలు మాత్రం । వున్నది।యీ శరీరం యేమీలేదు॥ శి॥ యిదేసరి॥ గు॥ "శరీరం పుట్టినతరువాత వున్నట్టె వుండి । సమస్తమైన వ్యవహారాలూ చేశి ! వెంటనే । నిద్రపేరు చెప్పి ! యేమీలేకపోచుంది ! యీమూడు నాలుగు గడియలు । వొకవేళ రెండు ఝాములు। మూలంలేని యీ గుర్తెరిగేశరీరం యేమీ లేదు । ప్రతిదిన మందూ యీ శరీరం యెప్పుడు మేలుకొంటె అప్పుడే కల। కొన్నాళ్ళు యీ లాగు । ప్రతిదినమూ సుషుప్తి యేమీలేకపోయినట్టు । యేమీలేదు । అది మరణమన్నారు । శరీరం పుట్టక మునుపు యేమీలేదు । కొనకూ యేమీలేదు। యిదిలెస్సా । యీ బట్టబయలు వుండనే వున్నది ! వున్నప్పుడు యాలాగు। యీ రెండు విధాలు నీకు సమాధానమె ! పుట్టకమునుపు శరీరం యేమీలేదు। యిది అందరికీ దృఢమే"॥ శి॥యీ శరీరం యాపత్తూ యేమీలేదా॥ గు॥కొంచెం వున్నాదె । యీ శరీరం పుట్టకమునుపు । కొంచెం వున్నాదే । అది యేమీ లేదా॥ శి॥యేమీలేదు॥ గు॥ మరియేమివున్నది॥ శి॥ యీ బట్టబయలు వున్నది। యీ బట్టబయలు తప్ప విడిచి । శరీరం యేమీలేదు । మూలంలేని యీగుర్తె రిగే శరీరం పుట్టక మునుపు । యాలాగుయేమీలేదో । చచ్చిన తరువాత యేలాగు యేమీలేదో । ఆలాగే వున్నప్పటికిన్నీ । మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । అని "కలతోచినశరీరాలు । యెరుకతోకూడా । యీ వల యెరుక వుండంగానే । యేమీలేదు । అని తనకుతానె దృఢం వున్నట్టు

Dr K Dayanandaswamy eBooks



హోత్రాలు యెందుకు చాస్తారు । మాదిగ వాండ్లవలె । మాలవాండ్లవలె । మేమేబ్రాహ్మల మని యెందుకు అనుమానం వుండవలె । అందుకే మాయా వాదుల మార్గం విచారించండి । మా శిద్ధాంతం మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు । అని తీసివేస్తె । అంతావైకుంఠమె । అంతాపరమ పదమె॥

శృ॥ తద్విష్ణోః । పరమంపదగుమ్ । సదాపస్యంతి సూరయః ।
యద్గత్వాన నివర్తంతే । తద్ధామ పరమంమమ । తతః ।
పరం। తత్పరి మార్గతవ్యం। యస్మిన్ । గతావ నివర్తంతీ। భూయః॥

అందుకే యీ మూలంలేనిది । అందరికీ చూపేటందుకు । ఉత్తమ పురుషస్త్వన్యః । మూలంలేని యీగు ర్తెరిగే శరీరంలేకుంటే । వున్నది అనే తాత్పర్యం॥

శ్లో॥ యస్మాక్షరమతీతోహం । మక్షరాదపిచోత్తమః ।
అక్షరాదపిచ । అహంవుత్తమః । ఉత్కృష్టతమః ।
అక్షర పరబ్రహ్మణోపి । క్షరాక్షరా భ్యాం అన్యః ॥

అందుకే మూలంలేని యీగు ర్తెరిగే శరీరం । యేమీలేని యీబట్ట బయలు। యింత । యింతకంటె యెక్కువ లేదు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం కంటె తక్కువలేదు । యీ బట్టబయలు వున్నది । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు । యిది భ్రాంతి లేని రాజమార్గం । శరీ రం వున్నదనే భ్రాంతిచాతనే । అనేకభ్రాంతులు వున్నవి । వున్నదానికి లేక పాయ । లేనిది యేమీలేదు అందుకే వసిష్ఠ రామస్వామికి । చెప్పినాడు॥

శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం। భ్రమేణోపాసకోజనాః ।
భ్రమేణేశ్వర భావత్వం । భ్రమమూల మిదంజగత్ ॥

అందుకే యీ వుత్తబట్టబయలుకు । వొక్కటైనా భ్రాంతిలేదు । మూలంలేని యీగు ర్తెరిగే శరీరం యేమీలేదు । యిఘభ్రాంతి యేమిటికి ।

Dr K Dayanandaswamy eBooks



వున్నయీ బట్టబయలుకు యేమీలేదు। యేమీలేని గుర్తెరిగే యీశరీరం యేమీ లేదు। వొక్కతీరె వ్యవహారం వొడిశె। చించివేశిన పత్రం యెవరివద్ద వున్నాయేమీలేదు। భయంతీరిపోయ। తీదీపులు వొడిశె। లెక్క తీర్పటం కాకుంటె యెవేళ్ళకై నాముఖం నలుపే। "యిప్పుడు యెక్కడ నిలువపడ్డా భయంలేదు॥ శి॥ చచ్చేదియేమి। బ్రతికేదియేమి॥ గు॥ వున్నవారికియెప్పుడూ వక్కతీరె। నేను యేమీలేదు। నీవు యేమీలేదు। వున్నదానికి యేజోలీ పట్టదు। వున్నది పుణ్యంచెయ్యదు। పాపంచెయ్యదు। నేనూ నీవూయిద్దరం యేమీలేకుంటె। ఉన్నదివున్నట్టూవుండె। వుత్తభ్రాంతిగదోయీ॥" యీలాగు అందరూ అనుకొంఛారు। లెస్సావిచారించిలెఖ్ఖ తీర్పడం అయితే భయం వుండదు। విచారించకుంటే యేమిరంకో అనిపిస్తుంది। విచారించితే వున్నది వున్నట్టెవుండె। యేమీలేనిదియేమీలేకపోయ॥ శి॥ యిదియేమి॥ గు॥ యీబట్ట బయలు పుట్టదు। పుట్టించదు। యీబట్టబయలు భోంచెయ్యదు గనుక శుక్లంలేదు। నీళ్ళుతాగదు గనుక నెత్తురు లేదు। యీబట్టబయలుకు యెరుక లేదుగనుక। రతిక్రీడ చెయ్యదు। అందుకే యీబట్టబయలు క్రియాశూన్య మైంది। యీబట్టబయలుకు పుట్టుకలేదు గనుక ఆడదీకాదు। మొగవాడు కాడు। నపుంసకంకాదు। అందుకే వొక్కపైనా వికారంలేదు। యీబట్ట బయలుకు శరీరం లేదు గనుక। రాకడాలేదు। పోకడాలేదు। అందుకే అచలం కదలక। మెదలక। సార్వకాలం వొక్కతీరుగానె వున్నది। అంతా యీబట్టబయలె॥ 'యీబట్టబయలే॥' అచ్ఛేద్యం।అదాహ్యం। అక్లేద్యం। అశోష్యం। సరెవోయీ। యిన్నీనూటి బడుఛావోయీ। వోయీ। యీబట్ట బయలేనిత్యం। యిదే సర్వగతం। యిదేస్థాణువు। యిదే అచలం। యిదే బహుకాలాలిది। అన్నీసరిపోఛావి। వోయీ। యీబట్టబంలుకొట్టేది కాదు। కొట్టబడేది కాదు। యీబట్టబయలు యెవర్నికొడుఛుంది। యీబట్టబయలుకు। యెరుకలేదు। యెరుకలేని దానికి యిచ్ఛ పుట్టనేపుట్టదు ॥శి॥ యీబట్టబయలు యేమి॥ గు॥అడిగినా చెప్పదు గదా। దాని అంతవాడుదాన్ని అడుగవలె। దానిఅంతది అవే। యీబట్టబయలుకు బదులులేదు। యీబట్టబయలు నేను వున్నానని యెరుగదు। యీశరీరాలు లేవని యెరుగదు। అన్నీకలలో సకల ముత్నల్లు। యీయెరుకలేదు గనుక। వొక్కపైనా వికారంలేదు। యీబట్ట

Dr K Dayanandaswamy eBooks



బయలు వొక్కజోలి అయినా యెరుగదు । మొదలే యీబట్టబయలువున్నది అని । అనుకొంటె వక్కటైనా భ్రాంతి పుట్టదు । యీబట్టబయలు మొదలు తనకుతానె స్వతసిద్ధమై చలించక వున్నది । వున్నదిలేదని యెరుగక । వున్నదాన్ని కనుక్కోక । యేమీలేనిదె వున్నదనుకోని । భ్రాంతిలేని భ్రాంతి వున్నదనుకోని । వున్నది అని తీసి వేశినకొద్దీ । యేమీ లేనిది మళ్ళా మళ్ళా వున్నట్టె । తోస్తూవుంచుంది గనుక । మొదలే యీబట్టబయలు వున్నది అని । సార్వకాలం మరువక వుంటె । యేమీబాధలేదు । మూలం పట్టకుంటె లెస్సాగాని । యేమీలేనిది యేమీలేదు । అని అనుకొన్నకొద్దీ । వున్నది వున్నట్టూ వుంచుంది గనుక । పొట్టు । దంచు కొన్నట్టు వుంచుందిగాని । యేమీబాగులేదు । మొదలు యీబట్టబయలే వున్నది॥ శి॥ యీబైలు వున్నదని అభ్యాసం చేస్తె। చాలానయంవలెవున్నది। గు॥సరెకాని । యీ బట్టబయలు । నేను వున్నానని। అనుకొంచూవున్నదా । శి॥యేమీలేదు।ఉన్నది అంటెలేదుఅనబడుచుంది । గు॥వూరికేనామాటవినండి ఉన్నదానికి వొక్కటైనా సాధనలేకనే । తనకుతానే స్వతసిద్ధమై చలించక సార్వకాలం వొక్కతీరుగా వున్నది । వొక్కటె యుక్తి । యీ శరీరం పుట్టకమునుపు।శరీరం వున్నదా ॥ శి॥యేమీలేదు ॥ గు॥యీలాగుతనకుతానే దృఢమా।సాధనచెయ్యవలెనా॥శి॥ యేమీలేదు।తనకుతానేదృఢం ॥ గు॥వచ్చిన తరువాత శరీరం యేమీలేదని । తనకుతానే దృఢమా । యేమైనా అనుమానమా ॥ శి॥యేమీలేదు । తనకుతానేమొదలు యీ శరీరం యేమీలేదు । కానకూ యీ శరీరం యేమీలేదని దృఢమే । ఉన్నప్పుడు వున్నదని ఆశ కద్దు॥ గు॥సరె। మూలంలేని యీగుర్తెరిగే శరీరం యెరుకచాత వుండంగానే యేమీలేదు । అనేకమంది । రథాలు । యేన్గులు । గుర్రాలు । లొటిపిటలు । కలలోవచ్చినట్టు । వున్నట్టూ । ప్రసంగాలు చేశినట్టూ । వుంచుందిగాని । యెరుక వుండంగానే యేమీలేదు । యిదితనకు తానెదృఢం కదా ॥ శి॥యిది దృఢమే ॥గు॥ అలాగేవున్నప్పటికిన్నీ। మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । అని సరిపుచ్చుకుంటె । వున్నది తనకుతానె యేమీలేదు । తనకుతానె వున్నది । యింతకంటె అధికమైన మార్గంలేదు । యిదే భ్రాంతిలేని మార్గం । భ్రాంతికిమూలంయేమీలేదు ॥ శి॥యీలాగుకనుక్కోనా ॥ గు॥యేమీ

Dr K Dayanandaswamy eBooks



లేకుంటే దేనిచేతకనుక్కుంచావు॥ శి॥సరె । మీదయ ॥ గు॥యింకాయేమైనా సంశయం వుంటె అడుగు ॥ శి॥ అడుగుమన్నదానికి । యెరుకలేదుగనుక । సంశయంలేదు॥ గు॥మూలంలేని యీ గుర్తెరిగే శరీరం యేమీలేదుగనుక । యేమీలేదు । యేది వున్నదో అదే వున్నది । అంతా అదె । అదె అంతా । వున్నదాని చాత నిర్ణయంలేదు । గనుక సార్వకాలం వొక్కటీరె । యిందుకు "విద్యారణ్యస్వాముల వారు। నిర్ణయం । చేశినారు । యీ శరీరం పుట్టకమునుపు నిర్ణయం యేమీలేదు । వున్నప్పుడు యీలాగే అన్నాడు । అది యేది అంటె ॥

శ్లో॥ నవ్యక్తః । పూర్వమస్త్యేవ। నపశ్చాశ్చ వినాశతః ।
అధావంతే చయాంనాస్తి। వర్తమానోపితత్తథా ॥

అని శిద్ధాంతం చేశినారు । యిదే భ్రాంతికి మూలంలేని మార్గంఅన్నారు । యిదే బంధ భ్రాంతి మోక్షభ్రాంతి లేని మార్గం ।" భ్రాంతికి మూలం లేదు॥ శి॥బంధ్ధం యెవ్వరికి॥ గు॥ పుట్టనిచావనిది। చలించకతనకుతానేస్వత సిద్ధమై వున్నది । పుట్టేది । చచ్చేది । వున్నదానికి । యెరుకలేదు । వున్నదని భ్రాంతి వచ్చివుండె॥ శి॥ఆ భ్రాంతియెవ్వరికి॥ గు॥ దేనికివచ్చివుండెనో । అది యేమీలేదు । యిఘ భ్రాంతి యెవ్వరికి । వక్క శరీరం వంటివే అన్ని శరీరాలు । వక్క శరీరం తోటి అన్ని శరీరాలు వున్నవి । అన్ని తోచినవి। వొక్కశరీరం యేమీలేకుంటె । యేమీలేదు । భూమిని యెవడు యెరుగు । నిప్పువున్నదని యెవడు యెరుగు । యిది మహారహస్యం । మహాగుహ్యం । పరమగుహ్యం । వున్నట్టు విచారమైతే । తనకు తానే సరి పుచ్చుకోవలె । మూలంలేని । యీ గుర్తెరిగే శరీరం యేమీలేదు । సార్వకాలం వొక్కటీరె అని తాత్పర్యం । అయితె । ప్రసంగానికి మూలం యేమీలేదు । వున్నది అనేదియేమీలేదు ॥ శి॥అనేదియేమి ॥ గు॥ఉన్నదిమాటే అడదు । లేనిదియేమీ లేదు । నిర్ణయానకు మూలం యేమీలేదు । సార్వకాలం వొక్కటీరె । యీ ముత్పట రెండో ధానితో । అనరాదు । విచారించని వారె ద్విపాదపశువులు

Dr K Dayanandaswamy eBooks



మూలం లేని । యీ గుర్రెరిగే శరీరం తోటి యేమి అనుకున్నా వుపాసనే । గాయత్రి మంత్రం వుపాసనే । కాదా । పంచాక్షరీమంత్రం వుపాసనే కాదా యేమీ అష్టాక్షరీ మంత్రం వుపాసనే కదా । పాలు త్రాగినా వుపాసనే । పంచితం తాగినావుపాసనే, పెండతిన్నా వుపాసనే । అన్నం తిన్నావుపాసనే । శాస్త్రంపాలు త్రాగమని చెప్పింది । సురా తాగమని చెప్పింది మూత్రం తాగమని చెప్పింది । అన్ని తిప్పలకూ మూలం । మూలం లేని యీ గుర్రెరిగే శరీరమే । యీ శరీరమె అన్ని చెపుచుంది । అన్ని తిప్పలూ పెడుచుంది । మూలం లేని యీ గుర్రెరిగే శరీరం నేను అని భ్రాంతి వున్నంతశేపూ । తీశివేశినకొద్దీ మొలచినట్టు । అనేకాలు పోఘావి । అనేకాలు పుడుఘావి । చేతులు వున్నంతశేపూ । శరీరం వున్నంతశేపూ, యిదే ప్రయోజనం। అందుకే "శ్రీఘంగా । పుట్టని చావని పరిపూర్ణం మేలు కొంటె చాలు ।" రెండోదాని జోలేవద్దు । వున్నదానికి యెరుకలేదు। ఖర్మాల జోలేలేదు॥ శి॥ అదియెషువంటిదోనాకు సూచనచయ్యండి ॥ గు॥యిది మహా గుహ్యం । మహారహస్యం । అనేకకోట్లల్లో వొక్కరువున్నారోలేరో । యీ వ్యాళ్ళ దాకా చెప్పిన మార్గం । అనేక మంది సాధించి । శాంతిచాతవున్నారు । యిప్పుడు యీ ప్రకారంల్లో ఆ ప్రకారం సూచన చెయ్యకూడదు । అది ప్రత్యేకంబాటవున్నది । అది మరీ అతి సూక్ష్మం। అది దీన్ని మించిన మార్గం । యీ శాస్త్రాలవంటిది కాదు । తల్లకిందు మార్గం ॥

గద్య॥ ఇతి శ్రీసద్గురు శివరామదీక్షిత ప్రభావే ।
వేదాంత విచారణే । అధఉత్తరభాగే ।
భ్రాంతిరహిత ప్రకరణన్నామ ।
యేకాదశోధ్యాయం ।
సంపూర్ణము

శ్రీ సద్గురు చరణారవిందార్పణ మస్తు॥

Dr K Dayanandaswamy eBooks

ఓం

౦౧౦

# ద్వాదశోఽధ్యాయం ప్రారంభః

## పరా ప్రకృతి ద్వయదోషరహిత ప్రకరణము

లేనిదే వున్నదని లేనిదానికే తోచింది గనుక ।
ఆ నిర్ణయం తీశివేసే కొరకు ప్రకరణం ॥

అది మొదలు యెలాగు వున్నదో । ఆలాగే పుట్టెప్రకారం । భ్రాంతి లేని మార్గం । అని మహాకుశాగ్ర బుద్ధి మంతులకు మొదలె వున్నది । వున్నట్టు పడె మార్గం । యీ ప్రకరణం । మూలం లేని యీ గుర్తెరిగే శరీరం నేను అని । వాదించే వారిని లేకుండా చేసేమార్గం । యేమీలేనిదీ నేను జీవుణ్ణి । నేను యీశ్వరుణ్ణి । నేనే ఆత్మను । అని అగాయిత్యం చాత, అన్ని మాయకూతలూ కూశి । యేమి లేనిదే । నేను జీవుణ్ణి । నేను యీశ్వ

Dr K Dayanandaswamy eBooks

రుణ్ణి । అని జ్ఞానమనె భ్రాంతి । భక్తిఅనే భ్రాంతి । వైరాగ్యమనె భ్రాంతి। యీ మూలం లేని యీ గుర్తెరిగే శరీరానకు తగులబెడితే । వదిలించుకొనే నేర్పులేక । బహుక్లేశపడి । కుక్కలవలె కూశి కూశి । అందరినీ । అడవి లోకలిపినారు । తమరూ అనేకమైన భ్రమలచాత । కాళ్ళకు బేడీలువేసుకొని। భార్యాఅనె గుదియ మెడగట్టుకోని । కాళ్ళు ఆడక । సుఖమనె స్వర్గానకు ఆశపడితే। దుఃఖప్రాప్తిఅయితే। లింగమూర్తికిక్లేశమే । తనకూమహాక్లేశమే । గుర్తెరిగే మహాలింగమై వున్నాడు గనుక । అందరూ గుర్తెరిగే వారే । విష్ణుభక్తులు । యీగుర్తెరిగే చిత్తును విష్ణువని । చిద్రూపమే నారాయణుడని। అనే మాత్రమేకాని । స్వర్గనరకములు లింగమూర్తికీ । నారాయణునకూ । సమానమే । బియ్యానకు అనేక పేర్లువున్నట్టు । వున్నమాత్రమే కాని । సకల తిప్పలూ బియ్యానకు యీలాగో । ఆలాగే । మూలం లేని యీగుర్తెరిగే శరీరాన్ని । తప్పించుకొనె యుక్తి । యవ్వరికీ గూఢంగానే వున్నది । శరీరం పుట్టకమునుపు శరీరం యేమీలేదు । చచ్చిన తరువాత శరీరం యేమీ లేదు । వున్నంతశేపూ మందికూకలు విని । అనేక భ్రమలచాత । అనేక మందివున్నట్టె। తానూవుండి। కొనకుతానూ యేమీలేదు।యీలాగే అనేకమంది రానూ వుండి మళ్ళా యేమీలేదు। చచ్చినవారు మళ్ళాపుడుతారు అనేటందుకు యేమీలేదు గనుక। యిది మళ్ళాపుడుతుంది అని। యేలాగు అన। అనేకాలు తనకుతానే తోచి । తనకుతానె యేమీలేదు । యిషువంటి దాన్ని వున్నదని భ్రాంతిపడే మాత్రమేకాని । వున్నట్టూపడదు । ప్రసూతి అయితే చిన్నపిల్లకు చంటి మీద ఆశ వున్నదని । తల్లికి ఆశ । వుండే మాత్రమే కాని । మహా వుపద్రవంవస్తేయువ్వరిఆశముందరపడను । తల్లికి తల్లే పిల్లకుపిల్లే । యెవరుచన్నుయిస్తే । వారిమీదనే పిల్లకు ఆశతగులుచుంది । యీలాగేకాని యేమీలేని దానికి । మర్యాదాయేమీలేదు । పుట్టని చావని పరిపూర్ణానకు । యేమీభ్రాంతిలేదు । అందుకే దొంగగురువు కాకుండా । మాయవేషాలుగా కుండా । శరీరంలేని గురుసాంప్రదాయం విచారించి । శరీరంలేని పరిపూర్ణం వున్నది వున్నట్టూ ఆయెనా । వొక్కటైనా భ్రాంతి పుట్టదు । భ్రమలకు మూలం మూలంలేని యీగుర్తెరిగే శరీరమే గనుకఅందుకే శరీరం పుట్టక ।

Dr K Dayanandaswamy eBooks



మునుపు।శరీరం యేమీలేదు । చచ్చిన తరువాత యేమీలేదు । అలాగే యీ మూలంలేని గుర్రెరిగే శరీరం । వున్నప్పటికి యేమీలేదని । ఆ దృఢంవలె తనకుతానే దృఢం వుండెనా వాడే । భ్రాంతిలేని వాడు । అంతకంటె అధికమైన మార్గం లేదు । యిది అందరికీ సమాధానమే । స్త్రీలకూ పురుషులకూ। యిదే భ్రాంతిలేని రాజమార్గం । వున్నది । తనకు తానే స్వతస్సిద్ధమై వున్నది । చలించక వున్నది । వున్నట్టు గ్రవడకుండా ప్రయత్నమే విఘ్నం। మూర్ఖులు నమ్మకపోయిరా । భ్రాంతి తొలుగదు । అందరి వలెనే ఆశచాత । క్లేశపడుఛాడు । మూలంలేని యీగుర్రెరిగే శరీరం । లేదు లేదు । అన్నాసాధనే । మూలంలేని యీగుర్రెరిగే శరీరం యిది నిబద్ధి । యీశరీరం అబద్ధం అన్నాసాధనే । మూలంలేని యీగుర్రెరిగే శరీరం అంతా అన్నాసాధనే। సాధనలచాత సాధ్యం యెన్నటికీకాదు । మూలంలేని యీగుర్రెరిగే శరీరముకు । మూలంయేమీ లేదు । గనుక । మధ్య తనకు తానే వున్నానని భ్రాంతి । చాత వున్నాది గనుక । ఆచార్య కటాక్షంచాత । మూలంలేని యీగుర్రెరిగే శరీరమనే తెరదీశి । వైకుంఠాన్ని అరచేతులో చూపినట్టుచూపె గనుక । సార్వకాలం సంతతం చెలించక । మొదలూకొనాలేక । రాకడా పోకడాలేక । తనకుతానే స్వతసిద్ధమై । యితర లోకాంతరస్మరణలేక । వైకుంఠం మాత్రమేవుండె । "వైకుంఠం దొరుకక । శివుడు స్వస్వరూపమనె భ్రాంతిచాత । మూలంలేని యీగుర్రెరిగే శరీరమనె దేహభ్రాంతిచాత । సమాధి చేస్తూ యిప్పటికీ వున్నాడష ।" ఆచార్యకటాక్షం గలిగి । మూలంలేని యీగుర్రెరిగే సచ్చిదానందమనే దేహభ్రాంతి తీసి వేసి । వైకుంఠం అరచేతులో వున్నట్టు । యవ్వరైనా సూచన చేస్తారా అని । చింతచాత కైలాసమనే లోకాంతర భ్రాంతి చాత । ఉన్నాడు । యితర లోకాలవారికీ। వైకుంఠం యొక్క ఆపేక్షకద్దు । వైకుంఠం వున్నది వున్నట్టూ । జాడ సూచన అయితే । యిశ్చయన్నటికీ పుట్టదు । వైకుంఠం పుట్టనిచావనిది గనుక । దానికిబదులులేదు । యితర స్థానాలు యెక్కడ వుంటే । అక్కడనే సర్వత్రాలేవు । యీ వైకుంఠం అయితేనో । సకల దేశాలయందూ వున్నది । సార్వకాలాలయందూ వున్నది । సమస్తమైన వస్తువులయందూ వున్నది । సమస్త వస్తువులకూ వైకుంఠం స్థానమె । యితర స్మరణలేదు ।

Dr K Dayanandaswamy eBooks



మూలంలేని యీ గు ర్తెరిగే శరీరం యేమీలేకుండా । సూచన ఆయగనుక । వైకుంఠంమాత్రమే వుండె ।

అయంవైకుంఠ ః ॥ సాంఖ్యం ॥గీత॥

శ్లో॥ అచ్ఛేద్యోయ । మదాహ్యోయ । మక్లేద్యోశోష్యయేవచ ।
నిత్యఃస్సర్వగత స్థాణు । రచలోయం సనాతనః ॥

అని ॥ శ్రీ కృష్ణ భగవానులు ॥ వైకుంఠం యిషువంటిది అని చాత చూపిపోయినాడు । యిషువంటిది యేలోకమూ ాదు। అందరికీ గురుకటాక్షం చాత సూచనఅయితే । వైకుంఠం మాత్రమే వుండె , గురుకటాక్షం లేక, గు ర్తెరిగే శరీరమనె తెర అయి వున్నాడు గనుక । అన్నిశరీరాలు వైకుంఠ మందె । నివశించి యున్నవి । వైకుంఠం యెరుగరు । వైకుంఠం జాడ సూచన కాకుంటె । అన్ని శరీరాలు సమానమె । అన్ని శరీరాలు మూలం, లేని యీ గు ర్తెరిగే శరీరాలే గనుక । అందరూ గు ర్తెరిగే జ్ఞానస్వరూపులే, వైకుంఠంలో వున్నవిశేషంచాత ॥అందుకే॥

శ్లో॥ వుల్కాహస్తో యధా కశ్చిత్ । ద్రవ్యమాలోక్యతాంత్యజేత్ ।
జ్ఞానేనజ్ఞేయమాలోక్య । పశ్చాజ్ఞానం పరిత్యజేత్ ॥

జ్ఞాని । కిం ప్రయోజనం । వైకుంఠాన్ని చూచి । యీ గు ర్తెరిగే జ్ఞానాన్ని । పరిత్యజించవలెనని । సిద్ధాంతం । పశ్చాజ్ఞానం పరిత్యజేత్ ॥ ఉత్తర గీతలయందు భగవానులే అన్నాడు । క్షేత్ర క్షేత్రజ్ఞుడు । భగవాను లుగనుక । అందరూ భగవానులే । పుట్టనిచావని భగవానులు కాడు ॥

శృ॥ ఆత్మైవమాయా ।

ఆత్మ అనే మాయ చాతను । భ్రాంతిరహితంగాక । అద్వైతమనే భ్రాంతిచాత । అక్షరోపాధి అనే పరబ్రహ్మభ్రాంతి తగిలి । బ్రహ్మ అనేదోష స్వరూపంచాత । వుండెనా । సార్వకాలం , దోష స్వరూపుడే । మూలంలేని యీ గు ర్తెరిగే దోష స్వరూపాన్ని । అద్దంలో కానుపించే। శరీరం అద్దంలో యోలాగు । అద్దంలో లేదో । ఆలాగే యీ మూలంలేని గు ర్తెరిగే శరీరం ।

Dr K Dayanandaswamy eBooks



అద్దంవలెనె స్వశ్ఛంగాయున్న నేత్రాలయందు । చూస్తే కానుపించే మాత్రమే కాని । శరీరం వున్నదనీ యెరుగదు । వున్నదే తాను గనుక । తాను శరీరాంన్ని యెరుగదు ॥

శ్లో॥ క్షరాక్షరోపాధిద్వయ దోషేణా స్పృష్టః ।

అని శంకరాచార్యులవారు అన్నారు । అందుకే రామానుజాచార్యుల వారు । సమ్మతపడి । అద్వైతం ఖండించినారు । విశిష్టాద్వైతమని యుక్తి చేసినారు । తనకుతానే స్వతసిద్ధమై వున్నది । పుట్టనిచావనిది గనుక । వ్యవహారములేనిది । వ్యవహారం కల్పించింది గనుక । యిది చదువుకొన్న పాండిత్యం । అని నేను చదువుకొన్నాను గనుక । విశిష్టాద్వైతం వున్నదని। వారివాని మీద నాకు తోచింది । పండితులజాడ । పండితులకే తెలియవలెనని । నా చాత చేతనైనంత । కల్పించినాను । వారిది వున్నంతశేషూ । మా విశిష్టం తప్పదు । జగత్కారణం చైతన్యమైతే । విశిష్టం యీలాగుపుడు చుంది । కార్యకారణాలకు భేదం లేదు । అని అందరికీ యెరుకే ॥

శ్లో॥ మృత్తేఘటం । ఘటే మృత్తుః॥

గుర్తెరిగే చైతన్యమే । సమస్తవస్తువులు । చైతన్యం వలన తోస్తూయున్నది గనుక । చైతన్యమే యీగుర్తెరిగే జ్ఞానం । గుర్తెరిగే చైతన్యముకూ । జగత్తుకూ వేరులేదు । శిలవంటిది । శరీరం వలన గుర్తెరిగే జ్ఞానం పుట్టింది । "గుర్తెరిగే చైతన్యంవలన । శరీరం పుట్టింది । తనకుతానే స్వతసిద్ధమై వున్నది । పుట్టనిచావనిది గనుక । అది శరీరం యన్నటికికాదు । విచారించని యెక్కువ కులం మాలవాండ్లకూ । శరీరం వున్నదని బ్రాంతి కద్దు । గురుమూలంగా విచారించని తక్కువ కులం అనె మాదిగ వాండ్లకూ వున్నది । అనె నిశ్చయమె వున్నది । యీశరీరం యవ్వరి వలన పుట్టింది అంటె । మూడులోకాల వారూయెరుగరు" । శంకరాచార్యులు । వున్నది లేదు అన్నాడు । రామానుజాచార్యులు ప్రవాహరూపేణా । సార్వకాలం వున్నదే అన్నాడు । శ్రీకృష్ణ భగవానులు । కదాచిత్ । నజాయతే । నమ్రియతే అన్నాడు । పుట్టని చావనిది యెరుగునో యెరుగడో । అచలం ।

Dr K Dayanandaswamy eBooks


అదే గుణాలులేనిది । అదే క్రియాశూన్యమైనది । అదే సార్వకాలం వొక్క తీరుగా వున్నది । అదే చయ్యంది । చేయించంది । అది సత్యమని గ్రహించదు । అసత్యమని విడువదు । పుట్టని చావనిది గనుక । దానికి తోచనే తోచదు । యేమి తోచినా గ్రంథాలు యెవరుచేసినారో । వారికే అన్నీ తోస్తావి । శ్రీకృష్ణ స్వామి॥

శ్లో॥ నవద్వార పురేదేహి । నైవకుర్వంనకారయన్॥

అని అన్నాడు॥ ఆచార్యస్వాముల వారు॥

శ్లో॥ సాత్త్వాత్మనః । కర్తృత్వం కారయితృత్వంవా॥

అన్నాడు । కర్తృత్వం కారయితృత్వంలేనిదీ । క్షేత్రక్షేత్రజ్ఞ స్వరూపమంటె । యెవ్వరికీ సమాధానం కాదు । పుట్టని చావనిదియేదో । అని సూచన చేస్తే । దానికి సరిపోవలెగాని । యీక్షేత్రజ్ఞుడు అభోక్త అంటె యెవ్వరికీ సమాధానంకాదు । అవుయితే క్షేత్రజ్ఞుడు లేకుంటే । కర్తృత్వం లేదు కారయితృత్వంలేదు । యీక్షేత్రం వున్నంతశేపూ । క్షేత్రజ్ఞుడు లేకపోడు। యీకలలో క్షేత్రక్షేత్రజ్ఞులు లేనిదీ। వచ్చిరి॥ శి॥ఔ। రెండూ కూడానే వచ్చినవి॥ గు॥ఆలాగే। క్షేత్రం। క్షేత్రజ్ఞుని। తోకూడా । సూచన చేసే గురు సాంప్రదాయం ఆయనా । యన్నటికీ భ్రాంతి పుట్టదు । "శూన్యంకాదు జగజ్జీవులు లేనిది । అందుకే॥ విద్యారణ్యస్వాముల వారు॥

శ్లో॥ సదా విచారయేతస్మాత్ । జగజ్జీవ పరమాత్మనః ।
జీవభావజగద్భావ । భావైతాత్మన శిష్యతే॥

జీవజగత్తులు రెండూ లేకుండా గురు సూచన ఆయనా । పుట్టని చావని బట్టబయలు వున్నదని । వొప్పుకున్నారు"। తనకు తానే స్వతసిద్ధమై వున్నది । సార్వకాలం వొక్కతీరే । వున్నదానిలో స్త్రీఆకారం తోచదు । పురుషాకారం తోచదు । శరీరం వున్నదానిలో లేనట్టూ తోస్తుంది । యేమైనా మూలంలేని యీవ్యాపారంచాత । శంకలు తోస్తావి । వున్నదానికి నిశ్చయం లేదు । సంశయంలేదు । యీశరీరంలేదు గనుక । సార్వకాలం శరీరంలేకనే

Dr K Dayanandaswamy eBooks



వున్నది । గనుక పక్కనైనా వికారంలేనిది । అందుకే వికారం లేదు । ఆత్మానాత్మల వ్యవహారమే లేదు॥ అందుకే॥

శ్లో॥ "క్వచద్వైతం క్వచాద్వైతం ।
స్వేమవాస్తితి । తస్యమె । కృపారబ్ధాదికర్మాణి॥"

యీశరీరమే లేదుగనుక । వ్యవహారమే లేదు । పుట్టని చావనిది వున్నదోలేదో । అనికల తోచిన శరీరాలకు సంశయంకద్దు । మేలుకొంటె వున్నదే వున్నది । శరీరం మందికి తోచినా । తనకు వెతికినాలేదు । సార్వ కాలం శరీరం లేకవున్నవాడు । భ్రాంతి లేకవున్నవాడు । కోట్లకొద్దీ కలలో వచ్చినా । శాశ్వతంగా వుండనే వుండవు । ఆలాగే సమస్తమైన అవస్తలు । క్షేత్రక్షేత్రజ్ఞులకే కాని । తనకు తానే స్వతసిద్ధమై । చలించక వున్నదానికి। యే అవస్తాలేదు । సార్వకాలం శరీరం లేక వున్నది । శరీరం లేక వున్నది యెరుగదు । లేనిదీ యెరుగదు । శరీరం లేకనే తనకు తానే తోచి । తనకు తానె యేమీలేదు । ఆలాగుకాదు । యీగురు సాంప్రదాయం । శరీరం లేని సాంప్రదాయం । శరీరం లేని సాంప్రదాయం । మహాగుహ్యం । వేదశాస్త్రాల యొక్క నిర్ణయం చెయ్యంది । అదేఅంటే కలతోచక మునుపు వ్యవహారమే లేదు । "కలతోచంగానే వారూ పుస్తకాలు తెచ్చినారు। వీరూపుస్తకాలు తెచ్చి నారు । వారూవీరూ ప్రసంగాలు చేశినారు । వేదం స్వస్తిచెప్పినారు । అనేక దేవాలయాలు చూచినారు । అనేక మంది లింగదార్లను చూచినారు । అనేక మంది అయ్యవార్లు । అనేక మందిబూడిద పూసుకొన్న వారూ । అనేక మంది । తిరుమణి శ్రీచూర్ణం పెట్టు కొన్నవారు । అనేక మంది తురకలు । అనేక మంది బేగరవాండ్లు । అనేకగుర్రాలు । అనేక యేనుగలు । అనేక వ్యభిచార్లు । అనేక బోడివాండ్లు । అనేక మందిఫకీర్లు । అనేక మంది సన్యాశులు । అనేక సముద్రాలు । అనేక మంది వుపాసకులు । అనేక ఆయితాగ్నులు । అనేక మంది చుట్టలు తాగే వాండ్లు । అనేక మంది బారీబొంగలు తాగే వాండ్లు । అనేక మంది శూద్రులు । అనేకమంది కోమట్లు । అనేకమంది గొల్లవాండ్లు । అనేకమంది రాజులు । అనేక కుక్కలు । అనేక పందులు । అనేక గాడిదలు । అనేక

Dr K Dayanandaswamy eBooks



మంది చదువుకొన్న మనుష్యులు । అనేక గోవులు । అనేకబర్లు । అనేక దుకాణాలు । అనేకమాదిగ వాండ్లు । వీరు అందరూ । పుస్తకాలు ముందర వేసుకోని । యీశరీరం యాలాగు పుట్టింది । అని విచారించు చున్నారు।” అందులో మహాచదువు కొన్న చిందువాడు । యిదియంత అనె । ఆడదాని మీద మొగవాడు యెక్కితే । అన్నీపుడుఛావి । అనె । అయితె । దేముడు పుట్టిస్తాడని । అనుకొంఛారు । దేముడు అనేది మరుగుమాట । దేముడుతింఛాడుయెలాగో। అలాగే అబద్ధం। తినేవాడు ఆయనా । పుట్టించేవాడు ఆయనా పుట్టించే వాడు దేముడే। అయితే। దేముడికి యేమితిన్నా తప్పులేదు। దేముడు సంసారంచేసే వాడు అయితె । పుట్టించేగాడిద దేముడు । ఆడగాడిద దేవత । నపుంసకం గాడిద పరబ్రహ్మ । పితాళ్ళు యీలాగే। పితృదేవతలు యీలాగే యీలాగు వుండంగా । అన్నీదేవతా స్వరూపాలే । అన్నీ పుట్టిస్తూనె వున్నవి । అన్నీబక్షిస్తూనే వున్నవి । తినేది పుట్టించేది । అన్నీదేవతా స్వరూపాలే । యింతకంటె వేరే యేమీలేదు । అని నమ్మిక వుంటె । వాడ్లకూ దేమునికీ । వేరుయన్నటికీ లేదు । సార్వకాలంతింఛారు । శరీరాకారమై । శరీరాలతో । యేదేవతా । ప్రయోజనాలు చాస్తారు । సార్వకాలం యిదే ప్రయోజనం । పుట్టని చావనిది । వున్నదోలేదో । సార్వకాలం పుట్టేది చచ్చేది । వున్నది । సర్వం శ్రీమన్నారాయణ స్వరూపమే। శరీరాలకూ। శ్రీమన్నారాయణునకూ। వేరుయెన్నటికీ లేదు। వుంటె ఆరగించేవారు యెవ్వరు। దేవతాఖర్మాలు చేసే వారుయెవ్వరు। శరీరాలకు। శ్రీమన్నారాయణునకు। వేరుయెన్నటికీలేదు। శ్రీమన్నారాయణుడు। శరీరంకలసేవున్నది। అద్వైతంవలెదేహంఅబద్ధం। దేహినిబద్ధిఅన్నట్టుగాదు। సార్వకాలం దేహానకు దేహికీవేరు యెన్నటికీకాదు।“గుడ మధురవత్।”యీదేహం లేదు అనేవారు। అగాయిత్యులు। దేహం యెవరివలన పుట్టిందో । వార్ని విచారించి । వారి బ్రతుకుగని । అప్పుడు వున్నట్టుపడితే, పడవలె । యింతేకాని । దేహంలేదు అనేది । దేహమె । ఉన్నదిఅనేది దేహమె । దేహం లేకుంటె వ్యవహారానకు మూలం యేమి । అని । నిర్ణయం డాయ । సార్వకాలం యేకప్రకారమే । అవుచుంది । శరీరం యెవరివలన పుట్టిందో । ఆ నిర్ణయం మొదలు కల్లలేకుండా విచారించవలె । విచారిస్తే యీ శరీరానకు మూలంయేమీలేకపాయెనా । పుట్టని చావనిది । తనకుతానే

Dr K Dayanandaswamy eBooks



స్వతసిద్ధమై చలించక। సార్వకాలం వొక్కతీరుగావున్నది । "ఉన్న దానికి వున్నదని తోచదు । లేదనీ తోచదు । యేమితోచినా శరీరం వున్నదనే భ్రాంతులకే । శరీరంలేకుంటే యేమీతోచదు । చదువుకొన్న యెక్కువకుల మైన మాలవాండ్లకూ । చదువుకోని తక్కువ కులం । అయ్యి మాదిగ వాండ్లకూ । అయినా అనుమానం లేదు । అందుకే । శరీరం సార్వకాలం తీశివేశే గురువు దుర్లభం ॥

శ్లో॥ దుర్లభం చిత్త విశ్రాంతి । వినాగురుకృపాంపరాం ॥

అని వున్నది । అంతా వున్నట్టే వుండవలె । సార్వకాలం క్షేత్రక్షే త్రజ్ఞులు । లేకపోవలె । అది గురు సాంప్రదాయం । చూస్తే అండరివలెనే వుంచాడు కనుక । అనేక కోటి బ్రహ్మాండాలు । అరచేతులోనే వున్నవి । తనయందు । పుట్టుకాలేదు చావూలేదు । సర్వకాలం పుట్టని చావని తానే తాను॥"

"శ్రు॥ క్షరా క్షరోపాధిద్వయ దోషేణా స్పృష్టః ।

క్షేత్ర క్షేత్రజ్ఞ స్వరూప దోషద్వయం । తనకు వెతికినాలేదు । సార్వకాలం ॥

శ్రు॥ క్షరాక్షరాభ్యాం విలక్షణః । క్షరాక్షరాభ్యాం అన్యః ॥
ఉత్తమః । పురుష స్త్వన్యః ॥

శ్లో॥ యస్మాత్క్షరమతీ తోహం । మక్షరాదపి చోత్తమః ॥

శ్రు॥ పంచవింశత్వగుం । ఆత్మాభవతీతి స్మృతేః ।
షడ్వింశః । పురుషోత్తమః । పురుషయేవపురుషోత్తమః ।
క్షేత్ర క్షేత్రజ్ఞ రహితః ।
క్షరాక్షరోపాధి ద్వయదోషరహితః ।
పరాప్రకృతి ద్వయదోషరహితః ।

Dr K Dayanandaswamy eBooks



జీవేశ్వర ద్వయదోషరహితః ।

ఆత్మానాత్మ ద్వయ దోషరహితః ।

ఆత్మబ్రహ్మోపాధి ద్వయదోషరహితః ।

సదసద్భావ ద్వయదోషరహితః ।

జ్ఞానా జ్ఞానోపాధి ద్వయదోషరహితః ।

విద్యావిద్యోపాధి ద్వయదోషరహితః ।

దృగ్దృశ్యోపాధి ద్వయదోషరహితః ।

ప్రకృతిపురుషోపాధి ద్వయదోషరహితః ।

శివశక్త్యుపాధి ద్వయదోషరహితః ।

దేహిదేహోపాధి ద్వయదోషరహితః ।

క్షేత్రక్షేత్రజ్ఞోపాధి ద్వయదోషరహితః ।

లేని వాటికే నిషేదం । అందుకే ॥

శ్లో॥ సద్భావం నాస్తిసర్వత్ర । చిద్భావంనాస్తి సర్వదా । ఆనంద రూపకం నాస్తి । అచలం చాస్తి సర్వదా॥ సర్వానంద విహీనశ్చ । అచలోయం సనాతనం । ఆనంద రహితమచలం । కర్తృకార్యవివర్ జితం ॥ జ్ఞానమానందగంబ్రహ్మ । యిత్యుక్తం మూఢమానవైః । జ్ఞానాన్స్వంజాయతోనందో।ఆనందో భ్రాంతిలక్షణః॥ సత్యజ్ఞానమనంతంచా। మాయాగుణమిదం శృణు । నిర్గుణం నిశ్చలం పూర్ణం। సర్వకాలేషుసంస్థితం ॥ జాగ్రస్స్వప్న సుషుప్త్యాది । అవస్థాపంచకంనహి । సర్వకాలే సదావ్యాప్తం । సర్వదేశేషు వ్యావృతం॥ నిష్కామం నిర్మలం శుద్ధం । అచలం శబ్దవర్జితం । తేజోంధకారరాహిత్యం । గోప్యంబ్రహ్మనసంశయః ॥ అని వున్నది గనుక । వున్నది గ్రహించదు । నిషేదించదు । లేని క్షేత్రజ్ఞ స్వరూపమే । వున్నదానికి వ్యవహారమేలేదు । శరీరంలేదుగనుక । వున్నది । శరీరంలేదు అని యెరుగదు । లేని శరీరం యెరుగదు । గురుసాంప్రదాయం । క్షేత్రంలేని సాంప్ర

Dr K Dayanandaswamy eBooks



దాయంగనుక । క్షేత్రజ్ఞునికి । చోటులేదు । వున్నది పుట్టని చావనిదిగనుక। క్షేత్రస్వరూపంకాదు। సార్వకాలంక్షేత్రం లేనిదిగనుక । యేనిర్ణయంచాయదు । పుట్టనిచావనిదానికి । ఆకారం లేదు గనుక । చూడదు । వినదు । గుర్తెరుగదు । చెయ్యదు । చేయించదు । వినదు । లిప్తంకాదు । యిషువంటి దాన్ని । మూలంలేని యీ గుర్తెరిగే శరీరంలోనే కనుక్కోవలె ॥"

శ్రు॥ అయం । జీవాఖ్యోపాధివిలయే సతి కేవలో భవతి ॥

క్షేత్రంలేకుంటే । క్షేత్రజ్ఞుడు లేనే లేడు । గనుక । గురుకటాక్షం యెప్పుడు అయితే । అప్పుడే ॥

శ్రు॥ క్షరాక్షరోపాధి ద్వయదోషరహితః ।

అస్పృష్టిఇతికేచిత్ । తదసత్ ॥

సృష్టిలేదు । అంటె వున్నట్టె వుంచుంది । వున్నదే వున్నది । ఉన్న దానియందు వున్నదికాదు । యెప్పుడు । యీలాగు వున్నదో ఆలాగే వున్నది । విచారించని గాడ్దులవంటి మనుష్యులకు । సంకరంగా వుంచుంది । భ్రాంతి విస్తారం అవుచుంది । గనుక । యింతేకాని । యే శిద్ధాంతంలోనూ తనకు తోచదు । గురుమూలంగా విచారించిన వారికిభ్రాంతి యెన్నటికీలేదు। విచారించని మూర్ఖులు । బురదనీళ్ళవలె । వుంఛారు । కుక్కలు చచ్చినట్లు చస్తారు । యింతేకాని । మనుష్యులకూ కుక్కలకూ । గాడిదలకూ । పందులకూ । విచారించకపోతే । యక్కువ తక్కువలేదు । పుట్టుకా భ్రాంతిసమానమే । గనుక । చదువుకొంటె యేనుగకు ప్రశిద్ధి వున్నట్టు ప్రశిద్ధిమాత్రమేః కొనకు రెండూ వక్కటె , యెత్తు మాత్రమే యెక్కువ । విచారించినవాడు శింహ్యం వంటివాడు । యేనుగులు ఫర్వాలేవు । నేను స్వప్నంలో వస్తే । చచ్చేయేనుగులు । నన్ను చూస్తేయేమి బ్రతికినీ । విచారించినవారితో సమానుడు । యెవ్వడూ లేడు । విచారించిన వారి ముందర । మాట్లాడితే తప్పు యీ దేహం వుండంగానే । దేహంలేక వున్నవారు । ధీరులు । శుద్ధం యీ దేహమందు వున్నది అని । గురుసాంప్రదాయం వున్నది । సార్వకాలం

Dr K Dayanandaswamy eBooks


దేహం వెతికినాలేదు । దేహం పుట్టక మునుపు యెలాగు వున్నదో । ఆలాగే వున్నది । దేహం లేకుంటె యేబాధలేదు । ఉన్నదానికి సార్వకాలం వొక్కతీరె । దానియందు క్షేత్రం లేదుగనుక క్షేత్రజ్ఞుడు యెక్కడ వున్నాడు । అందుకే । వున్నదానికి వొక్కటైనా వికారంలేదు ॥

శ్లో॥ నాస్తికేవలాత్మనః । కతృత్వం కారయితృత్వం ।

రెండుఆత్మలు ॥1॥ క్షేత్రజ్ఞాఖ్యజీవాత్మ॥ ॥2॥ కేవలాత్మచా । తత్ర సుషుప్తావయం । జీవాఖ్యోపాధివిలయేసతి । కేవలోభవతి ॥ క్షేత్రం లేకుంటె । క్షేత్రజ్ఞుడు లేనేలేడు గనుక । సార్వకాలం కేవలాత్మే వున్నది । అందుకే ॥

శ్లో॥ నవద్వారపురే దేహి। నైవకుర్వంనకారయన్ ।

అని "భగవానులుగారు అన్నారు । అందరికీ సమాధానమేకాని । చేసేవారూ । చేయించేవారూ । యెవ్వరు అంటె చెప్పలేరు । గురుసాంప్రదాయరహితుడు । క్షేత్ర క్షేత్రజ్ఞులు అంఛాడు । క్షేత్రం వున్నదని చెప్పే గురువుసాంప్రదాయకుడు కాడు। ఉన్నదానియందు క్షేత్రంమందికి తోస్తుంది। తనకు వెతికినాలేదు । తోచనే తోచదు । కల్లలేనిగురువు ఆయనా । క్షేత్రం లేకుండా సూచన చేస్తాడు। చేసెనా। క్షేత్రంలేకుంటె । క్షేత్రజ్ఞుడు యెక్కడ వుంఛాడు । గురువుక్షేత్రం లేకుండా సూచన చయ్యని వాడు । గనుక । యీదోషం గురువులదే కాని । శిష్యులది యెన్నటికీ కాదు । సకల సిద్ధాంతాలు । విచారించిన తరువాత । యీమూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదని । సూచనచేస్తే । ప్రపంచభ్రాంతి యెన్నటికీ పుట్టదు । సార్వకాలం శరీరంలేకనే వున్నది గనుక । వికారంలేదు । శరీరం లేక వున్నవారు । వున్నదని నిర్ణయించాయరు । యెలాగు వున్నదో ఆలాగే వుండక వుంఛారు । మందికి శరీరం వున్నదని తోస్తుంది । తనకు శరీరం లేదు గనుక। యేమీలేదు।" మొదలు చక్కనైతే కొనవెళ్ళాచక్కనె। సకలకల్లలూ గురువులకే గాని । శిష్యులకు మునుపు యేమీకల్లలేదు । గురువు । నామ రూపాలు లేనివానికి । ఆత్మ అని । బ్రహ్మ అని । జ్ఞప్తి అని । కల్లసూచన

Dr K Dayanandaswamy eBooks



చేశినాడు । పుట్టనిశరీరాన్ని పుట్టింది అని అనుకొన్నాడు । ఉన్నది పుట్టించదు । పుట్టదు । సార్వకాలం వొక్కతీరె । వున్నది వుండి । చయ్యదు చేయించదు । సార్వకాలం వొక్కతీరె । 'నకరోతి । నలిప్యతే। నైవకుర్వం। నకారయన్ । అనిభగవానులు అన్నాడు' । క్షరమనె అక్షరోపాధి । అక్షరమనె క్షేత్రజ్ఞస్వరూపం । అక్షరోపాధి । యీశరీరమందు । వున్న కేవలాత్మను। క్షరాక్షరోపాధి ద్వయదోష స్వరూపము । స్పృశించదు । అన్నాడు అందరికీ । యీశరీరమందు శుద్ధం వున్నది । యీశరీరమే । క్షరాక్షరోపాధి ద్వయదోషస్వరూపమని। శరీరమందుచయ్యనిదీ। చేయించనిదీ। ఉన్నది అని అన్నారు॥ "యీశరీరమందె పుట్టనిది । పుట్టించనిది। వున్నదిఅని అన్నారు । ఆత్మ । బ్రహ్మఅనె । గుర్తెరిగే చైతన్యాన్ని యెరుగనిది । యీశరీరమందె శరీరం లేక వున్నది అని అన్నారు। యీఅనుభవము ప్రజ్ఞలేనివారు అయితేనేగాని । తాత్పర్యంకాక కావలెను । యీశరీరమందు శరీరం లేక వున్నవారికి । వికారంయెన్నటికీ లేదు । యీసాంప్రదాయం సులభం । కఠినం । శరీరంలేకుంటె । శరీరంలేనిది యెలాగు వున్నదో । అలాగే। వున్నది । వారికి వ్యవహారం యెన్నటికీ లేదు । వారికి శరీరం యెన్నటికీ లేదు । వారికి శరీరం యెన్నటికీ తోచనే తోచదు । క్షేత్రక్షేత్రజ్ఞ రహితులు గనుక । మహారహస్యం । శిష్యులకు చెప్పరు । సార్వకాలం వొక్కతీరుగా వుండక । చలించే మూర్ఖులకు । సూచన చయ్యరు । చేస్తే జగద్భ్రాంతి వుండదు । జీవభ్రాంతి వుండదు । అందుకే జ్ఞానోపదేశమనే । కౌతుకంచాత వున్నది । అనేక దృఢంచేసి । సూచనచేస్తే । బహుచులకన । అందుకే గురుకులవాసం సార్వకాలం వుండవలె । ఉండకపాయనా । యావత్తు మర్మమూ తెలియదు । తెలియక పాయనా । జగత్తుతోస్తూనే వుంచుంది । వున్నదానికి తోచదు గనుక । యేమితోచినా శరీరానకే । శరీరం జడం కాదు । అన్నిశరీరాలు । గుర్తెరిగే ప్రవర్తిస్తావి । గుర్తెరిగే శరీరం లేదు గనుక । లేనిది యీశరీరమందె వున్నది । ఉన్నది వున్నట్టూ మహా ఆస్తికులకు । అయితే మహాసూక్ష్మం । అదే వారికి తపస్సు । సార్వకాలం శరీరం లేకనే చేస్తారు । గుర్తెరిగే శరీరం తోటే పోచుంది । పుట్టకమునుపు శరీరం లేదు గనుక । యెరుకలేదు । సార్వకాలం వొక్కతీరె"। ఆత్మానాత్మ వివే

Dr K Dayanandaswamy eBooks



మూలంలేని యీ గుర్తెరిగే శరీరమున్నూ । యేమీలేదు అని । తనకుతానె తాత్పర్యమైతేమళ్ళాతోచేటందుకు మూలంలేంది గనుక।శరీరాన్ని గుర్తెరుగని బట్టబయలు।తనకుతానె స్వతసిద్ధమై యన్నటికీ చెలించక । వున్నదేవున్నది॥ గు॥యిదిశరీరంలేనిగురుసాంప్రదాయం।యిదేమహాద్వైతం। యిదేద్వైతాద్వైత రహితమైన పరమతత్వం । అందుకే మూలంలేని యీగుర్తెరిగే శరీరం యేమీలేదని వాఖ్యం వచ్చింది । యింతకంటె అధికంలేదు । యిదే భ్రాంతికి మూలంలేని విచారణ"॥

గద్య॥ ఇతి శ్రీమద్గురు శివరామదీక్షిత ప్రభావే

వేదాంత విచారణే । అథ ఉత్తరభాగే ।

భ్రాంతిరహిత ప్రకరణన్నామ ।

దశమోధ్యాయం ।

సంపూర్ణము ॥



Dr K Dayanandaswamy eBooks

ఓం

# ★ ౧౧ ★ యేకాదశోధ్యాయ ★ ౧౧ ★

## ప్రారంభః

అద్వైతమంటె విశిష్టా ద్వైతమె॥ మూలంలేని యీగు రైరిగే శరీరం యేమీలేదు । గనుక వ్యవహారమే లేదు । శ్రీభాష్యకారుల వారి తాత్పర్యం అబద్ధమో నిబద్దో । నిబద్ధి అనిశంకరాచార్యులవారు వాదించినారు । నేను చదువుకొన్నాను గనుక , వారి దానికి తోచినంత వుత్తరవు చెప్పినాను వారు అనందియేమో విసిష్ఠమయినది । కేవలం జ్ఞానమైంది । శుద్ధమార్గం । ఆచార్యకటాక్షంచాత। మూలంలేని యీగు రైరిగే శరీరమనె తెరదీశిన వారికి। విశిష్టా ద్వైతమూలేదు । అద్వైతమూలేదు । రెండూ లేకుంటె ద్వైతవార్త లేదు । సార్వకాలం విష్ణువనే వ్యాపకం । వున్నది । అదే గుణాలు లేనిది॥

శృ॥ వికార రహితో విష్ణుః॥

కలతోచిన రామకృష్ణుల వలెకాదు। తెరయీవలా తెరఆవలా వున్నది వైకుంఠం । అఖిలాండకోటి బ్రంహ్మాండాలకూ నేనువాసుణ్ణి । అని ఆచార్య స్వాముల వారు అన్నవాక్యం । మూలంలేని యీగు రైరిగే శరీరమె । పర బ్రహ్మ । జ్ఞానమె నిర్గుణమన్నారా లేదా । అదె । నేను ఆలాగు అంటె । మూలంలేని యీగు రైరిగే శరీరమే పరబ్రహ్మ । మూలంలేని యీగు రైరిగే శరీరాలు స్వతంత్రులు అయిన పరబ్రహ్మమే అయితే । అందరూ అందరి శేవకులై । నీళ్ళు యెందుకుమోస్తారు । వంటి యెందుకు పెడథారు । అగ్ని

Dr K Dayanandaswamy eBooks


కం । "ఆచార్య స్వాములవారు । అద్వైతం కల్పించేటందుకు యుక్తి చేశినారు॥

శ్రు॥ ఆత్మాకిం సదృశః । స్థూలసూక్ష్మ కారణశరీరోభ్యో ।
వ్యతిరిక్తః । పంచకోశాతీతః । అవస్థాత్రయసాక్షిః ।
చతుర్వింశ తీతత్వాదారః । మాయయా ప్రతీయమానాభ్యాం ।
జీవేశ్వరాభ్యాం । భిన్నః । సచ్చిదానందరూపన్నం ।
యస్మిన్ తిష్ఠతి సఆత్మా॥

గుర్తెరిగే చైతన్యం బ్రహ్మస్వరూపం అన్నారు । రెండు గుర్తెరుగుటాలు లేవు । అందుకే । యీగుర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనే। ఆత్మేబ్రహ్మ అని పలికింది । వేదంచొప్పున । వారిసిద్ధాంతం కల్పించినారు । అద్వైత మంటె । తనకు తానే స్వతసిద్ధమై । వున్నదానియందు । యేదిలేదో అదె అద్వైతమని భావార్థం వున్నది"। యీగుర్తెరిగే కారణం వున్నది। అన్నాడు। వారు యెటువంటి వారో । యేదివున్నదో అదే వారు ॥ శి॥అంటె । క్షేత్రం వారు అంటె । క్షేత్రంవారు అనుకోనా ॥ గు॥యీరెండూలేని వారు అయితే । వ్యవహారమే లేదు॥ శి॥రెంటికీమూలంయేమో॥ గు॥పుట్టని చావనిది యీశరీర మందె వున్నదిగాని । యీశరీరం లేదు । యీ క్షేత్రజ్ఞుడు లేడు । యీరెండూ లేకనే చలించకవున్నది । అందుకే శరీరమందు । క్షేత్రజ్ఞ రహితమైంది । బ్రతికి వున్నప్పుడు యేలాగు వున్నదో । ఆలాగే చలించక వున్నప్పుడూ వున్నది । "సార్వకాలం పరిపూర్ణంగనుక । చలించక వున్నది । పుట్టుకా లేదు । చావూలేదు । శరీరం వున్నదనే భ్రాంతి । అందుకే యీదేహంవుం డంగానే । భ్రాంతిలేకుండా సూచనచయ్యవలె । చేస్తే సార్వకాలం శరీరం లేకనే । వ్యవహారంచాస్తారు। వారి వ్యవహారం మందికి మహాబాధ । వారు చయ్యేరు చేయించరుగనుక । వారికి వొక్కటైనా బాధలేదు । పుట్టని చావనిది గనుక । అత్యంత నిర్మలం । అత్యంత స్వఛ్ఛం । వొక్కటైనా రూపంలేదు । సార్వకాలం అద్దంవలె స్వఛ్ఛంగా వున్నది । అందులోకాను పించే మాత్రమే కాని । అందులో చొర్రాలేదు । వెళ్ళిపోదు । చూస్తే కాను

Dr K Dayanandaswamy eBooks



పించేది స్వభావం । చూచే శరీరం లేకుంటే । చూడందే వున్నదిచూడని, దానికి తోచనే తోచదు । యక్కడ సకలం తోచిందో అక్కడనే సకలం లేక పోవలెను । అందుకే అతీతంగనుక। పరబ్రహ్మస్వరూపం అనరాదు ॥"

శృ॥ పంచవింశత్వగుం ఆత్మాభవతి ।

అని శృతి వున్నది, గుర్తెరిగే క్షేత్రజ్ఞ స్వరూపం ఆత్మ గనుక । ఆత్మ కంటే వేరే పరబ్రహ్మ స్వరూపం లేదు ॥

శృ॥ అయమాత్మా బ్రహ్మ ॥

అనే శృతి అబద్ధమాడించింది । ఛీ ఛీ । ఆలాగు అనరాదు । వేద వాక్యం మహాప్రమాణమైంది। యీగు ర్తెరిగే క్షేత్రజ్ఞస్వరూపమనె।పరాప్రకృతి అధిష్ఠానంగనుక।యీ గుర్తెరిగే చైతన్యమనె । చిత్ప్రకృతి సాక్షిణీగనుక యీసాక్షిణీఅనే మాయ। యిన్ని చిత్రవిచిత్రాలు కల్పించింది। యీ గుర్తెరిగే సాక్షిణీమాయకంటె।వేరేపుట్టనిచావనిది । తనకుతానే। స్వతసిద్ధమైచలించక। వున్నది । యీ గుర్తెరిగే సాక్షిణీకి । మూలం యేమీలేదు । సార్వకాలం వొక్కతీరుగానే వున్నది। "గురువుఅనె సాందీపుడు । శిష్యుడు అయిన శ్రీకృష్ణస్వామికి । యేప్రకారం వుపదేశంచేసినాడో । ఆ ప్రకారం శ్రీధరస్వామి కేగాని । మరి వొఘరికి । యీ రహస్యం । తెలియదు । భగవద్గీతల గుహ్యమయితె । జ్ఞానేశ్వర్లుగారికే తెలుసు । శ్రీ భాగవతం యొక్క రహస్యం । శ్రీధరస్వామికే తెలుసు। శ్రీ శుకులు శ్రీధరస్వామికి శిష్యుడుగాని। శ్రీధరస్వామివంటివాడుకాడు । పృధ్వియందు । శ్రీకృష్ణస్వామియొక్కనిజ స్వరూపం। శ్రీధరస్వామికేగాని । మరివొఘరు యెరిగేటందుకు తోచదు । అందరికీ శంకరాచార్యులు చేశిన అద్వైతమందు ఆశకద్దు । అద్వైతమే గుర్తెరిగే సాక్షిణీ అనె మాయ । అని యంతవారికీ । సూచనకాదు । ఆచార్య స్వాముల వారిజాడ । రామానుజాచార్యులకేగాని । మరివొఘరికి తెలియదు । మహేంద్రజాలియొక్క మాయ । యింద్రజాలికేగాని । రెండో వారికి భేదించదు । మహాఆశకద్దు । అందరికీ ఆశమాత్రమేకాని । వున్నది వున్నట్టూ పడదు ॥

Dr K Dayanandaswamy eBooks


1. అద్వైతం వాదం కొరకే । గాని భ్రాంతిరహితంకాదు ॥
2. శ్రీధరస్వామి । సాందీపుని యొక్క భావార్థం యెరుగు ॥
3. భగవానుల యొక్క భావార్థం యెరుగు ॥
4. శ్రీ శుకుల భావార్థం యెరుగు ॥
5. శంకరాచార్యుల భావార్థం యెరుగు ॥
6 వ్యాసులయొక్క భావార్థం యెరుగు ॥
7. రామానుజాచార్యులగారి భావార్థం యెరుగు ॥

అందరి భావార్థం యెరిగిన వారు శ్రీధరస్వామేగాని । మరివొకరికి తోచదు । శ్రీ కృష్ణస్వామికి తగ్గ గురువు । సాందీపుడేగాని । మరివొకరు లేరు । సాందీపునికీ । వశిష్టుకూ । చాలా యెక్కువ తక్కువ వున్నది । గురుభావం । శ్రీ కృష్ణస్వామి అయినశిష్యుడు । యెరుగు । శిష్యునియొక్క ప్రభావం సాందీపుడే యెరుగు । యిద్దరియొక్క ప్రభావం । శ్రీధరస్వామి యెరుగు । యీ ముగ్గురి యొక్క ప్రభావం । యీ పుస్తకం వ్రాసినవాడు యెరుగు । 000 ॥ యీ పుస్తకం చూచి । చదువుకొన్నవారికి । యీ నలుగురి ప్రభావం । 0000 । తెలుస్తుంది । శీఘ్రంగా భ్రాంతిలేని వారు అయ్యి । 000 । వుంచాడు । యీ అభిప్రాయం। గురుముఖంగా। విచారించినవారికి। యే శిద్ధాంతం । రుచి వుండదు । జ్ఞానకర్మాల యొక్క భ్రాంతి పుట్టదు । । 0000 । యింతకంటే యెక్కువ వున్నదని । ఆశ పుట్టదు । యీ శరీర మందు । । 00 । శరీరం లేనిది । సూచన అయితే । సర్వం శరీరంతో పాయ ॥" వున్నదానికి । యెరుకాలేదు । మరపూలేదు। సార్వకాలం వక్క తీరె । శరీరం లేనిది । సకలదేశాలయందూ । సార్వకాలాలయందూ । సమస్తమైనవస్తువులయందూ । వక్కటైనా వికారంలేక । గుణాలులేక । వక్క తీరుగానే । వున్నది । ఆత్మ అన్నా । బ్రహ్మ అన్నా । యిరువై అయిదో దానికేసౌజ్ఞ । గుర్తెరిగేది వక్కటే గనుక । ఆత్మ అనే ఆశ । బ్రహ్మఅనే ఆశ । వక్కటే రెండూ । రెండూ వక్కటేగనుక। పుట్టని చావని జాడ ఫేరులేదు । జ్ఞానంలేదు । అందుకే । ఖర్మాలు లేవు । శరీరం లేకుంటే యే

Dr K Dayanandaswamy eBooks



బాధలేదు । యీ శరీరమందు వెతకినా । శరీరంలేనిది । వున్నది । శరీరం లేకుంటే యెరుకాలేదు । ఖర్మాలులేవు । సార్వకాలం । చెయ్యక చేయించక । ఆత్మ । బ్రహ్మలనే । వ్యవహారం లేక వున్నది । సకల సంశయాలు । యెక్కడ తోచినవో । అక్కడనే శేకపోవలె । అని । యీ శరీరమందె । నిర్వికారం నిర్గుణం వున్నది । అని సూచన చేసినారు । వొక్కదిక్కు । శాస్త్రార్థం । నిర్ణయమైతే । సర్వత్రా । రాద్ధాంతమనికద్దు । జ్ఞానంకంటె । వేరే వున్నదని । సూచనచేశే గురువు । కదాచిత్ । కద్దు । ఆత్మ బ్రహ్మల కంటె వేరే । అంటె । యెవ్వరికి అనుమానంలేదు గనుక । లోకసమానార్ధ ముగాని । వున్నది వున్నట్టూ గాదు । లోకులకు । లోకంలో వున్న వేదాంత వాఖ్యాలలో । వున్న చొప్పున చూపవలె । పలుకవలె । సమాధానం । కావలె కాకుంటె । మళ్ళా పుడుచుంది । అందుకే । "శ్రీ కృష్ణస్వామి । యీ ఆత్మ నూయెరుగడు। బ్రహ్మనూయెరుగడు ।యీ ఆత్మబ్రహ్మల । కూటస్థులకంటె మునుపే వున్నాడు। స్వతసిద్ధమై వున్నాడు ।మొదలూకొనాలేక । చలించక వున్నాడు । యీప్రజలకు । క్లేశ పెట్టే కొరకు । దేహములేని తాను । దేహ మందే వున్నాడని చెప్పడు । గురుసాంప్రదాయం । ఆలాగు కాదు । మహా గుహ్యం । మహారహస్యం । మహాప్రకటం । మహాగూఢం । ఆత్మబ్రహ్మలు లేకుండా । శరీరాలు లేకుండా । సూచన మూఢులకు । మూర్ఖులకూ । శ్రద్ధలేని వారికి । జ్ఞానభ్రాంతి । ఖర్మభ్రాంతి వున్నవారికి । సూచనచేస్తే ముందర పడదు । కనుక । శీఘ్రంగా సూచన చెయ్యరు" । సార్వకాలం దేహానకు । మూలంవున్నదనే భ్రాంతిచేత । బ్రహ్మభ్రాంతి అయినా । కర్మభ్రాంతి అయినా । ఘట్టిగా నమ్ముకోని । యీదేహం వున్నది । చచ్చిన దా తప్పదు అనుకొంచూ । భ్రాంతిచేత వుంఛారుగాని । సార్వకాలం శరీరం లేనేలేదు । పుట్టని శరీరం యోలాగు వున్నదని అనుకొందును । అని బిడి యములేక । యీగు రైరగే క్షేత్రజ్ఞస్వరూపమనె । ఆత్మభ్రాంతి చాత । బ్రహ్మభ్రాంతిసంపాదించుకోని । కలతో సమానంగా చూచుకోనేరక । గురై రిగే సాక్షిణీమాయ । సహవాసం విడువలేక । యీకలలో వుండి । గురు వాక్యంచాత మేలుకోక । సార్వకాలం మొగుడు విడచిన ఆడదాని వలె । యదేచ్ఛంగా । వుంచుంది । మొగుణ్ణివిడచిన । ఆడదీకాదు । మొగుడు విడ

Dr K Dayanandaswamy eBooks


చిన । ఆడదీకాదు । అవాంతర । పిశాచం । అంటె । యీగుత్రెరిగే సాక్షిణీ మాయ । అనే । ఆత్మఅనే । బ్రహ్మస్వరూపం । గనుక । యీగు త్రెరిగే చైతన్యంచాత । సర్వత్రాచైతన్యం । వున్నదని । నమ్మి । యీగు త్రెరిగే జ్ఞానం । సమస్తమైన వస్తువులయందూ । వుండజూచి । యీజ్ఞానం యేలాగు వున్నదో । అలాగే జ్ఞానా తీతము । వున్నదని నమ్మి । యీజ్ఞానం దేహం వల్ల పుట్టింది । యీదేహం లేకుంటే । జ్ఞానం లేనే లేదు॥ యీదుఃఖం యేమి యని । సార్వకాలం । దేహంలేని యుక్తిచాత । అచలమై వుండెనా । సార్వ కాలం పుట్టనిచావని వాడే । నానావిధాల యేయుక్తి చాత । క్షేత్రక్షేత్రజ్ఞులు లేరో । ఆయుక్తి దొడ్డదని నమ్మెనా । వారికి సార్వకాలం । జాగ్రతలేదు । స్వప్నంలేదు । సుషుప్తిలేదు । తుర్యం అనే ఆత్మలేదు । బ్రంహ్మలేదు । శరీరము లేక యాలాగు వున్నదో । అలాగే వుంఛాడు । వున్నదాంట్లో మునుపు శరీరం వుండదు । పుట్టదు చావదు । శరీరం వున్నదనే భ్రాంతు లకు । గురుమూలంగా శరీరంలేదని నిశ్చయమయ్యె । సార్వకాలం శరీరం లేదని । దృఢం వుండెనా । శరీరమే లేదు । శరీరము లేదు గనుక । కన్నులులేవు । కన్నులులేవు గనుక । కంటిలోపాప । గుత్రెరిగే ఆత్మలేదు। ఆత్మలేకుంటె పరబ్రహ్మ స్వరూపం లేదు । పరబ్రహ్మస్వరూపం లేకుంటే । బ్రహ్మనుభవంలేదు । బ్రహ్మనుభవం లేకుంటే యేఅనుభవంలేదు । యేఅను భవంలేకుంటే వక్కటైనా వికారంలేదు । వికారంలేకుంటే గుణాలు లేవు । గుణాలు లేకుంటే శరీరంలేదు । శరీరంలేకుంటే గుత్రెరిగే జ్ఞానంలేదు । గుత్రెరిగే చైతన్యానికి । సత్వగుణం కారణం॥

శ్లో॥ సత్వాత్సంజాయతే జ్ఞానం ।

అని । భగవానులే । గుత్రెరిగే జ్ఞానానకు । సత్వగుణం కారణం అన్నాడు॥ గుణాలులేకుంటే గుత్రెరిగే జ్ఞానం లేదు । శరీరంలేదు । యెప్పటి ప్రాపంచం । లేనిదే । సమస్తభ్రాంతులు । సమస్తవ్యవహారాలూ । శరీర భ్రాంతి తోటేపాయ॥ * * * * * *

Dr K Dayanandaswamy eBooks



గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామదీక్షిత ప్రభావే,
వేదాంత విచారణే । అథఉత్తరభాగే ।
భ్రాంతిరహిత ప్రకరణన్నామ ।
ద్వాదశోధ్యాయం ।
సంపూర్ణము.

శ్రీ గురు చరణారవిందార్పణమస్తు



శ్రీ గురుభ్యోనమః

# అథ సంశయ నివృత్తి

* భావార్థ దీపిక మరియు అనుభవామృతము *

సర్వదా । మాం । అహం । ప్రత్యక్చ్చ తన్యాఖ్యః । మాయారహిత త్వాత్॥ తస్మాత్ । కదాచిత్। మాయానవేదితం । అదర్శన । స్వభావాత్ ।

Dr K Dayanandaswamy eBooks



అవ్యక్తమితి । ప్రశిద్ధమేవ । అవ్యక్తంనామ । అదర్శనం । అదర్శనాత్ । పునర్దర్శనం గతా । ఇతిశృతే । విద్యుద్భ్రమ । నిమేషవత్ । పురుషవత్ । పాషాణాగ్నివత్। వసంతకాలేగహినే। అగ్నిజాతవత్। ఖద్యోతవత్। తస్మాత్। సర్వదా। అంతరేనాస్తి। బాహ్యేనాస్తి। ద్వైతాపేక్షయా । కాష్ఠాది సహాయేన సామర్థ్యత్వేన । జాత। చిదగ్నివత్ । స్వయం । ప్రకాశమానత్వాత్ । ఊష్ణ స్వభావాత్ । దాహకసామర్థ్యత్వాత్ । యావత్పర్యంతమస్తి । తావత్ త్పర్యంతమేవ । ప్రగల్భః । తత్ । చిదగ్నిః । తస్యమూలంనాస్తి । ఆగం తుకత్వాత్ । సామర్థ్యత్వేన ప్రశిద్ధిః ॥ యావదస్తి । తావత్పర్యంతమేవ । అస్తిత్రిభమ । విచారరహిత త్వాత్। విచారేణ ఆస్తితి । సర్వశూన్యమేవ గర్జితవత్ । శంఖనాదవత్ । భేర్యాది వాయిద్య విశేషవత్ । అష్టహాస వత్। దుఃఖవత్ । వుదరరోగవత్ । తద్వత్ । కదాచిత్కమేవ । చిదగ్నిః। అసదృశత్వాత్ । శశివిషాణవత్ । వంధ్యాపుత్రవత్ । ఖపుష్పవత్ । నర శృంగవత్ । తస్మాత్ । మిధ్యాజ్ఞానేన । మిధ్యాభ్రాంతిః । మిధ్యాజ్ఞానస్య లక్షణం । క్షేత్రాదికో నామకా శరీరాదికం । జానాతి । వేత్తివిజానాతి , విజ్ఞానంచ ప్రశిద్ధమేవ । ప్రత్యగాత్మేతి । ప్రకృతి । పురుషేతి । కూటస్తేతి । బ్రహ్మేతి । ఆత్మేతి । క్షేత్రజ్ఞేతి । సచ్చిదానందేతి , వరమాత్మేతి । పరమేశ్వరేతి । ద్రష్టేతి । శృతేతి । యేవాది నిమిత్త జ్ఞాన స్వరూపిణి । జ్ఞానమేవ । జీవోపాధిః । తస్యైవ అద్వైత । సౌజ్ఞా । నిర్గుణ సౌజ్ఞామాయా విజ్ఞేతి సౌజ్ఞా। తస్మాత్। వేదేనవేదితం। మిధ్యేతి దృఢాభ్యాసః। తధాచిత్। జడభ్రాంతిరహితః । జన్మాదిభ్రాంతిరహితస్య। సర్వశూన్యత్వాత్। సర్వశూన్యమితి । దృఢనిశ్చయమేవా । విచారస్యఫలం । సయేవబంధమోక్ష రహితః।జ్ఞానాజ్ఞానరహితత్వాత్।అతీతంకోవేద।అంధపురుషవత్।అలంవిస్తార భయాత్ । సుఖోహమస్మీతి । వేదరహితేనవేద । తత్సమయే। అహంవృత్తి సూన్యత్వాత్ । సుఖం । కోవేద । దుఃఖం కోవేద । జ్ఞానస్యమూలంకిం । అజ్ఞానస్యమూలం । కిం కోవేద । అహంవృత్తేః । జీవోపాధిః । విలయేసతి। సమస్తవేదః । కోవేతి । అహం మాయేతి । తధామదితి , అహమితి । త్వమితి । జ్ఞానమితి । అజ్ఞానమితి । భేదమితి । బ్రాహ్మణోహం । ఛండా లోహమితి । సగుణ నిర్గుణ వ్యవహారే। నివృత్తిస్వభావాః । పురుషసమయే।

Dr K Dayanandaswamy eBooks



పటాటోపవత్ । స్వకాలే సత్యవద్భాతి । అగ్నివత్ । చంద్రవత్ । తత్వత్కదా । చిత్కమేవ । జ్ఞాపకః । కదాచిత్కమేవ అంధకారవత్ । జ్ఞాపకరహితః । విచార రహితః । వుభయరహితః । అహంవృత్యైక్యజ్ఞాపకరహితత్వాత్ । సర్వశూన్యమస్తితి । నిశ్చయం । అహమేవ । జీవోపాధి । సహితః । తస్మాత్ తద్విచారవత్ । సర్వదా ఇదమేవ । విచారః । ఇదమేవ గురూపదేశః । వ్యవహారకాలే । భోజనకాలే । తదృఢాభ్యాసః । అయమేవచిత్। జడరహితః । క్షేత్రక్షేత్రజ్ఞ రహితః । సగుణ నిర్గుణరహితః ప్రకృతి పురుషరహితః । జగజ్జీవ రహితః । సదసద్రహితః । జ్ఞానాజ్ఞాన। రహితః । భేధాభేదరహితః । పుణ్యపాపరహితః । ధర్మాధర్మరహితః । ప్రవృత్తి నివృత్తి రహితః । జీవేశ్వర రహితః । కూటస్థ బ్రహ్మరహితః। బాహ్యేసర్వశూన్యమితి శృతిః । అంతరే । సర్వ శూన్యమితిశృతిః । అయమేవ సర్వేషాం । భావాభావరహితః ॥

గద్య॥ ఇతి శ్రీ మద్గురు శివరామ

దీక్షిత ప్రభావే, వేదాంత విచారణే । అధఉత్తర

భాగంబుల । సంశయ నివృత్తి దీపిక

సంపూర్ణము



శ్లో॥ కరకృత । మపరాధం । క్షంతుమరుహంతు సంతః॥

శ్రీ శ్రీ శ్రీ సద్గురు సాక్షాత్ శ్రీధరస్వామి

చరణార విందార్పణ మస్తు

Dr K Dayanandaswamy eBooks

ఓం

# శ్రీ గురు సమర్థ

# శ్రీ శ్రీధరస్వామి వారి కృత

## నిర్వాణ ద్వాదశ శ్లోకములు

### అచల విషయం

శ్లో॥ ఆత్మానమఖిలాధారం । త్యక్త్వా వాసనయాసహ ।
సదాసుఖ వ్యవస్థస్తే । జ్ఞానకర్మవివర్జితాత్॥

శ్లో॥ కర్తృత్వంకారయితృత్వం । సదానాస్తి కదాచిత్ ।
సదాసుఖ వ్యవస్థస్తే । త్రిమమూల వివర్జితాత్॥

శ్లో॥ సదాశరీరరహితం । జన్మకర్మనివారణాత్ ।
సదాసుఖ వ్యవస్థస్తే । జ్ఞానకర్మవివర్జితాత్ ॥

శ్లో॥ ఏకన్యమూలంశూన్యంహి । ఏకంనాస్తికదాచన ।
సదాసుఖ వ్యవస్థస్తే । విశిష్టాద్వైతవర్జితాత్॥

శ్లో॥ సర్వమస్తీతికోవేద । నాస్తీతికేననిర్ణయః ।
సదాసుఖ వ్యవస్థస్తే । అస్తి నాస్తీతివర్జితాత్॥

శ్లో॥ చిత్రవిచిత్రసామర్థ్యం । జ్ఞానేన సహనశ్యతి ।
సదాసుఖ వ్యవస్థస్తే । జ్ఞానాజ్ఞానవివర్జితాత్॥

శ్లో॥ సదావికారరహితం । భావాభావవివర్జితాత్ ।
సదాసుఖ వ్యవస్థస్తే । చిజ్జడద్వంద్వవర్జితాత్॥

Dr K Dayanandaswamy eBooks



శ్లో॥ సదాసదసద్రహితం । సుఖదుఃఖవివర్జితాత్ ।
సదాసుషుప్త్యవస్థస్తే । చిజ్జడద్వంద్వవర్జితాత్ ॥

శ్లో॥ ఉత్పత్త్యాదితక్రియం శూన్యం । కార్యకారణవర్జితాత్ ।
సదాసుషుప్త్యవస్థస్తే । విభాగరహితంసదా॥

శ్లో॥ విభాగాన్యంమూలశూన్యం । సర్వదైకప్రకారతః ।
సదాసుషుప్త్యవస్థస్తే । నతుజన్మకదాచన॥

శ్లో॥ నానుభావోనచంజ్ఞానం । ధ్యానకర్మనచక్వచిత్ ।
సదాసుషుప్త్యవస్థస్తే । సాధనద్వయవర్జితాత్॥

శ్లో॥ సదాఆద్యంత్రరహితం । అంతర్బాహ్యవివర్జితాత్ ।
సదాసుషుప్త్యవస్థస్తే । శ్శూంకానాస్తికదాచనా॥

ఇతి, శ్రీ శ్రీధరస్వామి విరచిత
నిర్వాణ ద్వాదశ శ్లోకములు సంపూర్ణం

శ్రీగురుభ్యోన్నమః

శ్రీమత్పరహద్వాశిష్టసిద్ధాంతనిర్ధారణులును
శ్రీమదచలబోధప్రతిష్ఠాపనాచార్యులునగు
శ్రీమద్రామడుగు శ్రీశివరామదీక్షితాచల
పరిపూర్ణస్వాములవారికృతం

శ్లో॥ శ్రీధరస్వామినంనిత్యం । బోధకారణమవ్యయం ।
భావాతీతమహంవందే । సుఖజ్ఞానైకనిర్మలం॥

Dr K Dayanandaswamy eBooks



## * 1. తత్వము *

౧ పథమూజెందాకానుముక్తి పదవీగలుగాదు * మంచిబుధుల శేవాలేకా
తత్వాబోధదెలియాదూ॥ నిధనోద్భవములు అధికసూక్ష్మములు * క్షుధ
తృష్ణలనే వ్యథలులేనిగురు ॥ప॥

౨ కులగోత్రనామధేయాదిగురుతూలేకా * యపుడువిలయావృద్ధి త్వాము
లాను వెలయాబొందాకా * పలుకూలకందాక యేతఃపూలేకా* మిగుల*
కలిమీబలిమీలేకాను చిత్కళలూగాకా చలనములేక యచలభావమ్మున*
గలశిమెలశిసంకల్పశూన్య గురు ॥ప॥

౩ తరుణీపురుషూడనెటిభ్రాంతితనకూలేకా * నిరతా మెరుకామరుపూ లాకు
పరమైమరుగూలేకా * గురుతూగవర్ణావర్ణములా నరయారాకా *
సర్వపరిపూర్ణమైయించుకంతా బాధలేకా * తరతరభావముదగలక
కాలాం * తరములేకపరతత్వమైనగురు ॥పథమూ॥

౪ యందూజూచినాను యేడసందూలేక * నిత్యానందమైబుద్ధీహీనూలకంద
రాకా * నిందానిందాల కెల్లానూ అందబోకా * నాద * బిందుకళలతోటి
యేపొందులేకా * మందామందములందునుదగులమి * నొందక మది
నిస్పందియుడగు గురు ॥ప॥

౫ పట్టాముట్టారానీవుత్తబట్టాబయలై * పునికి * పట్టూలేకాసాధుల కాస్పద
ముతానెయ్యై * గుట్టూమట్టూలేకాను శ్రీగురుగోప్యమయ్యా * యింతా *
మట్టానేటికొలదీకీసమానారహితమై* యిట్టిదియనివచియింపరాక * గన్ప
ట్టనశక్యంబై వెలిగెడుగురు ॥ప॥

౬ నీమాకర్మామూలానేటినిష్టలేకా * వితత * భూమ్యాదిపంచాభూతముః లా
పొలుపూలేకా * కామాదిశత్రువర్గ వికారిగాకా * ధర్మా*కామామోక్ష
ఫలమూలసత్కాంక్షలేకా* భ్రామికలను పెంపారనియాత్మా * రాముడై
న శివరామదీక్షితుని॥ పథముజెందాకానుముక్తిపదవీగలుగాదూ * మంచి
బుధులా శేవాలేకాతత్వాబోధదెలియాదు ॥

Dr K Dayanandaswamy eBooks



## * 2. తత్వము *

౧ బ్రింహ్మమేదో తెలియరాదండీ । బ్రిమరహితమైన । బ్రంహ్మము
తానునుటగాదండీ॥ బ్రంహ్మ॥

౨ భ్రిమస్వభావజడతదీనా । భావశాకార్యకారణ । బేదవాదా శూన్యపూర్ణ ।
సహజనిర్గుణనిత్యనిరుపమ॥ బ్రింహ్మ॥

౩ చూపుతాననరూపుతాకన । చూపురూపునుగాన తెలివన । రాని నిన౯
యస్థాయిచలనా । భావమునుతానేగెనిర్మల॥ బ్రింహ్మ ॥

౪ శబ్దసాంఖ్యవిచారణయ్యా । శబ్దమూలనిరాశ్రయామయ । శబ్దగోచర
విమలపారా । వారనిత్యనిరంజనాహ్వయ॥ బ్రంహ్మ॥

౫ అఖిలవస్తుచరాచరంతర । అఖిలనిబిడనిరంద్రసారా । నిఖిలభరితాసద్వి
చారా । నిర్ణయాపరదేవపూర్ణా॥ బ్రంహ్మ॥

౬ ఖండఖండ నిరామయాపరి । శుద్ధనిర్గుణ ధామసద్గురు రాయులగు శివ
రామదేశికు । చరణతీర్థాధామసహితా॥ బ్రంహ్మ॥

శ్రీ శ్రీధర సద్గురు మహరాజకీ జై.

శ్రీమత్కంబాలూరి అప్పారావుమంత్రిస్వామివారికృతం

శ్లో॥ వందారుజనమందారం । వందేహంతన్నిరంతరం ।
రామడుగు వంశజంశుద్ధం । శివరామాఖ్యదీక్షితం॥

## * 3. తత్వము *

౧ గురునామస్మరణాశాయండీ * ఆ * గురువెబ్రహ్మంబానికొనియాడండి ॥
॥గు॥ గురుసేవలుశాయండీ* మీరు * గురుపాధతీర్థాముగ్రోలియుండండి

Dr K Dayanandaswamy eBooks

గురుకీలకమును పొందండి * ఆ * గురుపుత్రులతోటి గూడియుండండి॥
॥గురు॥

౨ కర్మబద్ధులుగాకండీ * జ్ఞాన * కర్మేంద్రియములాను కడకుద్రోయండీ
ధర్మమార్గములూదల్వండీ * మీరు * నిర్మలజ్ఞానాన నిలచియుండండి॥
॥గురు॥

౩ చంచలమనసుమానండీ * మీరు * పంచప్రాణమూలపదిలెవరచండీ
పంచభూతములగెల్వండీ * మీరు * పంచకోశములకు మించియుండండీ
॥గురు॥

౪ సాధూలతెరవు బోకండీ * యోగ * సాధానక్రమమంత శోధించండీ
గాధాలు పెక్కాడకండీ* ఆత్మ * బోధాశిష్యులకెల్లబోధించండీ ॥గురు॥

౫ హరిమాయలోబడకండి * మీరు * తెరుపుమరుపులులేని తెరవూగానండి
పరమానందమునాబొందండీ * అప్ప * గురునిపాదము లాకుశరణుశా
యండీ॥గురు॥

## * 4. తత్వము *

౧ నిర్వికారముబొంద నెవరివశమౌను * సర్వంబుబ్రహ్మమనె సాధులకు
దక్కణ* వాసనాత్రయములనుబాశి యిహ సుఖములనురోశి పరవస్తు
వనుచూచికలశి ఆశపాశంబులనుగోశి దేశికులకును * దాసులైయుండేటి
ధన్యులకె కాకా ॥ని॥

౨ అట్టిగురువాక్యములొ గుట్టుదెలశియుమీరి * మట్టుగాఅఘములను గొట్టి
వేశీ * బట్టబయలైనయా బ్రహ్మంబుమదిలోను * దిట్టముగనిలిపేటి
ధీరులకె కాకా॥ని॥

౩ పరధనము పరసతుల భ్రమశిజోలికిబోక*సరసముగమనును సుస్థిరము
జేశీ * అరలేకశ్రీయప్ప గురునిపదపద్మముల * గురినిల్పియుండేటి
గుణులకెకాకా ॥ని॥

Dr K Dayanandaswamy eBooks

## * 5. తత్వము *

౧ అదుగోచూడండీ । గురుపద । మిదుగోతెలియండీ । అదుగోచూడండ
దరకబెదరక । కదలక మెదలక వదలకయున్నది ॥అదుగో॥

౨ వట్టిమాటగాదు దానిపట్టబోతెరాదు । దిట్టముగాదానిగుట్టుదెలిసితె బట్ట
బయలునై గట్టిగనున్నది ॥అదుగో॥

౩ మత్తులైనవారు దాని మర్మమెరుగలేరు । ఉత్తరదిజగమని చిత్తమునిలి
పితె సత్తుచిత్తుగాక సమరసమైనది ॥అదుగో॥

౪ నలుపు యెరుపుగాక దూసరి తెలుపు। మెరుపులేక మెలకువతోదాని కీలు
దెలసితె । వెలుపలలోపలయేకమైయున్నది ॥అదుగో॥

౫ గొప్పకొంచెమనక. కనురెప్పపాటులోగా । అప్పగురునిపది నెప్పుడుతల
చితె తప్పక యెందునుయొప్పగనున్నది ॥అదుగో॥

### * శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశిక ప్రభువరు కృతం *

## * 6. తత్వము *

౧ యేమనీనుడువూదునూ । నాభాగ్యమునునే । నెంతనీపొగడూదునూ ।
భామినీమణిబుచ్చి వెంకమ్మ । భర్తపరశూరామశీతారామదేశికవరుడు
నన్నిట । రారయనిదీక్షాత్రయమునిడె ॥యే॥

౨ సాధనలుబోధించీ । సంసారమునగల । బాధలన్నియుడంచీ శ్రీధరుడు
విధిశివులుగురుడని । సేవజేయుచుపంచముద్రలు శోధజేయుముపైన
జ్ఞానపు । సుద్దినీకెరిగింత్తుననియెను ॥యే॥

౩ మిన్నుమొదలైనట్టి । భూతములకుండేవన్నెలైదిటబుట్టి । యున్నక
మలపుమధ్యమందున । వెన్నెవలెవెలిగేటిపావని । నిన్నుగాగనవోయి
యని నాకన్నులకు । గనిపించ్చజేశెను ॥యే॥

Dr K Dayanandaswamy eBooks



౪ అంగమావరణమనీ । విశ్లేషపశక్త్యన । లింగ్గమగు తెలియుమనీ అంగ్గ
లింగ్గమునంగమునగల । యింగ్గి తంబెరిగించ్చి రెంటిని । ప్రింగ్గి
వేడ్క్ను । మదిని సీ వుప్పొంగుచుండు । మటంచుదెలిపెను ॥యే॥

౫ చరణతీర్థంబిచ్చి । త్రివిధప్రసాధము । బరువడిగనందిచ్చి । మరచి
పోయినస్వస్వరూపము । మరలనామది కెరుకజేశియు । స్థిరముగా పరి
పూర్ణబోధను । శరణనినకరుణించెమురయుచు ॥యే॥

౬ నన్నునిల్పకపాయా । నేనుండగానే । అన్నిమాయా మాయా వున్న
దున్నట్టుండె లేనిది । యంన్నటికి లేదాయకనుగొన । అన్నదీవిన్నదీ
కన్నా । దున్నదాన రాదహాహా ॥యే॥

౭ కలనుదృష్టాంతముగా । నీవుండజూచి । అచలమును మెళుకువగా ।
తెలుసుకుంచేచాలుమీటట । కులముగోత్రము పేరు దెంప్పను । కలు
వరింత్తలునచుయుదీనికి । ఫలమెదింత్తకుయెక్క్ వేదనే ॥యే॥

౮ నేగలనునీతృష్ణా । దీర్చుటకువినుమో । భాగవతులాకృష్ణా । వేగవిని
పించుమనవినినే । వేడినవినిపించెనన్నియు । వోగుణాఢ్యుల్లార వోపురు
షోత్తమోత్తములార యికనే ॥యే॥

౭౬౦

శ్రీ గురుదేవనమః

# శ్రీ సద్గురు మహా మంగళ హారతి

1. శ్రీమించు చిత్క్ళల । వస్త్రాలు ధరియించి నోరూరద్యానించే నారి యెక్క్డికె ॥ శ్రీ శివరామదీక్షితాచల పీఠ సిద్ధాంత సాంప్రదాయకులైనా చార్యు సన్నిధికే ॥ మంగళం। మంగళం ॥

2. తాళమృదంగనినాధంబులత్తోడ కాళ్ళగజ్జలు గట్టి కలికియెక్క్

Dr K Dayanandaswamy eBooks



డికై ॥మేలైన పరిపూర్ణబోధ దెలపిమనల। పాలించు గురుని ఆహ్వానించు కొరకే॥ ॥మంగళం॥

3. నవరత్నఖచిత సింహాసనంబును వేసి। అవిరళముగదిద్దుటతివ యెందులకై ॥ సావధానపరచి భావంబులను దెలుపుపావనగురుమూర్తి కూర్చుండు కొరకై ॥ మంగళం ॥

4. పూతమౌకళశంబులోన జలమును నింపి। ప్రీతితోగాని పోయె నాతియెందులకై ॥ పతితపావనులైన సద్గురు పాదప్రక్షాళా నార్ఘ్యాచమానీయ ముకై ॥మంగళం॥

5. పాలు, తేనె, నేయి, పంచదార, పెరుగు మిళితపరచియు తీసు కెళ్ళెవెక్కడికై ॥ చాలు చాలుననెటి వరకు చాటువాలాను। మేలుగదెలుపు మనస్వామి స్నానముకై ॥మంగళం॥

6. నారికేళంబుల దెచ్చిపగులగొట్టి। నీరు పట్టుగపో మితారి యెం దులకై ॥ ఘోరమగు సంసార వారధినిదాటించి సారా సారముదెలుపు సద్గురుస్నానముకై ॥ మంగళం ॥

7. రంగూ రంగులతోడ మెరయు చుండెడి। అంగవస్త్రములన్నివ్వి అతివయెందులకై ॥ అంగలింగముల, యాసంగాతి దెలపినన్భంగపరచిన గురుపుంగవు కొరకై ॥ మంగళం ॥

8. కరమూలయజ్ఞోపవీతమును భట్టియు। మురయుచు నిలచున్న తరుణి యెందులకై॥ పరిపారి విధముల పరుగుల బెట్టెడి। యెరుక మర్మ ముదెలుపు గురుమూర్తి కొరకై ॥ మంగళం ॥

9. భంగారుగండ బేరుండ మఖర తోరణంబులు ఇవ్వన్ని యెందు లకై ॥ అంగూగ తను, మన, ధనమూలర్పించి। గురుముంగిట నిలిచ్చాజ్ఞలో మెలగుట కొరకై ॥ మంగళం ॥

10. శ్రీ గంధకస్తూరి తిలక మిశ్రితమూల। చేకొనివెళ్ళు। ఓ।

Dr K Dayanandaswamy eBooks



చేడె యెక్కడికె ॥ యోగమబ్బినగాని । త్యాగంబులేకున్న । లేదు మోక్షం బానె రాజయోగికె ।మంగళం॥

11. స్వచ్ఛమగు అక్షతలును । సువర్ణ పుష్పాలెచ్చాగ గూర్చినా వెలది యెందులకె ॥ కుచ్చిత గుణమూలద్రుంచి వేశినట్టి । సచ్చరిత్రులైన సద్గురు సన్నిధికె ॥మంగళం॥

12. ధూపదీపంబులవెలిగించి । వెలుతురును వ్యాపింపజేసె । ఓ। వనిత. యెక్కడికె ॥ అపవాదములబాపరోక్షమైన భయులు ప్రత్యక్షముగ జూపె ప్రభుని సన్నిధికె ॥ మంగళం ॥

13. ఒక చేతనై వేద్య। మొకచేతనీరంబు । సుకుమారివైన ; ఓ । సుదతి యెక్కడికె ॥ ఒకరి కొరకు । అందాకందారి కొకరున్నెడ । సూక్తి దెలపిన సద్గురోత్తము కొరకె ॥మంగళం॥

14. నా రంగ ద్రాక్షాధి దానిమ్మ ఫలమూలు । కోరి పట్టుకపో మితారి యెక్కడికె ॥ కోరికల కేతువౌనారిని బట్టియు । పారగొట్టిన మత్ ప్రభువుల కొరకె ॥ మంగళం ॥

15. తాంబూల దక్షిణ । హారతులను గొనియు। సంభ్రమున। వెళ్ళే వోసఖియ యెక్కడికె॥డంభమునుద్రుంచి ముదంబూన సంసార అంబుధిని దాటించు ఆర్యులకొరకే ॥ మంగళం ॥

16. యంత్ర తంత్రములకు । యలవిగానియట్టి। మంత్రపుష్పము గొనియు మగువ యెక్కడికె ॥ ఇంద్ర।జాలమహేంద్రజాలవిద్య సందడిని విడిపించు సద్గురోత్తముకె ॥మంగళం॥

17. హస్తాంజలిబద్ధివై । ఆత్మ నమస్కార। మెవరి కొరకు రత్నమాంబదెలుపవే॥ క్షితిలోన ఈపూరుశేషపాణి దంపతుల బ్రోచె శ్రీసాక్షాత్ శ్రీధర శ్రీశివరాముల కొరకే ॥మంగళం । మంగళం॥

శ్లో॥ గురుపాదార్పితం పుష్పం । తత్పుష్పం శిరసావహం ।
కోటిజన్మ కృతంపాపం । తత్క్షణేనవినశ్యతి॥

ఓం శాంతి, శాంతి, శాంతిః